SSR03A171 C

పోరాటపథంలో...



అపూర్వ పుస్తక గ్రంథాలయం
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, రాజ్యావారిపాలెం,
Cell : 9392085005
దేవపల్లి.

ప్రజాశక్తి సిపిఐ(ఎం) 17వ మహాసభల ప్రత్యేక సంచిక




"శుభం కలుగుగాక"
ఆవగింజంత సహాయం చేసిన,
తాటికాయంత భావిస్తారు
దాని ఫలితం తెలిసినవారు !
త్రిపుల్ ఎక్స్
XXX
Triplex
XXX
SNOW WHITE DETERGENT CAKE
గుంటూరు డిటర్జెంట్

SSR03A171 H=10-8 W=7-6

విషయసూచిక

1. సవాళ్ళను అధిగమించగలం	- హరికిషన్ సింగ్ సూర్జిత్	...1
2. నేటి జీవన్మరణ సమస్య	- ప్రకాష్ కరత్	...4
3. పోరాటం ఉధృతం చేయాలి	- సీతారాం ఏచూరి	...6
4. నిలకడగా సిపిఎం పురోగమనం	- బివి రాఘవులు	...8
5. చట్టసభలే పోరాట వేదికలుగా	- కొరటాల సత్యనారాయణ	...9
6. శాస్త్రీయ సిద్ధాంతం వెలుగులో	- వి.శ్రీనివాసరావు	...11
7. 4కర్తవ్యాలు-4 సాధనాలు	- ఎస్.వినయకుమార్	...13
8. తెలంగాణా సాయుధ పోరాటం	- మల్లు వెంకటనర్సింహారెడ్డి	...15
9. సిపిఎం ఆవిర్భావం	- జి.విజయరావు	... 17
10. రాష్ట్రకమ్యూనిస్టు ఉద్యమం	- ఎస్.వెంకట్రావు	...19
11. ఉజ్వల ఘట్టాలు	- వి.వెంకటేశ్వర్లు	... 26
12. విజయవాడ మహాసభలు	- వాసిరెడ్డి సత్యనారాయణ	...29
13. నాలుగు మూల స్తంభాలు		...30
14. అమరనేతలకు జోహార్లు		33
జిల్లా ఉద్యమ సమీక్షలు:		
	ఖమ్మం	...39
	నల్గొండ	...45
	కృష్ణా	...54
	గుంటూరు	...60
	పశ్చిమగోదావరి	...64
	వరంగల్	...68
	కర్నూలు	...73
	విశాఖపట్నం	...74
	అనంతపురం	...76
	చిత్తూరు	...77
	కడప	...78
	నెల్లూరు	...79
	ప్రకాశం	...81
	తూర్పుగోదావరి	...82
	రంగారెడ్డి	...85
	మహబూబ్‌నగర్	...86
	శ్రీకాకుళం	...88
	ఆదిలాబాద్	...89
	హైదరాబాద్	...90
	విజయనగరం	...91
	నిజామాబాద్	...91
	మెదక్	...92

మా మాట

ప్రపంచీకరణకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపిత పోరాటాలను ఉధృతం చేయాల్సిన కీలక తరుణంలో మన రాజధాని నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 17వ అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి. తరతరాల దోపిడీ పీడనలనుండి, ప్రస్తుత ప్రపంచీకరణ, మతోన్మాదం సృష్టిస్తున్న బీభత్సం నుండి భారత ప్రజల విముక్తికి వెలుగు చూపే వేగుచుక్క భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు). అందుకే ఆ పార్టీ మహాసభల్లో చర్చించబోయే విషయాలను పాఠకులకు పరిచయం చేసే ఉద్దేశ్యంతో ప్రజాశక్తి ఈ ప్రత్యేక సంచికను తీసుకు వస్తోంది.

భారత దేశంలో ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో కమ్యూనిస్టు పార్టీకి ఉజ్వలమైన చరిత్ర ఉంది. 'బాంచన్ దొర నీ కాల్మొక్తా' అని ఫ్యూడల్ భూస్వాముల ముందు సాగిలపడే తెలంగాణా రైతాంగాన్ని మేల్కొల్పి వారిలో పోరాట చైతన్యాన్ని రగిల్చి ఆ ఫ్యూడల్ భూస్వామ్యంపై తిరుగుబాటు జరిపించిన మహత్తర చరిత్ర దానిది. భూమికోసం, భుక్తికోసం, పీడిత ప్రజావిముక్తి కోసం దేశవ్యాపితంగానూ, రాష్ట్రంలోనూ మహోజ్వల పోరాటాలు నడిపి అనేక చారిత్రక విజయాలు సాధించింది కమ్యూనిస్టు ఉద్యమం. ఈ తిరుగుబాట్లలో, పోరాటాల్లో నేలకొరిగిన అమర వీరులెందరో! సర్వస్వం త్యాగం చేసి పోరాటాలకు నాయకత్వం వహించిన మహనీయులెందరో! ఈ మహాసభల సందర్భంగా వారినీ, వారి త్యాగమయ జీవితాలనూ ఒకసారి స్మరించుకునే ఉద్దేశం కూడా ప్రజాశక్తి ఈ ప్రత్యేక సంచికను తీసుకురావడం వెనుక ఉంది. అందరి గురించి, అన్ని విషయాల గురించి ఇవ్వడానికి ఈ పుస్తకానికి, మా యంత్రాంగానికి ఉన్న పరిమితులు అనుమతించలేదు. అయినా శక్తి మేరకు సమగ్రంగా తేవడానికి చేసిన ఈ ప్రయత్నాన్ని సహృదయంతో స్వీకరిస్తారని భావిస్తున్నాం.

విప్లవాభినందనలతో

వి. శ్రీనివాసరావు
ఎడిటర్

ప్రజాశక్తి సాహితీ సంస్థ తరపున ప్రచురణకర్త, ముద్రాపకుడు . వి.కృష్ణయ్య, సంపాదకులు వి. శ్రీనివాసరావు. ముద్రణ ప్రజాశక్తి డైలీ ప్రింటింగ్ ప్రెస్, 1-1-60/2, ఆర్టీసీ క్రాస్ రోడ్స్, హైదరాబాద్-20, ఎడిటోరియల్ · ✆ 7665420, 7663761, మేనేజర్ : 7673787, ఫ్యాక్స్ · 7639921. E-Mail :Prajasakti@hotmail.com PRAJASAKTI, Hyderabad, RNI, Regd.No.52973/94

I

కారల్ మార్క్స్

ఫ్రెడరిక్ ఎంగెల్స్

వి.ఐ. లెనిన్

జోసఫ్ స్టాలిన్

మార్క్సిస్టు మహోపాధ్యాయులు

సోషలిస్టు విప్లవ సారథులు

మావో సెటుంగ్

హోచిమిన్

డిమిట్రోవ్

చె గువేరా

అలెండీ

చౌ ఎన్ లై

జనరల్ ఛూటె

కిమ్ ఇల్ సంగ్

17వ మహాసభల పూర్వరంగం

సవాళ్లను అధిగమించగలం



హరికిషన్‌సింగ్ సూర్జిత్

పందొమ్మిది వందల ఇరవైలో ఆవిర్భవించిన నాటినుండి మన పార్టీ అనేక ఒడుదుడుకులనెదుర్కొంది. ప్రతి సారి వాటిని అధిగమించి ముందుకు సాగుతోంది. అందువల్ల నేడు మనం, మన దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను సునాయాసంగా అధిగమించగలమని నిస్సందేహంగా చెప్పగలం.

స్వాతంత్ర్యం వచ్చేదాకా నిర్బంధం

కమ్యూనిస్టుపార్టీ ఆవిర్భవించిన తొలినాళ్లలోనే అంటే 1920వ దశకంలో పార్టీకి వ్యతిరేకంగా మూడు కుట్రకేసులను బనాయించారు. మొగ్గ దశలోనే తుంచేయాలన్న దుష్టబుద్ధితో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు పెషావర్, కాన్పూర్, మీరట్ కుట్ర కేసులను మోపారు. అయితే వారికి ఈ విషయంలో భంగపాటు తప్పలేదు. మీరట్ కుట్రకేసు అన్నిటికన్నా దారుణమైనది. కమ్యూనిస్టులు పనిచేస్తున్న భారత వర్కర్స్ పీజెంట్స్ పార్టీ(డబ్ల్యుపిఐ) వేగంగా విస్తరిస్తుండడాన్ని వారు సహించలేకేపోయారు. ఆ కాలంలో కమ్యూనిస్టు పార్టీని చట్టవిరుద్ధమైనదిగా ప్రకటించడంతో కమ్యూనిస్టులు డబ్ల్యుపిఐ బ్యానర్‌పై తమ కార్యకలాపాలు సాగిస్తుండేవారు. డబ్ల్యుపిఐ కలకత్తాలో తన మహాసభ జరుపుకుంటుండగా బ్రిటిష్ ప్రభుత్వం అక్కడే పలువురు నాయకుల్ని అరెస్టుచేసి లాక్కెళ్లింది. మీరట్ కుట్ర కేసు(1929-33) నాలుగేళ్లదాకా నడిచింది. ఈ కేసులో నిందితులకు చాలా తీవ్రమైన శిక్షలు విధించింది. ప్రముఖ శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌క్షమాభిక్ష కోసం అప్పీలుచేసుకోవడానికి అడ్డంకులు సృష్టించినట్లుగానే ఈ కేసు విషయంలోనూ జరిగింది. ఎన్ని రకాలుగా నిర్బంధకాండ ప్రయోగించినా భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ విస్తరణను అది అడ్డుకోలేకపోయింది. విచారణ సందర్భంగా నిందితులు న్యాయవేదికను పూర్తిగా వినియోగించుకుని బ్రిటిష్ సామ్రాజ్యవాదాన్ని గట్టిగా సవాల్‌చేశారు. అప్పుడు జైలులోనే పార్టీ కేంద్ర కమిటీని, 1933లో జైలునుంచి విడుదలై బయటకు వచ్చిన వెంటనే అజ్ఞాతంగా పార్టీ కేంద్రాన్ని ఏర్పాటుచేసినట్లు వారు పేర్కొన్న దానిని బట్టి తెలిసింది.

కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఆరవ మహాసభ చేసిన నిర్ణయం ప్రకారం జాతీయ బూర్జువాలతో ఎటువంటి సంబంధమూ పెట్టుకోకుండా వుండేందుకే మనమూ ప్రయత్నించాము. అయితే జర్మనీలో హిట్లర్ తలెత్తడం, ఫాసిజం ప్రమాదం పెద్దయెత్తున ముంచుకు వస్తున్న నేపథ్యంలో జరిగిన ఏడవ కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ మహాసభ (1935) జాతీయ బూర్జువాల పట్ల అనుసరించాల్సిన వైఖరిని మార్చుకోవాలని నిర్ణయించింది. భారత్‌లో పార్టీ, ఉద్యమం శీఘ్రగతిన విస్తరిస్తున్న సమయం అది. ఆ కాలంలోనే అఖిల భారత కిసాన్‌సభ (ఎఐకెఎస్), ఎఐఎస్‌ఎఫ్‌తోపాటు పిడబ్ల్యుఎ, ఐపిటిఎ వంటి సాంస్కృతిక సంస్థలు ఆవిర్భవించాయి. అప్పటికే ఏర్పడిన ఎఐటియుసి సమరశీల శక్తిగా రూపుదిద్దుకుంది. అయితే పార్టీ సంఖ్యాబలం రీత్యా చిన్నదిగానే వుండొచ్చు. కానీ అది వినిపించే వాణి ఎవరూ విస్మరించరానిది.

పార్టీ సమరశీలత లక్షణం, ప్రజా సమీకరణా సామర్థ్యం సామ్రాజ్యవాద వ్యతిరేకదశలో అంటే రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ యుద్ధానికి వ్యతిరేకంగా మనం నికరంగా నిలిచాము. యుద్ధం రెండవ దశకు చేరుకున్నప్పుడు అంతర్జాతీయ పరిస్థితిలో వచ్చిన మార్పులను దృష్టిలో పెట్టుకుని అప్పుడూ సరైన వైఖరినే తీసుకున్నాము. అయితే ప్రజల్లో సాధారణంగా నెలకొన్న అభిప్రాయాన్ని సరిగా పరిగణనలోకి తీసుకోలేకపోయాము. దీనివల్ల దేశంలోని ఇతర సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తులనుంచి పార్టీ తాత్కాలికంగా వేరుపడిపోయింది.

పోరాటాల వెల్లువ

రెండవ ప్రపంచ యుద్ధం ముగియడానికి ముందే పార్టీ "తుది పోరాటం" అనే శీర్షికతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. దానికనుగుణంగా బ్రిటిష్ ఇండియాలోని అన్ని ప్రాంతాల్లోనూ, కొన్ని ముఖ్యమైన రాష్ట్రాల్లోనూ సమరశీల పోరాటాలు జరిగాయి. ఈ కాలంలోనే బెంగాల్‌లో తెబాగా పోరాటం, మహారాష్ట్రలో వర్లీ గిరిజనుల తిరుగుబాటు, కేరళలో పున్నాప్ర-వాయలార్ పోరాటం, యుపి, బీహార్, పెప్సు, సుర్మా లోయ తదితర ప్రాంతాల్లో రైతాంగ పోరాటాలు, మరీ ముఖ్యంగా తెలంగాణాలో సాయుధ రైతాంగ పోరాటం ఉవ్వెత్తున సాగాయి. ఎర్రకోటలో ముగ్గురు ఐఎన్‌ఎ అధికారుల విచారణ సందర్భంలోను, బొంబాయి, కరాచీల్లో నావికా తిరుగుబాటుల్లో కూడా పార్టీ ప్రశంసనీయమైన పాత్ర నిర్వహించింది. ఈ పోరాటాలన్నిటి ఫలితంగా తాము ఈ దేశాన్ని బలప్రయోగం ద్వారా ఇంకెంతో కాలం పరిపాలించలేమని బ్రిటిష్‌వారికి అర్థమైంది. చివరికి అధికారాన్ని బూర్జువా,భూస్వామ్యవర్గాలకు బదలాయించబడడం వేరే విషయమనుకోండి. భారత జాతీయ కాంగ్రెస్ (ఐఎన్‌సి) భారత దేశంలో అధికారాన్ని చేపట్టగా నూతనంగా ఏర్పడిన పాకిస్తాన్‌లో ముస్లిం లీగ్ అధికారాన్ని చేపట్టింది.

1947కి ముందు, ఆ తరువాత కూడా పార్టీ సమరశీల పోరాటాలను నిర్వహించింది. ఈ అధికార మార్పిడికి సంబంధించి వాస్తవ పరిస్థితిని గుర్తించడంలో వామపక్ష ఒంటెత్తు పోకడతో వ్యవహరించి తప్పుచేశాం. మనం ఇంకా సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట దశలోనే వున్నామన్న భావనలోనే వున్నాము. ఆ కాలంలోనే చైనాలో సోషలిస్టు విప్లవం విజయవంతమైన నేపథ్యంలో మనం రష్యా తరహా పంథా అనుసరించాలా, చైనా తరహా పంథా అనుసరించాలా

> మనం చాలా తీవ్ర నిర్బంధాలను సైతం ఎదుర్కొని పోరాటాల్లో రాటుదేలాం. కాబట్టి దేశ రాజకీయాల్లో గణనీయమైన శక్తిగాను, భారత దేశంలో ప్రధాన వామపక్ష శక్తిగాను ఎదగ గలిగాము

అన్నదానిపై పార్టీలో కొన్ని విభేదాలు తలెత్తాయి. సోవియట్ కమ్యూనిస్టు పార్టీ (సిపిఎస్‌యు) సహాయంతో ఐక్యత సాధించబడింది. ఆనాడు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో సిపిఎస్‌యు మంచి ప్రతిష్ట కలిగివుండేది. పార్టీ రెండవ మహాసభ(1948) సందర్భంగా ఈ వామపక్ష అతివాద ధోరణిని సరిచేసుకోవడం జరిగింది. 1951 అక్టోబర్‌లో తెలంగాణా సాయుధ పోరాటం విరమించాము.

తెలంగాణా తదితర పోరాటాలు సాగిన ఈ కాలంలో కమ్యూనిస్టు పార్టీ తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొంది. అనేక త్యాగాలు చేసింది. ప్రజల ప్రయోజనాల పరిరక్షణకోసం అత్యంత నికరంగా నిలబడింది. 1952లో జరిగిన తొలి సార్వత్రిక ఎన్నికల్లో అది ఉత్కృష్టమైన విజయాలు సాధించి లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏర్పడింది.

విభేదాలు, పునర్వ్యవస్థీకరణ

ఈ నేపథ్యంలో పార్టీ తన మూడవ మహాసభ(1953) మదురైలో జరిగింది. 1951 డాక్యుమెంట్స్ (పార్టీ కార్యక్రమం, విధాన పత్రం) ఆధారంగా ఐక్యత పరిరక్షించబడింది. కానీ ఆతరువాత కొద్దికాలానికే రాజ్య అధికార స్వభావాన్ని ఎలా వర్గీకరించాలి, నెహ్రూ ప్రభుత్వం పట్ల ఎటువంటి వైఖరి నవలంబించాలి అనే విషయంలో విభేదాలు తలెత్తాయి. ఈ కాలంలో వర్గసంకర ధోరణి పెరగనారంభించింది. ఇది ఎంతదాకా పోయిందంటే నెహ్రూ ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వాలనేంతవరకు పోయింది. ఈ వాదనను ముందుకుతెచ్చిన వారు నెహ్రూ ప్రభుత్వం ప్రగతిశీల, జాతీయ బూర్జువాలకు ప్రాతినిధ్యం వహిస్తోందని, దీనివల్ల భూస్వామ్య వ్యవస్థకు, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేయవచ్చని చెప్పారు. ఈ ధోరణే పాల్ఘాట్‌లో జరిగిన పార్టీ నాల్గవ మహాసభ(1956)లోనూ కనిపించింది కానీ అక్కడా అణిగిపోయింది.

దేశజనాభాలో అత్యధిక భాగం వున్న విస్తారమైన హిందీ ప్రాంతంలో మనం ముందుకు చొచ్చుకుపోలేకపోతున్నాం. హైదరాబాద్‌లో జరగనున్న మహాసభలో ఈ సమస్యపై కేంద్రీకరించడం జరుగుతుంది.

సిపిఎస్‌యు ఇరవయ్యో మహాసభ తరువాత ఈ వర్గసంకర వాదన మళ్లీ ముందుకొచ్చింది. 1958లో అమృతసర్‌లో జరిగిన ఐదవ (అసాధారణ) మహాసభలో మితవాదులు పార్టీ నిబంధనావళిలో మార్పు తేవడంలో కృతకృత్యులయ్యారు. పార్టీని మొత్తం తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి వారు గట్టిగానే ప్రయత్నించారు. విజయవాడలో జరిగిన ఆరవ పార్టీ మహాసభలో పార్టీలో అంతర్గత పోరాటం పతాక స్థాయికి చేరుకుంది. వర్గ పోరాటానికి, వర్గ సంకరవిధానానికి మధ్య పార్టీలో స్పష్టమైన విభజన ఏర్పడింది. ఈ మహాసభలో రెండు వేర్వేరు కార్యక్రమ పత్రాలను తమ తమ ఎత్తుగడల పంథాలకనుగుణంగా ప్రతినిధులు సమర్పించారు. దీంతో పార్టీమహాసభ రెండు శిబిరాలుగా నిలువునా చీలిపోయింది. అయితే పార్టీలో చీలిక రెండు కారణాల రీత్యా నివారించాలని ప్రతినిధులు కోరుకున్నారు. వీటిలో మొదటిది మూడవ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున పార్టీ మొత్తంగా ఐక్యంగా ఎన్నికల్లో పోరాడాలని ప్రతినిధులు కోరుకోవడం, రెండవది 1960లో మన పార్టీతో సహా 81 కమ్యూనిస్టు, వర్కర్స్‌పార్టీల సమావేశం జారీచేసిన ప్రకటనను క్షుణ్ణంగా అధ్యయనం చేసేందుకు మరికొంత సమయం కావాలని ప్రతినిధులు కోరినందున ఈ చీలిక తాత్కాలికంగా నివారించబడింది. అయితే తుమ్మితే ఊడే ముక్కులా ఈ ఐక్యత ఎంతో కాలం కొనసాగలేదు. 1962లో ఇండో-చైనా సరిహద్దు ఘర్షణలు చెలరేగిన నేపథ్యంలో పార్టీలో ఈ వర్గ సంకర విధానాన్ని వ్యతిరేకిస్తున్న వారిపై ప్రభుత్వం తీవ్ర నిర్బంధకాండకు దిగింది. పార్టీలో చాలామంది నాయకులను, కార్యకర్తలను జైళ్లలో కుక్కారు. దురదృష్ట వశాత్తూ పార్టీలో రెండవ సెక్షన్ ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్బంధ చర్యలను వ్యతిరేకించలేదు. వాస్తవానికి అది వాటిని సమర్ధించింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమచరిత్రలో ఇటువంటి అవకాశవాద ధోరణి ఎక్కడా కానరాలేదు. ఈ అరెస్టులను అదునుగా చూసుకుని రివిజనిస్టులు వివిధ రాష్ట్రాల్లో పార్టీని వశపరచుకోవాలని చూశారు. సూత్రబద్ధమైన ఐక్యతకోసం చేసిన విజ్ఞప్తులన్నిటిని బేఖాతరు చేశారు. పార్టీలో ఐక్యత పరిరక్షణకు ఏమాత్రం ఆస్కారం లేని పరిస్థితిని కల్పించారు. చివరికి ఇది పార్టీలో చీలికకు దారితీసింది. ఈ నేపథ్యంలో మార్క్సిస్టు లెనినిస్టు విప్లవ ప్రమాణాలను పరిరక్షించేందుకు మనం పార్టీని పునర్వ్యవస్థీకరించదలిచాము. ఇందుకోసం పార్టీ ఏడవ మహాసభను (కలకత్తా,1964) నిర్వహించుకున్నాము. మహాసభ ముగింపు రోజున అంటే నవంబర్7న బ్రహ్మాండమైన ర్యాలీని కూడా నిర్వహించాము. కాకతాళీయంగా అక్టోబర్ మహావిప్లవ దినోత్సవం కూడా అదే రోజున వచ్చింది. వర్గ సంకర విధానానికి మనం పూర్తి వ్యతిరేకమన్న విషయాన్ని ప్రపంచానికి తెలియజేశాము. ఈ విధంగా సిపిఐ(ఎం) ఆవిర్భావం జరిగింది. అలాగే పార్టీ తన సొంత మార్క్సిస్టు కార్యక్రమాన్ని కూడా రూపొందించుకుంది.

చైనా కమ్యూనిస్టుపార్టీ (సిపిసి) తరపున మనమే పార్టీలో చీలిక తెచ్చామని తన వర్గ ప్రయోజనాల రీత్యా ప్రభుత్వం, బూర్జువా మీడియా చివరికి రివిజనిస్టులు సైతం మనపై బురదచల్లే కార్యక్రమానికి దిగారు. చీలికకు ముందు వర్గ సంకర విధానానికి, వర్గ పోరాటానికి మధ్య పార్టీలో దశాబ్ద కాలంపాటు అంతర్గత పోరాటం సాగిందన్న వాస్తవాన్ని ఇవి కావాలనే విస్మరించాయి.

పునర్వ్యవస్థీకరణ తరువాత

పార్టీ ఏడవ మహాసభ తరువాత ప్రభుత్వం మరోసారి తీవ్ర నిర్బంధానికి దిగింది. మనపై జాతి విద్రోహులు అన్న ముద్ర వేయడానికి ఒక కుహనా శ్వేతపత్రాన్ని విడుదల జేసింది. ఇటువంటి తెలివిమాలిన చర్యలతో ప్రజలను మోసగించాలని ప్రభుత్వం ప్రయత్నించింది. కానీ ప్రజలు అంత తెలివితక్కువ వారేమీ కాదు. 1965 కేరళ అసెంబ్లీ ఎన్నికలే దీనికి ప్రబల నిదర్శనం. ఈ ఎన్నికల్లో 41మంది దాకా సిపిఐ(ఎం) అభ్యర్థులు జైలులో వుంటూనే ఘన విజయం సాధించారు. దీంతో కేంద్రం అత్యంత అప్రజాస్వామిక చర్యలకు పూనుకుంది. గెలిచిన అభ్యర్థులను జైలునుంచి విడుదలజేసేందుకు అది నిరాకరిస్తూ రాష్ట్రంలో కాంగ్రెసేతర ప్రభుత్వం అధికారంలోకి రావడాన్ని అడ్డుకుంది. దీంతోమళ్లీ రెండవసారి ఎన్నికలు అవసరమయ్యాయి. 1962-65 మధ్య ఎంతగా నిర్బంధం విధించినా కమ్యూనిస్టుల్లో మనస్థైర్యాన్ని అది దెబ్బతీయలేకపోయింది. ఆ తరువాత కొద్ది రోజులకే మనం వామపక్ష అతివాదులనుంచి మరో సవాల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. అదే నక్సలిజం ఉద్యమం. ఈ చీలిక వల్ల ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. అప్పుడు పార్టీకి మంచి బలమున్న రాష్ట్రాల్లో ఆంధ్ర ప్రదేశ్ ఒకటి.

ఈ కాలం మనకు చాలా గడ్డు పరిస్థితిని తెచ్చిపెట్టింది. ఒక వైపు మితవాద జనసంఘ్, స్వతంత్ర పార్టీలు, మరొకవైపు వామపక్ష సిపిఐ నుండి ఎడాపెడా సవాళ్లను పార్టీ ఎదుర్కోవాల్సివచ్చింది. వీరందరూ మనల్ని జాతి వ్యతిరేకులని నిందించేవారు. ఒక వైపు నక్సలైట్లనుంచి భౌతిక దాడులు ఎదురవుతుండగా మరొకవైపు కేంద్రం మనపార్టీ శ్రేణులపై నిర్బంధ కాండకు దిగింది. దీనికి తోడు అంతర్జాతీయ ఉద్యమంలో అత్యంత శక్తివంతమైన పాలకపార్టీలైన సిపిఎస్‌యు, సిపిసి రెండూ మన పార్టీ సరైన పంథాను అనుసరించడం లేదని తప్పుపట్టాయి. మనం అప్పటినుండి అంతకంతకు బలపడుతూ వచ్చాము. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో మన సామర్థ్యం (మన సీట్ల సంఖ్య 1967,69,1971 ఎన్నికల్లో) అంతకంతకూ పెరగనారంభించింది. 1972 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పెద్దయెత్తున రిగ్గింగ్‌కు పాల్పడింది. కేంద్ర ప్రభుత్వ అండతో రాష్ట్రంలో అది అర్ధ ఫాసిస్టుపాలన సాగించింది. 1977లో దానిని తొలగించేంతవరకు ఈ బీభత్స పాలనే సాగింది. ఈ కాలంలో బెంగాల్‌లో మన పార్టీకి చెందిన 1100మంది కార్యకర్తలు హత్యకు గురయ్యారు. 20వేల మంది భయంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయారు. మన పార్టీకి చెందిన వేలాది కార్యాలయాలను వశపరచుకున్నారు. (1988 ఫిబ్రవరిలో ఇదే విధమైన భీతావహ పాలనను త్రిపురలోనూ కాంగ్రెస్ సాగించింది. ఇది దాదాపు ఐదేళ్ల పాటు సాగింది). ఇన్ని నిర్బంధాలనడుమ పార్టీ, తన ఆధ్వర్యంలోని ప్రజా సంఘాలు అద్భుతమైన రీతిలో పురోగమించాయి. తూర్పు యూరప్ దేశాలు, సోవియట్ యూనియన్‌లో సోషలిస్టు వ్యవస్థకు తగిలిన ఎదురు దెబ్బలు చూసి డీలాపడిపోయి కొన్ని పార్టీలు తమ రంగులు మార్చేసుకోవడం, మార్క్సిజం లెనినిజాన్ని వదిలేసుకోవడం, మరికొన్ని పార్టీలు తమ పేర్లనే మార్చేసుకోవడం మనం చూశాం. మనం చాలా తీవ్ర నిర్బంధాలను సైతం ఎదుర్కొని పోరాటాల్లో రాటుదేలాం కాబట్టి దేశ రాజకీయాల్లో గణనీయమైన శక్తిగాను, భారత దేశంలో ప్రధాన

వామపక్ష శక్తిగాను ఎదగగలిగాము.

నేడు ఎదురవుతున్న సమస్యలు

గత దశాబ్ద కాలంగా మన పార్టీ ప్రధానంగా రెండు సవాళ్లను ఎదుర్కొంది. అవి-నూతన ఆర్థిక విధానాలు, వెర్రి తలలు వేస్తున్న మతోన్మాదం. వీటి గురించి ప్రత్యేకంగా వివరించనక్కర్లేదు. ఎందుకంటే వీటికి వ్యతిరేకంగా మనం గత చాలా కాలంగా నికరంగా పోరాడుతున్నాం. ఈ ద్విముఖ పోరాటాల నేపథ్యంలో మనం మన పార్టీ 17వ అఖిల భారత మహాసభలు హైదరాబాద్‌లో ఈ నెల 19నుండి జరుపుకుంటున్నాము. పార్టీ పటిష్టత, విస్తరణలో ఎదురవుతున్న సమస్యలు ఈ మహాసభలో చర్చకు రానున్నాయి. మన ప్రజల ప్రయోజనాలు, మన లౌకిక విలువలు, ఫెడరల్ వ్యవస్థ పరిరక్షకురాలిగా అలాగే సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తిగా నిలవడంలోను సిపిఐ(ఎం) దేశంలో అందరికన్నా ముందుభాగాన వుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. కాబట్టే దేశంలో పార్టీ ప్రతిష్ట కూడా బాగా పెరిగింది. అయితే పెరిగిన ఈ ప్రతిష్టను పార్టీ పునాది విస్తరణకు అనువుగా మలచుకోలేకపోతున్నాము. పార్టీ సభ్యత్వంలో పెరుగుదల వుంది. నేడు అది 8 లక్షలకు చేరుకుంది. మన ఆధ్వర్యంలోని ప్రజా సంఘాలు కూడా గణనీయ పురోభివృద్ధి సాధిస్తున్నాయి. మన అన్ని ప్రజాసంఘాలు కలిసి మొత్తం 3కోట్ల దాకా సభ్యత్వాన్ని కలిగివున్నాయి. పరిస్థితులు, ఇప్పుడున్న అవసరాల రీత్యా చూసినప్పుడు ఈ పెరుగుదల తగినంతగా లేదనే చెప్పాలి. మరీ ముఖ్యంగా దేశ జనాభాలో అత్యధిక భాగం వున్న విస్తారమైన హిందీ ప్రాంతంలో మనం ముందుకు చొచ్చుకుపోలేకపోతున్నాము. ఈ ప్రాంతం ప్రపంచంలో ఓ డజను దేశాలకన్నా పెద్దది. ఈ ప్రాంతంలో పార్టీ గణనీయంగా విస్తరించకుండా మనం ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించలేమని 1978లో జరిగిన సాల్కియా ప్లీనం లోనే స్పష్టంగా పేర్కొనడం జరిగింది. అయినా ఇప్పటికీ ఈ సమస్య అలానే కొనసాగుతోంది. హైదరాబాద్‌లో జరగనున్న మహాసభలో ఈ సమస్యపై కేంద్రీకరించడం జరుగుతుంది.

> **సాల్కియా తీర్మానం నొక్కి చెప్పినట్లుగా స్థానిక స్థాయిలో సాధ్యమైన అన్ని మార్గాలలో చొరవను పెంచుకోవాలి. సైద్ధాంతిక విద్య, నిరంతర దిద్దుబాటు ద్వారా స్వతంత్ర చొరవను, గమన శీలతను చూపడం ద్వారానే మనం వామపక్ష, ప్రజాతంత్ర కూటమిని నిర్మించే దిశగా కదలగలమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.**

సంఘ సంస్కరణల ప్రాధాన్యం

హిందీ ప్రాంతం విద్య, ఆరోగ్యం, పారిశ్రామిక, వ్యవసాయక ఉత్పత్తి రంగాల్లోను, ఇతర సామాజిక, ఆర్థిక సూచికల్లోను చాలా వెనుకబడివుంది. అదేసమయంలో ఇది భూస్వామ్య, అర్ధ భూస్వామ్య వ్యవస్థ కబంధ హస్తాల్లో చిక్కుకుని వుంది. ఈ ప్రాంత ప్రజల్లో వర్గ చైతన్యం పెరగకపోవడానికి ఇది కూడా ఒక కారణం. దీనికి తోడు కుల, మతతత్వ ఆలోచనలు ఈ బంధనాలను మరింత బిగిస్తున్నాయి. ప్రజలు ఎంతసేపూ ఈ ఆలోచనల చుట్టూనే తిరుగుతున్నారన్నది వాస్తవం. గత కొన్ని శతాబ్దాలుగా ఈ ప్రాంతంలో ఎటువంటి సంస్కరణోద్యమాలు చేపట్టకపోవడం కూడా నేటి ఈ పరిస్థితికి ఒక కారణంగా చెప్పవచ్చు. బెంగాల్, కేరళ, మహారాష్ట్ర, తదితర ప్రాంతాల్లో 19వ శతాబ్దంలోను 20 శతాబ్దం ప్రారంభంలోను సంఘ సంస్కరణోద్యమాలు నడిచాయి.

గనుక ఈ ప్రాంతంలో సంఘ సంస్కరణోద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఈ సంస్కరణల గురించి బూర్జువాలు మాట్లాడేవారు. తరువాత వారు నేడున్న పరిమితుల రీత్యా దీనిని విడిచిపెట్టేశారు. గనుక ఒక కార్మిక వర్గ పార్టీగా మనం ఈ సంఘ సంస్కరణలను ముందుకు తీసుకుపోవాల్సిన అవసరమెంతైనా వుంది. ఈ సంఘ సంస్కరణలు సమాజంలో అట్టడుగున వున్న అణగారిన వర్గాల వారి హృదయాలను నేరుగా హత్తుకునేలా చేస్తాయి. అదే సమయంలో సంఘ సంస్కరణల పరిధులను మించిన విముక్తి సాధన వైపు వారిని నడిపించాలి. అమర జీవి కామ్రేడ్ ఎకె గోపాలన్ కేరళలో చేపట్టిన ఆలయ ప్రవేశ ఉద్యమం ఈ విధమైన సంఘ సంస్కరణల కార్యక్రమానికి ఒక చక్కని దృష్టాంతం. ఇక్కడ ఒక విషయం గుర్తుంచుకోవాలి. మన పార్టీ గతంలో రూపొందించిన డాక్యుమెంట్లలో ఆర్థిక పరమైన సమస్యలపై పోరాటాల్లో లోపాలపై చాలా సార్లు హెచ్చరించింది. ఆర్థిక సమస్యలను తీసుకుని పనిచేయడం ద్వారా వివిధ తరగతుల ప్రజానీకాన్ని సమీకరించవచ్చన్న అంశం యొక్క ప్రాధాన్యాన్ని పార్టీ ఎన్నడూ తిరస్కరించదు. అలా అని మనం కేవలం ఆర్థిక పరమైన అంశాలకే పరిమితం కాకూడదు. స్వాతంత్ర్యానంతర కాలంలో ఎన్నడూ సంఘ సంస్కరణోద్యమాలకు తగినంత ప్రాముఖ్యం లభించలేదు. ఇప్పటికీ ఇదే పరిస్థితి. ఉదాహరణకు కుల సమస్యనే తీసుకుందాం. పార్టీ గతంలో చాలా సార్లు చెప్పినట్లుగానే గత రెండు దశాబ్దాలుగా దేశంలోని దళిత ప్రజానీకంలో పెద్ద కదలిక వచ్చింది. దళితుల ఆకాంక్షలకనుగుణంగా తలెత్తిన ఈ ఉద్యమాల వెనక వున్న ప్రజాతంత్ర అంశాలను ఎవరూ కాదనలేరు. రెండు వేల సంవత్సరాలకు పైగా దారుణమైన అణచివేతకు గురవుతూ వస్తున్న ఈ అణగారిన ప్రజలు తమ ప్రజాతంత్ర హక్కుల గురించి నిలదీయడం సమంజసమే. అదే సమయంలో తమకు తామే దళిత నాయకులమని ప్రకటించుకునే కొంతమంది ఈ ఉద్యమాలను పక్కదోవ పట్టించి అణగారిన ప్రజానీకాన్ని జాతి జీవన స్రవంతికి దూరంగా వుంచేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ తరహా నాయకత్వం తన స్వార్థ ప్రయోజనాలకోసం ఈ తరగతి ప్రజానీకాన్ని కులం చట్రం పరిధిలో వుంచాలనే చూస్తోంది. ఆర్థిక సమస్యలపై పోరాడుతూనే అంటరానితనానికి అలాగే అణచివేతకు వ్యతిరేకంగా సంస్కరణోద్యమాలు చేపట్టేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుంది.

తృతీయ ప్రత్యామ్నాయం ఆవశ్యకత

ముందుగా చెప్పినట్లుగా మనం నేడు ఒక వైపు ప్రపంచీకరణ, సరళీకరణ, ప్రైవేటీకరణ (ఎల్.పి.జి.) విధానాల రూపంలోనూ, మరో వైపు మతతత్వం రూపంలో రెండు భయంకరమైన సవాళ్ళను ఎదుర్కొంటు న్నాము. ఈ ఎల్.పి.జి. విధానాలను గత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించినప్పటికీ బి.జె.పి. నేతృత్వంలోని ప్రభుత్వం అదే విధానాలను అమితోత్సా హంతో అమలు చేస్తోంది. "రెండవ తరం సంస్కరణ"లను గురించి మాట్లాడటాన్ని బట్టి చూస్తే ఈ ప్రభుత్వం ఆ విధానాలను అమలు చేయడానికి ఎంత దృఢ సంకల్పంతో వుందో మనకు అర్థమవుతుంది. ఈ రెండవ తరం సంస్కరణలు పేదలపై మరిన్ని భారాలను మోపడంతో పాటు ధనికులకు మరిన్ని రాయితీలను కట్టబెడతాయి. గతంలో ఇదే శీర్షికల్లో పేర్కొన్నట్లు ఈ ప్రభుత్వం మన ప్రజాస్వామ్యపు లౌకిక, ఫెడరల్ వ్యవస్థను నాశనం చేయపూనుకున్నది. ఇది మన స్వతంత్ర భారత దేశంలోని అత్యంత సామ్రాజ్యవాద అనుకూల ప్రభుత్వంగా వుంది. కాల పరీక్షకు నిలిచిన మన శాంతియుత విదేశాంగ విధానాన్ని, నిరాయుధీకరణను, అలీన విధానాన్ని, సామ్రాజ్యవాద వ్యతిరేకతను విడనాడింది. ఇది అమెరికాతో సైనిక ఒప్పందాలు చేసుకొంది. ఇజ్రాయిల్‌తో సన్నిహిత సంబంధాలు పెట్టుకొంది. పాలస్తీనియన్ల న్యాయమైన సమస్యకు మద్దతివ్వడాన్ని నిలిపివేసింది. ఎస్.ఎ.డి.ఆర్. (సహారావీ అరబ్ రిపబ్లిక్)కు గుర్తింపును ఉపసంహరించుకొంది. మాంద్యం బారిన పడిన పశ్చిమ దేశాలను ఆదుకొనేందుకు వ్యవసాయ ఉత్పత్తులతో సహా మన దిగుమతులను సరళీకరించింది. దీనివల్ల మన రైతాంగం తీవ్ర కష్టాలపాలయ్యారు.

ఆర్.ఎస్.ఎస్. నేతృత్వంలోని మతతత్వ శక్తులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహాయాన్ని అందించడం ద్వారా బి.జె.పి. నేతృత్వంలోని ప్రభుత్వం మన దేశ సమైక్యత, సామరస్యానికి పెనుముప్పును కల్గిస్తోంది. కోల్‌కతాలో జరిగిన 16వ పార్టీ మహాసభ రాజకీయ తీర్మానంలో పేర్కొన్నట్లుగా బి.జె.పి. మామూలు బూర్జువా-భూస్వామ్య పార్టీ కాదు. ఇది కచ్చితంగా అభివృద్ధి నిరోధక పార్టీ. జాతీయ స్థాయి నుంచి దిగువ స్థాయి వరకూ వున్న వేలాది మత సంస్థలను అదుపు చేస్తున్న మతతత్వ-ఫాసిస్టు ఆర్.ఎస్.ఎస్. దీని వెనుకవుండి నడిపిస్తోంది. తమ కుటిల ప్రయోజనాలను నెరవేర్చుకొనేందుకు బి.జె.పి. నేతృత్వంలోని ప్రభుత్వం, ఆర్.ఎస్.ఎస్. అదుపులో వున్న సంస్థలు ఎంతదూరం వరకూ వెళ్ళగలవనే విషయంలో ఇటీవల గుజరాత్‌లో ముస్లింలపై జరిగిన మారణకాండ, ఆలయ సమస్యపై ప్రస్తుతమున్న తీవ్ర పరిస్థితి ఎలాంటి అనుమానాలనూ మిగల్చవు.

ఈ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, జాతీయ వ్యతిరేక విధానాలను ఓడించడం, ఆర్.ఎస్.ఎస్. నేతృత్వంలోని మతతత్వ శక్తుల కుటిల యత్నాలను గట్టిగా తిప్పికొట్టడమనేది నేడు మన ముందున్న అత్యంత ముఖ్యమైన సమస్యలు. ఇవి జరగకుంటే దేశం, ప్రజల భవిష్యత్ ఏ మాత్రం సురక్షితంగా వుండజాలదు. ప్రజల ఆలోచనలు బి.జె.పి.కి, ఎన్.డి.ఎ. భాగస్వాములకు

(మిగతా5వ పేజీలో)



ప్రకాశ్ కరత్

సామ్రాజ్యవాద వ్యతిరేకత

నేటి జీవన్మరణ సమస్య

కేంద్రంలోని వాజ్‌పేయి ప్రభుత్వం స్వతంత్ర భారతావనిలో సామ్రాజ్యవాదులకు అత్యంత సానుకూలదేశం" అని సిపిఎం 17వ అఖిల భారత మహాసభల రాజకీయ ముసాయిదా తీర్మానం అభివర్ణించింది. బిజెపి నాయకత్వంలోని ప్రభుత్వం సాధించిన ఈ 'ఘనత'ను 16వ మహాసభ అనంతర మూడున్నర సంవత్సరాల కాలం ధృవీకరించింది.

భారత సార్వభౌమత్వానికి నేడు ఎదురవుతున్నంత స్థాయిలో స్వాతంత్ర్యానంతర కాలంలో ఎన్నడూ ముప్పు ఎదురు కాలేదు. అమెరికాకు జూనియర్ భాగస్వామిగా ఉండాలన్న తన వాంఛను వాజ్‌పేయి ప్రభుత్వం నిస్సిగ్గుగా వెల్లడించుకుంది. అమెరికాకు భారతదేశం సహజసిద్ధమైన భాగస్వామి అంటూ వాజ్‌పేయి చేసిన ప్రకటన దీన్ని స్పష్టం చేస్తోంచె.

సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నినాదాలకు పరిమితం కాకుండా ఈ విధానాలను అవలంబిస్తున్న బిజెపిపై పోరాటంలో ఒక భాగం కావాలి.

1998లో బిజెపి కేంద్రంలో అధికార పగ్గాలు చేజిక్కించుకుంది. అప్పటి నుండి అమెరికా మన దేశానికి సంబంధించిన రాజకీయ, ఆర్థిక, సైనిక ఇతర రంగాల్లో గణనీయమైన ప్రభావాన్ని చూపుతోంది.

రాజకీయ రంగంలో చూసినట్లయితే తనను వ్యూహాత్మక భాగస్వామిగా చేసుకోమని భారత్ అమెరికాను ప్రాధేయపడుతోంది. వాజ్‌పేయి ప్రభుత్వం అధికారం చేపట్టిన తొలి దశలోనే ఈ క్రమంలో జస్వంత్‌సింగ్‌కు, స్ట్రాబ్ టోల్బోట్‌కు మధ్య చర్చలు జరిగాయి. దక్షిణాసియాలో తన ప్రాంతీయ భాగస్వామిగా భారత్‌ను చేర్చుకోమని తొలుత వత్తిడి తెచ్చింది వాజ్‌పేయి ప్రభుత్వమేనన్నది వాస్తవం. 1998 పోఖ్రాన్ అణు పరీక్షల అనంతర కాలంలో దీనికి వేదిక ఏర్పాటైంది. తనను భాగస్వామిగా గుర్తించాలని వాజ్‌పేయి ప్రభుత్వం అమెరికాను కోరింది. అణుసంపత్తి ఉన్న దేశంగా గుర్తింపు పొందే క్రమంలోనే అమెరికా గుర్తింపు కోసం ప్రభుత్వం వెంపర్లాడింది. కేంద్ర ప్రభుత్వ అణు విధానం కారణంగా దేశీయ వ్యవహారాల్లో మరింత సామ్రాజ్యవాదుల ఒత్తిడికి మార్గం కల్పించినట్లవుతుందని సిపిఎం 16వ మహాసభ ఆనాడే హెచ్చరించింది.

2000 సంవత్సరం మార్చిలో అప్పటి అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్ భారతదేశం సందర్శించినప్పుడే అమెరికాకు భారత్ జూనియర్ భాగస్వామిగా ఉండేందుకు రంగం సిద్ధం అయింది. అమెరికా నాయకత్వంలోని కమ్యూనిటీ ఆఫ్ డెమోక్రసీస్‌లో భారత్ కూడా భాగమని ప్రకటించబడింది. జస్వంత్ సింగ్ ఓ అడుగు ముందుకువేసి ప్రజాస్వామిక దేశాలు మాత్రమే అలీనోద్యమంలో ఉండేందుకు అర్హమైనవని నామ్ సమావేశంలోనే ప్రకటించే స్థాయికి వెళ్లారు.

అమెరికా ప్రభుత్వాన్ని మోసేందుకు వాజ్‌పేయి ప్రభుత్వం అత్యుత్సాహాన్ని ప్రదర్శించింది. జాతీయ క్షిపణి రక్షణ వ్యవస్థ కోసం అమెరికా ప్రణాళికలు ప్రకటించినప్పుడు వాటికి ప్రపంచ దేశాల్లో మద్దతు ప్రకటించిన తొలి దేశం భారతదేశమే. ప్రపంచంలోనూ, ప్రాంతీయంగానూ అమెరికా ఆధిపత్యానికి గులాం అనే పరిస్థితి ప్రారంభమైంది. ప్రపంచ ఉగ్రవాదంపై అమెరికా ప్రకటించిన యుద్ధానికి అడగకుండానే మద్దతు ప్రకటించేదాకా అది వెళ్లింది. ఆఫ్ఘనిస్తాన్‌పై దాడుల అనంతరం అమెరికా సేనలు మధ్య ఆసియా ప్రాంతంలో శాంతి, సుస్థిరతలు కాపాడే వంకతో తిష్ట వేయడాన్ని కూడా వాజ్‌పేయి ప్రభుత్వం బహిరంగంగా సమర్థిస్తోంది. ప్రపంచ అంశాలపై అమెరికాకు అత్యంత సన్నిహిత దేశాలైన ఇజ్రాయిల్, జపాన్, లేదా బ్రిటన్ వంటి దేశాలు తీసుకునే వైఖరికి, భారతదేశ వైఖరికి పెద్ద తేడా ఏమీ కనిపించడం లేదు.

వివిధ రంగాల్లో లొంగుబాటు

రాజకీయ రంగంతో పాటు ఆర్థిక రంగంలో కూడా అమెరికా ఒత్తిడికి వాజ్‌పేయి ప్రభుత్వం ఓ పద్ధతి ప్రకారం దాసోహమంటోంది. 1996లో ఓ పదమూడు రోజుల పాటు దేశాన్ని పరిపాలించే అవకాశాన్ని చేజిక్కించుకున్న వాజ్‌పేయి ప్రభుత్వం అప్పట్లో ఎన్‌రాన్ కంపెనీకి చట్ట విరుద్ధంగా కౌంటర్ గ్యారంటీపై అనుమతి మంజూరు చేసింది. దభోల్ కంపెనీ దివాళా తీసినా, అమెరికాలో ఎన్‌రాన్ కుప్పకూలినా బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు. ఎన్‌రాన్ కంపెనీతో ఒప్పందాల విషయంలో వెనక్కి పోవద్దని భారతదేశంలో అమెరికా రాయబారి రాబర్ట్ బ్లాక్ విల్ పదే పదే వాజ్‌పేయి ప్రభుత్వాన్ని హెచ్చరించే స్థితికి వెళ్ళాడు. అలాచేస్తే అమెరికా పెట్టుబడులు దేశాన్ని వదిలి వెళిపోతాయని బెదిరించాడు. ఆయన చేసిన హెచ్చరికలతో ఎన్డీఎ ప్రభుత్వం తల వొంచి లొంగి పోయింది. ప్రస్తుతం బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలు అమెరికా, అక్కడి బడా బహుళ జాతి సంస్థల ప్రయోజనాల కోసమే. రక్షణ రంగంలో సైతం ప్రయివేటు పెట్టుబడిని అనుమతించాలని, విదేశీ కంపెనీలకు అవకాశం కల్పించాలని వాజ్‌పేయి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం గమనిస్తే వీరు తమ తొలి నినాదమైన 'స్వదేశీ' నుండి ఎంత దూరం వెళ్లిపోయారో అవగతం అవుతుంది.

భారతదేశాన్ని ఒక గొప్ప శక్తిగా తయారు చేయాలనేది బిజెపి-ఆర్ఎస్ఎస్ కల. ఇందు కోసం ఈ శక్తులు యుద్ధోన్మాదాన్ని, సైనిక శక్తిని ఉపయోగించాలని చూస్తున్నాయి. ఈ స్థితి రావాలంటే సామ్రాజ్యవాద అధినేతకు నమ్మకమైన బంటుగా ఉండాలనేది బిజెపి ప్రాపంచిక దృష్టి. పాకిస్తాన్ కంటే తానే అమెరికాకు నమ్మిన బంటు అనే వాతావరణం కల్పించేందుకు వాజ్‌పేయి ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. భారతదేశానికి రక్షణ సంబంధిత సాంకేతిక పరిజ్ఞానం

అందించడంపై ఉన్న నిషేధం తొలగక మునుపే 1999లో భారత ప్రభుత్వం తనంతట తానుగా పరస్పర సైనిక మార్పిడులు పునప్రారంభించాలనే అమెరికా ప్రతిపాదనకు తలకాయ ఊపింది. అప్పటికి ఇంకా అనేక నిషేధాలు భారతదేశంపైన ఉన్నాయి. అంతర్జాతీయ సైనిక మార్పిడి, శిక్షణ (ఐఎంఇటి) ద్వారా భారత సైన్యంలోకి చొరబడాలని అమెరికా కోరుకుంటోంది. ఓ సంవత్సర కాలం అనంతరం ఇదే కార్యక్రమం క్రింద పాకిస్తాన్‌తో సైనిక శిక్షణ, మార్పిడి కార్యక్రమాన్ని అమెరికా ప్రారంభించింది. పాకిస్తాన్‌తో ఈ కార్యక్రమంలో పాల్గొనని పక్షంలో 'మాకుగా మేము మమ్మల్ని నష్టపర్చుకున్నట్లు అవుతుంద'ని అమెరికా ఉపాధ్యక్షుడు డిక్‌చెనిచెప్పి పాకిస్తాన్‌తో ఈ కార్యక్రమ నిర్వహణను సమర్ధించుకున్నారు. ప్రస్తుతం అమెరికా తన భావజాలాన్ని భారత సైన్యంలోకి కూడా ప్రవేశపెట్టగలుగుతోంది.

ప్రమాదకర ప్రభావాలు

అమెరికాతో పెరుగుతున్న 'సాన్నిహిత్యాన్ని' కేవలం విదేశాంగ విధానానికి మాత్రమే పరిమితం చేసి చూడకూడదు. భారత అంతర్గత వ్యవహారాలపై కూడా దీని ప్రభావం ఎంతో ఉంటుంది. పెరుగుతున్న అమెరికా, విదేశీ పెట్టుబడుల వెల్లువ దేశ రాజకీయ వ్యవస్థపై కూడా ప్రభావం కనబర్చుతోంది. కార్మికులకు రక్షణలు తొలగించేలా కార్మిక చట్టాల్లో మార్పులు తేవాలని డిమాండ్లు ముందుకు వస్తున్నాయి. విదేశీ కంపెనీలు యూనిట్లు నెలకొల్పుకుని ఉన్న ప్రత్యేక ఆర్థిక మండలల్లో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల హక్కులు హరించాలని ప్రయత్నాలు సాగుతున్నాయి. కార్మిక వర్గంపై కొత్త వ్యవస్థను రుద్దబోతున్నారనేందుకు ఇవి సూచికలు. బిజెపి-ఆరెస్సెస్ మతోన్మాదం అమెరికా సామ్రాజ్యవాదానికి పెద్ద ఆందోళన కల్గించే అంశమేమీ కాదు. ఇస్లాం ఛాందసవాదం పట్ల ఏదైతే వైఖరిని కలిగి ఉందో అదే వైఖరిని దీని పట్ల కూడా కలిగి ఉంది. తన సామ్రాజ్యవాద ప్రయోజనాలకు అనుగుణంగా ఉన్నంత కాలం సౌదీ అరేబియా వ్యవస్థను అమెరికా సామ్రాజ్యవాదం కావలించుకుంది. దశాబ్దాల తరబడి అంటకాగింది. తన వస్తువులకు మార్కెట్, తన పెట్టుబడులకు అనువైన వాతావరణాన్ని కల్పించగల కారణంగా హిందూత్వ వాదులతో కూడా సామ్రాజ్యవాదులు సర్దుకుపోగలరు. అమెరికా ప్రవేశపెట్టిన స్వేచ్ఛామార్కెట్లు, ప్రయివేటీకరణ విధానాలు ఇప్పటికే రాజకీయ ప్రకంపనలు పుట్టిస్తున్నాయి. అమెరికా మార్కు ప్రజాస్వామ్యంతో కార్మిక, శ్రామిక వర్గాల ప్రజాస్వామిక హక్కులు హరించివేయబడుతున్నాయి. అధ్యక్ష తరహా పాలన కావాలని బిజెపి డిమాండ్ చేయడం యాదృచ్ఛికమేమీ కాదు. తన పెత్తందారి పోకడలకు అది అత్యంత అనువైనదిగా ఉండటమే ఇందుకు కారణం. కనుక బిజెపి ప్రభుత్వం అధికారంలో ఇంకా కొనసాగడం అంటే దేశంలోకి నిరాఘాటంగా అమెరికా సామ్రాజ్యవాదం చొచ్చుకు వచ్చేందుకు మరిన్ని అవకాశాలు కల్పించడమే. అనేక రంగాల్లో భారత సార్వభౌమాధికారం మంటగలుస్తోంది. దేశ పరిస్థితుల్లో తలెత్తిన ఈ ముఖ్యమైన మార్పును సిపిఎం 17వ మహాసభ పరిగణనలోకి తీసుకుంటోంది. అది భారతదేశం, దాని ప్రజల ముందు పొంచి ఉన్న ముప్పును కూడా మహాసభ చర్చిస్తోంది. బూర్జువా-భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాలలో సామ్రాజ్యవాద వ్యతిరేకత ఒక ప్రత్యేక అంశంగా మరెంతోకాలం ఉండబోదు. దేశ ప్రభుత్వ రంగ సంస్థలను, లక్షలాది రైతుల జీవన స్థితిగతులను, యువత బంగారు భవిష్యత్తును నాశనం చేస్తున్న విధానాలు, అందుకు ఆస్కారం కలిగిస్తున్న సామ్రాజ్యవాద అనుకూల విధానాలను, దేశ సార్వభౌమాధికార విధ్వంసాన్ని అడ్డుకునేందుకు పోరాటాలు జరగాలి. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటం నినాదాలకు పరిమితం కాకుండా ఈ విధానాలను అవలంబిస్తున్న బిజెపిపై పోరాటంలో ఒక భాగం కావాలి.

దేశ చరిత్రలో కీలకమైన ఈ మలుపులో అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగుబాటు ప్రదర్శిస్తున్న పాలకులపై పోరాటానికి వామపక్ష, ప్రజాస్వామిక, దేశభక్తియుత శక్తులకు స్పష్టమైన పథనిర్దేశాన్ని సిపిఎం 17వ మహాసభలు ఇస్తాయి.

సవాళ్లను అధిగమించగలం

(3వ పేజీ తరువాయి)

వ్యతిరేకంగా మారిపోతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. 1998 మార్చిలో ఎన్.డి.ఏ. అధికారంలోకి వచ్చిన అనంతరం జరిగిన 23 అసెంబ్లీ ఎన్నికలకు గాను ఈ కూటమి 19 రాష్ట్రాలలో ఓడిపోయింది. అయితే ఈ రాష్ట్రాలలో వేటిలోనూ బి.జె.పి. నేతృత్వంలోని కూటమికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయం ముందుకు రాలేదు. దీనికి కారణం చాలా స్వల్పమైనదే. కాంగ్రెస్ తన పునాదిని కోల్పోయింది. అది అవలంబించిన ఎల్.పి.జి. విధానాలు, అవినీతి కుంభకోణాలు, బాబ్రీమసీదు సమస్య విషయంలో మతతత్వ శక్తులకు లొంగిపోవడం మూలంగా అది 1996 ఎన్నికల్లో పరాజయం పాలయింది. 1998, 1999లో దాని లోక్‌సభ స్థానాలు ఇంకా తగ్గిపోయాయి. ప్రస్తుతం దానికున్న లోక్‌సభ స్థానాలు తొలి సాధారణ ఎన్నికల తరువాత ఎన్నడూ లేనంత తక్కువగా వున్నాయి. అయితే దురదృష్టవశాత్తూ అనేక రాష్ట్రాలలో బి.జె.పి.ని లేదా దాని మిత్రపక్షాలను ఓడించాలంటే అనేకరాష్ట్రాల ప్రజలకు కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామ్నాయంగా వుంది. గత నాలుగేళ్ళలో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, పంజాబ్, అస్సాం, ఉత్తరాంచల్‌లో ఇదే జరిగింది. ఏదైనా రాష్ట్రంలో మరో తగిన శక్తి వుంటే కాంగ్రెస్‌కు బదులు ప్రజలు దానికే ఓటు చేసి వుండేవారు. యు.పి.లో జరిగింది కూడా యిదే.దేశంలో బి.జె.పి., కాంగ్రెస్‌లు ఒకదాని తరువాత ఒకటి అధికారంలోకి వచ్చి రెండుపార్టీల వ్యవస్థ వస్తుందేమోనన్న భయాన్ని ఇది రేకెత్తిస్తోంది. కాంగ్రెస్ మతతత్వ పార్టీ కానప్పటికీ అది యింకా అవే వినాశకర విధానాలను అవలంబిస్తోంది. ఇటీవల కాలంలో అది ప్రభుత్వరంగ రక్షణ గురించి కొద్దిగా గళం విప్పడం ప్రారంభించింది. అయితే దేశం మొత్తంగా తీసుకుంటే సి.పి.ఐ.(ఎం), మొత్తంగా వామపక్షం ఒక పెద్ద శక్తిగా లేకపోవడం బాధాకరమైన అంశం. వాటి ప్రభావం యింకా కొన్ని రాష్ట్రాలకే పరిమితమై వుంది. ఈ నేపథ్యంలోనే సి.పి.ఐ. (ఎం) తృతీయ ప్రత్యామ్నాయం నినాదాన్నిచ్చింది. లోక్‌మోర్చా ఏర్పాటు అనేది ఆ దిశగా చేపట్టిన ఒకచర్య మాత్రమే. ప్రస్తుతమున్న తృతీయ శక్తి ఆవశ్యకతలో యిదొక భాగం మాత్రమే. ప్రస్తుతం లోక్‌మోర్చాలో సమాజ్‌వాది పార్టీ, జె.డి.(ఎస్), నాలుగు వామపక్ష పార్టీలు మాత్రమే వున్నాయి. కానీ బి.జె.పి. ఒంటరిపాటయితే మరిన్ని పార్టీలు ఇందులో చేరే అవకాశముంది. ఈ పార్టీలన్నీ ఎల్.పి.జి. విధానాలను, మతతత్వాన్ని ఒకే రకమైన తీవ్రతతో వ్యతిరేకించడం లేదనే విషయాన్ని ఇక్కడ మనం గుర్తించాలి. కొన్ని ప్రత్యేక అంశాలపై మోర్చా భాగస్వాముల మధ్య విభేదాలు కూడా వుండే అవకాశముంది. కొన్ని పార్టీలు యిందులోకి వస్తూ పోతూ కూడా వుండవచ్చు. అయినప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో అది అత్యంత ఆవశ్యకం.

స్వతంత్ర చొరవ

అయితే లోక్‌మోర్చాను పటిష్టపరుస్తూ, క్రియాశీలకం చేస్తూనే మనం వామపక్ష, ప్రజాతంత్ర ఫ్రంట్ దిశగా కదలాలి. ప్రస్తుత దశలో అదే నిజమైన ప్రత్యామ్నాయం. దీనికోసం ఉమ్మడి, స్వతంత్ర పోరాటాలను నిర్వహించాల్సిన అవసరం వుంది. ఉమ్మడి పోరాటాల విషయానికొస్తే ఉమ్మడి ఫ్రంట్ ఎత్తుగడలను మనం సక్రమంగా అవలంబించడం లేదన్న విషయాన్ని అంగీకరించాల్సి వుంటుంది. ఇతర పార్టీల వెంట వున్న ప్రజలను క్రియాశీలకం చేసి, వారిని చేరుకోవడమే ఈ ఎత్తుగడ ముఖ్య ఉద్దేశం. అయితే మనం దీనిని అనుసరిస్తున్నప్పుడు కొన్ని సందర్భాలలో మన స్వతంత్ర గుర్తింపును, మన వెనుక వున్న ప్రజాబాహుళ్యాన్ని కూడా కోల్పోయే పద్ధతిలో వ్యవహరిస్తున్నాము. ఇలా జరగకుండా మనం జాగ్రత్తపడాలి. అయితే ఇతరులను ఆకర్షించే శక్తి సామర్థ్యాలనేవి ప్రధానంగా మన స్వతంత్ర చొరవలపై ఆధారపడి వుంటాయి. లేకుంటే మనం వారికి తోకలుగా మారే ప్రమాదముంది. పార్టీ నిరంతరాయంగా అన్ని స్థాయిల్లోనూ క్రియాశీలంగా వుండాలి. జె.సి.పి. (జపాన్ కమ్యూనిస్టు పార్టీ) అనుభవం ఒక విలువైన ఉదాహరణగా యిక్కడ మనకు ఉపయోగపడుతుంది. జపాన్‌లో జె.సి.పి. కార్యకర్తలు ఏ ఒక్క సమస్యను కూడా విస్మరించడంలేదు. అది ఎంత చిన్నదిగా వున్నప్పటికీ వారు దానిని విస్మరించడంలేదు. ఒక ప్రాంతంలో జె.సి.పి. కార్యకర్తలు వేళ్ళపై లెక్కించదగిన సంఖ్యలో వున్నప్పటికీ వారు జోక్యం చేసుకొని ప్రజలను కదిలిస్తున్నారు. మనం వారి ఉదాహరణను అనుసరించాలి. సాల్కియా తీర్మానం నొక్కి చెప్పినట్లుగా స్థానిక స్థాయిలో సాధ్యమైన అన్ని మార్గాలలో చొరవను పెంచుకోవాలి. సైద్ధాంతిక విద్య, నిరంతర దిద్దుబాటు ద్వారా స్వతంత్ర చొరవలను, గమన శీలతను చూపడం ద్వారానే మనం వామపక్ష, ప్రజాతంత్ర కూటమిని నిర్మించే దిశగా కదలగలమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. తద్వారా దేశంలో ప్రజల ప్రజాతంత్ర కూటమిని, ప్రజల ప్రజాతంత్ర విప్లవాన్ని తేవడం ద్వారా సులభంగా సోషలిజం దిశగా కదలగలుగుతాము. మనముందున్న ఈ లక్ష్యాలపై ప్రత్యేక దృష్టి పెడుతూ ఈ 17వ పార్టీ మహాసభ మన దేశంలోని కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో మరో మైలురాయిగా నిలిచి వుండాలని మనం ఆశిద్దాం.

సీతారాం ఏచూరి

దివాళాకోరు పెట్టుబడి విధానంపై పోరాటం ఉధృతం చేయాలి

1992 జనవరిలో జరిగిన 14వ అఖిలభారత మహాసభలలో కొన్ని సైద్ధాంతిక అంశాలపై తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత సరిగ్గా పదేళ్లకు ప్రస్తుత 17వ అఖిల భారత మహాసభలు జరుగుతున్నాయి. మార్క్సిజం-కమ్యూనిజానికి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా తీవ్ర దుష్ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఈ మహాసభలు జరుగుతున్నాయి. 'సిద్ధాంతానికి కాలం చెల్లింది' ,"చరిత్రకు చరమగీతం" వంటి సూత్రాలు ఊపందుకుంటున్నాయి. మానవ పురోగతిలో పెట్టుబడిదారీ విధానమే అత్యున్నత, చివరి దశగా చూపుతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో సిపిఎం ఇలా పేర్కొంటున్నది. "దుష్ప్రచారం నిరంతరం కొనసాగుతున్నా, సోషలిజానికి ఎదురుదెబ్బలు తగిలి పెట్టుబడిదారీ విధానమే శాశ్వతమని ప్రచారం జరుగుతున్నా గతంలో వలెనే ఇప్పుడు కూడా మానవాళి ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలను పెట్టుబడిదారీ విధానం పరిష్కరించలేదని రుజువైంది."

> 'దుష్ప్రచారం నిరంతరం కొనసాగుతున్నా, సోషలిజానికి ఎదురుదెబ్బలు తగిలి పెట్టుబడిదారీ విధానమే శాశ్వతమని ప్రచారం జరుగుతున్నా గతంలో వలెనే ఇప్పుడు కూడా మానవాళి ఎదుర్కొంటున్న అనేక ప్రధాన సమస్యలను పెట్టుబడిదారీ విధానం పరిష్కరించలేదని రుజువైంది.'

సోవియంట్‌లోనూ, తూర్పుయూరప్ దేశాలలోనూ సోషలిజం కూలి పోవడానికి దారితీసిన అనేక కారణాల విశ్లేషణల సంగతలా ఉంచితే పెట్టుబడిదారీ విధానం గురించి 14వ మహాసభ తీర్మానం ఇలా పేర్కొన్నది. దాని సహజ స్వభావం, అంతర్గత గతితర్క సూత్రాలను బట్టి చూసినా పెట్టుబడిదారీ విధానం సంక్షోభరహితమైనది కాదని తేలుతుంది. మనిషిని మనిషి, దేశాన్ని దేశం దోచుకోవడం మరింత తీవ్రతరం గావించడం దాని సహజగుణం. కాపిటల్‌లో మార్క్స్ ఇలా పేర్కొన్నారు " తగినంత లాభం కోసం పెట్టుబడి దేనికైనా తెగిస్తుంది. 10 శాతం లాభాలు వస్తాయనుకుంటే ఎక్కడికైనా వెళుతుంది. 20 శాతం లాభాలు వస్తాయనుకుంటే ఎంతో ఆపేక్షతో వెళుతుంది. 50 శాతం లాభాలు వస్తే మరింత సాహసోపేతంగా వ్యవహరిస్తుంది. 100 శాతం లాభాలు వస్తే మానవతా నియమాలనన్నిటినీ కూలదోయడానికి పెట్టుబడి వెనుకాడదు. 300 శాతం లాభాలను ఆర్జిస్తే అది ఏ నేరం చేయడానికైనా సిద్ధమౌతుంది. ఎంతటికైనా తెగిస్తుంది. చివరికి యజమానిని ఉరితీయడానికి కూడా." ఇంకా ఆ తీర్మానం ఇలా పేర్కొంది " మానవ పురోగతి పరిణామ క్రమంలో ప్రజాపోరాటాల గణనీయమైన ప్రభావాన్ని ఈ శతాబ్దంలోని అనేక మలుపులు, ఎత్తుపల్లాలు, విజయాలు, పరాజయాలు ముఖ్యంగా 1917నుండి జరిగిన కీలక పరిణామాలు ప్రతిబింబిస్తాయి. ఈ కాలంలో వచ్చిన విప్లవాలు చరిత్రలో గుణాత్మకమైన మార్పులు తీసుకువచ్చాయి. ఆధునిక నాగరికతపై చెరగని ముద్ర వేశాయి. మానవ నాగరికత నుండి ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులను వేరుచేయజాలమన్న స్పృహ కలిగింది. ప్రజల జాతీయ, సామాజిక స్వేచ్ఛా క్రమం సంక్లిష్టమైనదిగానూ, పూర్తి చేయడానికి చాలా కాలం పట్టేదిగానూ ఉంది. పెట్టుబడిదారీ విధానం నుండి సోషలిజానికి ఒక్క ఉదుటున మార్పు సంభవించదని, దానికి సుదీర్ఘకాలం ఉధృత పోరాటం జరపాల్సి ఉంటుందని చరిత్ర నేర్పిన పాఠం. అలాగే సోవియట్ యూనియన్, ఇతర తూర్పు యూరప్ దేశాలలలో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ అనుకున్నంత తేలికైన పని కాదని చరిత్ర చెబుతోంది."

ఇవాళ, సరిగ్గా దశాబ్ద కాలం తర్వాత ఈ రెండు విశ్లేషణా దృక్కోణాలూ ప్రామాణికమైనవిగా నిలిచాయి. పెట్టుబడిదారీ ప్రపంచం ఇపుడు చాలా తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. అది ఎంత తీవ్రంగానంటే ప్రపంచంలోని 30 ధనిక దేశాలతో కూడిన ఓఇసిడి దేశాలలో ఆర్థిక మాంద్యం 2001లో 1 శాతం, 2002లో 1.2 శాతం ఉంది. 2000 లో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 4.2 శాతం వృద్ధి సాధిస్తే ఇపుడు అది 2.4 శాతానికి పడిపోయింది. తొంభయ్యవ దశకం రెండవ అర్ధభాగంలోనే ఈ సంక్షోభం ప్రారంభమైనట్లు గుర్తించారు.

సరళీకరణ, ప్రపంచీకరణ పేరుతో వర్ధమాన దేశాలలో దోపిడీని తీవ్రతరం చేసిన ప్రపంచ ఆర్థిక దాడి లాభాల వేటలో ప్రపంచవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడుల అంతర్జాతీయీకరణను మరింత ముమ్మరం గావించింది. తొంభైల రెండవ అర్ధభాగంలో దక్షిణాసియా టైగర్లను ముంచెత్తిన ఆర్థిక సంక్షోభం దగ్గరదగ్గర ప్రపంచంలోని అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలనూ తాకింది. ఈ దేశాలన్నీ 2001 ప్రారంభంలో సంభవించిన ప్రస్తుత ఆర్థికమాంద్యానికి తమ వంతు తోడ్పడ్డాయి.

ప్రస్తుత ప్రపంచీకరణకు రెండు లక్షణాలున్నాయి. అవి 1. ఉపాధిరహిత అభివృద్ధి 2. అసమానతలను మరింత విస్తృతం గావించడం. ఈ రెండు లక్షణాల తీవ్రతను బట్టే ప్రపంచ జనాభాలో అత్యధిక భాగం పేదరికంలో కూరుకుపోతున్నారు. పెట్టుబడిదారీ విధానంలోని ప్రాథమిక వైరుధ్యం (సామాజిక ఉత్పత్తికి, వ్యక్తిగత ఆస్తికి మధ్య) వ్యవస్థను 'అధిక ఉత్పత్తి' సంక్షోభం దిశగా నడిపిస్తున్నది. అత్యధిక జనాభా అంతర్జాతీయ మార్కెట్ వెలుపలే ఉండిపోవలసి వస్తుండడంతో ప్రపంచీకరణ ప్రస్తుతం నిలబడలేకపోతున్నది. స్థూలంగా జరుగుతున్నదిదీ. లాభాల కోసం ప్రపంచ జనాభాలో అత్యధిక భాగాన్ని పేదరికానికి గురిచేస్తున్న ప్రపంచీకరణ క్రమం ప్రత్యక్ష ఫలితమే ప్రస్తుత ప్రపంచ మాంద్యం. ఒక్కమాటలో చెప్పాలంటే ప్రపంచ వినియోగ మార్కెట్ కుదించుకుపోతున్నది.

మూడు ప్రధాన పెట్టుబడిదారీ దేశాలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోవడం ప్రస్తుత ప్రపంచ మాంద్యంలో కళ్లకు కడుతున్న వాస్తవం. అమెరికాలో 2000-2001 సెప్టెంబర్ మధ్య మాంద్యం మొదలైన తర్వాత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటు సగానికి పైగా పడిపోయింది. యూరోపియన్ యూనియన్‌లో 3.4 శాతం నుండి 1.9 శాతానికి, జపాన్‌లో 2001లో 1.8 శాతం నుండి -0.5 శాతానికి పడిపోయింది. దీని ఫలితంగా ఇదే కాలంలో అమెరికాలోని అన్ని ఆర్థికేతర సంస్థల 'పన్ను చెల్లించడానికి ముందు లాభాలు' 26 శాతానికి పడిపోయాయి. 1930 మాంద్యం తర్వాత ఇంత తక్కువ స్థాయిలో పడిపోవడం ఇదే ప్రథమం.

అలాగే యూరోపియన్ యూనియన్‌లోని 12 దేశాలలో పారిశ్రామికోత్పత్తి 4.1 శాతానికి పడిపోయింది. నిరుద్యోగం ఇప్పటికే 8.4 శాతానికి చేరుకుని రెండంకెల దిశగా ఉరకలు వేస్తున్నది. ఈ దేశాలలోని స్థూల జాతీయోత్పత్తిలో ప్రతి ఒక్క డాలరుకు గాను ప్రభుత్వ ప్రైవేటు రుణాలలో 1.82 డాలర్లను చెల్లించాల్సి వస్తున్నది. ప్రపంచంలో రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వెలుగొందిన జపాన్ ఇపుడు కుప్పకూలిపోవడానికి సిద్ధంగా ఉంది. దాని రుణాలు 7.5 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఆ దేశ స్థూల జాతీయోత్పత్తికి ఇవి 2.4 రెట్లు ఎక్కువ. ఇందులో ప్రభుత్వ రుణమే జిడిపికి 1.3 రెట్లు అదనంగా ఉంది. ఇపుడు మాంద్యం ప్రతి ద్రవ్యోల్బణం దిశగా కదులుతున్నది. నెలకు 18 వేల దివాలాలు చోటు చేసుకుంటున్నాయి. గత 17 ఏళ్లలో ఎన్నడూ ఇంత దయనీయమైన పరిస్థితి లేదు. నిరుద్యోగం 55 ఏళ్లలో ఎన్నడూ లేనంత స్థాయికి చేరుకున్నది.

ఫైనాన్స్ పెట్టుబడి అంతర్జాతీయీకరణ

అంతర్జాతీయ ఫైనాన్స్ పెట్టుబడి పెద్ద బెలూన్‌లాగా పెరిగిపోయి పేలిపోవడానికి సిద్ధంగా ఉంది. స్పెక్యులేటివ్ ఫైనాన్స్ కార్యకలాపాలు కూడా నిలకడలేని స్థాయికి చేరుకున్నాయి. వెయ్యికోట్ల ప్రాథమిక పెట్టుబడులతో ఉన్న షేర్ల విలువ కేవలం ఎనిమిదేళ్ల కాలంలో 800 రెట్లు పెరిగిపోయింది. అనేక భ్రమలకు కారణమైన ఈ "మిధ్యా" సంపద ఇవాళ ముక్కలైపోతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రధాన స్టాక్ మార్కెట్లన్నీ కుప్పకూలిపోతున్నాయి. 4వేల ఐటి కంపెనీల షేర్ల లిస్టింగ్‌తో ఉన్న నాస్‌డాక్ 2001లో 66.42 శాతానికి పడిపోయింది. గత ఆరేళ్లలో ఈ కంపెనీలు లాభాల బాటను వీడి నష్టాల సుడిగుండంలో చిక్కుకున్నాయి. ఏడాది వ్యవధిలో షేర్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన సాధారణ ఇన్వెస్టర్లనేకమంది ట్రిలియన్ డాలర్లను నష్టపోయారు.

సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మధ్య మరింత సౌహార్ద్రత పెంచేందుకు కృషిచేయడం, సామ్రాజ్యవాదంపై ప్రపంచ వ్యాపిత ఎదురుదాడి ప్రారంభించడమే ఇప్పుడు మన ముందు 17వ పార్టీ మహాసభలో ఉన్న కర్తవ్యం.

ఈ ఫైనాన్స్ పెట్టుబడులు అభివృద్ధిచెందిన దేశాలలో సైతం తక్కువ వృద్ధి రేటుతోబాటు అధిక నిరుద్యోగానికి కారణమయ్యాయి. అంతర్జాతీయ స్పెక్యులేటర్లను సంతృప్తి పరచడం కోసం పన్ను రేట్లను తగ్గించడం, ద్రవ్యలోటుపై పరిమితులు విధించడం వంటి వాటి వల్ల ఇలా జరిగింది. ఇంకా ప్రభుత్వాలు కూడా వ్యయాలను తగ్గించుకోవాల్సి రావడం, తద్వారా ఉద్యోగాలను, దేశీయ డిమాండ్‌ను తగ్గించాల్సి రావడం తక్కువ అభివృద్ధి రేట్లకు కారణమైంది. అమెరికాలో 2001లో వడ్డీరేట్లను తొమ్మిది రెట్లు తగ్గించారు. ఇంత చేసినా మాంద్యం పోకడలను వారు అదుపుచేయలేకపోయారు. ఆర్థిక వ్యవస్థ ప్రతిద్రవ్యోల్బణం (డిఫ్లేషన్) బాటన పయనిస్తుండడంతో ఆదాయాలు పడిపోయి అనేక ప్రభుత్వాలు పెద్దఎత్తున అప్పులు చేయాల్సి వచ్చింది. అప్పులు, ప్రతిద్రవ్యోల్బణం రెండూ ప్రపంచ మాంద్యానికి ఉపకరిస్తూ వర్ధమాన దేశాలను పెద్దఎత్తున దెబ్బతీస్తున్నాయి. మరోవైపు మన 14వ మహాసభలో చెప్పినట్లుగా మాజీ సోవియట్ యూనియన్, తూర్పు ఐరోపా దేశాల్లో పెట్టుబడిదారీ విధాన పునరుద్ధరణ లక్షలాది ప్రజల క్లేశాలకు కారణమైంది. ఈ దేశాలన్నీటా ఇరవైవ శతాబ్దంలోనే ఎన్నడూ ఎరుగని రీతిలో విస్తారమైన జనాభా జీవన ప్రమాణాలు తీవ్రంగా దిగజారిపోయాయి. రష్యాలో ఆరేళ్లలో 80 శాతం ప్రజలు దారిద్ర్య రేఖ దిగువకు దిగజారిపోయారు. ప్రజలకు సోషలిజం సమకూర్చిన అత్యంత భద్రతతో కూడిన జీవనం వారికి లేకుండా పోయింది. మరోవైపు ఆర్థిక వ్యవస్థ పతనం కావడంతో వారి ఉపాధి కూడా దెబ్బతిని పోయింది. మాజీ సోవియట్ యూనియన్‌కు చెందిన అన్ని దేశాల్లోనూ దారిద్ర్య రేఖకు దిగువనున్న వారి సంఖ్య రెండు శాతం నుండి 21 శాతానికి పెరిగింది. అంకెల్లో చూస్తే కోటి 40 లక్షల నుండి 12 కోట్లకు పెరిగింది. ఈ దేశాల్లోకూడా బాగా దెబ్బతిన్నవారు పసిపిల్లలు. రష్యన్ ఫెడరేషన్‌లో 62 శాతం పిల్లలు దారిద్ర్య రేఖకు దిగువ జీవిస్తున్నారు. ఈ దేశాల్లో నిజానికి జనాభా తగ్గిపోతున్నది. ఇరవయ్యో శతాబ్దంలో శాంతికాలంలో ఏ దేశంలోనూ ఇలా జరగలేదు. ఈ దేశాల్లో నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణం ఆకాశాన్ని అంటింది.

ఇతర మాజీ తూర్పు యూరప్ దేశాల్లోనూ, జర్మనీలోనూ పరిస్థితి అదే. ఉభయ జర్మనీలు విలీనమై దశాబ్దం గడిచిన తరువాత ఈ నాడు చూస్తే వాస్తవంగా జరిగింది విలీనం కాదని తూర్పు జర్మనీని పశ్చిమ జర్మనీ ఆక్రమించుకున్నదనీ అర్థమవుతుంది. మాజీ తూర్పు జర్మనీ విపరీతమైన నిరుద్యోగం, సాంఘిక అభద్రత, జీవన ప్రమాణాలు పడిపోవడం అనే జబ్బులతో కునారిల్లుతోంది.

ఆవిధంగా ఈ దేశాల్లో పెట్టుబడిదారీ వ్యవస్థ పునరుద్ధరణ జరిగినా ప్రజల జీవన స్థాయిలో మార్పురాదని సిపిఐ(ఎం) 14వ మహాసభ చెప్పిన విషయం సరైనదేనని తేలింది. ఈ దేశాల్లో మాటలకందని మహా ఘోరం జరుగుతోంది. పెట్టుబడి ఈ దేశాలను, ప్రజలను అత్యంత అనాగరిక పద్ధతిలో కొల్లగొడుతోంది.

అందువల్ల దశాబ్దం తరువాత మనం నివసిస్తున్న ప్రపంచం విస్తారమైన ప్రజానీకానికి మరింత దుర్భరమైపోయింది. పెరిగిన ఈ దోపిడీకి వ్యతిరేకంగా పోరాటాలు కూడా పెరిగి తీరుతాయి. సియాటెల్ నుండి జినోవా వరకు జరిగిన ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలు ఈ విషయాన్నే తెలియజేస్తున్నాయి. అనేక దేశాల్లో కమ్యూనిస్టు శక్తులు పునరేకీకృతమవుతున్నాయి. వీటి మధ్య సమన్వయం పెరుగుతోంది. సంయుక్త కార్యక్రమాలు పెరుగుతున్నాయి. ప్రపంచీకరణకు వ్యతిరేకంగా ప్రపంచ వ్యాపిత పోరాటాలంటే నేటి పరిస్థితుల్లో అంతర్జాతీయతను నిర్దిష్టంగా వ్యక్త పరచడమే. సామ్రాజ్యవాద వ్యతిరేక శక్తుల మధ్య మరింత సౌహార్ద్రత పెంచేందుకు కృషిచేయడం, సామ్రాజ్యవాదంపై ప్రపంచ వ్యాపిత ఎదురుదాడి ప్రారంభించడమే ఇప్పుడు మన ముందు 17వ పార్టీ మహాసభలో ఉన్న కర్తవ్యం.

> ఇప్పటివరకు నశించిపోయిన విప్లవ పార్టీలన్నీ అహంకారం వల్ల నశించిపోయాయి. తమ బలం ఎక్కడుందో అవి గుర్తించలేకపోయాయి. తమ బలహీనతల గురించి మాట్లాడటానికి భయపడ్డాయి. కానీ మనం మన బలహీనతలను గురించి మాట్లాడటానికి జంకం. ఈ బలహీనతల నుండి ఎలా బయటపడాలో నేర్చుకుంటాం. కాబట్టి మనం నశించం.
>
> - లెనిన్

బి.వి. రాఘవులు

రాష్ట్రంలో నిలకడగా సిపిఎం పురోగమనం

భారత కమూనిస్ట్‌పార్టీ(మార్క్సిస్ట్) పునర్‌నిర్మాణం అయిన తరువాత మనరాష్ట్రంలో తొలిసారిగా 1981లో విజయవాడలో పార్టీ అఖిల భారతమహాసభ జరిగింది. తిరిగి రెండు దశాబ్దాలతరువాత హైదరాబాద్‌లో మార్చి 19-24 తేదీలలో జరుగుతున్నది. పీడిత ప్రజల ప్రియతమ నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య నాయకత్వంలో విజయవాడ సభ ఎంతో దిగ్విజయమైంది. కృష్ణాతీరాన లక్షలాదిమంది ప్రజలు హాజరైన బహిరంగసభ జరిగింది. ఆనాడు రాష్ట్రంలో ప్రత్యేక రాజకీయ వాతావరణం ఉన్నది. తరచు నాయకత్వ మార్పుతో పాటు అనేక అవినీతి అక్రమాల కారణంగా కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తితో వున్నారు. అన్ని తరగతుల ప్రజలలో ఉన్న అసంతృప్తిని కమ్యూనిస్ట్ ఉద్యమం ఛాంపియన్ చేసిన సమయం అది .అత్యవసర పరిస్థితిని ఎత్తివేసిన తరువాత సిపిఎం ఉద్యమం చిన్నదిగా ఉన్నప్పటికీ చురుకుగా ముందుకు వచ్చిన కాలం. రైతాంగసమస్యలపై జయప్రదంగా జరిగిన అఖిలపక్ష ఉద్యమం ప్రజల అసంతృప్తిని ప్రతిబింబించింది. దానిలోపార్టీ చురుకైన పాత్ర వహించింది. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌కు తొలిసారిగా జరిగిన ఎన్నికలలో కమ్యూనిస్ట్‌లను ప్రజలు ఎన్నుకున్నారు. ప్రజల నాడికి ఇదికూడా ఒక సూచిక. మూడున్నర దశాబ్దాలపాటు సాగిన కాంగ్రెస్ పాలన 1983లో కుప్పకూలటానికి ఉన్న నేపథ్యం అది. దానిలో కమ్యూనిస్టుల పాత్ర మరవ లేనిది. అయితే అనేక కారణాల రీత్యా కాంగ్రెస్ వ్యతిరేక ప్రవంతిలో కమ్యూనిస్టులకు తమ వంతు భాగం దక్కలేదు.

ప్రజలలో తలెత్తిన అసంతృప్తి, రాష్ట్రాలకు అధికారాలు, ఆత్మగౌరవం నిలబెట్టే నినాదంతో ముందుకు వచ్చింది ప్రాంతీయపార్టీ తెలుగుదేశం. ఇతర బూర్జువాపార్టీలలో ఉన్నవారితో పాటు కాంగ్రెస్‌నుండి కూడా కొందరు వచ్చి దానిలో కలిశారు. ఆపార్టీ అధికారంలోకి రావటంతో రాష్ట్రంలో రాజకీయపరిణామాలు కొత్తరూపాన్ని తీసుకున్నాయి. అవినీతి నిరోధం, కేంద్ర నియంతృత్వ పోకడలకు వ్యతిరేకంగా, రాష్ట్రాల అధికారాల పెంపుదలకు తెలుగుదేశం సానుకూల పాత్ర వహించిన కారణంగా కాంగ్రెస్ పెత్తనానికి వ్యతిరేకంగా దానితో కలసి పనిచేసేందుకు సిపిఎం నిర్ణయించింది. ఇదే సమయంలో దేశంలో మతతత్వ శక్తుల ప్రాబల్యం క్రమేణా పెరిగింది. ఒక పథకం ప్రకారం ప్రజల మధ్య వైషమ్యాలు రెచ్చగొట్టటం, రథయాత్ర, 1992 బాబ్రీమసీదును కూల్చటం, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్‌లోని లౌకిక శక్తులు అధికారంలో నిలబడలేక పోవటంతో బిజెపి ముందుకు వచ్చింది. నేషనల్ ఫ్రంట్‌కు కన్వీనర్‌గా ఉన్న చంద్రబాబు ఒక నాడు తాను వ్యతిరేకించిన బిజెపితోనే జతకట్టారు. రాష్ట్ర ప్రయోజనాలకోసం అనే పేరుతో మద్దతు ఇస్తూ రాష్ట్రాలకు అధికారాలు పెంచాలన్న తన పాత డిమాండ్‌ను అప్పుడప్పుడూ వల్లించటం తప్ప ఆచరణలో అందుకు పట్టుబట్టింది లేదు. అంతేగాక ఆర్థికవిధానాలలోను తిరోగమనం, ప్రపంచబ్యాంక్ విధానాల అమలు, బహుళజాతి గుత్తసంస్థలకు అనుకూల నిర్ణయాలు తీసుకున్నారు. ఈ పరిణామంతో సిపిఎం వైఖరిలోనూ మార్పు వచ్చింది. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా తీవ్రమైన పోరాటాలు చేయాల్సిన అవసరం ఏర్పడింది. తెలుగుదేశంపార్టీ రాజకీయ, విధానపరమైన ప్లేటుఫిరాయింపుతో పద్నాలుగేండ్లపాటు సాగిన రాజకీయ స్నేహానికి తెరపడింది. తెలుగుదేశం పార్టీవంటి బూర్జువా,భూస్వామ్య పార్టీలతో కలసి పనిచేసేటపుడు స్వతంత్రతను నిలబెట్టుకుంటూనే, కరకుగా ఉండాల్సిన అవసరం ఉందని ఈ కాలంలో అనుభవం స్పష్టం చేసింది. అయితే ప్రజాసమస్యలపై ఏనాడూ సిపిఎం తన వైఖరితో రాజీపడలేదు. ప్రపంచబ్యాంక్‌తో కుదిరిన ఒప్పందాలను వ్యతిరేకించటంలోను, వాటిని బయటపెట్టటంలోను ముందుంది సిపిఎం. .



ప్రజా ఉద్యమాలకు
కొత్త వరవడి దిద్దిన
విద్యుత్ ఉద్యమం:
బషీర్ బాగ్ ప్రదర్శనకారులపై
పోలీసుల ఉక్కుపాదం

సీట్లు, పదవులకు గాక విధానాలకు ప్రాధాన్యత ఇచ్చింది. తక్కువ స్థానాలకైనా సిద్ధపడి స్వతంత్రంగా పోటీ చేసింది. కమ్యూనిస్టుపార్టీ శక్తిని, చొరవను ఎన్నికలలో వచ్చిన సీట్లను బట్టే గాదు, దాని విధానాలు, పోరాటపటిమ, ప్రజాసేవను బట్టి నిర్ణయించాలి. ఈకాలంలో ప్రజలపక్షాన నిలబడటంలో సిపిఎం ముందుంది. ప్రపంచబ్యాంక్‌తో కుదిరిన ఒప్పందం వివరాలను బయటపెట్టినపుడు పెదవి విరిచిన వారు తరువాత అంగీకరించక తప్పలేదు. ఒప్పందాలలో భాగంగా ప్రారంభించిన విద్యుత్ సంస్కరణలలో చార్జీలపెంపుదలను వ్యతిరేకిస్తూ స్వతంత్రంగా, తొమ్మిది కమ్యూనిస్టుపార్టీలతో కలసి నిర్వహించిన ఆందోళనలో

(మిగతా 15వ పేజీలో)



కొరటాల సత్యనారాయణ

చట్టసభలే పోరాట వేదికలుగా

విప్లవోద్యమ పురోగతికి పార్లమెంటరీ రంగాన్ని ఒక సాధనంగా చేసుకున్న పార్టీలలో భారత కమ్యూనిస్ట్‌పార్టీ ఒకటి. అనివార్యపరిస్థితులలో సిపిఐ(మార్క్సిస్ట్) గా పునర్‌నిర్మాణం జరిగిన తరువాత కూడా అదే అవగాహనను కొనసాగిస్తున్నది. చట్టసభలలో అవి శాసనసభలైనా, పార్లమెంట్ అయినా సభ్యులెందరున్నారనే దానికంటే ఉన్న వారు ప్రజాసమస్యలను ప్రతిబింబించేందుకు, పాలకవర్గంపై వత్తిడి తెచ్చేందుకు ఏ విధంగా పనిచేశారన్నదే గీటురాయి. గత ఐదు దశాబ్దాలలో సిపిఐగా తరువాత సిపిఎంగా కూడా ఇదే గీటురాయితో కమ్యూనిస్ట్ సభ్యులు పనిచేశారు. అనేక ముఖ్యమైన సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను ఎండగట్టటంలో, మార్చుకొనేట్లు, విరమించుకొనేందుకు వత్తిడిచేయటంలోను కమ్యూనిస్ట్‌ల పాత్ర గురించి చరిత్రలో నమోదైంది. ఎన్ని నిర్భంధాలు ఎదురైనా, వత్తిళ్లు వచ్చినా కమ్యూనిస్ట్‌లు సూత్రబద్ధవైఖరికి కట్టుబడి పనిచేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు, భూసమస్య, ప్రజా ఉద్యమాలపై నిర్భంధం, వెనుకబడిన ప్రాంతాలు, నదీజలాల పంపిణీ, కులవివక్ష, ఇతర సామాజిక సమస్యలు, పీడిత ప్రజల సమస్యలు, వారిపై జరిగిన అత్యాచారాలు, దౌర్జన్యాలు, దాడులు, తదితర రోజువారీ సమస్యలపై కమ్యూనిస్ట్‌పార్టీ సభ్యులు ప్రభుత్వ వైఖరిని ఎండగట్టటంలోను, ప్రత్యామ్నాయ సూచనలు చేయటం, వాటి అమలుకు పట్టుబట్టటంలోను ముందున్నారు. ప్రజాస్వామ్యయుతంగా వ్యవహరించటం, హక్కులను రక్షించటంలోను ముందుండి పనిచేశారు.

> **చట్టసభలలో సభ్యులెందరున్నారనే దానికంటే ఉన్న వారు ప్రజాసమస్యలను ప్రతిబింబించేందుకు, పాలకవర్గంపై వత్తిడి తెచ్చేందుకు ఏవిధంగా పనిచేశారన్నదే గీటురాయి.**

ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం నుండి వేరుపడి కర్నూలు రాజధానిగా ఆంధ్రరాష్ట్రం ఏర్పడినపుడు ఇతర పార్టీలకు భిన్నంగా ఆస్తుల పంపకంలోను, మద్రాస్ నగరం ఎవరికి చెందాలన్న అంశంలోను కమ్యూనిస్ట్ పార్టీ సూత్రబద్ధ వైఖరి తీసుకుంది. వివాదాస్పదం కాని ప్రాంతాలతో రాష్ట్రం ఏర్పడాలని కోరింది. మద్రాస్ తెలుగువారిదేనని, బళ్లారి జిల్లా, బరంపురం కూడా ఆంధ్రకే దక్కాలని అనేక మంది వివాదాస్పద అంశాలను ముందుకు తెచ్చారు. వాటిని సాకుగా చూపి కేంద్ర ప్రభుత్వం అసలు రాష్ట్రం ఏర్పాటుకే ఎగనామం పెట్టే పరిస్థితి ఏర్పడినపుడు ఆచరణయోగ్యమైన విధానంగా అన్ని కోణాలనుండి పరిశీలించి కమ్యూనిస్ట్‌పార్టీ తన వైఖరిని వెల్లడించింది. తరువాత తెలుగువారు నివసించే ప్రాంతాలన్నింటినీ కలిపి భాషాప్రయుక్త రాష్ట్రంగా ఏర్పడేందుకు కమ్యూనిస్ట్ ఉద్యమం బయట, శాసనసభలలోను కృషిచేసింది.

ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తరువాత పాలక కాంగ్రెస్‌పార్టీలో అధికార కుమ్ములాటలు తీవ్రమయ్యాయి. ఫలితంగా తలెత్తిన జై తెలంగాణా, జై ఆంధ్రా అందోళనలకు వ్యతిరేకంగా నిలబడటంలో కమ్యూనిస్ట్‌పార్టీ (మార్క్సిస్ట్) ముందుంది. సమైక్య రాష్ట్రంగా ఉండాలన్న వారిపై దాడులు జరిగే ఉద్రిక్త పరిస్థితులలో సైతం తన వైఖరిని విస్పష్టంగా వెల్లడి చేయటంలో అసెంబ్లీ వెలుపలా, లోపలా ఒకే వైఖరిని తీసుకుని కట్టుబడి ఉంది. వేర్పాటు ఆందోళనలకు నాయకత్వం వహించిన వారు ఆశించిన పదవులు దక్కగానే తిరిగి కాంగ్రెస్‌లో చేరారు. జై తెలంగాణా ఆందోళన వెనుకబాటు తనం ప్రాతిపదికగా తలెత్తింది. దానికి నాయకత్వం వహించిన వారు తరువాత కాలంలో ముఖ్యమంత్రులు, మంత్రులు అయినప్పటికీ అభివృద్ధిని పట్టించుకోని కారణంగా నేటికీ వెనుకబాటుతనం కొనసాగుతున్నది. దానిని ఆధారంగా చేసుకొని తరువాత కాలంలో కూడా ఆందోళనలను చేసేందుకు కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల గురించి సిపిఎం ఆనాడు చెప్పిందే ఈనాడూ చెబుతున్నది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కీలకం నదీజలాల వినియోగం. ఇప్పటికీ దాదాపు రెండువేల టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది. మరో వైపున నీటికి నోళ్లు తెరుస్తున్న భూములెన్నో ఉన్నాయి. నందికొండ(నాగార్జునసాగర్) ప్రాజెక్ట్‌కోసం కమ్యూనిస్ట్ సభ్యులు అసెంబ్లీలోను, బయట తీవ్ర ఆందోళన చేశారు. నందికొండా పందికొండా అంటూ ఎద్దేవా చేసిన కాంగ్రెస్ నాయకులు ప్రజా ఉద్యమ ధాటికి తట్టుకోలేక చివరికి అంగీకరించి నిర్మించాల్సి వచ్చింది. పెన్నా అహోబిలం ప్రాజెక్ట్‌కు తుంగభద్రనుండి పది టిఎంసిల నీటిని కేటాయించాలని, శ్రీశైలంనుండి ఆ మేరకు నీటిని కెసి కెనాలుకు కేటాయించాలని అఖిలపక్ష సమావేశంలో అంగీకరించిన కాంగ్రెస్ తనపాలనా కాలంలో అమలు జరపలేదు. తెలుగుదేశంపార్టీ కూడా అదే పనిచేసింది. రాష్ట్రంలో నదీజలాల పంపకం గురించి అన్ని పక్షాలను ఒకవేదికి మీదకు తెచ్చింది కమ్యూనిస్టులే. పుచ్చలపల్లి సుందరయ్య సిపిఎం పక్ష నాయకుడిగా ఉన్నసమయంలో ఉన్న నీటిని వివిధ ప్రాంతాలలోని ప్రాజెక్ట్‌లకు ఎలా పంచవచ్చో సమగ్రనీటిపథకం గురించి ఆయన రచించిన గ్రంధంలోని అంశాలు నేటికీ ఆచరణయోగ్యమైనవే.

దేశంలో భూసమస్యను ముందుకు తెచ్చింది ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్ట్ ఉద్యమం, ముఖ్యంగా తెలంగాణా రైతాంగ సాయుధపోరాటం అన్నవిషయం తెలిసినదే. ఆంధ్ర ప్రాంతంలో జమిందారీ వ్యతిరేకపోరాటాలను నిర్వహించింది. ఫలితంగా భూసంస్కరణల అమలుకు అంగీకరించిన కాంగ్రెస్ ఆచరణలో వాటిని నీరుగార్చేందుకు చేయాల్సినదంతా చేసింది. జమిందారీ, ఎస్టేట్‌లు, ఇనాంలు రద్దుచేసినా వేలాది ఎకరాలు కలిగిన భూస్వాములు భూములు అమ్ముకునేందుకు, అక్రమంగా ఇతరుల పేర బదలాయించేందుకు, వివిధ పేర్లతో మినహాయింపులు పొందేందుకు వీలు కల్పించి అనేక లొసుగులతో ఉన్న చట్టాలు చేశారు. కనీసం వాటినైనా అమలు జరపమని కమ్యూనిస్ట్‌లు ఆందోళన చేయాల్సి వచ్చింది. తెలంగాణాలో నిజాం పాలన అంతమై పేదలు స్వాధీనం చేసుకున్న భూములను తిరిగి ఆక్రమించేందుకు దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్‌లు చేసిన యత్నాలను తిప్పికొట్టి రక్షిత కౌలుదారీ చట్టాలను చేయించటంలో కమ్యూనిస్ట్ శాసన సభ్యుల కృషి ఎంతో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో గ్రోమోర్ ఫుడ్ నినాదంతో బ్రిటీష్ ప్రభుత్వం బంజరు భూముల సాగుపై ఉన్న ఆంక్షలను తొలగించి భూములన్నింటినీ సాగుచేయమని ప్రోత్సహించింది. ఆ విధంగా లక్షలాది ఎకరాలను పేదలు సేద్యంలోకి తెచ్చారు. స్వాతంత్ర్యానంతరం రాజకీయ బాధితులకు భూముల కేటాయింపు పేరుతో ప్రభుత్వం వాటిని కట్టబెట్టేందుకు చేసిన యత్నాన్ని పెద్ద ఎత్తున బయటా అసెంబ్లీలో కమ్యూనిస్ట్‌పార్టీ అడ్డుకున్నది. కర్నూలు శాసనసభలో

అది పెద్ద చర్చనీయాంశం అయింది. బయట సాగుదార్ల సత్యాగ్రహాలు లోపల దానిని ప్రతిధ్వనించిన సభ్యుల ఆందోళన జరిగింది. దాంతో ఇచ్చిన వారికి ఇచ్చిందిపోగా మిగిలిన దాని జోలికి పోకుండా అంగీకరించి పేదలను తొలగించబోమని ప్రభుత్వం చెప్పింది. ఒక వైపు కాంగ్రెస్ భూసంస్కరణల గురించి చెబుతున్న సమయంలోనే రాష్ట్రంలో బంజరు భూములను వేలంద్వారా విక్రయించేందుకు ప్రయత్నించించింది. అదేవిధంగా లంకభూములలో మూడవ వంతు పశువుల మేతకు ఉంచి మిగిలిన వాటిని విక్రయిస్తామని ప్రతిపాదించింది. దానిని కూడా కమ్యూనిస్టులు అడ్డుకున్నారు. గిరిజన ఏరియాలలో అన్యాక్రాంతమైన వారి భూములను తిరిగి ఇవ్వాలని, అటవీ ఉత్పత్తుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనోద్యమాన్ని కమ్యూనిస్టుపార్టీ నిర్మించింది. శ్రీకాకుళంలో అది తీవ్రస్థాయికి చేరింది. ఫలితంగా గిరిజనుల భూముల రక్షణకు అంతకుముందున్న చట్టాలన్నింటినీ సమగ్రపరిచి 1/70 చట్టాన్ని తెచ్చారు. తరువాత కాలంలో కాంగ్రెస్, తెలుగుదేశం హయాంలో సవరించేందుకు చేసిన యత్నాన్ని సిపిఎం సభ్యులు మాత్రమే అసెంబ్లీలో అడ్డుకున్నారు. ఇప్పటికీ ఇది అమలు సమస్యగానే ఉంది. గిరిజనులు అందోళన చేసినపుడు అనివార్య స్థితిలో కొన్ని చర్యలు ప్రారంభించటం, తరువాత నిలిపివేయటం మామూలుగా మారింది. పశ్చిమగోదావరి జిల్లాలో పెద్దఎత్తున గిరిజన ఆందోళన జరగటంతో ముందు దానిని అణచివేయటానికి ప్రయత్నించిన ప్రభుత్వం తరువాత విధిలేక అంగీకరించినా ఇంతవరకు భూ వివాదాన్ని పరిష్కరించలేదు. ఒక్కో సమయంలో ఒక్కో ప్రాంతంలో ఈసమస్య ముందుకు వస్తున్నది. పేదల అనుభవంలో ఉన్న భూములకు చట్టబద్ధత కల్పించటంతో పాటు తెలంగాణా కౌల్దారీ చట్టాన్ని అమలు జరపాలని నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలలో పోరాటాలు జరిగాయి. రాజకీయ బాధితుడిపేరుతో వరంగల్‌లో అత్యంత విలువైన భూమిని అక్రమించుకున్న టి.హయగ్రీవాచారికి వ్యతిరేకంగా అనేక సార్లు ఆ అంశాన్ని శాసనసభ ముందుకు తెచ్చింది.

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణా సాయుధపోరాటం తరువాత రెండవ ప్రణాళికా సంఘం సిఫార్సులమేరకు భూసంస్కరణల గురించి చెప్పింది. తరువాత తెచ్చిన కొన్ని చట్టాలవలన ప్రయోజనం లేకపోవటం, 1967లో అనేక రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోవటంతో మరోసారి కాంగ్రెస్ భూసంస్కరణల అంశాన్ని నినాదంగా చేసుకుంది. దానికి అనుగుణంగా 1973 లోమాత్రమే చట్టం తెచ్చింది అయితే దానిని అమలు జరిపింది 1975 తరువాతే. ఈలోగా అనేక మంది అక్రమంగా తప్పుడు పద్ధతులలో భూములను విక్రయించుకున్నారు. చట్టాన్ని సక్రమంగా అమలు జరపాలని డిమాండ్ చేస్తూ 1978లో పెద్దఎత్తున ఉద్యమం చేపట్టింది. నెల్లూరు జిల్లాలో ఇదొక పెద్ద ఉద్యమంగా తయారు కావటంతో జిల్లా అంతటా నిషేధాజ్ఞలు విధించటమే గాక ప్రదర్శకులపై జరిపిన కాల్పులలో ముగ్గురు మృతి చెందారు. ఇతర అనేక జిల్లాలలో అక్రమంగా దాచుకున్న భూములను బయటపెట్టేందుకు, ఆక్రమించుకొనేందుకు సిపిఎం ఆందోళన చేసింది. చట్టంలోని లోపాలను సవరించాలని పలుమార్లు సిపిఎం శాసనసభలో డిమాండ్‌చేసింది. సుప్రీంకోర్టు సూచన మేరకు సవరణ తేవాలని గత రెండు దశాబ్దాలుగా సిపిఎం కోరుతూనే ఉంది. భూసమస్యపై కాంగ్రెస్-తెలుగుదేశం మధ్య ఎలాంటి తేడాలేదు. దేవాదాయ భూములను వేలం వేయాలని 1987-88లో తెలుగుదేశం చేసిన ప్రయత్నానికి వ్యతిరేకంగా ఆందోళన జరవటంతో ప్రభుత్వం తాత్కాలికంగా ఉపసంహరించుకోవాల్సి వచ్చింది. అటవీ భూములను అల్యూమినియం కంపెనీకి అప్పగించేందుకు చంద్రబాబునాయుడు ప్రభుత్వం చేసిన యత్నాన్ని సిపిఎం జయప్రదంగా అడ్డుకుంది. షెడ్యూలు కులాల కమిటీలోని సిపిఎం సభ్యుడు ప్రభుత్వ ప్రతిపాదనను వ్యతిరేకించారు. ఫలితంగా ప్రభుత్వం వెనక్కు తగ్గాల్సి వచ్చింది. చట్టానికి ఎలాంటి సవరణలు తలపెట్టబోమని ప్రకటించాల్సి వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలో కౌలుదార్లకు రక్షణలేమి ప్రధాన సమస్యగా ఉంది. కౌలుదారులు నమోదు కాని కారణంగా వారికి రుణసదుపాయం దొరకటంలేదు. పంట నష్టపోయిన సందర్భాలలో లోపాలున్నప్పటికీ బీమాసౌకర్యం పొందే అవకాశంలేదు. చివరికి నష్టపరిహారం ఇచ్చినా భూయజమానులే పోతున్నది తప్ప కౌలుదారుకు దక్కటం లేదు.

రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి దోహదం చేసే విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థాపనకోసం జరిగిన ఆందోళన సందర్భంగా దానికి సంఘీభావంగా శాసనసభలోని సిపిఎం సభ్యులు 1966లో తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.

కమ్యూనిస్ట్ సభ్యులు ఒక్క భూసమస్య మీదే కాదు, సామాజిక అంశాలమీద కూడా శాసనసభలో గట్టిగా కృషి చేశారు. కులవివక్షకు వ్యతిరేకంగా బయట జరిగిన ఉద్యమాన్ని అసెంబ్లీ దృష్టికి తేవటంలోను జస్టిస్ పున్నయ్య కమిషన్ నియామకానికి ప్రభుత్వం చేత అంగీకరింపచేయటంలోను ఎంతో కృషి చేశారు. ప్రపంచబ్యాంక్‌తో కుదుర్చుకున్న ఒప్పందాల కనుగుణంగా తయారైన మదింపు నివేదికను అసెంబ్లీ ముందు ప్రవేశ పెట్టేందుకు ప్రభుత్వం నిరాకరించింది. దాంతో తామే సభకు అందచేస్తామని సిపిఎం సభ్యులు ముందుకు రావటంతో విధిలేక అంగీకరించి అందచేయాల్సి వచ్చింది. ప్రపంచబ్యాంక్ సిఫార్సుల మేరకే పెంచిన విద్యుత్ చార్జీలపెంపుదలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో జరిగిన పెద్ద ఉద్యమంలో సిపిఎం ప్రధాన పాత్ర వహించింది. శాసనసభలోను దానిని ప్రతిబింబించింది. సభ్యులు బయట ఆమరణ నిరాహార దీక్షను సాగించారు. కార్మిక , ప్రజావ్యతిరేక బిల్లులను ప్రవేశపెట్టిన సందర్భాలలో వాటిని వ్యతిరేకించి, సభలో ధర్నాలు సైతం చేసి ప్రజల వ్యతిరేకతను సిపిఎం సభ్యులు ఇటీవలి కాలంలో ప్రతిబింబించారు.

వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి సమస్య ముందుకు వచ్చినపుడల్లా అందుకు బాధ్యులను ఎండగట్టటంలో సిపిఎం ఒకే వైఖరి తీసుకుంది. ఎవరు అధికారంలో ఉన్నప్పటికీ అశ్రద్ధ కారణంగా అసమానతలు పెరిగిపోతున్నాయి. దానిని అవకాశంగా నాడు చెన్నారెడ్డి రాజకీయ లబ్ది పొందగా , నేడు చంద్రశేఖరరావు అందుకు ప్రయత్నిస్తున్నారు. చంద్రబాబునాయుడు అమలు జరుపుతున్న ప్రపంచబ్యాంక్ విధానాల వలన అసమానత మరింతగా పెరుగుతుంది.

అధికారంలో కాంగ్రెస్, తెలుగుదేశం ఎవరున్నా భూసమస్య పరిష్కారంగావటంలేదు. నదీజలాల వినియోగానికి ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. సంస్కరణల పేరుతో అమలు జరుపుతున్న విధానాల వలన అనేక కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. వాటిని సమర్ధవంతంగా చట్టసభల దృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి తెచ్చేందుకు గతంకంటే మీడియా ఎంతో అందుబాటులోకి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్ట్ ఉద్యమ ప్రముఖులలో ఒకరైన తరిమెల నాగిరెడ్డి తొలి ఆంధ్రరాష్ట్ర శాసనసభలో పార్టీనాయకుడిగా వ్యవహరించగా మోటూరు హనుమంతరావు ఉపనాయకుడిగా ఉన్నారు. నిజాం సంస్థానం రద్దయిన తరువాత తెలంగాణా ప్రాంతంలో కమ్యూనిస్టులు పిడిఎఫ్ పేరుతో పోటీ చేశారు. శాసనసభలో దాని నాయకుడిగా విడి.దేశపాండే వ్యవహరించారు. తరువాత ఆంధ్రప్రదేశ్ శాసనసభలో తరిమెల నాగిరెడ్డి, ఎం.ఓంకార్,పుచ్చలపల్లి సుందరయ్య, నర్రారాఘవరెడ్డి, బోడెపూడి వెంకటేశ్వరరావు, పాటూరు రామయ్య సిపిఎం శాసనసభాపక్ష నాయకులుగా పనిచేశారు. ప్రస్తుతం నోముల నరసింహయ్య ఉన్నారు. కమ్యూనిస్టులు ఎంఎల్‌ఏలుగా, ఎంపిలుగా ఉన్నా ఓడినా, గెలిచినా ఉద్యమాల సందర్భంగా ప్రజలతో పాటు ఉండి నిర్బంధాలు, లాఠీదెబ్బలు తిన్న ఉదాహరణలు ఎన్నో ఉన్నాయి.

> **కమ్యూనిస్టు సభ్యులు ఒక్క భూసమస్య మీదే కాదు, సామాజిక అంశాలమీద కూడా శాసనసభలో గట్టిగా కృషి చేశారు. జస్టిస్ పున్నయ్య కమిషన్ నియామకానికి, ప్రపంచబ్యాంక్ ఒప్పంద పత్రాలు అసెంబ్లీ ముందు ప్రవేశ పెట్టేందుకు కృషి చేశారు.**

వి. శ్రీనివాస రావు

శాస్త్రీయ సిద్ధాంతం వెలుగులో మిలిటెంట్ పోరాటాలు

శాస్త్రీయ సిద్ధాంత పునాదిపై ఆధారపడి పనిచేస్తున్న సిపిఐ(యం) ఇతర రాజకీయ పార్టీలకన్నా పూర్తిగా భిన్నమైంది. పెట్టుబడిదారీ సమాజాన్ని సంస్కరించాలనికాక దాన్ని సమూలంగా నిర్మూలించి దోపిడీ, అసమానతలు లేని సమసమాజాన్ని స్థాపించాలన్నలక్ష్యంతో సిపియం పనిచేస్తున్నది. ఈ లక్ష్య సాధనలో ఎన్నో ఒత్తిళ్లను, నిర్బంధాన్ని ఎదుర్కొన్నది. రివిజనిజానికి వ్యతిరేకంగా సాగిన సుదీర్ఘ అంతర్గత పోరాటం నుండి సిపియం ఆవిర్భవించింది. ఈ సందర్భంగా లోపలి నుండి రివిజనిస్టులు, బయట నుండి సోవియట్ యూనియన్ చేసిన సైద్ధాంతిక దాడిని ఎదుర్కొని నిలబడింది. మరోవైపు పాలకవర్గాలు సిపియంను చైనా ఏజెంటుగా ముద్రవేసి అప్రతిష్టపాలు చేయప్రయత్నించాయి. భౌతికంగా దెబ్బకొట్టేందుకు నాయకులందరినీ జైళ్లలో తోసింది ప్రభుత్వం. అయినా పార్టీ తీసుకున్న సరైన వైఖరివల్ల అత్యధిక మంది పార్టీసభ్యులను నిలబెట్టుకోగలిగింది. ఆ తర్వాతచైనావైఖరిలో కూడా మార్పు వచ్చింది. సిపియంకు వ్యతిరేకంగా పార్టీలో పిడివాదులను ప్రోత్సహించి చీలిక తీసుకువచ్చింది. యువ నాయకత్వం లో అధికభాగం, పార్టీ సభ్యత్వంలో అత్యధికభాగం నక్సలైట్ల వెంట కొట్టుకు పోయింది. రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమాన్ని బాగా బలహీన పరచిన చీలిక ఇది. సిపియంను బలహీనపర్చడంలో జయప్రదమైన నక్సలిజం ఆతర్వాత బలపడలేకపోయింది. చీలికలు పేలికలైంది. శ్రీకాకుళంలో ప్రారంభమైన నక్సలిజం నిజానికి తాను నిర్మించిన ఉద్యమమంటూ ఏమీలేదు. సిపియం ఎంతో కష్టపడి నిర్మించిన గిరిజనోద్యమాన్ని 'జయప్రదం'గా నిర్మూలించగలిగింది. ఈ విధంగా కొద్దికాలంలో రెండు పెదధోరణులను ఎదుర్కొని అనతి కాలంలోనే నిలదొక్కుకొని రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని పునరుద్ధరించింది. ఈ అంతర్గత పోరాటంలో పార్టీకి అనేక అనుభవాలు వచ్చాయి. పెడ దోరణులతో రాజీ పడకుండానే పార్టీ ఐక్యతను కాపాడేందుకు సర్వశక్తులా కృషిచేసింది. రివిజనిజం, పిడివాదం ఈ రెంటిలో ఏది ప్రధాన ప్రమాదమని ప్రశ్నించుకుంటే కామ్రేడ్ స్టాలిన్ చెప్పిన మాటలు యధాతధంగా మనకు వర్తిస్తాయి. "ఏ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడమో అదే ప్రధాన ప్రమాదమవుతుంది". మన రాష్ట్ర అనుభవం కూడా ఇదే. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడే క్రమంలో పిడివాదం పట్ల ఉదారవైఖరి అవలంబించాం. అదే పెద్ద నష్టాన్ని కలుగచేసింది. తిరిగి కోలుకోడానికి దీర్ఘకాలం పట్టింది. ఎమెర్జెన్సీ తర్వాత సిపియం సైద్ధాంతిక విశిష్టత కమ్యూనిస్టు శ్రేణులకు అర్థమైంది. పాలకవర్గాల ప్రతినిధిగా వున్న కాంగ్రెసును అప్పటివరకు సిపిఐ బలపరుస్తూ వచ్చింది. ఈ అనుభవం తర్వాత ఆత్మవిమర్శ చేసుకొని ,సిపియంతో కలసి వామపక్ష ఐక్యత కోసం నిలబడింది. ఎన్నికలను బహిష్కరించాలని, ప్రజా సంఘాలు వద్దని చెపుతూ వచ్చిన నక్సలైట్లు ఆ తర్వాత తీవ్రమైన అంతర్మథనంలో పడ్డారు. పీపుల్స్‌వార్ మినహా మిగతా గ్రూపులన్నీ నేడు దాదాపు ఎన్నికలలో పాల్గొంటున్నాయి. ప్రజాసంఘాలను నిర్మిస్తున్నాయి. మొదట అత్యంత బలహీనంగా వున్న సిపియం క్రమంగా బలపడింది. అందాకా ఎంతో విశ్వాసంతో నిలబడింది. మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంతాన్ని భారతదేశ నిర్దిష్టపరిస్థితులకు అనుగుణంగా వర్తింపచేయడంలో సిపియం విశిష్టత వెల్లడవుతుంది. అంతర్జాతీయ పరిస్థితిని అంచనా వేయడంలో జరిగిన కొన్ని పొరపాట్లు మినహాయిస్తే పార్టీ కార్యక్రమం అవగాహన పూర్తిగా సరైందని గత 38 సంవత్సరాల చరిత్ర రుజువు చేసింది. అంతర్జాతీయ పరిస్థితిపై పొరపాటు అంచనాలను 2000 సంవత్సరంలో త్రివేంద్రంలో జరిగిన ప్రత్యేక మహాసభ సరిదిద్దింది. కార్యక్రమాన్ని అది తాజాపరచింది. మారిన పరిస్థితులను దృష్టిలో తీసుకొని కొన్ని సవరణలు చేసింది. "నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా విశ్లేషించడం" అనే మార్క్సిస్టు మూలసూత్రాన్ని సదా గమనంలో వుంచుకొని తన విధానాలు రూపొందించు కుంటూ వచ్చింది. అలాంటి నిర్దిష్ట వ్యూహపత్రమే సిపిఐ(యం) కార్యక్రమం. దీన్ని తాజాపరిచేందుకు పార్టీలో దాదాపు నెలల సంవత్సరాల పాటు సుదీర్ఘ చర్చ సాగింది. పార్టీ యావత్తును ఎడ్యుకేట్ చేసుకొని ఏకతాటి పై నిలబెట్టగలిగింది. సోవియట్ కూలిపోయిన పూర్వరంగంలో పార్టీ తొణకకుండా బెణకకుండా వ్యవహరించడంలోనూ, ఐక్యతను కాపాడటంలోనూ పార్టీనాయకత్వం జయప్రదమైంది. సోషలిస్టు వ్యవస్థ బలహీనపడిన తర్వాత ఆ ప్రభావానికి అతి తక్కువ గురైంది సీపీయమ్మేనని సామ్రాజ్యవాద ప్రచార సాధనాలు సైతం గుర్తించాయి. పార్టీ అంతర్జాతీయ ప్రతిష్ట పెరిగింది. సిపియం సైద్ధాంతిక పత్రం పార్టీని ఐక్యంగా ముందుకు తీసుకుపోవడానికి మాత్రమేగాక దేశంలోని ఇతర వామపక్షశక్తులు నిలదొక్కోడానికి కూడా తోడ్పడింది. సోవియట్ యూనియన్ దెబ్బతిన్న తర్వాత సామ్రాజ్యవాదులు ఒక పథకం ప్రకారం ప్రపంచవ్యాపితంగా కమ్యూనిస్టు వ్యతిరేక ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ ఎదురుదాడి నుండి తట్టుకొని నిలబడటమే కాదు వారు ప్రవేశపెట్టిన నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించి దేశవ్యాపిత పోరాటాలు నిర్వహించింది. భారతదేశంలో సంస్కరణలకు వచ్చిన వ్యతిరేకత ఫలితంగా వేగం తగ్గినట్లు చెప్పుకోక తప్పలేదు. ప్రైవేటీకరణను ఒక ఫ్యాషన్‌గా వాతావరణాన్ని సృష్టించడంలో తొలుత పాలకవర్గాలు జయప్రదమైనప్పటికీ క్రమంగా కార్మికవర్గంతో సహా ఇతర వర్గాలు దాని ప్రమాదాన్నిగుర్తిస్తున్నాయి. నేడు దేశంలో ప్రపంచబ్యాంకుకు వ్యతిరేకంగా ప్రతిఘటన పెరిగింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ ఉద్యమం ఇందుకు ఎంతగానో దోహదపడింది. దేశవ్యాపితంగా ప్రగతిశీల శక్తుల్ని ఇది ప్రభావితం చేసింది. విశ్వాసాన్ని పెంచింది. సిద్ధాంతాన్ని ఆచరణకు జోడించడంలో ఈ ఉద్యమం ఒక ఉదాహరణగా నిలిచింది. ఒక వైపు విద్యుత్ చార్జీల పెంపుదలను ప్రజలకు వివరిస్తూనే మరోవైపు ప్రపంచబ్యాంకు ఒప్పందాల ప్రమాదాలను వివరించి ఒప్పించగలిగింది. ఈ రెంటిని జోడించడం వల్లనే ప్రజల చైతన్యం ఒక మెట్టు ఎదిగింది.

> "ఏ ప్రమాదానికి వ్యతిరేకంగా పోరాడమో అదే ప్రధాన ప్రమాదమవుతుంది"అని స్టాలిన్ అన్నాడు. మన రాష్ట్ర అనుభవం కూడా ఇదే. రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాడే క్రమంలో పిడివాదం పట్ల ఉదారవైఖరి అవలంబించాం. అదే పెద్దనష్టాన్ని కలుగచేసింది.

38 సంవత్సరాల అనుభవాలు:

1) కార్మిక వర్గ సిద్ధాంతం నిరంతరం దాడికి గురవుతూనే వుంది. దౌర్జన్య పద్ధతుల ద్వారా కమ్యూనిస్టుల ప్రాబల్యానికి అడ్డుకట్ట వేయడం అసాధ్యం అనుకున్న పాలకులు కమ్యూనిస్టులలో వర్గ సంకర రాజకీయాలను చొప్పించేందుకు ఎల్లవేళలా ప్రయత్నిస్తూ వచ్చాయి. వాటిని ఎదుర్కొనేందుకు నిరంతరం సైద్ధాంతిక పోరాటం సాగించాల్సి వుంది. ఆ పోరాటంలో సిపియం ఆరితేరింది. అందుకు బూర్జువావర్గం చేత 'పిడివాదులు' గా ముద్ర వేయించు కుంది. సోవియట్ కూలిన తర్వాత సిపియం సిద్ధాంత వైఖరిని మరింత బలపరచుకున్న నేపథ్యంలో ఇలాంటి తిట్లే తిట్టారు. వాళ్ల అక్కసు వెళ్లబోసు కున్నారు.

2) మార్క్సిస్టు మూలసూత్రాలను ముడి సిద్ధాంతంగా భావించకుండా దాని సారాన్ని

అర్థంచేసుకొని భారతదేశ నిర్దిష్ట పరిస్థితులకు వర్తింపచేయ డంలో సిపియం అద్వితీయమైన కృషి చేసింది. మిగతా పార్టీల నుండి సిపియంను వేరుచేసి చూపుతున్న అంశం ఇదే. విప్లవ అవగాహన, వ్యూహం, ఎత్తుగడల విషయంలో ఇది ప్రస్ఫుటమవుతుంది. ప్రతి దేశానికి కొన్ని ప్రత్యేకతలుంటాయి. మన దేశానికి కులం, జాతి ప్రత్యేక అంశాలు. వీటిపై పార్టీ అధ్యయనం చేసి నిర్దిష్ట వైఖరి తీసుకుంది. ఆమేరకు సామాజిక సమస్యలను వర్గపోరాటంతో అనుసంధానం చేస్తున్నది. రాష్ట్రాల హక్కులు, జాతీయ సమైక్యత సమస్యను సమర్థవంతంగా ముందుకు తీసుకురాగలిగింది. తెలుగుదేశం లాంటి ప్రాంతీయ పార్టీలు ఆ తర్వాత ఇదే వైఖరిని అనుసరించక తప్పలేదు. గిరిజనులు ప్రధానంగా వుండే ప్రాంతాల స్వయంప్రతిపత్తిని డిమాండు చేయడమే కాదు త్రిపుర, బెంగాల్‌లలో జయప్రదంగా అమలుజరిపి చూపింది.

3) ప్రజలను అంటిపెట్టుకొని వుంది. ఎన్నో ఆటుపోట్లు, ఎదురుదెబ్బలు తిన్నప్పటికీ సిపియం జాతీయ స్థాయిలోనూ, రాష్ట్రంలోనూ ముఖ్యమైన రాజకీయశక్తిగా వుంది. నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని వున్నందువల్లనే తన స్థానాన్ని కాపాడుకోగలిగింది. ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా అందుకునేందుకు ప్రయత్నిస్తూ వచ్చింది. ఎన్నికలలో ఎదురు దెబ్బలు తిన్న సందర్భాలలో సైతం నైతిక స్థైర్యాన్ని కోల్పోకుండా ప్రజలకు సన్నిహితం కావడానికే ప్రయత్నించింది. ఉదాహరణకు 1999 ఎన్నికలలో గట్టిదెబ్బతిన్నా 2000 సంవత్సరంలో విద్యుత్ ఉద్యమంలో సమరశీల పాత్ర నిర్వహించగలిగింది.

4) ప్రత్యేకతను నిలబెట్టుకుంది: ఈ కాలంలో కార్మికవర్గ పార్టీగా సిపియం తన విశిష్టతను నిలబెట్టుకుంది. కార్మికులకు రాజకీయాలు అవసరం లేదని, వారి రోజువారీ ఆర్థిక సమస్యలను పరిష్కరించడమే కార్మిక సంఘాల పని అనే వాదనను తిప్పికొట్టింది. పెట్టుబడిదారుల నుండి రాజకీయాధికారాన్ని సవాలు చేయడం చైతన్యానికి ప్రతీకగా కార్మికవర్గాన్ని తీర్చిదిద్దేందుకు సిపియం తన శాయశక్తులా కృషిచేస్తున్నది. ముఖ్యంగా నూతన ఆర్థిక విధానాలు ఆరంభమైన తర్వాత కార్మిక సిద్ధాంతాలపై ఎదురుదాడి తీవ్రంగా సాగుతోంది. పాలకవర్గాల కొమ్ముకాసే కార్మికసంఘాలన్నీ సాగిలపడ్డాయి. ప్రభుత్వరంగాన్ని పరిరక్షించే విషయంలో వామపక్షాలు మాత్రమే గట్టిగా నిలబడ్డాయి. ఉదాహరణకు తెలుగువారికి గర్వకారణమైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సుదీర్ఘ పోరాటాన్ని నడిపారు. ప్రభుత్వరంగం మన ఆర్థిక వ్యవస్థకు పునాది. పిచ్చికుక్క మాదిరి దీన్ని బలిపశువుగా మారుస్తున్న స్థితిలో పాలనలో ప్రభుత్వ పాత్రమై చర్చ సాగుతోంది. పెట్టుబడిదారుల లాభాలకు గ్యారంటీ ఇచ్చే సంస్థగా ప్రభుత్వ పాత్రనుదిగజార్చడాన్ని సిపియం మొదటినుండీ వ్యతిరేకిస్తూ వస్తోంది. కార్మికుల హక్కుల కోసం పోరాడటమేగాక వారిని రైతుల, వ్యవసాయ కార్మికుల తదితర గ్రామీణ పేదలకు మద్దతుగా నిలబెట్టేందుకు చైతన్యయుతంగా నిలబెడుతున్న పార్టీ సిపియం. తద్వారా కార్మికులలో ఆర్థికతత్త్వం స్థానంలో రాజకీయ చైతన్యం పెంపొందించేందుకు ప్రయత్నిస్తోంది. బూర్జువా పార్టీల మధ్య వైరుధ్యాలు ఉపయోగించుకుంటూనే పార్టీ తన స్వతంత్ర ప్రతిపత్తిని కాపాడుకోడానికి కృషిచేసింది. దీన్ని అమలు జరపడంలో పొరపాట్లు జరగడం వలన వచ్చిన నష్టాన్ని కూడా పార్టీ గుర్తించింది. ఐక్యత పేరుతో బూర్జువా పార్టీలతోక పట్టుకొనిపోయినా, లేదా స్వతంత్ర వైఖరి పేరుతో బూర్జువా పార్టీలను అంటముట్టకుండా వున్నా రెండూ తప్పేననేది పార్టీ అభిప్రాయం. అలా అనుభవం నుండి నేర్చుకుంటూ సిద్ధాంతాన్ని పరిపుష్టం చేసుకుంటున్నది.

5) సిద్ధాంతాన్ని ఆచరణతో జోడించడం: చెప్పేదొకటి చేసేదొకటిగా బూర్జువా రాజకీయాలు సాగుతుంటాయి. దీనికి భిన్నంగా మనసా వాచా కర్మణా ఒకే విధానాన్ని అనుసరిస్తున్న పార్టీ సిపియం. ప్రపంచ బ్యాంకు విధానాలను సూత్రప్రాయంగా విమర్శించడమే కాకుండా దాని ప్రమాదాన్ని సామాన్య ప్రజలకు అర్థమయ్యే విధంగా తీసుకుపోగలిగింది. ఆ విధానాల మూలంగా ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులను నిర్దిష్టంగా తీసుకొని దానికి ప్రపంచబ్యాంకు ఒప్పందాలు ఎలా కారణమో వివరించడం ద్వారానే ఇది సాధ్యమైంది.

6) విచ్ఛిన్నకర సిద్ధాంతాలను ఎదుర్కొన్నది: పార్టీ లోపల నుండి పుట్టుకొచ్చిన అతివాద, మితవాద సిద్ధాంతాలతో పాటు బయట నుండి ప్రాంతీయ, కుల, మత, లింగ సిద్ధాంతాల దాడిని కూడ ఎదుర్కొన్నది. మార్క్సిస్టులు భారతదేశ వాస్తవిక పరిస్థితులను అర్థం చేసుకోలేదని విమర్శించారు. ప్రాంతీయ, కుల తత్వాన్ని కూడా అంటగట్టారు. అయినా నిబ్బరంగా ఆ ధోరణులను ఎదుర్కొన్నది. దళిత ఉద్యమాల పట్ల, సమస్యల పట్ల తీసుకోవాల్సిన సరైన వైఖరిని పార్టీ త్రివేండ్రం మహాసభ (1988) ముందుకు తెచ్చింది. ఆ వెలుగులో రాష్ట్రంలో కూడా కులవివక్ష వ్యతిరేక ఉద్యమానికి నిర్దిష్ట రూపం ఇవ్వడం జరిగింది. గిరిజన సమస్యను నిర్దిష్టంగా అధ్యయనం చేసి నినాదాలు రూపొందించింది. వృత్తిదారుల ఉద్యమాన్ని సంఘటితపరచింది. రైతు, వ్యవసాయ కార్మికోద్యమాల వర్గ దృక్పథానికి పదును పెట్టింది. పని పద్ధతులలో నూతనవరవడిని ప్రవేశపెట్టింది. ఈ విధంగా అణగారిన తరగతులలో ముందుకొస్తున్న ప్రజాస్వామిక చైతన్యానికి ఆహ్వానం పలుకుతూనే పెడధోరణులతో రాజీపడకుండా సిపియం సైద్ధాంతిక పోరాటం సాగిస్తోంది.

8) సోవియట్ పతనానంతరం: 70సంవత్సరాల పాటు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన సోవియట్ యూనియన్ కూలిపోవడంతో కమ్యూనిస్టు శ్రేణులలో ఒక రకమైన నిరుత్సాహం చోటుచేసుకుంది. వ్యతిరేక ప్రచారానికి చాలామంది లోనయ్యారు. ముఖ్యంగా మధ్యతరగతికి చెందిన మేధావివర్గం, రైతాంగం, ఉద్యోగులపై ఈ ప్రభావం చాల ఎక్కువపడింది. విద్యార్థి ఉద్యమంలో ఉత్సాహం తగ్గింది. 1982లో మద్రాసులో జరిగిన పార్టీ 14వ మహాసభ 'కొన్ని సిద్ధాంత సమస్యలపై' అనే పేరుతో ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఇది మొత్తం శ్రేణులలో ఆత్మవిశ్వాసాన్ని నింపింది. దాని ప్రాతిపదికపై రాష్ట్రమంతా కార్యకర్తలకు పెద్దఎత్తున క్లాసులు నిర్వహించడం ద్వారా యావత్‌పార్టీ ఒక్కతాటి పై నిలబడింది. ఇదే కాలంలో బెంగాల్, కేరళ, త్రిపురలలో జరిగిన ఎన్నికలలో పార్టీ అఖండ విజయం సాధించడం మరింత ఉత్సాహాన్నిచ్చింది. పదేళ్లు కూడా నిండకుండానే ప్రపంచవ్యాపితంగా పెట్టుబడిదారీ వ్యవస్థలో సంక్షోభం వెల్లువెత్తింది. ఇదే అదనుగా ప్రపంచవ్యాపితంగా ఉద్యమాలు కూడా ఉధృతరూపం దాల్చాయి. సియాటెల్‌లో డబ్ల్యూటీవో సమావేశం సందర్భంగా జరిగిన నిరసన ప్రదర్శన పలువురిని ఆలోచింపచేసింది. ఆ తర్వాత కొద్దిరోజుల్లోనే ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమం ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. క్రమంగా ప్రజల్లో పాలకవర్గాల సంస్కరణల పట్ల భ్రమలు తొలగడం ఆరంభమైంది. ప్రజల్లోనూ, పార్టీ కార్యకర్తల్లోనూ నూతనోత్సాహం వెల్లివిరుస్తున్నది. ప్రపంచీకరణపై ప్రపంచవ్యాపిత పోరాటాలకు నేడు భూమిక ఏర్పడింది.

9) చంద్రబాబు గారి సిద్ధాంతాలు: ప్రపంచబ్యాంకు షరతులకే అందంగా సంస్కరణలని పేరు పెట్టారు. వాటి అసలు రంగు బయటపడకుండా వుండేందుకు అవి తమ స్వంత సిద్ధాంతాలని జనాన్ని నమ్మించేందుకు 'విజన్ 2020' అనే పేరుతో ఒక డాక్యుమెంటును తయారు చేశారు. ప్రతి సంవత్సరం శాఖల వారీ 'వ్యూహపత్రాలు' విడుదల చేస్తున్నారు. వారి మాయ నాటకాన్ని బట్టబయలు చేస్తూ సిపియం 'ప్రపంచబ్యాంకు ఒప్పందాలు వరమా? శాపమా?' అనే పేరుతో ఒరిజినల్ డాక్యుమెంట్సును విడుదల చేసింది. అసెంబ్లీలో సవాలు చేసి ప్రభుత్వంచేత అసలు పత్రాలను బయట పెట్టించగలిగింది. సంస్కరణల వూపులో వున్న చంద్రబాబు ప్రపంచబ్యాంకు దన్నుతో రకరకాల సిద్ధాంతాలు వల్లించారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి వుండాలని, సిద్ధాంతాలకు కాలం చెల్లిందని, అభివృద్ధిని సంక్షేమాన్ని సమపాళ్లలో తీసుకుపోవాలని, కార్మిక, విద్యార్థి సంఘాలు అనవసరమని ఇలా చాలా చాలా ప్రచారం చేశారు. అమెరికా మొదలుకొని ఐర్లాండ్ వరకు అనేక దేశాలను ఆదర్శంగా చూపారు. చివరకు ఏ దేశమూ మిగల్లేదు. అన్నీ సంక్షోభంలో చిక్కుకున్నాయి. దానితో కక్కలేక మింగలేక అయింది ఆయనగారి దుస్థితి. చంద్రబాబు తప్పుడు సిద్ధాంతాలను ఎండగట్టడానికి సిపియం వివిధ రకాల ప్రచార పద్ధతులను అనుసరించింది. సెమినార్లు, కరపత్రాలు, జాతాలు, పుస్తకాలు ప్రచురించింది. ప్రభుత్వ వేదికలను సైతం వినియోగించుకుంది. మీడియా ద్వారా తన వాదిని వినిపించేందుకు నిరంతరం ప్రయత్నించింది. ప్రభుత్వ తప్పుడు సిద్ధాంతాలను సిపియం సమర్థవంతంగా తిప్పికొట్టగలుతుందనే భావనను ప్రజలకు కలిగించడం ద్వారా వారిలో పోరాట స్ఫూర్తిని పెంచడానికి ప్రయత్నించింది. ప్రజలెదుర్కొంటున్న నిర్దిష్ట సమస్యలకు ప్రపంచబ్యాంకు ఒప్పందాలను వర్తింపచేసి ఎండగట్టింది. బూర్జువా మీడియా సైతం ఈ సత్యాన్ని గుర్తించక తప్పలేదు.

10) అంకిత భావం కలిగిన కార్యకర్తలు: పార్టీకి వూపిరి కార్యకర్తలే. విద్యావంతులైన యువతీయువకులనేకమంది తమ యావజ్జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేసేందుకు ముందుకొస్తున్నారు. సంపాదించుకోడానికి, సుఖ సంతోషాలు అనుభవించడానికి అనేక అవకాశాలు వున్నప్పటికీ వాటిని తృణప్రాయంగా వదులుకొని నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడానికి, సమాజాన్ని మార్చే బృహత్తర కర్తవ్యాన్ని ఎంచుకొని హోల్‌టైమర్లుగా, పార్ట్‌టైమర్లుగా పనిచేస్తున్నారు. నూతన సమాజం కోసం పోరాడే ఇంతటి మానవ సంపద మరే పార్టీకి లేదంటే అతిశయోక్తి కాదు. దీనికి కారణం పార్టీ సిద్ధాంతమే. తాత్కాలిక వూపులకు కొట్టుకుపోయే పార్టీ కాదు సిపియం అని చరిత్ర నిరూపించింది. స్వాతంత్ర్యానంతరం దేశంలో అనేక పార్టీలు పుట్టాయి గిట్టాయి. కానీ కమ్యూనిస్టు ఉద్యమం ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని అప్రతిహతంగా పురోగమిస్తూనే వుంది. దానికి ప్రధాన కారణం సిద్ధాంత బలం. శాస్త్రీయ పునాదిపై నిర్మించబడిన మార్క్సిస్టు సూత్రాలపై ఆధారపడిన ఈ పార్టీ తన లక్ష్యాన్ని సాధించేదాకా విశ్రమించదు. దాన్ని నిలువరించడం ఎవరి తరమూ కాదు.

నాలుగు కర్తవ్యాలు - నాలుగు సాధనాలు

సి.పి.ఎం. 20వ రాష్ట్ర మహాసభల పిలుపు



ఎస్. వినయకుమార్

భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) 20వ రాష్ట్ర మహాసభలు జనవరి 10నుండి 12 వరకు అనంతపురం పట్టణంలో జయప్రదంగా జరిగాయి. రాష్ట్రంలో పార్టీ నిర్మాణానికి పునాదులు వేసిన నేతలు కామ్రేడ్ మోటూరు హనుమంతరావునగర్‌లో నండూరి ప్రసాదరావు హాలులో ఈ సభలు జరిగాయి. వారి సహచరులు, మహాసభకు హాజరయిన ప్రతినిధుల్లో అందరికంటే సీనియర్ అయిన పార్టీ పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు లావు బాలగంగాధరరావు ఎర్రజెండాను ఎగురవేయడంతో మహాసభలు ప్రారంభమయ్యాయి.

రాష్ట్ర పార్టీ నిర్మాణంలో కీలకపాత్ర వహించిన మోటూరు హనుమంతరావు, నండూరి ప్రసాదరావులకు మహాసభ ప్రగాఢనివాళులు అర్పించింది. కమ్యూనిస్టు ఉద్యమం ఎదుర్కొన్న అన్ని ఆటుపోట్లలోనూ మార్క్సిజం-లెనినిజానికి కట్టుబడి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంలోనూ వారిద్దరి కృషి అద్వితీయమైంది. ఎంతో అనుభవజ్ఞులైన ఆ ఇద్దరు నాయకులు మన మధ్య లేకపోవడం తీరని లోటు. వారి ఆదర్శం మనకు మార్గదర్శకం కావాలి. అని పేర్కొంటూ వారికి మహాసభ అరుణాంజలి ఘటించింది. గత మహాసభ అనంతరం మరణించిన పార్టీ నాయకులకు జోహార్లు. ప్రముఖులకు నివాళులు అర్పించింది.

ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం, దీర్ఘకాల ఉదాసీనత ఫలితంగా నిత్య కరువు సీమగా మారిన జిల్లా అనంతపురం జిల్లా. గత నాలుగేళ్లలో 1500మంది రైతులు ఆత్మహత్య చేసుకోగా అందులో అత్యధికులు అనంతపురం జిల్లావారే. అలాంటి చోట, చుట్టూ ఆవరించిన కటికచీకటి మధ్య వేగుచుక్కలా సి.పి.ఎం. మహాసభలు జరిగాయి. అంతటి దుర్భరస్థితిలోనూ, అనంతపురం జిల్లా ప్రజలు మార్క్సిస్టు పార్టీని ఆదరించారు. పరిపూర్ణ సహకారం అందించారు. ఆ విధంగా ప్రజాసమస్యలపై విరామం ఎరగకుండా పోరాడుతున్న సి.పి.ఎం.ను భుజం తట్టి ప్రోత్సహించారు. ప్రముఖ రచయిత సింగమనేని నారాయణ అధ్యక్షుడిగా, పార్టీ అనంతపురం జిల్లా కార్యదర్శి ఓబులకొండారెడ్డి కార్యదర్శిగా ఏర్పడిన ఆహ్వాన సంఘం ఏర్పాట్లు చక్కగా చేసింది. పాటూరు రామయ్య, ఎం.ఎ.గఫూర్, మల్లు స్వరాజ్యం, జి.రామచందర్‌రావు, ఎస్.రాజయ్య అధ్యక్షవర్గంగా ఎన్నికై సభా కార్యక్రమాలను నిర్వహించారు.

సింగమనేని నారాయణ స్వాగతోపన్యాసం ఏదో మర్యాదపూర్వక ప్రసంగంలా కాకుండా ప్రయోజనదాయకంగా, ఉత్తేజపూరితంగా సాగింది. కరువు ప్రాంతాల్లో ప్రజల దయనీయ స్థితిని ఆయన కళ్లకు కట్టినట్లు చూపెట్టారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మార్క్సిస్టు పార్టీ నిర్వహించిన పోరాటాలను సాధించిన విజయాలను పేర్కొన్నారు. అనంతపురం జిల్లాలో పార్టీ ఇటీవల నిర్వహించిన పాత్రను ప్రశంసించారు. నలభై సంవత్సరాల క్రితం 1961లో అవిభక్త కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర సభలు అనంతపురం పట్టణంలో జరిగాయి. ఆనాడు కమ్యూనిస్టు పార్టీలో నెలకొన్న తీవ్రమైన విభేదాల మధ్య ఆ మహాసభలు సాగాయి. సైద్ధాంతిక ఐక్యతతో, రాష్ట్రంలో పార్టీ నిర్వహించిన బహుముఖ సమరశీల పోరాటాల మధ్య ఈ నాటి సభలు సాగాయి.

కమ్యూనిస్టు ఉద్యమంలోకి కొత్తరక్తం రావడం లేదని కమ్యూనిస్టు వ్యతిరేకులు ఎప్పుడూ విమర్శలు కురిపిస్తుండేవారు. అలాంటి వారి విమర్శలను రాష్ట్రంలో సి.పి.ఎం. చొరవతో నిర్వహించిన విద్యుత్ ఉద్యమం పటాపంచలు చేసింది. సామాజిక రంగాన్ని, కులం సమస్యను కమ్యూనిస్టులు పట్టించుకోవడం లేదన్న అసంతృప్తికి కూడా కులవివక్ష వ్యతిరేక పోరాటంతో సి.పి.ఎం. సమాధానం చెప్పింది. వృత్తి సంఘాలను నిర్మించి వృత్తిదార్ల సమస్యలను తీసుకొని పోరాడింది. ఈ పోరాటాల్లో కూడా సామాజిక స్ఫూర్తి ఒక అంశంగా ఉంది. అలాగే ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక రంగాల్లో అది సాగించిన పోరాటాలు, పార్టీలోకి వచ్చిన కొత్త రక్తం ఈ మహాసభ ప్రతినిధి వర్గ పొందికలో ప్రతిబింబించింది. (పట్టికను 14వ పేజీలో చూడవచ్చు.)

పట్టికలోని గణాంకాలను గమనిస్తే యువరక్తంతో, ఎదిగొచ్చిన సామాజిక వర్గాల ప్రాతినిధ్యంలో ఈ మహాసభలు నవనవోన్మేషంగా ఎలా తొణికిసలాడాయో అర్థమవుతుంది. ఈ తరగతుల్లో సి.పి.ఎం. చేసిన సమరశీల పోరాటాలకు మహాసభలు నిలువెత్తు అద్దం పట్టాయి. వివిధ పోరాటాల్లో పాల్గొన్న సందర్భంగా పోలీసులు బనాయించిన కేసులు ఎదుర్కొంటున్న వారు 256 మంది ఉన్నారు. మొదటిసారి రాష్ట్ర మహాసభలకు హాజరయిన వారి సంఖ్య 204.

ప్రపంచబ్యాంకు ఒప్పందాలు వాటివల్ల ఒనగూడిన అనర్థాలను మహాసభ చర్చించింది. వెనుకబడిన ప్రాంతాలు, వెనుకబడిన తరగతులు, ప్రస్తుత ఆర్థిక విధానాల కారణంగా మరింత నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఈ అంశాలపై మహాసభ వివరంగా చర్చించింది. ఈ దశలో కొందరు వేర్పాటు ఉద్యమాలకు పిలుపునివ్వడాన్ని ప్రస్తావిస్తూ ఆ పిలుపులు వెనకబడిన ప్రాంతాలను, వెనుకబడిన వర్గాలను మరింత వెనక్కి నెట్టేయడానికి ఉపకరిస్తాయని మహాసభ స్పష్టం చేసింది. వెనుకబడిన ప్రాంతాల, ప్రజల అభివృద్ధికి నిర్దిష్టమైన ప్రతిపాదనలను మహాసభ ప్రభుత్వం ముందుంచింది. వర్గ పోరాటాలను, సామాజిక పోరాటాలను సమ్మిళితం చేస్తూ సాగిన విధానాన్ని మహాసభ సమీక్షించింది. అదే బాటలో కొనసాగాలని నిర్ణయించింది.

నాలుగు కర్తవ్యాలు

1. ప్రతి సమస్యపై పార్టీ స్పందించాలి.
2. ప్రతి పిలుపును ప్రతిశాఖా అమలు చేయాలి.
3. ప్రతి సభ్యుడు, సభ్యురాలు పనిలో పాల్గొనాలి.
4. కృషి జరిగేన ప్రతిచోట పార్టీ శాఖను ఏర్పరచాలి.

నాలుగు సాధనాలు

1. స్వతంత్రతను నిలబెట్టుకోవాలి.
2. సమరశీలతను పెంపొందించుకోవాలి.
3. ప్రజలతో సంబంధాలను పటిష్టం చేసుకోవాలి.
4. కమ్యూనిస్టు ప్రమాణాలను ప్రతిష్టించాలి

విద్యుత్ సంస్కరణలు, రైతుల ఆత్మహత్యలు, సాగునీటి ప్రాజెక్టులు, కరువుభత్యం, కార్మికచట్టాల సవరణ, వ్యవసాయ కార్మికులు, కౌల్దార్లు, వృత్తిదార్లు, దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలు, స్థానిక సంస్థల అధికారాల బదిలీ, మతోన్మాదం, రెండవదశ ప్రయివేటీకరణ, వంటి అనేక అంశాలపై మహాసభ తీర్మానాలను ఆమోదించింది. బహుముఖ పోరాటాల అనుభవకాసారం లాంటి మహాసభలో బి.వి.రాఘవులు ప్రవేశపెట్టిన కార్యదర్శి నివేదికపైన, తీర్మానాలపైన సాగిన చర్చలు ఉద్యమ పరిణతిని తెలియచేశాయి. తమ జిల్లాలు, సంఘాలు నిర్వహించిన కార్యక్రమాలను ఏకరువు పెట్టే సాంప్రదాయానికి భిన్నంగా నిర్దిష్టమైన సూచనలు, అభిప్రాయాలతో ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. ప్రతిజిల్లా, ప్రతి సంఘం కార్యదర్శి నివేదికపై విడివిడిగా సమావేశమై జరిపే చర్చల్లోనూ ఉద్యమ పరిణతి వెల్లడయింది. చర్చలు సాగిన తీరును కేంద్రం నుండి పరిశీలకులుగా వచ్చిన పొలిట్‌బ్యూరో సభ్యులు సీతారాం ఏచూరి, ప్రత్యేకించి పార్టీ ప్రధాన కార్యదర్శి హరికిషన్‌సింగ్ సూర్జిత్ మెచ్చుకొన్నారు. త్రిపుర ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ మహాసభలోనూ, బహిరంగ సభలోనూ ప్రసంగించారు.

మతోన్మాదం తెచ్చిపెడ్తున్న ప్రమాదంపై మహాసభ చర్చించింది. ప్రజాస్వామ్య విలువలకు, లౌకిక విలువలకు అత్యంత ప్రమాదకారిగా తయారయిన బిజెపి ఏలుబడిలో అవినీతి కూడా అవధులు దాటిన విషయాన్ని గమనంలోకి తీసుకొంది. మతోన్మాద బిజెపి అంటకాగుతూ అడుగడుగునా దానికి మద్దతునిస్తున్న తెలుగుదేశం ప్రజావ్యతిరేక విధానాలను సమరశీల ప్రజా ఉద్యమాలతో తిప్పికొట్టాలని మహాసభ పిలుపునిచ్చింది. దేశాన్ని దీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్

తన అవకాశవాద, ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి మతోన్మాద శక్తుల పెరుగుదలకు అవకాశం ఇచ్చిందని మహాసభ పేర్కొంది. కాంగ్రెస్‌తో రాజకీయ పొత్తు ఉండరాదని, ఉద్యమాల్లో కాంగ్రెస్‌తో కలిసి వ్యవహరించేటప్పుడు పార్టీ స్వతంత్రతకు ఎటువంటి పరిస్థితుల్లోనూ భంగం

ప్రతినిధుల-అర్హతల వివరాలు

మొత్తం మహాసభలకు హాజరైనవారు	638
ప్రతినిధులు	551
పరిశీలకులు	87
మహాసభలకు హాజరయిన వారిలో	
పురుషులు	563
స్త్రీలు	75
వయస్సు:	
30 లోపు	89 మంది
31 నుండి	40 వరకు 218
41 నుండి	50 వరకు 202
51 నుండి	60 వరకు 62
61 నుండి	70 వరకు 36
70 పైనా	25 మంది
రాయనివారు	6
మొత్తం	638
చదువు:	
లేనివారు	3,
5లోపు	33మంది,
6నుండి 10 వరకు	137
ఇంటర్, డిప్లొమా, ఐటిఐ	137
డిగ్రీ	230,
పి.జి. ఆ పైన	85
సామాజిక తరగతి:	
ఎస్సీ	79
ఎస్టీ	22
బిసీ	212
మైనారిటీ	18
ఒసి	307

కలగరాదని మహాసభ నిర్దేశించుకొంది. నేటి పరిస్థితుల్లో సమరశీల సమైక్య పోరాటాల ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజల ప్రయోజనాలు కాపాడుకోవడం సాధ్యమని మహాసభ స్పష్టం చేసింది. తెలుగుదేశం-బిజెపి కూటమి, కాంగ్రెస్‌లు చెప్పే మార్గం కాదు వామపక్ష ప్రజాతంత్ర శక్తులు చెప్పేమార్గమే సరైందని ప్రజలు విశ్వసించాలంటే వామపక్షాల మధ్య కొనసాగుతున్న కార్యాచరణ ఐక్యత రాజకీయ ఐక్యతగా పెంపొందాల్సిన అవసరం ఉందని మహాసభ భావించింది. వామపక్ష ఐక్యతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఓపికగా వ్యవహరించాలని పేర్కొంది. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమంలో సి.పి.ఎం. మంచి పాత్రను నిర్వహించింది. రైతులు గిట్టుబాటు ధరల కోసం, నీటి మీటర్లకు వ్యతిరేకంగా, కరువు సమస్యలపై ఆందోళనల్లో చురుగ్గా పాల్గొంది. ఆర్‌టిసి, రెవిన్యూ, కోల్ ఉద్యోగుల సమ్మెలో ముందుండి పాల్గొంది. కుల వివక్ష ఉద్యమం దళితుల్లో పార్టీపట్ల గౌరవం పెంచింది. ఇవన్నీ పార్టీ ప్రతిష్టను పెంచాయి. దీనివల్ల ప్రజా పునాదిని పెంచుకోవడానికి, స్తబ్ధతను అధిగమించేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ ప్రతిష్ట ప్రజా బలంగా మారాలంటే నిర్మాణ కృషి అవసరం. సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా, మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా పోరాడటం ఎత్తుగడలకు కేంద్ర బిందువుగా ఉండాలి. టిడిపి, బిజెపిని ఓడించడం ప్రధాన కర్తవ్యంగా ఉండాలి. తెలుగుదేశం, బిజెపి, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయశక్తిని పెంపొందించేందుకు కృషి చేయాలి.

మహాసభ 81 మందిని రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకొన్నది. పాత కమిటీ నుండి ఆరుగురు రిలీవ్ చేయబడ్డారు. 15 మంది కొత్తగా ఎన్నికయ్యారు. నూతన రాష్ట్ర కమిటీ 15మందితో కొత్త కార్యదర్శి వర్గాన్ని ఎన్నుకుంది. సిహెచ్ నరసింగ రావు తొలిసారిగా కార్యదర్శివర్గంలోకి ఎన్నికయ్యారు. బి.వి.రాఘవులు తిరిగి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. డి.రామిరెడ్డి ఛైర్మన్‌గా కంట్రోల్ కమిషన్ ఎన్నికయింది. ఎన్నికలు, తీర్మానాలు, కార్యదర్శి నివేదిక, కమిటీ ప్రతిపాదనలు అన్నీ ఏకగ్రీవంగా జరిగాయి. పార్టీ అఖిలభారత మహాసభకు 32మంది ప్రతినిధులుగా ఎన్నికయ్యారు.

సాధించిన దానికి సంతృప్తి చెందడం కాదు. సాధించవలసింది ఇంకెంతో ఉందని మహాసభ భావించింది. ప్రత్యామ్నాయ శక్తిని నిర్మించడానికి అనుకూల పరిస్థితులు ఏర్పడాలంటే ప్రజా ఉద్యమాలు ఇంకా పెద్దఎత్తున జరగాలి. ఈ ఐక్య ప్రజా ఉద్యమాల్లో పార్టీ అగ్రగామిగా ఉండాలి. ప్రజల్లో గుర్తింపు పొందాలి. రాజకీయ పరిస్థితులు మనకనుకూలంగా మారాలంటే స్వతంత్ర కృషి కీలకం. అప్పుడే పాలక పార్టీల్లో ఏర్పడుతున్న సంక్షోభం ప్రత్యామ్నాయానికి తోడ్పడే శక్తుల ఆవిర్భావానికి, కొత్త మిత్రులు దొరకడానికి దారి తీస్తుంది అని మహాసభ పేర్కొంది.

సిపిఎం పురోగమనం

(8వ పేజీ తరువాయి)

ముందుంది. పోలీస్ కాల్పులలో మృతి చెందిన ముగ్గురిలో ఇద్దరు సిపిఎం కార్యకర్తలు అయితే తీవ్రంగా గాయపడిన వారిలో అత్యధికులు కూడా సిపిఎం కార్యకర్తలే, అదేవిధంగా జిల్లాలలో తీవ్రమైన లాఠీదెబ్బలకు, కేసులు, నిర్బంధాలకు గురైన వారిలో కూడా పార్టీకార్యకర్తలు, అభిమానులే ఎక్కువ. ఈకాలంలో ఆర్‌టిసి, ప్రభుత్వరంగసంస్థల సిబ్బంది, టీచర్లు, కార్మికులు, ఉద్యోగులు, గ్రామసేవకులు జరిపిన అన్ని ఆందోళనలకు సిపిఎం మద్దతు ఇచ్చింది. ఈ కాలంలో వామపక్షాల మధ్య ఐక్య కార్యాచరణ నిలకడగా పెంపొందటం ఒక మంచి పరిణామం. అమెరికా అధ్యక్షుడు బిల్‌క్లింటన్ 2000 మార్చినెలలో హైదరాబాద్ పర్యటన సందర్భంగా తొమ్మిది కమ్యూనిస్ట్‌పార్టీల మధ్య ఐక్యకార్యాచరణ ప్రారంభమైంది. అప్పటినుండి అదే ఏడాది విద్యుత్ ఛార్జీల పెంపుదల వ్యతిరేక ఉద్యమం నుండి వివిధ సమస్యల మీద ఐక్యకార్యాచరణ కొనసాగుతున్నది.

రాష్ట్రంలో ఇప్పటికీ తీవ్రంగా కొనసాగుతున్న అంటరానితనం, వివక్షకు వ్యతిరేకంగా శాసనసభ లోపల, వెలుపల ముందుండి ఆందోళన జరిపింది. సి.పి.ఎం ప్రధానపాత్ర వహించింది. ఏ ప్రాంత అభివృద్ధికి అయినా కీలకమైనది నీటివనరుల వినియోగం. ఇది సక్రమంగా జరగనందున ప్రాంతీయ అసమానతలకు కారణమౌతున్నది. తెలంగాణా వెనుకబాటుతనానికి ప్రాజెక్టల అశ్రద్ధ ఒక కారణం. వాటిని తక్షణం పూర్తిచేయాలని సిపిఎం ఆందోళన జరిపింది. సరళీకరణ విధానాలు ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతాయి. అందువలన ఆ విధానాలను వ్యతిరేకించటంలో పార్టీ ముందుంది. రాష్ట్ర విభజనే వెనుకబాటు తనానికి పరిష్కారం అన్న దానిని తిరస్కరించి సిపిఎం నిలబడింది. ఇటీవలి కాలంలో ఫలానా పంట పండించే రైతాంగం అని గాక మొత్తంగా మార్కెట్ సమస్యలను ఎదుర్కొన్నది. రైతాంగాన్ని సమీకరించటంలో ఆందోళన చేయటంలో పార్టీ ముందుంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతాంగ కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని ఆందోళన చేయటంతోపాటు తానుగా శక్తి మేరకు బాధిత కుటుంబాలకు తోడ్పడటంలో ఇతర పార్టీలు కూడా ముందుకు రాకతప్పలేదు. అనంతపురం, మహబూబ్‌నగర్ తదితర జిల్లాలలో ఆకలి బాధకు గురైన పేద ప్రజానీకాన్ని ఆదుకొనేందుకు పార్టీ నిర్వహించిన గంజి కేంద్రాలు ఎందరినో ఆదుకున్నాయి. వాటి నిర్వహణలో ఎందరో కార్యకర్తలు పాల్గొన్నారు. ఆకలి చావులు లేవని బుకాయించిన ప్రభుత్వ వైఖరిని, బాధితులను ఆదుకోవటంలో అసమర్థతను ఈ కేంద్రాలు వెల్లడించాయి. రేషన్‌కార్డుల కోసం, పనికి ఆహారపథకంలో జరుగుతున్న అవినీతిని బయటపెట్టటంలోను పార్టీ ముందుంది. ఈ ఉద్యమాల సందర్భంగా అనేకమంది కార్యకర్తలు తీవ్ర నిర్బంధాలను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న మహాసభను అన్నివిధాల జయప్రదం చేయటానికి అన్ని వర్గాల నుండి లభిస్తున్న ఆదరణ పార్టీపట్ల పెరిగిన అభిమానానికి ఒక నిదర్శనం.

తెలంగాణా సాయుధ పోరాటం

పూర్వరంగం అనుభవాలు

మల్లు వెంకట నర్సింహారెడ్డి

భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటం పతాకస్థాయిన సాగుతున్న రోజులు. అందులో భాగంగా సంస్థానాధిపతులకు, రాజులకు, ఫ్యూడల్ భూస్వాములకు వ్యతిరేకంగా రైతాంగ తిరుగుబాట్లు ఆకాశమెత్తున ఎగిసిపడుతున్నవి. పున్నప్రవాయిలార్, మోప్లా తిరుగుబాట్లు ప్రఖ్యాతి గాంచినవి. ఆంధ్రప్రదేశ్‌లో చల్లపల్లి, మునగాల రైతాంగ పోరాటాలు విజృంభించాయి. ఈ పరిణామాల ప్రభావం తెలంగాణా ప్రజానీకంపై తీవ్రంగా పడింది. తెలంగాణా ఫ్యూడల్ భూస్వాములు, ప్రజలు తమ తమ వర్గ ప్రయోజనాలకు అనుకూలంగా స్పందించనారంభించారు.

అప్పటికే భూస్వాముల అమితమైన కౌలుదోపిడీవల్ల, రైతాంగం దుర్భరమైన జీవన యానం కొనసాగిస్తున్నారు. దీనికితోడు దేశంలో వస్తున్న పరిణామాలతో కౌలుదారులకు భూములపై కౌలు హక్కులేర్పడే ప్రమాదమున్నదని భూస్వాములు రైతాంగాన్ని భూములనుండి తొలగించి స్వంత సాగు ప్రారంభించడం ఒక ధోరణిగా సాగింది. తొలగించబడిన విశాల భూఖండాలలలో పండ్ల తోటల సాగు ప్రారంభించారు. విశాలమైన భూములు బీళ్ళుగా పెట్టి పశువుల మందలు పెంచనారంభించారు.

లక్షాయాభైవేల ఎకరాలు గలది జెన్నారెడ్డి భూస్వామ్య కుటుంబం. జెన్నారెడ్డి ప్రతాపరెడ్డి ఎర్రబాడు నూతన కల్లు కౌలు రైతులను తొలగించి వెయ్యి ఎకరాలలో మామిడి తోటలను సాగు చేశారు. ఇదే పద్దతిని తమ భూములు ఉన్న అన్ని గ్రామాల్లో సాగించారు. అనేక మంది భూస్వాములు ఇదే పద్దతిని కొనసాగించారు. దేశ వ్యాప్తంగా భూసమస్యపై జరుగుతున్న పోరాటాలు చూసిగానీ లేక పెట్టుబడిదారీ పద్ధతిలో సాగు చేయడం ద్వారా అధిక ఫలసాయం పొందవచ్చునన్న ఆలోచన ద్వారాగానీ, భూస్వాములు కౌలు భూములు నుండి కౌలుదారి రైతులను మూకుమ్మడిగా తొలగించడం ప్రారంభించారు. కారణం ఏమైనా కౌలు భూముల నుండి బేదఖళ్లకు గురైన రైతులు దారిద్ర జీవితాన్నైనా కొనసాగించడానికి ఆధారమైన కౌలు భూములు పోవడంతో వారి జీవనం దుర్భరమైపోయింది. బతుకులు ఆగమ్యగోచరమయ్యాయి.

అమానుషమైన వెట్టి పద్ధతులను భూస్వాములు నిరంకుశంగా అమలు జరిపారు. కొద్దోగొప్పో వ్యవసాయాలు మిగిలిన రైతులు- మొదట భూస్వాములు సాగు ప్రారంభించిన భూములను దున్ని ఆ తర్వాతనే తమ భూములను దున్నుకోవాలి. లేకుంటే ఆ గ్రామంలో ఉండటానికి సరకులు సరఫరా చేయాలి. గొర్రెల కాపరులు పండుగలకు, పెళ్ళిళ్ళకు ఉచితంగా వేటలు సమర్పించుకోవాలి. గీత కార్మికులు, భూస్వాములకు వారి తైనాతీలకు ఉచితంగా కల్లు సరఫరా చేయాలి.

మొదట భూస్వాముల పొలాలు సాగు అయిన తర్వాతనే చెరువుల్లోని నీరు ఇతర రైతులు తీసుకోవాలి. వ్యవసాయ కూలీలు మొదట భూస్వాములు నాట్లు వేసిన తర్వాతనే ఇతరులవి వేయాలి. పచ్చి బాలింతలను కూడా పాలు పిండి చూపితే తప్ప పనుల నుండి వదిలేవారు కాదు. విసునూరు రామచంద్రారెడ్డి గడీ ముందు చాకలి వారు నిత్యం నూరు బిందెల సానిపి చల్లాలి. విసునూరు, కడారు దేశముఖుల దున్న పోతులకు మంగలివారు క్షవరాలు చేయాలి. కచ్చడాల ముందు ఉరకాలి. మూటలు మోయాలి. పక్కలు వేయాలి. ప్రయాణాలు చేయాలి. చావళ్ళ ముందు కావళ్ళు ఉండాలి. ఈ శ్రమంతా వెట్టే తప్ప వచ్చేది ఏమి లేదు.

అంతేగాక తగాదాలు, తప్పుల పరిష్కారాల పేరుతో జుల్మానాలు, చిత్రహింసలు, స్త్రీలపై అత్యాచారాలు అంతులేకుండా సాగినవి.

బానిసల తిరుగుబాట్ల గురించి చెప్పవలసివస్తే రోమ్, గ్రీక్ కథలే ఉదహరించవలసిన అవసరం లేదు. మన తెలంగాణా అర్దబానిసల తిరుగుబాట్ల ఉదాహరణలు ఎన్నో చెప్పవచ్చును. కౌలు భూములు బేదఖళ్ళతో భూములు కోల్పోయి నిరాధారమైన రైతులు, వెట్టి భరించలేని అర్ధ బానిసలు బాధలు భరించలేక చేసిన ఎన్నో తిరుగుబాట్లు 1942 నుండి 1945 మధ్య కాలంలో కనిపించగలవు.

1. తెలంగాణాలోని అయిదు, పది కుటుంబాలలో ఒకటిగా చెప్పుకోదగిన పెద్ద ఫ్యూడల్ భూస్వామ్య కుటుంబం పింగళి దేశముఖులది. ఆ కుటుంబానికి చెందిన ప్రముఖుడు పింగళి ప్రతాపరెడ్డి కచ్చడంపై ప్రయాణిస్తుండగా కౌలు భూములు బేదఖళ్ళకు గురైన రైతులు దండం పెట్టడానికి వచ్చినట్లుగా వచ్చి కాళ్లు పట్టి కచ్చడం నుండి లాగి భూస్వామి దగ్గరే ఉన్న గొడుగుతోనే పొడిచి హత్యగావించారు.

2. వరంగల్లు జిల్లా మన్నెగూడెం భూస్వామి కొండపల్లి బుచ్చిరాంరెడ్డిని తగాదా పరిష్కారంలో జరిగిన అన్యాయాన్ని భరించలేక అక్రమానికి గురైన రైతులు భూస్వామి గడీలోనే తిరుగుబాటు చేసి కడతేర్చారు.

3. వరంగల్ జిల్లాలో ఊకల్లుకు చెందిన వడ్డీ వాప్యారి భూస్వామి లంబాడీ రైతులకు అప్పులు తీర్చలేదని భూములు భూస్వామికి దాఖలుపరిచే కోర్టుడిక్రీ తీసుకొని భూస్వామి గుర్రంపై వస్తుండగా లంబాడీ రైతులు మూకుమ్మడిగా దాడి చేసి భూస్వామిని చంపారు.

4. నల్గొండ జిల్లా కొండారం భూస్వామి రామశివారెడ్డి హరిజన రైతులు భూములనుండి ఖేదఖల్ చేయడానికి ప్రయత్నించినందుకు భూస్వామి కచ్చడంపై ప్రయాణిస్తుండగా దారికాచి హత్యగావించారు.

ఇలాంటివి ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చు. ఆనాటికి గ్రామాలలో ఏ రాజకీయ పార్టీ ఏర్పడలేదు. ఎవరి ప్రోత్సాహంతోనో జరిగిన రైతుల తిరుగుబాట్లుకావు. బాధలు భరించలేక రైతులు తమకు తోచిన మార్గంలో చేసిన తిరుగుబాటులే.

తమ హక్కులకోసం పోరాడిన ఎందరో రైతులను భూస్వాములు కూడా హత్యలు గావించారు. భూసమస్య నినాదంలో కోర్టుకు వెళుతున్న ముస్లిం రైతు యువకుడు బందగీని దారికాచి విసునూరు దేశ్‌ముఖ్ రామచంద్రారెడ్డి గూండాలు హత్య గావించారు.

భూస్వాములు తమను ఎదిరించిన ఎందరో రైతులను హత్యగావించి తమ గడీలలోనే పాతిపెట్టేవారని ఆ రోజులలో ప్రజలు చెప్పుకునేవారు. ఒకవైపు భూస్వాములు నిరంకుశంగా సాగించిన అక్రమాలు, మరోవైపు బ్రతుకు గడవక దారితోచక ప్రజలు చేస్తున్న తిరుగుబాట్లు ఇది ఆనాటి తెలంగాణా సాయుధ పోరాటానికి ముందు ఏర్పడి ఉన్న కల్లోలిత గ్రామీణ పూర్వరంగం. అది 1942-1945 మధ్యకాలం. రెండవ ప్రపంచ యుద్ధం సాగుతున్న రోజులు. సోవియట్ ఎర్రసైన్యం హిట్లర్ నాజీ మూకల డొక్కచించి డోలుకట్టి ఢంకా మోగించుతున్న రోజులు. పోరాట శక్తులన్నీ కట్టలు తెంచిన ఉత్సాహంతో ఉగ్రూతలూగుతున్న రోజులు. ప్రపంచమంతటా స్వాతంత్ర్య పోరాటాలు ప్రజ్వరిల్లుతున్న రోజులు. భగత్‌సింగ్, సీతారామరాజు లాంటి విప్లవవీరుల వీరోచిత గాథలతో ఉత్తేజితులై యువతరం ఉగ్రూతలూగుతున్న రోజులు.

ఈ కాలంలో తెలంగాణా గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన చదువుకున్న యువకులు తెలుగు భాష అత్యధికంగా మాట్లాడే ప్రజలపై ఉర్దుభాష పరిపాలన న్యాయంకాదని, తెలుగు భాషలో పాలనసాగాలని, తెలుగు భాషకు ఔన్నత్యం చేకూరాలని ఆంధ్ర మహాసభ కార్యకర్తలుగా చేరారు. ఆంధ్రమహాసభ కార్యకర్తలుగా గ్రామాలలోకి వెళ్ళారు. ఆ తరువాత తెలుగుభాషతోపాటు అంతకంటే ముఖ్యమైన సమస్యలుగా వెట్టి, భూసమస్యలు, లేవీ ధాన్యం, బలవంతపు వసూళ్ళు లాంటి ప్రజల జీవన్మరణ సమస్యలు ఆ కార్యకర్తలను కలిచివేశాయి.

ఆంధ్ర మహాసభలో పనిచేస్తున్న కమ్యూనిస్టు కార్యకర్తలు ఈ సమస్యల మీద ఉద్యమాలు ప్రారంభించారు. తెలంగాణా అంతటా వెట్టి వ్యతిరేక, కౌలుదారీ

పోరాటాలు ఉప్పెనలాగా ఉప్పొంగినవి. బేతవోలు, పిండిప్రోలు, తెల్దారుపల్లి, పెద్దదేవులపల్లి, దాచారం, ఫత్తేపురం, ధర్మాపురం రైతాంగ పోరాటాలు అందులో కొన్ని అని చెప్పవచ్చు. చరిత్ర ప్రఖ్యాతిగాంచిన పాలకుర్తి చాకలి అయిలమ్మ పోరాటం ఈ కాలంలోనిదే. అయిలమ్మ భూమిపై విసునూరు రామచంద్రారెడ్డి భూస్వాముల గూండాలు జరిపిన దాడిని ప్రతిఘటించి విజయం సాధించబడింది. ఈ సందర్భంలో ప్రతిఘటనకు నాయకత్వం వహించిన కమ్యూనిస్టు నాయకులను పోలీసులు అక్రమంగా నిర్బంధించి ఘోరాతిఘోరంగా చిత్రహింసలు పెట్టారు. ఆ తరువాత అమరవీరుడు దొడ్డి కొమరయ్యను దేశ్‌ముఖ్ గూండాలు కాల్చి చంపారు.

లెవి ధాన్యం నిర్బంధ వసూళ్ళను వ్యతిరేకిస్తూ ఉద్యమించిన బాలెం, పాతసూర్యాపేట, మల్లారెడ్డిగూడెం ప్రజలపై నైజాం సైన్యం జరిపిన దాడులను వడిసెలు, కర్రలతో ప్రతిఘటించిన ఎందరో యువతీయువకులు పోలీసుల తుపాకీ కాల్పులకు గురై అమరులయ్యారు.

ఎందరో కొందరు భూస్వాములను చంపితే సమస్య పరిష్కారం కాదని, భూస్వామ్య వ్యవస్థ మారాలని, ఆ వ్యవస్థను కాపాడే నైజాం రాచరిక ప్రభుత్వం మారాలని, అది మారాలంటే ఆ ప్రభుత్వం రక్షణకోసం తుపాకులతో వచ్చే సాయుధ రజాకారు, సైనిక మూకలను సాయుధంగానే ఎదిరించాలని కమ్యూనిస్టు పార్టీ కర్తవ్యం ప్రబోధించింది. ఈ నినాదం తెలంగాణా అంతటా దావానలంలాగా వ్యాపించింది.

ఎందరో బానిసలుగా జీవించిన వారు వ్యవసాయ కూలీలు, రైతు యువకులు సాయుధ ప్రతిఘటనోద్యమంలో వీర కిశోరాలై ఉద్యమించారు. ఎందరో స్త్రీలు అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించి వీరోచిత చరిత్రను తమ రక్తధారలతో లిఖించారు. ఫలితంగా గ్రామాలపై ఫ్యూడల్ శృంఖలాలు ఛేదించబడినవి. భూస్వాములు గ్రామాలు, కోటలు, గడీలు వదిలి పట్టణాలకు ప్రవాసాలు వెళ్ళారు. నైజాం ప్రభుత్వం పట్టణాలకే పరిమితమైంది.

భూమి పంపకం

ఈ దశలో కమ్యూనిస్టు పార్టీ భూపంపక కార్యక్రమాన్ని చేపట్టింది. మొదటి దశలో కౌలుదారులందరికి భూమిపై సర్వాధికారాలు ప్రసాదించబడినవి. ఆ తర్వాత రైతుల నుండి భూస్వాములు అన్యాయంగా ఆక్రమించిన భూములు తిరిగి ఆ రైతులకు స్వాధీనం చేయబడినవి. భూస్వాముల స్వంత సాగు భూములకు సీలింగ్ విధించి మిగిలిన భూములను పేదరైతులకు, వ్యవసాయ కార్మికులకు పంపకం చేయడం జరిగింది.

నైజాం ప్రభుత్వానికి తొత్తులుగా మారిన భూస్వాముల మొత్తం భూములను, వారి ఆస్తులు పశువులను, ధాన్యాన్ని మొత్తం స్వాధీనం చేసుకొని ప్రజలకు పంపకం చేయడం జరిగింది.

ఈ విధంగా తెలంగాణాలో 10 లక్షల ఎకరాల భూమి పంపకం చేయబడింది. భారత ప్రభుత్వం గత 50 సంవత్సరాల కాలంలో ఎంత భూమి పంచినట్లు లెక్కలు చెబుతున్నదో సుమారు అంత భూమి రెండు సంవత్సరాల సాయుధ పోరాట కాలంలో పంపకం జరిగింది.

గ్రామ రాజ్యాలు

గ్రామ రాజ్యాలు అంటే నేటి ప్రభుత్వాల హయాంలో అమలు చేయబడుతున్న లాంటి గ్రామ పంచాయతీలు కాదు. ప్రజల నుండి ప్రజల చేత ప్రజలకోసం ప్రజాస్వామికంగా ఏర్పడిన గ్రామ రాజ్యాలు అవి.

1. భూస్వాములకు, దోపిడీదారులకు, నైజాం తొత్తులకు ఆ గ్రామ రాజ్యాలలో స్థానం లేదు. కష్టజీవులైన ప్రజల ప్రతినిధులకు మాత్రమే ప్రాతినిధ్యం కల్పించబడింది. ఈ కమిటీలలో ఇద్దరు స్త్రీలకు ప్రాతినిధ్యం కల్పించబడింది.

2. భూమి పంపకం, భూస్వాముల ఆస్తులు స్వాధీనం చేసుకొని ప్రజలకు పంపకం చేసే కార్యక్రమాన్ని గ్రామ కమిటీలు నిర్వహించాయి.

3. నైజాం రజాకారులు, భూస్వాముల గూండాలు చేసే దాడుల నుండి గ్రామాన్ని రక్షించుకోవడానికి గ్రామ రక్షణ దళాల నిర్వహణ కూడా గ్రామ కమిటీలు చేపట్టాయి.

4. గ్రామంలో తెగిపోయిన చెరువులు, కుంటలు, కాలువల మరమ్మతులు నిర్వహించాయి.

5. గ్రామ పారిశుధ్యం, వైద్యం గ్రామ కమిటీలు చేపట్టిన, డాక్టర్ రామదాసు గారిచే తర్ఫీదు ఇవ్వబడిన అనేకమంది వైద్య కార్యకర్తలు మొదటిసారిగా ఆధునిక వైద్యసేవలను అందించారు.

6. దోపిడీ, దౌర్జన్యాలకు తావులేకుండా గ్రామాలలో గ్రామ రాజ్యాల ఆధ్వర్యంలో ప్రజల మధ్య తగాదాల్లో కుటుంబ తగాదాలు, స్త్రీలకు సమానత్వం కల్పించే విధంగా, తారతమ్యాలు లేకుండా సమస్యలు పరిష్కరించబడ్డాయి.

ఈ దశలో మూడు రోజులలో రైతాంగ పోరాటాన్ని అణచివేస్తానని ప్రగల్భాలు పలికిన వల్లభాయిపటేల్ 50 వేల సైన్యాన్ని తెలంగాణాకు తరలించారు. మూడు రోజులు కాదు అరలక్ష సైన్యాన్ని పంపినా అయిదు సంవత్సరాలు గడిచినా, 4 వేల మంది పోరాట యోధుల ప్రాణాలు బలిగొన్నా, గ్రామాలెన్నో భస్మీపటలం గావించినా, బ్రిగ్స్‌ప్లాన్ అమలు జరిపి గ్రామాలకు గ్రామాలే తరలించినా ఆ పోరాటాన్ని అణచలేకపోయారు.

ఆ పోరాటం ప్రజలలో అంతగా వేళ్ళూనుకోవటానికి భూసమస్య ప్రధాన కారణమని పాలకులు ఆలస్యంగానైనా గమనించక తప్పలేదు. భూసంస్కరణలు తీసుకువస్తామని, కౌలుదారులకు రక్షణ కల్పిస్తామని వాగ్దానం చేసిన కాంగ్రెస్ ప్రభువులు తెలంగాణా ప్రజల ముందు తలవంచవలసి వచ్చింది.

వినోబాబావే గారి భూదానోద్యమం కూడా నల్లగొండ జిల్లా పోచంపల్లిలోనే ప్రారంభించబడింది. భూస్వామ్యవర్గాలు బూర్జువా మేధావులు ఈ భూదానోద్యమాన్ని ఎంతగానో ప్రచారం గావించారు. రైతాంగానికి పోరాట పంథా అవసరం లేదని, భూస్వాముల దయాదాక్షిణ్యాలతో భూసమస్య పరిష్కరించవచ్చునని భూదానోద్యమ సందేశంగా చెప్పబడింది. కాని రైతాంగం రక్తం రుచి మరిగిన భూస్వాముల హృదయాలలో దయాదాక్షిణ్యాలకు తావులేదని అంతకుముందు, ఆ తర్వాత ఆచరణ రుజువు చేసింది. నామమాత్రంగా అక్కడక్కడా భూస్వాములు ఇచ్చిన రాళ్ళు, బోళ్ళు గల భూములు కూడా అనేకం వారే అనుభవిస్తున్నారు. లేదా అమ్ముకున్నారు.

ప్రభుత్వాలు తెచ్చిన అరకొర చట్టాల ద్వారా హక్కులు లభించిన భూములను కూడా రైతులు తాము అనుభవించటానికి తెలంగాణా సాయుధ పోరాటం ఇచ్చిన చైతన్య స్ఫూర్తితో నేటికీ అనేక పోరాటాలు, అమర త్యాగాలు చేయవలసి వస్తున్నది. లభించిన తమ హక్కుల రక్షణ కోసం కూడా "అహింస' ' పాలకుల చేతిలో ప్రాణాలు కోల్పోవలసి వచ్చింది.

తెలంగాణా పోరాటమంతా దోపిడీలు, దొంగతనాలు, రక్తపాతం అని "కీర్తించిన" పెద్దలు కూడా కొందరు ఉన్నారు. కాని 1952 ప్రథమ ఎన్నికల పోరాటంలో కాంగ్రెస్ ఘోరంగా ఓడిపోవడం, కమ్యూనిస్టులు అఖండ విజయాలు సాధించడంతో తెలంగాణారైతాంగ సాయుధ పోరాటానికి, ఆ పోరాటాన్ని దీక్షా దక్షతతో నడిపించిన కమ్యూనిస్టులకు ప్రజలలో ఎంతగా స్థానం ఉన్నదో అర్థం చేసుకోక తప్పలేదు. తప్పుడు వ్యాఖ్యానాలు చేసిన వారంతా తలవంచకతప్పలేదు.

చరిత్ర ప్రఖ్యాతిగాంచిన పోరాటంలో అసువులు బాసిన అమరయోధులకు మనం ఎంతగానో రుణపడిఉన్నాం.

చిత్తలూరు

నల్గొండ జిల్లా శాలిగౌరారం మండలంలోని చిత్తలూరు గ్రామం నాడు ఉద్యమ కేంద్రంగా పనిచేసింది. ఈ గ్రామానికి రెండు వైపులా మూసీనది ప్రవహించేది. మరో రెండు వైపుల గ్రామ రక్షణ కోసం గ్రామస్తులే పెద్ద కందకం తవ్వడం విశేషం. ఒక వైపు మూసీనది, మరో వైపు కందకాలు గ్రామానికి రక్షణ కవచాల్లా పనిచేశాయి. సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను ఏర్పాటు చేయడం ఈ గ్రామ మరో విశిష్టత. ఈ గ్రామంలో భూస్వామికి చెందిన 40 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని సమిష్టి వ్యవసాయం చేశారు. 1948 వరకు సుమారు 40



అరకలతో సాగు చేసి, ఖర్చులు తీసేసి మిగిలినది అందరూ సమానంగా పంచుకునేవారు. ఈ విధానాన్ని చూడటానికి నాటి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు సత్యపాల్‌డాంగే గ్రామాన్ని సందర్శించడం విశేషం. నకిరేకల్ నియోజకవర్గంలోని భీమారం నుండి చిత్తలూరు వరకు సాగిన సాయుధ పోరాటానికి చిత్తలూరే ఉద్యమ కేంద్రం. ఈ ప్రాంతంలో భూస్వాముల ఆధీనంలోని సుమారు ఆరు వేల ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుని పేదలకు పంచారు. మరో విశేషం ఏమిటంటే ఈ ప్రాంతంలోని అన్ని గ్రామాలలో పని గంటలు అమలయ్యేవి. ప్రతి గ్రామంలోనూ ఉదయం ఎనిమిది గంటలకు గంట మోగించేవారు. తిరిగి నాలుగు గంటలకు గంటలు మోగేవి. ఆ సమయంలోనే వ్యవసాయ కూలీలు పనిచేసేవారు.

సిపిఎం ఆవిర్భావానికి దారితీసిన చారిత్రక ఘటనలు



గుడిపూడి విజయరావు

1917 అక్టోబరు సోషలిస్టు మహావిప్లవం ప్రభావం ప్రపంచ వ్యాపితంగా పీడిత ప్రజల ఉద్యమాలపైన, వలసవాదాన్ని వ్యతిరేకించే ప్రజానీకంపైన తీవ్రంగా పడింది. దీనికి భారత దేశం మినహాయింపుకాదు. అయితే రష్యా విప్లవానికి ముందు నుండే భారతదేశంలో వలస పాలకులకు, ఫ్యూడల్ భూస్వాములకు, వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకంగా రైతాంగం, చేతి వృత్తులవారు, ఇతర శ్రామిక ప్రజానీకం ఆందోళనలు, పోరాటాలు చేస్తూనే వున్నారు. 1857లో మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామం సంభవించగా, 1887లో నాగపూర్‌లో ఒక జౌళిమిల్లులో మొట్టమొదటి కార్మిక సమ్మె జరిగింది. ఇంకా దేశం ఇతర ప్రాంతాలలో కూడ కార్మిక వర్గ సమ్మెలు చోటుచేసుకున్నాయి. రష్యా విప్లవం ఈ పోరాటాలకు మరింత ఉత్సాహాన్నిచ్చింది. ఈ కాలంలోనే ప్రవాసంలో ఉన్న భారత విప్లవవీరులు భారతదేశంలో విప్లవ భావాలు పెంపొందించడానికి కృషి చేశారు. వీరిలో ఎం.ఎన్.రాయ్ పాత్ర ప్రముఖమైనది. ఉత్తరమెరికాలోని ప్రవాస భారతీయులు మాతృదేశాన్ని విముక్తి చేసే లక్ష్యంతో గదర్ పార్టీని1913లోనే ఏర్పాటు చేశారు. భారతదేశం నుండి ఆఫ్ఘనిస్తాన్ మీదుగా సోవియట్ చేరుకున్న భారత ముజాహిర్లు కూడ అక్కడి పరిస్థితిని చూసి ఉత్తేజపడ్డారు. వారిలో చాలమంది మార్క్సిజం - లెనినిజాన్ని అంగీకరించి భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ స్థాపనకు దోహదపడ్డారు. ఇలా భారతదేశంలోను, విదేశాల్లోను భారతదేశంలో శ్రామికవర్గ విప్లవసాధన లక్ష్యంగా పని చేస్తున్న అనేక పాయల కలయికతో భారత కమ్యూనిస్టు ఉద్యమం రూపుదిద్దుకున్నది.

భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు స్థాపించబడింది అన్నదానిపై భిన్నభిప్రాయాలున్నాయి. 1925 డిసెంబరులో కాన్పూర్‌లో పార్టీ ఏర్పడిందన్న వైఖరిని సి.పి.ఐ. తీసుకుంటుంది. 1920లో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ నెలకొందన్న వైఖరిని సి.పి.ఎం. గైకొంటుంది. వాస్తవానికి కాన్పూర్‌లో గాని, తాష్కెంట్‌లో గాని ఏర్పడిన పార్టీకి సంపూర్ణమైన కార్యక్రమం లేదు. 1930లో మాత్రమే కమ్యూనిస్టు పార్టీ కార్యాచరణకు వేదిక అన్న పేరిట ఒక కార్యక్రమాన్ని ఆమోదించింది.

1920 అక్టోబరు 17వ తేదీన తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ అధికారయుతంగా ఏర్పడినపుడు అందులో సభ్యులు పదిమంది మాత్రమే. ఆ తరువాత భారతదేశం నుండి ముజాహిర్లు వచ్చి చేరిన తరువాత వారి సంఖ్య కొంత పెరిగింది. ఇదే సమయంలో దేశంలో పలు కమ్యూనిస్టు గ్రూపులు పనిచేస్తున్నాయి. ఈ గ్రూపుల కార్యకలాపాల పట్ల కంగారుపడ్డ బ్రిటిష్ ప్రభుత్వం 1922-24 మధ్యకాలంలో మూడు కమ్యూనిస్టు కుట్ర కేసులు బనాయించింది. భారతదేశంలో విప్లవోద్యమ నిర్మాణం కోసం విదేశాలనుండి వచ్చిన భారతీయులపై భారీ శిక్షలను విధించింది. 1924లో ముజఫర్ అహ్మద్, ఎస్.ఎ.డాంగే, షౌకత్ ఉస్మానీ తదితర అగ్రశ్రేణి నాయకులపై కాన్పూర్ కుట్ర కేసు బనాయించబడింది. కాన్పూర్‌లో వివిధ గ్రూపులు కలిసి 1924లో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని చేప్పే నాటికి ఈ ప్రముఖ నాయకులంతా జైళ్ళలోనే ఉన్నారు. తొలిదశలో భారతదేశంలోని కమ్యూనిస్టులు బహిరంగంగా పని చేయడానికి వర్కర్స్ అండ్ పెజెంట్స్ పార్టీని ఏర్పాటు చేసుకున్నారు. ఇదే సమయంలో అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ (కొమింటర్న్) రూపొందించిన విధానాలు కూడ భారత కమ్యూనిస్టులను ప్రభావితం చేశాయి. వలస, వెనుకబడిన దేశాలలో బూర్జువా ప్రజాతంత్ర జాతీయ ఉద్యమాలను అంతర్జాతీయ కమ్యూనిస్టు సంస్థ బలపరుస్తుందని లెనిన్ చెప్పారు. ఈ దేశాల్లో కమ్యూనిస్టులు బూర్జువా, ప్రజాతంత్ర ఉద్యమాలలో కలిసిపని చేయాలి. అయితే వాటితో విలీనం కాకూడదు. స్వతంత్రతను కాపాడుకోవాలి అని లెనిన్ చెప్పారు. అయితే లెనిన్ సిద్ధాంతాన్ని ఎం.ఎన్.రాయ్ వ్యతిరేకించారు. భారతదేశంలో పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధిని, కార్మిక వర్గం స్థానాన్ని అతిగా అంచనావేసిన ఎం.ఎన్.రాయ్ బూర్జువా, ప్రజాతంత్ర ఉద్యమంతో కమ్యూనిస్టులు కలవాల్సిన అవసరం లేదని వాదించారు. ఆయన వాదనను కొమింటర్న్ తిరస్కరించింది.

జాతీయ విముక్తి ఉద్యమ ప్రధాన స్రవంతి నుండి కమ్యూనిస్టులను వేరు చేయాలన్న దుర్బుద్ధితో బ్రిటిష్ వలస ప్రభుత్వం 1929లో 31 మంది కమ్యూనిస్టులు, వామపక్ష వాదులను అరెస్టు చేసింది. దేశంలో పెద్ద ఎత్తున ఎగసిన రైతాంగ, కార్మిక పోరాటాలను అణచి వేయాలన్న ఉద్దేశం కూడ ఈ చర్య వెనుక ఉంది. ఇదే ప్రఖ్యాత మీరట్ కుట్ర కేసుగా పేరుగాంచింది. సమయంలో మీరట్ కుట్ర కేసు విచారణ నిందితులు చేసిన ప్రకటన బ్రిటిష్ ప్రభుత్వాన్నే బోనులో నిలబెట్టింది. మొత్తంగా కమ్యూనిస్టు భావాల ప్రచారానికి ఈ కేసు విచారణ బాగా తోడ్పడింది.

మీరట్ కుట్ర కేసులో నిర్దోషులుగా విడుదలయిన చాలమంది నాయకులు, బయట ఉండి పని చేస్తున్న మరికొందరు నాయకులు కలిసి 1933 డిసెంబరులో భారత కమ్యూనిస్టు పార్టీ తాత్కాలిక కేంద్ర కమిటీ ఏర్పాటయింది. పార్టీ అఖిలభారత కేంద్రం బొంబాయిలో ఏర్పడింది. ఈ కేంద్రం నుండి దేశంలోపార్టీ కార్యకలాపాలు, ప్రజా ఉద్యమాలు సమన్వయం చేసే కృషి ఆరంభమయింది. అయితే కమ్యూనిస్టు ఉద్యమం అభివృద్ధి చెందితే తన పాలనకు వచ్చే ముప్పును గుర్తించిన బ్రిటిష్ ప్రభుత్వం 1934లో కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. నిషేధం ఉన్నప్పటికీ పార్టీ నాయకులు దేశమంతటా నిర్మాణాన్ని విస్తరింపచేశారు.

1935లో జరిగిన కొమింటర్న్ ఏడవ మహాసభ నిర్ణయాలు అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఒక మూలమలుపు. జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్ తదితర దేశాలలో ఫాసిస్టు వ్యతిరేక ఉద్యమ అనుభవాన్ని పరిగణనలోకి తీసుకున్న కొమింటర్న్ యుద్ధాన్ని వ్యతిరేకిస్తున్న అన్ని శక్తులను సమీకరించి శాంతిని పరిరక్షించాలని పిలుపునిచ్చింది. భారతదేశంలో వలసదేశాలలో సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటనలను కమ్యూనిస్టులు నిర్మించాలని కొమింటర్న్ పిలుపునిచ్చింది. 1936-39 మధ్యకాలంలో పార్టీ ప్రజా కార్యక్రమాలు బాగా విస్తరించాయి. పెద్ద సంఖ్యలో ట్రేడ్ యూనియన్ల నిర్మాణం జరిగింది. అనేక పరిశ్రమలలో సమరశీల కార్మిక సమైక్య పోరాటాలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీతోని కలిసి 1936 అఖిలభారత కిసాన్ సభను ఏర్పాటు చేసింది. అఖిలభారత విద్యార్థి సంఘం కూడ అప్పుడే ఏర్పడింది. 1920లో ఏర్పడిన ఎ.ఐ.టి.యు.సి.లో కమ్యూనిస్టులు చురుకుగా పని చేస్తున్నారు. 1939లో రెండు సామ్రాజ్యవాద కూటముల మధ్య యుద్ధం ప్రారంభమయినపుడు కమ్యూనిస్టు పార్టీ ఆ యుద్ధాన్ని వ్యతిరేకించింది. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ యుద్ధాన్ని వ్యతిరేకించాల్సిందిగా డిమాండ్ చేసింది. బ్రిటిష్ ప్రభుత్వం కమ్యూనిస్టులపై పెద్ద ఎత్తున విరుచుకుపడింది. వేలాది మంది నాయకులకు అరెస్టు చేసి జైళ్లలో వేసింది. కాని 1941లో జర్మనీ, సోవియట్ రష్యాపై దాడి చేయడంతో యుద్ధ స్వభావంలో మార్పు వచ్చింది. ఆ సమయంలో 'ప్రజాయుద్ధపంథా' పార్టీ అనుసరించింది. 1942లో పార్టీపై నిషేధం ఎత్తివేయబడింది. చాల కాలం తరువాత పార్టీకి బహిరంగంగా పనిచేసే అవకాశం లభించింది. 1943 మే 23-జూన్-31 తేదీల్లో ముంబాయిలో పార్టీ ప్రథమ మహాసభ జరిగింది.

యుద్ధంలో ఫాసిజం పరాజయం పాలయిన తరువాత దేశంలో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలు ఒక పెట్టున ఎగిసాయి. భారత నౌకాదళం

తిరుగుబాటు, బెంగాల్‌లో తే భాగ ఉద్యమం, కేరళలో పున్నప్రవాయలార్ పోరాటం, వీటన్నింటికి కలికితురాయిలాంటి తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటం, ఇంకా అనేకసమ్మె పోరాటాలు, రైతాంగ ఉద్యమాలు జరిగాయి. 1947లో దేశానికి స్వాతంత్ర్యం లభించింది. అయినప్పటికీ విప్లవ వెల్లువను కొనసాగించాలని, సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేయాలన్న లక్ష్యంతో పార్టీ ముందుకు సాగుతున్నది. 1948 మార్చిలో కలకత్తాలో పార్టీ రెండవ మహాసభ జరిగింది. ఈ మహాసభ అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీపైన, ప్రజా ఉద్యమాలపైన నిర్బంధాన్ని తీవ్రతరం చేసింది.

ఈ సమయంలోనే భారతదేశంలో విప్లవాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్ళాలన్న అంశంపై తీవ్రమైన విభేదాలు తలెత్తాయి. రష్యా మార్గంలో వెళ్ళాలా, చైనా మార్గంలో వెళ్ళాలా అన్న ప్రశ్న తలెత్తింది. సోవియట్ పార్టీ సహాయంతో 1951లో 'పార్టీ కార్యక్రమం', 'విధాన ప్రకటన' రూపొందించబడ్డాయి. వాటిని 1951 డిసెంబరులో కలకత్తాలో రహస్యంగా జరిగిన పార్టీ ప్రత్యేక మహాసభ ఆమోదించింది. 1952లో మొదటి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. పార్లమెంటులో కమ్యూనిస్టు పార్టీ ప్రధాన ప్రతిపక్షంగా ఆవిర్భవించింది. ఇది పార్టీ పెద్దఎత్తున నిర్వహించిన ప్రజాపోరాటాలు, కష్టజీవుల ఉద్యమాల ఫలితంగా ప్రజల్లో పార్టీ లోతుగా వేళ్ళూనుకుని ఉన్నదన్న అంశాన్ని ఈ ఎన్నికలు స్పష్టం చేశాయి.

పార్టీ కార్యక్రమం, విధాన ప్రకటనను ఆమోదించినప్పటికీ 1953లో జరిగిన మదురై మహాసభలో పార్టీలో సైద్ధాంతిక, రాజకీయ విధానపరమైన తీవ్ర విభేదాలు ముందు కొచ్చాయి. భారత స్వాతంత్ర్యం, విదేశాంగ విధానం, పార్టీ ఎత్తుగడలు మొదలైన అంశాలపై విభేదాలు తలెత్తాయి. 1956లో జరిగిన పార్టీ నాల్గవ మహాసభలో మూడు రకాలయిన ధోరణులు వ్యక్తమయినాయి. ఒక వైఖరి కాంగ్రెస్‌తో మిలాఖత్తవ్వాలని వాదించింది. రెండో వైఖరి బూర్జువా భూస్వామ్య ప్రభుత్వంపై పోరాటాన్ని తీవ్రతరం చేయాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. మూడవది అధికార వైఖరి. ఈ వైఖరి రెండు భిన్న వైఖరుల మధ్యరాజీ కుదర్చడానికి ప్రయత్నించింది. పార్టీలో భేదాభిప్రాయాలున్నప్పటికీ ప్రజా పోరాటాలు నిర్వహించడంలో మాత్రం వెనకబడలేదు. 1953-56 మధ్య కాలంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం పెద్దఎత్తున పోరాటాలు జరిగాయి. అనేక రైతాంగ ఉద్యమాలు జరిగాయి. పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో కూడ ముందున్నది. 1957లో కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ విజయం సాధించి, ప్రపంచంలోనే ఎన్నికల ద్వారా అధికారంలోకి వచ్చిన మొట్టమొదటి కమ్యూనిస్టు పార్టీగా చరిత్ర సృష్టించింది. కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం కమ్యూనిస్టు పార్టీయేన్న భావన ఈ కాలంలో ఏర్పడింది.

అయినప్పటికీ పార్టీలో సైద్ధాంతిక విభేదాలు మాత్రం సమసిపోలేదు. మితవాద, విప్లవకర ధోరణులుగా ఈ విభేదాలు స్పష్టమైన రూపుదాల్చాయి. 1958లో జరిగిన అమృత్‌సర్ పార్టీ మహాసభలో మితవాద అభివృద్ధి నిరోధకుల ప్రమాదం పొంచి ఉన్నదన్న పేరుతో కాంగ్రెస్‌తో జత కట్టాలని రివిజనిస్టులు వాదించారు. కాని ఈ వైఖరికి మహాసభలో వ్యతిరేకత వ్యక్తమైయింది. చివరికి మహాసభ కాంగ్రెస్‌పైన, మితవాద శక్తులపైన ఏక సమయంలో పోరాటం చేయాలని పిలుపునిచ్చింది. 1959లో ఇండియా - చైనా సరిహద్దు వివాదం ముందుకు వచ్చింది దేశంలో కమ్యూనిస్టు వ్యతిరేక, జాతిదురభిమానం పెచ్చరిల్లింది. పార్టీలో రివిజనిజానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నవారు సమస్యను ఇరు దేశాలు సామరస్యంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. కానీ పార్టీలో మరొకవర్గం పాలక పార్టీతో పూర్తిగా మిలాఖత్తయ్యే వైఖరి గైకొంది. 1961లో జరిగిన పార్టీ ఆరవ మహాసభలో విబేధాలు మరింత తీవ్రంగా ముందుకొచ్చాయి. రెండు ముసాయిదాలు, రెండు కార్యక్రమాలు ప్రతిపాదించబడ్డాయి. ఎటూ తేలకపోవడంతో చివరికి పార్టీ ఐక్యతను కాపాడేందుకు ప్రధాన్య కార్యదర్శి అజయ్ ఘోష్ ఉపన్యాసాన్నే రాజకీయ తీర్మానంగా ఆమోదించడం జరిగింది. 1962లో ఇండియా-చైనా సరిహద్దులో యుద్ధం చెలరేగటంతో చైనా ఏజంట్లు అన్నపేరుతో పార్టీలో రివిజానిన్న వ్యతిరేకిస్తున్న నాయకులందరిని కాంగ్రెస్ ప్రభుత్వం అరెస్టుచేసి జైళ్ళలో వేసింది. 1963లోగాని వీరిని విడుదల చేయలేదు. ఆ తరువాత పార్టీలో అంతర్గత విభేదాలను పరిష్కరించుకొని ఉమ్మడి విధానాన్ని రూపొందించుకోవాలని జైళ్ళనుండి విడుదలయిన నాయకులు ప్రయత్నించారు. విజయవాడ మహాసభ నాటి సభ్యత్వం ప్రాతిపదికన మహాసభ జరపాలని ప్రతిపాదించారు. వీరి ప్రతిపాదనను రెండో పక్షం అంగీకరించలేదు. గత్యంతరం లేని పరిస్థితిలో వీరు ప్రత్యేకంగా మహాసభ జరుపుకోవాలని నిర్ణయించుకున్నారు. దానికి సన్నాహంగా 1964లో జులైలో తెనాలిలో సమావేశం జరిపారు. 1964 నవంబరులో కలకత్తాలో ఏడవ మహాసభ జరిపారు. ఈ మహాసభలో కార్యక్రమం, విధాన ప్రకటనలను ఆమోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడా బూర్జువా నాయకత్వంలోని బూర్జువా, భూస్వామ్య రాజ్యాంగ యంత్రానికి ప్రాతినిత్యం వహిస్తున్నదని ఈ కార్యక్రమం స్పష్టంగా పేర్కొంది. ఈ రాజ్యాంగ యంత్రాన్ని నికరంగా ఎదిరించడం ద్వారా జనతా ప్రజాతంత్ర విప్లవాన్ని సాధించి సోషలిజం దిశగా సాగిపోవాలని ఈ కార్యక్రమం పేర్కొంది. ఈ మహాసభ ముగిసీ ముగియకుండానే దాదాపు మొత్తం నాయకత్వం అంతా పొలిట్‌బ్యూరో స్థాయినుండి, డివిజన్ స్థాయి వరకు అరెస్టు చేసి జైళ్ళలో వేయబడ్డారు. ఇలా కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆవిర్భావమే ప్రభుత్వం నిర్బంధాల మధ్య జరిగింది. ఈ రకమైన నిర్బంధాలను తట్టుకుంటూనే తన మౌలిక విధానాన్ని విడనాడకుండా రాజీలేని పోరాటాన్ని నిరంతరం కొనసాగిస్తున్నది. అందువల్లనే ఆ పార్టీ నేడు రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. మరొక రాష్ట్రంలో బలమైన శక్తిగా ఉంది. ఇంకా అనేక రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ప్రజా పోరాటాలను నిర్వహిస్తూ ప్రతిష్టను పెంచుకున్నది. ముఖ్యంగా బెంగాల్‌లో వరుసగా ఐదుసార్లు ఎన్నికల్లో విజయం సాధించి 26 ఏళ్ళపాటు అధికారంలో కొనసాగుతూ ప్రపంచంలోనే రికార్డు సృష్టించింది. ఒకవైపు మతత్వం, మరోవైపున వినాశకర ఆర్థిక విధానాలు ప్రజలను పట్టిపీడిస్తున్న ప్రస్తుత తరుణంలో వామపక్ష ప్రజాతంత్ర లౌకికశక్తులకు సి.పి.ఎం. ఆశాదీపంగా వెలుగొందుతున్నది.

ఖిలాషాపురం

ఖిలాషాపురం గ్రామానికి 'లెనిన్‌గ్రాడ్' అనే పేరు! ఇది ఒకప్పుడు నల్గొండ జిల్లా జనగామ తాలూకాలో ఉండేది. ఇప్పుడు వరంగల్ జిల్లా రఘునాథపల్లి మండలంలో అంతర్భాగం. 1944లో భువనగిరిలో జరిగిన ఆంధ్ర మహాసభలు, 1946లో దొడ్డి కొమరయ్య హత్య ఈ గ్రామాన్ని ప్రభావితం చేశాయి. ఆంధ్ర మహాసభల కంటే పూర్వమే జమలాపురం కేశవ రావు, పులిజాల రంగారావులాంటి నాయకులు తెలుగు భాషను అణచివేస్తున్న తీరు గురించి ఈ గ్రామంలో ఉపన్యసించారు. ఇది హైదరాబాద్‌కు వంద కిలోమీటర్ల దూరంలో వుంటుంది. అయితే ఈ గ్రామం 'సర్ ఫే కాస్'లో ఉండేది. దీనితో పాటు మరికొన్ని గ్రామాలు నైజాం ప్రభుత్వం ప్రత్యక్ష పాలనలో వుండేవి. ఇక్కడి నుండి వచ్చే ఆదాయం అంతా నిజాం సొంత ఖర్చులకే వెళ్లేది. ఈ గ్రామంలోని తొంభై శాతం భూమి ఇద్దరు భూస్వాముల చేతిలో వుండేది. మిగిలిన పది శాతం భూమి చిన్న కమతాలుగా ప్రజల చేతిలో ఉండేది. ఆ రోజుల్లో రైతులంధరూ భూస్వాములకు కౌలుదార్లే. వరి పంట తక్కువ. మెట్ట పంట ఎక్కువ. కౌలు కట్టలేక నూటికి తొంభై కుటుంబాలు అప్పుల పాలవుతున్న దుస్థితి. గ్రామంలోని హరిజనులు, ఇతర చేతివృత్తుల వారు వెట్టి చేయాల్సి వచ్చేది. ఈ నేపథ్యంలో ఆంధ్ర మహాసభ ఉద్యమ విత్తనాలు ఇక్కడ కూడా మొలకెత్తాయి. ఈ గ్రామ శాఖకు నాయకుడిగా గుజ్జుల వీరయ్య ఎన్నికయ్యారు. త్వరలోనే సంఘం, కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు ఆశాజ్యోతులయ్యాయి. ప్రజలు సంఘటితమయ్యారు. పోరుబాటలో పయనించారు. గ్రామంలోని భూమిని మొత్తం పంపిణీ చేశారు. వెట్టి, లెవీ గల్లాను మానేయించారు. ఈ పోరాటం ప్రభావం ఇతర గ్రామాలపై కూడా పడింది. ఇబ్రహీంపురంలో 200 ఎకరాలు, అశ్వారావుపల్లిలో 300 ఎకరాలు, మచ్చుపహాడ్‌లో 300 ఎకరాలు, నర్మెట్టలో 500 ఎకరాలు, అడవికేశవపురంలో 300 ఎకరాల భూములను పంపిణీ చేశారు. ఈ ఉద్యమ నాయకుడైన గుజ్జుల వీరయ్యను నిజాం పోలీసులు వెళ్లి గ్రామంలో పట్టుకున్నారు. హత్య చేయబోయారు. ప్రజలు ప్రతిఘటించి రక్షించుకున్నారు.

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శులు

పి.సి. జోషి


బి.టి. రణదివె

చంద్ర రాజేశ్వరరావు


అజయ్ ఘోష్

సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శులు

సిపిఎం తొలి పొలిట్‌బ్యూరో

1964లో ఎన్నికైన సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు: (మొదటి వరుసలో) ప్రమోద్‌దాస్ గుప్తా, జ్యోతిబాసు, సుందరయ్య, బి.టి. రణదివె, ఎ.కె. గోపాలన్,(నిలబడిన వారు) పి. రామ్మూర్తి, ఎం. బసవపున్నయ్య, ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, హరికిషన్‌సింగ్ సూర్జిత్


పుచ్చలపల్లి సుందరయ్య

ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్


హరికిషన్ సింగ్ సూర్జిత్





1945-తొలి పొలిట్‌బ్యూరో: బి.టి.ఆర్, జోషి (కార్యదర్శి), డా॥ అధికారి

జాతీయస్థాయిలో జరిగిన పార్టీ మహాసభలు

మహాసభ	స్థలం	సం॥	ఆలిండియా కార్యదర్శులు
మొదటి మహాసభ	బొంబాయి	1943	పి.సి. జోషీ
రెండో మహాసభ	కలకత్తా	1948	బి.టి. రణదివే
--		--	చంద్ర రాజేశ్వరరావు
మూడో మహాసభ	మధురై	1953	అజయ్‌ఘోష్
4వ మహాసభ	పాల్ఘాట్	1956	అజయ్‌ఘోష్
5వ మహాసభ	అమృత్‌సర్	1958	అజయ్‌ఘోష్
6వ మహాసభ	విజయవాడ	1961	అజయ్‌ఘోష్
7వ మహాసభ	కలకత్తా	1964	పుచ్చలపల్లి సుందరయ్య
8వ మహాసభ	కొచ్చిన్	1968	పుచ్చలపల్లి సుందరయ్య
9వ మహాసభ	మధురై	1972	పుచ్చలపల్లి సుందరయ్య
10వ మహాసభ	జలంధర్	1978	ఇ.ఎం.ఎస్ నంబ్రూదిపాద్
11వ మహాసభ	విజయవాడ	1982	ఇ.ఎం.ఎస్ నంబ్రూదిపాద్
12వ మహాసభ	కలకత్తా	1985	ఇ.ఎం.ఎస్ నంబ్రూదిపాద్
13వ మహాసభ	తిరువనంతపురం	1988	ఇ.ఎం.ఎస్ నంబ్రూదిపాద్
14వ మహాసభ	మద్రాస్	1992	హరికిషన్‌సింగ్ సూర్జిత్
15వ మహాసభ	చండీఘర్	1995	హరికిషన్‌సింగ్ సూర్జిత్
16వ మహాసభ	కలకత్తా	1998	హరికిషన్‌సింగ్ సూర్జిత్
17వ మహాసభ	హైదరాబాద్	2002	

మహోజ్వల ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమం

ఎస్.వెంకట్రావు

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం, ముఖ్యంగా అక్టోబర్ రష్యన్ విప్లవం భారతదేశ స్వాతంత్ర్యోద్యమంపై గొప్ప ప్రభావం కలిగించింది. దాని ప్రభావంవల్లే భారతదేశంలోనూ అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోనూ కమ్యూనిస్టు ఉద్యమం ఆవిర్భవించింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం నాలుగు ప్రధాన ప్రవాహాల ద్వారా భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమ ఆవిర్భావానికి దోహదం చేసింది. ఇది ప్రధానంగా మొదటి ప్రపంచ యుద్ధకాలంలో అంటే 1914-1918 మధ్య అక్టోబరు రష్యన్ విప్లవ ప్రభావంతో జరిగింది.

<u>మొదటి ప్రవాహం:</u> జర్మనీ సహాయంతో స్వాతంత్ర్య సమరం జరపయత్నించి, నవంబరు విప్లవ ప్రభావంవల్ల కమ్యూనిస్టులైన వారి ద్వారా వచ్చింది. యుద్ధకాలంలోనూ, తరువాతా జర్మనీ రాజధాని బెర్లిన్, జర్మనీ మిత్రదేశమైన టర్కీ రాజధాని కాన్‌స్టాంటినోపుల్, ఆఫ్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లనూ, అమెరికాలోని కాలిఫోర్నియానూ కేంద్రంగా చేసుకుని పని చేసిన వీరు కమ్యూనిస్టులై భారతదేశం చేరుకున్నారు. వీరిలో ముఖ్యులు వీరేంద్రనాథ్ చటోపాధ్యా (కాబూల్‌లోని స్వతంత్ర భారత ప్రభుత్వ ప్రధాని), మందాయం ప్రతివాది భయంకర తిరుమలాచార్య, ఎంఎన్ రాయ్, అబనీ ముఖర్జీ.

<u>రెండవ ప్రవాహం:</u> ఖిలాఫత్, హిజ్రత్ ఉద్యమాల ద్వారా వచ్చింది. యుద్ధంలో ఓడిపోయిన టర్కీ సుల్తాన్ మతాధిపత్యాన్ని పునరుద్ధరించాలని ఇస్లాం మత ప్రేరణతో ఖిలాఫత్, హిజ్రత్ ఉద్యమాలలో పాల్గొన్న యువకులు టర్కీ ఆఫ్ఘనిస్థాన్‌లకు వలస వెళ్ళి అక్టోబరు విప్లవ ప్రభావంవల్ల అక్కడ కమ్యూనిస్టులుగా మారి భారతదేశం వచ్చారు. వారిలో మహమ్మదాలీ సెహనీ, రహమత్ అలీఖాన్, ఫిరాజుద్దీన్ మన్సూర్, అబ్దుల్ మజీద్, షౌకత్ ఉస్మానీలున్నారు.

<u>మూడో ప్రవాహం:</u> గదర్ పార్టీ ద్వారా వచ్చింది. యుద్ధానికి ముందే పొట్టకూటికోసం పంజాబు తదితర రాష్ట్రాల నుండి అమెరికాకు వలస వెళ్ళిన వారు యుద్ధకాలంలో అక్కడ గదర్ పార్టీ స్థాపించారు. భారత దేశంలో సాయుధ తిరుగుబాటుకు సన్నాహాలు చేసిన గదర్ వీరులు అక్టోబరు విప్లవ ప్రభావం చేత కమ్యూనిస్టులుగా మారారు. వీరిలో రతన్‌సింగ్, సంతోష్‌సింగ్, సోహన్‌సింగ్ భాక్నాలు ముఖ్యులు. మన రాష్ట్రానికి చెందిన దర్శి చెంచయ్య కూడా గదర్ పార్టీలో సభ్యులు.

<u>నాలుగో ప్రవాహం:</u> భారతదేశంలోనే జాతీయ స్వాతంత్రోద్యమం నుండి ఆవిర్భవించింది. దేశంలో అతివాద కాంగ్రెస్ వాదులుగానో, విప్లవ కారులుగానో, ఖిలాఫత్ ఉద్యమకారులుగానో ఉంటూ రష్యా విప్లవంవల్ల ఉత్తేజితులై, వివిధ రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీకి అంకురార్పణ చేసినవారు. వీరిలో ముఖ్యులు బొంబాయిలో ఎస్.ఎ డాంగే, కలకత్తాలో ముజఫర్ అహమ్మద్, మద్రాసులో సింగారు వేలుశెట్టి, లాహోరులో ఇంక్విలాబ్ గ్రూపు (సోహన్‌సింగ్ జోష్ మొదలైన వారు). సాయుధ పోరాటం ద్వారా బ్రిటిష్ వారిని భారత గడ్డపై నుండి తరిమి కొట్టాలని టెర్రరిస్టు గ్రూపుల్లో చేరిన అనేక మంది తరువాతి కాలంలో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అలాగే గాంధీజీ శాసనోల్లంఘనోద్యమాన్ని అర్ధాంతరంగా విరమించడంతో కాంగ్రెస్ విధానాలపై తీవ్రమైన అసంతృప్తికి గురైన జాతీయవాదులు కూడా పలు రాష్ట్రాల్లో కమ్యూనిస్టు పార్టీలో చేరి తరువాత ఉద్యమనాయకులైనారు.

బ్రిటిష్ వలస పాలన నుండి భారత్‌ను విముక్తి గావించేందుకు ఆఫ్ఘనిస్తాన్ మీదుగా నాటి సోవియట్ యూనియన్‌కు వెళ్ళిన మొహాజిర్లలో అనేక మంది అక్కడ కమ్యూనిస్టు పార్టీలో సభ్యులుగా చేరారు. అప్పటికీ అక్కడ కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎంఎన్ రాయ్ ప్రభృతులతో కలిసి వీరు 1920 అక్టోబరులో తాష్కెంట్‌లో భారత కమ్యూనిస్టు పార్టీని స్థాపించారు. 1920 నుండి బొంబాయి, బెంగాల్ మొదలైన రాష్ట్రాల్లో చిన్న చిన్న గ్రూపులుగా పని చేస్తూ వచ్చిన కమ్యూనిస్టులు 1925 డిసెంబరు 26న పారిశ్రామిక పట్టణమైన కాన్పూరులో మహాసభ జరిపి ఒక కమిటీని ఎన్నుకున్నారు. దాన్నే కమ్యూనిస్టు పార్టీ ప్రారంభతేదీగా కొందరు పరిగణిస్తున్నారు.

ఈ పూర్వరంగంలోనే ఆంధ్రప్రదేశ్‌లో కూడా కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించింది. 1920వ దశకంలో రాష్ట్రంలోకి సోషలిస్టు, కమ్యూనిస్టు భావాలు ప్రవేశించి ప్రాచుర్యం పొందాయి. 1921 ఏప్రిల్ ఆంధ్రపత్రిక ఉగాది సంచికలో నాటి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులైన భోగరాజు పట్టాభిసీతారామయ్య "సోవియట్టులు" అనే శీర్షికతో రాసిన 8 పేజీల వ్యాసంలో నాటి సోవియట్ యూనియన్‌లోని కార్మిక కర్షక రాజ్య వ్యవస్థ గురించి వివరించారు. 1921లోనే గోవిందరాజుల వెంకట కృష్ణారావు "నికొలాయ్ లెనిన్" అనే ఇంగ్లీషు పుస్తకం రాశారు. 1920లో గాంధీజీ నాయకత్వంలో జరిగిన సహాయ నిరాకరణోద్యమం నుండి 193-31 సహాయనిరాకరణోద్యమం వరకు మన రాష్ట్రంలో అనేక రూపాల్లో సోషలిస్టు భావాలు వ్యాపించాయి.

<u>రాష్ట్రంలో కమ్యూనిస్టు ఉద్యమం:</u> 30వ దశకం ఆరంభంలో ప్రధానంగా మూడు మార్గాల ద్వారా రాష్ట్రంలోకి కమ్యూనిస్టు ఉద్యమం ప్రవేశించింది. మొదటిది: 1930-32 సత్యాగ్రహోద్యమం ద్వారా వచ్చింది. ఈ ఉద్యమంలో జైళ్లకు వెళ్ళిన కాంగ్రెస్‌లోని అతివాద భావాలు గల యువకులు ఏమీ సాధించకుండానే ఆ ఉద్యమం విరమించబడటంతో అసంతృప్తికి గురయ్యారు. స్వాతంత్ర్య సాధనకు వీరంతా ప్రత్యామ్నాయ మార్గం వెదక నారంభించారు. బళ్లారి, రాయవెల్లూరు, తిరుచినాపల్లి, రాజమండ్రి జైళ్లలో నిర్భంధించబడ్డ వీరికి లాహోరు కుట్రకేసు ఖైదీలు, బెంగాలు విప్లవకారులతో పరిచయమైంది. విజయకుమార్ సిన్హా, భగత్‌సింగ్ సహచరుడైన శివవర్మ, ప్రతాప్ చంద్ర భట్టాచార్య ప్రభృతులు రాజమండ్రి జైలులోనూ, మరికొందరు విప్లవకారులు ఇతర జైళ్లలోనూ ఆంధ్రయువకులకు సోషలిజాన్ని పరిచయం చేశారు. సోషలిస్టు సాహిత్యాన్ని చదివి వీరు తరువాత కమ్యూనిస్టు పార్టీలోకి వచ్చారు. అలాంటి వారిలో ఉద్దంరాజు రామం, మద్దుకూరు చంద్రశేఖరరావు, అల్లూరి సత్యనారాయణరాజు, జొన్నలగడ్డ రామలింగయ్య, చలసాని జగన్నాథరావు, కానూరు బలరామయ్య, తనికెళ్ళ చలపతి, కొసరాజు శేషయ్య, గద్దే లింగయ్య, గారపాటి సత్యనారాయణ, కృత్తివెంటి కుటుంబరావు ముఖ్యులు.

రెండవది: బెనారస్ నుండి వచ్చింది. ఆనాడు ఆంధ్ర నుండి బెనారస్ విశ్వవిద్యాలయంలోనూ, కాశీ విద్యాపీఠ్‌లోనూ విద్యనభ్యసించడానికి వెళ్లిన యువకులకు అప్పటికే అక్కడ ఉన్న కమ్యూనిస్టులతో పరిచయాలేర్పడ్డాయి. మార్క్సిస్టు అధ్యయన తరగతులకు హాజరు కావడం ద్వారానూ, మార్క్సిస్టు సాహిత్యాన్ని చదవడం ద్వారానూ ఆంధ్ర నుండి బెనారస్ వెళ్లిన విద్యార్థుల్లో ఎక్కువ మంది కమ్యూనిజం వైపు ఆకర్షితులై కమ్యూనిస్టు పార్టీలో చేరారు. వీరు తరువాత రాష్ట్రానికి వచ్చి కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో చురుకుగా పాల్గొన్నారు. ఇలాంటి వారిలో ప్రముఖులు చండ్రరాజేశ్వరరావు, పోలేపెద్ది నరసింహమూర్తి, నండూరి ప్రసాదరావు, పులుపుల శివయ్య, యాళ్లబండి పోలిశెట్టి, పొన్నం వీరరాఘవయ్య, తుమ్మల వెంకట రామయ్య, కాట్రగడ్డ వెంకట నారాయణరావు, సోమూరి వెంకట్రామయ్య, చంద్ర రామలింగయ్య, సిఎల్ రాముడు, కాట్రగడ్డ శ్రీనివాసరావు.

మూడవది: మద్రాసు నుండి వచ్చింది. 1929-34 మీరట్ కుట్రకేసు ముద్దాయిలలో ఒకరైన అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు కాకుండా తప్పించుకొని అజ్ఞాతంలో ఉంటూ పార్టీ ఆదేశంపై మద్రాసు వచ్చి అక్కడ కమ్యూనిస్టు బీజాలు నాటారు. పుచ్చలపల్లి సుందరయ్య, కంభంపాటి సత్యనారాయణ ప్రభృతులు 1930 నాటికే మద్రాసు వచ్చిన హెచ్‌డి రాజా పరిచయంతో కమ్యూనిస్టులుగా మారారు.

తరువాత అమీర్ హైదర్‌ఖాన్ ద్వారా వారిద్దరూ 1932లో పార్టీలో చేరారు. వీరినీ, మద్రాసులో ఉన్న మరికొందరు తెలుగు, తమిళ యువకులను యంగ్ వర్కర్స్ లీగ్‌లోకి, తరువాత కమ్యూనిస్టు పార్టీలోకీ తీసుకున్నారు. 1934 నాటికి మద్రాసులో కమ్యూనిస్టు పార్టీ శాఖను స్థాపించారు.

తొలి రాష్ట్ర సమావేశం: ఈ మూడు ప్రవాహాల ద్వారా కమ్యూనిస్టు ఉద్యమంవైపు ఆకర్షితులైన యువకులు 1934 ప్రాంతంలో ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమానికి పునాది వేశారు. పుచ్చలపల్లి సుందరయ్య ప్రధానంగా ఆంధ్ర ప్రాంతంలోని వివిధ జిల్లాలలో కమ్యూనిస్టు భావాలతో నున్న వారిని, అతివాద కాంగ్రెస్ యువకులను కలుపుకొని కమ్యూనిస్టు శాఖల నిర్మాణానికి పూనుకున్నారు. ఈ విధంగా కమ్యూనిస్టు ఉద్యమం వైపు వచ్చిన వారితో విజయవాడ, పటమటలోని కాట్రగడ్డ వారి తోటలో 1934 సెప్టెంబరులో ఒక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పుచ్చలపల్లి సుందరయ్య కార్యదర్శిగా చంద్రశేఖరరావు, పోలెపెద్ది నరసింహమూర్తి, చలసాని వాసుదేవరావు, తనికెళ్ల వెంకటాచలపతి, కొనరాజు శేషయ్య, అల్లూరి సత్యనారాయణరాజు సభ్యులుగా ఉన్నారు.

ఈ సమావేశం రాష్ట్రమంతటా కూలి రక్షణ సమితులు ఏర్పరిచి, వాటి ద్వారా కార్మికుల్లో పని చేయాలని, తెలుగులో ఉన్న మార్క్సిస్టు గ్రంధాల ద్వారా యువతీ యువకుల్లో చైతన్యం కలిగించాలని తీర్మానించింది. మీరట్ కుట్ర కేసు ఖైదీలు 1934 నాటికే కొంత మంది విడుదలయ్యారు. బ్రిటిష్ ప్రభుత్వం 1934 జులై 23న భారత కమ్యూనిస్టు పార్టీని నిషేధించింది. 1934 సెప్టెంబర్ 20న మద్రాసు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ వర్కర్స్ లీగ్‌ను కూడా నిషేధించింది. దాంతో ఆంధ్రప్రాంతంలో కమ్యూనిస్టులు వివిధ పట్టణాల్లో కూలిరక్షణ సమితులను స్థాపించి వాటి ద్వారా పనిచేయనారంభించారు. గుంటూరు, విజయవాడ, నెల్లూరు, ఏలూరు, బందరు, తెనాలి, భీమవరం, విశాఖపట్నం, రాజమండ్రి మొదలగు పట్టణాలలో కూలి రక్షణ సమితులు ఏర్పడ్డాయి. ఇవి పార్టీకి బహిరంగ వేదికలు. వర్గ ప్రాతిపదికపై కార్మిక సంఘాలను ఏర్పాటు చేస్తూ ఈ కూలి రక్షణ సమితులు సోషలిజాన్ని గురించి ప్రచారం చేసేవి. వీటి ద్వారా రైల్వే తదితర కార్మికుల్లోనూ వ్యవసాయ కార్మికుల్లోనూ పని చేసే వారు.

ఈ సమయంలో ప్రపంచ రాజకీయ రంగంలో జరిగిన కొన్ని ముఖ్యమైన మార్పుల ప్రభావం ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమంపై కూడా పడింది. 1935 నాటికి ప్రపంచంలో ఫాసిస్టు ప్రమాదం తీవ్రమైంది. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టులు ఫాసిస్టు వ్యతిరేక, సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటనలు నిర్మించాలని 1935 ఆగస్టులో జరిగిన 7వ అంతర్జాతీయ కమ్యూనిస్టు మహాసభ నిర్ణయించింది. జార్జి డిమిట్రోవ్ ఈ మేరకు సమర్పించిన నివేదికను మహాసభ ఆమోదించింది. ఈ పిలుపును భారతదేశ పరిస్థితులకు అన్వయిస్తూ బ్రిటిష్ కమ్యూనిస్టు నాయకులు పామీదత్, జెన్ బ్రాడ్లీలు ఒక సిద్ధాంత పత్రం తయారు చేశారు. దాన్ని దత్తు - బ్రాడ్లీ థీసిస్ అన్నారు. 1935 చివరిలో నాగపూర్‌లో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ దత్తు - బ్రాడ్లీ పత్రాన్ని చర్చించి ఆమోదించింది. దీని ప్రకారం జాతీయ కాంగ్రెస్ సంస్థను సామ్రాజ్యవాద వ్యతిరేక సంఘటనగా మార్చాలని కేంద్ర కమిటీ నిర్ణయించింది. పార్టీ సభ్యత్వాన్ని ఉంచుకుంటూనే కమ్యూనిస్టులు కాంగ్రెస్‌లో చేరి పనిచేయాలని, ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, కిసాన్ సభలను కాంగ్రెస్‌కు అనుబంధంగా చేయాలని, అలాగే కాంగ్రెస్‌లో ఉంటూ సోషలిస్టు భావాల వ్యాప్తికై పని చేస్తున్న కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో కూడా కమ్యూనిస్టులు సభ్యులుగా చేరాలని సమావేశం నిర్ణయించింది. 1936 జనవరిలో మీరట్‌లో జరిగిన అఖిల భారత సోషలిస్టు మహాసభ మార్క్సిజంలో విశ్వాసమున్న వారందరితోనూ కూడిన పార్టీగా, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ ఉంటుందని ప్రకటించింది. సోషలిస్టు పార్టీ తీసుకున్న ఈ వైఖరి వల్ల కమ్యూనిస్టులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరి పని చేయడానికి వీలు కలిగింది.

ప్రథమ రాష్ట్ర మహాసభ: 1936 జనవరి 20న కాకినాడలో జరిగిన ప్రథమ ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ మహాసభ మారిన విధానాన్ని చర్చించింది. అప్పటికి పార్టీ మొత్తం సభ్యత్వం 40. వారిలో మహాసభకు 10 మంది ప్రతినిధులు హాజరయ్యారు. కేంద్ర కమిటీ నుండి ఎస్‌వి ఘాటే హాజరయ్యారు. పుచ్చలపల్లి సుందరయ్య కార్యదర్శిగా ఏడుగురు సభ్యులతో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. పాత కన్వీనింగ్ కమిటీ సభ్యులే ఈ కమిటీలో కూడా ఉన్నారు. మహాసభానంతరం జూన్ నెలలో సుందరయ్యను అరెస్టు చేసిన తరువాత పోలెపెద్ది నరసింహమూర్తి కార్యదర్శి బాధ్యతలు స్వీకరించారు. కేంద్ర పార్టీ పంపిన పత్రాలనూ, ఎత్తుగడలనూ మహాసభ ఆమోదించింది. కాంగ్రెస్ సంస్థలో చేరి పని చేయాలని, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో కూడా చేరి దాన్ని నిజమైన మార్క్సిస్టు పార్టీగా మార్చాలని నిర్ణయించారు. కార్మిక, రైతు, యువజన, విద్యార్థుల్లో పని చేస్తూ ఆయా సంఘాల నిర్మాణానికి కృషి చేయాలని కూడా నిర్ణయించారు. ఈ నిర్ణయానికి అనుగుణంగానే పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌లోనూ, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలోనూ చేరి పని చేస్తూ ఐక్యసంఘటనా ఎత్తుగడలు అమలు చేశారు. దాంతో కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ దాదాపు కమ్యూనిస్టు పార్టీ సభ్యులతో నిండిపోయింది. 1936 సెప్టెంబరులో రాజమండ్రిలో జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ రెండవ మహాసభలో మద్దూరి అన్నపూర్ణయ్యను కార్యదర్శిగానూ, పుచ్చలపల్లి సుందరయ్యను సంయుక్త కార్యదర్శులలో ఒకరిగానూ ఎన్నుకున్నారు. 13 మంది కార్యవర్గ సభ్యులలో ఏడుగురు కమ్యూనిస్టు పార్టీ సభ్యులు కావడం విశేషం. అప్పటికి మద్దూరి అన్నపూర్ణయ్య కూడా కమ్యూనిస్టు పార్టీ సభ్యుడే. 1937 నవంబరులో పాలకొల్లులో జరిగిన రాష్ట్ర కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ మూడవ మహాసభలో సుందరయ్యను కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలోని 14 మందిలో ఇద్దరు మినహా మిగిలిన అందరూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులే. ఈ కాలంలోనే పలు జిల్లా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కమిటీలలో కమ్యూనిస్టులు ప్రధాన పదవులకు ఎన్నికయి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడం వల్ల చాలా మంది కాంగ్రెస్ వాదులు అతివాద భావాల వైపు మొగ్గారు.

చారిత్రాత్మక రాజకీయ పాఠశాలలు: ఈ కాలంలోనే పార్టీ రెండు రాష్ట్రస్థాయి రాజకీయ పాఠశాలలు నిర్వహించింది. ఈ పాఠశాలలకు హాజరైన పలువురు విద్యార్థులు తరువాతి కాలంలో రాష్ట్రంలో పార్టీకి, ప్రజా ఉద్యమానికి నాయకత్వం వహించారు. మొదటి పాఠశాల 1937 మేలో ఒంగోలు సమీపంలోని కొత్తపట్నంలో జరిగింది. దీనికి 180 మంది విద్యార్థులు హాజరైనారు. ఈ పాఠశాలకు హాజరైన విద్యార్థులపై పోలీసులు లాఠీఛార్జి జరిపి వారిని జైళ్ళలో పెట్టారు. 1938లో బాపట్ల తాలూకా మంతెనవారి పాలెంలో మరొక రాష్ట్ర రాజకీయ పాఠశాల జరిగింది. దీనికి 300 మంది యువతీ యువకులు హాజరయ్యారు. అలాగే జిల్లా స్థాయిల్లో రాజమండ్రి, ఇచ్ఛాపురం, తనికిపాడు, పల్లెకోన, పామర్రు, కాల్లబుగ్గ, రాజోలు, సత్తెనపల్లి మొదలైన చోట్ల పాఠశాలలు నిర్వహించారు. అప్పటికే కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా ఉన్న వారికి మార్క్సిస్టు విజ్ఞానాన్ని అందించడం అతివాద యువకులను పార్టీవైపు ఆకర్షించడం ఈ రాజకీయ పాఠశాలల ఉద్దేశం.

ఈ కాలంలోనే పార్టీ అనేక ప్రచురణలద్వారా రాజకీయ సైద్ధాంతిక ప్రచారం గావించింది. ఇంగ్లీషులో రహస్య పత్రిక "కమ్యూనిస్టు", బహిరంగంగా నడిచే "న్యూ ఏజ్" మాస పత్రిక "నేషనల్ ఫ్రంట్" మొదలైన కేంద్ర పార్టీ పత్రికలతో బాటు తెలుగులో రాష్ట్ర పార్టీ తరపున "నవశక్తి" వారపత్రికగా 1937 డిసెంబరు నుండి 1939 సెప్టెంబరులో రెండో ప్రపంచయుద్ధ ప్రారంభం వరకు వచ్చింది. అలాగే మార్క్సిస్టు సాహిత్యాన్ని కూడా ప్రచురించి పంపిణీ చేశారు. 1930లో కృష్ణా జిల్లా యలమర్రులో స్థాపించిన ఆదర్శ గ్రంథమండలి, 1934లో ముంగండ (తూర్పుగోదావరిజిల్లా)లో ఏర్పాటు చేసిన విశ్వ సాహిత్య మాల, గుంటూరులోని అతివాద గ్రంథమాల, నిడమర్రు (పశ్చిమ గోదావరి)లోని ప్రగతి ప్రచురణాలయం మార్క్సిస్టు సాహిత్య ప్రచారానికి ఎనలేని విధంగా దోహదపడ్డాయి.

రెండవ రాష్ట్ర మహాసభ: ఆంధ్ర రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ రెండవ మహాసభ 1938లో విజయవాడలో జరిగింది. అప్పటికి పార్టీ సభ్యత్వం 200. మహాసభకు 60 మంది ప్రతినిధులు హాజరయ్యారు. పార్టీ కేంద్ర కమిటీ పిసి జోషి మహాసభకు పంపింది. మహాసభ ఉద్యమాన్ని సమీక్షించడంతోపాటు, యువజన మహిళారంగాలలో కృషి తీవ్రతరం చేసేవిధంగా పార్టీ శాఖలకు మార్గదర్శకత్వం అందించింది. ఈ కాలంలోనే ఆంధ్రరాష్ట్రంలో ఎన్నడూ లేనన్ని రైతు పోరాటాలు జరిగాయి. మునగాల, ముక్త్యాల, తానూరు, పెండ్యాల, చల్లపల్లి, మందస పోరాటాలు జయప్రదంగా జరిగాయి. ఈ మహాసభలో పుచ్చలపల్లి సుందరయ్య కార్యదర్శిగా ఏడుగురితో రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. వారిలో సుందరయ్యతో బాటు చండ్ర రాజేశ్వరరావు, మద్దుకూరి చంద్రశేఖరరావు, చలసాని వాసుదేవరావు, అల్లూరి సత్యనారాయణ రాజు, పోలెపెద్ది నరసింహమూర్తి, పులుపుల శివయ్య ఉన్నారు.

1939లో ప్రారంభమైన రెండవ ప్రపంచ యుద్ధం తొలుత సామ్రాజ్యవాద వ్యతిరేక యుద్ధంగా ప్రారంభమై తరువాత ఫాసిస్టు కూటమికీ, ఫాసిస్టు వ్యతిరేక ఐక్యసంఘటనకూ మధ్య యుద్ధంగా మారింది. యుద్ధానికి సంబంధించిన రెడు దశల్లో రెండు రకాలైన విధానాలను కమ్యూనిస్టు పార్టీ చేపట్టాల్సి వచ్చింది. 1939 సెప్టెంబరులో యుద్ధం ప్రారంభం కాగానే ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని యుద్ధంలోకి దింపారు. తమకు అధికారం అప్పగిస్తే యుద్ధానికి సహాయం చేస్తామని భారత జాతీయ కాంగ్రెస్

ప్రకటించింది. యుద్ధాన్ని కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించడంతో బ్రిటిష్ ప్రభుత్వం పార్టీపై తీవ్ర నిర్బంధం విధించింది. పార్టీ నాయకులనూ, కార్యకర్తలనూ దేశరక్షణ పేరుతో అరెస్టు చేసి జైళ్ళలోనూ, కాన్‌సెంట్రేషన్ క్యాంపుల్లోనూ పెట్టింది. పార్టీ సాహిత్యంపై నిషేధం విధించింది. పార్టీ నాయకులనూ, కార్యకర్తలనూ దేశరక్షణ పేరుతో అరెస్టు చేసి జైళ్ళలోనూ, కాన్‌సెంట్రేషన్ క్యాంపుల్లోనూ పెట్టింది. పార్టీ సాహిత్యంపై నిషేధం విధించింది. పార్టీ పత్రిక 'నవశక్తి' నిషేధానికి గురికావడంతో 'స్వతంత్ర భారత్' అనే రహస్య పత్రికను పార్టీ నిర్వహించింది. అయితే ఇంతటి తీవ్ర నిర్బంధంలోకూడా కమ్యూనిస్టు పార్టీ ప్రజల్లో పని చేస్తూ యుద్ధానికి వ్యతిరేకంగాప్రచారం చేసింది.

క్విట్ ఇండియా ఉద్యమం: ఈలోగా 1941 జూన్ 22న హిట్లర్ జర్మనీ సోషలిస్టు సోవియట్ యూనియన్‌పై దాడి చేయడంతో యుద్ధ స్వభావంలో మార్పు వచ్చింది. జర్మన్, ఇటాలియన్, జపనీస్ ఫాసిస్టు కూటమి ఒకవైపు, సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటన్ తదితర యూరోపియన్ దేశాలొక వైపు మోహరించాయి. సోవియట్ తరువాత భారతదేశాన్ని కూడా ఆక్రమించడానికి ఫాసిస్టులు పన్నాగం పన్నారు. ఫాసిస్టు కూటమిలోని జపాన్ ఒకవైపు ఫిలిప్పీన్స్, ఇండోనేషియా, మలయా, బర్మాలను ఆక్రమించుకుని ఈశాన్య భారత్‌లోకి చొరబడింది. 1942 ఏప్రిల్ 6న కాకినాడ, విశాఖ పట్నాలపై జపాన్ బాంబు దాడి చేసింది. బంగాళాఖాతంలో జపాన్ యుద్ధనౌకలు తిరుగాడ సాగాయి. దీంతో అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమం ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ ఫాసిస్టు వ్యతిరేక యుద్ధ ప్రయత్నాలకు పూర్తి సహకారం అందించడం ఆరంభించింది. జపాన్ దాడుల నుండి ప్రజలను రక్షించేందుకు ప్రజా రక్షణ దళాలు ఏర్పాటు చేయడం, యుద్ధసమయంలో ఏర్పడిన ఆహార కొరత నివారించడం, బ్లాక్ మార్కెటింగ్ అరికట్టడం కోసం చౌక దుకాణాలు నిర్వహించడం, కరువు సహాయక చర్యలు చేపట్టడం వంటి కార్యక్రమాలను చేపట్టగా కాంగ్రెసు పార్టీ సరిగ్గా అదే సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమాన్ని చేపట్టింది. ప్రజాస్వామిక శక్తుల భవిష్యత్తును గాని, భారత దేశ భవిష్యత్తును గాని పరిగణనలోకి తీసుకుంటే కాంగ్రెస్ ఆ సమయంలో చేపట్టిన విధానం హానికరమైంది. కమ్యూనిస్టు పార్టీ విధానం సరైంది. కాని బ్రిటిష్ పాలకులపై తీవ్రమైన ఆగ్రహంతో ఉన్న ప్రజలలో మాత్రం పార్టీ తీసుకున్న లైను అనేక అపోహలకు దారితీసింది. దానికి తోడు కాంగ్రెస్ పార్టీ కూడా దీన్ని ఆసరాగా చేసుకుని కమ్యూనిస్టు పార్టీపై తీవ్ర దుష్ప్రచారం చేసింది. పార్టీ వైఖరిలో వచ్చిన మార్పును దృష్టిలో పెట్టుకుని బ్రిటిష్ ప్రభుత్వం నిర్బంధాన్ని సడలించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు జైళ్లనుండి విడుదలైనారు. పార్టీ బహిరంగ కార్యకలాపాలు నిర్వహించడం ప్రారంభించింది. పార్టీ విధానం పట్ల ప్రజల్లో ఏర్పడిన అపోహను తొలగించి పార్టీ విధానాన్ని విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం వచ్చింది. దాంతో 1942 జూన్ 17న పార్టీ లీగల్ పత్రిక "ప్రజాశక్తి" ప్రారంభమైంది. తొలి సంచిక 2000 కాపీలతో వెలువడింది.

కాంగ్రెసు ఇచ్చిన క్విట్ ఇండియా ఉద్యమాన్ని కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకించినప్పటికీ ఆ ఉద్యమంలో అరెస్టయిన కాంగ్రెస్ నాయకులను విడుదల చేయాలనిమాత్రం విస్తృతంగా ప్రచారం చేసింది. రాష్ట్ర వ్యాపితంగా దీనికోసం ఉద్యమం నడిపింది. క్విట్ ఇండియా ఉద్యమాన్ని వ్యతిరేకించడం సరైందే అయినప్పటికీ ప్రధాన జీవన స్రవంతి నుండి వేరుపడిపోకుండా పార్టీ నాయకత్వం ఎత్తుగడలరీత్యా జాగ్రత్తలు తీసుకుని ఉండాల్సిందని తరువాత ఆత్మవిమర్శ చేసుకుంది. ఏమైనా అప్పట్లో కాంగ్రెస్ నాయకుల విడుదల కోసం పార్టీ చేపట్టిన ఉద్యమం, బ్లాక్ మార్కెటింగ్‌కు వ్యతిరేకంగా, కరువు సహాయ చర్యల కోసం అది జరిపిన కృషి వల్ల ప్రజల్లో పార్టీ ప్రతిష్ట తగ్గకపోగా రాష్ట్రంలోని పలు జిల్లాలకు పార్టీ కొత్తగా విస్తరించింది.

బహుముఖాభివృద్ధి: 1942-46 మధ్య పార్టీ రాష్ట్రంలో సర్వతోముఖాభివృద్ధి సాధించింది. ఈ కాలంలో ఆంధ్రలోని అన్ని జిల్లాలకు వ్యాపించడమే కాదు కార్మికోద్యమం, విద్యార్థి ఉద్యమం, యువజనోద్యమం, రైతు ఉద్యమం బలపడి విస్తరించాయి. వ్యవసాయ కార్మికోద్యమం ప్రారంభమైంది. మహిళాసంఘం కూడా ఆరంభమైంది. 1945లో రెండో ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత ప్రపంచ బలాబాల్లో మార్పులు వచ్చాయి. బలమైన సోషలిస్టు శిబిరం ఏర్పడింది. బ్రిటన్ యుద్ధంలో గెలిచినా ఆర్థికంగా చితికి పోయింది. సామ్రాజ్యవాద శిబిరానికి నాయకత్వస్థానాన్ని అమెరికాకు అప్పగించింది. వలస దేశాల్లో పరిపాలనను నిలుపుకోవడం దానికి ఇంకెంత మాత్రం సాధ్యం కాని పరిస్థితులేర్పడ్డాయి. భారతదేశంలో 1945 తరువాత ఫ్యూడల్ వ్యతిరేక పోరాటాలు ఊపందుకున్నాయి. మరోవైపు చైతన్యవంతమైన కార్మిక వర్గం సమ్మెపోరాటాలకు దిగింది. ఈ అశాంతి సైన్యానికి కూడా పాకింది. 1946 సైనిక తిరుగుబాటు బ్రిటిష్ పాలకులనే కాదు, జాతీయోద్యమానికి నాయకత్వం వహించిన కాంగ్రెస్ పార్టీని కూడా గడగడ వణికించింది. దాంతో కాంగ్రెస్ - బ్రిటిష్ పాలకులు రాజీకి వచ్చారు. ఈ రాజీ ఫలితంగా రాజకీయాధికారం జాతీయ కాంగ్రెస్‌కు బదిలీ చేయబడింది. ఆ విధంగా 1947 ఆగస్టు 15 అర్ధరాత్రి దేశానికి స్వాతంత్ర్యం లభించింది. కాని ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యం మాత్రం లభించలేదు. అప్పటికీ దేశంలోని అనేక ప్రాంతాలు ఫ్యూడల్ సంస్థానాల కింద మగ్గుతున్నాయి. అటువంటి వాటిలో తెలంగాణా ఒకటి. దేశానికి స్వాతంత్ర్యం లభించే నాటికి తెలంగాణా ప్రజలు నిరంకుశ నైజాం ఫ్యూడల్ దోపిడీ పీడన నుండి విముక్తి కోసం కమ్యూనిస్టు పార్టీ నేతృత్వంలో సాయుధులై పోరాడుతున్నారు.

తెలంగాణాలో ఉద్యమ నిర్మాణం: తెలంగాణాలో కమ్యూనిస్టు పార్టీ వ్యాప్తి, ఉద్యమ నిర్మాణం ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమం ద్వారానే జరిగాయి. ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమం తెలంగాణా ప్రాంతంలోని ఆంధ్ర మహాసభలో అతివాద శక్తులను ఆకర్షించి అనతి కాలంలోనే తెలంగాణా అంతటా పార్టీ నిర్మాణానికి, విస్తరణకు తోడ్పడింది. వాటికి కోస్తా ఆంధ్ర, రాయలసీమ జిల్లాలు బ్రిటిష్ పరిపాలన కింద

గుండ్రాంపల్లి

నైజాం పోలీసుల, రాజాకారు మూకల అరాచకాలను ప్రతిఘటించిన చరిత్ర ఈ గ్రామానిది. ఇది నల్గొండ జిల్లా చిట్యాల మండలంలో వుంది. అవి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజులు. అయితే నైజాం నవాబు తాను సర్వస్వతంత్రుడిగా ప్రకటించుకున్నాడు. అప్పట్లో ఖాసి రజ్వీ నాయకత్వంలోని రజాకారు మూకలు చేయని అరాచకాలులేవు. గుండ్రాపల్లి ప్రాంతానికి జీవనోపాధి కోసం వచ్చిన సయ్యద్ మక్బూల్ అనే వ్యక్తి రజాకారులతో జత కలిశాడు. కొంతమంది కూడగట్టి అరాచకాలకూ, దౌర్జన్యాలకూ, దోపిడీలకు పూనుకున్నాడు. దీంతో కొన్ని గ్రామాల ప్రజలు ఇళ్లు ఖాళీ చేసి పారిపోయేవారు. గృహ నిర్మాణ వృ నా ద ు ల లో ఇద్దరు నిండు గ ర్భి ణీ ల న ు నజీవంగా పాతి పెట్టించాడంటే అతడెంతటి క్రూరుడో ఊహించుకోవచ్చు. ఈ మక్బూల్‌కు బుద్ధి చెప్పాలని కమ్యూనిస్టు పార్టీ గెరిల్లా దళాలు నిర్ణయించాయి. కోదండరెడ్డి నాయకత్వంలో 1948 జూన్ 19న మక్బూల్‌పై దాడి జరిగింది. అయితే మక్బూల్ తప్పించుకున్నాడు. ఆ తర్వాత మక్బూల్ అరాచకాలకు అంతులేకుండా పోయింది. కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలను హత్య చేసి గుండ్రాంపల్లి మసీదు సమీపంలోని బావిలో పడవేశారు. ఇలా బావిలో పడవేసి, చంపిన వారి సంఖ్య రెండు వందలకు పై మాటే. తన అరాచకాలను వ్యతిరేకించిన కొంతమంది ముస్లింలను కూడా హతమార్చడానికి మక్బూల్ ప్రయత్నించాడు. దీంతో ఆ ముస్లింలు సైతం అతన్ని మట్టుబెట్టేందుకు ప్రయత్నించారు. గుండ్రాంపల్లి సమీపంలోని చిన్నకాపర్తి గ్రామస్తుడు పాశం పుల్లారెడ్డి కూడా ఈ రజాకార్లకు సహకరించేవాడు. అతన్ని గెరిల్లా దళం హతమార్చింది. పుల్లారెడ్డి తలను గ్రామాల్లో ఊరేగించారు. గుండ్రాంపల్లి రహదారి బంగ్లాకు తలను వేలాడదీశారు. నిజాం ప్రభుత్వంపై పోలీస్ యాక్షన్ జరుగుతుందని తెలిసి మక్బూల్ రాత్రికిరాత్రే సొమ్ముతో ఉడాయించాడు. ఈ సంగతి తెలిసిన గ్రామస్తులు అతడి మీద కోపంతో ఇంటిని నేలమట్టం చేశారు. మక్బూల్‌కు సహకరించిన వెలిమినేడు గ్రామానికి చెందిన గడ్డం రామయ్య, సప్పిడి రామయ్యను కూడా గ్రామస్తులు చంపేశారు. మక్బూల్ చేతిలో హత్యకు గురైన అమరవీరుల పేరు మీద 1993 జూన్ 4న స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు.

ఉండగా కర్నాటక, మహారాష్ట్రల్లోని కొన్ని జిల్లాలతోసహా తెలంగాణా ప్రాంతం నైజాం ఫ్యూడల్ పరిపాలన కింద మగ్గుతోంది. తెలంగాణాలో స్టేట్ కాంగ్రెస్ నాయకత్వంలో ప్రారంభమైన జాతీయోద్యమం ఇతర ప్రాంతాల్లోని ఉద్యమంతోపాటు క్రమంగా ఊపందుకుంది. 1938లో స్టేట్ కాంగ్రెస్ నిర్వహించిన సత్యాగ్రహోద్యమం, నిజాం పరిపాలనను కూలదోసే ప్రజా ఉద్యమానికి నాంది పలికింది. ఈ సమయంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్ర శాఖ నిజాం స్టేట్ కాంగ్రెస్‌లోని వామపక్ష వర్గాలతోనూ, విద్యార్థి ఉద్యమంతోనూ, బయట కమ్యూనిస్టు ఉద్యమంతో సంబంధం గల ఇతరులతోనూ పరిచయాలు ఏర్పరచుకున్నది. హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణా విభాగంతో మొదటిసారిగా రహస్య కమ్యూనిస్టు ఉద్యమ శాఖను ఏర్పరిచింది. అప్పటికి రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, లక్ష్మీనరసింహారెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి స్టేట్ కాంగ్రెస్ నాయకులుగా ఉండేవారు. ముక్దుం మొహియుద్దీన్, రాజబహదూర్ గౌడ్ కామ్రేడ్స్ అసోసియేన్ అనే సంస్థలో ఉండేవారు. ఎస్.రామనాథం, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చిర్రావూరి లక్ష్మీనర్సయ్య తదితరులు విద్యార్థి ఉద్యమ నాయకులు. వీరూ ఇంకా వామపక్ష భావాలు గల అనేకమంది యువకులు కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఈ విధంగా తెలంగాణాలో బలమైన కమ్యూనిస్టు పార్టీ ఏర్పడింది. ఇదే విధంగా చంద్రగుప్త చౌదరి, వి.డి. దేశ్ పాండేల నాయకత్వాన మరట్వాడా ప్రాంతంలో కూడా ఒక శాఖ ఏర్పడింది.

తెలంగాణా స్టేట్ కాంగ్రెస్ క్రియాశీల నాయకత్వం మొత్తంగానూ, వామపక్షాలకు చెందిన యువకులూ కమ్యూనిస్టు పార్టీలో చేరడంతో కమ్యూనిస్టు పార్టీ ప్రతిష్ట ప్రారంభంలోనే బాగా పెరిగింది. పార్టీ రహస్యంగా పనిచేయవలసి రావడంతో ఆంధ్ర మహాసభ ద్వారా పనిచేయసాగింది. అంతవరకూ ఆంధ్రమహాసభ తెలంగాణా ప్రాంతంలోని వ్యాపారస్తులు, మధ్యతరగతి ప్రజల సాంస్కృతిక, ఆర్థిక కోర్కెలను వ్యక్తం చేస్తూ ఉండేది. తెలంగాణా ప్రజల రాజకీయ, ప్రజాసంస్థగా ఆంధ్రమహాసభను మార్చడానికి కమ్యూనిస్టు పార్టీ కృషిచేసింది. మితవాదులైన బూర్గుల రామకృష్ణారావు, కొండారంగారెడ్డి అనుయాయులకు ఇది మింగుపడలేదు. 1944లో భువనగిరిలో జరిగిన మహాసభలో వారు ఆంధ్రమహాసభ నుండి విడిపోయారు. దాంతో కమ్యూనిస్టులకు, ఇతర వామపక్ష శక్తులకూ అడ్డుతొలగి పోయింది. అప్పటినుండి క్రమక్రమంగా ఆంధ్రమహాసభ ప్రజల రాజకీయ, ఆర్థిక, సాంస్కృతిక హక్కులను నిర్భయంగా వ్యక్తంచేస్తూ రాజకీయ ప్రజాసంస్థగా రూపొందింది. దీన్ని తెలంగాణా ప్రజలు 'సంఘం' అని పిలుచుకునేవారు.

రెండవ ప్రపంచ యుద్ధానంతరం దేశవ్యాపితంగా తలెత్తిన సమరశీల పోరాట వెల్లువ తెలంగాణాలోకూడా ఫ్యూడల్ పీడనపై ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తిని 1946లో బద్దలు చేసింది. ప్రజలు కోర్కెల సాధనకోసం కార్యాచరణలోకి వస్తున్నారు. ఇదే సమయంలో భూస్వాముల, నైజాం ప్రభుత్వోద్యోగుల దౌర్జన్యాలను రైతులు, వ్యవసాయ కార్మికులు ప్రతిఘటించడం ప్రారంభించారు. మాచిరెడ్డిపల్లి, ఆక్నూరు తదితర గ్రామాలలో 'లెవీగల్లా' పేరుతో పోలీసులు ధాన్యాన్ని లూటీ చేస్తుంటే ప్రజలు ప్రతిఘటించారు. దాంతో నిజాం సాయుధ సైనికులు ప్రజలపై అమానుష హత్యాకాండ జరిపారు. స్త్రీలపై అత్యాచారాలు గావించారు. ఈ దారుణ ఘటనలు తెలంగాణాలో ప్రజానిరసనకు ఆజ్యం పోశాయి. ఆంధ్రమహాసభ కమ్యూనిస్టు పార్టీలేగాక ఇతర ప్రజాతంత్ర అభ్యుదయ భావాలు గల వ్యక్తులు కూడా ప్రజలకు అండగా సమీకృతులయ్యారు. ప్రజాప్రతిఘటన ఊపందుకున్న విషయం నిజాం నవాబు గ్రహించాడు. జనగాం తాలూకాలోని ముంద్రాయి గ్రామంలో రైతుల నుండి విసునూరు రామచంద్రారెడ్డి బలవంతంగా స్వాధీనం చేసుకున్న భూములను రైతులు తిరిగి తమ స్వాధీనం చేసుకోవడం వంటి ఘటనలు పెరుగుతున్న ప్రజాప్రతిఘటనకు నిదర్శనాలుగా నిలిచాయి. ఈ ప్రతిఘటనను అణచివేయడానికి నిజాం నవాబు తీవ్ర నిర్బంధకాండ ప్రయోగించాడు.

విశాలాంధ్రకై ఉద్యమం: ఇదే సమయంలో నాటి మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్ర ప్రాంతాన్ని వేరుచేసి ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేయాలని పోరాడుతున్న ఆంధ్ర కమ్యూనిస్టు పార్టీ విశాలాంధ్ర నినాదంతో ఉద్యమించింది. 1946లో పుచ్చలపల్లి సుందరయ్య "విశాలాంధ్రలో ప్రజారాజ్యం" అన్న పిలుపునిచ్చారు. రెండు ప్రాంతాల్లోని ప్రజా ఉద్యమాలను సమన్వయం చేయడానికి కమ్యూనిస్టు పార్టీ పూనుకున్నది. దాంతో ఆంధ్ర, తెలంగాణా ప్రాంత కమ్యూనిస్టు పార్టీలు విశాలాంధ్ర కమ్యూనిస్టు కమిటీగా ఏర్పడ్డాయి. నిజాం నిరంకుశత్వానికీ, భూస్వామ్య ప్రభువులకూ వ్యతిరేకంగా తెలంగాణాలో ఉరకలు వేస్తున్న ప్రజావెల్లువకు సక్రమ రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాయి. ప్రజా ప్రతిఘటనను సంఘటిత పరచాలని నిర్ణయించాయి. రైతుల సాంప్రదాయక ఆయుధాలైన లారీ, బల్లెం, వడిసెల, కొన్ని తుపాకులు-వీటి సాయంతో స్థానిక వాలంటరీ దళాలు ఏర్పడి భూస్వాముల గూండా గ్యాంగులను ఎదిరించేటట్లు కమ్యూనిస్టు పార్టీశాఖలు చేశాయి. ఆవిధంగా తెలంగాణా సాయుధపోరాటానికి రంగం సిద్ధమైంది. జనగాం, సూర్యాపేట తాల్లూకాల్లోని కడివెండి, దేవరుప్పల, పాత సూర్యాపేట, బాలెముల వంటి గ్రామాలలోనూ, హైదరాబాదు సంస్థానంలోని ఇతర జిల్లాల్లోనూ జరిగిన ప్రజా ప్రతిఘటన చర్యల్లో అనేకమంది కామ్రేడ్స్ ప్రాణాలు అర్పించారు. వీరిలో మొదటి మృత వీరుడు కడివెండి గ్రామానికి చెందిన దొడ్డి కొమరయ్య. పరమ కిరాతకుడైన విసునూర్ దేశ్‌ముఖ్ గూండాలకు వ్యతిరేకంగా ప్రతిఘటన సాగిస్తూ కొమరయ్య నేలకొరిగాడు. రైతుల వెల్లువను అణచడం ఫ్యూడల్ భూస్వామ్య గూండాల వల్ల కాకపోవడంతో నిజాం సాయుధ దళాలు రంగంలోకి ప్రవేశించాయి. నిజాం సైన్యాన్ని తిప్పికొట్టడంకోసం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలోని ప్రజలు సాయుధులైనారు. ఈలోగా 1947 ఆగస్టు 15న కాంగ్రెసుకు బ్రిటిష్ వారు అధికారం అప్పగించారు. పలు స్వదేశీ సంస్థానాలు భారత యూనియన్‌లో కలిసి పోయినప్పటికి నిజాం నవాబు దానికి తిరస్కరించాడు. కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకునే బదులు 1947 నవంబరులో దాంతో రాజీ ఒప్పందం చేసుకుంది. దీన్ని ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వ వెన్నుపోటుగా భావించారు. దాంతో అప్పటివరకూ నైజాం సంస్థానంలో సాగుతూ వచ్చిన ఫ్యూడల్ వ్యతిరేక ప్రజాపోరాటం స్వాతంత్ర్య సంగ్రామంగా కూడా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వంతో కుదిరిన ఒప్పందాన్ని అవకాశంగా తీసుకుని నిజాం నవాబు తన సర్వశక్తులూ ఒడ్డి ప్రజాపోరాటాన్ని అణచివేయడానికి పూనుకున్నాడు. ప్రజలపై చెప్పలేని నిర్బంధం ప్రయోగించాడు. కాల్పులు, హత్యలు, స్త్రీలపై అత్యాచారాలు, నిర్బంధాలు, చిత్రహింసలు, గృహ దహనాలు, లూటీలు ఒకటేమిటి అన్ని రకాల నిర్బంధాలకూ తెలంగాణా ప్రజానీకం గురైంది.

తెలంగాణాలో సాయుధపోరాటం ఆరంభం: ఈ సమయంలో ప్రజాపోరాట చైతన్యాన్ని సరిగా అంచనా వేసిన కమ్యూనిస్టు పార్టీ నిజాం సాయుధ దళాల, రజాకార్ గూండాల దుష్కృత్యాలకు వ్యతిరేకంగా, నిజాం ప్రభుత్వాన్ని శాశ్వతంగా అంతం చేసేందుకు తమ ప్రాణాలనూ, ఆస్తినీ, స్త్రీలమానాన్నీ రక్షించుకునేందుకు సాయుధ ప్రతిఘటన సాగించాల్సిందిగా పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో బాటు వివిధ తరగతుల ప్రజానీకానికి ముఖ్యమైన కార్యాచరణ పథకాన్ని కూడా ప్రకటించింది. ఇదే ఉద్యమానికి జీవం పోసింది. ఈ కార్యక్రమంలో వెట్టి చాకిరీకి స్వస్తి, దేశ్‌ముఖ్‌లు జాగీర్దారులు ఇతర భూస్వాములనుండి భూముల స్వాధీనం, వ్యవసాయ కార్మికులు, పేద రైతులకు ప్రభుత్వ భూముల పంపకం, భూస్వాములిచ్చిన రుణాలపై విపరీతమైన వడ్డీ రద్దు మొదలైన అంశాలున్నాయి. ఈ కార్యక్రమం అమలుచేయడానికి తక్షణమే ప్రజా కమిటీలు, సాయుధ గెరిల్లా దళాలు ఏర్పడ్డాయి. తెలంగాణా ప్రజలు సంఘం అని పిలిచే ఆంధ్ర మహాసభ కమిటీలనే సాయుధపోరాటానికి నాయకత్వం వహించే ప్రజా కమిటీలుగా మార్చారు. తెలంగాణా సాయుధపోరాటానికి సరఫరా స్థావరంగా ఆంధ్రప్రాంతం రూపొందింది. ఉద్యమం విస్తృతం చేయడానికి, సాయుధ పోరాటం నిర్వహించడానికి ఆంధ్రప్రాంతం నుండి ముఖ్య క్యాడర్లను పార్టీ పంపించింది. కమ్యూనిస్టు పార్టీ పిలుపుకు ప్రజలు అత్యంత ఉత్సాహంతో స్వాగతం పలికారు. సాయుధ గెరిల్లా పోరాటం దావానలంలా విస్తరించింది. అత్యధిక గ్రామాలలో, ఆంధ్రమహాసభ కమిటీలు ఏర్పాటయ్యాయి. ఆధునిక ఆయుధాలతో కొన్ని శాశ్వత గెరిల్లా దళాలు నిర్మాణమయ్యాయి. గ్రామీణ ప్రజానీకం సాయుధ దళాలకు వెన్నుదన్నుగా నిలవడంతో గెరిల్లా పోరాటం సాగుతున్న ప్రాంతాలు వదిలి భూస్వాములు పట్టణాలకు పారిపోయారు. దాంతో ప్రస్తుత నల్గొండ, వరంగల్, ఖమ్మం, హైదరాబాద్, కరీంనగర్, మెదక్, ఆదిలాబాదు, రంగారెడ్డి జిల్లాల్లోని సుమారు 400 గ్రామాలు విముక్త ప్రాంతాలుగా మారాయి. ఈ ప్రాంతాలలో దాదాపు 10 లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టు పార్టీ ప్రజలకు పంచిపెట్టింది.

కమ్యూనిస్టు పార్టీ నాయత్వంలో తెలంగాణాలోజరుగుతున్న సాయుధ పోరాట పురోగతిని చూసి కంగారుపడ్డ కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం కమ్యూనిస్టు వ్యతిరేక వైఖరి తీసుకుంది. సంస్థానంలోని ప్రతిఘటనోద్యమంతో విడిపోవలసిందిగా రాష్ట్ర నాయకత్వంపై ఒత్తిడి వచ్చింది. ఈ సమయంలోనే 1948 జనవరి 30వ గాంధీజీ హత్య సందర్భంగా విజయవాడలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు ఒక వైపు కమ్యూనిస్టులపై దాడులు చేస్తుండగా మరోవైపు కాంగ్రెస్ ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీపై దాడికి దిగింది. పార్టీ ఆఫీసులు సోదా చేశారు. అనేక మంది నాయకులను అరెస్టు చేశారు. ఫలితంగా కలకత్తాలో జరిగిన పార్టీ రెండవ మహాసభకు ప్రతినిధులు రహస్యంగా వెళ్లాల్సి వచ్చింది. తెలంగాణా సాయుధ పోరాటానికి ఆంధ్ర ప్రాంతం

స్థావరంగా వినియోగ పడకుండా ఉండేందుకు ఈ దాడి జరిగింది. అలాగే తెలంగాణాలో కూడా ప్రజావెల్లువను అణచివేయడానికి నిజాం ప్రభుత్వం తీవ్ర నిర్బంధ కాండ ప్రయోగించింది. కాని పోరాటం ఆగకపోగా రోజురోజుకూ మరింత ఉధృతమైంది. పోరాటాన్ని అణచివేయడం నిజాం వల్ల కాదని గ్రహించిన కాంగ్రెస్ ప్రభుత్వం 1948 సెప్టెంబర్ 8న సైన్యాన్ని నిజాం సంస్థానానికి పంపింది. భారత సైన్యానికి ఏమాత్రం ప్రతిఘటన ఇవ్వకుండానే నిజాం సేనలు, రజాకార్ గూండా గుంపులు పలాయనం చిత్తగించాయి. నిజాం లొంగిపోయాడు. నిజాం సంస్థానాన్ని స్వాధీనం చేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ కాలదోషం పట్టిన ఫ్యూడల్ పాలనను తుదుముట్టించడానికి పూనుకోలేదు. ఒకవైపు భూస్వాములకొమ్ముకాస్తూనే కమ్యూనిస్టుల నాయకత్వంలోని ప్రజా ఉద్యమ ఒత్తిడివల్ల కొన్ని సంస్కరణలు ప్రవేశపెట్టింది. 17 కోట్ల నష్ట పరిహారం ఇచ్చి జాగీర్దారి వ్యవస్థను రద్దు చేసింది. అయితే జాగీర్దారులకు స్వంత ఉపయోగానికంటూ విస్తారమైన భూ ఖండాలను అలాగే ఉంచింది. పరిపాలకుడుగా మాత్రమే గాక జాగీర్దార్లందరిలోకీ పెద్దవాడైన, ఆనాడు ప్రపంచంలోనే అత్యంత భాగ్యవంతుడైన నైజాం నవాబుకు ప్రభుత్వం ఏడాదికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇచ్చింది. హైదరాబాద్ జిల్లాలో 20 వేల ఎకరాల భూమిని అతని స్వంత ఉపయోగానికి వదిలేసింది. ఇదిగాక పెద్ద రాజప్రసాదాలు, కోట్లాది రూపాయల విలువైన డబ్బు, బంగారం, వెండి, వజ్రాలు ఇవన్నీ నిజాం స్వాధీనంలోనే ఉన్నాయి. ప్రజలకు, దేశానికి నిజాం చేసిన అన్యాయానికీ ఆయన పాపాలకూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బహుమానం ఇది.

ఒకవైపు ప్రజాకంటకుడైన నిజాంకు నజరానాలు ఇస్తూ మరోవైపు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ప్రాణాలకు తెగించి పోరాడుతున్న ప్రజా ఉద్యమంపై ఉక్కుపాదం మోపింది కాంగ్రెస్ ప్రభుత్వం. 50 వేల సైనికులనూ, సాయుధ పోలీసులనూ, మోటారు వాహనాలతో సహా దేశంలోని వివిధ రాష్ట్రాలనుండి సమీకరించి సంస్థానంలోకి పంపింది. గెరిల్లా పోరాటం జరుగుతున్న ప్రాంతాలలో సైనిక శిబిరాలు ఏర్పరిచింది. రవాణా సౌకర్యాలు ఆధునీకరించింది. అన్ని జిల్లా, తాశీలు కేంద్రాల మధ్య టెలిగ్రాఫ్, టెలిఫోన్ సంబంధాలు ఏర్పరిచింది. గెరిల్లా పోరాట కేంద్రాల్లో వైర్‌లెస్ సమాచార కేంద్రాలు పెట్టారు. కేవలం తుపాకులు, సాంప్రదాయ ఆయుధాలు గల గెరిల్లా దళాలు ఇప్పుడు అత్యంత ఆధునికమైన భారతీయ సైన్యాన్ని ఎదుర్కోవలసి వచ్చింది. గతంలో గెరిల్లాలు ప్రతిఘటించిన నిజాం సైన్యం రజాకారు మూకలకూ ఈ భారతీయ సైన్యానికీ హస్తిమసికాంతం ఉంది. ఇదే సమయంలో నైజాం సంస్థానాన్ని భారత ప్రభుత్వం ఆక్రమించుకున్నాక గెరిల్లా పోరాట ప్రజాపునాదిలోకూడా మార్పు వచ్చింది. నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో రైతాగంలోని అన్ని వర్గాలూ గెరిల్లా దళాలకు అండగా నిలిచాయి. గ్రామాలు గెరిల్లా దళాలకు కేంద్రాలుగా మారాయి. కాని ఇప్పుడు రైతాంగంలో ఒక సెక్షన్ కాంగ్రెస్ కాపు కాస్తోంది. మరోవైపు 1948 చివరిలో సైన్యం దాడులను ఉధృతం చేసింది. ఫలితంగా గెరిల్లా దళాలు మైదాన ప్రాంతాలు వీడి దట్టమైన అడువుల్లోకి వెళ్లి సంచరించాల్సి వచ్చింది. 1949 చివరికి అడవుల్లోని గెరిల్లా దళాలను మట్టుబెట్టడానికి సైన్యం బ్రిగ్స్ ప్లాను అమలు జరిపింది. గిరిజన గ్రామాలమీద దాడులకు, సామూహిక చిత్రహింసలకు పాల్పడింది. దట్టమైన అడవుల మధ్య, తిండికీ, మంచినీటికీ అవస్థ పడుతూ సైనిక దాడులను తప్పుకుంటూ గెరిల్లా దళాలు కాలం గడపాల్సిన పరిస్థితి వచ్చింది. 1951 నాటికి అడవుల్లో గెరిల్లా దళాల జీవనం దుర్భరమైంది. మొత్తం పోరాటంలో 4000 మంది వీర యోధులు మరణించారు. 50000 మంది స్త్రీలు అత్యాచారాలకు, మానభంగాలకూ గురైనారు. 10,000 మందిని మూడు నాలుగేళ్లు జైళ్లల్లో కుక్కారు. 50,000 మందిని చిత్రహింసలకు గురిచేశారు. 1000 గ్రామాలు తగులబెట్టారు. అందుకే తెలంగాణా పోరాట చరిత్ర రక్తంతో లిఖించబడిన త్యాగాల చరిత్రగా మారింది.

ఇదే కాలంలో తెలంగాణా పోరాటానికి సరఫరా, రిక్రూట్‌మెంట్ స్థావరంగా ఉన్న ఆంధ్ర ప్రాంతంలో కూడా కమ్యూనిస్టు ఉద్యమంపై తీవ్ర దమనకాండ సాగింది. ఒకవైపు సాయుధ పోలీసులు కమ్యూనిస్టు పార్టీ కేంద్రాలైన గ్రామాలపై దాడి చేసి స్త్రీ పురుషులను సామూహికంగా అవమానాలకూ, చిత్రహింసలకూ గురిచేయగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఏర్పడిన గూండా గుంపులు సాయుధ పోలీసులకు తోడ్పడేవి. కృష్ణా జిల్లా కాటూరు, ఎలమర్రులలో కమ్యూనిస్టు కార్యకర్తల గుడ్డలు ఊడదీసి, నగ్నప్రదర్శనలు జరిపించారు. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల జైళ్ళన్నీ కమ్యూనిస్టు కార్యకర్తలతో నిండిపోగా అనేక మందిని ఇతర రాష్ట్రాల్లోని జైళ్లకు తరలించారు. కడలూరు, సేలం జైళ్ళు ఆంధ్ర డిటెన్యూలతో నిండిపోయాయి. మరోవైపు నైజాం జైళ్లు నరకాన్ని తలపించేవి. నిజాం కాలంలో 12 వేల మందిని జైళ్లలో కుక్కగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 50 వేల మందిని జైళ్ల పాలు జేసింది. ఈ కాలంలో కమ్యూనిస్టు డిటెన్యూలపై సాగిన హింసాకాండలో 60 మంది కామ్రేడ్స్ చనిపోయారు. ఆంధ్ర ప్రాంతంలో ఈ నిర్బంధ కాలంలో జైలు నిర్బంధాల్లోగాని, మలనియప్పన్, పళనియప్పన్‌ల క్యాంపుల చిత్రహింసల్లోగాని 300 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రాణ బలిదానం చేశారు.

<u>పోరాట విరమణ:</u> ఇటువంటి పరిస్థితుల్లో 1951 చివరిలో కమ్యూనిస్టు పార్టీలో జరిగిన తీవ్ర అంతరంగిక చర్చ తరువాత పోరాటం విరమించబడింది. నిజానికి 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పుడూ, ఏడాది తరువాత నిజాం సంస్థానంలోకి యూనియన్ సేనలు ప్రవేశించినప్పుడూ భారత కమ్యూనిస్టు పార్టీలో రాష్ట్రస్థాయిలోనూ, అఖిలభారత స్థాయిలోనూ ఉద్యమం కొనసాగింపు సమస్య చర్చకు వచ్చింది. యూనియన్ సేనల ప్రవేశంతో కొత్త దశ ప్రారంభమైంది కనుక ఉద్యమాన్ని బేషరతుగా ఉపసంహరించాలని ఒక వాదన. ప్రజా ఉద్యమం సాధించిన విజయాలను రక్షించుకునేవరకు పోరాటం కొనసాగించాలన్నది రెండో వాదన. ఉద్యమాన్ని కొనసాగిస్తూ దేశవ్యాపిత విప్లవ పోరాటంగా మార్చాలని మరోవాదన. అసలు భారతదేశంలో విప్లవపంథా ఎలా ఉండాలన్న చర్చను కూడా ఈ ఉద్యమం ముందుకు తెచ్చింది. భారత దేశ విప్లవం చైనాలో మాదిరిగా సాయుధ రైతాంగ గెరిల్లా పోరాట మార్గంలో సాగాలా లేక రష్యాలో మాదిరిగా సాధారణ రాజకీయ సమ్మెలు, సాయుధ తిరుగుబాటు పంథాలో సాగాలా అన్న చర్చ సాగింది. విప్లవపంథా, తెలంగాణా పోరాట సమస్యలపై పార్టీలో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకునేందుకు కామ్రేడ్ స్టాలిన్ నాయకత్వంలోని సోవియట్ కమ్యూనిస్టు పార్టీ సహకారం తీసుకోవడం జరిగింది. రష్యా, చైనా మార్గాల్లో కాకుండా భారత విప్లవపంథా భారత దేశ నిర్దిష్ట పరిస్థితులకు అనుగుణంగా ఉంటుంది. భారత కమ్యూనిస్టు పార్టీయే ఆ నిర్దిష్ట పరిస్థితులను అంచనా వేసి విప్లవ కార్యక్రమం రూపొందించుకోవాలి అని సోవియట్ పార్టీ చెప్పింది. సోవియట్ రచనలు కూడా ఇందుకు తోడ్పడ్డాయి. రాష్ట్రంలోని నిర్దిష్ట పరిస్థితుల్లో తెలంగాణా పోరాటం కొనసాగించడం మంచిదికాదని పార్టీ ఉపసంహరించింది. అయినప్పటికీ తెలంగాణా పోరాటం మన దేశంలో కొన్ని చారిత్రక పరిణామాలకు కారణమైంది. ఒకటి : ఈ పోరాటం దున్నే వానికి భూమి అన్న సమస్యను ఎజెండా మీదికి తెచ్చింది. రెండు : మూడు జాతులకు బందిఖానాగా ఉన్న నైజాం సంస్థానంలో నిజాం పాలనకు చరమగీతం పాడడమే కాకుండా తెలుగు జాతిని ఏకం చేసి భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తోడ్పడింది.

<u>1952 జనరల్ ఎన్నికలు:</u> పోరాట విరమణ జరిగే సమయంలోనే 1952 జనవరిలో ఎన్నికలు వచ్చాయి. అయిదు సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలను ఎనలేని కష్టాలకు గురిచేసిన కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఈ ఎన్నికల్లో అటు ఆంధ్ర, ఇటు తెలంగాణా ప్రాంత ప్రజలు తీర్పు చెప్పారు. రెండు ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ కన్నా కమ్యూనిస్టు పార్టీకి అధిక స్థానాలు వచ్చాయి. అయితే ఆంధ్రప్రాంతం ఆనాడు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో ఉన్నందున మొత్తం మద్రాసు రాష్ట్రంలో చూసినప్పుడు కాంగ్రెస్‌కు మెజారిటీ రాకపోయినా పెద్దపార్టీగా వచ్చింది. తెలంగాణాలో కూడా ఇదే పరిస్థితి. తెలుగునేల విభజించబడి ఉన్నందునే ఆనాడు కమ్యూనిస్టులు అధికారంలోకి రాలేకపోయారన్నది స్పష్టం. ఆంధ్రలో ఉన్న 140 శాసనసభ స్థానాలకుగాను అన్ని స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్ 40 స్థానాల్లో మాత్రమే గెలుపొందింది. పోలయిన 73లక్షల ఓట్లలో దానికి 22లక్షల ఓట్లు మాత్రమే వచ్చాయి. అతిరథ మహారథులైన అనేకమంది కాంగ్రెస్ నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు నాడు కమ్యూనిస్టుల చేతిలో ఓడిపోయారు. ప్రజలు అన్ని పార్టీలకంటే అగ్రస్థానాన్ని కమ్యూనిస్టులకు ఇచ్చారు. జైళ్లనుండీ, అడవులనుండి, రహస్యజీవితం నుండి, మృత్యుబారినుండి వచ్చిన కమ్యూనిస్టులకు ప్రజలు అఖండ స్వాగతం పలికారు. ఆంధ్రప్రాంతంలో 41స్థానాల్లో కమ్యూనిస్టులను ఎన్నుకున్నారు. కమ్యూనిస్టుపార్టీ బలపరిచిన 13మంది ప్రజాపార్టీ అభ్యర్థులనూ, ఎనిమిది మంది స్వతంత్ర అభ్యర్థులనూ ఎన్నుకున్నారు. ఆంధ్రప్రాంతంలో ఉన్న 28 పార్లమెంటు స్థానాల్లోనూ ఏడు స్థానాలు మాత్రమే కాంగ్రెస్‌కు వచ్చాయి. కమ్యూనిస్టులు ఏడుస్థానాల్లోనూ, కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన స్వతంత్రులు నాలుగు స్థానాల్లోనూ విజయం సాధించారు. తెలంగాణాలో కూడా కాంగ్రెస్‌కంటే కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయం సాధించారు. నాడు ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెంటినీ కలుపుకుంటే మొత్తం 237 శాసనసభా స్థానాలలోనూ, కమ్యూనిస్టు పార్టీ దాని సానుభూతి పరులు 85 స్థానాల్లో నెగ్గారు. కాంగ్రెస్‌కు 84 స్థానాలు వచ్చాయి. అలాగే మొత్తం 37 లోక్ సభ స్థానాల్లో కమ్యూనిస్టు పార్టీ 16స్థానాలు గెలుచుకోగా

కాంగ్రెస్‌కు 13 స్ధానాలు వచ్చాయి.

ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్‌ను ఓడించి కమ్యూనిస్టు అభ్యర్థులను గణనీయమైన సంఖ్యలో గెలిపించినందుకు భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం కమ్యూనిస్టు పార్టీ సాగిస్తున్న ఉద్యమానికి ఊతం వచ్చింది. తెలుగు ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం కావాలని శాసనసభలోనూ, బయటా ప్రజలను సమీకరించడం ద్వారానూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం నడిపింది. శాసనసభ ప్రారంభంనుండి మాతృభాషలోనే సభా వ్యవహారాలు జరగాలని కమ్యూనిస్టు సభ్యులు పట్టుబట్టారు. మద్రాసు శాసనసభలో ఇంగ్లీషు రానివారు మాతృభాషలో మాట్లాడితే అయిదు భాషల్లో ఉపన్యాసాలు సాగుతుంటాయి. వీటికి అనువాదాలు కావాలని కమ్యూనిస్టు పార్టీ సభ్యులు పట్టుబట్టేవారు. కాంగ్రెస్ నాయకులు ప్రత్యేకరాష్ట్రం ఏర్పాటును కోరుతూనే అనేక అడ్డుపుల్లలు వేశారు. నిర్వివాద ప్రాంతాలైన 11 జిల్లాల మూడు తాలూకాలతో సత్వరమే రాష్ట్రం ఏర్పరచాలని కమ్యూనిస్టులు కోరగా మద్రాసును కూడా ఇందులో కలపాలని కాంగ్రెస్ నాయకులు పట్టుబట్టడంతో సమస్య ఎప్పటికప్పుడు మొదటికొచ్చేది. కొందరు ఒరిస్సాలోని బరంపురం కూడా ఆంధ్రలో కలపాలని కోరారు. చివరకి ఆంధ్ర రాజధాని నగరంపై కూడా రగడ సృష్టించారు. ఆంధ్రకు నడిబొడ్డున అన్ని వసతులతో అన్ని ప్రాంతాలకూ అందుబాటులో ఉన్న విజయవాడ నగరాన్ని రాజధాన్ని చేయాల్సి ఉండగా అక్కడ కమ్యూనిస్టుల ప్రాబల్యం ఎక్కువగా ఉన్నందున దాన్ని రాజధాని కాకుండా చేయడానికి విశ్వప్రయత్నాలు చేశారు. 1952 చివరలో పొట్టి శ్రీరాములు నిరాహార దీక్ష ప్రారంభించారు. ఆయన అమరత్వంతో ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమ ప్రాంతాలన్నిటా ప్రత్యేక రాష్ట్రోద్యమం ఉధృత స్ధాయికి చేరింది. కార్మికులు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు వీధుల్లోకి వచ్చారు. బంద్‌లు, రాస్తారోకోలు, ఊరేగింపులతో రాష్ట్రం అట్టుడికి పోయింది. ప్రభుత్వం నియమించిన ఫజలుల్లా కమిటీ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పాటు చేయాలని సిఫార్సు చేసింది. చివరికి 1953 అక్టోబరు 1న ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం ఏర్పడింది.

ఈ లోగా హైదరాబాద్ సంస్థానం విచ్ఛిన్నమై తెలంగాణా వేరుగా ఉండడమా, ఆంధ్రతెలంగాణాలు కలిసి విశాలాంధ్రగా ఏర్పడడమా అన్న సమస్య ఉత్పన్నమైంది. తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలని నాడు డిమాండ్ చేసినవారు లేకపోలేదు. కానీ రెండు ప్రాంతాల్లోనూ ఉద్యమానికి సారధ్యం వహించిన కమ్యూనిస్టు పార్టీ అభ్యుదయ గాముక శక్తులను నడిపింది గనుక విశాలాంధ్ర నినాదమే ఫలించి 1956 నవంబరు 1న హైదరాబాద్ రాజధానిగా ఆంధ్రప్రదేశ్ అవతరించింది. అయితే విశాలాంధ్ర ఏర్పడింది గానీ ప్రజారాజ్యం మాత్రం రాలేదు. కారణం 1955 ఎన్నికల్లో ప్రతీప శక్తులన్నీ ఏకమై రాష్ట్రంలో కమ్యూనిస్టులు అధికారంలోకి రాకుండా అడ్డుకోవడమే. అయినా ఆ ఎన్నికల్లో కమ్యూనిస్టులకు 35శాతం ఓట్లు వచ్చాయి. పార్టీ ముఖ్యంగా పేదవర్గాల ఓట్లను గణనీయంగా పొందింది..

మితవాద, అతివాద విచ్ఛిన్నాలు: 1955 ఎన్నికలు ఒక రకంగా ఆంధ్రప్రదేశ్‌లో కమ్యూనిస్టు ఉద్యమ వెనుకపట్టుకు ప్రారంభం అని చెప్పవచ్చు. ఆ ఎన్నికల్లో అధికారంలోకి వస్తుందనుకున్న పార్టీ ఓట్ల రీత్యా విజయాలు సాధించినా సీట్లు రాకపోయేసరికి పార్టీ క్యాడర్‌లో నిరుత్సాహం ప్రబలింది. నాయకత్వంలో ఒక సెక్షన్ రివిజనిస్టు ధోరణికి లోనైంది. నిజానికి ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమంలో కార్మిక వర్గ పునాది తక్కువ కావడం, మధ్య తరగతి పెటీ బూర్జువా ధోరణులు ప్రబలంగా ఉండడం దాన్ని మితవాద, అతివాద విచ్ఛిన్నాలకు తీవ్రంగా గురి చేసింది. ఈ ధోరణులను గురించి పార్టీ పొలిట్‌బ్యూరో ప్రత్యేకంగా హెచ్చరిక కూడా చేయాల్సి వచ్చింది. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో కృశ్చేవ్ రివిజనిజం భారత కమ్యూనిస్టు ఉద్యమంలో కూడా రివిజనిజానికి అనలు వేసింది. జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలోని నాటి కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తోందని అది సామాజిక మార్పు కోసం కృషి చేస్తోంది. గనుక కమ్యూనిస్టు పార్టీ దానితో ఐక్య సంఘటన కట్టాలని రివిజనిస్టులు వాదించారు. 1956లో పాల్ఘాట్‌లో జరిగిన కమ్యూనిస్టు పార్టీ మహాసభ ఈ రివిజనిస్టు లైనును ఓడించినప్పటికీ మన రాష్ట్రంలో ఈ ధోరణి ప్రబలంగానే ఉండింది. ఇది చివరికి 1964లో పార్టీ చీలికకు దారి తీసింది. మార్క్సిజం లెనినిజాన్ని భారత దేశ పరిస్థితులకు సరిగ్గా అన్వయించి విప్లవం ద్వారా పాలక వర్గాలనుండి రాజకీయాధికారం సాధించాలన్న విప్లవ మార్గం ఒకటి, కాంగ్రెస్‌తో ఐక్య సంఘటన కట్టాలన్న వర్గ సంకర విధానం మరొకటి 1962లో భారత చైనా యుద్ధం వచ్చినప్పుడు విప్లవ మార్గం పట్టిన వారందరినీ ప్రభుత్వం అరెస్టు చేసింది. ఇరుగు పొరుగు దేశాల మధ్య సమస్యలను యుద్ధం ద్వారా కాకుండా చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పడమే వీరు చేసింది. సరిగ్గా ఈ సమయంలోనే అఖిలభారత స్ధాయిలో పార్టీ చీలింది. జైళ్ల నుండి వచ్చిన వారు రివిజనిజం నుండి పూర్తిగా తెగతెంపులు చేసుకొని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) గా ఏర్పడ్డారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని పార్టీ నాయకత్వంలో ఎక్కువ భాగం రివిజనిస్టు విచ్ఛిన్నం వైపు కొట్టుకు పోగా పార్టీ సభ్యుల్లో అధిక భాగం మార్క్సిస్టు పార్టీ వైపు మొగ్గారు. సి.పి.ఐతో తెగ తెంపులు చేసున్న మార్క్సిస్టు పార్టీ సంఘటిత పడక ముందే నక్సలైట్ అతివాద పెడధోరణి అందులో ప్రబలింది. 1968లో పార్టీ మరోసారి చీలిపోయింది. ఈ సారి కూడా పార్టీ నాయకత్వం, క్యాడర్‌లో అధిక భాగం పెడమార్గం పట్టింది. భారత దేశంలో ఉన్నది సామ్రాజ్యవాదానికి ఏజెంట్‌గా పని చేసే దళారీ బూర్జువా వర్గం మాత్రమేనని, చైనా తరహాలో ఇక్కడ రైతాంగ సాయుధపోరాటం ద్వారా విముక్తి ప్రాంతాలను ఏర్పాటు చేసి చివరికి రాజ్యాధికారం స్వాధీనం చేసుకోవాలని బయలు దేరిన నక్సలైటు ఉద్యమం చివరికి చీలికలు పేలికలై దానిలో నుండి వ్యక్తి గతహింసే విప్లవకార్యక్రమంగా మారిన ఉగ్రవాద సంస్థలు పుట్టుకొచ్చాయి. ప్రజాయుద్ధం కాస్తా అడవుల్లో పోలీసులకూ, ఉగ్రవాదులకూ మధ్య యుద్ధంగా మారిపోయింది.

మితవాద, అతివాద విచ్ఛిన్నాలను ఎదుర్కొన్న మార్క్సిస్టు పార్టీ మార్క్సిజం లెనినిజాన్ని భారత పరిస్థితులకు అన్వయిస్తూ స్పష్టమైన విప్లవ కార్యక్రమం రూపొందించుకుంది. అయితే విచ్ఛిన్నాలు జరిగిన వెంటనే ఆంధ్రప్రదేశ్‌లో తలెత్తిన వేర్పాటువాద ఉద్యమాలు పార్టీ ఎదుగుదలకు పెద్ద ఆటంకాలుగా మారాయి. 1969లో తలెత్తిన జై తెలంగాణా 1972లో తలెత్తిన జై ఆంధ్ర ఉద్యమాలు రెంటినీ వ్యతిరేకించి పార్టీ సమైక్యాంధ్రప్రదేశ్‌కోసం నిలబడింది. రాష్ట్ర ఐక్యతను రక్షించుకునేందుకు 1970లో హైదరాబాద్‌లో బ్రహ్మాండమైన వ్యవసాయ కూలీ, రైతు ప్రదర్శననూ 1972లో విజయవాడలో మరో ప్రదర్శననూ మార్క్సిస్టు పార్టీ నిర్వహించింది. ఒకవైపు రాష్ట్ర సమైక్యత కోసం నిలబడుతూ మరోవైపు రైతు, వ్యవసాయకార్మిక సమస్యలపైనా, ఇతర అనేక ప్రజా సమస్యలపైనా పార్టీ వరుసగా ఉద్యమాలు నిర్వహించింది. ఈ లోగా 1975లో ఇందిరాగాంధీ ప్రభుత్వం విధించిన ఎమర్జెన్సీతో పార్టీ మరోసారి నిర్బంధాన్ని ఎదుర్కొన్నది. 1977వరకు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా, ప్రజాస్వామ్య హక్కులకోసం పార్టీ ఇతర ప్రజాతంత్ర శక్తులను కలుపుకుని పోరాడింది. 1970వ దశకం అంతా ఒకవైపు విచ్ఛిన్నాలు, నిర్బంధాలను ఎదుర్కొంటూనే పార్టీ ప్రజాసంఘాలను నిర్మించి నిర్మాణాన్ని విస్తరించుకున్నది. రాష్ట్ర వ్యాపితంగా ప్రజాసమస్యలపై ఉద్యమాలు నిర్మించింది. వీటి పర్యవసానమే 1980లో ఏర్పడిన అఖిల పక్ష ఉద్యమం. ఈ ఉద్యమం నాటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక పాలనకు వ్యతిరేకంగా అన్ని వర్గాల ప్రజలనూ ముఖ్యంగా రైతాంగాన్ని సమీకరించింది. ఈ ఉద్యమాల వల్ల ఏర్పడిన ప్రజాభిప్రాయం 1983 లో రాష్ట్రంలో తొలి కాంగ్రెసేతర ప్రభుత్వం ఏర్పాటుకు దారితీసింది. నిజానికి 1983 అసెంబ్లీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో ఒక ముఖ్యమైన మలుపుగా పేర్కొనవచ్చు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం నినాదంతో ప్రముఖ సినీనటుడు ఎన్టీరామారావు స్థాపించిన తెలుగుదేశం ఆ ఎన్నికల్లో ఘన విజయన్ని సాధించింది. తెలుగుదేశం పార్టీతో ఎన్నికల పొత్తు లేకపోవడం, రాష్ట్ర వ్యాపిత నిర్మాణం లేకపోవడం వల్ల కాంగ్రెస్ వ్యతిరేకతను కమ్యూనిస్టులు ఉపయోగించుకోలేకపోయారు. ప్రజలచేత ఎన్నుకోబడిన ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కేంద్రప్రభుత్వం అక్రమంగా కూల్చివేసినప్పుడు రాష్ట్రవ్యాపితంగా జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఆందోళనలో మార్క్సిస్టు పార్టీ చురుకుగా పాల్గొన్నది. తన నాయకత్వంలోని ప్రభుత్వం ఉన్న పశ్చిమబెంగాల్‌తో సహా ఇతర అనేక రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య పునరుద్ధరణకై పార్టీ కృషిచేసింది. ఈ ఆందోళన ఫలితంగా ఎన్టీఆర్ ప్రభుత్వం పునరుద్ధరించబడడమే కాకుండా 1985లో జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీతో కలిసి మార్క్సిస్టు పార్టీ, సిపిఐ గణనీయమైన విజయాలు సాధించాయి. ఎన్టీఆర్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజాదరణ పొందగా దేశవ్యాపితంగా ఆ ప్రభుత్వమూ, తెలుగుదేశం పార్టీ కమ్యూనిస్టులతోను ఇతర కాంగ్రెసేతర పార్టీలతోనూ కలిసి చేసిన కృషి చివరికి కేంద్రంలో కాంగ్రెస్ గుత్తాధికారానికి చరమగీతం పలకడానికి తోడ్పడింది.

1985నుండి 95వరకు మార్క్సిస్టు పార్టీ ఒకవైపు సిపిఐ, తెలుగుదేశం వంటి పార్టీలతో కలిసి ప్రజాసమస్యలపై ఆందోళనలు చేస్తూనే మరోవైపు సంస్థాగత నిర్మాణాన్ని రాష్ట్ర వ్యాపితంగా విస్తరించుకున్నది. 1995నుండి పార్టీ పనిలో నూతన దృక్పథం చోటు చేసుకుంది. వర్గ ప్రాతిపదికపై ఉద్యమ నిర్మాణానికి పూనుకుంటూ సామాజిక సమస్యలు కూడా చేపట్టింది. వర్గ, సామాజిక సమస్యలు రెంటినీ జత చేయడం ద్వారా ఉద్యమానికి కొత్త ఊపునిచ్చింది. వ్యవసాయ కార్మికుల కూలి రేట్ల పెంపుకోసం, బంజరు, ప్రభుత్వ భూములు పేదల స్వాధీనం చేయడం కోసం రాష్ట్ర వ్యాపిత ఉద్యమం నడిపింది. సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికుల

(మిగతా 26వ పేజీలో)

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శులు

పోలేపెద్ది నరసింహమూర్తి

పుచ్చలపల్లి సుందరయ్య

మద్దుకూరి చంద్రశేఖరరావు

చండ్ర రాజేశ్వరరావు

నీలం రాజశేఖర్‌రెడ్డి

సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శులు


మోటూరు హనుమంతరావు

పుచ్చలపల్లి సుందరయ్య

లావు బాలగంగాధరరావు

కొరటాల సత్యనారాయణ

బివి రాఘవులు

రాష్ట్ర స్థాయిలో జరిగిన మహాసభలు

మహాసభ	స్థలం	సం॥	కార్యదర్శి
ప్రథమ మహాసభ	కాకినాడ	1936	పోలే పెద్ది నరసింహమూర్తి
ద్వితీయ మహాసభ	విజయవాడ	1938	సుందరయ్య
తృతీయ మహాసభ	విజయవాడ	1943	చండ్ర రాజేశ్వరరావు
4వ మహాసభ	బుద్ధవరం(కృష్ణాజిల్లా)	1948	మద్దుకూరి చంద్రశేఖరరావు
5వ మహాసభ	తణుకు(ప.గో.జిల్లా)	1953	మద్దుకూరి చంద్రశేఖరరావు
6వ మహాసభ	రేవేంద్రపాడు(గుంటూరు జిల్లా)	1956	చండ్రరాజేశ్వరరావు
7వ మహాసభ	హైదరాబాద్	1956	చండ్రరాజేశ్వరరావు
8వ మహాసభ	ఖమ్మం	1958	చండ్రరాజేశ్వరరావు
9వ మహాసభ	అనంతపురం	1960	నీలం రాజశేఖరరెడ్డి
	రాజమండ్రి	1961	
సిపిఎం			
10వ మహాసభ	విజయవాడ	1964	మోటూరుహనుమంతరావు
11వ మహాసభ	ఖమ్మం	1968	మోటూరు హనుమంతరావు
12వ మహాసభ	హనుమకొండ	1971	మోటూరు హనుమంతరావు
13వ మహాసభ	నెల్లూరు	1978	మోటూరు హనుమంతరావు
14వ మహాసభ	విజయవాడ	1982	సుందరయ్య
15వ మహాసభ	గుంటూరు	1985	లావు బాలగంగాధరరావు
16వ మహాసభ	విజయవాడ	1988	లావు బాలగంగాధరరావు
17వ మహాసభ	విశాఖపట్నం	1991	కొరటాల సత్యనారాయణ
18వ మహాసభ	హైదరాబాద్	1995	కొరటాల సత్యనారాయణ
19వ మహాసభ	నల్గొండ	1997	బి.వి.రాఘవులు
20వ మహాసభ	అనంతపురం	2002	బి.వి. రాఘవులు

సిపిఐ(ఎం) ఆవిర్భావం తరువాత

ప్రజా ఉద్యమ చరిత్రలో ఉజ్వలఘట్టాలు

వి.వెంకటేశ్వర్లు

రాష్ట్రంలో కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన మహత్తర పోరాటాలకు సిపిఐ(ఎం) వారసురాలుగా నిలిచింది. నష్టదాయకమైన షరతులతో కూడిన ప్రపంచబ్యాంకు విధానాలకు వ్యతిరేకంగా సాగించే ప్రస్తుత పోరాటాలకు ముందు కాలంలో అది రాష్ట్రంలో నాలుగు మహత్తర పోరాటాలను నడిపింది. ఆ నాలుగు పోరాటాలూ మార్క్సిస్టు పార్టీ ఉద్యమ కీర్తికిరీటంలో నాలుగు మణి పూస లుగా బాసిల్లాయి. రివిజనిజంపై విజయం సాధించిన మార్క్సిస్టు పార్టీ మూడేళ్ళలోనే ఉగ్ర వాద విచ్ఛిన్నాన్ని ఎదుర్కొన్నది. 1969 తరువాత పార్టీని పునర్నిర్మించుకుంటూ వర్గ ఉద్యమాలవైపు దృష్టి సారించింది. అదే సమయంలో 1969లో జై తెలంగాణా, 1972లో జై ఆంధ్ర ఉద్యమాలు రాష్ట్రాన్ని వేర్పాటువాద కుంపటిపై నిలిపాయి. నాటి విశాలాంధ్రకు వారసురాలిగా సిపితిం. సమైక్య రాష్ట్ర పరిరక్షణకు నడుం కట్టింది. 1970లో హైదరాబాదులో, 1972లో విజయవాడలో 'సమైక్యతానాదం' చేస్తూ రెండు బ్రహ్మాండమైన ప్రదర్శనలను నిర్వహించింది. విచ్ఛిన్నకర ఉద్యమాలను ఆసరా చేసుకొని రాష్ట్రంలో బ్లాక్‌మార్కెటీర్లు చెలరేగారు. బియ్యం, ఎరువులను బ్లాక్ చేసి దారుణంగా ధరలు పెంచారు. అటు ధాన్యం అమ్మే రైతుకు ధరలేదు. ఇటు బియ్యం కొనే ప్రజలకు ధరల మంట నషాళానికెక్కింది. బ్లాక్ మార్కెటీర్లను అదుపు చేయాల్సిన ప్రభుత్వం వారితోనే చేతులు కలిపింది. ఈ పరిస్థితుల్లో అటు ప్రజా పంపిణీ వ్యవస్థ, ఇటు ప్రభుత్వ యంత్రాంగం బ్లాక్ మార్కెటీర్ల ముందు సాగిలపడిన వైనాన్ని బట్టబయలు చేస్తూ రూపాయికి కిలో బియ్యం అమ్మించే కార్యక్రమానికి 1973 ఆగస్టులో శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా కృష్ణా జిల్లా గన్నవరంలో బియ్యం లోడుతో వస్తున్న సమాచారం అందుకుని వందలాది మంది కార్యకర్తలు రోడ్డుపై మోహరించారు. లారీ రాగానే వ్యాపారినీ, డ్రైవరునూ దించి కుర్చీలపై కూర్చుండబెట్టారు. "అయ్యా! పనుల్లేని, పెరిగిన ధరలు అందుకోలేని కూలీలకు రూపాయికే కిలో బియ్యం అమ్ముతున్నాం. దాని కోసం మీరు అసలు ధరకు 25 బస్తాలను ఖరీదు కట్టి ఇవ్వండి" అని అడిగారు. వ్యాపారి ఈ విజ్ఞప్తులను చెవి కెక్కించుకోకపోగా పోలీసులతో ఎదురు దాడికి తలపడ్డాడు. కార్య కర్తలూ కర్రలతో ఎది రించి నిలిచారు. పరి స్థితిని గమనించిన పోలీసులు వ్యాపారిని ఒప్పించి 25 బస్తాలను ఇప్పించారు. రైతుల నుండీ, వ్యాపారుల నుండీ కొనుగోలు చేసిన బియ్యంతో ఒక్క గన్నవరంలోనే సి.పి.ఎం. 80 డిపోలను ప్రయివేటుగా నడిపింది. 41గా ఉన్న ప్రభుత్వ డిపోలకంటే ఇవి రెట్టింపు కావడంతో ఆనాటి కాంగ్రెస్‌కు సి.పి.ఎం. సమాంతర పాలన సాగిస్తుందా అన్న భావనను కలిగించింది. బ్లాక్‌లో నిల్వలను బద్దలుకొట్టి అమ్మించడం ఈ ఉద్యమంలో మరో ప్రధానాంశం. పశ్చిమ గోదావరి జిల్లా మార్టూరులో ఇలాంటి నిల్వలు 10 వేల బస్తాలను వెలికితీసింది. సి.పి.ఎం. చేపట్టిన ఈ ఉద్యమానికి ప్రజలు జేజేలు పలికితే రాష్ట్ర ప్రభుత్వం భూస్వాములకూ బ్లాక్ మార్కెటీర్లకూ అండగా నిలిచింది. ప్రజా ఉద్యమకారులపై ఎదురు దాడులకు దిగింది. ఈ దాడుల బండారాన్ని బట్టబయలు చేస్తూ 10 వేల మందితో హైదరాబాద్‌లో ప్రదర్శన జరిగింది. ఈ ఉద్యమం 13,500 ఎరువుల బస్తాలనూ, 62 పట్టణాలలో 2,150 క్వింటాళ్ళ బియ్యాన్నీ పంచిపెట్టింది. ప్రభుత్వ బండారాన్ని బయట పెట్టిన ఈ పోరాటం జాతీయలో స్థాయి గుర్తింపు పొందింది.

> **ప్రభుత్వ బండారాన్ని బయట పెట్టిన రూపాయికి కిలో బియ్యం పోరాటం జాతీయ స్థాయి గుర్తింపు పొందింది**

1975లో అత్యయిక పరిస్థితి దేశంమీద విరుచుకుపడింది. ఆనాటి ముఖ్యమంత్రి వెంగళరావు పాలనలో రాష్ట్రం ఎమర్జెన్సీ ఉక్కు పాదాల కింద నలిగిపోయింది. సి.పి.ఎం. ఆ కాలంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణ కోసం పోరాడింది. కేంద్రంలో జనతాపార్టీ అధికారానికొచ్చాక ఎమర్జెన్సీతో అలుముకున్న చీకట్లు రాష్ట్రంలోనూ చెదిరిపోయాయి. ప్రజాస్వామిక హక్కుల పునరుద్ధరణ జరగ్గానే 1979లో సి.పి.ఎం. రాష్ట్రంలో భూపోరాటానికి శ్రీకారం చుట్టింది. భూ సీలింగ్ చట్టాలను చట్టుబండలు చేసి భూస్వాములు తొక్కిపెట్టిన భూముల వెలికితీతపై తన పోరాటాన్ని ఎక్కుపెట్టింది. రాష్ట్రంలో 12 లక్షల 76 వేల ఎకరాలు మిగులు భూమిగా తేలితే ప్రభుత్వం మూడు లక్షల ఎకరాలనే పంచడమేమిటంటూ ప్రశ్నించింది. ఈ అంశాన్ని కోర్టుల పరిధికీడ్చేందుకు మార్చి 6,7 తేదీలలో మిగులు భూముల్లో జెండాలు పాతే కార్యక్రమానికి పిలుపు నిచ్చింది. ఈ పిలుపు నిరుపేదలను కదిలించింది. వాడవాడలా భూమిలేని వ్యవసాయ కార్మికులు వేల సంఖ్యలో కదిలారు. వీరిని అడ్డుకునేందుకు భూస్వాములు పోలీసులతో పాటు సొంత గూండాలనూ మోహరించారు. ఈ పరిస్థితి ప్రత్యే కించి నెల్లూరు జిల్లాలో మరింత ఉద్రిక్తంగా మారింది. అయినా పేదలు వెనుదిరగ లేదు. తుపాకీ తూటాలనూ, భూస్వామ్య గూండాలనూ ఎదిరించి నిలిచారు. యల్లా య పాలెం పోలీసు కాల్పుల్లో గాలంకి తిరుపాలు కన్ను మూశారు. వడ్లమూడి రమణమ్మ, తోటపల్లి నరసయ్యకు చేతులు పోయాయి. సోమరాజుపల్లిలో పోలీసులనెదిరించి పోరాడారు. మిగులు భూముల్లో జెండాలు పాతకుండా ఏ గ్రామంలోనూ వ్యవసాయ కార్మికులు వెనుదిరగలేదు. 13 జిల్లాల్లోని 275 కేంద్రాలలో 15,971 ఎకరాల మిగులు భూమిని గుర్తించి జెండాలు పాతారు. ఆ పోరాటంపై ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక "ప్రస్తుతం గాలి దారిద్ర్యంతో చితికిపోయిన రైతాంగం జీవించే మట్టిపాకలవైపు వీస్తున్నది" అని వ్యాఖ్యానించింది. ఇది మరో స్వాతంత్ర్య పోరాటాన్ని తలపిస్తున్నదని కూడా పేర్కొంది. ఈ పోరాటానంతరం కొన్ని చోట్ల ఆక్రమించిన భూమిని పేదలు సాగు చేసుకున్నారు.

> **"ప్రస్తుతం గాలి దారిద్ర్యంతో చితికిపోయిన రైతాంగం జీవించే మట్టిపాకలవైపు వీస్తున్నది" అని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ వ్యాఖ్యానించింది**

అనంతరం 1980 లో ప్రారంభమై 1981 వరకు జరిగిన అఖిలపక్ష ఉద్యమం రాష్ట్ర ఉద్యమ కీర్తికిరీటంలో మరో మణిపూసలా వెలుగొందింది. నాడు 'చందాల రెడ్డి'గా పేరుగాంచిన చెన్నారెడ్డి పాలన అవినీతి కంపుతో ముక్కుపుటాలదరేసింది. ముడుపులిచ్చినోళ్ళకు వరాలిస్తూ ప్రజల మూలుగుల్ని పీల్చింది. 1980 ఏప్రిల్‌లో అసెంబ్లీ జరగనుండగా అమ్మకం పన్ను పెంచుతూ ఆర్డినెన్సు జారీ చేసింది. పేదల స్వాధీనమైన భూముల నుండి వారిని తరిమికొట్టేందుకూ, పేదల పాకలున్న ప్రాంతాలను స్వాధీనం చేసుకునేందుకూ అవకాశం కల్పిస్తూ ఆర్డినెన్సును జారీ చేశారు. రైతులకు పెట్టుబడులు పెరిగాయి.

1980 విజయవాడలో జరిగిన అఖిలపక్ష సభనుద్దేశించి ప్రసంగిస్తున్న సుందరయ్య, గౌతులచ్చన్న, గిరిప్రసాద్, రఘునాథరెడ్డి

పంటలకు ధరల్లేవు. దీనితో దివాళా ఎత్తినా రైతాంగాన్ని పట్టించుకోలేదు. పెరిగిన ధరలతో ప్రజాజీవనం దుర్భరంగా మారింది. ఈ పరిస్థితుల్లో అఖిలపక్ష ఉద్యమానికి రూపకల్పన జరిగింది. ఇందులో సి.పి.ఎం. కీలకపాత్ర వహించింది. సి.పి.ఐ., జనతాపార్టీ, రిపబ్లికన్, మజ్లిస్, కాంగ్రెస్(ఎస్), బి.జె.పి. ఇందులో భాగస్వాములయ్యాయి. దీనికి రూపకల్పన చేయడంలో భాగంగా 1980 సెప్టెంబరు 16న విజయవాడ 'మహా' సభకు పిలుపునిచ్చారు. ఈ పిలుపుకు రాష్ట్రంలోని మారుమూల గ్రామాలు కూడా స్పందించాయి. మూడు లక్షల మంది కృష్ణా తీరంలో కదం తొక్కారు. ఆ సభ ఇచ్చిన బంద్ పిలుపుకు స్పందించి సెప్టెంబరు 24న రాష్ట్రం స్థంభించింది. లాఠీఛార్జీలూ అరెస్టులతో విరుచుకుపడినా బంద్‌ను నిలువరించడం ప్రభుత్వం వల్లగాని పని అయ్యింది. ఈ నేపథ్యంలోనే చెన్నారెడ్డి ప్రభుత్వంపై అవిశ్వాస తీర్మానానికి పుచ్చలపల్లి సుందరయ్య నోటీసు ఇచ్చారు. పరిస్థితి తీవ్రతను గమనించిన కాంగ్రెసు అధిష్టానం ముఖ్యమంత్రిని మార్చి అంజయ్యను తెరపై నిలిపింది. సమస్యలతో రగులుతున్న ప్రజలకు ఈ మార్పు ఉపశమనం కలిగించలేదు. డిసెంబరు 10న రాష్ట్ర వ్యాపిత ధర్నాలకు ఇచ్చిన పిలుపులో 230 కేంద్రాలలో ఐదు లక్షల మంది పాల్గొన్నారు. ప్రజాభీష్టం మేరకు పోరాటోధృతికి సన్నాహాలు చేస్తున్న సమయంలో అంజయ్య ప్రభుత్వం చర్చలకు దిగి వచ్చింది. పంటల ధరలు, పన్నుల తగ్గింపు వంటి అనేకాంశాలపై రూ.90 కోట్ల విలువైన రాయితీలు ప్రకటించింది. 1981 జనవరి 2న ఈ పోరాటం ముగిసింది. ఇదే క్రమంలో వ్యవసాయానికి శ్లాబురేటున విద్యుత్ సరఫరా కోసం అఖిలపక్ష రైతాంగ ఉద్యమమూ ఉవ్వెత్తున సాగింది.

ఈ ఉద్యమమే రాష్ట్రంలో ఆనాటి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడే భూమికను సిద్ధం చేసింది. ఆ దశలో 1983లో తెలుగుదేశం పార్టీ ఏర్పడింది. కమ్యూనిస్టులు కూడగట్టిన కాంగ్రెస్ వ్యతిరేకతను అది ఎగరేసుకుపోయింది. ఈ ఎన్నికల్లో సి.పి.ఎం., సి.పి.ఐ., జనతాపార్టీ కలిసి పోటీ చేసినా ఫలితం తెలుగుదేశం పార్టీ దిశకు మళ్ళింది. ఆ పార్టీ గెలిచింది. అయితే 1984 ఆగస్టులో ఎన్టీఆర్ బైపాస్ సర్జరీ కోసం అమెరికా వెళ్ళినప్పుడు ఎన్టీఆర్ మంత్రివర్గంలోనున్న నాదెండ్ల భాస్కరరావు కాంగ్రెసుతో చేతులు కలిపి ఫిరాయింపులకు పాల్పడ్డాడు. 200 మంది టి.డి.పి. ఎం.ఎల్.ఏ.లనుండి యాభై మందిని ఫిరాయింప చేసుకొని కాంగ్రెస్ అండతో ప్రభుత్వాన్నేర్పాటు చేశారు. దీనిని ప్రతిఘటిస్తూ నిలిచిన ప్రతిపక్షనేతలతోపాటు అప్పటికీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేయని ఎన్టీఆర్‌నూ అరెస్టు చేయించారు. ఈ చర్యపై రాష్ట్ర ప్రజానీకం కన్నెర్రచేసింది. వీధులకెక్కి ఇందుకు వ్యతిరేకంగా కదం తొక్కింది. అప్పటికే దేశంలో సి.పి.ఎం. నాయకత్వంలో జరుగుతున్న నిరంకుశత్వ వ్యతిరేక పోరాటం ఈ పరిణామంతో ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజుకుంది. తమ తీర్పును కేంద్రం దొంగదెబ్బతీసినందుకు రాష్ట్ర ప్రజలు ఆగ్రహోదగ్రులయ్యారు. ఈ పరిణామానికి ఇందిరాగాంధీ నివ్వెరపోయారు. అప్పటి పొలిట్‌బ్యూరో సభ్యులు మాకినేని బసవపున్నయ్య, ఎం.ఎల్.సి.గా ఉన్న మోటూరు హనుమంతరావు లాంటి నేతలు ఈ ఉద్యమంలో తుదివరకు చురుకైన పాత్ర నిర్వహించారు. ఆగస్టు 17న జరిగిన రాష్ట్ర బంద్ కేంద్రానికి ఓ హెచ్చరిక అయ్యింది. ఫిరాయింపుల వార్త తెలిసి ప్రజలు వీధుల్లోకి రావడంతో పోలీసులు కాల్పులు జరిపి ఇరువురిని బలిగొన్నారు. బంద్ రోజున మరో నలుగురినీ, తదుపరి అనంతపురం జిల్లాలో 10 మందినీ బలిగొన్నారు. ఈ పోరాటానికి సంఘీంభావంగా వామపక్షాల నేతృత్వంలో కేరళ, బెంగాల్ బంద్‌లు కూడా జరిగాయి. ఫలితంగా పార్లమెంటు స్తంభించింది. మూడు బంద్‌లు, సత్యాగ్రహాలు, పికెటింగ్‌లు, రైలు రోకోలతో రాష్ట్రం హోరెత్తింది. ఇక గత్యంతరం లేని స్థితిలో ఫిరాయింపుదారులకు పట్టంగట్టిన అప్పటి గవర్నర్ రాంలాల్ రాజీనామాచేసి పలాయనం చిత్తగించారు. కేంద్రం వెనకడుగు వేసి ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని పునరుద్ధరిం చింది. బర్తరఫ్ చేసిన ఒక ముఖ్యమంత్రిని తిరిగి అధికారంలో నిలపడం భారతదేశ చరిత్రలోనే ఇది తొలి అధ్యాయం. ప్రజల అండ ఉంటే కొమ్ములు తిరిగిన నిరంకుశ పాలకులనైనా మెడలు వంచ వచ్చునని ఈ పోరాటం ప్రపంచానికే చాటి చెప్పింది.

మహోజ్వలం రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమం

(24వ పేజీ తరువాయి)

సమస్యలు, ముఖ్యంగా నూతన ఆర్థిక విధానాలవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలపై ఆందోళనలు నిర్వహించింది. దళితులపై పీడన, అణచివేతలను రూపుమాపేందుకు కులవివక్ష వ్యతిరేక పోరాటాన్ని రాష్ట్ర వ్యాపితంగా నిర్వహిస్తోంది. వృత్తిదారుల సంఘాలు పెట్టింది. అడుగంటి పోతున్న చేతివృత్తులతో జీవనం దుర్భరంగా మారిన వృత్తిదారుల సమస్యలపై పోరాటం చేస్తోంది.

ఈ కృషి అంతా ఒక ఎత్తు, ప్రపంచబ్యాంకు ఆదేశాలకు తలవొగ్గి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు అనుసరిస్తున్న సరళీకరణ, ప్రయివేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పార్టీ స్వతంత్రంగానూ ఇతర వామపక్షాలతో కలిసి నిర్వహిస్తున్న ఉద్యమం మరోఎత్తు. ఈ విధానాలకు వ్యతిరేకంగా అన్ని సెక్షన్ల ప్రజలను పార్టీ చురుకుగా సమీకరిస్తోంది. ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపితంగా జరిగిన పోరాటంలో మార్క్సిస్టు పార్టీ ముందున్నది. ఈ పోరాటంలో పార్టీ తీవ్ర పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొన్నది. లాఠీ ఛార్జీలు, పోలీసు కాల్పుల్లో వందలాది మంది కార్యకర్తలు గాయపడ్డారు. వేల సంఖ్యలో అరెస్టయ్యారు. జలియన్‌వాలాబాగ్‌ను తలపించే బషీర్బాగ్ కాల్పుల్లో పార్టీకి చెందిన ఇద్దరు యువకిశోరాలు, ఒక కాంగ్రెస్ కార్యకర్త నేలకొరిగారు. గిరిజన సమస్యలు, దళితుల సమస్యలు, అసంఘటిత రంగంలో పనిచేసే మహిళా శ్రామిక సమస్యలు, వృత్తిదారుల సమస్యలను పార్టీ చేపట్టింది. రాష్ట్రంలో ఈ రోజు ప్రజాందోళనలు చేస్తున్న పార్టీ ఏదంటే మార్క్సిస్టు పార్టీ అని ప్రజలు వెంటనే చెబుతారు. దాని ప్రతిష్ట నేడు ఆ స్థాయికి ఎదిగింది. ప్రస్తుతం నీటి ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర వ్యాపిత ఆందోళనకు శ్రీకారం చుట్టింది. స్వతంత్రంగా ఉద్యమాలు నిర్వహిస్తూనే ఇతర వామపక్షాలతో కలిసి పనిచేయడానికి మార్క్సిస్టు పార్టీ చూపిన చొరవ చివరికి రాష్ట్రంలో వామపక్ష పార్టీలు ఒకే వేదిక మీదకు రావడానికి తోడ్పడింది. వాటిలో సిపిఎం, సిపిఐతో బాటు వ్యక్తిగత హింసావాదాన్ని విడనాడిన నక్సలైట్ గ్రూపులు కూడా ఉన్నాయి.

ప్రజా ఉద్యమాల వల్ల రాష్ట్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ప్రతిష్ట పెరిగినప్పటికీ ఎన్నికలొచ్చేసరికి వాటిని ఓట్ల రూపంలోకి మార్చుకోలేని బలహీనత దాన్ని వెంటాడుతోంది. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో దానికి 2 స్థానాలు మాత్రమే లభించాయి. ఈ బలహీనతను అధిగమించి రాష్ట్రంలో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదిగేందుకు పార్టీ కృషి ముమ్మరం చేసింది. గతంలో లేని విధంగా నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు పార్టీ విస్తరించింది. సమస్యలపై వెంటనే కదిలి పనిచేసే ప్రజాసంఘాలు రాష్ట్రవ్యాపితంగా సభ్యత్వం కలిగిఉన్నాయి. ఈ మిలిటెంట్ పోరాట ఒరవడిని ఇలాగే కొనసాగిస్తే త్వరలోనే మార్క్సిస్టు పార్టీ రాష్ట్రంలో బలమైన ప్రత్యామ్నాయంగా ఎదుగుతుందనడంలో సందేహం లేదు.

విశేషంగా ఆకర్షించిన నాటి విజయవాడ మహాసభలు

వాసిరెడ్డి సత్యనారాయణ

రెండు దశాబ్దాల తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో మరోమారు భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ మహాసభ జరుగుతోంది. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో యిప్పుడు జరుగుతుండగా, సరిగ్గా ఇరవై సంవత్సరాల క్రితం 1981లో విజయవాడలో జరిగింది. అఖిల భారత మహాసభలకు ఆతిధ్య మివ్వడం ఆంధ్రప్రదేశ్‌కు కొత్తకాదు. 1961లోనే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభ విజయవాడలో జరిగింది. అంతకు పూర్వం 1944లోనే అఖిల భారత కిసాన్ మహాసభ విజయవాడలో జరిగింది. ఆనాటి జనసమీకరణ, మహాసభ ఏర్పాట్లను గూర్చి యిప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటూనే వుంటారు. ఆ మహాసభ సందర్భంలో జరిగిన జనసమీకరణ అపూర్వం. గ్రామాలకు గ్రామాలే తరలివచ్చాయి. ఎడ్లబళ్ళు కట్టుకుని వచ్చినవాళ్ళూ, కాలినడకన వచ్చినవాళ్ళూ ఇసుకవేస్తే రాలనంత జనసందోహం. ఆనాటి రైతు మహాసభ అంత జయప్రదంగా జరుగుతుందన్న భయంతో, దాన్ని ఎలాగయినా భగ్నం చేయాలని శతృవులు కుతంత్రాలు పన్నినా ఫలించలేదు. విజయవాడ (ఆనాడు బెజవాడ)లో కలరా ప్రబలిందని తప్పుడు వార్తను ప్రచారంలో పెట్టారు. ఆ రోజులలో విలేకరిగా పనిచేసిన వారొకరు యిటీవలనే ఆ విషయాన్ని వెల్లడించారు. కొందరు పెద్దల ప్రోద్భలంతో ఆనాడు బెజవాడలో గల నలుగురు విలేకరలూ మద్రాసు నుంచి వెలువడే తమ పత్రికలకు అలాంటివార్త పంపినట్లు ఆయన చెప్పారు. సభ జరగటానికి ముందు ఖండనకు వ్యవధి కూడా లేకుండా వుండేట్లుగా బహిరంగ సభకు ముందురోజునే పత్రికలో ఆ వార్త ప్రచురితమయ్యేట్లు చేశారు. అయితే ఆ రోజుల్లో పత్రికల సర్క్యులేషన్ తక్కువ. పత్రికలు చదివేవారు తక్కువ. రైతుసంఘానికి వెన్నుదన్నుగా నిలిచే కమ్యూనిస్టు కార్యకర్తల ప్రచారంతో పోల్చితే ఆ పత్రికా వార్తల ప్రభావం నామమాత్రం. అందువల్ల వారి కుతంత్రం పనిచేయలేదనే విషయాన్ని ఆయనే చెప్పారు.

ఆనాటి జనసమీకరణ, మహాసభ ఏర్పాట్లను గురించి ఇప్పటికీ కథలు కథలుగా చెప్పుకుంటూనే వుంటారు

అదే సంవత్సరం అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ మహాసభ గుంటూరులో జరిగింది. పట్టణానికి వెలుపల కొరిటెపాడు వద్ద పొలాలలో విశాలమైన పందిళ్ళలో ఆ సభ జరుపుకోవటానికీ, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రతినిధులు బస చేయటానికీ చేసిన ఏర్పాట్లు అందరి మన్ననలందుకున్నాయి.

ఈ విధంగా కమ్యూనిస్టు పార్టీకి, ప్రజాసంఘాలకు సంబంధించిన అఖిల భారత మహాసభలకు ఆతిధ్యమివ్వడంలో దేశానికి స్వాతంత్ర్య రాకముందునుంచీ కూడా ఆంధ్రప్రదేశ్ ముందుంటూనే వచ్చింది. ఆ తర్వాత కాలంలో 1962చివరిలో అఖిల భారత యువజన ఫెడరేషన్ మహాసభ హైదరాబాదులో జరిగింది. 1986 చివరలో యస్.యఫ్.ఐ. అఖిల భారత మహాసభ విజయవాడలో జరిగింది. ఇటీవలనే అఖిల భారత కిసాన్ మహాసభ ఖమ్మంలోనూ, సి.ఐ.టి.యు. అఖిలభారత మహాసభ హైదరాబాద్‌లోనూ, భారత ప్రజాతంత్ర మహిళా సంఘం అఖిల భారత మహాసభ విశాఖపట్నంలోనూ జరిగాయి.

కమ్యూనిస్టు పార్టీ మహాసభల విషయానికొస్తే 1961లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభ విజయవాడలో జరిగిన తర్వాత ఇరవయ్యేళ్ళకు 1981లో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ మహాసభ విజయవాడలో జరిగింది. 1961లో ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ జాతీయ మహాసభను ఈనాడు ఇందిరా గాంధీ మునిసిపల్ స్టేడియం వున్నచోటన భారీగా పందిళ్ళు నిర్మాణంచేసి అన్ని ఏర్పాట్లు అక్కడే చేశారు. ఆ పందిళ్ళలోనే ప్రతినిధులు బస చేయటానికీ, సమావేశాలు జరుపుకోవటానికీ, వంట చేయాటనికీ, భోజనాలు చేయటానికీ ఏర్పాట్లు జరిగాయి. దానికి ఎదురుగానే రోడ్డుకు దక్షిణంవైపున పోలీసు పెరేడ్ గ్రౌండ్‌వున్న ప్రదేశంలో పందిళ్ళువేసి ఎగ్జిబిషన్ నిర్వహించడం జరిగింది.

1981లో విజయవాడలో జరిగిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జాతీయ మహాసభ మరింత ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. కామ్రేడ్ సుందరయ్య అధ్యక్షులుగాను, కామ్రేడ్ మోటూరు హనుమంతరావు కార్యదర్శిగా ఏర్పడిన ఆహ్వాన సంఘం ఆధ్వర్యాన మహాసభ ఏర్పాట్లు జరిగాయి. ప్రజాపోరాట యోధులు, రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు మంత్రులూ ఆ మహాసభలో ప్రతినిధులుగా పాల్గొన్నారు.

మహాసభ ఏర్పాట్లు, ప్రజా ప్రదర్శన, బహిరంగ సభ మొత్తంగా ఆంధ్రప్రదేశ్‌లోనే ప్రజా ఉద్యమాలకు పెద్దఊపు నిచ్చాయి. రైతాంగ సమస్యలపై రాష్ట్రంలో సాగిన అఖిలపక్ష ఉద్యమం ద్వారా పెంపొందిన చైతన్యం మరింత పదునెక్కటానికి ఈ మహాసభ సందర్భంగా జరిగిన జనసమీకరణ దోహదపడింది.

కృష్ణానదీ గర్భంలో ఇసుకతిన్నెలపైన బహిరంగ సభ జరిగింది. రాష్ట్రం నలుమూలల నుంచీ, ప్రధానంగా విజయవాడకు బాగా అందుబాటులోవున్న జిల్లాల నుండి అశేష సంఖ్యలో వచ్చిన జనసందోహం విజయవాడ వీధులలో పరవళ్ళు తొక్కారు. విజయవాడ నగరం అరుణార్ణవంగా గోచరించింది. ముందురోజు రాత్రినుంచే విజయవాడకు చేరే ప్రతి రైలూ, ప్రతి బస్సూ ప్రదర్శకులను తీసుకొచ్చాయి. అనేక గ్రామాలవారు ప్రత్యేకంగా లారీలు ట్రాక్టర్లమీద బయలుదేరి వచ్చారు. ఆ విధంగా వచ్చిన వాహనాల సంఖ్య వెయ్యికిపైగా వున్నట్లు అప్పట్లో అంచనా వేశారు. కృష్ణా బ్యారేజి నుంచి - కృష్ణలంక కాలువ గట్టుమీద, రామవరప్పాడు రింగురోడ్డు నుంచి బెంజిసర్కిల్ దాకా రోడ్డు ప్రక్కన, కేదారేశరపేటలో రోడ్డుప్రక్కనా ఆయా వాహనాలను నిలువుజేసి ప్రజలు కాలినడకనే పురవీధులలో సాగిపోయారు. ఆయా జిల్లాలవారు తమతమ బ్యానర్లతో ప్రదర్శనలో పాల్గొన్నారు. సుదూర ప్రాంతాల, గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన రైతులు, కూలీలు, యువజనులు తమవెంట ఆహారపు మూటలు తెచ్చుకుని కృష్ణానదీతీరంలో కూర్చుని తిన్నారు. గిరిజనులు తమ సాంప్రదాయ దుస్తులు ధరించి నడిచారు. తమ తమ జానపద కళాప్రదర్శనలతో వూరేగింపుగా సాగిపోయారు. డప్పులు, కోలాటాలు, విచిత్రవేషాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విజయవాడవద్ద కృష్ణానదీ గర్భంలో ఇసుకతిన్నెలపైన బహిరంగ సభ జరపటం అంతకుముందెన్నడూ జరగలేదు. వేసవికాలం కృష్ణలోనీరు బహుతక్కువగా వున్న సమయం. సభ జరుపుకోవటానికి కావలసినంత జాగా వుంది. అయితే ఆ ఇసుకలోనే వేదిక నిర్మించటం, సభకు హాజరయినవారు దాహం వేసినప్పుడు త్రాగటానికి నీటి కొరత లేకుండా ఏర్పాట్లు చేయటం, వేదికపైనా, సభా ప్రాంగణం అంతటా విద్యుత్ దీపకాంతులతో పట్టపగలులా తయారుచేయటం క్రమపద్ధతి ప్రకారం జరిగాయి. ఆ బహిరంగసభలో ఐదు లక్షల మంది పాల్గొన్నట్లు అత్యధిక సర్క్యులేషన్‌గల తెలుగు దినపత్రిక అంచనావేసింది. సంఖ్య వేయటం ఇష్టంలేనివారు గొప్ప బహిరంగ సభ అని రాశారు.

ఆ బహిరంగ సభలో ఐదు లక్షలమంది పాల్గొన్నట్లు ఓ పత్రిక అంచనావేసింది. సంఖ్య వేయటం ఇష్టంలేనివారు గొప్ప బహిరంగసభ అని రాశారు.

ఇన్ని లక్షల మంది జనం తరలి వచ్చినప్పటికీ ఎలాంటి తొక్కిసలాట లేకపోవడం, ప్రజాప్రదర్శన క్రమశిక్షణతో సాగిపోవటం చూపరులను ఆకట్టుకున్నాయి. ఇంతటి క్రమపద్ధతి, క్రమశిక్షణ కమ్యూనిస్టులకే సాధ్యం అన్న వ్యాఖ్య ఆనాడు సర్వత్రా వినిపించింది. ఆ దినం విజయవాడ నగరంలో ఏ వీధి



కృష్ణానది గర్భంలో జన ప్రవాహం : విజయవాడ మహాసభ సందర్భంగా బహిరంగ సభ దృశ్యం

చూచినా, సభకు వచ్చిన జనమే కనిపించారు. చేతుల్లో ఎర్రజెండాలు, అనేకమంది ఎర్రచొక్కాలు, ఎర్రచీరలు ధరించి వచ్చిన వారే వున్నారు. తమ వెంట తెచ్చుకున్న జొన్న రొట్టెలు తింటూ కూర్చున్న దృశ్యాలూ, పులిహోర వంటివి తింటున్న దృశ్యాలూ, నగరమంతటా కనిపించాయి. కమ్యూనిస్టు(మార్క్సిస్టు) అభిమానులే కాకుండా ఇతర ప్రజలు కూడా ఆ మహాసభకుగాను నగరానికి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా ఆదరించారు. ఎక్కడికక్కడ మంచినీటి వసతి కల్పించారు.

ప్రతినిధుల సభ తుమ్మలపల్లివారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగింది. ప్రతినిధులకు భోజన, ఫలహారాల ఏర్పాట్లన్నీ ఆ సభా ప్రాంగణంలోనే ఏర్పాటుచేశారు. అప్పటికి కొద్దిరోజుల ముందు మరణించిన పొలిట్‌బ్యూరో సభ్యుడు వి.బాలసుబ్రహ్మణ్యంనగర్‌గా నామకరణం చేశారు. ప్రముఖ పార్లమెంటేరియన్ జ్యోతిర్మయి బాసు అంతకు కొలదిరోజులముందే ఆకస్మికంగా మృతిచెందటంతో ప్రతినిధుల సభా ప్రాంగణంలోకి ప్రవేశించే మార్గానికి ఆయన పేరు పెట్టటం జరిగింది. ప్రతినిధులు బసచేయటానికి నగరంలో వేరువేరు చోట్ల ఏర్పాటు చేయటం జరిగింది. ప్రభుత్వ అతిథిగృహాలలోనూ, ఇతరత్రాను ఆ ఏర్పాట్లుజరిగాయి. కేంద్ర కమిటీ సభ్యులకు నగరంలోని ఒక హోటల్‌లోని గదులను కేటాయించారు.

మహాసభలో పాల్గొనటానికి వచ్చిన మేజర్ జయపాల్‌సింగ్ ముందురోజు, ప్రతినిధుల సభ జరిగే హాలును, ఏర్పాట్లను పరిశీలించటానికి ఇతర నాయకులతో కలిసి తుమ్మలపల్లి కళాక్షేత్రానికి వచ్చి వెళ్ళారు కూడా. ఆ మరునాటి ఉదయమే ఆయన గుండెపోటుతో మృతిచెందారు. మహాసభలో పాల్గొనటానికి దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన నాయకులతోపాటు స్థానికులూ ఆ కామ్రేడ్‌కు కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన భౌతిక కాయానికి దహన సంస్కారాలు విజయవాడలోనే జరిగాయి. ఆయన తెలంగాణా పోరాటంలో స్వయంగా పాల్గొన్నారు. పోరాట యోధులకు సైనిక శిక్షణ గరిపారు. అందువల్ల ఆయనకు ఆంధ్ర కామ్రేడ్స్‌తో ప్రత్యేక అనుబంధం వుంది. ఆంధ్రలోనే ఆయన తుదిశ్వాస విడిచారు.

అప్పుడు పార్టీ కార్యదర్శిగా వున్న ఇఎం.ఎస్. నంబూద్రిపాద్, పొలిట్ బ్యూరో సభ్యులు మాకినేని బసవ పున్నయ్య ఇరువురూ కూడా కాట్రగడ్డ శ్రీనివాసరావు నివాసంలో వుంటూ సభా కార్యక్రమ నిర్వహణకు అవసరమయిన సన్నాహాలు సాగించారు. మహాసభ జరిగినన్ని రోజులూ ప్రతిరోజూ మధ్యాహ్నం కాట్రగడ్డ శ్రీనివాసరావు నివాసంలోనే పత్రికా విలేకరుల సమావేశం జరిపి, సభలో ఆమోదించబడిన తీర్మానాలను వివరించటం, చర్చల సారాంశాన్ని గూర్చి తెలియజేయటం, విలేకరులడిగిన ప్రశ్నలకు సమాధానాలివ్వటం జరుగుతుండేది. పాత్రికేయులకు తేనీరు, అల్పాహారం అందించే ఏర్పాట్లను కాట్రగడ్డ శ్రీనివాసరావు స్వయంగా పర్యవేక్షించేవారు. బి.టి.రణదివే వంటి నాయకులకు తమనివాసంలో వసతి కల్పించి ఆతిథ్యమివ్వటానికి పురప్రముఖులు సంతోషంగా ముందుకొచ్చారు. పి.డబ్ల్యు.డి. మైదానంలో సాంస్కృతిక ప్రదర్శనలు జరిగేవి. ప్రతినిధులు నాయకులు కూడా వాటిని ఆసక్తిగా తిలకించారు.

ప్రతినిధుల సభలో జరిగే హాలులోకి వెళ్తున్నప్పుడు, హాలు నుంచి బయటకువస్తున్నప్పుడు నాయకులను చూడటం కోసం తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద రోడ్డుమీద జనం పెద్దసంఖ్యలో చేరటం మహాసభ జరిగినన్నాళ్ళూ కొనసాగింది. చివరిరోజునయితే ఆ రోడ్డంతా కిటకిట లాడిపోయింది.

ప్రతినిధులకు భోజన, ఫలహారాలు సమకూర్చి ఆతిథ్యమిచ్చేపని జయప్రదంగా సాగటానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలవారు, ప్రత్యేకించి విజయవాడకు అందుబాటులో వున్నవారు వస్తురూపకంగా సహాయం అందించి తోడ్పడ్డారు. అవసరమయిన బియ్యం, కాయగూరలు, పాలు, పెరుగు మొదలయినవి అందించటమేగాక, ఆంధ్ర వంటకాలు రుచి చూపించడం కోసం పిండివంటలు ఊరగాయపచ్చళ్ళు పంపించారు. మహాసభ కార్యకలాపాలన్నీ సక్రమంగా నిర్వహించటంలో వాలంటీర్లు రేయింబవళ్ళు కృషిచేశారు. అప్పట్లో ఎస్.ఎఫ్.ఐ. రాష్ట్ర అధ్యక్షులుగా వున్న బి.వి.రాఘవులు వాలంటీర్ల బృందానికి నాయకత్వం వహించి, కేంద్ర కమిటీ సభ్యులు బసచేసిన హోటలువద్ద భద్రత కల్పించే బాధ్యతను నిర్వర్తించారు. ఆ మహాసభకు వచ్చిన ప్రముఖ వ్యక్తులను ఇంటర్వ్యూ చేయటం కోసం పత్రికలవారు తహతహలాడారు. పార్టీ నాయకులలో ముఖ్యులయిన వారినే గాక, ప్రతినిధులుగా వచ్చిన వారిలో విశిష్టవ్యక్తిత్వం, చరిత్ర కలిగినవారిని ఇంటర్వ్యూ చేయాలని పాత్రికేయులు సహజంగానే కోరుకున్నారు. కెప్టెన్ లక్ష్మి సెహగల్, సాధన్ గుప్తా వంటవారి ఇంటర్వ్యూలు పత్రికలలో ప్రచురితమయినాయి.

మహాసభ సందర్భంగా జరిగిన జనసమీకరణ, ప్రజాప్రదర్శన జరిగినతీరు, క్రమశిక్షణ, ఏర్పాట్లలో ప్రత్యేకత, ప్రజలనుంచి స్పందన తదితర అంశాలను వర్ణించుతూ, ప్రశంసాపూర్వక వ్యాఖ్యలతో కూడిన కథనాలు పత్రికలలో ప్రచురితమయినాయి. ఆ విషయంలో ఆయా పత్రికలుపోటీపడినాయా అన్నట్లుగా వ్యవహరించాయి. అయితే అలాంటి కథనాలన్నీ విజయవాడలో వుండగా తాము చదివిన పత్రికలలో చూచినవారు, ఆ తర్వాత స్వస్థలాలకువెళ్ళాక అవే పత్రికలు తమ ప్రాంతాలకు ఆ వివరాలన్నింటిని చేరనివ్వలేదనే విషయం అర్థమయింది. ఈ వర్ణనలు, సవివరమైన వార్తా కథనాలూ చాలా వరకు స్థానిక ఎడిషన్లకే పరిమితం అయినాయి.

నాలుగు మూలస్తంభాలు



ఇరవయ్యేళ్ల తర్వాత ఆంధ్ర ప్రదేశ్‌లో సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభలు జరుగుతున్న సందర్భంలో కమ్యూనిస్టులందరి మదిలో మెదిలే అమర వీరులు, అగ్రనేతలు ఎందరో. వారిలో అతి ముఖ్యులు, ఆదర్శప్రాయులు ఉద్యమానికి నాలుగు స్తంభాలనదగిన దిగ్గజాలు కామ్రేడ్స్ పుచ్చలపల్లి సుందరయ్య, మాకినేని బసవ పున్నయ్య, మోటూరు హనుమంతరావు, నండూరి ప్రసాదరావులు. తమ విప్లవ కార్యాచరణతో విశిష్ట వ్యక్తిత్వాలతో ఉద్యమాభివృద్ధికి ఎనలేని సేవ చేసిన ఆ మహా వ్యక్తులను సంస్మరించుకుని వారి ఆశయ సాధనకు అంకితం కావడం ఈ తరుణంలో అవశ్య కర్తవ్యం. అందుకే ఆ నలుగురి విలక్షణ వ్యక్తిత్వాల అవలోకనం

- తెలకపల్లి రవి





తెలుగు తల్లి ముద్దు బిడ్డ సుందరయ్యారా...

నిష్కల్మష వ్యక్తిత్వం, నిరాడంబర జీవితం, నిస్వార్ధతకు నిలువెత్తు రూపం, నిబద్ధతకు నిండైన నిదర్శనం, పేరు వింటేనే చేతులెత్తి నమస్కరించదగినంత ఆదర్శప్రాయమైన నడవడి- చట్ట సభలలో సమరాంగణంలో సమానంగా రాణించిన ప్రతిభా సంపత్తి, శ్రామిక జన విముక్తి పట్ల ప్రజా శ్రేయస్సు పట్ల మొక్కవోని అంకిత భావం- ఇవన్నీ కలిస్తే కామ్రేడ్ సుందరయ్య! తెలుగు తల్లి ముద్దు బిడ్డ సుందరయ్యారా, సమతా మమతల రూపం చల్లనయ్యారా అని జన బాహుళ్యం పాడుకున్న మూర్తి . ఒక్క ముక్కలో చెప్పాలంటే కదిలే కమ్యూనిజం ఆయన. ఆకారం దాల్చిన ఆశయం పుచ్చలపల్లి సుందరయ్య. కమ్యూనిస్టులు కాని వారు కూడా కామ్రేడ్ సుందరయ్య అని తప్ప పిలవలేని దీక్షాదక్షుడు.

1913 మే 1వ తేదీన నెల్లూరు జిల్లా అలగానిపాడులో భూస్వామ్య కుటుంబంలో పుట్టినా పాలేర్లను, అట్టడుగు కులాల వారిని ఆదరించడమే కాక వారి కోసం చౌక ధరల దుకాణం తెరిచి ఆదుకున్నారు. 17 ఏళ్ల వయసులో ఇంటర్మీడియట్ కోర్సు మధ్యలో వదలిపెట్టి 1930లో కాంగ్రెస్ పార్టీ పిలుపుపై సహాయ నిరాకరణ ఉద్యమంలో ప్రవేశించారు. ఆయనను అరెస్టు చేసి బోస్టరల్ స్కూలుకు పంపితే అక్కడ సోషలిస్టు భావాలు వంటపట్టించుకున్నారు. తిరిగి వచ్చి దేశంలోనే తొలి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారు. అమీర్ హైదర్ ఖాన్ ద్వారా కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చి దక్షిణ భారత దేశంలో దాన్ని నిర్మించేందుకు విస్తరించేందుకు బాధ్యతలు స్వీకరించారు. చైతన్య వంతులైన యువజనులు ఎక్కడెక్కడ వున్నా కలుసుకుని కమ్యూనిస్టులుగా తీర్చిదిద్దారు. ఉదాహరణకు కేరళ ప్రజలు ఎంతో గౌరవించే ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్‌ను

ఆయన కమ్యూనిస్టు ఉద్యమం వైపు తెచ్చారు. అలాగే ఎకెగోపాలన్, కృష్ణపిళ్లైవంటివారిని కూడా. సిపిఐ నాయకుడు చండ్ర రాజేశ్వరరావు ఒక సందర్భంలో మాట్లాడుతూ సుందరయ్య తామందరికీ ఆద్యుడు అని నివాళులర్పించారు. ఆ విధంగా ఆయన నాయకులకే ఆద్యుడైనప్పటికి అత్యంత నిరాడంబరంగా సామాన్యులలో సామాన్యుడుగా కలసి పోయి పనిచేయడం ఆయన ఔన్నత్యానికి గీటురాయి.

బ్రిటిష్ ప్రభుత్వ నిషేధం మధ్యనే దాన్ని విస్తరించేందుకు కృషి చేశారు. దేశంలోని వివిధ కమ్యూనిస్టు గ్రూపులు ఏకమై 1936లో తొలి కేంద్ర కమిటీ ఏర్పడినప్పుడు సుందరయ్య అందులో సభ్యులయ్యారు. 1948-52 మధ్య జరిగిన వీర తెలంగాణా రైతాంగ సాయుధ పోరాటానికి ప్రత్యక్షంగా నాయకత్వం వహించిన వారిలో ఆయన ముఖ్యులు. తర్వాతి కాలంలో ఆ పోరాటంపై అద్భుతమైన గ్రంథం రాశారు. పోరాటానుభవం త్యాగశీలత ఇవన్నీ కలసి ఆయనను జన ప్రియుడుగా చేశాయి. 1952 తొలి జనరల్ ఎన్నికల తర్వాత రాజ్యసభకు ఎన్నికై పార్లమెంటరీ పార్టీ నాయకుడుగా పని చేశారు. సభలో అన్ని విషయాలపై కూలంకషంగా మాట్లాడేవారు. ప్రధాని నెహ్రూ, ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్ ప్రభృతులందరి గౌరవం చూరగొన్నారు. ఆయన అన్ని విషయాలు లోతుగా అధ్యయనం చేసేవారు. ఆనాడే ఆయన రాసిన విశాలాంధ్రలో ప్రజారాజ్యం రాష్ట్ర సమగ్రాభివృద్ధికి అద్భుతమైన ప్రణాళికను ముందుంచింది.

1955లో ఆంధ్ర శాసనసభ ఎన్నికల్లో కమ్యూనిస్టు పార్టీ పట్ల అపూర్వాభిమానం వెల్లడైనపుడు సుందరయ్య ముఖ్యమంత్రి అవుతారని అందరూ భావించారు. కాని ఆ ఎన్నికలలో అభివృద్ధి నిరోధక శక్తులన్ని కలసి పార్టీ విజయావకాశాలను దెబ్బ తీశాయి. అయినా ఆయన రాజ్యసభ సభ్యత్వం వదులుకుని వచ్చి శాసనసభలో ప్రతిపక్ష నాయకుడుగా అమోఘమైన పాత్ర నిర్వహించారు. సభలో చర్చల స్థాయిని పెంచారు. రాజకీయ అంశాలు మాత్రమే కాక నదీ జలాల పంపిణీ వంటి క్లిష్టమైన సమస్యలను కూడా ఆయన ఎంతో ఓపికతో చదివి హేతుబద్ధమైన పరిష్కారాలు సూచించేవారు. కళా సాహిత్య రంగాలలో ప్రత్యేకాసక్తితో వాటి పునర్వికాసానికి ఎంతగానో తోడ్పడ్డారు. పార్టీ కార్యకర్తలను ప్రాణంగా చూసుకునేవారు. మృత వీరుల కుటుంబాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచేవారు. పార్టీ పత్రికల స్థాపనలో యంత్రాంగాన్ని నిర్మించడంలో ఆయన నైపుణ్యం సాటిలేనిది.

పార్టీలో వచ్చిన సైద్ధాంతిక వివాదాల సందర్భంగా సుందరయ్య సైద్ధాంతిక స్వచ్ఛతను కాపాడ్డానికి కంకణధారిగా కృషి చేశారు. మితవాద అతివాద పెడ ధోరణులు రెంటినీ తోసిపుచ్చి పార్టీని కంటికి రెప్పలా కాపాడారు. సిపిఐ(ఎం)గా ఏర్పడిన తర్వాత సహజంగానే తొలి కార్యదర్శి అయ్యారు. 1977 వరకు ఆ బాధ్యతలలో కొనసాగారు. ఆ తర్వాత తిరిగి రాష్ట్రానికి వచ్చి ఇక్కడ ప్రజా ఉద్యమాల పెంపుదలకు దోహదపడ్డారు. తన జీవిత కాలంలో ఆయన అనేక సోషలిస్టు దేశాలు పర్యటించారు. ఆయన జీవితంలో చాలా భాగం అజ్ఞాతవాసాలతో, కారాగార జీవితం గడచింది. రహస్య జీవితంలో ఆరితేరిన సుందరయ్య అంత తేలిగ్గా దొరికేవారు కాదు. ప్రభుత్వ స్వభావాన్ని ఎండగట్టడానికి నాయకులు అరెస్టు కావాలని నిర్ణయించుకున్నందున 1964లో మాత్రమే అరెస్టయి 1966 మే వరకు జైలులో వున్నారు. అప్పుడే తీవ్రమైన అనారోగ్యం రావడంతో చికిత్స కోసం మాస్కోవెళ్లారు. ఆ అనారోగ్యం ఆయనను వదలనే లేదు. అయినా దాంతో పెనుగులాడుతూనే ప్రజా ఉద్యమాలను పెంపొందించేందుకు అంకితమయ్యారు. ఎమర్జన్సీ కాలంలోనూ రహస్య జీవితం గడిపారు. ఆ తర్వాత కాలంలో అఖిల భారత బాధ్యతలు విరమించుకుని రాష్ట్రానికి వచ్చారు. 1978లో మరోసారి శాసనసభకు ఎన్నికైనారు. ఇక్కడ మరోసారి విశాల ప్రజా ఉద్యమాల పెంపుదలకు సారధి అయ్యారు. 1980 అఖిలపక్ష ఉద్యమం వాటిలో చెప్పుకోదగినది. 1982లో ఆయన మరోసారి రాష్ట్ర పార్టీ కార్యదర్శి బాధ్యతలు చేపట్టారు. ఆ ఏడాది లోనే విజయవాడలో సిపిఐ(ఎం) అఖిలభారత మహాసభల ఆహ్వాన సంఘాధ్యక్షుడుగానూ వాటిని కనీవినీ ఎరుగని రీతిలో జరపడానికి అహోరాత్రులు కృషి చేశారు. ఆ తర్వాత కొద్ది కాలానికే ఆయనకు మూత్ర పిండాలు పని చేయకపోవడం వల్ల తీవ్రమైన అనారోగ్యం ఏర్పడింది. చివరకు అదే 1985 మే 19న ఆయన మృతికి కారణమైంది. సుందరయ్య అస్తమయంతో సర్వత్రా విషాదం అలుముకున్నది. రాష్ట్ర చరిత్రలోనే అరుదైన విధంగా ఆయన అంతిమ యాత్రకు లక్షలాది జనం తరలి వచ్చి జోహారులర్పించారు. ఆయన స్మృతిచిహ్నంగా హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రం నిర్మితమైంది. ఆయన ఆదర్శ జీవితం కమ్యూనిస్టులకు నిరంతర ప్రేరణగా నిలిచే వుంటుంది.

మార్క్సిస్టు మేధావి, శ్రామికవర్గ యోధుడు మాకినేని

తన అపార అధ్యయనాన్ని అమోఘమైన మేధస్సును సామ్యవాద సాధనకు శ్రమ జీవుల విముక్తికి సైద్ధాంతిక సత్యాన్వేషణకు మాత్రమే వెచ్చించిన సాటిలేని ప్రజ్ఞాశాలి మాకినేని బసవపున్నయ్య. తన కలంతో, గళంతో రాజకీయ ప్రత్యర్థులను గడ గడ లాడించిన అగణిత ప్రతిభాశాలి. సైద్ధాంతికంగా రాజీలేని సూటిదనం, వ్యక్తిగా స్నేహశీలత మేళవించి పార్టీ శ్రేణులకు ఉత్తేజాన్ని, శత్రువులకు ఉక్రోషాన్ని కలిగించిన మాకినేని భారత కమ్యూనిస్టు ఉద్యమ చరిత్రలో ఒక విజ్ఞాన శిఖరం; ఒక సైద్ధాంతిక సర్వస్వం; ఒక రాజనీతి సంపుటం.

ఎంబిగా సుప్రసిద్ధుడైన బసవపున్నయ్య గుంటూరు జిల్లాలో 1914 డిసెంబరు 14 న జన్మించారు. కొంత కాలం సాంప్రదాయబద్ధమైన విద్యనభ్యసించినా తర్వాత ఇంగ్లీషు మీడియం స్కూలులోనూ చదివారు. గుంటూరు ఎసి కాలేజీలో బిఎ వరకు చదివారు. 1930లో స్వాతంత్య్ర పోరాటంలో పాలు పంచుకున్నారు. కాంగ్రెస్ నాయకత్వం పద్ధతుల నచ్చక 1934-35లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. గుంటూరు జిల్లాలో పార్టీ ఆర్గనైజర్‌గా వున్నారు, అప్పుడే ఎఐఎస్ఎఫ్ జాతీయ సహాయ కార్యదర్శిగానూ 1940లో రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శిగానూ ఎన్నికయ్యారు. ఎసి కాలేజీలో వున్నప్పుడే విద్యార్థి ఉద్యమ నేతగా ఉపన్యాసకుడుగా ఆయన విశేషమైన సంచలనం కలిగించారు. 1940లో గుంటూరు జిల్లా పార్టీ కార్య దర్శిగా, 1943లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా ఎన్నికైనారు. 1948లో పార్టీ కేంద్ర కమిటీ సభ్యులైనారు. 1950 నుంచి పొలిట్‌బ్యూరో సభ్యులుగా వున్నారు.

మాకినేని అటు సిద్ధాంత వ్యూహ రచనాదక్షుడుగానూ ఇటు సామాన్యులను ఉర్రూతలూగించే వక్తగానూ కూడా వెలుగొందారు. ఆయన ఉపన్యాసాలు వినడానికి ఆ రోజులలో జనం బళ్లు కట్టుకుని వచ్చే వారని పెద్దలు చెబుతారు. ఆయన ఒక్కో మాటా శత్రువులపై తూటాలాపేలేది. దాంతో అనేక కట్టుకథలు పుట్టిస్తూ వచ్చారు. వీరతెలంగాణా రైతాంగ సాయుధ పోరాట నేతలలో ఆయన ఒకరు. ముఖ్యంగా దానికి అవసరమైన నిధులు సేకరించడంలోనూ, ఆయుధాలు సమీకరించడంలోనూ బసవపున్నయ్య పాత్ర ప్రత్యేకించి చెప్పుకోదగినది. ఆ పోరాటం కొనసాగించాలా లేదా అనే విషయమై తర్జన భర్జనలు జరుగుతున్నప్పుడు వాటిపై స్టాలిన్ సలహా తీసుకునేందుకు మాస్కో వెళ్లిన ప్రతినిధి వర్గంలో ఆయన ఒకరు. తర్వాత కాలంలో హోరాహోరీగా జరిగిన 1955 ఎన్నికల పోరాటంలో ఆయన ప్రసంగ ధాటికి కంగుతిన్న శత్రువులు ఆయనపై లేని పోని అసత్యాలు ప్రచారంలో పెట్టారు. వాటిని ప్రచారాస్త్రా లుగా చేసుకున్నారు. వ్యక్తిగతంగానూ అనేక అవాకులు చవాకులు ప్రచారంలో పెట్టారు. అయినా వాటన్నిటిని లెక్క చేయకుండా అచంచలంగా కృషి కొనసాగించిన ధీశాలి మాకినేని. సహజంగానే ఆయన కమ్యూనిస్టు ఉద్యమ అఖిల భారత నాయకుడుగా ఎదిగారు.

తెలంగాణా పోరాట క్రమంలో ముందుకొచ్చిన సిద్ధాంత సమస్యలు తర్వాత కాలంలో కమ్యూనిస్టు ఉద్యమంలో తీవ్ర చర్చలకు దారి తీశాయి. సిద్ధాంత స్వచ్ఛతను సముచిత అన్వయాన్ని కాపాడటానికి గాను ఆ సైద్ధాంతిక పోరాటం సాగించడంలో ఎం.బి.ది ఒక కీలకపాత్ర. చివరకు 1964లో సిపిఐ(ఎం)గా పునర్నిర్మాణమైనప్పుడు కీలకమైన విధాన పత్రాలన్నిటి రూపకల్పనలో ఆయన ప్రధానపాత్ర వహించారు. ఆ దశలో పార్టీలో ఇంకా తేలని సిద్ధాంత అంశాలు ముఖ్యంగా జాతుల సమస్యను క్షుణ్ణంగా అధ్యయనం చేసి 1972 మధుర మహాసభలో ఆ అవగాహనకు తుది రూపమిచ్చిన సిద్ధాంతవేత్త. ఇప్పటి పరిస్థితికి భిన్నంగా ప్రధానంగా వివిధ వామపక్ష పార్టీల మధ్య వాద, వివాదాలు తీవ్రంగా సాగుతున్న కాలంలో నిశితమైన సమాధానాలివ్వడంలో మాకినేనిదే అగ్ర తాంబూలం.

రెండు మహా సోషలిస్టు దేశాలైన అప్పటి సోవియట్ యూనియన్,

చైనాలు రెండూ సిపిఐ(ఎం)తో విభేదించిన కాలంలో పార్టీ సైద్ధాంతిక అవగాహనను రాజకీయ ప్రతిష్టను పెంపొందించడంలో ఎంబి అనన్య సామాన్యమైన పాత్ర పోషించారు. దేశ పరిస్థితులకు మార్క్సిజాన్ని అన్వయించడం అనే సూత్రాన్ని ఆయన సదా పాటించేవారు. అందుకోసం ఎంత శ్రమైనా చేసే వారు. ఏది రాసినా సాధికారికంగా రాయడం కోసం ఎన్నెన్నో గ్రంథాలు తిరగేసేవారు. రంగం మీదకు కొత్త సమస్యలు వచ్చినా, సరికొత్త వాదనలు వినిపించినా క్యాడర్లు మాకినేని ఏం రాస్తారోనని చూసే వారంటే అతిశయోక్తి కాదు. చైనా, సోవియట్ పార్టీల మధ్య సంబంధాలు క్షీణించడంలో ప్రధాన ఘట్టమైన రుమేనియా పార్టీ మహాసభకు ఆయన హాజరైనారు. మొత్తంగానే అంతర్జాతీయ వ్యవహారాల పట్ల సౌహార్ద సంబంధాలు పట్ల ఆయనకు గొప్ప అవగాహన వుండేది. స్టాలిన్‌తోనే గాక మావో చౌఎన్‌లై తదితరులతో కూడా అనేకసార్లు చర్చలు జరిపారు. పార్టీ అంతర్జాతీయ సంబంధాలను పునరుద్ధరించడంలో ఆయన ఒక కీలక పాత్ర నిర్వహించారు. కాని గోర్బచెవ్ నాయకత్వం శల్య సారధ్యం ప్రారంభించినట్టు స్పష్టం కాగానే ఆయన ఒక సమగ్ర సిద్ధాంత పత్రం రాసి ప్రపంచం పరస్పరాధారితమనే దివాళాకోరు వాదనలు తుత్తునియలు చేశారు. మాకినేని వాదనా పటిమ, వ్యంగ్య వైభవం, హాస్యం గురించి ఎంతైనా చెప్పుకోవచ్చు. అంతర్జాతీయ వేదికలపై గంభీర ప్రసంగం చేసినా సామాన్య జనం అర్థం చేసుకోవడానికి అవసరమైన సులభ శైలిని కూడా ఆయనే పాటించేవారు. వయస్సు హోదాలతో నిమిత్తం లేకుండా యువ కార్యకర్తలతో కలసిపోయి ఉత్సాహపరచేవారు. మానవత్వాన్ని కనపరచేవారు. సాహిత్యంలో ఆయనకు మంచి పట్టు వుండేది.తెలుగు సామెతలు జాతీయాలు అలవోకగా ఉపయోగించే మాకినేని ఆంగ్ల భాషలోనూ అంత ధాటి కనపరచేవారు. ఆయన 1952-66 మధ్య రాజ్యసభలో వున్నప్పుడు మాట్లాడుతున్న వేగానికి ఉపాధ్యక్షుడు రాధాకృష్ణన్ అడ్డుపడవలసి వచ్చింది. ఇది ఆయన స్వయం సాధనకు ఒక ఉదాహరణ మాత్రమే. జీవితం చివరి క్షణం వరకు పొలిట్‌బ్యూరో సభ్యుడుగా పీపుల్స్ డెమోక్రసీ సంపాదకుడుగా సేవ చేసిన మాకినేని అఖిల భారత ఉద్యమంతో పాటు ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌లో ఉద్యమానికి ధ్రువతారగా వెలుగొందుతుంటారు.

మహాయోధుడు మోటూరు హనుమంతరావు

ఆంధ్ర కమ్యూనిస్టు ఉద్యమం సృష్టించిన ఆణిముత్యాలలో అగ్రశ్రేణి యోధుడు కామ్రేడ్ మోటూరు హనుమంతరావు. విద్యార్థి దశలో రాజకీయాల వైపు ఆకర్షితులైంది మొదలు ఆఖరి క్షణం వరకు అదే ధ్యాసగా, శ్వాసగా జీవించిన వ్యక్తి ఆయన. పార్టీ నాయకుడుగా, సంపాదకుడుగా, రచయితగా, పార్లమెంటేరియన్‌గా బహు విధాల సేవలందించిన ప్రజ్ఞాశాలి. సైద్ధాంతిక, రాజకీయ పోరాటాలలో రాటు తేలిన యోధుడు. ఈ మహాసభలకు కొద్దికాలం ముందే కన్నుమూసిన ఎం.హెచ్. స్మృతి ఇప్పటికి ప్రతి కార్యకర్త మదిలో మెదులుతూనే వుంది. 1917 అక్టోబరులో గుంటూరు జిల్లా వెల్లటూరులో జన్మించిన మోటూరు పాఠశాలలో చదివే రోజులలోనే రాజకీయాల వైపు వచ్చారు. సోషలిస్టు భావాలు వంట పట్టించుకున్నారు. గుంటూరు ఎసి కాలేజీలో చదువుతూ విద్యార్థి ఉద్యమంలో పనిచేశారు. కొత్తపట్నం, మంతెనవారి పాలెం రాజకీయ పాఠశాలలు ఆయనలో మార్క్సిజం లెనినిజం బీజాలు బలంగా నాటాయి. 1937లో కమ్యూనిస్టు పార్టీలో చేరి బసవపున్నయ్య ప్రభృతులతో కలసి చురుగ్గా పనిచేయసాగారు. ఆనాటి నుంచి అనేకసార్లు అజ్ఞాతవాసం కారాగార వాసాలతో ఆయన రాజకీయ జీవితం అగ్నిపరీక్షల మయంగా సాగింది. అయినా మొక్కవోని దీక్షతో నిలబడ్డారు. 1948లో బుద్ధవరంలో జరిగిన పార్టీ మహాసభలో రాష్ట్ర కార్యదర్శివర్గానికి ఎన్నికయ్యారు. తెలంగాణా పోరాటం సందర్భంగా కోస్తా ప్రాంతంలో అందుకు సహాయం అందిస్తున్న కమ్యూనిస్టులకై వేట సాగించిన పోలీసులు 1949లో ఆయనను అరెస్టు చేశారు. కడలూరు జైలులో భయంకర నిర్బంధం మధ్య గడిపారు. జైలులోనూ పోరాటాలు, కాల్పులు, మరణాలు సంభవించాయి. విడుదలై రాగానే రేపల్లె నియోజకవర్గం నుంచి రాష్ట్ర మంత్రి కల్లూరి చంద్రమౌళిని ఓడించి శాసన సభకు ఎన్నికై ఉపనాయకుడుగా పనిచేశారు. ఎంహెచ్ విశాలాంధ్ర పత్రిక సంపాదకుడుగా దీర్ఘకాలంపనిచేశారు. రాజకీయ కారణాల వల్లనే ఆ బాధ్యతల నుంచి వైదొలిగారు. సైద్ధాంతిక పోరాటం అనంతరం సిపిఐ(ఎం)గా ఏర్పడినప్పుడు ఆయన దానికి మొదటి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికై 18 ఏళ్లు ఆ బాధ్యతలలో కొనసాగారు. మితవాద ఉగ్రవాద విచ్ఛిన్నాల నుంచి పార్టీని కాపాడ్డంలోనూ, సైద్ధాంతిక దాడులకు సమాధానాలిచ్చి శ్రేణుల అవగాహనను పరిపుష్టం చేయడంలోనూ ఆయన కలం అమోఘంగా పని చేసింది. ఆయన వ్యాసాలు, వ్యాఖ్యలు, సంపాదకీయాలు కార్యకర్తలకు కరదీపికలుగానూ, రాజకీయ ప్రత్యర్థులకు కంపరమెత్తించేవిగానూ వుండేవి. కళా సాహిత్య రంగాలలో వారిని ప్రత్యేకంగాప్రోత్సహించారు. మంచి ఉపన్యాసకుడు కూడా అయిన ఎంహెచ్ అక్షరాలా సవ్యసాచి అనిపించుకున్నారు. సిపిఐ(ఎం) అనేక ఆటుపోట్ల నెదుర్కొన్న దశలో సుదీర్ఘ కాలం పాటు పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన ఎంహెచ్ ఉద్యమానికి మార్గదర్శకత్వం వహించడంలో నిరంతర కృషి చేశారు. క్లిష్ట సమయాలన్నిటా అగ్ర భాగాన నిలిచి కార్యకర్తల మనో ధృతిని నిలబెట్టారు. ఆయన 1962లోనూ, 1964లోనూ, జైలు శిక్షలు అనుభవించారు. ఎమర్జన్సీలో కఠినమైన అజ్ఞాతవాసం గడుపుతూనే ఇందిరాగాంధీ నిరంకుశత్వాన్ని చీల్చి చెండాడే రచనలు చేశారు. అనువాదాలు, అనేక స్వతంత్ర రచనలు చేశారు. ప్రత్యక్ష రాజకీయాలలో క్రియాశీల పాత్ర నిర్వహిస్తూనే రచయితగానూ ఇంత విస్తారమైన కృషి చేసిన నాయకులు చాలా అరుదు. ఆయన శాసనమండలిలో రాజ్యసభలో కూడా సభ్యులుగా వున్నారు. ఆయన కుటుంబ సభ్యులందరూ పార్టీతో వున్నారు. ముఖ్యంగా సతీమణి ఉదయం గారు తొలుత బుర్ర కథ కళాకారిణిగా, తర్వాత మహిళా నాయకురాలిగా సుపరిచితులు.

సుందరయ్య, బసవపున్నయ్యలతో సహా సీనియర్ నాయకులందరికీ సన్నిహిత సహచరుడైన ఎంహెచ్ తర్వాతి తరాల కార్యకర్తలను తీర్చిదిద్దడంలోనూ చాలా కృషి చేశారు. ప్రతి ఒక్కరికి అందుబాటులో వుంటూ అవసరమైన సలహాలు, సహాయాలు చేస్తూ కుటుంబ పెద్దలా కనిపించేవారు. వ్యక్తిగతంగా సౌమ్యుడు, స్నేహశీలి. కాగా రాజకీయ విషయాలలో ముఖ్యంగా వర్గ పోరాట అంశాలలో మాత్రం రాజీ పడటానికి నిరాకరించేవారు. గోర్బచేవ్ నాయకత్వంలో సోవియట్ దివాలాకోరు విధానాలు ప్రవేశపెట్టినప్పుడు ఆయన అత్యంత నిశితంగా ఎండగట్టారు. సోవియట్ విచ్ఛిన్నం తర్వాత కూడా సోషలిజం అజేయంగా ఉంటుందని తన రచనలతో మార్క్సిస్టు సిద్ధాంత స్ఫూర్తిని నిలబెట్టారు. గుంటూరు జిల్లా పార్టీ కార్యదర్శి బాధ్యతల నుంచి ప్రారంభమై కేంద్ర కమిటీ వివిధ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన ఎంహెచ్ పొలిట్‌బ్యూరో వరకు ఎదిగారు. దీర్ఘకాలం అనారోగ్యం అనంతరం 2001 జూన్ 18న కన్నుమూశారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి నండూరి ప్రసాదరావు

రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో అత్యంత గౌరవాస్పదుడైన సీనియర్‌నాయకుడు కామ్రేడ్ నండూరి ప్రసాదరావు. తొంభై ఏళ్ల వయసు వరకు ఉద్యమంలో అవిశ్రాంతంగా అనేక స్థాయిలలో, అనేక విభాగాలలో పనిచేసిన నండూరి అక్షరాల కమ్యూనిస్టు కురువృద్ధుడనిపించుకున్నాడు. కృష్ణాజిల్లా ఆరుగొలనులో సనాతన సంపన్న మొఖాసాదార్ల కుటుంబంలో 1912 సెప్టెంబరు 24న ఆయన జన్మించారు. గుడివాడ బందరులో చదువుకుని ఆ తర్వాత బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం వెళ్లారు. అప్పట్లో అది జాతీయోద్యమానికి చైతన్యవంతులైన విద్యార్థి యువజనులకు కేంద్రంగా వుండేది. రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమంలో కీలక స్థానాలు అలంకరించిన అనేక మంది ప్రముఖులు అక్కడే చదువుకున్నారు. నండూరి కూడా తొలుత జాతీయోద్యమంలో పనిచేస్తూ కమ్యూనిస్టు పార్టీవైపు వచ్చారు. 1934లో పార్టీలోచేరారు. గుంటూరు జిల్లాలో

కృషి ప్రారంభించి క్రమంగా రాష్ట్ర అఖిల భారత స్థాయిలలో బాధ్యతలు చేపట్టారు. రైతు , వ్యవసాయ కార్మిక, కార్మిక రంగాలన్నిటా పనిచేశారు. శాసన మండలిలోనూ రాజ్యసభలోనూ పార్టీకి ప్రాతినిధ్యం వహించారు. అన్నిటిని మించి నండూరి సిద్ధాంత, సాహిత్య విషయాలు అపారంగా అధ్యయనం చేశారు. తెలుగు మాత్రమే కాక ఇంగ్లీషు సంస్కృత గ్రంథాలు కూడా విస్తృతంగా చదివారు. పురాణాలు, శ్లోకాలు ఆయనకు కంఠోపాఠంగావుండేవి. రాజకీయ విషయాలను పురాణ సందర్భాలతో చేర్చి చెప్పడంలో ఆయనకు ఆయనే సాటి. ఏ విషయంపైనైనా వెంటనే రాయగలిగినంత పాండిత్యం, పరిజ్ఞానం ఆయనకు వుండేవి. నండూరి నిర్మాణ పోరాట రంగాలలో కూడా రాటుదేలిన యోధుడు. తెలంగాణా పోరాట కాలంలో ఆయన మునగాల పరగణాలో జమీందారీ వ్యతిరేక పోరాటాన్ని నడిపించారు. 1948లోనే ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీకి ఎన్నికై 1998లో కలకత్తాలో జరిగిన 16 వ మహాసభ వరకు కొనసాగారు. అఖిల భారత కిసాన్ సభ కార్యదర్శిగా వుండి రైతాంగ ఉద్యమాన్ని పెంపొందించడానికి విశేష కృషి చేశారు. సిపిఐ(ఎం) గా ఏర్పడిన తర్వాత వ్యవసాయ కార్మిక సంఘ కార్యదర్శిగా ఎన్నికైనారు. 1970లో సిఐటియు ఏర్పాటు తర్వాత దానికి తొలి రాష్ట్ర కార్యదర్శి బాధ్యత చేబట్టి బలమైన కార్మికోద్యమ నిర్మాణానికి నాయకత్వం వహించారు. తనకు పార్టీ అప్పగించిన బాధ్యత ఏదైనా అంకిత భావంతో నిర్వహించి న్యాయం చేయడమే కాక దాని లోతుపాతులు తెలుసుకునే నైపుణ్యం, నిర్మాణ దక్షత ఆయన సొంతం. వయసు, అధ్యయనం, అనుభవం రీత్యా శిఖరాగ్రస్థానంలో వున్న నండూరి ఎంతో నమ్రతతో, నిరాడంబరత్వంతో అందరి గౌరవాభిమానాలు చూరగొన్నారు.ఎలాటి ఆర్భాటం లేకుండా తన విధి నిర్వహణలో లీనమయ్యేవారు. యువతకు అవసరమైన తర్ఫీదునివ్వడం, ఆయా సందర్భాలలో మానవతాపూరితంగా ప్రవర్తించడం ఆయన ప్రత్యేకతలు. రుగ్వేదం వంటి విషయం నుంచి బోనస్ సమస్య వరకు అన్నింటిపైనా పుస్తకాలు రాశారు. అనువాదాలు చేశారు. అనేక దేశాలు పర్యటించారు. ఆఖరివరకు కార్మికోద్యమంలో బాధ్యతలు నిర్వహిస్తూ 2001 నవంబర్ 30 వ తేదీన తుదిశ్వాస విడిచారు.

అమరనేతలకు జోహార్లు

ఉద్ధరాజు రామం

కామ్రేడ్ ఉద్దరాజు రామం భారతదేశ స్వాతంత్ర్యానికై అతిచిన్న వయసులోనే జాతీయోద్యమంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తగా, నాయకుడిగా పోరాడిన రామం అనంతర కాలంలో కమ్యూనిస్టు పార్టీ నాయకు లుగా, మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర నాయకు లుగా పీడిత ప్రజల విముక్తి కోసం, సమసమాజ నిర్మాణం కోసం జరిగిన పోరాటాలలో అచంచల దీక్షతో పాల్గొన్నారు. అనేక అగ్ని పరీక్షల్లో నెగ్గి కాకలుతీరిన విప్లవ యోధుడాయన. 1930లో జరిగిన ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 9 నెలలు జైలు శిక్షననుభవించారు. 1931 విదేశీ వస్త్ర బహిష్కరణోద్యమంలోను, 'రీసెటిల్ మెంట్' సమయంలో దండు నారాయణరాజు నాయకత్వంలో రైతు ఉద్యమంలోను ప్రధాన పాత్ర వహించారు. 1930లో పుచ్చలపల్లి సుందరయ్యతో పరిచయం కలిగింది. 1938-39లో హక్కులకోసం కాళీపట్నం రైతులు సాగించిన పోరాటానికి రామం నాయకత్వం వహించారు. కమ్యూనిస్టు పార్టీ సభ్యుడైనప్పటి నుండి కూలి సంరక్షణ సంఘాలను నెలకొల్పడానికి కృషిచేశారు. రైతు కూలీ ఉద్యమాలను నిర్మించి జిల్లా, రైతు సంఘాలలో బాధ్యతాయుత స్థానాలను నిర్వహించారు. కమ్యూనిస్టు కార్యకలాపాలను నిర్వహిస్తున్నందుకు బ్రిటీషు ప్రభుత్వం వారంటు జారీ చేసింది. 1940 నుండి మూడేళ్ళపాటు రహస్యంగా ఉండి కార్యకలాపాలు నిర్వహించారు. వారంటు రద్దుకాగానే బయటకు వచ్చిన రామం గారిని 1943లో ప్రభుత్వం నిర్బంధించింది. విడుదలైన అనంతరం కమ్యూనిస్టు పార్టీ అభివృద్ధికి తీవ్రంగా కృషి చేశారు. 1948లో కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రలో ఘోర నిర్బంధ విధానం ప్రారంభించిన తరుణంలో 1952 వరకు రహస్యంగా వుంటూ అనేక కష్టాలకోర్చి పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. 1962లో 8 మాసాలు, 1964లో 15 మాసాలపాటు రామంను నాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధించింది. ఈ సమయంలోనే ఆయన ఆరోగ్యం దెబ్బతింది. విడుదలైన తర్వాత అనారోగ్యాన్ని లెక్కచేయక పార్టీ, ప్రజా సంఘాల నిర్మాణంలో పాల్గొన్నారు. 1935-51 మధ్య పశ్చిమగోదావరి జిల్లా కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పని చేశారు. ఉమ్మడి పార్టీలో అఖిలభారత కంట్రోల్ కమిషన్ సభ్యులుగా, ప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షులుగా, ప్రధాన కార్యదర్శిగా, అఖిల భారత కిసాన్ సభ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1957లో నర్సాపురం నియోజకవర్గం నుండి ఎం.పి.గా ఎన్నికైనారు. అనేక సమస్యలపై పార్లమెంట్‌లో ప్రభుత్వం దృష్టికి తెచ్చి ప్రజాప్రతినిధిగా తన కర్తవ్యం నిర్వర్తించారు. 1975 ఎమర్జెన్సీ కాలం నుండి సి.పి.ఐ(ఎం) రాష్ట్ర నాయకత్వం రహస్యంగానూ, మీసా కింద నిర్బంధంలోనూ వున్న కాలంలో పార్టీ రాష్ట్ర నాయకత్వ బాధ్యతలను రామంగారు నిర్వర్తించారు. 1988వరకు సి.పి.ఐ. (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గంలో కొనసాగారు. అనారోగ్యంతో పోరాడిన రామం 1994 నవంబర్ 27న అసువులు బాసారు. విప్లవకారుడుగా, అలుపెరుగని యోధుడిగా, ప్రజాసమస్యలపై అవిశ్రాంతంగా శ్రమించిన యోధుడు.

మానికొండ సుబ్బారావు

కమ్యూనిస్టు పార్టీ విచ్ఛిన్నం అయిన కాలంలో సుబ్బారావు కార్యకర్తలకు మనోధైర్యం కల్పించి మార్క్సిజం -లెనినిజం పట్ల అచంచల విశ్వాసాన్ని ప్రకటించే వారు. త్యాగశీలతే కాకుండా ఎంతో నమ్రతతో వ్యవహరించే వ్యక్తి సుబ్బారావు. స్వయం సాధనతో మార్క్సిస్టు సాహిత్యాన్ని అధ్యయనం చేసి కార్యకర్తలకు పలు విషయాలు బోధించేవారు. 1974వ సంవత్సరం లోనే కృష్ణాజిల్లాలో లక్ష రూపాయల నిధి సేకరణ బాధ్యత తీసుకొని ఆ కర్తవ్య నిర్వహణలోనే అహోరాత్రులు విరామ మెరుగక కృషి చేస్తూ తుదకు హృద్రోగంతో కన్నుమూసిన దీక్షాపరుడు సుబ్బారావు. మృతి చెందే నాటికి ఆయన కృష్ణాజిల్లా పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తూ వున్నారు. సుబ్బారావుగారితో పాటు ఆ కుటుంబం మొత్తం పార్టీని అంటిపెట్టుకొన్నది. ఆయన సతీమణి శ్రీమతి మానికొండ సూర్యావతి కూడా పార్టీ పూర్తికాలం కార్యకర్త. వీరిరువురూ 1943 ప్రాంతంలోనే తమ యావదాస్తినీ పార్టీకి అంకితం చేశారు. ఉద్యమ విస్తృతిలో ఎదురైన కష్టాలనూ, జైలు శిక్షలనూ లెక్కచేయని దీక్షాపరులు సుబ్బారావు. త్యాగాల కొండ మా మానికొండ అంటూ కళాకారుల గళాలలోనూ, కార్యకర్తల హృదయాలలోనూ చిరస్థాయిగా నిలిచిన కామ్రేడ్ సుబ్బారావు ఆదర్శ జీవితం నేటి యువతరానికి స్ఫూర్తిదాయకం.

కె. ఎల్. నర్సింహం

కర్లపాలెం లక్ష్మీ నరసింహంగారు ఆదిలోనే కార్మికోద్యమ నిర్మాణానికి అంకితమై, ముఖ్యంగా రైల్వే, టుబాకో, విద్యుచ్ఛక్తి కార్మికోద్యమాలను నిర్మించిన నేత. 1916లో జన్మించారు. 9-5-1967వ తేదీన మరణించారు.

గుంటూరు బాపనయ్య

గుంటూరు బాపనయ్య 1919లో నిరుపేద దళిత కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశలోనే బాపనయ్య కమ్యూనిస్టుగా మారి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. 1939 నుండి పార్టీలో అనేక బాధ్యతలను నిర్వర్తించారు. బాపనయ్య 5 సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షునిగా పని చేశారు. 1952, 1962, 1978 ఎన్నికల్లో ఆయన నిడుమోలు శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. 1968-72 మధ్య శాసనమండలి సభ్యునిగా పని చేశారు. రాష్ట్రంలో వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాణానికి శాయశక్తులా కృషి చేశారు. కమ్యూనిస్టు ఉద్యమానికి ఆటుపోట్లు ఎదురైన సందర్భంలో మార్క్సిస్టు పార్టీ వైపు నికరంగా నిలబడి పార్టీ అభివృద్ధికి ఎనలేని సేవలందించారు. పేదరికాన్ని అనుభవిస్తూ కూడా ఆదర్శ జీవితాన్ని గడిపిన నిస్వార్థపరుడు. బాపనయ్య ప్రజా జీవితంలోగాని పార్లమెంటరీ జీవితంలోగాని ఎటువంటి ప్రలోభాలకూ లోనుకాలేదు.

డి.వి. సుబ్బారావు

డి.వి. సుబ్బారావు బి.ఎ. చదువుతూ 1949లో విద్యార్థి ఉద్యమంలో ప్రవేశించారు. కమ్యూనిస్టు పార్టీకి సహాయపడు తున్నాడన్న కారణంతో కాంగ్రెసు ప్రభుత్వ పోలీసులు ఆయనను నిర్బంధించి పార్టీ రహస్యాలు చెప్పమంటూ హింసించారు. అప్పటికీ కక్షతీరని కసాయిలు 1951వరకు డిటెన్యూ గా ఆయనను కడలూరు జైల్లో నిర్బంధించారు. ఆ జైల్లో ఆయన రెండుసార్లు కాల్పులకు, లాఠీఛార్జీలకు తట్టుకొని కమ్యూనిజంపై అచంచల విశ్వాసాన్ని ప్రకటించారు. 1951లో విడుదల చేసిన అనంతరం కొంతకాలం కృష్ణా జిల్లా కమ్యూ నిస్టు పార్టీ ఆఫీసులో వుండి వివిధ తాలూకాల్లోని పార్టీ పనిని సమన్వయ పరిచే బాధ్యత నిర్వర్తించారు. ఈ పనిలో ఆయన చూపిన కార్యదక్షత వలన రాష్ట్ర కమిటీ సభ్యుడయ్యారు. విశాలాంధ్ర సంస్థల నిర్మాణంలో అన్ని విధాల కృషి చేసిన వారిలో ప్రథముడు డి.వి. సుబ్బారావు 1962 నవంబరులో పార్టీలోని మార్క్సిస్టులను ప్రభుత్వం జైలులో పెట్టగా వెలుపల వున్న సుబ్బారావు సిద్ధాంత పోరాటాన్ని సాగించారు. ప్రభుత్వానికి లొంగుబాటు ధోరణిని, రివిజనిస్టు రాజకీయాలకు వేదికగా పార్టీ పత్రికను వాడుతున్న ధోరణిని తీవ్రంగా వ్యతిరేకించడంతో పార్టీ నుండి తొలగించబడ్డారు. ఈ స్థితిలో రివిజనిస్టులతో పోరాడుతున్న ఇతర మిత్రులను కలుపుకొని జనశక్తి వారపత్రికను ప్రారంభించారు. ఈకృషి కొనసాగుతుండగానే 1964లో ప్రభుత్వం ఆయనను మళ్ళీ నిర్బంధించింది. అప్పటికే సుబ్బారావు అనారోగ్యానికి గురైవున్నారు. ఆయనకు మెరుగైన వైద్య సేవలు అవసరమని పార్టీ నాయకత్వం కోరినా ప్రభుత్వం తిరస్కరించింది. మృత్యువు తప్పదని తెలిసిన తర్వాతే ప్రభుత్వం ఆయనను విడిచిపెట్టింది. తన స్వగృహంలో ఒక్కరోజు కూడా ఉండకుండానే 39 సంవత్సరాల వయస్సులో ఆయన మృతిచెందారు. ఇది మామూలు మరణం కాదు. కాంగ్రెసు ప్రభుత్వ కసాయి తనానికి బలి. ఆయన తన కుటుంబాన్ని పార్టీకి అండదండగా మలిచారు. కలకాలం కమ్యూనిస్టులందరికీ ఆదర్శంగా వుండేలా జీవించి, అందుకే ఆహుతి అయిన కామ్రేడ్ డి.వి.ఎస్. ధన్యజీవి. తనశక్తియుక్తులను, ఆస్తి, చివరకు ప్రాణాలను సైతం కమ్యూనిస్టు వ్యవస్థాపనకే త్యజించిన త్యాగి, విప్లవ వీరుడు.

మంచికంటి రామకిషన్ రావు

మహత్తర తెలంగాణా పోరాట యోధుడైన మంచికంటి ఖమ్మం, వరంగల్ జిల్లా ప్రజా ఉద్యమాలలో మమేకమై పనిచేశారు. తన జీవితాన్ని కష్ట జీవుల విముక్తి ఉద్యమానికి అంకితం చేశారు. మంచికంటి 1917 నవంబర్‌లో కృష్ణాజిల్లా నందిగామ తాలూకా పెనుగంచి ప్రోలు గ్రామంలో బీద కుటుంబంలో జన్మించారు. చిన్న తనం లోనే వీరిని ఖమ్మం తాలూకా కాచిరాజుగూడెం పట్వారీ, భూస్వామి అయిన మంచికంటి తిరుమలరావు దత్తత తీసుకున్నారు. మంచికంటి కూడా రెండేళ్లపాటు పట్వారీగిరి చేశారు. మంచికంటికి రాజకీయ సంబంధాలు లేకపోయినా భూస్వామ్య సంప్రదాయాలను ఏవగించుకునేవారు. వ్యవసాయ కార్మికులతో ఎక్కువ పనిచేయించి తక్కువ కూలీ యివ్వడం, పేద రైతుల భూములను ఆక్రమించడం వంటి భూస్వాముల చర్యలను నిరసించేవారు. ఈ విషయమై తండ్రితో ఏర్పడిన ఘర్షణ చివరికి కుటుంబ కలహంగా మారింది. హైదరాబాదులో 1940 వరకూ ప్రభుత్వ తాత్కాలిక సర్వేయర్‌గా పనిచేశారు. ఉద్యోగానంతరం తిరిగి రెండవ ప్రపంచ యుద్ధకాలంలో మిలటరీ సిపాయిగా నియమితులయ్యారు. కానీ పై ఉద్యోగుల ప్రవర్తనను సహించలేక ఆఫీసరు అనుమతి లేకుండానే ఉద్యోగానికి స్వస్తి చెప్పారు. ఈ కారణంతో అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం వీరిని పట్టుకునేందుకు ప్రయత్నించడంతో మంచికంటి దాదాపు నాలుగేళ్లు రహస్య జీవితం గడిపారు. ఈ కాలంలో కృష్ణా జిల్లా కొణతమాత్మకూరు, రాయనపాడు గ్రామాల్లో ప్రైవేటు టీచరుగా పనిచేశారు. కమ్యూనిస్టు సాహిత్యం చదవటం, కమ్యూనిస్టు ఉద్యమంతో సంబధాలు ఏర్పడటంతో కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా చేరారు. 1946లో స్వగ్రామమైన ఖమ్మం తాలూకా కాచిరాజుగూడెం వచ్చి ఆంధ్ర మహాసభ - కమ్యూనిస్టు పార్టీలలో పనిచేయడం ప్రారంభించారు. ఆ తరువాత కొద్ది కాలానికే నిజాం నిరంకుశత్వానికి, జాగిర్దార్ల ఆటవిక చర్యలకు వ్యతిరేకంగా ప్రారంభమైన సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించి తాను కూడా సాయుధుడై పోరాడారు. తొలుత పరిటాల జాగీర్దారు పోలీస్ స్టేషన్‌పై దాడి చేసి తుపాకులు కైవసం చేసుకున్నారు. ఆ తరువాత మధిర తాలూకా మోటమర్రి గేటు వద్ద రైల్వే లైను కాపలా కాస్తున్న నిజాం పోలీసులపై దాడి చేసి ఆయుధాలను సమకూర్చుకున్నారు. పార్టీ ఆదేశం మేరకు మంచికంటి 1949 వరకూ వరంగల్ జిల్లాలోని మానుకోట తాలూకాలో సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మిలటరీ యాక్షన్ పేరుతో హైదరాబాద్ సంస్థానంలో తన సైన్యాలను దించి కమ్యూనిస్టులను దారుణంగా కాల్చి చంపుతున్న రోజులలో మిలటరీ దాడులను తిప్పికొడుతూ ధైర్య సాహసాలను ప్రదర్శించారు. పార్టీ నిర్ణయాన్ని అనుసరించి తన కుటుంబానికి పోను మిగిలిన 200 ఎకరాల సొంత భూమిని పేదలకు పంచిపెట్టారు. సర్వస్వాన్ని పార్టీకి అంకితమిచ్చి అచంచల దీక్షతో ఆశయ సాధనకై ముందుకు సాగారు.

భూస్వాముల దోపిడిగుంపుల
పోలీసుల రౌడీమూకల
ఘాతుకాలను ప్రతిఘటిస్తూ
సమరం సాగించారయ్యా!!

బోడేపూడి వెంకటేశ్వరరావు

అవిశ్రాంత పోరాట యోధులు, సి.పి.ఐ.(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బోడేపూడి వెంకటేశ్వరరావు పేదరైతు కుటుంబంలో జన్మించారు. తండ్రి మృతి చెందడంతో 14వ ఏట నుండీ కుటుంబ బాధ్యతలను ఆయన నిర్వర్తించారు. కుటుంబ పోషణకు బడిపంతులుగా, వ్యవసాయ కూలీగా ఆయన పని చేశారు. కమ్యూనిస్టు పార్టీ రహస్యంగా పని చేస్తున్న కాలంలో శేషగిరిరావుకు కొరియర్‌గా పని చేస్తూ 1944లో విజయవాడలో జరిగిన అఖిల భారత రైతు మహాసభకు గంతగలపాడు నుండి ఇరవై మంది రైతు కూలీలతో కాలినడకన బయలు దేరిన దళానికి నాయకత్వం వహించారు. 1945లో పార్టీ సభ్యులయ్యారు. తెలంగాణా రైతాంగ పోరాట కాలంలో 1952 వరకు రహస్య జీవితం గడిపారు. ఆనాడు కౌల్దార్లకు సంక్రమించిన నామమాత్రమైన హక్కులను సైతం హరించేందుకు భూస్వాములు చేసిన ప్రయత్నాలను వమ్ముచేసేందుకు రైతు సంఘం ద్వారా కృషిచేశారు. వైరా ప్రాజెక్టు రైతుల నుండి ప్రభుత్వం నిర్బంధంగా బకాయి వసూళ్లకు పూనుకోగా రైతులను సమీకరించి ఆందోళనకు నాయకత్వం వహించారు. 24 గ్రామాలలో గల 1938 ఎకరాల బంచరాయి భూమిని పేద ప్రజలకు దక్కించారు. మధిర తాలుకాలో పేదల ఇళ్ల స్థలాలకై పోరాటాలు నడిపారు. సాగర్ కాల్వల నిర్మాణంలో జరిగిన అవకతవకలను బహిర్గతం చేయడంతో పాటు రైతాంగానికి నీటిని సరఫరా చేయించేందుకు బోడేపూడి కృషి చేశారు. సమస్యలపై జిల్లా రైతాంగాన్ని కదిలించారు. ప్రభుత్వం 1964 నుండి 1966 మార్చి వరకు , 1974 రైల్వే సమ్మె, 1975 అత్యవసర పరిస్థితిలోనూ బోడేపూడిని ప్రభుత్వం జైలుపాలు చేసింది. అనేక ఆటుపోట్లకు తట్టుకొని ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు (మార్క్సిస్టు) నాయకులలో ఒకరుగా పని చేసిన బోడేపూడి పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగా, రైతుసంఘం అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వర్తించారు. 1985, 1989, 1995లలో వరుసగా మధిర నియోజక వర్గం నుండి శాసన సభ్యునిగా ఎన్నికైనారు. శాసనసభా పక్ష నాయకులుగా సభలోను, బయట స్పష్టంగా, సమర్థవంతంగా ప్రజల సమస్యలపై నిర్విరామ కృషి జరిపారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయక ప్రజల కష్టాలలో అండగా నిలిచారు. కరువు కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు, పశ్చిమ గోదావరి జిల్లా గిరిజనుల సమస్య, నిర్బంధాల వంటి అన్ని సమస్యలలోనూ ప్రజల పక్షాన నిలబడి మద్దతు ప్రకటించారు. ప్రైవేటీకరణ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలన్నింటిపై పార్టీ వైఖరిని శాసన సభలో సమర్థవంతంగా వినిపించారు. నిత్యం ప్రజల పక్షాన నిలబడి, చివరి వరకూ మార్క్సిస్టు, లెనినిస్టు సూత్రాల పట్ల నిబద్ధతతో వ్యవహరించి ఎర్రజెండా ఔన్నత్యాన్ని బోడేపూడి చాటి చెప్పారు.

లక్ష్మీదాస్

హైదరాబాద్ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీ లక్ష్మీదాస్ ఆంధ్ర మహాసభలో చురుగ్గా పాల్గొంటూ నగరంలో పార్టీ నిర్మాణానికి కృషిచేశారు. మొదటిసారిగా ఏర్పడిన కార్మికసంఘం ఆల్ హైదరాబాదు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ నిర్మాతలలో ఆయన ఒకరు. తెలంగాణా సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని ఐదేళ్ళు అజ్ఞాతవాసం గడిపారు. 1962లో మిర్యాలగూడెం నియోజకవర్గంనుండి లోక్‌సభకు ఎన్నికైనారు. విశాఖ ఉక్కు ఆందోళన సందర్భంగా పార్టీ పిలుపుపై లోకసభకు రాజీనామా చేశారు. వర్క్ చార్జ్‌డ్, మున్సిపల్, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ తదితర కార్మిక ఉధ్యమాలలో కామ్రేడ్ లక్ష్మీదాస్ చురుకుగ్గా పాల్గొన్నారు. క్లిష్ట పరిస్థితులలో మొక్కవోని ధీక్షతో తుది శ్వాస వరకు తన ఆశయసిద్ధికి నిలబడ్డారు.

పుతుంబాక వెంకటపతి

దాదాపు ఐదు దశాబ్దాలపాటు పీడిత ప్రజాసేవకు అంకితమైన వెంకటపతి గుంటూరు జిల్లా పాత సత్తెనపల్లి తాలూకా ఊటుకూరు గ్రామంలో 1930లో జన్మించారు. వెంకటపతి చిన్న వయసులోనే విప్లవోద్యమం పట్ల ఆకర్షితులయ్యారు. భగత్‌సింగ్, చిట్టగాంగ్ వీరుల ఉరితీత, రెండవ ప్రపంచ యుద్ధకాలంలో ఫాసిజానికి వ్యతిరేకంగా సాగిన ప్రచారం, క్విట్ ఇండియా ఉద్యమం ఆయనను ప్రభావితం చేశాయి. ఆ కాలంలో బ్లాక్ మార్కెట్‌కు వ్యతిరేకంగా సాగిన పోరాటంలో వెంకటపతి పాల్గొన్నారు. 1946లో ఆయన కమ్యూనిస్ట్‌పార్టీ సభ్యత్వాన్ని స్వీకరించి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారు. కాంగీ నిర్బంధ విధానాల వల్ల 1948నుండి ఆయన ఐదేళ్ళపాటు అజ్ఞాత జీవితం గడిపారు. 1953లో వెంకటపతి ఊటుకూరు సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆ ఏడాదే ఆయన బంజరు భూములకోసం పోరాటం నడిపి 10 నెలలపాటు జైలుశిక్షకు గురయ్యారు. 1964లో మార్క్సిస్టు పార్టీ నిర్మాణం కొరకు కృషిచేశారు. 1964లోనే అధిక శిస్తులకు వ్యతిరేకంగా సత్యాగ్రహం జరిపి 3 నెలలపాటు జైలుశిక్షకు గురయ్యారు. 1971లో వెంకటపతి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1980లో సి.పి.ఐ(ఎం) గుంటూరుజిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యునిగానూ, రైతుసంఘ రాష్ట్ర ఉపాధ్యక్షునిగానూ వెంకటపతి బాధ్యతలను నిర్వర్తించారు. 1981లో సత్తెనపల్లి నియోజకవర్గం నుండి మార్క్సిస్టుపార్టీ అభ్యర్థిగా ఎన్నికై అసెంబ్లీ వేదికపై పార్టీ వాణిని సమర్థవంతంగా వినిపించారు.

ఏసిరెడ్డి నరసింహారెడ్డి

తెలంగాణా పోరాట యోధులు, సి.పి.ఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఏసిరెడ్డి నరసింహారెడ్డి 1930వ సంవత్సరంలో వరంగల్ జిల్లా జనగామలోని మార్మాముల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. విద్యార్థి దశలోనే నైజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ ఉద్యమంతోను, కమ్యూనిస్టు పార్టీతోను సంబంధం పెట్టుకున్నారు. ప్రజలపై తీవ్ర నిర్బంధం కొనసాగుతున్న కాలంలోనే తెలంగాణాలో "క్విట్ కాలేజి" పిలుపునందుకొని మెట్రిక్యులేషన్‌కు స్వస్తి చెప్పి పోరాటంలో పాల్గొన్నారు. హైదరాబాద్ స్టేట్‌ను యూనియన్‌లో కలపాలని ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో ఆలేరులో 1947లో నైజాం పోలీసుల కాల్పులలో తీవ్రంగా గాయపడ్డారు. నాలుగు నెలల నిర్బంధాన్ని తట్టుకొని విడుదలైన అనంతరం తొమ్మిది సంవత్సరాలు రహస్య జీవితం గడిపారు. 1964లో పార్టీ చీలినపుడు జనగామ తాలుకా ఉద్యమం రివిజనిజం వైపుకు పోకుండా ప్రధానపాత్ర వహించారు. 1964లో దేశవ్యాపితంగా కమ్యూనిస్టు పార్టీ నాయకులను అరెస్టు చేసినపుడు ఏసిరెడ్డిని కూడా 16 నెలలు జైలు లో నిర్బంధించారు. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా దీర్ఘకాలం పని చేశారు. 1985లో జనగామ నుండి ఎం.ఎల్.ఎ.గా గెలుపొంది ప్రజా సమస్యలపై విశేషంగా పనిచేశారు. చిన్ననాటి నుండి లక్ష్యానికి అంకితమై ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని చివరివరకు మార్క్సిజం లెనినిజం ఆశయానికి కృషి చేశారు. వ్యవసాయ కార్మికుల పక్షాన, కార్మికుల పక్షాన జీవితాంతం నికరంగా నిలబడి పోరాడారు.

ఎన్.వి. భాస్కరరావు

సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన భాస్కరరావు విద్యార్థి దశలోనే స్వాతంత్రోద్యమంలో పాల్గొంటూ వామపక్ష భావాలవైపు ఆకర్షితులయ్యారు. తెలంగాణా సాయుధ పోరాట కాలంలో ముఖ్యమైన నాయకులకు కొరియర్‌గా పనిచేశారు. ఉమ్మడి కమ్యూనిస్టుపార్టీ కార్యాలయ కార్యదర్శి బాధ్యతను 1964 వరకు నిర్వహించారు. 1964లో సి.పి.ఐ(ఎం) ఏర్పడ్డాక ఆయన పార్టీ రాష్ట్ర కమిటి సభ్యునిగా, హైదరాబాద్ నగర కార్యదర్శిగా ఎన్నికై ఆ బాధ్యతలను చివరి క్షణం వరకు నిర్వహించారు. 1970లో సి.ఐ.టి.యు. రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1964 -66 మధ్య ఒకసారి, 1974 రైల్వే సమ్మె సందర్భంగా ఒకసారి ఆయనను పోలీసులు నిర్బంధించారు. 1977లో అత్యవసర పరిస్థితి కాలంలో ఆయన అజ్ఞాతవాసం గడిపారు. 1980లో సి.ఐ.టి.యు. ప్రతినిధివర్గ సభ్యునిగా సోవియట్ రష్యాను సందర్శించారు. పార్టీలో పని చేస్తూనే బి.కాం. పూర్తి చేసి న్యాయశాస్త్ర పట్టా పుచ్చుకున్నారు. హైకోర్టులోనూ, లేబర్ కోర్టులోనూ న్యాయవాదిగా పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. సనత్‌నగర్ నియోజక వర్గం నుండి ప్రజాతంత్రవాదుల సంఘం ఉపాధ్యక్షులుగా రెండుసార్లు శాసనసభకు పోటీ చేశారు.

అరిబండి లక్ష్మీనారాయణ

నల్గొండ జిల్లా నేరేడుచర్ల మండలం పెంచికలదిన్నె గ్రామంలో జన్మించిన అరిబండి 1942లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. అప్పటినుండి నైజాం నిరకుంశత్వానికి వ్యతిరేకంగా కొనసాగిన ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారు. 1945లో తను చేస్తున్న ఉపాధ్యాయ వృత్తికి రాజీనామా చేసి ఆంధ్రమహాసభ ఉద్యమంలో చేరారు. నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ఆంధ్రమహాసభలో చురుకైన పాత్ర నిర్వహించారు. వెట్టిచాకిరీకి, జమిందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించారు. ముఖ్యంగా తడకమళ్ళ పరిధిలో జరిగిన ఉద్యమానికి నాయకత్వం వహించారు. 1947 సెప్టెంబర్‌లో మిర్యాలగూడ పరిధిలోని దుగ్గిపల్లి, కంపసాగర్ ప్రాంతాల్లో భూపోరాటం జరిపి పేదలకు భూమి పంపిణీ చేశారు. 1952-53 సంవత్సరాలలో పెత్తందార్లు అరిబండిపై జరిపిన దాడిలో ఆయన చేతి వ్రేళ్ళకు తీవ్రగాయాలయ్యాయి. 1953 ఎన్నికల అనంతరం అండర్‌గ్రౌండ్ నుండి బయటకు వచ్చారు. అప్పటినుండి 1967 వరకూ తాలూకా కార్యదర్శిగా పనిచేశారు. 1964లో కమ్యూనిస్టు పార్టీలో చీలిక వచ్చినపుడు మార్క్సిస్టు పార్టీవైపు నిలిచారు. తుదిశ్వాస విడిచే వరకూ పార్టీ సభ్యునిగా కొనసాగారు. 1978, 1985 సంవత్సరాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మిర్యాలగూడ నియోజకవర్గం నుండి మార్క్సిస్టుపార్టీ తరపున శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్రకమిటీ సభ్యునిగా, నల్గొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యునిగా పదేళ్ళకుపైగా బాధ్యతలు నిర్వర్తించారు. 1998 ఆగస్టు 10న హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉదయం రెండుగంటలకు తుదిశ్వాస విడిచారు.

మానికొండ సూర్యావతి

ఆదర్శ కమ్యూనిస్టు మానికొండ సుబ్బారావు సతీమణిగా, జీవిత సర్వస్వాన్నీ కమ్యూనిస్టు ఉద్యమానికి ధారపోసిన త్యాగశీలి శ్రీమతి సూర్యావతి. కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన అతివాద, మితవాద పెడ ధోరణులను అధిగమించి మార్క్సిజం - లెనినిజం సూత్రాలకు కట్టుబడటమే కాకుండా, కృష్ణా జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమించారు. 1978లో పార్టీ రాష్ట్ర కమిటీకి ఎన్నికయ్యారు. 1948-51ల మధ్య, 1964లోనూ మానికొండ దంపతులిరువురూ జైలుశిక్ష అనుభవించారు. రాష్ట్రంలో మహిళా ఉద్యమ నిర్మాతలలో ఒకరైన శ్రీమతి సూర్యావతి తొలిరోజులలో సమాజం నుంచి, పెత్తందార్ల నుంచి దాడులనూ, అవమానాలనూ ధైర్యంగా ఎదుర్కొన్నారు. నిరాడంబరత, నిస్వార్థ పరాయణత్వం, త్యాగశీలతకు మారుపేరుగా అందరి మన్ననలనూ అందుకొన్నారు. శ్రీమతి సూర్యావతి పరిపాలనా రంగంలో కూడా తమశక్తి చూపించారు. మేజర్ పంచాయితీ నందమూరు సర్పంచ్‌గా విశేషమైన సేవ చేశారు. 1987లో ప్రజలు, పార్టీ కోరిక మేరకు ఉంగుటూరు మండలాధ్యక్షురాలిగా, ఆరోగ్యాన్ని సైతం లెక్క చేయకుండా అనేక ఆదర్శ కార్యక్రమాలు నిర్వహించారు. 1940వ దశకంలో కృష్ణాజిల్లాలో మహిళలను సంఘటితపరిచి ఉద్యమ నిర్మాణం గావించడంలోనూ, రాష్ట్ర మహిళా ఉద్యమానికి రూపురేఖలు కల్పించడంలోనూ ఆమె ప్రముఖ పాత్ర వహించారు. 1941లో మహిళా సంఘం, కృష్ణాజిల్లా కార్యదర్శిగానూ, 1947లో రాష్ట్ర కార్యదర్శిగానూ ఇతోధికంగా పనిచేశారు. 1958లో మొదటి శాసనమండలి సభ్యురాలిగా ఎన్నికైనారు. శ్రీమతి సూర్యావతి కుటుంబం మొత్తం పార్టీకి సంబంధించిన వారే. విప్లవ సూత్రాలు, నిబద్ధతకు అన్ని వేళలా కట్టుబడి వుండటం, సూత్రాల విషయంలో నిక్కచ్చిగా వుండటం శ్రీమతి సూర్యావతి ప్రత్యేకత. కార్యకర్తలతో ఎల్లవేళలా ఆత్మీయంగా మెలుగుతూ సూర్యావతమ్మగా నిలిచారు.

మాలకొండారెడ్డి



తమ దౌర్జన్యాలు, అరాచకాలకూ, సి.పి.ఎం. అడ్డుపడుతోందని కక్షగట్టి రాడికల్ గూండాలు 1985 మార్చి 28వ తేదీ సాయంత్రం ఆరు గంటల ప్రాంతంలో మాలకొండా రెడ్డిని పైశాచికంగా హత్యచేశారు. శ్రీ మాలకొండారెడ్డి నిరుపేద కుటుంబంలో జన్మించారు. ఆయన తండ్రి వంతెనపల్లి కొండారెడ్డి రైల్వే గూడ్స్ షెడ్‌లో ముఠా కార్మికునిగా పనిచేసేవారు. 1952లో మాలకొండారెడ్డి నెల్లూరులోని డాక్టర్ రామచంద్రారెడ్డి ప్రజా వైద్యశాలలో కాంపౌండర్‌గా చేరారు. 1955లో అవిభక్త కమ్యూనిస్టు పార్టీ సభ్యుడయ్యాడు. పార్టీ చీలిక అనంతరం 1969లో ప్రజా వైద్యశాలలో తన వృత్తిని విడిచిపెట్టి పూర్తికాలం కార్యకర్తగా విప్లవ ఆశయానికి అంకితమయ్యారు. 1977 నుండి సి.పి.ఎం. నెల్లూరు పట్టణ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. 1981లో నెల్లూరు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యునిగా, రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. మున్సిపల్ కౌన్సిలర్‌గా ఎన్నికై పేదలకు అనేక పనులు చేసిపెట్టారు. ఆనాటి మాలకొండారెడ్డి అంతిమ యాత్రలో 30 వేల మందికిపైగా పాల్గొనడం ఆయన పట్ల ప్రజాభిమానాన్ని వెల్లడిచేసింది.

ఏలూరి లక్ష్మీ నారాయణ

సి.పి.ఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వ్యవసాయక కార్మిక నాయకులు ఏలూరి లక్ష్మీనారాయణ (58) 1992 ఏప్రిల్ 17-19 తేదీలలో బీహార్‌లోని సమస్తిపూర్‌లో జరిగిన అఖిలభారత వ్యవసాయకార్మిక సంఘం మహాసభల్లో పాల్గొని తిరిగివస్తుండగా వడదెబ్బకుగురై కలకత్తాలో ఆసుపత్రిలో చేరి 25న కన్నుమూశారు. ఖమ్మం జిల్లా మండల కేంద్రమైన కామేపల్లిలో ధనిక రైతు కుటుంబంలో 1933 నవంబర్ 6న ఆయన జన్మించారు. తన పదహారవ ఏటనే ప్రచారకుడిగా, కార్యకర్తగా పార్టీ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1952లో పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. ప్రజాసమస్యలను తీసుకుని పని చేయడం ద్వారా సిద్ధాంతాన్ని, ఆచరణను కలగలుపుకుని తన రాజకీయ స్థాయిని, నిర్మాణ శక్తిని పెంచుకున్నారు. పార్టీ ఇల్లెందు తాలూకా కార్యదర్శి స్థాయినుంచి రాష్ట్ర కమిటీ సభ్యుని స్థాయికి అంచెలంచెలుగా ఆయన ఎదిగారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా, అఖిల భారత సంఘ కౌన్సిల్ సభ్యుడిగా పలు బాధ్యతలు నిర్వహించారు. వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు, పాలేర్ల జీతాలు, గిరిజన కార్మికుల తునికాకు కూలీరేట్లు, పుల్ల నరుకుడు కూలి రేట్లు తదితర సమస్యలపై ఆయా తరగతుల ప్రజలను సంఘటితపరిచి ఉద్యమాలు నిర్వహించడంలో లక్ష్మీనారాయణ కార్మిక ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో చేసిన కృషి మరువరానిది. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు.

సత్తిరాజు

విశాఖపట్నం ట్రేడ్ యూనియన్ ఉద్యమం, పార్టీ ఎడాపెడ ధోరణుల వల్ల బాగా దెబ్బతిన్నది. ఆ విచ్ఛిన్నాన్ని ప్రతిఘటించి సి.ఐ.టి.యు.ను, సి.పి.ఐ.(ఎం)ను అచంచల దీక్షతో కాపాడి అభివృద్ధి చేసిన యోధులు సత్తిరాజుగారు. ఈయన 1981లో పార్టీ జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆ ఏడాది చివరిలోనే రాష్ట్ర కమిటీలోకి తీసుకున్నారు. 1983లో ఆయన మరణించారు.

సోలమన్ రాజు

సోలమన్‌రాజు 1922లో ప.గో.జిల్లా నర్సాపురం తాలూకా పండిత విల్లూరులో దళిత వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు. ఎస్.ఎస్.ఎల్.సి. వరకు ఆయన విద్యనభ్యసించారు. విద్యార్థి ఫెడరేషన్‌లో ఆయన పనిచేశారు. కుల వివక్షను ఆయన ఆ రోజుల్లోనే ఎదిరించారు. దళితులకు చలివేంద్రాల్లో గెడబద్దలతో నీరుపోయడాన్ని ఆయన నిలదీశారు. 1942లో ఆయన రాయల్ ఇండియన్ నేవీలో చేరారు. నావికాదళంలో వుండగా కా॥ సాలమన్‌రాజుకు కమ్యూనిస్టులతో సంబంధాలు ఏర్పడ్డాయి. రెండేళ్ల అనంతరం ఆయన ఉద్యోగాన్ని వదులుకుని 1945లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. 1948లో సోలమన్ రాజుపై ప్రభుత్వం అరెస్ట్ వారెంట్ జారీ చేయగా రెండేళ్ళు అయన అజ్ఞాతవాసం గడిపారు. ఆచంట నియోజక వర్గం నుండి సోలమన్‌రాజు శాసనసభకు మార్క్సిస్టు పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓడిపోయారు. 1978లో నెల్లూరులో జరిగిన పార్టీ రాష్ట్ర మహాసభలో కా॥ సోలమన్‌రాజు రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నుకోబడ్డారు.

ఎ. వెంకటస్వామి

రాష్ట్రంలో ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతల్లో అగ్రగణ్యులు. మార్క్సిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, అప్పారి వెంకటస్వామి(70) తీవ్ర అనారోగ్యంతో 2001 మార్చి 21న కన్నుమూశారు. యు.టి.ఎఫ్. ఆవిర్భావంనుండి 25ఏళ్లపాటు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. ఐక్య ఉపాధ్యాయ మాసపత్రిక ప్రధాన సంపాదకులుగా కూడా వ్యవహరించారు. ఉపాధ్యాయ హక్కులకోసం సాగిన పలు పోరాటాలకు ఆయన నాయకత్వం వహించారు. ఉపాధ్యాయ వర్గంలో మంచిపేరు, ప్రతిష్టలు సంపాదించారు. ఆయనకు భార్య,కుమారుడు, కుమార్తె వున్నారు.



విద్యుత్ ఉద్యమంలో నేలకొరిగిన సిపిఎం కార్యకర్తలు

రామకృష్ణ

విద్యుత్ ఉద్యమం సందర్భంగా చంద్రబాబు ప్రభుత్వ కర్కశత్వానికి బషీర్‌బాగ్ చౌరస్తాలో బలైన ముగ్గురు యువకిశోరాల్లో సత్తెనపల్లి రామకృష్ణ ఒకరు. రజకసంఘం రాష్ట్ర కన్వీనర్, సిపిఐ(ఎం) కార్యకర్త అయిన రామకృష్ణ 2000 ఆగస్టు 28న ఛలో అసెంబ్లీ సందర్భంగా పోలీసుల లాఠీఛార్జీలో తలపగిలి ఆసుపత్రిలో 12 రోజుల పాటు మృత్యువుతో పోరాడి చివరికి సెప్టెంబర్ ఎనిమిదిన కన్నుమూశారు. అమరుడు రామకృష్ణ (35) ఒక పేద రజక కుటుంబంలో జన్మించాడు. కష్టాల మధ్య పెరిగాడు. కష్టజీవుల కోసం మార్క్సిస్టు పార్టీలో పూర్తికాలం కార్యకర్తగా పనిచేయడానికి ముందుకొచ్చాడు. రజకుల సమస్యలపై పోరాటాలు నిర్వహించాడు. పార్టీ ఇచ్చిన ప్రతి పిలుపులోనూ పాల్గొని సమరశీలునిగా పేరు తెచ్చుకున్నారు. పార్టీ అప్పజెప్పిన పని అయిపోయేంతవరకు నిద్ర పోయేవాడు కాదు. ఆయన కుటుంబం కూడా పార్టీకి అంకితమై పనిచేస్తున్న కుటుంబం. రామకృష్ణ చనిపోయిన విషాదకరమైన సమయంలో సైతం ఆయన తండ్రి వెంకటయ్య దు:ఖాన్ని ఆపుకొని ఇలా అన్నారు. "ప్రభుత్వం విపరీతంగా పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని నా కుమారుడు రామకృష్ణ కోరుకున్నాడు. అందులో భాగంగానే 'ఛలో అసెంబ్లీ'లో పాల్గొన్నాడు. అక్కడికొచ్చిన వారిపై చంద్రబాబు ప్రభుత్వం నా కొడుకును లాఠీలతో కొట్టి చంపించింది. ఇప్పుడు కాకపోతే మరో 20 యేళ్లకైనా చనిపోవాల్సిందే. కాకపోతే మంచిపని కోసం నా బిడ్డ రామకృష్ణ అమరుడయ్యాడన్న తృప్తి నాకు మిగిలింది." రామకృష్ణ మృతి నిండుచూలాలైన వీరవనిత మంగమ్మకు తీరని గుండెకోతను కలిగించింది. లాఠీలకు తల పోటీనిచ్చి ఆహుతైన అమరుడు రామకృష్ణ నిజంగా ధన్యజీవి.

మీ త్యాగం వృధా కాదు..
మీ నెత్తురు ఇంకిపోదు...

విష్ణువర్ధన్‌రెడ్డి

విద్యుత్ ఉద్యమపథంలో పోలీసుల తూటాలకు నేలకొరిగిన ముగ్గురు యువకిశోరాల్లో విష్ణువర్ధన్‌రెడ్డి ఒకరు. మెదక్ జిల్లా మాచిన్‌పల్లిలో నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన విష్ణువర్ధన్‌రెడ్డి సిఐటియులో చేరి అనతి కాలంలోనే మంచి కార్యకర్తగా పేరు తెచ్చుకున్నారు. బతుకుదెరువు కోసం హైద్రాబాద్ నగరానికి వచ్చిన విష్ణువర్ధన్‌రెడ్డి కుత్బుల్లాపూర్‌లోని వెంకటరామిరెడ్డి నగర్‌లో ఉంటూ ఓ ప్రయివేటు కంపెనీలో పనిచేస్తుండేవాడు. కష్టజీవులకు అండదండగా నిలిచే ఎర్రజెండా అదే సిఐటియు అని విశ్వసించిన విష్ణువర్ధన్‌రెడ్డి ప్రతి ఆందోళనా కార్యక్రమంలోనూ చురుగ్గా పాల్గొనేవాడు. 'ఆగష్టు 28న ఛలో అసెంబ్లీ'లో ఉత్సాహంగా పాల్గొన్న విష్ణువర్ధన్ రెడ్డి పోలీసుల అమానుష కాల్పుల్లో పొత్తి కడుపులోంచి తూటాలు దూసుకెళ్లడంతో అక్కడికక్కడే కుప్ప కూలాడు. నెత్తురోడుతున్న ఆయన్ని ఆసుపత్రికి తరలించేలోపే కన్ను మూశాడు. ఆర్థిక ఇబ్బందులకు తాళలేక తన పెద్ద కుమారుడు ఆత్మహత్య చేసుకోవడంతో ఆ తల్లిదండ్రులకు విష్ణువర్ధన్ రెడ్డి ఏకైక దిక్కుగా మిగిలాడు. పెద్ద కుమారుని మృతి నుండి ఇంకా కోలుకోక ముందే అంటే కేవలం 15 రోజుల వ్యవధిలోనే విష్ణువర్ధన్ రెడ్డిని నిరంకుశ చంద్రబాబు ప్రభుత్వం బలి తీసుకుంది. కొండంత ఆధారంగా భావించిన రెండవ కొడుకు కూడా గతించడంతో ఆ వృద్ధ తల్లిదండ్రులు అనుభవించిన మనోవ్యధ చెప్పనలవి కాదు. ప్రజల కోసం పోలీసుల తూటాలకు ప్రాణాలను అర్పించిన ధీరుడు విష్ణువర్ధన్ రెడ్డి.

లాల్ సలామ్!!

దరిలేని బానిస చాకిరి
నరహంతకుల గూండాగిరి
అరికట్టుతూ హతమార్చుతూ
పోరాడి నేలకు ఒరిగిన రణధీరులారా
లాల్‌సలామ్

చిరశాంతి భువి నిండాలని
నరజాతి కలపండాలని
యుగస్రష్టలై - కమ్యూనిస్టులై
పోరాడి నేలకు ఒరిగిన ధృవతారలారా
లాల్‌సలామ్

ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ ఖిల్లా

పి.సోమయ్య
సిపిఎం ఖమ్మం జిల్లా నాయకులు

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు ఉద్యమంలో ఖమ్మం జిల్లాకు గర్వించదగిన స్థానము, వారసత్వము ఉన్నది. నైజాం సంస్థానాన్ని బద్దలుకొట్టి వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా దున్నేవానికే భూమి కోసం పోరాడింది కమ్యూనిస్టులు. ఈ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి వీర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన స్థానమున్నదనడంలో అతిశయోక్తి లేదు. సర్వదేవభట్ల రామనాథం, చిర్రావూరి లక్ష్మీనర్సయ్య, నల్లమల గిరిప్రసాద్, మంచికంటి రామ్‌కిషన్‌రావు, వట్టికొండ రామకోటయ్య సోదరులు (వట్టికొండ నాగేశ్వరరావు, కాంతయ్య) తదితరులు ఈ జిల్లాకు చెందిన వీరతెలంగాణా గెరిల్లా యోధులు. తెలంగాణా సాయుధ పోరాటంలో భాగంగా ఖమ్మం జిల్లాకు విస్తరించి ఉన్న లక్షా 50 వేల ఎకరాల భూస్వామి జెన్నారెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి, నాగులవంచ, పిండిప్రోలు తదితర గ్రామాలలో దొరలకు వ్యతిరేకంగా వారి ఘడీలలో ఉన్న ధాన్యాన్ని కొల్లగొట్టి వ్యవసాయ కార్మికులకు పంచడం జరిగింది. వేల ఎకరాల భూమిని భూమిలేని పేద, వ్యవసాయ కార్మికులకు పంచడంలో ఈ పోరాటం ముఖ్య భూమికను పోషించింది. ఈ పోరాటంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయక నాలుగు వేల మంది అమరులయ్యారు. మచ్చా వీరయ్య, సోయం గంగులు, గంగవరపు శ్రీనివాస్, రావులపల్లి సీతారామయ్య, శేషగిరిరావు, ఇంకా అనేక మంది పోరాట యోధులను అందించిన ఘనత ఖమ్మం జిల్లాకు ఉన్నది. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక ఆందోళనలను, ఉద్యమ నిర్మాణంలో ఎదురైన అనేక ఆటుపోట్లను ఎదుర్కొని బలవత్తరమైన ఉద్యమంగా నిలబెట్టడంలో ప్రధానంగా పైన పేర్కొన్న పోరాటాలు, ఆ పోరాటాలలో అమరులైన వారి త్యాగాల ఫలితమే ఈ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తున్నదనడంలో సందేహం లేదు.

సిపిఐ(ఎం) ఆవిర్భావం : దేశ వ్యాప్తంగా కమ్యూనిస్టు ఉద్యమంలో భాగంగా 1964, 1968 సంవత్సరంలో మితవాద, అతివాద సైద్ధాంతిక పోకడల ప్రభావం ఈ జిల్లాపై పడింది. మితవాద సైద్ధాంతిక పోకడ కంటే అతివాద సైద్ధాంతిక పోకడే జిల్లా కమ్యూనిస్టు ఉద్యమంపై బాగా ప్రభావం పడేసింది. ఆ మేరకు కమ్యూనిస్టు ఉద్యమం కొంత మేరకు నష్టానికి గురయింది. జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రారంభ కమ్యూనిస్టులుగా ఉన్న చిర్రావూరి, వట్టికొండ నాగేశ్వరరావు ఇద్దరూ దేశవ్యాప్త అతివాద, మితవాద చీలికలలో సిపిఐ(ఎం)వైపే మొగ్గు చూపి నిలబడటం ఈ జిల్లా మార్క్సిస్టు పార్టీ గర్వించదగిన ప్రముఖ అంశంగా పేర్కొనవచ్చు. దాదాపు 18 సంవత్సరాల పాటు జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉన్న చిర్రావూరి సారధ్యంలో మంచికంటి, పర్సా, బోడేపూడి, రావెళ్ళ, చింతలపూడి జగ్గయ్య, కె.ఎల్., రాయల వీరయ్య, బోజెడ్ల వెంకటనారాయణ, ఏలూరి లక్ష్మీనారాయణ, టి.వి.ఆర్.చంద్రం, బండారు చంద్రరావులు జిల్లా ఉద్యమాన్ని సమున్నతంగా నిలబెట్టడంలో అద్వితీయమైన కృషి చేశారు. 1962వ సంవత్సరంలో చైనా వార్ సందర్భంగా పై నాయకత్వం మొత్తాన్ని దేశవ్యాప్త అరెస్టులలో భాగంగా జైళ్లల్లో పెట్టగా డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి, బోడేపూడి రాధాకృష్ణలు జిల్లా పార్టీ ఉద్యమాన్ని నిలబెట్టడంలో పౌర హక్కుల సంఘం పేరుతో జిల్లా అంతా విస్తృత పర్యటన జరిపి విశేషమైన కృషి జరిపారు. చిర్రావూరి 20 సంవత్సరాల పాటు ప్రజాప్రతినిధిగా, మున్సిపల్ చైర్మన్‌గా (ఖమ్మం పట్టణ) నీతివంతమైన పరిపాలన అందించి, ఉద్యమ పెరుగుదలలో ప్రభావం చూపించారు.

70వ దశకం ప్రారంభంలో ఖమ్మం జిల్లా ముఖ్యమైన చీలికను ఎదుర్కొంది. ఈ చీలిక జిల్లా వ్యాప్త ప్రభావం కంటే కేవలం ఖమ్మం తాలూకాపై మాత్రమే పడింది. ఈ చీలికకు రజబ్ అలీ నాయకుడుగా ఉండి పార్టీని విచ్ఛిన్నం చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేశారు. ఈ చీలిక ప్రభావం నుండి ఖమ్మం తాలూకా ఉద్యమాన్ని కాపాడటంలో రాష్ట్ర నాయకత్వంలో ఉన్న మోటూరు హనుమంతరావు జిల్లా పార్టీ నాయకత్వానికి తగిన సమయంలో ప్రత్యక్షంగా సలహాలను ఇచ్చి ఉద్యమాన్ని నిలబెట్టారు. రజబ్ అలీ చీలిక వర్గం ఖమ్మం తాలూకాలో రాయల

భోగాలు, భాగ్యాలు త్యాగాలు గావించి దేశ ఖ్యాతిని నిల్ప దీక్షబూనితిరయ్యా!

ఖమ్మం జిల్లా అమరవీరులు

<u>బి.శేషయ్య:</u>

<u>కట్టా రామకోటయ్య:</u>

<u>బోడేపూడి పున్నయ్య:</u> ముగ్గురిదీ స్వగ్రామం చిరునోముల. శేషయ్య నాయకత్వాన గల దళంలో రామకోటయ్య ముఖ్య సభ్యుడు. పాల్వంచ తాలూకా యానంబెల్లి అడవులలో కొంఢకుడిని వాగువద్ద దళాన్ని మిలటరీ చుట్టుముట్టింది. దళంలోని మిగతా సభ్యులు తప్పించుకునేందుకు వీలుగా యీ ఇద్దరూ సైన్యం మీద కాల్పులు సాగిస్తూ సైన్యం దృష్టిని తమవైపే మరల్చుకున్నారు. మిగతా దళ సభ్యులు తప్పించుకున్నారు. ఈ ఇద్దరి వద్ద మందుగుండు అయిపోవడంతో శత్రువు వీళ్లని పట్టుకుని రహస్యాలు రాబట్టేందుకు మూడు రోజులు దుర్మార్గంగా హింసించారు. అయినా ఒక్కమాట కూడా బైటకి రానివ్వకపోయేసరికి వీరిద్దరినీ సైన్యం కాల్చిచంపింది. అదే గ్రామానికి చెందిన బోడేపూడి పున్నయ్యను కూడా కాల్చి చంపారు.

<u>రౌతు నాగయ్య:</u> కంభంపాడు

<u>వేగుంట నారాయణ:</u> ఖానాపురం, కడలూరు జైలులో క్షయ వ్యాధితో మృతిచెందాడు.

<u>కుక్కా వెంకటేశ్వర్లు:</u> ఖానాపురం

<u>వేగుంట జోగయ్య:</u> - ఖానాపురం - కడలూరు జైలులో పోలీసు కాల్పులకు ఆహుతైనాడు.

<u>కొలికొండ రాఘవయ్య:</u> కుర్నవెల్లి - 1950 ఆగస్టు లేదా అక్టోబరు 11న

<u>బుచ్చయ్య:</u> ఏనుకూరు

<u>దేవభక్తుని నర్సయ్య:</u> గండగలపాడు

<u>తాళ్లూరి కోదండరామయ్య:</u> లచ్చుగూడెం

<u>మట్టా ముసలప్ప:</u> లచ్చుగూడెం, పెంటపల్లి - 1950 మార్చి 16న

<u>ఇద్దరు దళ సభ్యులు:</u> దమ్మపేట - 1950 ఏప్రిల్ 26

<u>ఎలమందల చంద్రయ్య:</u> అల్లపాడు - 1950

వీరయ్య, బోజెడ్ల వెంకటానారాయణ మరికొంతమంది ముఖ్యులపై తరచూ దాడులు చేస్తూ ఉద్యమాన్ని పరిష్కరించేందుకు ప్రయత్నం చేయగా, ప్రజాసమీకరణతో తిప్పికొట్టగలిగారు.

వెంగళరావు నిర్బంధాలను ఎదుర్కొని పురోగమించిన మార్క్సిస్టు పార్టీ

నిరంతరం ప్రజాసమస్యలపై నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలను మార్క్సిస్టు పార్టీ నిర్వహిస్తూ విజయాలను సైతం సాధిస్తున్నది. అట్టడుగున ఉన్న వ్యవసాయ కార్మికులను సమీకరించి చేసిన కూలీ పోరాటాలు జిల్లా ఉద్యమ చరిత్రలో కలికితురాయిగా ఉన్నాయి. భూమి భుక్తి పోరాటాలలో నాటి వెంగళరావు ప్రభుత్వ నిర్బంధ పాశవికాన్ని ఎదుర్కొని వ్యవసాయ కూలీలను సమీకరించి గణనీయమైన పోరాటాలు జరిగాయి. ఈ పోరాటాలలోనే వెంగళరావు, ఉపేంద్రయ్య ముష్కరుల దాడికి గండ్లూరి కిషన్‌రావు, ముక్కా చిననర్సయ్య, బొల్లెద్దు రామనాథం, పెరుమాళ్ల చంద్రయ్య, గండ్ల వీరభద్రారెడ్డి, కోయ బాబులాంటి ఆణిముత్యాల్లాంటి నాయకులను, కార్యకర్తలను కోల్పోయాము. వెంగళరావు ప్రభుత్వ ఈ దమన నీతిని, నిర్బంధ చర్యలను ఎదుర్కొని పార్టీని నిలబెట్టడానికి నాడు అనేక నిర్బంధ వ్యతిరేక సభలు జరిగాయి. పాలకుల దమన నీతిని ఎండగట్టడం జరిగింది. చైతన్యవంతమైన ఖమ్మం జిల్లా ప్రజలు ఈ దాడులను తిప్పికొట్టి నాయకులను కోల్పోయిన నష్టాలను సైతం భరించి నాటి ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో కంటికి రెప్పలా కాపాడుకున్నారు. వెంగళరావు ప్రోత్సాహంతో ఖమ్మంలో అరాచక శక్తులు తెల్దారుపల్లి నివాసి, మార్క్సిస్టు నాయకుడు తమ్మినేని సుబ్బయ్యపై దాడి చేశారు. నిష్కళంక ప్రజాసేవకులుగా, దేశభక్తులుగా పేరొందిన కమ్యూనిస్టు నాయకులు మంచికంటి, చిర్రావూరి చేతులకు బేడీలు వేసి ఖమ్మం పట్టణ నడివీధులలో తిప్పి వెంగళరావు తన కమ్యూనిస్టు వ్యతిరేక పైశాచికత్వాన్ని నిరూపించుకోగా, రాష్ట్ర వ్యాప్తంగా ప్రజానీకం తమ నిరసనను అనేక రూపాలలో ఎలుగెత్తి ఈ దుర్మార్గాన్ని ఖండించింది. నాటి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ దీన్ని ఖండించింది. సింగరేణి మండలంలో అమరజీవి ఏలూరి ఆధ్వర్యంలో జరిగిన గిరిజన కౌలుదార్ల రైతాంగ పోరాటం గిరిజనులకు భూములను సాధించిపెట్టింది.

నరహంతక నక్సలిజాన్ని తిప్పికొట్టిన సిపిఐ (ఎం) : జిల్లా సమైక్యత, సమగ్రత, శాంతి భద్రతల రక్షణకు నిలబడింది మార్క్సిస్టు పార్టీ. గత 20 సంవత్సరాల నుండి భద్రాచలం గిరిజన ఉద్యమంపై నక్సలైట్లు చేస్తున్న దాడులను సిపిఐ(ఎం) ప్రజా సమీకరణతో తిప్పికొట్టింది. ధైర్యసాహసాలతో పీపుల్స్‌వార్ హత్యాప్రయత్నాలను ఎదుర్కొన్నది. ఈ దుష్ట శక్తులతో జరిగిన ప్రతిఘటనలలోనే మెరికల్లాంటి బండారు చందర్‌రావు, భీష్మారావు, శ్యామల వెంకటరెడ్డి, పులిరామయ్య, మడివి యాకయ్య, వినోదరావు, రవికుమార్, యడవెల్లి పద్మాకర్‌రెడ్డి, భాగం రామనర్సయ్యలను పార్టీ కోల్పోయింది.

అమరవీరుల బాటలో పయనిద్దాం : బిజెపి, తెలుగుదేశం ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజలను సమీకరించడానికి సిపిఐ (ఎం) సిద్ధమవుతున్నది. ఈ నేపథ్యంలో 2000 ఆగస్టులో రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ఉద్యమంలో ఖమ్మం జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం ఖమ్మం పట్టణ యువకిశోరం సత్తెనపల్లి రామకృష్ణను కోల్పోయింది. అయినప్పటికీ మొక్కవోని దీక్షతో మరింత రెట్టించిన ఉత్సాహంతో రానున్న విద్యుత్ ఉద్యమంలో మరింత పట్టుదలతో జిల్లా కమ్యూనిస్టు ఉద్యమం సిద్ధంకాబోతున్నది. దివాళాకోరు ప్రపంచ బ్యాంకు విధానాల వలన వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతు, వ్యవసాయ కార్మికులను సమీకరించి వారి సమస్యల పరిష్కారం కోసం జిల్లాలో సిపిఎం పట్టువిడుపులు లేని పోరాటాలను, వామపక్షాలను సమీకరించడం ద్వారా కొనసాగించడానికి సిద్ధం కాబోతున్నది. అఖిల భారత వ్యవసాయ, రైతు మహాసభలను జరపడం ద్వారా లక్షల సంఖ్యలో రైతు కూలీలను సమీకరించి, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం జరిగింది. పారిశ్రామిక రంగంలో హైటెక్ చంద్రబాబు కార్మిక వర్గంపై మోపుతున్న అనేక భారాలను ప్రతిఘటిస్తున్నది. జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత గిరిజనులను సమీకరించి వారి భూముల కోసం రక్షణగా ఉన్న 1/70ని పటిష్టంగా అమలు చేయాలని వారి పోరాటాలకు కొండంత అండగా, దండుగా ఉన్నది. ఫలితంగా 10 వేల ఎకరాల భూమిని గిరిజనులకు దక్కేలా ఉద్యమాలు చేసింది. తునికాకు, కూలి, భూమి పోరాటాలను జయప్రదంగా నిర్వహించింది. కుల వివక్షకు వ్యతిరేకంగా దళితులను సమీకరించి, సామాజిక న్యాయంకై పోరాడుతున్నది. మత సామరస్యం కోసం విద్యార్థి, యువజన, గీత, మహిళ, రజక, క్షౌర, గొర్రెల, మేకల తదితర రంగాల వారి పోరాటాలను సిపిఎం జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్ళడానికి సిద్ధం కాబోతున్నది. రానున్న కాలంలో ప్రజాసమస్యలపై సమరశీల పోరాటాలను అమరవీరుల వారసత్వాన్ని కొనసాగించడానికి జిల్లాలో టిడిపి, కాంగ్రెస్, బిజెపిలకు ప్రత్యామ్నాయంగా వామపక్ష లౌకిక శక్తులను కలుపుకుని భవిష్యత్ ఉద్యమాలకు సిపిఎం శంఖారావం పూరించబోతున్నది. జిల్లాలో సిపిఐ (ఎం) ఇప్పటికే 15 మహాసభలను జరుపుకుని బలమైన శక్తిగా అవతరించింది. హైద్రాబాద్‌లో జరగబోయే సిపిఐ(ఎం) అఖిల భారత మహాసభలు ఖమ్మం జిల్లాలో రానున్న కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా బలంగా మరిన్ని ప్రజా ఉద్యమాలను ముందుకు తీసుకెళ్ళడానికి కార్యకర్తలలో అకుంఠిత దీక్షను, సమరశీలతను పెంపొందించడానికి జిల్లా కమ్యూనిస్టు ఉద్యమానికి మరింత ఊపును, ఉత్సాహాన్ని ఇవ్వబోతాయనడంలో సందేహం లేదు.

ఖమ్మం జిల్లా అమరవీరులు

ఏప్రిల్ 29

మందా అచ్చయ్య: అల్లపాడు, 1950 ఏప్రిల్ 29.

గొర్రెముచ్చు అజరయ్య: వల్లాపురం 1950 ఏప్రిల్ 29

మద్ది రాములు: వల్లాపురం 1950 ఏప్రిల్ 29

మోటారపు రామచంద్రయ్య: స్వగ్రామం గోవిందాపురం. ఖమ్మం, నందిగామ తాలూకాలకు చెందిన మరి నల్గురితోసహా అక్కడికి సమీపంలోనే కాల్చి చంపబడ్డారు.

కంజరి లక్ష్మయ్య: మేడేపల్లి

సామినేని రాములు

వెంకటయ్య: మేడేపల్లి అడవిలో 1950 మేలో కాల్చి చంపారు.

మల్లయ్య: ఏకునూరు అడవులు.

పోచయ్య: ఏకునూరు అడవులు

పర్సా రాజులు: బెండలపాడు, 1950 జూన్ 7

పద్దం ధర్మయ్య: బెండలపాడు, 1950 జూన్ 7

పద్దం రామయ్య: బెండలపాడు,1950 జూన్ 7

చీమల తిరుపతి: బెండలపాడు, 1950 జూన్ 7

పద్మయ్య: బెండలపాడు, 1950 జూన్ 7

పుల్లయ్య: బెండలపాడు, 1950 జూన్ 7

ఒక కోయ కామ్రేడ్: బెండలపాడు వద్ద కాల్చి చంపారు.

మరి నలుగురు:

లింగం: రాజారం అడవులు

జోగప్ప: రాజారం అడవులు

వెంకటస్వామి: రాజారం అడవులు

రామళ్ళ కనకయ్య: గండగలపాడు

లగడపాటి గోపయ్య: దెందుకూరు

నల్లమల్ల గోపయ్య: బ్రాహ్మణపల్లి. జబ్బుపడి వున్న స్థితిలో చందోలులో అరెస్టు చేశారు. కొంతకాలంపాటు వరంగల్ జైలులో నిర్బంధించారు. తర్వాత కాల్చి చంపారు.

నారాయణరెడ్డి, పిచ్చిరెడ్డి: వీరిద్దరిది బ్రాహ్మణపల్లి. వీరు అన్నదమ్ములు ఇరవైఏళ్ళలోపు వయసులోనే ఉద్యమంలో చేరారు. మంచి ఆర్గనైజర్లుగా, కమాండర్లుగా అభివృద్ధి చెందారు. లాలాపురానికి చెందిన సంక్రాంతి రామచంద్రయ్య, ముత్తగూడెనికి చెందిన ఎన్.లక్ష్మీనారాయణలతో బాటు వీరిరువుర్నీ ఖమ్మం జైలు నుండి లచ్చగూడెం అడవులలోకి తీసుకెళ్ళి కాల్చి చంపారు.

గంగు యెల్లయ్య: పూసలపాడు - వ్యవసాయ కార్మిక కామ్రేడ్. కేసినపల్లి అడవులలో కాల్చిచంపారు.

బి.నర్సింహయ్య: ఆతుకూరు - ములుగు తాలూకా ఏడుపలగూడెంలో కాల్చి చంపారు.

నాగేశ్వర్: దళ కమాండర్

ఖమ్మం జిల్లా అమరవీరులు

చెలమయ్య పొద్దుటూరు: భూస్వామిచే చిత్రహింసలకు గురిచేయబడి చంపివేయబడ్డాడు.

మట్టా వెంకటేశ్వర్లు: నేరెడ

చాకలి ముత్యాలు: నేరెడ

అంబయ్య: ద్వారసముద్రం

అనంతపునేని భద్రయ్య: 1949 అక్టోబరు 20న కామంచికల్లులో చంపివేయబడ్డాడు.

మేదరమల్లు ముత్తయ్య: 1949 అక్టోబరు 20న కామంచికల్లులో చంపివేయబడ్డాడు.

కదిరివేలు: 1949 అక్టోబరు 20న కామంచికల్లులో చంపివేయబడ్డాడు.

గోపయ్య: పార్టీ మిలిటెంటు. పారిపోతున్న రజాకార్లను పట్టుకొని భారతసైన్యానికి అప్పగించాడు. కాంగ్రెసు నాయకులు ఆయన్ను గుర్తించి తుపాకి గుళ్ళకు ఎర వేయించారు.

దొమ్మటల్లి ఫకిర్: ఎర్రబోయినపేట - కొరింగురు, కృష్ణాజిల్లా గంపలగూడెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 1950 డిసెంబర్‌లో కాల్చి చంపారు.

కొంగర అచ్చయ్య: రంపమళ్ళమల్లవరం - 1950 ఏప్రిల్‌లో.

యనమద్ది రామయ్య: మోటమర్రి - విద్యార్థిగా ఉద్యమంలో చేరాడు. యాటలకుంటులో తుదికంటా పోలీసులకు వ్యతిరేకంగా పోరాడాడు.

మాధవరెడ్డి: కలకోట - దళ కమాండర్.

ఐదుగురు: భారత సైన్యం జోక్యం సమయంలో ఖమ్మం జైలు నుండి తీసుకెళ్ళి లచ్చుగూడెం అడవులలో కాల్చి చంపారు.

తోట వెంకయ్య, తోట లాలయ్య, బండి వీరయ్య, మెట్ట శ్రీరాములు, లక్కిశెట్టి లక్ష్మీనరసయ్య, రాటికొండ వీరయ్య : వీరిది మీనవోలు. ఈ ఆరుగురు 1948 జనవరి 13న మృతి చెందారు. పోరాటంలో రజాకార్లు పారిపోక తప్పలేదు.

రాంపల్లి రామయ్య: మీనవోలు. పిళ్ళా కోటయ్య, సుఖభోగ ముత్తయ్య. ఈ ముగ్గురు 1948 జనవరి 14న దాడిలో చంపివేయబడ్డారు.

పగిడపల్లి జోగయ్య: కలకోట, రాయనపేట. బోనకల్లువద్ద కాల్చి చంపబడ్డారు.

బోడేపూడి పుల్లయ్య: కలకోట, రాయనపేట. బోనకల్లు వద్ద కాల్చి చంపబడ్డారు.

ముత్తయ్య ప్రొద్దుటూరు: కలకోట, రాయనపేట. బోనకల్లు వద్ద కాల్చి చంపబడ్డారు.

మచ్చా పట్టయ్య: సిరిపురం- బోనకల్లు వద్ద కాల్చి చంపబడ్డారు.

తాళ్ళూరి అప్పయ్య: కలకోట బోనకల్లు వద్ద కాల్చి చంపబడ్డారు.

వాసిరెడ్డి కోటయ్య: అరెకాయలపాడు - గుంపెన దాడిలో చంపేశారు.

మచ్చా వీరయ్య: గోకినేపల్లి - ప్రాంతీయ దళ నాయకుడు

కృష్ణమూర్తి: దళ కమాండర్

వీరి దళాన్ని యూనియన్ సైన్యాలు చుట్టుముట్టాయి. వీరిద్దరూ దొరికారు. వీరయ్యను ఎన్నో చిత్రహింసలు పెట్టారు. అతని రెండు కళ్ళూ పెరికేశారని కూడా చెప్పుకుంటారు. తర్వాత వీరిద్దర్నీ కాల్చి చంపేశారు.

గంగవరపు శ్రీనివాసరావు: వెంకటాయపాలెం - ప్రాంతీయ ఆర్గనైజరు, దళ నాయకుడు. ఈ దళం కాచిరాజుగూడెం గుట్టలలో ఉండేది. కొరియర్ విద్రోహం వల్ల ఆచూకి తెలిసి సైన్యం ఒక రాత్రివేళ చుట్టుముట్టింది. మందుగుండు పూర్తిగా అయిపోయే వరకు పోరాడింది. దళం ఏమైనప్పటికీ శత్రువుకు ప్రాణాలతో దొరక కూడదనే నిర్ణయానికి వచ్చింది. దళం వైపు నుండి కాల్పుల మోత ఆగిపోయింది. అయినా దళం వైపుకు వెళ్ళేందుకు సైన్యానికి దమ్ములు చాలలేదు. తెల్లారిన తర్వాత వెళ్లి చూస్తే దళం తమ చేతుల్లో తుపాకులు గట్టిగా పట్టుకుని మరణించి పడివుంది.

శివయ్య : వెంకటాయపాలెం. శ్రీనివాసరావు దళంలో సభ్యుడు.

చంద్రయ్య : వెంకటాయపాలెం. శ్రీనివాసరావు దళంలో సభ్యుడు

పెదమాల్నూరు: వెంకటాయపాలెం. శ్రీనివాసరావు దళంలో సభ్యుడు

చినమల్నూరు : వెంకటాయపాలెం. శ్రీనివాసరావు దళంలో సభ్యుడు

చింతగట్టు రాములు: వెంకటాయపాలె - శ్రీనివాసరావు దళంలో సభ్యుడు

రావెళ్ళ పిచ్చయ్య: వెంకటాయపాలెం - శ్రీనివాస రావు దళంలో సభ్యుడు. రజాకార్లు కాల్చి చంపారు.

జంగం భద్రయ్య : సూదినేపల్లి. 1949 ఏప్రిల్ 14న తెట్టెలపాడు వద్ద చంపేశారు.

దేవస్వామి: తెట్టెలపాడు - కాళ్ళు చేతులు కట్టి పడవేసి బూటుకాళ్ళతో తొక్కారు. బీర్జాలను, తలను రాళ్ళతో చితగ్గొట్టారు. ఒక నాయకుని జాడ తెలుప నిరాకరించినందున చంపివేశారు.

మొక్క పుల్లయ్య: సజలాపురం.

వెంకటనారాయణ: సజలాపురం. 1949 జులై 27న చెన్నారం వద్ద కాల్చి చంపారు.

నారాయణ: కేశనపురం - పిండిప్రోలు దళ నాయకుడు. కలరా వల్ల మృతి చెందారు.

రావులపల్లి సీతారామయ్య (కృష్ణమూర్తి): బోదులబండ - 1949 సెప్టెంబర్ మొదటి తేదీన గుబ్బగుర్తి అడవుల వద్ద కాల్చి చంపారు.

రాయల బుచ్చప్ప: కోయ కొరియర్.

రాయల బుచ్చయ్య - దళ కమాండర్. అరెకాయలపాడు అడవుల్లో కాల్చి చంపారు.

ఆయన దళ సభ్యుడు - అరెకాయలపాడు అడవుల్లో కాల్చి చంపారు

కుమారస్వామి: ముత్తగూడెం.

జగ్గయ్య - వీరిద్దరూ మిలిటెంట్లు. 1950 ఏప్రిల్ 20వ తేదీన తాళ్ళపెంట అడవులలో చంపారు.

మద్దుపల్లి వీరస్వామి: ముత్తుగూడెం

సామినేని గోపయ్య: రేపల్లెవాడ

తమ్మిన బుచ్చయ్య: రేపల్లెవాడ

కిలారు వెంకయ్య (అప్పయ్య) నందిగామ తాలూకా, పై నలుగుర్నీ మధిర తాలూకా గోవిందాపురం దాపున కాల్చి చంపారు.

రామయ్య: నాచారం అడువులు - 1950 మే 12న

గోపయ్య: నాచారం అడువులు - 1950 మే 12న

వెంకటప్పయ్య: నాచారం అడువులు - 1950 మే 12న

తాటి ముత్యాలు: నాచారం అడువులు - 1950 మే 12న చంపేశారు.

సత్తెయ్య వానమత్రి: 1950 డిసెంబరు మొదటి తేదీన గుబ్బగుర్తి వద్ద చంపేశారు.

దేవయ్య: వానమత్రి - 1950 డిసెంబర్ 1న గుబ్బగుర్తి వద్ద చంపేశారు.

బాగం వీరయ్య: మోటాపురం " "

నారపంగుల లచ్చయ్య: పమ్మి " "

రాయవరపు ముత్తయ్య: " "

రామవరపు గోపయ్య: "

ఈ ముగ్గురూ దళితులు. రిక్షా కార్మికులుగా పొట్టపోసుకుంటుండేవారు. పోలీసులు వారిని అరెస్ట్ చేసి పమ్మి గ్రామానికి తీసుకొని వచ్చి కాల్చి చంపారు.

శేషయ్య సింహపూడి - పండితాపురం కామ్రేడ్స్‌తో పాటు చంపివేశారు.

బత్తుల పుల్లయ్య: నాగులంక- వ్యవసాయ కార్మిక కామ్రేడ్. వ్యవసాయ కార్మిక పోరాటాల నాయకుడు. గుల్బర్గా జైలులో మృతి చెందాడు

ముత్తరాసి వీరభద్రం: పాపటపల్లి

జగన్నాథ: 1951 జనవరి 20

ఒక మిలిటెంటు: కట్టగూర

ఆరుగురు : తనికెళ్ళ అడవులలో చంపేశారు.

పద్నాలుగుమంది : ఖమ్మం బందెల దొడ్డి జైల్లో

పూసులూరి సత్యం

లింగయ్య : ప్రాంతీయ కొరియర్. కొత్తగూడెం (పాల్వంచ తాలూకా)

సోయం వీరయ్య : బంజర

సోయం వెంకయ్య : బంజర

మరొొకరు : బంజర

ఖమ్మం జిల్లా అమరవీరులు

సోయం గంగులు:

సోయం గంగులు కుటుంబాన్ని పరామర్శిస్తున్న సుందరయ్య

కుంజా బుజ్జి: కోయ నాయకుడు

కుంజా ముత్యాలు:

కోయ కామ్రేడ్: గజ ఈతగాడు. గొప్ప సాహసవంతుడు. పట్టుదలకు అతనిది పెట్టింది పేరు. వివిధ దళాల మధ్య నాయకుల మధ్య అతడు సమాచారాన్ని చేరవేస్తూ చాలా ముఖ్యమైన బాధ్యత నిర్వహించే వాడు. అతని సునిశిత పరిశీలన, సరయిన సమాచారం వల్ల ఎన్నో సార్లు మిలటరీని చుట్టుముట్టి మట్టుబెట్ట వీలయింది. ఒకనాడు గంగారం పటేలు గుండాలను, పోలీసులను వెంట బెట్టుకెళ్ళి దారిన వెళ్తున్న ముత్యాలును బంధించారు. రహస్యాలు చెప్పమని ఎన్నో విధాల చిత్రహింసలు పెట్టారు. మౌనంగా భరించాడేగాని పల్లెత్తుమాట బయటకు రానివ్వలేదు. చివరికి ఆయన్ను కాల్చి చంపేశారు.

రామయ్య: నాచారం అడవి - 1950 మే 5న

గోపయ్య: నాచారం అడవి 1950 మే 5న

వెంకటసుబ్బయ్య: 1950 మే 5న

వెంకమ్మ: 1950 మే 5న

పూర్ణానందం: సురవరం అడువులు. గతంలో కామ్రేడ్ శేషగిరిరావుకు కొరియరుగా పని చేశాడు. 1950 మే 15న చంపివేయబడ్డారు.

సూరని పెద్దులు:

తాటిముత్యాలు:

గోగం జోగయ్య: చీపురిగూడెం

తాటి కోటయ్య: సీతానగరం - 1950 డిసెంబర్ 24న

శివయ్య: సీతానగరం - 1950 డిసెంబర్ 24న

వెంకటయ్య బొడ్డు: 1950 నవంబరు 24న

నాగయ్య బొడ్డు: 1950 నవంబరు 24న

పాయం కక్కయ్య: బొడ్డు1950 నవంబర్ 24న

ఇ. సీతయ్య: బొడ్లు 1950 నవంబర్ 24న

పి. లక్ష్మయ్య: 1951 జనవరి 1వ తేదీ

ఎస్ వెంకటయ్య: 1951 జనవరి 1వ తేదీ

కేసరి గోపయ్య: సీతానగరం(బూర్గుంపాడు) జనవరి 15న

కోటయ్య: సీతానగరం(బూర్గుంపాడు) జనవరి 15న

సుబ్బారావు: కొత్తగూడెం

ఇద్దరు కామ్రేడ్స్: ఖంబాలపల్లి అడవులు

ముగ్గురు కామ్రేడ్: కొసిరాల అడవులు

తొమ్మిది మంది: కొత్తగూడెం అడవులు - 1950 ఆగస్టు 5న

పద్నాలుగు మంది : పాల్వంచ అడవులు - 1950 అక్టోబర్ మొదటి వారం

అల్లాపల్లి క్యాంపు పరిసరాల్లో స్త్రీలు, పసిబిడ్డలతో సహా సుమారు 300 మంది ప్రజలు చంపివేయబడ్డారు.

డి. శేషగిరిరావు:

మల్లయ్య డి: కోయ కొరియర్:

గురవయ్య డి: వ్యవసాయ కార్మిక కొరియర్

కోటయ్య : ములకలపల్లి. కొరియర్, 1950 మే 14న

లక్ష్మి : ములకపల్లి. కొరియర్, 1950 మే 14న

వజ్జపెడ వీరయ్య: చిరుమళ్ళ అడవులు

పోటం బుచ్చయ్య: చిరుమళ్ల అడవులు

సైదుబోయిన: చిరుమళ్ళ అడవులు

ఆలోరు వెంకయ్య: కంచపల్లి అడవులు, 1950 నవంబరు 29న

ఆలోరు రాములు: ఆళ్ళగడ్డఅడవులు, 1950 నవంబరు 29న

చింతా ఎర్రయ్య: ఆళ్ళగడ్డఅడవులు, 1950 నవంబరు 29న

వనం పోతయ్య: ఆళ్ళగడ్డఅడవులు,1950నవంబరు 29న

కోయ రామక్క: ఆళ్ళగడ్డఅడవులు, 1950 నవంబరు 29న

ఎరకపాటి లక్ష్మయ్య: బయ్యారంఅడవి-1950 నవంబర్ 30న

కర్రెడ్డి బుచ్చిరెడ్డి, వీరాచారి (స్వామి): (సుద్దరేవు) బయ్యారం అడవి - 1951 జనవరి 3న

నాగులు:జమ్మలపల్లి అడవులు 1951 జనవరి 4న

పడుగు పోశయ్య: జమ్మలపల్లి అడవులు 1951 జనవరి 4న

కలపాక రాములు: జమ్మలపల్లి అడవులు ॥

పోశ్య మల్లయ్య: జమ్మలపల్లి అడవులు ॥

వీసం బాలయ్య: ఇరుసలాపురం అడవులు ॥

జోగన్న: ఇరుసలాపురం

ఇద్దరు కామ్రేడ్స్: సీతాయగూడెం అడవుల్లో 1955 డిసెంబర్ 24న

కోపం అచ్చయ్య: సోములగూడెం-950 డిసెంబర్ 26న

కంజి కనకయ్య: బెట్టపల్లి అడవులు 1950 డిసెంబర్ 26న

సేనస జోగయ్య: బొత్తాదు

బాలరాజు:

మరో ఇద్దరు: కొరియర్లు - ఈ ముగ్గురిదీ నర్సంపేట తాలూకా తిమ్మంపేట . 1950 డిసెంబర్ మొదటి వారంలో చంపివేయబడ్డారు.

రాఘవయ్య: గార్ల గడ్డ

రాజన్న: జగ్గన్నగూడెం

దుగ్గిల పండయ్య: క్రొతగూడెం గ్రామం (గార్ల జాగీర్)

మూర్తి పుల్లయ్య: (గార్ల జాగీర్)

మరో ఇద్దరు: ॥

ఆరేపల్లి వీరయ్య: కాలువుల ॥

తాళ్ళపల్లి నరసయ్య: శ్రీ రామగిరి. కొరియర్

లక్ష్మయ్య: ఆయన అనచురుడు. అప్పరాజుపల్ల, అల్లీనగర్.

ఒక లంబాడీ రైతు భార్య: వీరారం. సాగు చేసుకుంటున్న భూమి నుండి తొలగడానికి నిరాకరించినందువల్ల గర్భవతిగా వున్న ఆమెను దారుణంగా హత్య చేశారు.

డి.వెంకటేశ్వరరావు: విద్యార్థి. గార్ల. దళ కమాండర్

ఇద్దరు దళ సభ్యులు, నలుగురు గ్రామస్తులు: దేవుని సంకేశ రజాకార్ల చే చంపివేయబడ్డారు.

ఇద్దరు మిలిటెంట్లు: తాళ్ళ పూసపల్లి - రజాకార్లచే చంపివేయబడ్డారు.

ఇద్దరు: చిన్న ముప్పావరం -రజాకార్లచే చంపివేయబడ్డారు.

పున్నయ్య: (బత్తుల వీరాస్వామి) ఖమ్మం తాలూకా నాగులవంచ పండితాపురం వద్ద చంపివేయబడ్డారు. సైనిక గస్తీ దళాలను మాటుగాచి దెబ్బ తీశాడు. అల్లాపల్లి క్యాంపు సమీపాన నలుగురు గూర్ఖాలను చంపాడు. గంగారం- సత్తుపల్లి వద్దగల నంజప్ప క్యాంపుపై దాడి చేశారు.

ఆయన అనుచరుడు చంద్రమౌళి: (కన్నయ్య) పండితాపురం

బుచ్చయ్య: పండితాపురం

షేక్‌లాల్: పండితాపురం. మామిళ్లపల్లి భూస్వాములు పట్టించారు. ఏ రహస్యమూ వెల్లడించనందున చిత్రహింసలకు ఎరజేసి చంపారు.

యీ సంభూపతి: పండితాపురం - అల్లాపల్లి క్యాంపువద్ద చంపివేయ బడ్డారు.

యేనిగపాటి నాగయ్య: తాళ్ళగూడెం ఆర్గనైజరు. కొప్పురాయి నుండి సరిహద్దు ప్రాంతానికి వెళ్తుండగా మార్గమధ్యంలో కాల్చి చంపారు.

చెంచు లక్ష్మయ్య : ఎలుగుబల్లి- 1949 నవంబర్ 8న కేసముద్రం వద్ద చిత్రహింసల పాల్చేసి కాల్చి చంపారు.

ఒక కోయ యువకుడు : అల్లీగూడెం - 1949 నవంబర్ 14న

ఒక గెరిల్లా దళ సభ్యుడు : గోదావరి నది దాటుతుండగా 1949 నవంబర్ 15న చంపేశారు.

వరద ముత్యాలు : మైలవరం 1950 మే 1న

ఖమ్మం జిల్లా అమరవీరులు

శ్రీరాములు: వామనదేవ అడవులు - 1950 మే 2 న

బాలయ్య: వామనదేవ అడవులు - 1950 మే 2 న

కోండ్రు రాజయ్య: మొగరాల గుట్ట సమీపాన 1950 మే 3న చంపేశారు.

ముగ్గురు కామ్రేడ్స్: చింతపాలెం, నెల్లిపాక మధ్య ఫారెస్టులో 1950 మే 7న చంపేశారు.

కాసం మర్రాజు: చంద్రాయపాలెం అడవుల్లో 1950 మే 14న

వెంకటప్పయ్య: చంద్రాయపాలెం అడవుల్లో 1950 మే 14న

సార లక్ష్మయ్య: చంద్రాయపాలెం అడవుల్లో 1950 మే 14న

ఇద్దరు కామ్రేడ్స్: కప్పల బంజరు.

ఒక రైతు: గంగారం.

ఇరవై మంది స్త్రీలు: సోంపల్లి - దారుణంగా చెరచి చంపారు.

మేకల లింగయ్య: పంతరపాడు అడవులలో 1950 అక్టోబర్ 13న

మొక్కా ముత్తయ్య: పంతరపాడు అడవులలో 1950 అక్టోబర్ 13న

పడిగల శేషయ్య: రామవరం అడవులు. 1950 అక్టోబర్ 13న

వేణు: (కృష్ణమూర్తి అనబడే నరసింహయ్య) 1950 అక్టోబర్ 13న

రంగయ్య:

పుల్లయ్య: రామవరం అడవులు -బొగ్గుగనుల ప్రాంతంలోని వేణు, బాలు, ఆనందంలను రామవరం అడవులలో 1950 డిసెంబర్‌లో చంపేశారు.

రామం పుల్లయ్య: గుండ్రాల ప్రాంతం

నంది బాలయ్య:

రాజయ్య:

భూపతి: యెర్రాయిగూడెం- 1951 జనవరి 22న

అప్పారావు: కమలాపురం - 1951 జనవరి 22న

సూలూరి సమ్మయ్య:

కల్తి రామయ్య: దేవలగూడెం

సాగిబోయిన గుత్తయ్య: లింగగూడెం

కుంజ బుచ్చిరాములు: లింగ గూడెం

బుచ్చయ్య: లింగగూడెం

కె. భూమయ్య: లింగ గూడెం

కల్తి నరసయ్య: లింగగూడెం

మట్టా వెంకటేశ్వర్లు: చంద్రపాలెం 1951 జనవరి 8న

లాలు (సైదులు): రాఘవపురం అడవులు - 1951 జనవరి 25న

నారాయణదాస్: బొమ్మనపల్లి 1951 మార్చి 9న

గోపయ్య: బొమ్మనపల్లి - 1951 మార్చి 9న

భీమయ్య: బొమ్మనపల్లి - 1951 మార్చి 9న

ఇద్దరు కొరియర్లు: బుడితెంపాడు

ఒక కొరియరు: లింగాల

తొంటెం గుత్తయ్య : సోంపల్లి గ్రామం - దళ సభ్యుడు, కోయ పెద్దలు ద్రోహం చేసి పట్టించారు.

కోయ నర్సయ్య: గుండాల శెనగపురం క్యాంపుపై దాడిలో చంపేయబడ్డారు.

గండ్లూరి కిషన్‌రావు: బాణాపురం. పుట్టింది భూస్వామ్య కుటుంబమే అయినా వ్యవసాయ కార్మిక పోరాటాలకు నాయకత్వం వహించి నడిపారు. అత్యవసర పరిస్థితి కాలంలో 1976 ఫిబ్రవరి8వ తేదీన భూస్వామ్య గుండాలు ఖమ్మంలో దారుణంగా హత్య చేశారు.

పెరుమాళ్ళ చంద్రయ్య: పమ్మి. భూస్వామ్య గుండాలు మారణాయుధాలతో దాడి చేసి హింసించినందున తీవ్రంగా గాయపడి 1970 మార్చి 11న ఆసుపత్రిలో మరణించారు.

మందా నారాయణ: పమ్మి-1970 మార్చి 30న క్యాంపులో పోలీసులు కాల్చి చంపారు. ఆరేళ్ళ కుర్రాడు బావ నాగేశ్వరరావుకు రెండు చేతులకు తూటాలు తగిలి వికలాంగులయ్యారు.

ముక్కా చిననరసయ్య: బాణాపురం. గండ్లూరికి కుడి భుజం. భూస్వామ్య గుండాలు 1970 ఏప్రిల్ 20న మారణాయుధాలతో దాడి చేసి చంపారు.

బొల్లెద్దు రామనాథం: బాణాపురం - 1971 మధ్యంతర ఎన్నికలు ఫలితాలు వింటున్న పార్టీ కార్యకర్తలపై భూస్వాములు దాడి చేసిన సందర్భంలో ఒక భూస్వామి లైసెన్సులేని రివాల్వర్‌తో కాల్చి చంపాడు.

గండ్ర వీరభద్రారెడ్డి: గంధసిరి - 1973 డిసెంబర్ 6న భూస్వామ్య గూండాలు కత్తులతో పొడిచి క్రూరంగా హత్య చేశారు.

పాపినేని నారాయణ: అనాసాగరం. 1974 మార్చి 21న భూస్వామ్య గూండాలు మారణాయుధాలతో దాడి చేసి పొట్టన బెట్టుకున్నారు.

పాపినేని రామయ్య: అనాసాగరం దాడిలో తీవ్రంగా గాయపడి ఏడాది తర్వాత మరణించాడు.

కోట వెంకులు: శిరిపురం వాస్తవ్యులు. 1979 సెప్టెంబరు 20వ తేదీన చంపబడ్డారు.

నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు: పాత కొత్తగూడెం- 1979 నవంబర్‌లో హత్య చేయబడ్డారు.

జి చిననారాయణ: పిండిప్రోలు- 1979 డిసెంబర్ 10 వ తేదీన హత్య చేశారు.

రావు సత్యనారాయణ రెడ్డి: 1980 ఏప్రిల్ 4వ తేదీన హత్య చేశారు.

రాంబాయమ్మ: తెట్టెలపాడు. జైలులో మరణించారు.

కామ్రేడ్ జకరయ్య: వ్యవసాయ కూలి. పెదమండవ. ముదిగొండ మండలం, పాలేరు డివిజన్. 1984 పార్లమెంటు ఎన్నికల్లో జలగం వెంకగళరావు పర్యటన సందర్భంగా దాడిచేసి చంపారు.

మామిడాల వీరయ్య: యువజన కార్యకర్త. బస్వాపురం. చింతకాని మండలం, ఖమ్మం డివిజన్. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలు ఇంటిపై దాడిచేసి చంపారు.

చిన్నం మొలకయ్య: యువజన కార్యకర్త. ముత్తగూడెం. ఖమ్మం రూరల్ మండలం. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలచే హత్యగావించద్దారు.

జమ్ముల రమేశ్ రెడ్డి: నాగలికొండ. చింతకాని మండలం, ఖమ్మం డివిజన్. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలచే హత్యగావించబడ్డారు.

ఏపూరి రోశయ్య: ఒకేరోజు. ఖమ్మం డివిజన్. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలచే హత్యగావించబడ్డారు.

కొంపెల్లి ప్రసాద్: చినమునగాల. కొణిజర్ల మండలం, ఖమ్మం డివిజన్. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలచే హత్య గావించబడ్డారు.

పార వెంకటేశ్వర్‌రావు: పార్టీ అభిమాని. అళ్ళపాడు. బోనకల్ మండలం, మధిర డివిజన్. రాజకీయ కక్షల మూలంగా సి.పి.ఐ. గూండాలచే హత్యగావించబడ్డారు.

దొడ్డ కృష్ణయ్య: గ్రామ శాఖ కార్యదర్శి అన్నారుగూడెం. తల్లాడ మండలం, మధిర డివిజన్. వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో పాల్గొన్నందుకు కాంగ్రెసు గూండాలచే హత్యగావించబడ్డారు.

అనగాని దుర్గారావు: గీత కార్మికసంఘం. నాగులవంచ. చింతకాని మండలం, ఖమ్మం డివిజన్. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో పాల్గొన్న సందర్భంగా కాంగ్రెస్ గూండాలచే హత్యగావించబడ్డారు.

బొమ్మకంటి కోటయ్య: గీత కార్మికసంఘం, గోపారం, కొణిజర్ల మండలం, ఖమ్మం డివిజన్. వ్యవసాయ కార్మిక ఉద్యమాలలో పాల్గొంటున్నందుకు తెలుగుదేశం గూండాలచే హత్యగావించబడ్డారు.

మడివి మూకయ్య: చింతూరు ప్రాంత అర్గనైజర్. పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నందుకు కిరాయి రాడికల్ గూండాలచే హత్యగావించబడ్డారు.

పులిరామయ్య: డి.సి.సి. బ్యాంకు డైరెక్టర్, కొల్లూరు. చింతూరు మండలం, భద్రాచలం

ఖమ్మం జిల్లా అమరవీరులు

డివిజన్. పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నందుకు కిరాయి రాడికల్ గూండాలచే హత్యగావించబడ్డారు.

మూర్తాల గోపిరెడ్డి: పార్టీ అభిమాని. మాదాపురం ముదిగొండ మం॥ పాలేరు డివిజన్. పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నందుకు కాంగ్రెస్ గుండాలచే హత్య గావించబడ్డారు.

కేతిరెడ్డి జగన్నాధరెడ్డి: గుదిమళ్ళ. ఖమ్మం రూరల్. పార్టీ ఎదుగుదలకు పనిచేస్తున్నందుకు కాంగ్రెస్ గూండాలచే హత్య గావించబడ్డారు.

పాల్వై ముత్తయ్య: గ్రామ పార్టీ కార్యదర్శి. గుదిమళ్ళ. ఖమ్మం రూరల్, ఖమ్మం డివిజన్ పార్టీ ఎదుగుదలకు పని చేస్తున్నందుకు తెలుగుదేశం గుండాలచే హత్య గావించబడ్డారు.

వీరబోయిన వెంకటేశ్వర్లు: ముదిగొండ మండల పరిధి

లోని కట్టకూర్ గ్రామానికి చెందిన సిపిఐ (ఎం) నాయకులు కామ్రేడ్ వీరబోయిన వెంకటేశ్వర్లును 1995 అక్టోబర్ 24న మేడేపల్లి కట్టకూర్ గ్రామాల మధ్య కాంగ్రెస్ గూండాల దారుణంగా హత్య చేశారు.

కామ్రేడ్ కోయబాబు: ముదిగొండ మండల పరిధి లోని అమ్మపేట గ్రామానికి చెందిన కామ్రేడ్ కోయబాబును అదే గ్రామానికి చెందిన కాంగ్రెస్, సిపిఐ గూండాలు 1986 జూలై 21న హత్యచేశారు. కామ్రేడ్ కోయబాబు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘంలో పని చేశారు.

దారుణ హత్యకు గురైన ఖమ్మంజిల్లా నేతలు

బండారు చంద్రరావు

ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్ గిరిజనోద్యమ నిర్మాణంలో బండారు చంద్రరావుది విడదీయలేని పాత్ర. పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగాను, భద్రాచలం డివిజన్ కార్యదర్శిగాను చంద్రరావు బాధ్యతలు నిర్వర్తించారు. గిరిజన సమస్యలు, రైతాంగ సమస్యలపై చక్కని అధ్యయనంతో ఆయన జరిపిన పోరాటాలు ఉద్యమ బలోపేతానికి తోడ్పడ్డాయి. మేకపుల్లరికి వ్యతిరేకంగా, తునికాకు, వెదురు కార్మికుల కూలిరేట్ల పెంపు కోసం పోరాటాల ద్వారా చంద్రరావు ఉద్యమాభివృద్ధికి కృషి చేశారు. భద్రాచలం డివిజన్‌లో ఉద్యమాభివృద్ధికి కృషి చేశారు. ముఖ్యంగా ఆయన నిర్బంధాలను, దాడులను లెక్క చేయకుండా ఉద్యమంలో ముందుకు సాగారు. పీపుల్స్‌వార్ నక్సలైట్లు హిట్‌లిస్టులో ఉండి కూడా చంద్రరావ్ ఉద్యమం కోసం పనిచేశారు. రాజకీయాలు వదులుకొని, తమకు లొంగిపోతే వదిలేస్తామని లేదా చంపేస్తామని నక్సలైట్స్ చేసిన హెచ్చరికలను ఆయన ఏ మాత్రం పట్టించుకోలేదు. ఉద్యమంలో ఎడాపెడా ధోరణులు, సైద్ధాంతిక విభేదాలు తలెత్తినపుడు ఉద్యమంలో వుండి సైద్ధాంతిక నిబద్ధతతో గట్టి కృషి చేశారు. 1985 నవంబర్5న విఆర్‌పురం మండలం జీడిగుప్ప వద్ద పీపుల్స్‌వార్ నక్సల్స్ దారికాచి తుపాకులు, గొడ్డళ్ళతో దాడి చేశారు. కామ్రేడ్ భీష్మారావు ఆ దాడిలో మరణించారు. చంద్రరావ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 13న మరణించారు. చంద్రరావు కుటుంబం నేటికీ పార్టీ కుటుంబంగానే కొనసాగుతుంది. చంద్రరావు పెద్ద కుమారుడు బండారు రవి కుమార్ విద్యార్థి ఉద్యమాల నుండి ఎదిగి ప్రస్తుతం భద్రాచలం డివిజన్ కార్యదర్శిగాను, జిల్లా కమిటీ సభ్యులుగాను బాధ్యతల్లో వున్నారు. మరో కుమారుడు శరత్‌బాబు డివైఎఫ్ఐ బాధ్యతల్లో వున్నారు. చంద్రరావుగారి సతీమణి సత్యవతి మహిళా సంఘంలో పనిచేస్తున్నారు.

బత్తుల భీష్మారావు

అమరజీవి బత్తుల భీష్మారావు ఖమ్మం జిల్లా భద్రాచలం డివిజన్‌లో సిపిఎం నాయకునిగా పనిచేస్తూ 1985 నవంబర్ 5న పీపుల్స్‌వార్ నక్సలైట్లతో హత్య చేయబడ్డారు. చింతూరు ప్రాంతంలో తొలుత సిపిఐ (ఎంఎల్) పార్టీతో సంబంధాలు కల్గి వుండేవారు. ఆ కాలంలో గిరిజనుల కోసం సిపిఎం చేస్తున్న పోరాటాలను, పార్టీ సిద్ధాంతం, విధానాల పట్ల ఆకర్షితులయి, అతివాద దుందుడుకు విధానాల పట్ల వ్యతిరేకతతో భీష్మారావు సిపిఎంలో చేరారు. ఆ తర్వాత ఆ ప్రాంత గిరిజనోద్యమంలో చురుకైన పాత్ర నిర్వహించారు. బిపిఎల్ వెదురు కార్మికుల హక్కుల కోసం కటువాయి కార్మికుల కూలిరేట్లు కోసం,తునికాకు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భీష్మారావు సిపిఎం తరపున పోరాటాలకు చింతూరు ప్రాంతంలో నాయకత్వం వహించారు. ఈ క్రమంలో ఆయనను పీపుల్స్‌వార్ నక్సల్స్ అనేకసార్లు చంపుతామంటూ హెచ్చరికలు చేశారు. లొంగిపొమ్మని, సిపిఎంకి రాజీనామా చేయమని బెదిరించారు. వీటిని లెక్కచేయకుండా భీష్మారావు సిపిఎం ప్రజా ఉద్యమాల్లో కొనసాగారు. 1985 నవంబర్ 5న విఆర్‌పురం మండలం జీడిగుప్ప వద్ద దారికాచిన నక్సల్స్ తుపాకులు, గొడ్డళ్ళతో బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు తదితరులపై దాడి చేశారు. భీష్మారావును కిరాతకంగా నరికారు. ఎర్ర జెండా వర్ధిల్లాలి అంటూ భీష్మారావు అక్కడికక్కడే ప్రాణాలొదిలారు. తన కుటుంబాన్ని పార్టీకి అప్పజెపుతున్నానని అక్కడున్న నాయకులకు చెప్పారు. తీవ్రంగా గాయపడిన బండారు చంద్రరావు హైద్రాబాద్ ఉస్మానియాలో చికిత్స పొందుతూ డిసెంబర్ 13న మరణించారు. భీష్మారావు ఆశయం మేరకు ఆయన కుటుంబం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఆయన సతీమణి బత్తుల హైమావతి ప్రస్తుతం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలిగాను, జిల్లాకార్యవర్గసభ్యురాలిగాను, మహిళా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా పూర్తికాలం కార్యకర్తగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. కుమారుడు బత్తుల లెనిన్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షునిగా, జిల్లా కమిటీ సభ్యునిగా పూర్తి కాలం పార్టీ కోసం పనిచేస్తున్నారు.. భీష్మారావుగారి కోడలు(లెనిన్ భార్య) ప్రశాంతి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షురాలిగా, పూర్తి కాలం కార్యకర్తగా బాధ్యతల్లో పార్టీ కోసం కృషి చేస్తున్నారు.

శ్యామల వెంకటరెడ్డి

ఖమ్మం జిల్లా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో రెడ్డిగారు అంటూ అప్యాయంగా పిలుచుకున్న శ్యామల వెంకటరెడ్డిని 1996 సెప్టెంబరు 6న పీపుల్స్‌వార్ నక్సలైట్లు దొంగచాటుగా పథకం ప్రకారం హత్య చేశారు.వెంకటరెడ్డి రెండు దశాబ్దాలకు పైగా గిరిజన ప్రాంతంలో జరిగిన గిరిజన పోరాటాల్లో పాల్గొన్నారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్యపరిచేందుకు కృషి చేశారు. సిపిఎం డివిజన్ కార్యదర్శివర్గ సభ్యునిగాను, జిల్లా కమిటీ సభ్యునిగాను బాధ్యతలు నిర్వర్తించారు. 14 సంవత్సరాలపాటు నక్సల్స్‌కు వ్యతిరేకంగా సిపిఎం ఉద్యమాన్ని కాపాడేందుకు ప్రాణాలకు తెగించి పోరాడారు. ఈ కాలంలో పలుసార్లు నక్సల్స్ జరిపిన దాడుల నుండి తప్పించుకున్నారు. నక్సల్స్ నుండి తన ప్రాణాలకు ముప్పు వుందని తెలిసినా, రాజీలేని పోరాటాన్ని కొనసాగించారు. 1985 నవంబర్ 5న జీడిగుప్ప ప్రాంతంలో నక్సలైట్లు జరిపిన దాడిలో బండారు చంద్రరావు, బత్తుల భీష్మారావు మరణం వెంకటరెడ్డిని బాగా కదిలించింది. ఆ అమరవీరుల త్యాగస్ఫూర్తితో వెంకటరెడ్డి మరింత పట్టుదలగా పార్టీ విస్తరణకు కృషి చేశారు. ధాన్యం రైతుల గిట్టుబాటు ధరల కోసం ఉద్యమం నడిపారు. చింతూరు మండలంలోని చత్తీస్‌ఘర్ సరిహద్దు గ్రామమైన మల్లంపేటలో వెంకటరెడ్డి కుటుంబం నివాసముంటుంది. చత్తీస్‌ఘర్ నుండి భద్రాచలం డివిజన్‌లోకి నక్సల్స్ ప్రవేశించకుండా వెంకటరెడ్డి కుటుంబం పోరాడుతోంది. ఈ క్రమంలోనే వెంకటరెడ్డిపైన అతనికుటుంబంపైన నక్సలైట్లు అనేకసార్లు దాడులు జరిపారు. వెంకటరెడ్డి అనుకుని అతని సోదరుడు సత్యారెడ్డిని కాళ్ళు చేతులు నరికారు. 14 ఏండ్లపాటు నక్సల్స్‌కు దొరకకుండా గిరిజన ప్రాంతాల్లో సిపిఎంకోసం పనిచేసిన వెంకటరెడ్డిని 1996 సెప్టెంబర్ 6న మల్లంపేటలో వందలాది మంది గొత్తికోయల సహకారంతో మారువేషంతో వచ్చిన నక్సలైట్లు నరికి చంపారు. వెంకటరెడ్డి గారి సతీమణి నాగేశ్వరమ్మ, కుమారులు భాస్కర్‌రెడ్డి, సంజీవరెడ్డి ఇతరకుటుంబ సభ్యులు మల్లంపేటలోనే నివాసముంటూ ఉద్యమం కోసం పనిచేస్తున్నారు.

నల్గొండ ఎర్రగొండ

చెరుపల్లి సీతారాములు
సిపిఎం జిల్లా కార్యదర్శి

ఆటుపోట్లను తట్టుకుంటూ... నిర్బంధాలను ఎదుర్కొంటూ... నల్గొండ జిల్లా ప్రజా ఉద్యమ నిర్మాణంలో సి.పి.ఎం. అగ్రభాగాన ఉండి ముందుకు సాగుతున్నది. 1964 నుంచి నేటి వరకు పార్టీ నిర్మాణాన్ని విస్తృతపరిచే క్రమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదురయ్యాయి. పార్టీ అభివృద్ధిని ఓర్వలేని శక్తులు మెరికల్లాంటి నాయకుల ప్రాణాలను బలిగొన్నాయి. అయినా క్యాడర్ మనోధైర్యం దెబ్బతినకుండా, వివిధ వర్గాల ప్రజల సమస్యలపై ఉద్యమాలు నిర్మిస్తూ పార్టీ ప్రతిష్టను ఇనుమడింపజేసే దిశగా పయనిస్తున్నాం. తొలుత 1964లో పార్టీ ఆవిర్భవించిన సమయంలో జిల్లాలో వామపక్ష ఐక్యతను కాపాడుకునే అవసరాన్ని పార్టీ గుర్తించింది. అప్పటి జిల్లా పరిషత్ కో-ఆప్షన్ ఎన్నికల్లో సి.పి.ఐ.ద్రోహం చేసి సి.పి.ఎం.ను ఓడించినా, జిల్లా పరిషత్ ఛైర్మన్ స్థానానికి సి.పి.ఐ.ని గెలిపించి వామపక్ష ఐక్యతకు గల ప్రాధాన్యాన్ని ఆచరణలో చూపగలిగాం. 1965లో పాలేర్ల వేతనాల పెంపునకై ఉద్యమం నిర్వహించి భూస్వామ్యశక్తులు బలంగా ఉన్నప్పటికీ నెలకు 2-3 కుండలు వేతనం ఉన్న దానిని 4-5 కుండలు సాధించడం జిల్లాలో సంచలనం రేపింది. అదే సమయంలో చైనా అనుకూల వ్యక్తులనే పేరుతో ముఖ్య నాయకత్వాన్ని ప్రభుత్వం జైళ్ళలో పెట్టి నిర్బంధించినా పౌరహక్కుల సదస్సులు, ప్రజాపోరాటాలు నిర్వహించి పార్టీ మనుగడను కాపాడి సి.పి.ఐ.కంటే పెద్దపార్టీగా సి.పి.ఎం.ను నిలబెట్టగలిగాం. 1967 ప్రాంతంలో బంచరాయి, పోరంబోకు, ఖారిజిఖాతా భూములు మొత్తం గ్రామ భూమిలో 10 శాతంపైన ఉంటేనే పేదలకు పట్టాలిస్తామన్న దానికి వ్యతిరేకంగా పోరాడి 5 శాతానికి మించి ఉన్న భూమికి పట్టాలిచ్చే విధంగా పోరాటాలు జరిపి పేదలకు పట్టాలు ఇప్పించే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కొనసాగించాము. జిల్లావ్యాప్తంగా ఆనాడు పట్టాలు పొందిన భూములను ప్రజలు నేటికీ అనుభవిస్తున్నారు. భూస్వాములు, ఇతరుల వద్ద పేద, మధ్య తరగతి రైతాంగం భూములు ఖరీదు చేసి సాదా కాగితాలపై రాయించుకొని కాలం గడిపితే తిరిగి భూస్వాములు బెదిరించడం సొమ్ము చేసుకోవడం జరిగేది ఆ రోజుల్లో భూమి పట్టా చేయించుకోవడం పెద్ద సమస్యగా ఉండేది. దీన్ని అరికట్టేటందుకు లాండ్ రెవెన్యూ చట్టం 'బి' కింద సాదా కాగితాలున్న వారికి పట్టాలు చేయాలని అధికారులపై ఒత్తిడి చేసి అనేక మంది చేత దరఖాస్తులు పెట్టించి పట్టాలు చేయించి రైతాంగాన్ని ఉద్యమం వైపు ఆకట్టుకున్నాము. పార్టీ సమైక్యతగా ఉన్నప్పుడు తొమ్మిది అసెంబ్లీ స్థానాలు, రెండు పార్లమెంటు స్థానాలు కలిగి ఉన్నా, 1967లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో అన్ని స్థానాలకు ఉభయ కమ్యూనిస్టులు పోటీపడటం వల్ల సి.పి.ఐ.కి ఒక్కస్థానం కూడా దక్కలేదు. సి.పి.ఎం.3 అసెంబ్లీ స్థానాలు నిలబెట్టుకోగలిగింది. ఈ దశలోనే నక్సలిజం (ఉగ్రవాదం) తాకిడికి అత్యధిక భాగం నాయకత్వం, క్యాడర్ కొట్టుకుపోయినా ఉన్న కొద్ది మంది ధైర్యంగా నిలబడి పార్టీ పునాదిని కాపాడుకోవడం జరిగింది. 1969 నుంచి 72 వరకు ఇదే సమయంలో ప్రత్యేక తెలంగాణావాదం ముందుకొచ్చి ముల్కి (హైదరాబాద్ సంస్థానంలో పుట్టిన వారు) నాన్ ముల్కి (ఆంధ్రలోను, ఇతర రాష్ట్రాల్లో పుట్టిన వారు) పేర ఉధృతంగా ఉద్యమాలు సాగి ప్రభుత్వమే తలక్రిందులవుతున్న పరిస్థితిలో ఈ ప్రాంత కాంగ్రెస్ నాయకత్వం ప్రత్యేక తెలంగాణా వైపు మొగ్గుచూపిన దశలో తెలుగుజాతి సమైక్యతకై దృఢంగా నిలబడి పార్టీ క్యాడర్‌ను కాపాడుకుంటూ సదస్సులు నిర్వహించి సమైక్యత వైపు ప్రజలను సమీకరించగలిగి ఆలోచింపజేయగలిగాం. 1971లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మిర్యాలగూడ ఎం.పి. స్థానాన్ని గెలుచుకొని ప్రత్యేక తెలంగాణావాదులకు పాఠం చెప్పగలిగాం. 1972లో ఉగ్రవాద ప్రభావం కారణంగా అసెంబ్లీ స్థానం ఒక్కటి కూడా గెలవలేకపోయినా ధైర్యంగా ఉద్యమాన్ని నిలబెట్టి బీబీనగర్-నడికుడి రైలు మార్గ సాధనలో ప్రధాన భూమిక నిర్వహించాం. 1975 ఎమర్జన్సీ రోజులలో తిరిగి నాయకత్వం అరెస్టులైనా క్యాడర్ మనోనిబ్బరం నిలబెట్టుటకు అండర్‌గ్రౌండ్ వర్క్ నిర్వహించి కరపత్రం కూడా ప్రింట్ చేయడం కష్టంగా ఉన్న దశలో ఆర్డీవోను ఒప్పించి కరపత్రం ప్రింట్ చేసి జిల్లా వ్యవసాయ కార్మిక మహాసభ, జిల్లా రైతు సదస్సు జరిపి ప్రజాసమస్యలను ముందుకు తెచ్చాం. 1976లో జయప్రకాశ్ నారాయణ చేపట్టిన ఉద్యమంలో జన సంఘంతో కలిసి పని చేయాలని పార్టీ కేంద్ర కమిటీ నిర్ణయించినప్పుడు క్యాడర్‌ను, నాయకత్వానికి కష్టంగా ఉన్నా సైనికులుగా పై కమిటీ నిర్ణయాన్ని అమలు చేశాం. 1977 పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమితో జిల్లా రాజకీయాల్లో పార్టీలో నూతనోత్సాహం పెల్లుబికింది. నల్గొండ పట్టణంలో మతకలహాలు చెలరేగి మారణహోమం సాగినప్పుడు శాంతి సంఘం ఏర్పాటుకు, మతసామరస్యానికి పాటుపడుటలో పార్టీ నాయకత్వం అప్పట్లో జిల్లా కేంద్రంలో బలహీనంగా ఉన్నప్పటికీ ముఖ్య పాత్ర వహించింది. 1978

త్యాగాలే మనపాలిటి గోపురాలు! జరుగనున్న ప్రతిమార్పుకు దీపాలు!!

నల్గొండ జిల్లా అమరవీరులు

నాగిరెడ్డి చంద్రారెడ్డి: ఇమాంపేట. 16 సంవత్సరాల వయస్సులో విద్యార్థిగా వుంటూ దళంలో చేరాడు. బండాల వెంకట చంద్రారెడ్డితోబాటు భారత సైన్యం కాల్చి చంపింది.

పొనుగోటి సీతారామారావు: చందుపట్ల - దళ నాయకుడు - మదించిన భూస్వాముల భూములను పేదలకు పంపిణీ చేసిన సీతారామారావు అంటే శత్రువులు హడలి చచ్చేవారు.

పోలీసు చర్య తర్వాత అడవులకు వెళ్ళి ప్రాంతీయ ఆర్గనైజరు బాధ్యతలు స్వీకరించాడు. ఇల్లెందు బొగ్గు గనుల ప్రాంతంలో మందు గుండు గిడ్డంగిని వశం చేసుకుని ఎంతో మందుగుండు సామాగ్రిని సంపాదించడంలో ప్రధాన బాధ్యత వహించారు. కారేపల్లి కొత్తపల్లి మిలటరీ క్యాంపులపై మెరుపుదాడులు చేశారు. తుదకు పోరాడుతూనే మరణించారు.

అనిరెడ్డి రామిరెడ్డి: రామన్నగూడెం - భూస్వామ్య కుటుంబంలో జన్మించారు. 1947లో కాలేజీ చదువులకు స్వస్తి చెప్పి ఉద్యమంలో చేరాడు అప్పటికే అతని ఇద్దరి సోదరులు పార్టీలో ప్రముఖ స్థానంలో ఉన్నారు. జాజిరెడ్డి గూడెం మండలం ఆర్గనైజరుగా బాధ్యతలు తీసుకుని వేల ఎకరాలు, వేలాది పశువుల పంపిణీకి నాయకత్వం వహించారు. భారత సైన్యాలు హైదరాబాద్‌లో ప్రవేశించిన తరుణంలో ఆయన దళం ఫణిగిరి రజాకార్ క్యాంపుపై దాడి చేసి, ఆయుధాలు గుంజుకున్నది. 1950 ఆగస్టు 25న కామ్రేడ్ యల్లారావు అనే సహచరుడితో రామచంద్రపల్లిలో ఒక నూతి వద్ద వుండగా ఒక ద్రోహి అచూకీతో మిలిటరీ చుట్టుముట్టింది. ఆ సందర్భంగా జరిగిన పోరాటంలో ఇరువురూ ప్రాణాలు కోల్పోయారు.

నుంచి జరిగిన కరువు మరియు రైతాంగ సమస్యలపై నిర్వహించిన పోరాటాలను స్వతంత్రంగానూ, అఖిల పక్షాలతో కలిసి కార్యక్రమాలను నిర్వహించి భూపోరాటాలు నిర్వహించుటలో ముందుండి మిగులు భూమి, రక్షిత కౌలుభూమి, ప్రభుత్వ భూములపై పేదలకు పట్టాలు ఇవ్వాలని, భూములపై జెండాలు పాతి భూపంపిణీ సమస్యను మరోసారి ముందుకు తేగలిగాం. మొదటి నుండీ కాంగ్రెస్‌కు చెందిన గూండాలు సి.పి.ఎం, కార్యకర్తలపైన దాడులు, దౌర్జన్యాలు నిర్వహిస్తూ తప్పుడు కేసులు పెట్టి వేధించడమే కాక హత్యా రాజకీయాలు నిర్వహించి భయభ్రాంతులను చేస్తూ ముఖ్య నాయకత్వాన్ని హత్యలకు గురి చేసినారు.

కామ్రేడ్ భిక్షానాయక్, రాగిరెడ్డి వీరారెడ్డి, గాదె శ్రీనివాస్‌రెడ్డి, అందె నర్సయ్య, సుందరి బస్వయ్య, మైనంపాటి కిషన్, కందాల రంగారెడ్డి, ధనియాకుల గురువయ్య, ముదిరెడ్డి ఆదిరెడ్డి, ముదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు రామచంద్రారెడ్డి, ఎడమ చంద్రారెడ్డి, గౌరారం యాదగిరి, మర్రి నర్సిరెడ్డి, సుక్క అబ్బయ్య, నడికుడి శంకరయ్య, నడికుడి బుచ్చయ్య, పర్సనబోయిన భిక్షం, కొరివి లింగయ్య, లూర్దయ్య, పుట్ట బిక్షంరెడ్డి, సురిగి లింగయ్య, శౌర్యాల సైదయ్యలు హత్యకు గురయ్యారు. క్యాడర్ మనోనిబ్బరాన్ని నిలబెట్టుకుంటూ ఉద్యమాన్ని కాపాడగలిగాం. నేటికీ ఆ పరిస్థితి కాంగ్రెస్ నుంచి భూస్వామ్యశక్తుల నుంచి ఎదురవుతూనే ఉంది. 1982లో విజయవాడలో జరిగిన ఆలిండియా పార్టీ మహాసభలకు పెద్ద ఎత్తున జన సమీకరణ చేసి కొత్త ఉత్సాహం ప్రజల్లో తేగలిగాం. 1982లో తెలుగుదేశం ఏర్పడి ఎన్.టి.ఆర్. తుఫాన్‌లో అన్ని పార్టీలు కొట్టుకుపోయినా జిల్లాలో రెండు స్థానాలు నిలబెట్టుకొని ప్రతిష్టాత్మకమైన నకిరేకల్‌ను లక్షలు ఖర్చుపెట్టిన కాంగ్రెస్ అభ్యర్థిపై 620 ఓట్ల మైనార్టీతో గెలిచి పార్టీ పునాదిని గట్టిపరిచాం. 1984లో ఎన్.టి.ఆర్.ను గద్దె దించినప్పుడు ప్రజాస్వామ్య పరిరక్షణ పేర జిల్లా వ్యాప్త ఉద్యమం నిర్వహించి అడుగడుగునా బంద్‌లు, ప్రదర్శనలు నిర్వహించగలిగాం. మంత్రులను రాకుండా ఘెరావ్ చేశాం. 1987లో జరిగిన మండల, జిల్లా పరిషత్ ఎన్నికల్లో 20 మండలాలకు పోటీ చేసి 17 మండలాలు గెలుచుకొని జిల్లా పరిషత్ ఉపాధ్యక్ష స్థానాన్ని కైవశం చేసుకున్నాం. ప్రజాసమస్యలు ప్రతిబింబించడంలో అగ్రభాగాన నిలిచాం. విజయవాడలో రంగా హత్య, ఆ తర్వాత జరిగిన రాజీవ్‌గాంధీ హత్య సందర్భంగా కాంగ్రెస్ నిర్వహించిన దమనకాండకు మన ఆఫీసులు, ఉద్యమం దెబ్బతిన్నా క్యాడర్‌ను నిలబెట్టుకొని ధైర్యంగా ఉద్యమాన్ని కొనసాగించాం. ఎస్.ఎల్.బి.సి. సాధనకై ఒంటరిగా, ఐక్యంగా వివిధ రూపాలలో దీర్ఘకాలం పోరాటాలు నిర్వహించి నేటికి దానిని సాధించాం. పి.డబ్ల్యు.జి. ఉగ్రవాద దాడికి సి.పి.ఎం. డివిజన్ నాయకులు, గిరిజనుడైన ఎర్రయ్య, మత్స్య కార్మికుడైన జగన్నాధం, దోనూరు సత్తిరెడ్డి, బలి అయినా, అప్పుడు రామన్నపేట డివిజన్ కార్యదర్శిగా ఉన్న నాపై తుపాకులతో హత్యాయత్నం జరిగినా సైద్ధాంతికంగా ఉగ్రవాదాన్ని ఎదురిస్తూ ఉద్యమ పరిరక్షణ గావిస్తున్నాం. బి.ఎన్. గ్రూపు సాంఘిక న్యాయం పేరుతో పార్టీని చీల్చినా ఎదిరించి పార్టీని కాపాడి తిరిగి క్యాడర్‌ను పార్టీ వెనకాల నిలబెట్టి బి.ఎన్. గ్రూపును నిర్వీర్యం చేశాము. వారు పెట్టిన పార్టీ సి.పి.ఎం. (బి.ఎన్.గ్రూపు) రూపుమాసింది. రాష్ట్రవ్యాప్తంగా ముందుకొచ్చిన విద్యుత్ పోరాటంలో జిల్లా ప్రజానీకం ద్వారా అన్ని రకాల పోరాటాలు నిర్వహింపజేశాము. ఆగస్టు 28న ప్రజానీకంతో కలిసి జిల్లా అగ్రనాయకత్వం (సెక్రటేరియట్) యావత్తూ బషీర్‌బాగ్ దగ్గరకు చేరుకొని పోలీసులు నిర్వహించిన దారుణాన్ని కళ్ళారా చూసి ఆహుతైన కామ్రేడ్స్‌ను అంబులెన్స్‌ల్లోకి ఎక్కించడం జరిగింది. 1995 నుంచి కుల వివక్ష వ్యతిరేక ఉద్యమ స్ఫూర్తితో సహఫంక్తి భోజనాలు, మురికివాడలు పరిశుభ్రపరచడం, శ్రమదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ చేపట్టిన ఉద్యమాలలో భాగం పంచుకొని పున్నయ్య కమిషన్ దృష్టికి భూసమస్యతోపాటు అనేక సమస్యలను ముందుకు తీసుకురావడం జరిగింది. జిల్లా అసంఘటితరంగ కార్మికులను సమీకరించటంలో సి.ఐ.టి.యు. అగ్రభాగాన ఉండే విధంగా నాయకత్వాన్ని పార్టీ ప్రోత్సహిస్తూ అనేక హక్కుల సాధనకు తోడ్పడింది. ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన సంఘ పోరాటంలో పార్టీ నాయకత్వం అగ్రభాగాన నిలిచి అరెస్టులై

నల్గొండ జిల్లా అమరవీరులు

సీతారాములు నల్గొండ : (వీరి ప్రస్తావన వి.ఎన్. వ్యాసంలో ఉన్నది)

సీతారామారావు సంగం:

లింగారెడ్డి: జాజిరెడ్డిగూడెం, దళ సభ్యుడు

జాన్: జాజిరెడ్డి గూడెం - జోనల్ కమాండరు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందినవారు. 1947లో నైజాం వ్యతిరేక పోరాటంలో ముందుకొచ్చిన జాన్ తర్వాత గెరిల్లా దళాల్లో చేరి కమాండరయ్యారు. కోటపాడు, నూతనకల్లు, తిర్మలగిరి వంటి చారిత్రాత్మక పోరాటాలలో అసమాన శౌర్యం ప్రదర్శించారు. ప్రజలకు ప్రాణ సమానంగా మెలిగారు. సూర్యాపేట, నల్గొండ, రామన్నగూడెం తాలూకాలలోని 40 గ్రామాలను మిలిటరీ చుట్టుముట్టిన సందర్భంలో అర్వపల్లి గుట్టల దాపున దళ కమాండర్ జాన్, మరో కామ్రేడ్ విలియం పట్టుబడ్డారు. రహస్యాలు వెల్లడించడానికి నిరాకరించడంతో వారిరువుర్నీ వర్ధమానకోట వద్ద ప్రజల సమక్షంలోనే నిలబెట్టి కాల్చి చంపారు.

మరొక కామ్రేడ్ - జాజిరెడ్డిగూడెం - దళ సభ్యుడు

గంజి సత్యనారాయణ: మల్కాపురం - సెంటరు ఆర్గనైజరు, దళ సహాయకుడు,

హరిజన ముత్తయ్య: పోలీసు చర్య అనంతరం కొలది వారాలకే పట్టుబడ్డారు. ఆయన బీర్జాలు కోసి, కనుగుడ్లు తోడి, ముక్కలుముక్కలుగా నరికి అమానుషంగా హత్య చేశారు.

బందాల వెంకటరెడ్డి: మల్కాపురం.

కొండల రెడ్డి: ఇస్తలాపురం.

రావుల వీరయ్య: ఏపూరు - డిప్యూటీ కమాండరు - 1948 డిసెంబరు 27న చంపివేశారు.

హుస్సేన్: గోరంట్ల

రాములు : గోరంట్ల

మరొక కామ్రేడ్: గోరంట్ల - ఈ ముగ్గుర్నీ 1948 డిసెంబర్ 26న చంపివేశారు.

అదే దళంలోని మరో ఇద్దరు 1949 జనవరి 8న నరసింహాపురంలో చంపివేయడ్డారు.

చాకలి మంగయ్య: బుడకచర్ల - 1949 జనవరి 8న చంపివేశారు.

కుమ్మరి లచ్చయ్య: చందుపట్ల - 1949 జనవరి 8న చంపివేశారు.

చింతా సోమిరెడ్డి: పెనుబాడు, దళ కమాండర్

భిక్షమయ్య: తిరుమలగిరి, స్థానిక దళ నాయకుడు

బక్కయ్య: తిరుమలగిరి, స్థానిక దళ నాయకుడు

ఎస్. వెంకటప్పయ్య: మాధవరం

లక్ష్మినరుసు: నాయకపల్లి - 1949 నవంబర్ 20న చంపివేశారు.

వల్లభ వెంకన్న: ఆనాటి దళకమాండరుకు ఆశ్రయం ఇచ్చినందుకుగాను కాళ్ళు పట్టుకుని తలను బండకేసి బాది చంపారు.

బయ్యా వీరయ్య: మాసినపల్లి, కాకరవాయి, క్రొగూడెం, తనమచెర్ల, మొదలైన గ్రామాల కేంద్ర ఆర్గనైజరు. బొప్పారం క్యాంపులో కాల్చి చంపారు.

భద్రయ్య (జగన్నాధం): మంథెనలో కాల్చి చంపారు.

ఒక హరిజన రైతు: తూర్పుగూడెం - 1949 జూలై 1న చంపివేశారు.

మరో ముగ్గురు: 1949 ఆగస్టు 31న కాల్చి చంపారు.

రైఫిల్ రాములు: 1949 అక్టోబరు 1న చంపివేశారు.

గొండేల గౌదయ్య, మరో ముగ్గురు: దళసభ్యులు వీరి నలుగురూ కేశవాపురానికి - వెూటకు మధ్య 1950 ఫిబ్రవరి 16న చంపివేయబడ్డారు.

వై.వెంకట్రామిరెడ్డి, జె. వీరయ్య తలసరి నరసయ్య: ఈ ముగ్గుర్నీ 1950 ఫిబ్రవరి 22న గోపవరం గుట్టలపై చంపివేశారు.

ఎ. వల్లా రాజమ్మ: బెండలపాడు : దళాలకు అడవులలోకి అన్నం తీసుకెళ్తున్నదని ఆమెపై ఆరోపణ. ఎర్రగా ఇనుపకడ్డీలు కాల్చి ఆమెకు ఆమె

అందరి మన్ననలు పొందింది. గీత, చేనేత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఇటీవల వృత్తి సంఘాల నిర్మాణం చేపట్టి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలలో జరుగుతున్న లోపాలను అవినీతిని ఎప్పటికప్పుడు బయటపెడుతూ ప్రభుత్వం దృష్టికి తెస్తున్నది. కళాకారులు తమ గళం ద్వారా ప్రజాసమస్యలపై నిరంతరం స్పందిస్తున్నారు. మహిళా, యువజన, విద్యార్థి సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తున్నాము. జిల్లాలో ప్రధానమైన సాగు, తాగు నీరు పెండింగ్ ప్రాజెక్టుల సాధన కోసం, కరెంటు పెంపునకు నిరసనగా, లోవోల్టేజి సమస్య పరిష్కారానికి, రైతాంగ సమస్యలపై నిరంతరం పోరాడుతుంది. మిగులు భూములు ప్రభుత్వ భూములు పేదలకు పంపిణీ చేయాలని, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, అందరికి పనులు కల్పించాలని, కూలీలకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సమస్యలపై నిరంతరం సమరశీల ఉద్యమాలు నడుపుతూ జిల్లా ఉద్యమ సంప్రదాయాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళాడానికి నిరంతరం పార్టీ శ్రేణులు అమరవీరుల ఆశయసాధనకు ప్రఖ్యాతిగాంచిన తెలంగాణా సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమ అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

నల్గొండ జిల్లా అమరవీరులు

భర్తకు వాతలుపెట్టారు. ఆమె రొమ్ముమీద, మెడమీద, చేతుల మీద వాతలుపెట్టారు. ఇప్పటి వరకు పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. 1961లో కామ్రేడ్ సుందరయ్య సందర్శించారు.

గోకా చినముత్తయ్య: తిరుమలగిరి అడవుల సమీపములో
ఆయన సహాయకుడు - 1950 జూలై 1న చంపివేశారు.

ఒక కామ్రేడ్: సూర్యాపేట - 1950 అక్టోబరు 30న చంపివేశారు.

ఒక ముస్లిం: దళ సభ్యుడు : సూర్యాపేట - 1950 అక్టోబరు 30న చంపివేశారు.

ఇరువురు కామ్రేడ్స్: పెనగడప

పూరం మల్లయ్య:ఎలుగుపల్లి - డిశంబరు 8న ఎల్లాపురం అడవుల్లో చంపేశారు.

లింగయ్య: చందుపట్ల - 1947 జాని వ్యతిరేక పోరాటంలో స్థానిక దళ సభ్యులుగా పని చేశారు. కొరియర్‌గా పని చేశారు. తర్వాత గెరిల్లా దళ సభ్యుడై క్రమేపి దళ ఉపనాయకుడు, నాయకుడు జోనల్ కమాండర్ కాగలిగాడు. ఒక పేద కుటుంబానికి చెందిన లింగయ్య నిరక్షరాస్యుడు పోరాటంలో చేరినతర్వాత చదవను, రాయను నేర్చుకుని పై కమిటీలతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపే వరకు అభివృద్ధి చెందాడు. విద్రోహులు ఇచ్చిన ఆచూకీవల్ల ఆయన చుట్టుముట్టబడి కాల్చి వేయబడ్డాడు.

గుండు నర్సిరెడ్డి: తిమ్మాపురం కేంద్ర ఆర్గనైజరు.
49-50 వి. నర్సింహారెడ్డి, మరొక కామ్రేడ్ - జిల్లా జైలులో నిరసన చర్య జరుపుతుండగా లాఠీ ఛార్జీలకు గురై మృతి చెందారు.

ఒక కామ్రేడ్: వెంపటి - 1951 జనవరి 31న చంపేశారు.

తాతోంయేంపల్లి: గ్రామ నాయకుడు చర్మం వూడిపోయే వరకు ఎర్రని ఎండలోనుండే ఇసుకలో దొర్లించారు. కొత్తగూడెం క్యాంపులో మృతి చెందాడు.

వాత్యా, భీమా: వీరిద్దరూ సూర్యాపేట తాలూకా వల్లభాపురం వద్ద గల తుల్జారావుపేట లంబాడీ తండాకు చెందిన యువకులు. దళాలకు కొరియర్లుగా పని చేసే వారు. ఈ ఇద్దరినీ భారత సైన్యాలు అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి చివరకు కాల్చి చంపాయి.

రాములు, మిర్యాల:

భీమిరెడ్డి కొండల్‌రెడ్డి: కొత్తగూడెం, ధనికవర్గం నుండి పోరాటంలోకి వచ్చారు. నమ్రత, నిరాడంబరత, నిర్విరామ శ్రమ ఫలితంగా జోనల్ కమాండర్‌గా అభివృద్ధి చెందారు. పోరాట కాలంలో కాల్చి చంపబడ్డారు.

గుర్రం నర్సిరెడ్డి: తిమ్మాపురం

గాలి హనుమయ్య (రమేష్): కొత్తపల్లి - జోనల్ కమాండర్, మూసీనదివద్ద పోరాటం సందర్భంగా 1949 జూన్‌లో మృతి చెందాడు.

సూర్యనారాయణ: పై పోరాటంలో మృతి చెందాడు.

ఎ. పద్మయ్య: సూర్యాపేట తాలూకా తుంగతుర్తి కేంద్ర ఆర్గనైజరు, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

మైసయ్య: తుంగతుర్తి, కొరియర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చిచంపారు.

కొమరయ్య: తుంగతుర్తి, కొరియర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చిచంపారు.

హరిజన్ సోమయ్య: చందుపట్ల

బచ్చులకూర ముత్తయ్య: రాఘవపురం

వెంకటేశ్వర్లు:రాఘవపురం

గండ సత్యం: రాఘవపురం

నర్సయ్య: పాత సూర్యాపేట - 1946లో పాత సూర్యాపేటపై నైజాం రజాకార్ సాయుధ దాడి సందర్భంగా చంపివేశారు.

భిక్షమయ్య: పాతర్లపాడు

అనంతరెడ్డి: బాలేముల, 1946లో బాలేములపై దాడిలో చంపివేశారు.

మట్టారెడ్డి: 1946లో బాలేములపై దాడిలో చంపివేశారు.

గోపాలరెడ్డి: ఆత్మకూరు, దళకమాండరు మిలటరీతో జరిగిన యుద్ధంలో వీరమరణం చెందారు.

మరో నల్గురు కామ్రేడ్స్: ఆత్మకూరు, దళ సభ్యులు (పోలీసుల చర్య అనంతరం చంపేశారు)

సబ్బు లింగారెడ్డి: పాములపాడు, రావులపెంట క్యాంపుపై దాడి సందర్భంగా చంపివేశారు.

నూకల రాజరెడ్డి: సిరికొండ, రజాకార్లు చిత్రహింసలు పెట్టి చంపేశారు.

నూకల పాపిరెడ్డి: సిరికొండ, రజాకార్లు చిత్రహింసలు పెట్టి చంపేశారు.

ఒక రైతు: అర్వపల్లి

మల్లిపాక మైసయ్య: కరివిరాల

ఎలగందుల లక్ష్మి నరసయ్య: తుంగతుర్తి, ఆలేరులో జెండా ప్రతిష్టాపనోత్సవం సమయంలో చంపేశారు.

గొల్ల కొమరయ్య: కోటపాడు - దళ సభ్యుడు మరో నలుగురు దళసభ్యులు ఈ ఐదుగుర్ని కాల్చి చంపారు.

యాదగిరి: ఎల్కపల్లి, తిరుమలగిరి వద్ద మిలిటరీ లారీలపై దాడి సందర్భంగా చంపివేయబడ్డారు. "బండికెనుక బండిగట్టి ఏ బండిలో పోత కోడుకో నైజాం సర్కారోడా' ' అన్న ప్రఖ్యాత తెలంగాణా విప్లవగీతం రచయిత.

ఏడుగురు: ఓగోడ, పోలిపేట మామిడితోపులో జరిగిన పోరాటంలో రజాకర్ల పరాజయం అనంతరం

ఆరుగురు: నల్గొండ తాలూకా కాపర్తి

ఐదుగురు: వెల్చాల

పద్దెనిమిది మంది: కాసర్లపాడు

పద్దెనిమిది మంది: రామన్నగూడెం

ముప్పయి ఇద్దరు: పాతర్లపాడు

దళసభ్యుడు: బొల్లనపల్లి

పన్నెండుగురు: చందుపట్ల

ఒక మిలిటెంటు: ఆత్మకూరు

నలుగురు: ఎర్రబాడు

ముగ్గురు: చిననమిల

వల్లభనేని సీతారామయ్య: పెంచికల్ దిన్నె విద్యార్థి నాయకుడు, జోనల్, ఆర్గనైజర్ దేవకొండ తాలూకాలో సాయుధ చర్యలలో పాల్గొంటుండగా చంపివేశారు.

మరో ముగ్గురు: సాయుధ చర్యల్లో పాల్గొంటుండగా చంపివేశారు.

బనిజ (బూర్గ)రాములు: చింతకుంట ఆర్గనైజర్, సాయుధ చర్యల్లో పాల్గొంటుండగా చంపివేశారు.

చాకలి సోములు: చింతగుంటలో వీరిరువురినీ సుబ్బారెడ్డి గూడెం భూస్వాములు 1950 మార్చిలో చంపివేశారు.

కుమ్మరి లాలయ్య: మల్కాపురం దళ

నల్గొండ జిల్లా అమరవీరులు

సభ్యులు, అభిమానులు

లంబాడి భాషు: మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు

హరిజన్ గోపయ్య: మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు

హరిజన్ రామయ్య: మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు

ఎర్రగాని వెంకులు: మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు. గ్రామ ఆర్గనైజరు.

వెంకటరెడ్డి: మల్కాపురం దళ సభ్యులు, పూర్తి కాలం పని చేసే పార్టీ కార్యకర్త.

చెలసాని సోమయ్య: వెలమ, మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు, కేతవారిగూడెం వద్ద కాల్చి చంపారు.

ముత్తినేని రామచంద్రయ్య: కేతావారిగూడెం, గ్రామ నాయకుడు.

నక్రికంటి వెంకులు: మల్కాపురం దళ సభ్యులు, అభిమానులు, కేంద్ర ఆర్గనైజరు 1950లో యావవాకిళ్ల వద్ద కాల్చి చంపారు.

నాసర్: మేళ్లచెర్వు-1947లో పార్టీలోనూ, 1948లో దళంలోనూ చేరారు. పోరాటాల్లో పాల్గొన్నారు, 1950లో దళం మాల్యాపురం వద్ద మకాం వేసి వుండగా దాడి జరిగింది. దళం తప్పుకుంది. నాసర్ కాళ్లకు సొరటీగ చిక్కుపడటాన కదలలేకపోయాడు. పోలీసులు వెన్నుతట్టున బాయినెట్ దించారు. రహస్యాలకోసం మూడురోజులు హింసించి చివరకు బాయినెట్ పెరికివేయగా వీరమరణం పొందాడు.

మారపు కోటయ్య: బూదాడ, స్థానిక మిలిటెంటు,

హరిజన కోటయ్య:

వడ్ల వీరయ్య: నారాయణపురం

బూర రాము: నారాయణపురం

పందిరి వెంకులు: కలమల చెర్వు

హరిజన్ ముత్తయ్య: కలమల చెర్వు

అప్పిరెడ్డి: గడ్డివామిలో పడవేసి తగులబెట్టి చంపారు.

మంగలి సోములు: కొట్టి చంపారు.

బాలయ్య: కొట్టి చంపారు.

ముత్తవరపు వెంకయ్య: కాపగల్లు - కేంద్ర ఆర్గనైజరు 1950 జనవరిలో చంపివేశారు.

మరో ముగ్గురు స్థానిక మిలిటెంట్లు, కాపుగల్లు ఒక భూస్వామివద్ద పాలేర్లు

చంద్రయ్య: అలంగాపురం - స్థానిక మిలిటెంటు

కేశం వెంకయ్య: పూర్తికాలం పనిచేసే కార్యకర్త

పెండెం రాములు: గరిడేపల్లి

మరో మిలిటెంటు: హోమ్‌గార్డు దళంలో చేర నిరాకరించినందుకుగాను కాల్చి చంపారు.

బొరెడ్డి సైదులు రెడ్డి: మేళ్లచెర్వు-రజాకారు వ్యతిరేక పోరాట కాలంనుండి దళ నాయకుడు. సెంటరు ఆర్గనైజరు అయ్యాడు 1949జులైలో ఆయననూ ఆయనతోబాటు బసెట్టి రాములు అనే ఇంకో కామ్రేడ్‌ను కూడా పోలీసులు కాల్చి చంపారు.

తొమ్మిదిమంది యువకులు: మేళ్లచెర్వు-హోమ్‌గార్డులపై గెరిల్లాల సాయుధ చర్యకు ప్రతీకారంగా యూనియన్ సైన్యాలు ప్రవేశించిన తరువాత కాల్చిచంపారు.

వెంకటేశ్వర్లు: మేళ్లచెర్వు-దళ సభ్యుడు

నరసయ్య: దళసభ్యుడు - నందిగామ తాలూకా పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్‌పై జయప్రదంగా దాడి జరిపిన అనంతరం ఒక పొలంలో విశ్రాంతి తీసుకుంటుండగా చంపివేశారు.

చాకలి కోటయ్య: గొర్లగూడెం-స్థానిక మిలిటెంటు, 1950 డిసెంబరు 1న చంపివేశారు.

రామస్వామి: గొర్లగూడెం1950 డిసెంబరు 1న చంపివేశారు.

వడ్ల వీరయ్య: లక్కారం 1950 డిసెంబరు 1న చంపివేశారు.

బ్రహ్మయ్య: 1950 డిసెంబరు 1న చంపివేశారు.

గురవయ్య: ఈ ముగ్గురూ స్థానిక మిలిటెంటు యువకులు, లింగగిరి పరగణా లక్కవరం భూస్వామిని గెరిల్లాలు చంపివేసినందుకు ప్రతీకారంగా వీరిని చంపివేశారు.

పెంటయ్య: (కొప్పోల పెంటారెడ్డి) : అమరవరం (లింగగిరి పరగణా) ఎల్లంపేట పోలీస్ స్టేషన్‌పై దాడి సందర్భంగా చంపబడ్డారు.

గౌడ నాగులు: చిలుకూరు - పూర్తి కాలం పార్టీకి పనిచేసే కార్యకర్త

మరో ఇద్దరు: బూరుగడ్డ - నిర్బంధంవల్ల రాత్రి కాపలా పనిచేస్తుండగా సాదా దుస్తుల్లో వున్న పోలీసులు కాల్పులు జరపగా మరణించారు.

స్థానిక మిలిటెంటు: తొగర్రాయి - గ్రామ పటేలు చంపించాడు

బుఖ్యా బాల్యా: జానపాడు తండా - 1950 నవంబరు 8న చంపేశారు.

ఒక రజకుడు: గెరిల్లాలకు సహాయపడుతున్నాడన్న అనుమానంపై చంపేశారు.

గొల్ల నరసింహులు: చింతలపాలెం -కార్మిక పోరాటాలలో మంచి ఆందోళనాకారుడు

చీదెళ్ల దుర్గయ్య: చింతలపాలెం.

పగిడిమాను తిరుపతయ్య: హరిజనులు, మిలటరీ కాల్చిచంపింది.

ఎర్రబోయిన లింగయ్య: బెజ్జికల్లు - తాను కోల్పోయిన భూమిని భూస్వాముల నుండి స్వాధీనం చేసుకుని సాగుచేసుకుంటూ దానిని వదులుకో నిరాకరించినందుకు 1950 ఏప్రిల్‌లో కాల్చి చంపారు.

బోళ్ల వెంకయ్య: కొప్పోలు - తన భూములను భూస్వాములకు అప్పగించ నిరాకరించినందువల్ల కాల్చి చంపారు.

బోళ్ల వీరయ్య: కొప్పోలు - పార్టీ ఆర్గనైజరు. లారీకి వేళ్లాడగట్టి మరణించేంతవరకు లాగించారు.

64. వ్యవసాయ కార్మిక మిలిటెంటు : రేగులగుట్ట - కాల్చి చంపారు.

ఆనందం: వెంకట్రామపురం - మటంపల్లి ఆర్గనైజరు 1950 ఏప్రిల్‌లో చంపివేశారు.

శాలం రాములు: దొండపాడు

కుంటిగొర్ల లింగయ్య: రాగిపాడు, 60ఏళ్ల వృద్ధుడు. కొరియర్, మంచి ఈతగాడు. రజాకార్ కాలంనుండి మన కామ్రేడ్స్‌ను కృష్ణానదిని దాటించడం ఆయన పని. అమాయకుడల్లే ప్రజలమధ్య ఉంటూ ఎంతో సమాచారం సేకరించాడు. తన ఇద్దరు కుమారులను పార్టీ సభ్యులుగా చేశాడు. దళాలు అడవులలోకి వెనక్కి తగ్గినప్పుడు ఆయన తన బంధువుల ఇంట్లో రక్షణ తీసుకొంటుండగా పట్టుబడ్డారు. ఎన్నో చిత్రహింసలు పెట్టారు. ఆయన కండలు ఒక్కో ముక్క కోసి ఆయనకే చూపెట్టారు. అయినా ఒక్క రహస్యమూ చెప్పలేదు చివరకు అతన్ని కాల్చి చంపారు.

రష్యాలింగులు: చింతకల్లు గ్రామం నిజాం వ్యతిరేక పోరాటమప్పుడే దళాల్లో చేరాడు. 'పోలీసుల చర్య' అనంతరం తొలిదశలో పార్టీ నిర్మాణం దెబ్బతిన్నది. పార్టీ కార్యకర్తలు తమ ప్రాంతాలు వదలి వెళ్లవల్సిన పరిస్థితి ఏర్పడ్డప్పుడు కూడా ఆయన జనం మధ్యనే ఉంటూ పార్టీ మళ్లీ వచ్చి విజయం సాధించి తీరుతుందని ధైర్యం చెబుతుండేవాడు. రష్యాలో విప్లవం, శ్రామికవర్గ రాజ్యం ఏర్పడింది. అక్కడి ప్రజల సుఖసంతోషాలను గూర్చి ప్రజలకు ప్రచారం చేస్తుండటంవల్ల అతనికి 'రష్యాలింగులు' అనే పేరు స్థిరపడిపోయింది. ఒకరోజు అతనూ, అతని దళం నిద్రిస్తున్న సమయంలో సాయుధ పోలీసులు చుట్టుముట్టి ఆయన్ను గాయపర్చి పట్టుకున్నారు ఎన్నో చిత్రహింసలు పెట్టారు. ఒక్కమాట కూడా చెప్పలేదు. నా పార్టీ అజేయమైందని నినదిస్తూనే ప్రాణాలు వదిలాడు.

రాము (గంగిరెడ్డి కోటిరెడ్డి): తిరుమలగిరి హుజూర్‌నగర్ ప్రాంతంలోని ముఖ్య కార్యకర్త, కొరియర్ 50వేల రూపాయలు, ఒకటన్ను తుపాకిమందు, 15 తుపాకులతో సహా ముఖ్య నాయకులు ఉన్న రహస్య స్థావరాలు ఆయనకు తెలుసు. పోలీసులు ఆయన్ను పట్టుకుని నానా బాధలు పెట్టారు. అయినా ఒక్కమాట కూడా ఆయన నోటివెంటరాలేదు. చివరికి మిలిటరీ ఆయన్ను కాల్చిచంపింది.

తోట లచ్చయ్య: గొండ్రేల

హరిజన్ చంద్రయ్య: వీరిద్దర్నీ

నల్గొండ జిల్లా అమరవీరులు

వి.సూర్యనారాయణతోపాటు కితావారి గూడెం వద్ద కాల్చి చంపారు.

కోస నరసయ్య: యాతవాకిళ్ల-దళసభ్యుడు

నారాయణ: ముత్తవరం-జాన్‌పాడు వద్ద 1950 డిశంబరు 9న రాయనగూడెం వద్ద చంపివేశారు.

చెట్ల నరసయ్య: కోదాడ 1950 డిసెంబరు 15న చంపివేశారు.

మునగాల సైదులు: కోదాడ 1951 జనవరి 21న చంపివేశారు.

సోమ లచ్చయ్య: గుడిపల్లి - 1951జనవరి 28న చంపేశారు.

ముగ్గురు: శ్రీనివాసపురం - 1951 జనవరి 17న చంపివేశారు.

మంగయ్య: దళనాయకులు కాలువపల్లి వద్ద పోలీసువలయాన్ని ఛేదించుకుని బయటపడ్డాడు. ఆ తర్వాత గాయాలతో మృతిచెందాడు.

వెదిరి రాజిరెడ్డి: సూర్యాపేట తాలూకాలో భూస్వామ్య కుటుంబంలో జన్మించాడు. ఆంధ్రమహాసభ నాయకులలో ముఖ్యుడు. యూనియన్ సైన్యాలు రాగానే అతడ్ని అరెస్టు చేసి వరంగల్ జైల్లో పెట్టారు. ఆయన్ని జైల్లో ఉండగానే కాల్చి చంపారు.

రంగాచారి: నిజామాబాద్ జిల్లా కామారెడ్డిగూడెం యువ కళాకారుడు హైదరాబాద్‌లో ఉంటూ ఆంధ్రమహాసభ కార్మికసంఘాలలో చురుగ్గా పాల్గొంటూ ఉండేవారు. ఎంతో ఊహాశక్తిగల కామ్రేడ్. పార్టీకి సాంకేతిక విషయాల్లో ఎంతో ఉపయోగపడేవారు. 1949లో అరెస్టు చేశారు. వీరిద్దరి నుండి రహస్యాలు రాబట్ట లేని మిలటరీ జైలు నుండి వీరిని తీసుకెళ్లి కాల్చి చంపింది.

దారం వెంకయ్య: మరోఇద్దరు - కృష్టాపురం - 1951 డిసెంబర్ 9న చంపివేశారు.

పదిమంది: దాచారం

దాసరి లింగన్న: పొనుగోడు-వ్యవసాయ కార్మిక కుటుంబం. బాల్యం దేశ్‌ముఖ్ కొలువులో గడిచింది. 1946లో పార్టీలో చేరారు. పోరాటాల్లో పాల్గొన్నారు. 1947లో గెరిల్లా నాయకుడై శిక్షణనిస్తూ పోరాటాలు నడిపాడు. 1948 మార్చిలో దళాన్ని చింతలమ్మగూడెం దగ్గర మిలటరీ దాడినుండి రక్షిస్తూ నేలకొరిగారు.

చల్లగొండ శేషయ్య: గొల్లగూడెంలో రజాకార్లు దోపిడీకి రాగా గ్రామ ప్రజలు ఎదుర్కొని ఏడుగురు రజాకార్లను మట్టుబెట్టారు. ఆ సందర్భంగా జరిగిన పోరాటంలో శేషయ్య వీరమరణం పొందారు.

బొమ్మకంటి గోపయ్య: మేళ్లచెర్వు-వ్యవసాయ కార్మిక కుటుంబం, మాజీ సైనికుడు. రిజర్వు పోలీసులో పనిచేస్తుండగా ఆయుధాలతో బైటపడి గెరిల్లా అయ్యాడు. 1949 మార్చిలో చింతలమ్మగూడెం నుండి దళాన్ని తప్పించుతూ వీరమరణం పొందారు.

మాతంగి మట్టయ్య: జగ్రిపోతుల గూడెం - వ్యవసాయ కార్మికుడు. 1946నుంచీ పోరాటాల్లో పాల్గొన్నాడు. బేతవోలు జమిందారు కోటపై దాడి సందర్భంగా జరిగిన పోరాటంలో పోలీసు తుపాకులకు ఎర అయ్యాడు.

ఎర్రబోలు అప్పిరెడ్డి: మల్లారెడ్డిగూడెం

ఒక మహిళతో సహా మరో ముగ్గురు: మల్లారెడ్డిగూడెం. ఆ మహిళ తన భర్తకు వడిసెలకు రాళ్లందిస్తుండగా తూటా దెబ్బ తగిలి మరణించింది.

వెంకటరెడ్డి, దేవబత్తిన వెంకటేశ్వరరావు: వీరిద్దరూ దళ నాయకులు రావులపెంట క్యాంపుపై దాడి సందర్భంగా పోలీసులతో జరిగిన పోరాటంలో వీరమరణం చెందారు.

గొల్ల లింగయ్య, గోపయ్య, శంకర్ రెడ్డి (శాంతి రెడ్డి) : ఈ ముగ్గురూ చింతలమ్మ గూడెం వద్ద చంపివేయబడ్డారు.

ఎర్రా సత్యం: చిమిరాల-పాముకాటు వల్ల మృతిచెందాడు.

సోమిరెడ్డి వెంకయ్య: కోనాయగూడెం

అంబటి గోపయ్య: కోనాయగూడెం

అంబటి కృష్ణయ్య: కోనాయగూడెం

బొడ్డుపల్లి గోపయ్య: కోనాయగూడెం

వంగేటి రాములు: కొక్కిరేణి పై ఐదుగురిని 1948లో రజాకారులు పొనుగోడు గుట్టల్లోకి తీసికెళ్ళి కాల్చి చంపారు

గోళ్లలింగయ్య: అప్పాజీపేట దళనాయకుడు, హుజూర్‌నగర్ తాలూకా చింతలమ్మ గూడెం సాయుధ చర్య సందర్భంగా గోవయ్య, సోమిరెడ్డిలతోపాటు రజాకార్లు చంపివేశారు.

శేషురెడ్డి: నల్లగొండ తాలూకా 1949జులై 20న చంపేశారు.

లోక్ శేషాద్రి, గురవ రంగయ్య , గురవ లింగయ్య: నల్లగొండ తాలూకా - 1949 జులై 20న చంపేశారు.

ఒక బాలుడు: (15 ఏళ్ల బాలుడు): వల్లాల-బాలసంఘ సభ్యుడు. నక్రెకల్లు క్యాంపులో చిత్రహింసల పాల్జేసి కాల్చి చంపారు. "మీరు ఎంతమంది కమ్యూనిస్టులను చంపినా, కమ్యూనిస్టు పార్టీని అణచడం మీ తరంకాదు" అని అసువులు బాశాడా బాలవీరుడు.

గుత్తా సీతారామిరెడ్డి: ఉరుమడ్ల-జోనల్ ఆర్గనైజర్. పిచ్చన్నతోబాటు పట్టుకొని రాచకొండ గుట్టలలో కాల్చిచంపారు.

ఎర్రమల వెంకయ్య: చినకాపర్తి

ఎల్లాస్వామి: నోముల-కొరియర్, ఆర్గనైజర్‌గా ప్రమోట్ చేయబడ్డాడు. తీవ్ర నిర్బంధ విధానం కొనసాగుతుండగా బయట ప్రాంతాలలో ఉద్యమ నిర్మాణ కర్తవ్యం నిర్వహిస్తుండగా పట్టుబడ్డాడు. చిత్రహింసలకు గురిచేసి కాల్చి చంపారు.

నరసింహం: ముకుందం, ముత్తయ్య అనే పేర్లతో వ్యవహరిస్తుండేవాడు - బొల్లరామవరం - దళకమాండర్, హైదరాబాద్ నగరంలో విద్రోహానికి గురై పట్టుబడి కాల్చి చంపబడ్డాడు.

నలుగురు: గొల్లగుట్ట

మద్రెడ్డి రాంచంద్రారెడ్డి : మరో 15మంది: నల్గొండ తాలూకా,

ఒక వ్యక్తి: నెమిలికల్లు - 1951జనవరి 22న చంపివేశారు.

ఎర్రా నర్సిరెడ్డి:

ఇద్దరు: ఏదులూరు

ఇద్దరు: బొల్లారం

నలుగురు: పరిడాల-రజాకార్ నైజాం పోలీసులు దాడులు చేసి చంపివేశారు.

పసునూరు వెంకటరెడ్డి: అన్నారం - నైజాం అశ్విక పోలీసు దాడులలో చంపబడ్డాడు. ప్రముఖ విద్యార్థినాయకుడు సాయుధ పోరాటకాలంలో జోనల్ ఆర్గనైజర్

ముసుకు వెంకటరెడ్డి: విద్యార్థి నాయకుడు, సాయుధ పోరాట కాలంలో ప్రాంతీయ ఆర్గనైజర్ వన్నూరు వెంకటరెడ్డితోపాటు వట్టుబడి కాల్చివేయబడ్డాడు.

ప్రతావరెడ్డి అయిటిపాముల: విద్యార్థి నాయకుడు. కేంద్ర ఆర్గనైజర్ కాల్చివేయబడ్డాడు.

పాశల రామిరెడ్డి: కుర్రారం-జోనల్ కమాండర్, ఆర్గనైజరు, 1947-48మధ్యకాలంలో నైజాం సైనికులకు, రజాకార్లకు వ్యతిరేకంగా ఎన్నో దాడులలో పాల్గొన్నారు. రామిరెడ్డి దళసభ్యులు. రజాకారుల వద్ద ఆయుధాలు గుంజుకొని వాళ్లని నిరాయుధుల్ని చేస్తుంటే పర్యవేక్షణ చేస్తున్నాడు. ఆ సమయంలో అక్కడ దాక్కొనివున్న కొందరు రజాకార్లు దొంగచాటుగా రామిరెడ్డిని కాల్చిచంపారు.

కోదండ రామిరెడ్డి(పెద్దన్న:

కొంగర అచ్చయ్య: బ్రాహ్మణపల్లి - 1949జులైలో చంపేయబడ్డాడు.

పద్మారెడ్డి: సంశాల గ్రామానికి పోలీసు పటేల్‌గిరి చేసేవాడు. ఆ ఉద్యోగాన్ని వదులుకొని ఆంధ్ర మహాసభలో చేరాడు. తర్వాత పార్టీలో చేరాడు. భారత సైన్యాలు ప్రవేశించిన తర్వాత భూస్వాములకు పన్నాల సోదరులు మిలటరీకి లంచం యిచ్చి 1949 జూన్‌లో కాల్చి చంపించారు.

పి.రామచంద్రారెడ్డి: (పిచ్చన్న) సంశాల-జోనల్ ఆర్గనైజరు, 1951ఏప్రిల్‌లో రాచకొండ గుట్టలలో పట్టుకొని ఒక నెల రోజులపాటు చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.

జెగ్రిఈగల రామిరెడ్డి: కొలనుపాక. విద్యార్థి, గెరిల్లా దళ చర్య సందర్భంగా మృతిచెందాడు.

మాధవులు: కొలనుపాక - సిటీలో కార్మికుడు. గ్రామానికి వచ్చినప్పుడుపట్టుకొని కాల్చిచంపారు.

నల్గొండ జిల్లా అమరవీరులు

సూర్యనారాయణ: కొత్తపల్లి దళనాయకుడు. మూసీనది దళచర్య సందర్భంగా 1949 జులైలో కాల్చిచంపారు.

వి. ఉత్తరయ్య(నరసింహం): బొల్లేపల్లి (మద్దుల గూడెం శివారు) స్థానిక భూస్వాముల వద్ద గుమాస్తాగా ఉండే ఉత్తరయ్య పార్టీవైపు ఆకర్షితుడై దళాలలో పనిచేశాడు. ఒక ద్రోహి ఇచ్చిన ఆచూకీతో మిలటరీ పట్టుకొని నందనం క్యాంపులో కాల్చిచంపేశారు. దళాలకు సహాయం చేస్తున్నాడనే మిషతో ఉత్తరయ్య మేనత్తను పట్టుకుని మిలటరీ ఆమెను చెరచి మూడురోజుల తర్వాత కాల్చి చంపింది.

ఉత్తరయ్య మేనత్త: బొల్లేపల్లి.

ఋంగపట్ల యాదగిరి: దళసభ్యుడు పోలీసుచర్య అనంతరం కొలది కాలానికే భారత సైన్యం దారుణంగా చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపింది.

పిన్నకంటి యాదగిరి: బొల్లేపల్లి 1949 సెప్టెంబరులో చంపివేశారు.

యాదగిరి: చందేపల్లి, దళసభ్యుడు - వికారాబాద్ ప్రాంతంలో చంపివేయబడ్డాడు.

అంతయ్య:

సింగారం మల్లయ్య: చందేపల్లి-సెంటరు ఆర్గనైజరు. వ్యవసాయ కార్మిక కుటుంబానికి చెందినవాడు. విద్రోహుల ఆచూకీవల్ల భీమనపల్లి వద్ద చుట్టుముట్టి 1951 ఏప్రిల్‌లో కాల్చి చంపారు.

గొల్ల నరసింహులు: మిలిటెంటు : భూస్వాములు, పోలీసులు పట్టుకుని సజీవదహనం చేశారు.

రంగయ్య: చందేపల్లి : సెంటరు ఆర్గనైజరు-ఒక బండికి కట్టివేసి, పెట్రోలు పోసి నిండు ప్రాణాలతో నిలువునా తగులబెట్టారు.

గోనె వెంకటయ్య: కోటిమర్తి, చందేపల్లి కలరా సోకి మృతిచెందాడు.

గొల్ల పెంటయ్య: ఇందిరాల. అ.ఖు.యూని, బొల్లేవల్లికి చెందిన ఉత్తరయ్యతో పాటు పట్టుబడ్డారు. రోజుల తరబడి చిత్రహింసలకు గురిచేసిన తర్వాత కాల్చిచంపారు.

చింతల కృష్ణారెడ్డి: ఎంకిరాల : పార్టీ ఆర్గనైజరైన తన సోదరుడు యాదగిరి జాడ తెలపడానికి నిరాకరించినందుకు యూనియన్ పోలీసులు కాల్చి చంపారు.

ముత్తయ్య: ఎంకిరాల : జైలునుండి విడుదలైన తర్వాత తిప్పాయగూడెం వద్ద ఉండగా యూనియన్ పోలీసులు కాల్చి చంపారు.

ముత్తయ్య: పిలవంపాడు లేక అల్లాపురం-కొరియర్, చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.

ఆగయ్య: అల్లాపురం

గోపయ్య(నాగయ్య): అల్లాపురం

వంగర పోసయ్య: గోటుకొండ లేక ముతాపురం : దళసభ్యుడు

దుర్గా చంద్రయ్య: దాసిరెడ్డిగూడెం-కుక్కనూరు భూస్వాములు కాల్చిచంపారు.

కావలి సత్తయ్య: కుక్కనూరు

వెంకటరామానుజాచారి: రామన్నపేట తాలూకా చీటీ కోడూరు. సెంటరు ఆర్గనైజరు. 'పోలీసు చర్య' అనంతరం కొలది రోజులైన తర్వాత కాల్పులు జరిపి సజీవదహనం చేశారు.

నరసింహం: రాదుపల్లి

ఏనుగు ఆదిరెడ్డి: ఆత్మకూరు - దళసభ్యుడు. ఆత్మకూరు మిలటరీ క్యాంపులో సిద్ధాపురం భూస్వాముల ప్రోత్సాహంపై కాల్చిచంపారు.

చాద కొమరయ్య: పులిగిల్ల - దళసభ్యుడు, ఆత్మకూరు మిలిటరీ క్యాంపులో సిద్ధాపురం భూస్వాముల ప్రోత్సాహంపై కాల్చిచంపారు.

వాకిటి పుల్లయ్య: పులిగిల్ల - గ్రామపెద్ద-గ్రామ నాయకుడు మల్లయ్యను పట్టించ నిరాకరించినందుకు కొట్టిచంపారు.

మల్లయ్య: పులిగిల్ల - గ్రామనాయకుడు. పట్టుకుని పోలీసు కస్టడీలోనే ఎముకలు విరేగుట్లు కొట్టి చంపారు.

వెంకటనర్సయ్య: షాద(కొక్కిరేణి) సిటీలో జౌళి కార్మికులను సంఘటితపర్చాడు. అంతకు పూర్వం అన్నారం భూస్వాములు ఆక్రమించుకున్న భూములను తిరిగి ఆక్రమింపజేశారు. యూనియన్ సైన్యం ఆయనను పట్టుకొని కాల్చిచంపింది.

గురునాథపల్లి ముత్తయ్య: షాద్-దళ సభ్యుడు

లింగయ్య(సుబ్బారావు): బ్రాహ్మణపల్లి లేక జీబిలికపల్లి. నగరంలో రహస్యపార్టీ నిర్మాణంలో పనిచేశారు. కొండలలో పట్టుకొన్నారు. చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారు.

అన్నారెడ్డి మన్నారెడ్డి: రామగుండం, 1950 ఆగస్టు 8న చంపేశారు.

రాములు: పశ్చిమ భువనగిరి, దళ సభ్యుడు. 1950 అక్టోబరు 8న చంపబడ్డాడు

తొలం ముసలయ్య: పశ్చిమ భువనగిరి, దళ సభ్యుడు. 1950 అక్టోబరు 8న చంపబడ్డాడు.

రాజారామ్: మాసాయిపేట, దళసభ్యుడు. కాల్చి చంపబడ్డాడు.

మరో ముగ్గురు:

కంభం నరసింహారెడ్డి: పశ్చిమ భువనగిరి, ఆర్గనైజరు 1951 జూన్

గోకుల మట్టంరెడ్డి: (మట్టయ్య) - రామన్నపేట తాలూకా ఆర్గనైజర్. కాల్చి చంపారు. ఆయన భార్యను చెరచి చంపేశారు.

హరిజన్ పాపయ్య: కంచలగూడెం, గోకుల మట్టయ్య పాలేరు.

రాజయ్య: పినికిపురం

మారుతి: ఆలేరు సమీపంలోని చిప్రాలగుంట

తిరుపతి: చిప్రాలగుంట 1950 డిసెంబరు 18న

మరో ఇద్దరు: చిప్రాలగుంట 1950 డిసెంబరు 18న

సాతాని కొమరయ్య: రాజగిరి కొండల్లో చంపేశారు.

పూరం సోమయ్య: రాజగిరి కొండల్లో చంపేశారు.

సంపత్ ముత్తయ్య: రామన్నపేట తాలూకా, మదకొండ కొండలపై 1950 అక్టోబరు 6వ తేదీన చంపివేశారు.

అర్జున భద్రయ్య: రామన్నపేట తాలూకా, 1950 అక్టోబరు 31న

హరిజన్ ఎల్లయ్య: వేములవాడ

హరిజన్ రామస్వామి: వేములవాడ

అభిమానియగు ఒక ముస్లిం: మరొకరు బొమ్మాజిపల్లి

సాలయ్య: మరొకరు: రాఘవపురం, పార్టీ సభ్యులు

వ్యవసాయ కార్మిక కామ్రేడ్: దళ సభ్యుడు, వికారాబాద్ దళంలో చేరాడు. అక్కడ శత్రువులు కాల్చిచంపారు.

గోసిక వెంకయ్య: పిల్లాయిపల్లి - కాల్చి చంపారు.

బీరెడ్డి రామిరెడ్డి: పిల్లాయిపల్లి - కాల్చి చంపారు.

వడ్డ యాదగిరి:

హరిజన్ కొమ్ము వెంకయ్య: ఈ ఇద్దర్నీ 1948 నవంబరులో సజీవ దహనం చేశారు. వారు భూస్వామి పచ్చికబీడును సాగు చేసుకునేవారు.

ఒక కామ్రేడ్: 1950 జులైలో హుజూర్‌నగర్ కొండలలో కాల్చి చంపారు.

మంగలి నరసింహులు: మొగిలిపాక - పార్టీ సభ్యుడు

కావలి నారాయణ: పులిగిల్లాకు చెందిన మరో ముగ్గురు రైతులతో బాటు రజాకార్లు సజీవదహనం చేశారు.

సత్తిరెడ్డి: ఔసాపురం - అభిమాని

అభిమానులు: సోనేపల్లి - కాల్చిచంపారు.

ఇద్దరు కామ్రేడ్స్: మాధారం - దళ సభ్యులు: పోలీసులు చంపారు.

ఒక కామ్రేడ్: చింతొళ్లవద్ద కాల్చి చంపారు.

ఏడుగురు: ముకవల్లి అడవుల్లో చంపివేశారు.

ముగ్గురు: పార్వతీపురం కొండల్లో చంపివేశారు.

ముగ్గురు: నల్గొండ తాలూకా క్రెనల్లు సమీపంలో 1949 ఆగస్టు 9న చంపేశారు.

చాకలి కృష్ణయ్య: మరో 9మంది-భువనగిరి

నల్గొండ జిల్లా అమరవీరులు

తాలూకా

ఇద్దరు: చంద్రపల్లి -కొండాపురం అడవుల్లో చంపేశారు.

ఒకరు: తిరుపతి

ఒకరు: రాచకొండ గుట్టల్లో చంపేశారు.

ఒకరు: కొడంపేట రాపాక

సైదాపురం రామిరెడ్డి: భువనగిరి తాలూకా సైదాపురం దళనాయకుడు. దళం విశ్రాంతి తీసుకుంటుండగా మిలిటరీ చుట్టుముట్టి దళవీరులందరినీ పొట్టనబెట్టుకుంది.

రేణిగుంట రామిరెడ్డి: ఆయన కొడుకుతోసహా ఆయన దళం, మొత్తం 20మంది రజాకారు మిలటరీతో జరిగిన బాహాబాహీ పోరాటంలో వీరోచితంగా పోరాడి అసువులర్పించారు. వీరి వీరోచిత గాధను తెలంగాణా పల్లెపల్లెనా నేటికీ బుర్రకథగా పాడుకొని ఉప్పొంగిపోతారు.

పుసులోజి వీరయ్య: గుండ్లగూడెం – ఆలేరు వద్ద చంపేశారు.

చిన్నం కొమరయ్య: గుండ్లగూడెం – ఆలేరు వద్ద చంపేశారు.

మార్పు పుల్లయ్య: గుండ్లగూడెం – ఆలేరు వద్ద చంపేశారు.

బిర్రు నారాయణ: గుండ్లగూడెం – ఆలేరు వద్ద చంపేశారు.

కందాళ బాలిరెడ్డి: ఆయన దళ సభ్యులు మొత్తం 12 మంది లక్ష్మీదేవిగూడెం.

లక్ష్మారెడ్డి, హనుమంతరెడ్డి, రావి రాఘవరెడ్డి, మైనరగు ఆయన కుమారుడు, 8 మంది పాలేర్లు: లక్ష్మీదేవిగూడెం రజాకార్ దాడులలో చంపివేయబడ్డారు.

మొగలిపాకకు చెందిన ఇద్దరితో సహా పులిగిళ్లలో 27మందిని కాల్చిచంపారు. ఐదుగుర్ని సజీవదహనం చేశారు.

కొంగన గంగిరెడ్డి: పెద్దగూడెం : కంచర్ల గూడెం వద్ద రజాకార్లపై మాటుగాచి దాడిచేసిన సందర్భంగా రజాకార్ల కాల్పులకు గురై మృతిచెందాడు.

పర్మాల మల్లారెడ్డి, సోమిరెడ్డి: వీరిద్దరిదీ అడ్డగూడూరు. గ్రామపెద్దలు. ఆరువందల ఎకరాల భూమి పంపిణీ చేశారు. కాల్చివేయబడ్డారు.

కన్నెబోయిన శాయన్న: ఆదింపేట-అడ్డగూడూరు, రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతిచెందాడు.

పొడిచెడు లింగయ్య: అనాజీపురం. రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతి చెందాడు.

గంటి పాపిరెడ్డి: కప్పరాయిపల్లి అశ్వికదళం దాడి చేసినప్పుడు మృతిచెందాడు

కందుకూరు మల్లయ్య: ఆదింపేట అశ్వికదళం దాడిచేసినప్పుడు మృతిచెందాడు.

కటారి సోమయ్య:

మత్స్యా వీరమల్లు:

వెంకయ్య:

వీరయ్య:

పన్నాల పాపయ్య:

మరొకరు: పై ఏడుగురూ అడ్డగూడూరు రజాకార్ క్యాంపుపై దాడి సందర్భంగా మృతిచెందారు.

ఎర్రా జానకిరెడ్డి: అమ్మనబ్రోలు క్యాంపుపై దాడి సందర్భంగా మరణించారు.

గుగ్గిళ్ల నరసయ్య: (మల్లయ్య)

ఒక కామ్రేడ్: ఎల్లాపురం

ఇద్దరు: అయినవోలు

ఇద్దరు: ఇద్దరు బొమ్మనపల్లి

ముగ్గురు: చింతకుంట

ఇద్దరు: మున్ననూరు

ఇద్దరు: గంగిరెడ్డి పల్లె

ఒకరు: బొగ్గులదోనె

ఇద్దరు: రంగాపురం

ఒకరు: రేగులపాలెం.

అల్వాల నరసింహారెడ్డి: అల్వాల-జోనల్ కమాండర్ చిన్న రైతు కుటుంబంలో జన్మించాడు. అతడంటే భూస్వాములకు, పటేలు, పట్వారీలకు సింహస్వప్నం. భారత సైనికాధికారులు ఆయన కొరకు వేటాడనారంభించారు. దిండి నదీతీరంలో ఒక పశువులమంద మధ్య వున్నాడని కాల్పులు సాగించారు. ఆయన ఒక దున్నపోతుమీద ఎక్కి నదిదాటి ఆవలి వద్దనున్న గుట్టల్లోకి అదృశ్యమయ్యాడు. జ్వరం వచ్చి తెప్పలమడుగు గ్రామంలో ఒక స్నేహితుని ఇంట్లో ఆశ్రయం తీసుకున్నాడు. మిలటరీ గ్రామాన్ని చుట్టుముట్టింది. తన స్నేహితునికి ఏ ఆపదా రాకుండా వుండేందుకు నర్సింహారెడ్డి ఆ ఇంట్లో నుంచి బయటకు వచ్చి గ్రామపొలిమేరల్లో మిలటరీతో తలపడ్డాడు. సైనికులను అడుగు ముందుకు వేయకుండా పోరాడాడు. మందుగుండు అయిపోవస్తున్నదని గ్రహించి చివరిగుండుతో తనను తానే కాల్చుకున్నాడు గానీ ప్రాణాలతో శత్రువుకు చిక్కలేదు. ఆ మిలటరీ కమాండర్ నర్సింహారెడ్డి ధీరత్వానికి జోహారులర్పించి అశ్రుపూరితులైన గ్రామ ప్రజల సమక్షంలో ఆ వీరుని భౌతిక దేహానికి సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించారు.

భీసంపట్టిపల్లి: వెంకట్రాదిపాలెం – దళ సభ్యుడు 1949లో చంపివేయబడ్డాడు.

దేవిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి: తడకమళ్ల : 1948లో సాయుధ కాంగ్రెసు దళం మాచవరం – నేలమర్రి మధ్య కాల్చి చంపింది.

మరో సభ్యుడు: 1948లో సాయుధ కాంగ్రెసు దళం మాచవరం – నేలమర్రి మధ్య కాల్చి చంపింది.

గుండా వెంకన్న : తడకమళ్ల గ్రామానికి చెందిన వ్యాపారస్తుడు. మంచి భూవసతి గలవాడు కూడా నిజాం వ్యతిరేక పోరాటకాలంలో పార్టీలోకి వచ్చిన ఈయన కేంద్ర ఆర్గనైజరు కాగలిగాడు. తోపుచర్ల ప్రాంతంలో కొన్నివేల ఎకరాల పంపిణీలో ముఖ్యపాత్ర వహించాడు. పోలీసు చర్య తర్వాత మచిలీపట్నంలో 1950లో పట్టుబడ్డాడు. హోంగార్డుల్లో చేరమని ఆయన్ను హింసించారు. అందుకు నిరాకరించడంతో కాల్చి చంపారు.

సోములు: కందివారి గూడెం

పుల్లయ్య, కందివారిగూడెం: పై ఇద్దరూ వ్యవసాయ కార్మికులు, దళసభ్యులు, 1950లో కాల్చి చంపబడ్డారు.

రంగారెడ్డి: కామారెడ్డి గూడెం, కేంద్ర ఆర్గనైజరు. బాబాసాహెబ్ పేట దేశ్‌ముఖ్ వ్యతిరేక పోరాటంలో 1950లో చంపివేయబడ్డారు.

అప్పిరెడ్డి: రామడుగు, కేంద్ర ఆర్గనైజరు. 1950లో బొర్రాయిపాలెం మిలిటరీ క్యాంపులో కాల్చిచంపారు.

ఆకారపు సైదులు: బొత్తలపాలెం, వ్యవసాయ కార్మికుల సమ్మెలకు కేంద్రంలో నాయకుడు 1950లో కాల్చి చంపారు.

అక్కల సైదయ్య: బొత్తలపాలెం, కొరియర్, 1950 ఆగస్టులో చంపేశారు.

జాను(ముస్లిం): రాగడప-సమరశీలుడైన పేద రైతు. ఆయన కుటుంబమంతా పోరాటాన్ని గట్టిగా బలపరిచారు. 1950 ఏప్రిల్‌లో కాల్చిచంపారు.

వెంకటయ్య: నందికొండ – గ్రామ వ్యవసాయ కార్మిక సమ్మె నాయకుడు. 1950 ఏప్రిల్‌లో నెల్లికల్లువద్ద కాల్చిచంపారు.

వీరారెడ్డి: తమ్మాపురం -అభిమాని, 1950 నవంబరులో కాల్చి చంపారు.

మరో అభిమాని: తమ్మాపురం -1950 నవంబరులో కాల్చి చంపారు.

ఒక మిలిటెంటు: కొత్తపల్లి – వ్యవసాయ కార్మిక సమ్మె నాయకుడు. 1950 డిసెంబరులో కాల్చి చంపేశారు.

కుమ్మరి మట్టయ్య: ముకుందాపురం – తన భూమిని వదులుకో నిరాకరించినందుకు కాల్చి చంపారు. ఆయన భార్యను చెరిచారు.

20-21 ఇద్దరు అభిమానులు: ముకుందాపురం 22-23 ముత్తయ్య, మరొకరు – ఎల్లాపురం

ఒక తండ్రి: ఫ్యాక్టరీ కార్మికుడు తన కుమారుని జాడ చెప్ప నిరాకరించినందుకుగాను క్రూరంగా కాల్చి చంపారు.

మాగటి సత్తయ్య: బజారుగూడ, 1950 డిసెంబరులో చంపేశారు.

పాతకోటి సైదులు: కొండప్రోలు

దాసరి బుచ్చయ్య: కేశవపురం-1950 డిసెంబరు 15వ తేదీన చంపివేశారు.

నల్గొండ జిల్లా అమరవీరులు

దోర మైసయ్య: కేశవపురం-1950 డిసెంబరు 15వ తేదీన చంపివేశారు.

ఒక మహిళతో సహా ఐదుగురు: సిలారుమియా గూడెం

ఒకరు: మలకచర్ల

కోసాల కట్టయ్య: మంగలి పానకాలు - 1951 జనవరి 24న రాజన్నగూడెం-వెంగనగూడెముల మధ్య చంపివేశారు.

బొడ్డు గురవయ్య, ఆయన సహచరుడు: ఎర్రబల్లి-1951 జనవరి 26న చంపేశారు,

రాఘవయ్య: అడవిదేవులపల్లి -

ఒక కామ్రేడ్: ఆదిరెడ్డి దళం సభ్యుడు. 1949 అక్టోబరు 12న చంపివేశారు.

అమృతం: వాడపల్లి సెంటరు ఆర్గనైజరు

లచ్చులు: వాడపల్లి సెంటరు ఆర్గనైజరు

ఎనిమిది మంది: వడ్డిపట్ల, దేవరకొండ తాలూకాలో కాల్చి చంపారు.

ముగ్గురు: రాయనపాడు, దేవరకొండ తాలూకాలో కాల్చి చంపారు.

చింతకుంట లింగులు: నిజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. పోలీసు చర్య తర్వాత అరెస్టు చేయబడ్డారు. రహస్యాలు చెప్పమని నానా హింసలు పెట్టారు. పదినెలల తరువాత వదిలిపెట్టారు. మళ్లీ దళంలో చేరాడు. అమరాబాద్ లోయలో పడుకొని ఉండగా మిలటరీ దాడి చేసింది. రక్షణోపాయం లేక తానే కాల్చుకుని మరణించిన యోధుడు.

సోనేపల్లి వీరారెడ్డి: రాయనిపాలెం : నైజాం వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. గూర్ఖా మిలిటరీ పట్టుకుని నానా చిత్రహింసలకు గురిచేసింది. చివరకు గుర్రానికి కట్టి ఈడ్పించగా మరణించారు.

తిర్మలగిరి పిచ్చయ్య: తిర్మలగిరి వ్యవసాయ కార్మిక పోరాటానికి నాయకత్వం వహించి జైలుకెళ్లాడు. తర్వాత చలకుర్తి దాడిలో పాల్గొన్నాడని నానా హింసలకు గురిచేసి కాల్చి చంపారు.

ఒకరు: యల్లాపురం, చిత్రహింసలకు గురిచేయబడడం వలన నెత్తురు కక్కుకుని మరణించాడు.

నారసింగ్: రంగుండ్ల గ్రామస్తుడు 50 ఏళ్ల వయస్సులో కాంగ్రెస్ వలంటీర్ల ఆధ్వర్యాన కాల్చి చంపబడ్డాడు.

సోములు:

బండి మట్టయ్య : వీరిద్దరూ మొలకచర్ల గ్రామస్తులు వీరిని మిలిటరీ కాల్చిచంపింది.

మంగలి పానకాలు: మదారిగూడెం, కాంగ్రెసు వాలంటీర్లు పట్టించి కాల్చిచంపారు.

చిలకమ్మ: దుగ్గేపల్లి గ్రామం, గర్భిణీ స్త్రీ. రజాకార్లు మానభంగం చేసేందుకు ప్రయత్నించగా మానసంరక్షణార్థం ఆత్మహత్య చేసుకున్న మానవతి.

వెలుగుపల్లి బుచ్చాలు: పోలీసు చర్య తర్వాత మిలిటరీ వాళ్లు కాల్చి చనిపోయాడని విడిచివెళ్లగా ఆసుపత్రిలో చేరి చనిపోయాడు.

బోళ్ల వెంకయ్య: మర్రిగూడెం - అమాయక రైతు అయినా కాల్చి చంపారు ముష్కరులు.

గొల్ల మల్లయ్య, హరిజన పాపయ్య: వీరిద్దరూ దోరగూడెం గ్రామస్థులు. వీరిచే ముందు గోతులు తీయించి కాల్చిచంపి పూడ్చివేశారు.

నారాయణరావు: రావులపెంట గ్రామస్థుడు. నైజాం వ్యతిరేక పోరాటంలో ప్రముఖపాత్ర వహించాడు. రావులపెంట నాకాపై దాడి చేసిన సందర్భంలో రజాకారుల కాల్పుల్లో మరణించాడు.

రాధమ్మ: బుగ్గబావి గూడెం : గర్భిణీస్త్రీ. మిలిటరీ కాల్చి చంపింది.

లింగులు తండ్రి: పోలీసులు కడుపుమీద తన్నగా రక్తంకక్కి చనిపోయాడు.

రామస్వామి: గుండూరు మిలిటరీ కాల్చిచంపింది.

దూదేకుల జాన్ - రేగులగడ్డ వాస్తవ్యుడు - మిలటరీ కాల్చిచంపింది.

మంగయ్య: చెన్నాయపాలెం మిలిటరీ కాల్చివేసింది.

రామచంద్రారెడ్డి: జంగమాయగూడెం - మిలటరీ కాల్చివేసింది.

దేవరెడ్డి లచ్చిరెడ్డి: తడకమళ్ల, నైజాం వ్యతిరేక కాలం నుండీ పార్టీలో పనిచేశాడు మిలిటరీ కాల్చివేసింది.

రామచంద్రయ్య: పెదగూడెం

వెంకటయ్య: అల్వాలు

గొల్లనర్సయ్య: చింతలపాలెం

అండి మట్టయ్య

గొల్ల మల్లయ్య: శిలారు మియా గూడెం.

పాపయ్య: శిలారు మియా గూడెం

చాకలి మట్టయ్య: కొండప్రోలు

చిన సైదులు: దొండవానిగూడెం

పెద సైదులు: దొండవానిగూడెం

కోదండ రామిరెడ్డి: భువనగిరి తాలూకా బ్రాహ్మణ పల్లి స్వగ్రామం. విద్యార్థి దశలోనే ఉద్యమాలవైపు ఆకర్షితులయ్యారు. ఆంధ్ర మహాసభ ద్వారా కమ్యూనిస్టు పార్టీలో చేరి అనతికాలంలోనే ముఖ్య నాయకుడయ్యారు. పీడిత ప్రజలు ఆయనను పెద్దన్న అని పిలుచుకునేవారు. ఈయన గెరిల్లా పోరాటాల అనుభవాలను కథలు కథలుగా ఈనాటికీ చెప్పుకుంటారు. వీరి పేరు చెబితేనే ఆనాడు భూస్వాములకు, రజాకారులకు గుండె బెదురుగా వుండేది. చివరికి భూస్వాముల కుట్రలవల్లే యూనియన్ సైన్యాలచే చుట్టుముట్టబడి కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయారు. అప్పటికి ఆయన వయస్సు 29 సంవత్సరాలు.

అందె నర్సయ్య: హుజూర్ నగర్ తాలూకా పొనుగోడు గ్రామం. కమ్యూనిస్టు పార్టీ మార్చిస్టు జిల్లా కమిటీ సభ్యుడు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు. రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యులుగా పనిచేశారు. 1980 మే మూడవ తేదీ అర్ధరాత్రి నక్సలైట్, కాంగ్రెస్ (ఐ) గూండాలు మారణ యుధాలతో దారుణంగా హత్యచేశారు.

సుందర బసవయ్య: పొనుగోడు గ్రామ సర్పంచ్ అందె నర్సయ్య హత్యకు గురైన సమయంలోనే నక్సలైట్, కాంగ్రెస్ (ఐ) గూండాలు దారుణంగా హత్య చేశారు

బాలలింగయ్య:

హరిజన రామయ్య: రుద్రవరం. 1979జనవరిలో హత్య చేయబడ్డాడు

యట్టారెడ్డి: మహమ్మదాబాద్ - 1979 ఫిబ్రవరిలో భూస్వామ్యగూండాలు చంపేశారు.

బిక్షానాయక్: మిర్యాలగూడెం - ఇళ్లస్థలాల సమస్యపై భూస్వాములు కక్షగట్టి 1979 జులై 2న చంపించారు.

వీరమల్లు: ఆడివేముల - 1979 జులై 21న చంపబడ్డారు

వై.రామిరెడ్డి: మల్లారెడ్డిగూడెం - 1979 ఆగస్టు 14న హత్య చేయబడ్డాడు.

ఈసారపు వీరయ్య: వెలిదండ - 1979 సెప్టెంబర్ 17వ తేదీన హత్య చేయబడ్డారు.

కొమ్ము సాయిలు: జలాలుపురం 1980 ఆగస్టు 7వ తేదీన చంపబడ్డారు.

బి.వెంకటయ్య: జలాలుపురం గుండాలచే హత్యచేయబడ్డారు.

రాయిరెడ్డి వీరారెడ్డి: రాయనపాలెం-భూ సమస్యపై పేదలకు అండగా నిలబడినందుకు భూస్వాములు కక్షగట్టి 1981 ఆగస్టులో దారుణంగా హత్యచేశారు.

ధనియాకుల గురువయ్య: సి.పి.ఎం. జిల్లా కమిటీ సభ్యులుగా పని చేశారు. సూర్యాపేట డివిజన్ కార్యదర్శిగా కాంగీ గుండాలచే హత్య గావించబడ్డారు.

మర్రి నర్సిరెడ్డి: సి.పి.ఎం. నల్గొండ డివిజన్ కమిటీ సభ్యులు.

సుక్క అబ్బయ్య: సి.పి.ఎం. నల్గొండ డివిజన్ కమిటీ సభ్యులు,

నడికూడి శంకరయ్య: సి.పి.ఎం. పుట్టపాక సభ్యులు,

నల్గొండ జిల్లా అమరవీరులు

<u>బచ్చయ్య:</u> సి.పి.ఎం. పుట్టపాక సభ్యులు బిఎన్ ముఠాచే హత్య గావించబడ్డారు.

<u>ముదిరెడ్డి శ్రీనివాసరెడ్డి:</u> ఖాసింఖాన్ హంతకముఠాచే హత్యగావింపబడ్డాడు.

<u>రుద్రాక్షి యర్రయ్య:</u> తాన్‌దారిపల్లి సర్పంచ్ సి.పి.ఎం. నల్గొండ డివిజన్ కమిటీ సభ్యులు పీపుల్స్‌వార్ ఉగ్రవాదులు హత్య చేశారు.

<u>పి. వెంకటయ్య:</u> వల్లాపురం, సి.పి.ఎం గ్రామనాయకులు కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>శౌర్యాల సైదయ్య:</u> ఎన్.అన్నారం సి.పి.ఎం. గ్రామ కార్యదర్శి, కాంగ్రెస్ సి.పి.గ్రూపు ఉగ్రవాదులు కుమ్మక్కై హత్య చేశారు.

<u>మన్నె లింగయ్య:</u> కుంచమర్తి సి.పి.ఎం. కార్యకర్త, కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>బచ్చలకూరి సైదులు:</u> గాజుల వెల్మావురం సి.పి.ఎం.కార్యకర్త, కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>బొల్లేపల్లి వెంకన్న:</u> కొత్తగూడెం సి.పి.ఎం. కార్యకర్త, కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>కోల వీరయ్య:</u> తాటిపాముల సి.పి.ఎం. కార్యకర్త, కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>బంటు శ్రీనివాస్:</u> పాములపాడు - సి.పి.ఎం. కార్యకర్త - కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>యాతం జానకిరాంరెడ్డి:</u> పాములపాడు - సి.పి.ఎం. కార్యకర్త - కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>అంతటి వెంకటేశ్వర్లు:</u> పాములపాడు- సి.పి.ఎం. కార్యకర్త-కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>నారబోయిన గోపయ్య:</u> తక్కెళ్ళపాడు - సి.పి.ఎం. కార్యకర్త - కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>పిట్టల నాగయ్య:</u> రావులపెంట - సి.పి.ఎం. కార్యకర్త - కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

<u>గాదె శ్రీనివాస్‌రెడ్డి:</u> సి.పి.ఎం. మిర్యాలగూడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>అందె నర్సయ్య:</u> సి.పి.ఎం. మిర్యాలగూడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>సుందరి బస్వయ్య:</u> సి.పి.ఎం. మిర్యాలగూడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>మైనం కిషన్:</u> సి.పి.ఎం. మిర్యాలగూడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>మునగాల ఆదిరెడ్డి:</u> కోదాడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>రాగిరెడ్డి వీరారెడ్డి:</u> మిర్యాలగూడ డివిజన్ నాయకులు, హత్యగావించబడ్డారు.

<u>బిక్షానాయక్:</u> సి.పి.ఎం.మిర్యాలగూడ డివిజన్ నాయకులు హత్యగావించబడ్డారు.

<u>కందాల రంగారెడ్డి:</u> సి.పి.ఎం. భువనగిరి డివిజన్ నాయకులు, హత్యగావించబడ్డారు.

<u>చిలుకూరు రాంచంద్రారెడ్డి:</u> సి.పి.ఎం. భువనగిరి డివిజన్ నాయకులు హత్యగావించారు.

<u>ఎదమ చంద్రారెడ్డి:</u> సి.పి.ఎం. సూర్యాపేట డివిజన్ నాయకులు, హత్యగావించబడ్డారు.

<u>గౌరారం యాదగిరి:</u> సి.పి.ఎం. నకిరేకల్ డివిజన్ నాయకులు, హత్యగావించబడ్డారు.

<u>లూర్దయ్య:</u> సి.పి.ఎం. నకిరేకల్ డివిజన్ నాయకులు, హత్యగావించబడ్డారు..

మునగాల పరగణా అమరవీరులు

<u>ఉప్పలరామయ్య:</u> స్వస్థలం మునగాల. జమీందార్ వ్యతిరేకపోరాటంలో పాల్గొన్నారు. 48 ఏప్రిల్‌లో అరెస్టయి, జైలులో ఆరోగ్యంచెడి, అధికారుల నిర్లక్ష్యఫలితంగా సెప్టెంబరు 12న ప్రాణాలు కోల్పోయారు.

<u>ఘట్టు గోపాలకృష్ణయ్య:</u> కరివారాల జన్మస్థలం. రహస్యంగా ఉండగా 49 జనవరి 22న పోలీసులు ద్రోహుల సాయంతో అరెస్టు చేసి తెలంగాణా సరిహద్దుల్లో కాల్చి చంపారు.

<u>కొల్లు నందయ్య:</u> జన్మస్థలం జగన్నాథపురం. 48లో రహస్యదళంలో చేరారు. అనేక పోరాటాల్లో పాల్గొన్నారు. ఒంటరిగా పోలీసులచే ముట్టడించబడి కాల్పుల్లో వీరమరణం పొందారు.

<u>యంగలి పాపయ్య:</u> స్వగ్రామం నేలమర్రి. 48లో రహస్యంగా ఉంటూ దళనాయకుడుగా పనిచేశారు. డిసెంబరు 12న పోలీసులకు చిక్కి వీరమరణం పొందారు.

<u>తాడూరి జనార్ధనాచారి:</u> మునగాల పరగణా సిరిపురం. 38 నుండి 50 వరకు పరగణాలోని అన్ని పోరాటాల్లో పాల్గొన్నారు. విద్రోహంతో పోలీసులు అరెస్టుచేసి వివిధ క్యాంపుల్లో చిత్రహింసల పాల్జేసి ఎక్కడో కాల్చి చంపారు.

<u>గుండురాములు:</u> విజయరాఘవపురం జన్మస్థలం. 48లో దళ కమాండర్‌గా పనిచేశారు. 51 ఏప్రిల్‌లో మ.నగర్ జిల్లా అమరాబాదులో కాంగ్రెస్ వాదుల సాయంతో అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి పోలీసులు హత్య చేశారు.

<u>ముదిగొండ వీరయ్య:</u> జన్మస్థలం కలుకోవ. 49లో రామచంద్రపురం వద్ద సాయుధ సంఘర్షణలో వీరమరణం పొందారు.

<u>వజ్రపు రాములు:</u> కొక్కిరేణి జన్మస్థలం రజాకార్లు గ్రామ కాంగ్రెస్‌వాళ్లు 48 మార్చిలో పట్టుకొని రజాకార్లకు అప్పగించారు. తెలంగాణా సరిహద్దుల్లో కత్తులతో చిత్రవధ చేసి చంపారు.

<u>పోటు రామనాధం</u>: కొక్కిరేణిలో పుట్టారు. 48లో దళంలో చేరి రహస్యంగా ఉండగా ఖమ్మంజిల్లా బొత్తలపాలెంలో స్థానిక కాంగ్రెస్ వాదులు 49లో పోలీసులకప్పగించి ఆయన ఘోర మృత్యువుకు కారకులయ్యారు. (మిగతా 84వ పేజీలో)

1982 తర్వాత మరణించిన నాయకులు

<u>తోట్ల మల్సూరు:</u> సి.పి.ఎం. పార్టీ జిల్లాకమిటీ సభ్యులుగా, గీత సంఘం అధ్యక్షులు, అనారోగ్యంతో మరణించారు.

<u>బత్తిని రాములు:</u> జిల్లా కమిటీ సభ్యులు హుజూర్‌నగర్ రైతు సంఘం అధ్యక్షులుగా అనారోగ్యంతో మరణించారు.

<u>మేరెడ్డి చంద్రయ్య:</u> సి.పి.ఎం. జిల్లా కమిటీ సభ్యులు, కాంగ్రెస్, నగ్జలైట్లు, పోలీసుల మూకుమ్మడి దాడులు నిర్బంధానికి వ్యతిరేకంగా క్యాంపెయిన్‌లో పాల్గొంటూ అనారోగ్యానికి గురై మరణించారు.

<u>ఆర్.గోవిందమ్మ:</u> మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు అనారోగ్యంతో మరణించారు.

<u>అంజయ్య:</u> ఆంధ్రప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు, అనారోగ్యంతో మరణించారు.

<u>ఉప్పల లింగయ్య:</u> సందెనపల్లి - నల్గొండ డివిజన్ మహాసభకు ప్రతినిధిగా హాజరై గుండెపోటుతో మహాసభలోనే మరణించారు.

<u>మేదరమెట్ల సీతారామయ్య:</u> తెలంగాణా సాయుధ పోరాటయోధులు - అనారోగ్యానికి గురై మరణించారు.

<u>వల్లు ప్రతాపరెడ్డి:</u> తెలంగాణ సాయుధ పోరాట యోధులు - అనారోగ్యంతో కానర్లపాడులో మరణించారు.

ధీకొండ వెంకన్న : తెలంగాణా సాయుధ పోరాట యోధులు అనారోగ్యంతో గోరంట్లలో మరణించారు.

గద్దల మల్సూర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధులు, జగన్నాధపురంలో అనారోగ్యానికి గురై మరణించారు.

వెల్లూరు జనార్ధన్ : తెలంగాణా సాయుధ పోరాట యోధులు, గోండ్రియాలలో అనారోగ్యంతో మరణించారు.

జాతీయ స్థాయిని ఆకర్షించిన కృష్ణాజిల్లా పోరాటాలు

వి.ఉమా మహేశ్వరరావు
సిపిఎం జిల్లా కార్యదర్శి

సిపిఎం ఆవిర్భావం తరువాత కృష్ణాజిల్లాలో అది నిర్వహించిన పలు పోరాటాలు ఆయా వర్గాల ప్రజలను ఎంతగానో ప్రభావితం చేశాయి. 1964లో మానికొండ సుబ్బారావు కార్యదర్శిగా, అట్లూరు శ్రీమన్నారాయణ, పుట్టగుంట వెంకట సుబ్బారావు, అయితా రాములును తోడుచేసుకొని జిల్లాలో ఉద్యమ విస్తరణ ప్రారంభించారు. నాటినుండి నేటి వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు పోరాటాలు కొన్ని జాతీయస్థాయిని కూడా ఆకర్షించాయి. పలు గ్రామాల్లో చౌకడిపోలు పెట్టి కిలో బియ్యం రూపాయికి అమ్మించడం, బ్లాక్ మార్కెట్‌లో దాచిపెట్టిన ఎరువులను వెలికితీసి రైతాంగానికి అమ్మించడం, చారిత్రాత్మక చల్లపల్లి మిగులు భూముల పోరాటం ద్వారా భూముల పంపిణీ, వ్యవసాయ కార్మికుల కూలిరేట్లు పెంపు, పంటలకు గిట్టుబాటు ధరలకై రైతాంగ పోరాటాలు జిల్లాలో సిపిఎం నిర్వహించిన పోరాటాల్లో ప్రధానమైనవి. 1972లో కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. ధరలు పెరిగాయి. ఊటుకూరు వంటి చోట్ల ధాన్యం లూటీలు ప్రారంభమయ్యాయి. సిపిఎం అలాంటి చర్యల నివారణకు పూనుకున్నది. ఈ సందర్భంగా 'మా కష్టంతో పంటలు పండించాం, కరువులో మాకు తిండిగింజలు అప్పుగా ఇచ్చి సాయపడండి' అని పెద్ద రైతులను అడగవలసిందిగా పేదలకు ప్రబోధించింది. ఇదే సమయంలో గన్నవరంలో తాలూకాలో కిలో బియ్యం రూపాయిలకే అమ్మించాలని ఆందోళన ఉధృతంగా ప్రారంభమైంది. సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యాన్ని ప్రొక్యూర్ చేసి ఆ తాలూకాలో సుమారు 35 గ్రామాల్లో చౌకడిపోలు పెట్టి కిలో బియ్యం రూపాయికి అమ్మించడం జరిగింది. అదే సమయంలో ప్రభుత్వ చౌకడిపోల్లో కిలో రూపాయి పావలాకి అమ్ముతుండడంతో ప్రజలు వాటివద్ద బియ్యం కొనుగోలు చేయడం మానివేశారు. దీనితో ఆ కాలమంతా ప్రభుత్వ చౌకడిపోలు మూతపడ్డాయి. అదేకాలంలో ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై సిపిఎం పెద్దఎత్తున ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించి అవసరమైన రైతులందరికీ సరసమైన ధరకు అమ్మగలిగింది. అలాగే కూలిపోరాటాలు కూడా ఉధృతంగా నిర్వహించి కూలిపెంపునకు తోడ్పడింది. ఈ ఉద్యమాల్లో అనేకమంది సిపిఎం నాయకులు దాడులకు గురయ్యారు. జైళ్ళకు వెళ్ళారు. 1977 నవంబర్‌లో దివిసీమ ఉప్పెన సందర్భంగా సహాయ కార్యక్రమాల్లో సిపిఎం కార్యకర్తలు కఠోరంగా శ్రమించి అందరి మన్ననలు అందుకున్నారు. బాధితులను పరామర్శించడానికి అందరికన్నా ముందు సిపిఎం అగ్రనేతలు పుచ్చలపల్లి సుందరయ్య, పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి జ్యోతిబసు, మాకినేని బసవపున్నయ్య, తదితర రాష్ట్ర నేతలు లోతట్టు ప్రాంతంలో నీటిలో, బురదలో కాలినడకన తిరిగిన విషయం ఆ రోజుల్లో అందరూ ప్రశంసాపూర్వకంగా చెప్పుకున్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఎంతోమంది డాక్టర్లు, ప్రజాసంఘాలకు చెందిన వాలంటీర్లు వైద్య శిబిరాలను నిర్వహించారు. 2 నెలల పాటు క్యాంపులు నిర్వహించి అనేక రూపాల్లో ప్రజలకు సేవచేశారు. పార్టీ ఆధ్వర్యంలో బందరు మండలం వాడపాలెం గ్రామంవద్ద ఒక తుఫాను షెల్టర్ కూడా నిర్మించారు. 1980లో వ్యవసాయ పంటల ధరలు పడిపోయాయి. రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. సిపిఎం ఆ పరిస్థితుల్లో సిపిఐ, ఇతర ప్రజాతంత్ర శక్తులు ఒకే వేదిక నుండి అఖిలపక్ష ఉద్యమం సాగించడానికి చొరవతో కృషి చేసింది. కామ్రేడ్ సుందరయ్య స్వయంగా ఆ ఉద్యమంలో పాల్గొన్నారు. విజయవాడ, కృష్ణానదీ తీరాన లక్షలాది మంది ప్రజలతో బ్రహ్మాండమైన బహిరంగ సభ జరిగింది. ఆనాటి ఆందోళన ఫలితంగా భూమి శిస్తు రద్దయింది. ఈ ఆందోళనలో విజయవాడ సిపిఎం కార్యకర్త గుర్రం గోవిందు పోలీసు కాల్పుల్లో అమరుడయ్యాడు. సంపర శ్రీనివాసరావు తుపాకీ కాల్పులకు గురయ్యాడు. అనేకమంది లాఠీఛార్జీలకు గురయ్యారు. ఆ ఉద్యమం తర్వాత 1983లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓటమికి పూర్వరంగాన్ని సిద్ధం చేసింది.

1978నుండి చల్లపల్లి షుగర్స్‌కు చెందిన 2,700 ఎకరాల భూమిని పంపిణీ చేయాలని సిపిఎం, సిపిఐ, ఉభయ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో వేలాది మంది రైతు కూలీలను సమీకరించి జమిందారు భూములు ఆక్రమించారు. 4 వేల మంది పాల్గొన్న ఈ పోరాటంలో 1,150 మందిని అరెస్ట్ చేశారు. వందలాది మంది జైళ్ళకు వెళ్ళారు. 1984 జూన్ 27న చల్లపల్లి మిగులు భూముల పోరాటానికి సంఘీభావంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రదర్శనలు, సామూహిక నిరాహారదీక్షలు జరిగాయి. వీటిల్లో 20 వేల మంది పాల్గొన్నారు. ఈ మిగులు భూముల్లో కౌలు దారులను ప్రవేశపెట్టి భూముల పంపకాన్ని అడ్డుకోవాలని, ప్రజలను చీల్చాలని చల్లపల్లి జమిందారు చేసిన ప్రయత్నాలను సిపిఎం, సిపిఐ ప్రతిఘటించడంతో వెయ్యి

మీరు చేసిన మహోజ్జ్వల త్యాగాలే మాకు నిత్యం వెలుగు చూపే బాటలు !

కృష్ణా జిల్లా అమరవీరులు

చల్లపల్లి నారాయణ రావు : జన్మస్థలం చల్లపల్లి, జిల్లా పార్టీ నాయకుడు. దివిసీమ ప్రజల ప్రియతమ నేత. జాతీయోద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారు. 1939లో పార్టీ సభ్యుడుగా చేరి మొట్ట మొదటిసారిగా జిల్లాలో వ్యవసాయ కార్మికోద్యమాన్ని నిర్మించారు. అనేక పోరాటాలు నడిపారు. 1950 మే 12న అరెస్టయ్యారు. తలగడదీవి కొత్తపాలెంలో కాల్చి వేయబడ్డారు. ఆయన్ని మొదట తొడలో కాల్చారు. 'మనిషికి ప్రాణం తొడలో గాదు, హృదయంలో ఉంది దమ్ములుంటే గుండెకి గురిపెట్టి కాల్చుకోరా! అని పోలీసు ఇన్స్‌పెక్టర్‌ను హెచ్చరించిన వీరాధి వీరుడు.

చలసాని జగన్నాధరావు :1932లో జాతీయోద్యమంలో పాల్గొని జైలు కెళ్లారు. అక్కడే కాంగ్రెస్ సోషలిస్టు పార్టీలో చేరారు. యువజనోద్యమానికి కృషి చేశారు. జిల్లా పార్టీ కార్యదర్శివర్గ సభ్యుడు 1950 డిసెంబర్ 4న మరి నల్గురు కామ్రేడ్స్‌తో నాగాయతిప్పవద్ద పోలీసు కాల్పుల వల్ల మరణించారు, వీరిది భట్ల పెనుమర్రు.

దాసరి నాగేశ్వరరావు : యువజన, రైతు ఉద్యమాల్లో పని చేశారు. 1948లో రహస్య జీవితం ఆరంభించారు. 1950లో బొంబాయిలో అరెస్టయి, సెప్టెంబరులో నైజాం సరిహద్దుల్లో కాల్చి చంపబడ్డారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం.

చలసాని శ్రీనివాసరావు: జిల్లా విద్యార్థి నాయకుడు. 1948లోని అరెస్టు చేసి కాల్చి చంపారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం.

కీర్తి సుబ్బారావు: వ్యవసాయకూలీ ఉద్యమంలో పని చేస్తూ భూస్వాముల కన్నెర్రకు గురియై, రెండు సార్లు అరెస్టు అయ్యారు. పోలీసుల చిత్ర హింసలకు గురై మరణించారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం

చలసాని రత్తయ్య: 48లో పోలీసుదాడులు ఆరంభమైనది మొదలు ఎన్నో హింసలకు గురై ఆరోగ్యంపాడై మృతి చెందారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ నెలగా వెంకటయ్య

మందిని జైళ్ళలో పెట్టారు. 1983 మే11న పాదయాత్ర ఉద్యమం జిల్లాలో 127 కిలోమీటర్ల దూరం వారం రోజులపాటు సాగింది. సిపిఎం రాష్ట్ర నాయకులు పాటూరు రామయ్య, తదితరులు దీనిలో పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచారు. ఈ ఉద్యమాల ఫలితంగా 1985 మే11న నాటి ముఖ్యమంత్రి ఎన్టీరామారావు 'తెలుగు మాగాణి సమారాధన' పేరిట చల్లపల్లి, మోపిదేవి మండలాలలో 13 గ్రామాలలో 2 వేల ఎకరాలను 10వేల మందికి పంపిణీ చేశారు.

1986 జూలైలో ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం భూపోరాటం జరిగింది. 34 ఎకరాల 70 సెంట్ల భూమి పంపిణీకై సిపిఎం రాష్ట్ర నాయకులు పాటూరు రామయ్య నాయకత్వంలో ఆ భూమిని ఆక్రమించారు. పాటూరు రామయ్యతోపాటు 65 మందిని అరెస్ట్‌చేసి విజయవాడ జైలులో నిర్బంధించారు. ప్రభుత్వం వారికి బెయిల్ మంజూరు చేసినా నాయకులు నిరాకరించారు. ఆ ఉద్యమ ఉత్తేజంతో జిల్లాలో భూసమస్యపై అనేక ఆందోళనలు జరిగాయి. 1986 సెప్టెంబర్ 29న విస్సన్నపేటలో 10వేల మందితో పెద్ద ప్రదర్శన జరిగింది. 14వేల ఎకరాలకు నీరందించే చెవుటూరు మేజర్ తవ్వకం నిలిచిపోయిన సందర్భంలో సిపిఎం చొరవతో స్థానిక ప్రజలను, వారికి సంఘీభావంగా ఇతర ప్రాంతాల ప్రజలను సమీకరించి కాలువ తవ్వకం జరిపారు. మొత్తం 3,500మంది ఈ కార్యక్రమంలో పాల్గొని 3వేల ఘనపు మీటర్ల మట్టిని తవ్వి, 1,300 ఎకరాలకు నీరందించే గౌరవరం కాలువకు నీటిని వదిలారు. 1988లో జిల్లాలో వేలాది ఎకరాల సముద్ర తీర భూముల ఆక్రమణ ఉద్యమాన్ని సిపిఎం చేపట్టింది. విజయవాడలో పేదలకు ఇళ్ళస్థలాలు ఇప్పించడానికి పూనుకొన్న సందర్భంగా కామ్రేడ్ సాయిబాబు దుండగుల చేతిలో హత్యకు గురయ్యాడు. 1990 అనంతరం నూతన ఆర్థిక విధానాల అమలు దుష్ప్రభావాలపై సిపిఎం జిల్లాలో అనేక ఉద్యమాలు నడిపింది. ప్రపంచ బ్యాంక్ షరతులకు తలొగ్గి పాలకులు చేపడుతున్న ప్రైవేటీకరణ విధానాలపై సిపిఎం జిల్లాలో ఈ దశాబ్దాల కాలంలో వందలాది పోరాటాలను నిర్వహించింది. రాష్ట్ర వ్యాప్తంగా కార్చిచ్చులా వ్యాపించిన విద్యుత్ ఉద్యమం 2000 సంవత్సరం మే 28న విజయవాడలో లాఠీఛార్జి, అరెస్టులతో ప్రారంభమైంది. విజయవాడ, జిల్లాలోని అనేక కేంద్రాల్లో అనేక విధాలుగా రూపాల్లో ప్రజాభిప్రాయాన్ని కూడగట్టటానికి, ప్రజాసమీకరణకు కార్యకర్తలు కృషిచేశారు. వందరోజులకు పైగా సాగిన ఉద్యమంలో ప్రతిరోజు ఏదో ప్రాంతంలో లాఠీచార్జి, అరెస్టులు, ముఖ్యమంత్రి, మంత్రుల నిలదీతలతో మిలిటెంట్‌గా ఉద్యమం నడిచింది. విశాల ప్రాతిపదికగా ఉద్యమాన్ని నిర్మించి నడవటానికి కృషి సాగింది. జిల్లాస్థాయి నుండి శాఖ స్థాయి నాయకుల వరకూ లాఠీఛార్జికి గురవ్వడం, సుమారు 400 మందికి పైగా అరెస్ట్ కావడం, పదుల సంఖ్యలో జైలు శిక్ష అనుభవించడం జరిగింది. ప్రభుత్వరంగ సంస్థ అయిన ఆర్‌టిసిని పరిరక్షించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా సాగిన ఉద్యమాలలో జిల్లాలో అనేకచోట్ల కార్యకర్తలు, నాయకులు మిలిటెంట్లుగా నిలబడ్డారు. లాఠీఛార్జీలు, అరెస్టులకు గురయ్యారు. కార్మిక వర్గానికి అండగా ప్రజాభిప్రాయాన్ని కూడగట్టడంలో, కార్మికులకు విశ్వాసం కల్గించడంలో ముఖ్యపాత్ర పార్టీ నిర్వహించింది. జిల్లాలో విజయవాడ నగరంతోపాటు మచిలీపట్నం, గుడివాడ, జగ్గయ్యపేట, నూజివీడు, పెడన మున్సిపాల్టీల్లో ఇంటి పన్నులు పెంపకానికి వ్యతిరేకంగానూ, పట్టణాల్లో ఇళ్ళస్థలాలు, పట్టాలకోసం సాగిన ఉద్యమంలో పార్టీ ముందుండి కృషి చేసింది. జిల్లాలో తన శక్తి మేరకు పార్టీ శ్రేణులు పాల్గొన్నాయి. విత్తనాలూ, పురుగుమందుల కల్తీలకు వ్యతిరేకంగా, సాగునీటి విడుదల కోసం, దాళ్వా సాగుకోసం, ధాన్యం కొనుగోళ్ళ కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించింది. అలాగే కాలువలపై నీటి మీటర్ల తొలగింపును చేపట్టింది. ఈ పోరాటంలో సిపిఎం రాష్ట్ర నాయకులు సారంపల్లి మల్లారెడ్డితోసహా 22 మందిని వారం రోజులపాటు గన్నవరం జైలులో నిర్బంధించారు.

పుచ్చలపల్లి సుందరయ్య, మానికొండ సుబ్బారావు, గుంటూరు బాపనయ్య వంటి నేతలు నిర్వహించిన అనేక ఉద్యమాల్లో ప్రత్యక్షంగా పాల్గొన్న నేటి సిపిఎం నాయకత్వం సమయానుకూలంగా అనేక పోరాటాలను నిర్వహిస్తూ ముందుకు నడుస్తోంది. పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో జరిగిన అనేక ఉద్యమాలు ఈ విధంగా సాగగా, జిల్లా నుండి పార్టీ శాసన సభ్యులుగా ఎన్నికైన పుచ్చలపల్లి సుందరయ్య (గన్నవరం), గుంటూరు బాపనయ్య, పాటూరు రామయ్య (నిడుమోలు) శాసనసభలో

కృష్ణా జిల్లా అమరవీరులు

దాసరి నాగభూషణం: యువజన వ్యవసాయ కార్మిక రంగంలో పని చేశారు. కొద్ది పాటిగా ఉన్న భూమిని తెగనమ్మి పార్టీకి విరాళం యిచ్చారు. 1949 నుండి రహస్యంగా ఉండగా తెనాలి తాలూకా ఎల్లమాడులో అరెస్టు చేసి నెల్లాళ్లు హింసించి, 1950 ఆగస్టు 17న కాల్చి చంపారు. భట్ల పెనుమర్రు స్వగ్రామం.

చలసాని కాంచనరావు: 50లో ఎస్. ఆర్. ఆర్ కాలేజీలో చదువుతూ పరీక్షలు రాసి వెళ్ళేప్పుడు అరెస్ట్ చేశారు. నిర్బంధకాలంలో పార్టీలో కీలకపాత్ర వహిస్తు న్నాడని పోలీసు క్యాంపులో హింసించి హత్య చేశా రు.వయస్సు 19 సం॥లు భట్ల పెనుమర్రు స్వగ్రామం.

దాసరి లక్ష్మయ్య: దివితాలూకా, చినముక్తేవి 49 లో పెద్దముక్తేవి గ్రామ భూస్వాముల మద్దతుతో అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టారు. తిరిగి 50లో దాడి చేసి, హింసించి, కపిలేశ్వరపురం వద్ద కాల్చి వేశారు.

కూరపాటి బైరాగి: జన్మస్థలం చినమేక్తేవి 49లో దాసరి లక్ష్మయ్యతోపాటు చిత్రహింసల పాలయ్యారు. మొవ్వలో ఉండగా 1950 ఏప్రిల్‌లో కాల్చి వేశారు.

రావి భీమారావు: దివితాలూకా, పాగోలు స్వగ్రామం. విద్యార్థి ఉద్యమంలో పని చేశారు. 1950లో అరెస్టుఅయి, రహస్యాలు వెల్లడించక, హింసలకు గురై వీరమరణం పొందారు.

గరికిపాటి శివరామయ్య: నాగాయతిప్ప స్వగ్రామం వ్యవసాయ కూలీ సమ్మె నడిపారు. 1950 ఏప్రిల్‌లో అరెస్టయిన తమ సోదరులిద్దరితోపాటు ఆముదాలలంక దగ్గర మే 11న కాల్చి వేయబడ్డారు.

గరికిపాటి శ్రీరాములు, గరికిపాటి అంజయ్య: ఇరువురూ శివరామయ్య సోదరులు

చేబ్రోలు ఆదం : స్వగ్రామం మొవ్వ. వ్యవసాయ కార్మిక కుటుంబం. 1950 ఏప్రిల్‌లో అరెస్టు చేసి కపిలేశ్వరపురం వద్ద కాల్చి చంపారు.

మేకా సుబ్బారావు: మేకావారిపాలెం. యువజ నోద్యమంలో పని చేశారు. 49లో అరెస్టు చేసి కాల్చి వేశారు.



మండవ వెంకటేశ్వరరావు: స్వగ్రామం మొవ్వ. రహస్య జీవితం గడుపుతుండగా గ్రామ మునసబు ఏజంట్లు దారికాచి పట్టుకొని పోలీసులకు అప్పగించారు. భూస్వాముల, పోలీసుల చిత్రహింసలకు గురై 49 అక్టోబర్ 30న మరణించారు.

మండవ వెంకటరంగయ్య: స్వగ్రామం మొవ్వ. 47లో డిటెన్యూగా అరెస్టు అయ్యారు. విడుదలై వచ్చి అనారోగ్యంతో బాధపడుతూ మంచంలో ఉండి ఆస్తి అంతా పార్టీకిస్తానని పట్టు బట్టారు. వెలుపోలు కేసు అనంతరం డిటెన్యూగా తిరిగి కడలూరు పంపబడ్డారు. తరువాత విడుదలై ఆకాల మరణం పొందారు.

తాతినేని చెన్నయ్య: జన్మస్థలం మొవ్వ. 50 ఏప్రిల్‌లో అరెస్టు చేసి తీసుకొని పోయి పోలీసులు హత్య చేశారు.

కొడాలి శంభయ్య: స్వగ్రామం వేములపల్లి. వ్యవసాయకూలీ కుటుంబంలో జన్మించారు. 1950 మే 11న ఆముదాల్లంక దగ్గర కాల్చి వేశారు.

వానిరెడ్డి విశ్వనాథం: వేములపల్లి గ్రామం. చల్లపల్లిలో అరెస్టు చేసి 1950 మే 11న ఆముదాల్లంక దగ్గర కాల్చి వేశారు.

కొడాలి బాలయ్య: వేములపల్లిలో వ్యవసాయ కూలీ కుటుంబం. చినకళ్ళేపల్లిలో పోలీసులు అరెస్టు చేసి 1950 మే 11న ఆముదాల్లంక వద్ద కాల్చి వేశారు.

మేకా నాగేశ్వర్ రావు: మేకావారిపాలెం స్వగ్రామం. గ్రామంలో ప్రతి ప్రజా ఉద్యమంలో పని చేశారు. 49లో అరెస్టు చేసి కాల్చి వేశారు.

రావి సుబ్బారావు: జన్మస్థలం దాలిపర్రు. 50 మేలో అరెస్టు చేసి ఆముదాల్లంక దగ్గర కాల్చి చంపారు.

సిపిఎం పక్ష నాయకులుగా ఎన్నికై యావత్ ప్రజా సమస్యలను ఆ వేదికపై ప్రస్తావించడం జరిగింది. 1980 అఖిలపక్ష ఉద్యమ నేపథ్యంలో 1981లో విజయవాడలో జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో వామపక్షాలు విజయం సాధించి పరిపాలనను చేపట్టాయి. 1986 వరకూ సాగిన పరిపాలనలో గాని, మరలా 1995-2000 వరకూ ఉభయ కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో సాగిన నగర పరిపాలనలో నగరాభివృద్ధి కోసం, పౌరసౌకర్యాల కల్పనకు విశేష కృషిచేసి ప్రజామన్ననలను చూరగొన్నారు. ఈ పరిపాలనలో 2 సంవత్సరాలు మేయర్, డిప్యూటీ మేయర్‌గా కామ్రేడ్ అయితా రాములు, 5 సంవత్సరాలు డిప్యూటీ మేయర్‌గా వి.ఉమామహేశ్వరరావు, 2 సంవత్సరాలు స్టాండింగ్ కమిటీ చైర్మన్లగా కామ్రేడ్ వి.మోహనరావు, సిహెచ్.బాబూరావు సిపిఎం తరఫున పనిచేశారు. అమరవీరులు చల్లపల్లి నారాయణరావు, చింతపల్లి పాపారావు, అనుమర్లపూడి సీతారామారావు వంటి 196మంది జిల్లాకు చెందిన అమరవీరుల ఆశయబాటలో సిపిఎం అనేక ఉద్యమాలు నడుపుతూ ముందుకు సాగుతోంది. జిల్లాలో పార్టీ బలం పరిమితమైనా ప్రజా సమస్యలపై స్పందించి ఉద్యమాలు నడపటంలోమాత్రం అది ముందే వుంటున్నది.

కృష్ణా జిల్లా అమరవీరులు

నడకుదుటి లక్ష్మీపతి: చిరువోలులంక బాల సంఘం స్థాపించి 'బాలకేసరి' అనే రాత పత్రిక నడిపేరు. బందరు కాలేజీలో చదువుతుండగా 1948లో అరెస్టు చేశారు. విడుదలయ్యాక రహస్య జీవితంలో ఉండగా పట్టుకొని కాల్చి చంపారు.

కోట సూర్యనారాయణ: దివితాలూకా, ఇస్మాయిల్ బేగ్‌పేట జన్మస్థలం. 60 ఆగస్టు 14న అవనిగడ్డ నుండి ఇంటికి వెళ్తుండగా రాత్రిపూట దుండగులు ఈయన్ని ఘోరంగా హత్య చేశారు.

గోగినేని తాతయ్య: తెనాలి తాలూకా, క్రొవ స్వగ్రామమైనా 1942లో దివి తాలూకా స్వతంత్రపురంలో స్థిరపడ్డారు. 47లో స్థానిక కేసుల్లో ఇరికించబడి జైలు కెళ్ళారు. అజ్ఞాతవాసంలో ఉండగా 1950 మే 12న చల్లపల్లి నారాయణరావుగారితోపాటు తలగడదీవి కొత్తపాలెం గ్రామంలో కాల్చిచంపారు.

కోగంటి వెంకటేశ్వరరావు: వెలువోలు గ్రామం, వెలువోలు కేసు ఘటన సందర్భంలో భూస్వామ్య వర్గాల బరిసెపోట్లకు గురై మరణించారు.

దోవారి నారయ్య: గురిజేపల్లిలో జన్మించారు. వృద్ధాప్యం వల్ల ప్రభుత్వ హింసాకాండకు గురయి అనారోగ్యంతో 1952లో మరణించారు.

గద్దం వెంకటేశ్వరరావు: ఆకుమర్రు గ్రామం. కామ్రేడ్ చల్లపల్లి నారాయణరావుకు ఆశ్రయమిచ్చారని గ్రామస్తులపై జరిపిన హింసాకాండలో మరణించారు.

వేరుగు శ్రీరాములు: జన్మస్థలం కొండవరం, 1949లో అరెస్టు చేసి చిత్రహింసలు పెట్టి పోలీసులు హత్య చేశారు.

కాకర్ల చంద్రశేఖరరావు: స్వగ్రామం పెదముక్తేవి. జమీందారి వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. 1949లో కడలూరు జైలులో తీవ్ర అనారోగ్యంతో బాధపడి 50 ఆఖరులో విడుదలై మరణించారు.

నాదెళ్ళ వెంకట కృష్ణయ్య: స్వగ్రామం నాదెళ్ళవారిపాలెం. 1950లో రహస్య జీవితం గడుపు తుండగా కర్నూలు జిల్లా రామ గుండంలో కాల్చి వేయబడ్డారు.

మండవ శ్రీనివాసరావు: స్వగ్రామం పెదప్రోలు. 50మేలో అరెస్టు చేసి 11వ తేదీన ఆముదాల్లంక దగ్గర కాల్చి చంపారు.

తొట్టెంపూడి నారాయణ రావు: పెయ్యేరు గ్రామం. విద్యార్థి ఉద్యమంలోనూ, చిట్టూర్పు గ్రామ పార్టీ నిర్మాణంలోనూ కృషి చేశారు. 1950 డిసెంబర్ 4న నాగాయతిప్ప దగ్గర కాల్చి చంపారు.

శ్రీమతి వియ్యమ్మ, సనకా సుబ్బారావు: మత్తి సుబ్బారావు: తాడిశెట్టి వెంకటేశ్వర్లు: గాజుల్లంక. ఈ నలుగురూ జమీందారి వ్యతిరేక పోరాటంలో పోలీసు కాల్పుల్లో మరణించారు.

ఎ. దండమూడి నారాయణ రావు:

నాదెళ్ళ వెంకటకృష్ణయ్య: స్వగ్రామం నాదెళ్ళ వారిపాలెం. 48లో జిల్లా కమిటీ సభ్యులయ్యారు. కృష్ణలంక జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. 1950 జులై 9న ఏలూరులో అరెస్ట్ చేసి కాల్చి వేశారు.

మండవ కోటేశ్వరరావు: దివితాలూకా ఆముదాల్లంకలో జన్మించారు. జువ్వలపాలెం జమీందారీ వ్యతిరేక పోరాటాల్లో కూలీలకు నాయకత్వం వహించినందుకు అనేక తప్పుడు కేసుల్లో ఇరికించారు. 1948లో అరెస్టు చేసి బందరు జైల్లో ఉంచారు. 1949లో జామీనుపై విడుదలై వచ్చి 27న వాయిదాకు వెళ్తువుండగా జమిందారీ ఏజంట్లు హత్య చేశారు.

పరుచూరు రాజగోపాలరావు: జన్మస్థలం మోపిదేవి 49లో రహస్యంగా ఉంటూ ముఖ్య బాధ్యతలు నిర్వహించారు. 1950 డిసెంబర్ 4న నాగాయతిప్ప దగ్గర పోలీసులు కాల్చి చంపారు.

వీతా అంకనీడు: స్వగ్రామం చిరువోలులంక. రహస్య జీవితం గడుపుతుండగా 1950లో అరెస్టు చేసి పోలీసులు ఈయన్ని కిరాతకంగా కాల్చి చంపారు.

కర్ణ ఏకాంబేశ్వర శర్మ: 1940 నుండి సోషలిస్టు భావాలు గలవారు, రహస్య పత్రికలు పంచుతూ ఉండేవారు. 47లో బంజరు భూముల కేసు పెట్టబడి విచారణ తర్వాత కొట్టివేయబడింది. 48లో రైల్వే పని వారి సమ్మె సందర్భంలో పని చేస్తుండగా గుండె ఆగి మరణించారు.

యలమంచిలి వెంకటేశ్వర రావు: గన్నవరం తాలూకా కృష్ణాపురంలో జన్మించారు. తర్వాత దివితాలూకా భట్లు పెనుమర్రు, వెలువోలు గ్రామాల్లో ఉండి తాలుకా ఆర్గనైజరుగా జమీందారీ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్నారు. 1950 ఆగస్టులో మద్రాసులో అరెస్ట్ చేసి వెలువోలు తీసుకువచ్చి కాల్చి చంపారు.

చింతపల్లి పాపారావు: గన్నవరం తాలూకా, బుద్ధవరం. పార్టీ పిలుపు నందుకొని తన పదెకరాలు అమ్మివేసి పార్టీ నిధికి ఇచ్చారు. కృష్ణాపురం నిర్బంధ ధాన్య సేకరణ వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్న సందర్భంలో పోలీసులకు పట్టుబడ్డారు. రహస్యాలు చెప్పమని ఎన్ని బాధలు పెట్టినా 'ప్రాణాలనైనా ఇస్తానుగాని ఏమీ చెప్పనని పోలీసుల రైఫిల్ గుళ్ళకు ఎదురురొమ్మిచ్చి, వీరమరణం పొందారు.

ద్రోణవల్లి సత్య ప్రసాద్: దివితాలూకా పెదపూడి స్వగ్రామం. గన్నవరం తాలూకా, మామిళ్ళపల్లిలో ఉంటూ 1940లో పార్టీలో చేరారు. నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసం గడుపుతూ కర్నూలు జిల్లా పాణ్యంలో అరెస్టయ్యారు. ఎన్నో చిత్రహింసలకు గురి చేశారు. 1950 ఆగస్టులో పమిడిముక్కలలో కాల్చి చంపినట్టు పోలీసులు ప్రకటించారు.

చిగురుపాటి కుటుంబరావు: స్వగ్రామం మామిళ్ళపల్లి. 1948లో పొలంలో పని చేసుకుంటూ ఉండగా వీరిని పోలీసులు కాల్చి చంపారు.

గుంటక చిన అప్పిరెడ్డి: స్వగ్రామం పెదటగి రాల. 1945లో తాలుకా కమిటీ సభ్యుడు. అజ్ఞాత వాసంలో ఉండగా 1950 ఆగస్టులో అరెస్టు చేసి పోలీసులు పొట్టన బెట్టుకున్నారు.

కృష్ణా జిల్లా అమరవీరులు

కాట్రగడ్డ చిన వెంకట్రాయుడు: దావాజి గూడెం స్వగ్రామం. సెంటర్ ఆర్గనైజర్ 1950లో విజయవాడలో కాల్చి చంపారు.

పర్వతనేని తిరుమలరావు: స్వగ్రామం మద్రివాడ. ఉపాధ్యాయుడుగా వుంటూ వ్యవసాయ కార్మికులలో పని చేస్తూ 41లో పార్టీలోకి వచ్చారు. నిర్బంధకాలంలో ఒకసారి అరెస్టయి చిత్ర హింసల పాలయ్యారు. విడుదలైన పిదప మళ్ళీ 1950 జూన్ 4న ఏలూరు తాలూకా చాటపర్రులో పోలీసులు అరెస్టు చేసి, విజయవాడ క్యాంపులో చిత్రహింసలు పెట్టి, కైకలూరు తాలూకా కలిదిండి గ్రామంలో కాల్చి చంపారు.

గుళ్ళపల్లి పెదబసవయ్య:

కృష్ణాపురం గ్రామం. నిర్బంధ ధాన్య సేకరణను ప్రతిఘటించి వీరోచితంగా మిలటరీని నిరాయుధం చేసినందుకు వీరిపై కేసు పెట్టారు. అప్పటి నుండి అజ్ఞాతజీవితం ప్రారంభించి అరెస్టు అయ్యారు. 11 మాసాల జైలు జీవితం గడిపారు. విడుదలై తిరిగి రహస్య జీవితం గడుపుతుండగా 1950లో గుంటూరు జిల్లాలో పోలీసు తుపాకులకు గురయ్యారు.

యలమంచిలి బసవయ్య:

కృష్ణాపురవాసి నిర్బంధ ధాన్య సేకరణ వ్యతిరేక పోరాటంలో ప్రధాన పాత్ర వహించాడు. అజ్ఞాత వాసం చేస్తూ అనేక సాహస పోరాటాల్లో ముఖ్య పాత్ర నిర్వహించారు.. 1950 నవంబర్‌లో అరెస్టు చేసి విజయవాడలో కాల్చి చంపారు. శవాన్ని మాత్రం మేడూరు వద్ద వదిలారు.

యలమంచిలి కృష్ణయ్య: వీరిది మేడూరు గ్రామం. నిర్బంధ కాలంలో అరెస్టు చేసి తీసుకెళ్ళి అయిపులేకుండా చేశారు.

నార్ల తాతారావు: స్వగ్రామం కాటూరు. బందరు తాలూకా రైతు సంఘం ఆర్గనైజర్‌గా పని చేశారు. 1949లో ఒకరోజు రాత్రి పోలీసులు అరెస్టు చేసి తీసుకుపోయి కాల్చి చంపారు.

నాగులపల్లి కోటేశ్వరరావు:

స్వగ్రామం ముదునూరు. ప్రజాశక్తి వారపత్రిక, దినపత్రికల మేనేజరుగా పని చేశారు. 1948లో ప్రెస్సును ప్రభుత్వం సీలు చేశాక రాష్ట్ర నాయకత్వం తరపున రాష్ట్ర కమిటీ ముఖ్య బాధ్యతల్ని తీసుకొని ఎన్నో క్లిష్ట పరిస్థితుల్లో ఆ బాధ్యతల్ని నిర్వహించారు. పోలీసులు, 1950 మే నెలలో ధవళేశ్వరం వద్ద నిట్ట నిలువుగా కాల్చి వేశారు.

కడియాల నారాయణ రావు: కాటూరు తాలూకా ఆర్గనైజర్ 1950లో విజయవాడలో కాల్చి చంపారు.

చీలి రత్నం: స్వగ్రామం కాటూరు. స్వగ్రామంలో 48లో అరెస్టు చేసి కలిదిండికితెచ్చి హింసించి తర్వాత ఎక్కడో కాల్చి చంపారు.

పిన్నమనేని తిరుమలరావు: జన్మస్థలం మద్రివాడ.

పామర్తి సుబ్బారావు: అల్లాపురం. 1950 జనవరి 2వ తేదీ రామవరప్పాడులో పోలీసులు చుట్టుముట్టి దారుణంగా హింసించి కాల్చి చంపారు.

జాస్తి రాఘవయ్య: గన్నవరం. 1950 మార్చి 30వ తేదీన కాల్చి వేసి కపిలేశ్వరపురం పాపయ్య చెరువు వద్ద పారేశారు.

ఇరుగు నోబుల్: తేలప్రోలు, రహస్యంగా ఉండగా అరెస్టు చేసి 1950 ఏప్రిల్ 7న గొల్లనపల్లి కరమల వద్ద కాల్చి వేశారు.

జాస్తి బసవారావు: కేసరపల్లి గ్రామం. 1950 జనవరి 2న రామవరప్పాడులో పోలీసులు చుట్టుముట్టి దారుణంగా హింసించి కాల్చిచంపారు. అప్పటికాయన వయస్సు 22 సం॥

బొడ్డపాటి లక్ష్మయ్య: స్వగ్రామం సూరంపల్లి. 10-9-61న జరిగిన కాల్పులలో కామ్రేడ్ అన్నే రామారావుతోపాటు మరణించారు. అప్పటి ఆయన వయస్సు 20 సంవత్సరాలు.

ఈడ్పుగంటి సుబ్బారావు: కాటూరు స్వగ్రామం. 1950 జూలై 10వ తేదీన భీమవరంలో రహస్య జీవితం గడుపుతుండగా అరెస్టుచేసి కాల్చి చంపారు.

అన్నే రామారావు: గన్నవరం తాలూకా ఆత్కూరు, సూరంపల్లి భూస్వాములకు వ్యతిరేక పోరాటంలో కాల్పులకు గురయ్యారు.

యలమంచిలి వెంకటకృష్ణారావు: గుడివాడ తాలూకా కనుమూరులో జన్మించారు. సెంటర్ ఆర్గనైజర్. రహస్య జీవితంలో ఉండగా 49లో అరెస్టుచేసి కాల్చి చంపారు.

ఆంద్రియ్య: ముస్తాబాద

బోడపాటి చిన అంజయ్య: ముస్తాబాద స్వగ్రామం. కామ్రేడ్ అన్నే రామారావుతోబాటు మొఖాసాదార్ల కాల్పులలో వీరమరణం పొందారు.

వంతగాని సత్యకీర్తి: గుడివాడ తాలూకా, పెనుమర్లలో హరిజన కుటుంబంలో పుట్టారు. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి కలిదిండి గ్రామంలో మూడు రోజులు హింసించి, కైకలూరు, బందరు క్యాంపుల్లో వుంచి, పారిపోయాడనే కథ అల్లి, చివరికి వడాలి గ్రామంలో 50 ఏప్రిల్ 20న మరో ముగ్గురితోపాటు కాల్చి చంపారు.

పాము నల్లయ్య (చంద్ర శేఖర రావు): కొచ్చెర్ల గ్రామ నివాసి. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి చిత్రహింసలపాలు చేసి, సత్యకీర్తితోపాటు కాల్చివేశారు.

వేమూరి వెంకటకృష్ణారావు:

గుడివాడ తాలూకా తమిరిశ స్వగ్రామం. సైన్యంలో ఉండగా సోషలిజంవైపు ఆకర్షింపబడ్డారు. రహస్య జీవితం గడుపుతుండగా గుడివాడలో అరెస్టుచేసి, చిత్రహింసలు పెట్టి, కాల్చివేశారు.

మలిరెడ్డి సత్యనారాయణ: గుడివాడ తాలూకా లింగవరం స్వగ్రామం. రహస్య జీవితంలో ఉండగా 1949లో కలిదిండి దగ్గర కాల్చి చంపారు.

మన్నే నరసయ్య: వెన్ననపూడి. పోలీసులు పట్టుకెళ్ళి కొండల్లో కాల్చేశారు.

చలసాని వెంకటరత్నం: గుడివాడ తాలూకా నూజెళ్ళ స్వగ్రామం. 48లో రహస్య జీవితం గడుపుతూ, 49లో టైఫాయిడ్‌కు గురయి నిర్బంధ విధానం ఫలితంగా వైద్య సౌకర్యాలు లభించక మరణించారు.

అట్లూరి వెంకట చలపతిరావు: వానపాములు. రహస్య జీవితంలో ఉండగా అరెస్ట్ చేసి, కాల్చేశారు

పరసా వీరయ్య: రామవరపుపాడు గ్రామ నివాసి. గీతపని వృత్తి.కూలీల, పాలేర్ల పోరాటాన్ని నడిపారు. 50 ఏప్రిల్‌లో అరెస్టుచేసి కైకలూరు క్యాంపులో హింసించి కాల్చి చంపారు.

అడ్డుమిల్లి నారాయణరావు:

గుడివాడ తాలూకా కోడూరు స్వగ్రామం అజ్ఞాతవాసంలో ఉండగా ఏలూరులో అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టారు. కైకలూరు తాలూకా కలిదిండిలో కాల్చి చంపారు. పెళ్ళయినాకాని లేత వయసు ఆ యువకుడిది.

కృష్ణా జిల్లా అమరవీరులు

అట్లూరి వెంకటసుబ్బారావు: గుడివాడ తాలూకా చవుటపల్లి స్వగ్రామం. 1948లో ఒకసారి గ్రామంపై దాడిచేసి, ఈయన్ని మరి కొందరితోపాటు ముదినేపల్లి స్టేషన్‌కు తీసుకెళ్ళి హింసించారు. తిరిగి కొద్దిరోజులలోనే అరెస్టు చేసి గుట్టలవద్దకు తీసుకుపోయి కాల్చేశారు.

పొట్లూరు వెంకట నర్సింహారావు: పెద్దమద్దాలి. సెకండరీగ్రేడ్ ట్రైనింగ్ పొందుతుండగానే పార్టీ కొరియర్‌గా చేరారు. 51 జులై 9న భీమవరంలో (ప.గో) పట్టుబడి పోలీసు కాల్పులకు గురి అయ్యారు.

పోతుల ఆదినారాయణ: స్వగ్రామం నందివాడ. 1950లో అరెస్టుచేసి సి.పి. రత్నంతో పాటే హింసించి కాల్చేశారు.

పరసా తాతయ్య: వీరయ్య పినతండ్రి కొడుకు, ఉద్యమాల్లో నిర్బంధాల్లో ఆమరణాంతం ఆయనకు తోడుగా ఉన్నారు. ఈయన కూడా వదాలి కాల్పుల్లోనే అమరులయ్యారు.

చాపల వెంకటేశ్వరరావు: విజయవాడ ప్రెస్ వర్కర్సు యూనియన్ స్థాపించి పనిచేశారు. 1939 నిషేధకాలంలో రహస్యంగా ఉంటూ పార్టీపత్రిక 'కమ్యూనిస్టు' అచ్చు నిర్వహణ బాధ్యత నిర్వహించారు. ఆ కాలంలోనే క్షయ వ్యాధికి గురయి మరణించారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో పార్టీ కోసం యావచ్ఛక్తిని వినియోగించిన ఆదర్శమూర్తి.

బి.వీరయ్య: విజయవాడ రైల్వే యూనియన్‌లో పని చేసేవారు. అజ్ఞాత వాసంలో ఉండగా 1951లో వీరిని నిర్బంధించి, చిత్ర హింసలకు గురిచేసి చంపివేశారు. అప్పుడు ఈ కామ్రేడ్ వయసు 25 సం.లు.

దురగాశి కనకయ్య: విజయవాడలో వడ్రంగి వృత్తి. అప్పారావుగారిని చంపివేసిన రోజునే చిట్టినగర్‌లో ఈయన్ని కూడా కాంగ్రెస్ గూండాలు హత్య చేశారు.

పర్వతనేని సత్యనారాయణ: నెప్పల్లి

నోబుల్, కోడూరు: టీచర్

యలమంచిలి వెంకటేశ్వరరావు: స్వగ్రామం ఉప్పులూరు. 1948లో దళ సభ్యుడుగా చేరారు. గాయపడిన వెంకటేశ్వరరావును శిబిరానికి తీసుకు వస్తూ ఉండగా దళంపై పోలీసులు కాల్పులు సాగించారు. ఎదురు కాల్పులు జరుపుతూ తప్పుకొనేస్థితిలో దళం ఈ కామ్రేడ్‌ని వదలవలసివచ్చింది. దొరికిన ఈ కామ్రేడ్‌ను పోలీసులు కాల్చి చంపారు.

లింగం అంజయ్య: స్వగ్రామం కుందేరు. 39లో అరెస్టుచేసి విజయవాడ క్యాంపులో కాల్చివేశారు.

యిలుపెళ్ళ అప్పారావు: విజయవాడలో తాపీ కార్మికుడు. 48 జూన్ 18న చిట్టినగర్‌లో కాంగ్రెస్ గుండాలచే హత్య చేయబడ్డాడు.

వై.వెంకటేశ్వరరావు: దావులూరు.

యలమందల లక్ష్మయ్య: స్వగ్రామం కొటికలపూడి. కొండపల్లి ప్రాంతపు అడవుల దగ్గర పట్టుబడి విజయవాడ క్యాంపు హింసల అనంతరం కంతేరు దగ్గరకు తీసుకుపోయి కాల్చుతుండగా సాహసించి తప్పించుకొన్నారు. దారిలో వైకుంఠపురంలో పట్టుకొని గ్రామ చావిడిలో బంధించగా ఆ రాత్రి తిరిగి తప్పుకొన్నారు ఆ తర్వాత స్వగ్రామంలోని కొందరు ద్రోహులు పట్టియివ్వగా 1950 డిసెంబరులో జాజిరెడ్డి అడవుల వద్ద కాల్చి చంపారు.

వాకాడ లక్ష్మయ్య: ప్రెస్ వర్కర్, విశాలాంధ్ర, ప్రజాశక్తి పత్రికల నిర్వహణలో బాధ్యతలు తీసుకొని ప్రెస్ ఫోర్‌మన్‌గా ఉన్నారు. 1960 జూన్ 8న రక్తపోటువల్ల ఆసుపత్రిలో మరణించారు.

బెల్లపు శోభనాద్రి: విజయవాడ, పట్టణ ఆర్గనైజర్.

గుళ్ళం గోవిందు: విజయవాడ బస్ ఛార్జీల పెంపుకు జరిగిన వ్యతిరేక ఆందోళనలో పోలీసు కాల్పులకు గురయి 80 డిసెంబర్‌లో మరణించారు.

మల్లీడు వెంకయ్య: మొదట కొటికలపూడి నివాసి. కొండపల్లి అడవుల్లో ఉన్న దళాలకు ఆహార పదార్థా లందించేవారు. అజ్ఞాతవాసంలో ఉండగా భీమవరంలో 1950మే నెలలో అరెస్టు చేశారు. జూన్ 15న కొండపల్లి అడవుల కాల్పుల్లో చనిపోయినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

కోనేరు మల్లిఖార్జునరావు: పటమట

బోగాదుల రామారావు: జన్మస్థలం బందరు. ప్రెస్, మునిసిపల్ కార్మికుల్ని సంఘటిత పరిచి పోరాటాలు నడిపారు. అనేక పర్యాయాలు జైలుకి వెళ్ళారు. 1949లో వీరిని అరెస్టు చేసి డిటెన్యూగా కడలూరు జైల్లో వుంచారు 1950లో పెరోల్‌పై వచ్చినపుడు పోలీసులు కాల్చి చంపారు.

బొందలపాటి పురుషోత్తం:

పైదయ్య: నివాసం కోడూరు. అనుమర్లపూడి అనుచరుడు. 1950లో నిర్బంధించి, చిత్ర హింసలతో అమానుషంగా హింసించి, స్పృహలేని స్థితిలో నరసింహాపురం కొండదగ్గర 1950 మార్చి 16న హత్య చేశారు.

దున్నాడ ఎల్లమందయ్య: స్వగ్రామం కొటికలపూడి. నిర్బంధకాలంలో కొరియర్‌గా పని చేశారు. ఏలూరు దగ్గర పట్టుబడగా 50 జూన్‌లో చాటపర్రు గ్రామం దగ్గర పోలీసులు కాల్చి చంపారు.

అనుమర్లపూడి సీతారామారావు: వైలవరం తాలూకా కోడూరు స్వగ్రామం. అస్పృశ్యతా నివారణకు, సంఘ సంస్కరణకు అవిరళ కృషి చేశారు. జిల్లా రైతు సంఘ కార్యదర్శిగా, అధ్యక్షుడిగా పనిచేశారు. 49 అక్టోబరు 11న కడలూరు జైల్లో కాల్పులకు ఆహుతయ్యారు.

గోగులమూడి వెంకట సుబ్బారెడ్డి: గణపవరం గ్రామనివాసి. క్యాంపులో రెండురోజులపాటు హింసించి, 50 మార్చి 16న నరసింహాపురం కొండల దగ్గర కాల్చి చంపారు. అప్పుడు ఆయన వయస్సు పద్దెనిమిదేళ్ళు.

గురజాల కోటేశ్వరరావు: వెల్వడం గ్రామనివాసి. 1950 మార్చి 14న పొలంలో పని చేసుకుంటూ ఉండగా అరెస్టుచేసి నరసింహాపురం కొండల దగ్గర కాల్చి చంపారు.

సందెపాము పెదనాగయ్య: కోటేశ్వరరావు సహచరుడు వ్యవసాయ కార్మికుడు. 1945 నుంచి పార్టీ సభ్యుడు. మార్చి 14న నిద్రపోతున్న వాణ్ణి చావమోది తీసుకుపోయి కోటేశ్వరరావుతో పాటే 14న కాల్చి చంపారు.

మలిరెడ్డి సత్యనారాయణ: జన్మస్థలం లింగవరం.

మన్నె పిచ్చయ్య: కోడూరు స్వగ్రామం. నాల్గురోజుల పాటు క్యాంపులో హింసించి మార్చి 16న నరసింహాపురం కొండలవద్ద కాల్చి చంపారు.

మన్నె కిష్టయ్య: పిచ్చయ్య తమ్ముడు, నిండా పదహారేళ్ళు లేవు. అన్నతో పాటు అరెస్టుచేసి

కృష్ణా జిల్లా అమరవీరులు

నరసింహాపురం కొండల దగ్గర కాల్చి చంపారు.

గుంటక బ్రొర్రారెడ్డి: ఊరుపాతపాడు. వయసులో చాలాచిన్నవాడు. మన్నెరత్తయ్య అనుచరుడు. ఇతన్ని కూడా రత్తయ్యతోబాటు కాల్చి చంపారు.

గొల్లపూడి పురుషోత్తం: పొందుగల గ్రామ నివాసి. 1941 నుంచి పార్టీ సభ్యుడు. 1950 మార్చి 14న మైలవరం బజార్లో పోలీసు కానిస్టేబులు ఎదురై స్టేషన్‌కు పిల్చుకెళ్ళి కాల్చారు.

మన్నె రత్తయ్య: కోడూరు నివాసి. అజ్ఞాతవాసంలో ఉండగా ఒక ద్రోహి ఆయన ఆచూకీ తెలపడంతో అరెస్టుచేసి కొండపల్లి గుట్టల వద్ద కాల్చి చంపారు.

తాళ్ళూరి నారాయణ: స్వగ్రామం ముప్పిగుంట్ల. 1950లో పోలీసులు అరెస్టుచేసి గంపలగూడెం క్యాంపులో నెలరోజులు హింసించి ఫిబ్రవరి 23న ఏరువ వెంకట్రామరెడ్డితోపాటు కాల్చిచంపారు.

ఆద్మమిల్లి నారాయణరావు: కోడూరు.

వాసిరెడ్డి నాగేశ్వరరావు: నందిగామ తాలూకా కొడవటిగల్లు స్వగ్రామం. పోలీసుల హింస మూలంగా క్షయవ్యాధికి గుర య్యారు. 59 జులై 24న ఆస్పత్రిలో ఆపరేషన్ తర్వాత మరణించారు.

తిరుపతయ్య: ఇందుగమల్లి

కిలారు వెంకయ్య: కమ్మవారిపాలెం. మధిర తాలూకా. గోవిందాపురంలో కాల్చి చంపారు.

పాటిబండ్ల ప్రభాకర్: నందిగామ తాలూకా ప్రజాతంత్ర యువజన సంఘ కార్యదర్శి 1980 అక్టోబరు 21వ తేదీ ఉదయం నందిగామలో గూండాలు మారణాయుధాలతో దాడిచేసి దారుణంగా హత్యచేశారు.

ఎం. నారాయణ రాజు: నూజీవీడు తాలూకా చింతపల్లి 49లో దళ సభ్యుడుగా వెళ్ళారు. 50లో పోలీసులు పట్టుకొని కాల్చివేశారు.

అలపాటి పుల్లయ్య: రామన్నగూడెం

అక్కినేని రంగారావు: పోతురెడ్డిపల్లి

తగరం పుల్లయ్య: పోతురెడ్డిపల్లి

ఈదర నారాయణ: చింతలపల్లి

పొట్లూరి మాధవరావు: నూజివీడు తాలూకా కొత్తపల్లి ,49లో గెరిల్లా దళంలో చేరారు. 50లో పోలీసు గుళ్ళకు బలి అయ్యారు.

తుమ్మలపల్లి గోపయ్య: కొనపరాజుపర్వ. రహస్య జీవితంలో ఉండగా 1950లో విజయనగరంలో పట్టుబడి, జూన్ 13న కొండపల్లి దగ్గర కాల్చివేయబడ్డారు.

చలసాని రాజగోపాలరావు: నూజివీడు తాలూకా

అన్నవరం స్వగ్రామం. తాలూకా ఆర్గనైజర్ 48 ఏప్రిల్‌లో డిటెన్యూగా కడలూరు పంపారు. విడుదలై వచ్చాక రహస్య జీవితం గడుపుతూ అన్నవరం గ్రామ పరిసరాల్లో కళ్ళ జబ్బుతో ఉండగా 50 మార్చి 19న భూస్వామ్య గూండాలు పసిగట్టి కాల్చి చంపారు. పోలీసు ఘర్షణలో చనిపోయినట్లు ప్రకటించారు.

వదువ వెంకట్రామరెడ్డి: కోసవరాజుపర్వ గ్రామం. జ్వరంతో కదలలేనిస్థితిలో అరెస్టయ్యారు. గంపలగూడెం క్యాంపులో నెలరోజులు చిత్రహింసలుపెట్టి చివరికి వినగడగుట్టల దగ్గర కాల్చిచంపారు. వెంకట్రామరెడ్డి భార్య. పోలీసు బీభత్సకాండ భరించలేక ఆత్మహత్య.చేసుకున్నది.

కోట గోపయ్య: తిరువూరు తాలూకా ఎరుకోపాడు. హరిజన యువకుడు. తెలంగాణా గెరిల్లా దళాల్లో పనిచేస్తూ ఖమ్మంజిల్లా తాళ్ళపెంట దగ్గర కాల్చివేయబడ్డారు.

కొంగల అబ్రహాం: ఎరుకోపాడు హరిజన యువకుడు. దళ సెంట్రీగా ఉండగా కల్లూరుగట్టలో పోలీసు రైఫిళ్ళకు గురై నేలకొరిగారు.

సంగసాని పిచ్చయ్య: ఎరుకోపాడు హరిజన యువకుడు. దళంలో ఉండగా మధిర తాలూకా శంభుడిగూడెం వద్ద సైన్యాల చేజిక్కి చిత్రహింసలకు గురయి, కాల్చి చంపబడ్డారు.

గుత్తా పిచ్చయ్య: జగ్గయ్యపేట తాలూకా మల్కాపురం. 1949 మే నెలలో అరెస్టు చేయబడి పోలీసు తుపాకులకు బలయ్యారు.

కొంగల వీరయ్య: ఎరుకోపాడు గ్రామం. 1950లో గంపలగూడెం పళనియప్పన్ క్యాంపులో నెలరోజులపాటు చిత్రహింసలకు గురయి పదువ వెంకట్రామిరెడ్డితోపాటు వినగడప గుట్టల్లో కాల్చి చంపివేశారు.

మారకపూడి కోటయ్య: 136 మాతంగి రామస్వామి: ఇద్దరూ జగ్గయ్యపేట తాలూకా బూదవాడ కామ్రేడ్స్. 1950 వెల్లటూరు దగ్గర చెట్టుకుకట్టి కాల్చిచంపారు.

కిలారు అప్పయ్య: ఇందుగుపేట గ్రామం. నిర్బంధ కాలంలో పోలీసుకాల్పుల్లో తొడ చీరుకుపోయి రక్తం కాల్వలు గడుతున్నా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొన్నారు. అజ్ఞాతవాసంలో వుండగా 3 నెలలు తర్వాత పోలీసులుపట్టుకోగలిగారు. 1949 మే నెలలో షేర్ మహమ్మద్ దగ్గర కాల్చి చంపివేశారు.

వి.ఆర్.బాలన్:(1979 జులై 9వతేదీ) **చిన్న:** (సెప్టెంబరు 7వ తేదీ) **కోరాడ జగన్మోహనరావు:** (24-9-1979) **షేక్ వలీ:**, **సాయిబాబు** (14.3.1989) వీరందరూ విజయవాడలో గూండాలచే హత్య చేయబడ్డారు

సాయిబాబు

చాట్రగడ్డ శౌరయ్య: గణపేశ్వరం. 1980 మే 2వతేదీన హత్యచేయబడ్డారు.

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు

గూండాబత్తుల ఆంజనేయులు

మాజీ శాసనసభ్యులు కామ్రేడ్ గూండాబత్తుల ఆంజనేయులు 1916లో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మిం చారు. 1964లో కమ్యూనిస్టుపార్టీలో చీలిక సందర్భంగా ఆయన సిపిఎం వైపుకు వచ్చారు. పెందుర్రు గ్రామానికి రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేశారు. 1952లో మచిలీపట్నం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించి కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థిగా కామ్రేడ్ గూండాబత్తుల అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1993 సెప్టెంబర్ 2వ తేదీన అమరులయ్యారు.

కె.మధుసూదనరావు



కె. గోపాలరావు రుక్మిణమ్మ దంపతులకు 1943లో ప్రకాశంజిల్లా వేటపాలెంలో జన్మించిన మధుసూదనరావు ఉద్యోగరీత్యా మచిలీపట్నం వచ్చి ఇక్కడ ట్రేడ్ యూనియన్ రంగంలోను, సిపిఎం నిర్మాణంలోనూ ఎంతో కృషిచేశారు. 1974లో ఉద్యోగరీత్యా మచిలీ పట్నం వచ్చి స్థిరపడి ఎల్ఐసి ట్రేడ్ యూనియన్ రంగంలో ముఖ్య బాధ్యత వహించారు. 1991 ఏప్రిల్ నెలలో క్యాన్సర్ వ్యాధికి గుర య్యారు. వైద్యం చేయించుకుంటూనే పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనేవారు. చనిపోయే నాటికి ఆయన వయస్సు 49 సం॥లు మాత్రమే.

మండేపూడినాగభూషణరెడ్డి

కృష్ణాజిల్లా భద్రిరాజు పాలెంలో 1921 జూన్ 21వ తేదీన జన్మించిన కామ్రేడ్ మండేపూడి నాగభూషణ రెడ్డి17వ ఏటనుండే ప్రజా సంఘాల్లో పనిచేస్తూ 1943లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం పొందారు. 49-51 పార్టీపై నిషేధం కాలంలో రహస్య జీవితం గడిపారు. కంకిపాడు ఏరియా రైతుసంఘం కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యుడుగా చివరివరకు బాధ్యతలు నెరవేర్చారు. 1953 లో ప్రొద్దుటూరు సర్పంచ్‌గా ఎన్నికైనారు. 1993, అక్టోబర్ 20వ తేదీన గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు.

బొబ్బా వెంటేశ్వరరావు

కామ్రేడ్ బొబ్బా వెంకటేశ్వరరావు స్వాతంత్రసమరయోధుడు, వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్. ఎమర్జన్సీ కాలంలో సిపిఎం రాష్ట్ర నాయకత్వానికి విజయవాడలోని తన ఇంట్లో ఆశ్రయం కల్పించి ఆ క్రమంలో కమ్యూనిస్టు అయ్యి పార్టీ నగర కమిటీ సభ్యునిగా కొనసాగారు. 1981లో విజయవాడలో కార్పొరేటర్‌గా గెలిచారు. 1998 సెప్టెంబర్ 5న ఆయన గుండెపోటుతో మరణించారు.

శనగల విశ్వనాథరెడ్డి

1915లో కృష్ణా జిల్లా తేలప్రోలులో జన్మించిన శనగల విశ్వనాథరెడ్డి తన స్వగ్రామంలోనే గాకుండా, చుట్టుపక్కల గ్రామాలలో కమ్యూనిస్టుపార్టీ నిర్మాణానికి కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్బంధ రోజుల్లో అజ్ఞాతవాసం చేశారు. పార్టీలో చీలిక అనంతరం సిపిఎం గన్నవరం డివిజన్ కార్యదర్శిగా పనిచేశారు. మరణించేవరకు పార్టీకి తన శక్తిమేరకు తోడ్పడ్డారు.

చౌక డిపో వ్యవస్థకు స్ఫూర్తినిచ్చిన జిల్లా ఉద్యమం

సింహాద్రి శివారెడ్డి
సిపిఎం గుంటూరు
జిల్లా కార్యదర్శి

ఒకవైపు రివిజనిజాన్ని మరోవైపు ఉగ్రవాద పెడధోరణులను ఎదుర్కొంటూ గుంటూరు జిల్లాలో మార్క్సిస్టు పార్టీ ప్రజా ఉద్యమాలను చేపట్టింది. ఆటుపోట్లను తట్టుకుంటూనే చేపట్టిన ఉద్యమాలు జిల్లాలో వామపక్ష శ్రేణులలో సిపిఎంను అగ్రభాగాన నిలబెట్టాయి. ఖచ్చితమైన మార్క్సిస్టు - లెనినిస్టు వైఖరిని అనుసరిస్తూ ప్రజలతో మమేకం కావడం వల్లే ఈ పరిస్థితి సాధ్యమైంది. 1964లో మార్క్సిస్టు పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి జిల్లాలో నిర్వహించిన ఉద్యమాలు పార్టీని బలోపేతం చేశాయి. పెద్ద సంఖ్యలో ప్రజానీకం ఈ పోరాటాలలో పార్టీ వెనుక సంఘటితమయ్యారు. 1964వ సంవత్సరంలో రెవెన్యూ శిస్తు పెంపునకు వ్యతిరేకంగా, 66లో లంకభూముల వేలం పాటల రద్దు కోసం, చెరువు పడకల ఆక్రమణల కోసం, సాగుభూములలో మురుగునీటి విడుదల కోసం, ఎన్ఎస్‌పి చివర భూముల సాగుకోసం, అనధికార సాగు పెనాల్టీ రద్దు కోసం చేపట్టిన ఉద్యమాలు జిల్లా ప్రజానీకంలో పార్టీ ప్రతిష్టను పెంచాయి. ఈ పోరాటాలలో పెద్ద సంఖ్యలో ప్రజానీకం సిపిఎంతో కదిలారు. ఇటీవల కాలంలో నిర్వహించిన విద్యుత్ ఛార్జీల పెంపు వ్యతిరేక ఆందోళన, ఆర్టీసి కార్మికుల సమ్మె, కులవివక్ష వ్యతిరేక ఉద్యమాలు ఆ పోరాటాల పరంపరను కొనసాగిస్తున్నాయి. లంక భూములలో మూడవ వంతు భూమి కౌలు హక్కును వేలం వెయ్యాలంటూ తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా 1966 నుండి సిపిఎం ఆధ్వర్యంలో దీర్ఘకాలం ఆందోళన కొనసాగింది. తెనాలి, రేపల్లె, మంగళగిరి ప్రాంతాలలో సాగుదారులు వేలం పాటలను అడ్డుకున్నారు. తప్పనిసరి పరిస్థితులలో ప్రభుత్వం వేలం పాటలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫలితంగా 1500 ఎకరాలు పేద ప్రజలకు దక్కాయి. సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు ప్రత్యక్షంగా కార్యరంగంలోకి దిగడం వల్లే ఈ విజయం సాధ్యమైంది. అనంతరం 1969 నవంబర్ 12న గుంటూరులో నిర్వహించిన జిల్లా బంజరు మహాసభకు 200 గ్రామాల నుండి పేద ప్రజలు తరలివచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శన అప్పట్లో ఒక రికార్డు. 1973, 74లలో ఆహార ధాన్యాల మిగులు నిల్వల స్వాధీనం కోసం నిర్వహించిన డిహోర్డింగ్ ఉద్యమం రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. మిల్లర్ల నుండి సిపిఎం ఆధ్వర్యంలో పేద ప్రజానీకం ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా కిలో బియ్యాన్ని ఒక్క రూపాయికే పేదలకు విక్రయించే ప్రక్రియకు పార్టీ శ్రీకారం చుట్టింది. ఫలితంగా ప్రభుత్వంపై అన్నివర్గాల నుండి ఒత్తిడి పెరిగింది. పలు దినపత్రికలు అప్పట్లో సిపిఎం చేసిన ఈ పనిని ప్రభుత్వం ఎందుకు చేయలేక పోతోందంటూ సంపాదకీయాలలో ప్రశ్నించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా చౌక ధరల దుకాణాలను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది సిపిఎం సాధించిన ఘన విజయంగా పేర్కొనవచ్చు. 80వ దశకంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు చివరి భూములకు నీటిని అందజేయాలంటూ సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సాగిన ఆందోళనతో గుంటూరు, ప్రకాశం, నల్లగొండలలో 90 చెక్ డ్యాంలను నిర్మించారు. 1967-68 సంవత్సరాలలో పంట పొలాలకు మురుగునీటి పారుదల కోసం నిర్వహించిన ఉద్యమం కూడా జిల్లా ప్రజానీకంపై ప్రభావం చూపింది. భారీ సంఖ్యలో రైతులు ఈ ఆందోళనలో పాల్గొనడంతో రాష్ట్ర ప్రభుత్వం మిత్రా కమిటీని ఏర్పాటు చేసింది. ఆందోళనలో మనం సూచించిన మేరకు నలమడ, భట్టిప్రోలు, కొండవీటి వాగు, తుంగభద్రతో పాటు పలు డ్రెయిన్లను సాధించుకోగలిగాం. 1974లో జరిగిన రైల్వే కార్మికుల సమ్మెలో పార్టీ శ్రేణులు ముందు వరసలో వుండి పనిచేశాయి. తాడేపల్లి స్టేషన్ నుండి ఒక్క రైలును కూడా కదలనీయకుండా అడ్డుకుని సమ్మె విజయానికి దోహదపడ్డాయి. 1984లో కూలిరేట్ల పెంపుదల కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లావ్యాప్తంగా జరిగిన సభలలో 1,20,850 మంది పాల్గొన్నారు. పలు ప్రాంతాలలో భూస్వాముల నుండి పెద్ద ఎత్తున ప్రతిఘటన వచ్చినప్పటికీ వ్యవసాయ కార్మికులను సంఘటితం చెయ్యడంలో ఈ ప్రచార కార్యక్రమం విజయం సాధించింది. ఎన్‌టిఆర్ ప్రభుత్వాన్ని గవర్నర్ భర్తరఫ్ చేసి నాదెండ్ల భాస్కరరావుకు అధికారం కట్టబెట్టడాన్ని వ్యతిరేకిస్తూ జరిగిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమానికి జిల్లాలో సిపిఎం

నా యోధుని బలిదానం నాకొక ఆజ్ఞా పత్రం

గుంటూరు జిల్లా అమరవీరులు

కంఠంనేని వెంకటరత్నం: పల్లెకోన హైస్కూల్లో ఉండగా భగత్ సింగ్‌ను ఉరితీసినపుడు సమ్మె నడిపించారు. విద్యార్థి ఉద్యమంలో, క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. 47లో వ్యవసాయ కార్మికుల సమ్మె నడిపారు. రహస్యంగా ఉండగా 1950లో బాపట్లలో పోలీసులు చుట్టుముట్టగా, సహచరులను రక్షించటానికి వారిని ఎదుర్కొన్నప్పుడు జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారు.

వెలటూరు వెంకటరత్నం: వెల్లటూరు. మిలటరీలో చేరగా వీరి అభ్యుదయ భావాలు గిట్టక తీసివేశారు. బాపట్లలో చిన్న వ్యాపారం చేసుకుంటూ పార్టీ కొరియర్‌గా పనిచేశారు. కంఠంనేని వెంకటరత్నం వీరి ఇంట్లో ఉన్నప్పుడు జరిగిన పోలీసు కాల్పుల్లో పసిబిడ్డతో సహా పోలీసు క్రౌర్యానికి అహుతి అయ్యారు.

కె.వెంకటరత్నంగారి కుమార్తె:

గుమ్మడి సీతారామయ్య: గుడ్డికాయలంక. వ్యవసాయ కూలీ పోరాటంలో ప్రముఖపాత్ర వహించారు. 1948లో జైలుశిక్ష అనుభవిస్తూ ఖైదీల హక్కుల పోరాటంలో గాయపడ్డారు. 49లో విడుదల అయ్యాక రహస్య జీవితంలో ఉండగా ఒరిస్సా సరిహద్దు దగ్గర అరెస్టుచేసి, విజయవాడ క్యాంపులో హింసలుపెట్టి, 50 డిసెంబర్ 4న నాగాయితిప్పవద్ద కాల్చి వేశారు.

కస్తూరి కుటుంబరావు: జన్మస్థలం కనగాల. ఉపాధ్యాయ, గ్రంథాలయ ఉద్యమాల నిర్మాత. రాష్ట్ర చేనేత కార్మిక సంఘం నాయకుడు. నరసరావుపేట, గోరంట్ల వారిపాలెం పోలీసు శిబిరంలో పెట్టి చిత్రహింసలకు గురిచేశారు. చివరికి బయటికి

నాయకత్వం వహించింది. ఈ సందర్భంగా మన పార్టీ నిర్వహించిన క్రియాశీల పాత్ర పలువురి ప్రశంసలను పొందింది. పత్తి రైతులు ఆత్మహత్యలు, చేనేత కార్మికుల దుస్థితికి వ్యతిరేకంగా జిల్లాలో సిపిఎం పెద్దఎత్తున ప్రజాందోళనలను నిర్వహించింది. పత్తి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ చేసిన ఆందోళన ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రిజర్వ్ బ్యాంక్ డిప్యూటీ గవర్నర్ 'ఓజా' ఆధ్వర్యంలో కమిటీని నియమించడం, ఆ కమిటీ సిఫార్సుల మేరకు వి.పి. సింగ్ ప్రభుత్వం 10వేల రూపాయల మేరకు రైతుల రుణాలను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. 1990లో మొదటిసారిగా గుంటూరు జిల్లా సిపిఎం ప్రకాశం బ్యారేజి సమస్యను ప్రస్తావించింది. విటిపిఎస్ కోసం అదనంగా ఇక్కడ నిలువ చేస్తున్న నాలుగు అడుగుల నీటివల్ల బ్యారేజి ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందని అప్పట్లోనే సిపిఎం హెచ్చరించింది. ప్రకాశం బ్యారేజి వద్ద నిలువచేయాల్సిన ఎనిమిది అడుగుల నీటికి బదులుగా 12 అడుగులు నిలువచేయడం వల్ల వచ్చే ప్రమాదం పై జిల్లా పార్టీ వ్యక్తం చేసిన ఆందోళన అప్పట్లో ప్రజాశక్తిలో ప్రచురితమైంది. బ్యారేజిలో నీటిమట్టం తగ్గించాలని, విటిపిఎస్ ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని వినియోగించుకోవాలని అప్పట్లో పార్టీ సూచించింది. ఇలా చేసినందువల్ల కొండవీటివాగు పరిసర ప్రాంతాలను ముంపు సమస్య నుండి నివారించవచ్చని పార్టీ అప్పట్లో చెప్పింది. అదే విషయాన్ని ప్రస్తుతం అధికారులతో పాటు పలువురు మేధావులు కూడా చెబుతుండటం గమనార్హం. కారంచేడు, చుండూరు, నీరుకొండ ఘటనల నేపథ్యంలో పేద ప్రజలపై దాడులకు వ్యతిరేకంగా సిపిఎం ప్రదర్శనలు నిర్వహించింది. ఇటీవల కాలంలో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కూడా పార్టీ శ్రేణులు ముందు వరసలో నిలిచాయి. ఈ ఉద్యమంలో 125 మంది సిపిఎం కార్యకర్తలు అరెస్టయ్యారు. కులవివక్ష వ్యతిరేక పోరాటంలో గ్రంధసిరి, లక్కరాజుగార్ల పాడులలో మనపార్టీ చేసిన కృషికి జిల్లాలో మంచి గుర్తింపు వచ్చింది. 'నీరు-మీరు'లో భాగంగా ఫణిదం, యడ్లపాడు గ్రామాలలో పేదల ఇళ్లస్థలాలు, భూముల ఆక్రమణకు చేసిన ప్రయత్నాలను మన పార్టీ తిప్పికొట్టింది. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో పేద ప్రజలను పార్టీ వెనుక సంఘటితం చెయ్యగలిగాం. గత సంవత్సరం జరిగిన ఆర్టీసి సమ్మెలో కూడా పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు. సత్తెనపల్లిలో నలుగురు మహిళా కార్యకర్తలు అరెస్ట్ అయి నాలుగు రోజులు నిర్బంధానికి గురయ్యారు. సమ్మె చేస్తున్న ఆర్టీసి కార్మికులకు మద్దతుగా పెద్ద ఎత్తున రైతులు ఆందోళనకు దిగడం ఈ ప్రాంతంలో ప్రత్యేకత. మొత్తం మీద జిల్లాలో రివిజనిజాన్ని ఉగ్రవాదాన్ని ఎదుర్కొని ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవడంతో చేసిన కృషి ఫలితాన్నిస్తోంది. స్థానిక సమస్యలపై దృష్టి సారించడం ద్వారా ఉద్యమాన్ని మరింత పటిష్టం చేయాలి. ప్రజాశక్తిపై కూడా మరింత దృష్టి కేంద్రీకరించాల్సి వుంది. పోరాటాలు ఎన్ని చేసినా సాగర్ చివరి భూముల సాగు సమస్య ఇంకా పూర్తి స్థాయిలో పరిష్కారం కాలేదు. దీనికోసం దీర్ఘకాల పోరాటం చేపట్టాల్సివుంది. గిట్టుబాటు ధరల కోసం పెద్దఎత్తున పోరాటాలు చేయాల్సివుంది. జిల్లాలో అధికంగా వున్న కౌలురేట్ల తగ్గింపుకోసం ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాల్సివుంది. పార్టీని మరింతగా ప్రజా బాహుళ్యంలోకి తీసుకుపోయే కృషిలో భాగంగా గ్రామ ప్రజాసంఘాల ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. ఈ దిశలో కృషి ప్రారంభమైంది.

గుంటూరు జిల్లా అమరవీరులు

తీసుకువెళ్ళి నిలువునా కాల్చిచంపారు.

<u>దాసరి సుబ్బయ్య:</u> ఇసుకపల్లి స్వగ్రామం. గుడ్డికాయలంక, ఇసుకపల్లి వ్యవసాయ కూలీ పాటాల్లో పాల్గొన్నారు. యువజనోద్యమంలో పనిచేశారు. 48లో జైలునుండి వచ్చాక రహస్యంగా పార్టీ బాధ్యతను నిర్వహిస్తుండగా అరెస్టయ్యారు. భూస్వాములు పోలీసులు దారుణ హింసాకాండకు గురిచేసి కాల్చి చంపారు.

<u>ముత్తురెడ్డి వెంకటచలం:</u> స్వగ్రామం ఓలేరు. గెరిల్లాదళాన్ని రక్షించటానికి ప్రాణాల్ని ఫణంగా ఒడ్డి అత్యంత ధైర్య సాహసాలతో వరద వచ్చిన కృష్ణానది ఈది కర్తవ్య నిర్వహణ చేసిన సాహసమూర్తి. 1951 అక్టోబరు 21న తెలంగాణా పోరాటం ఉపసంహరించినప్పుడు ఎన్నికల సభలో పాల్గొన్న సమయాన పోలీసులు తీసుకువెళ్ళి కాల్చిచంపారు.

<u>పిల్లి అంకమ్మ:</u> చీరాలలో 1944లో ఐ.ఎల్.టి.డి. కార్మిక సంఘాన్ని నిర్మించి సమ్మె పోరాటాన్ని నిర్వహించారు. 47లో జైలుకెళ్ళారు. 1950లో పోలీసులు కుట్రపన్ని పట్టుకొని హింసించి కాల్చిచంపారు.

<u>జెట్టి సుబ్బారావు:</u> మాచవరం స్వగ్రామం. 1948 జూన్ 11న పాలేర్ల ఊరేగింపు జరుపుతూ ఉండగా, జూపూడి గ్రామంలో కాల్పులకు గురయి చనిపోయారు.

<u>చివుకుల శేషశాస్త్రి:</u> జన్మస్థలం బాపట్ల. కార్మిక, రైతు, వ్యవసాయ కార్మికోద్యమాలలో పనిచేశారు. నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసంలో ఉంటూ 1950 మే 12న పోలీసు కాల్పులకు గురయి ఆత్మార్పణచేశారు. వీరు గేయరచయిత కూడా.

<u>ముక్తి నూతలపాటి లక్ష్మినారాయణ:</u> జన్మస్థలం భట్లభానుడివారిపాలెం. 1949లో జిల్లా ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యదర్శిగా ఎన్నికై, ఉపాధ్యాయ పత్రిక సంపాదకులుగా కూడా పనిచేశారు. 1950లో అజ్ఞాతంలో ఉండగా మే 11 రాత్రి పాలపర్తి దగ్గర పోలీసులు కాల్చి చంపారు.

<u>బండారు వెంకటప్పయ్య:</u> పాలపర్రు స్వగ్రామం. 1950 ఏప్రిల్ 13న కాల్చివేశారు.

<u>పర్వతనేని వెంకటేశ్వరరావు:</u> పెదనందిపాడు. 1941లో రహస్యంగా ఉంటూ పోలీసులు తరుముతూ ఉండగా ఏటిలంకలో చీకట్లో నూతిలో పడి చనిపోయారు.

<u>కరణం శ్రీరాములు :</u> పాలపర్రు 1950 ఏప్రిల్ 19న కాల్చివేశారు.

<u>నాగభైరవ వీరయ్య</u> "

<u>పెద్దిపాగ ప్రకాశం</u> "

<u>బత్తుల ధనంజయ</u> "

<u>బొందలపాటి అమ్మయ్య :</u> పాలపర్రు. 1950 మే 2న తెనాలివద్ద కాల్చి చంపబడ్డారు.

<u>పోపూరి రంగారావు :</u> 1950 మే 12న కాల్చి చంపారు.

<u>సరికొండఅప్పయ్య</u> : (పాలపర్రుకు చెందిన పై 8మంది నూనూగుమీసాల యువకిశోరాలు)

<u>బండారు వెంకటేశ్వర్లు :</u> పందిళ్ళపల్లి

<u>సజ్జా పూర్య బాలానందం :</u> వేటపాలెం

<u>శ్రీపతి పండితారాధ్యుల మల్లిఖార్జునశర్మ :</u> ఈమని స్వగ్రామం. 1931-32లో జాతీయోద్యమంలో జైలుకెళ్ళారు. 35 నుండి పార్టీలో చేరి రైతుకూలీ ఉద్యమాల్లో అహోరాత్రులూ పనిచేశారు. 43లో తనవంతు ఆస్తి అమ్మి పార్టీకిచ్చారు. అజ్ఞాతవాసంలో ఉండగా 50 సెప్టెంబరులో మద్రాసులో పట్టుబడ్డారు. 14రోజులు చిత్రహింసలకు గురిచేసి పోలీసులు పొట్టనబెట్టుకొన్నారు.

<u>చుక్కపల్లి నరసయ్య:</u> కంచెర్లపాలెం. 50 ఏప్రిల్‌లో అరెస్టు చేసి, విజయవాడ క్యాంపులో హింసించి, ఏప్రిల్ 13 రాత్రి ఆచూకీ కూడా తెలియకుండా హత్య చేశారు.

<u>నిమ్మగడ్డ రత్తయ్య :</u> దుగ్గిరాల

<u>నిమ్మగడ్డ భాస్కరరావు :</u> దుగ్గిరాల

<u>దండా నారాయణస్వామి:</u> గోరంట్లవారిపాలెం స్వగ్రామం. 1950 ఏప్రిల్ 4 రాత్రి దళం గోరంట్ల వారిపాలెం వెళ్ళగా పోలీసులు చుట్టుముట్టి కాల్చారు. దళాన్ని రక్షించుకోవటానికై తన ప్రాణాల్ని బలిపెట్టి అమరులయ్యారు.

<u>బోనం పోతరాజు:</u> యద్దనపూడి స్వగ్రామం, గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 50 ఏప్రిల్ 13న తుమ్మలపాలెం వద్ద కాల్చి చంపారు.

గుంటూరు జిల్లా అమరవీరులు

కొండ్రగుంట శ్రీరాములు: వేలూరు. ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ 1949 ఆగస్టులో ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి పార్టీ రహస్య కార్యకలాపాలకు వెళ్ళారు. దళాల్లో కొరియర్‌గా పనిచేశారు. 1950 మే నెలలో నకిరెకల్లు సమీపంలో సహచరులతో కలిసి వెళ్ళుతుండగా పోలీసులు ఆకస్మాత్తుగా దాడిచేసి పట్టుకొన్నారు. చిత్రహింసలు పెట్టి పొందుగుల దగ్గర కాల్చివేశారు.

ఆళ్ళ వెంకయ్య: స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్ 10న అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 13 తేదీ తుమ్మలపాలెం వద్ద కాల్చి చంపారు.

కాకాని రామచంద్రయ్య: స్వగ్రామంవేలూరు. దళాల్లో పనిచేస్తుండగా 1950 మేలో వేలూరు పొలాల్లో అరెస్టుచేసి గోరంట్ల వారి పాలెం, పొందుగల క్యాంపుల్లో హింసించి చివరికి అజ్ఞాతంగా కాల్చివేశారు.

దండా అంకమ్మ: వేలూరు స్వగ్రామం. 1950 ఏప్రిల్‌లో అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి ఏప్రిల్ 13న తుమ్మల పాలెంవద్ద కాల్చివేశారు.

మూకిరి మోషే: పురుషోత్తమపట్నం. ఐ.ఎల్.డి.టి. కార్మిక సంఘంలో పని చేశారు. 1950 ఏప్రిల్ 8న అరెస్టుచేసి, పోలీసు క్యాంపులో నాల్గురోజులు చిత్రహింసలు పెట్టికాల్చి చంపారు.

గద్దం మోషే: స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్‌లో గుంటూరులో పట్టుబడి చిత్రహింసలకు గురయి, మోదుకూరువద్ద కాల్చి చంపబడ్డారు.

కట్టా దామోదరం: స్వగ్రామం వేలూరు. 50 ఏప్రిల్ 10న అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం క్యాంపులో చిత్రహింసలు పెట్టి 13న తుమ్మలపాలెం వద్ద కాల్చి చంపారు.

దావల గంగయ్య: స్వగ్రామం యద్దనపూడి. 1950లో నెల్లూరులో అరెస్టుచేసి గోరంట్ల వారిపాలెం, పొందుగల క్యాంపుల్లో చిత్రహింసలు పెట్టి కాల్చివేశారు.

మామిడాల సుబ్బారావు: జన్మస్థలం జొన్నలగడ్డ. 1948-49లోనే విచ్చిమానికల వ్యతిరేకోద్యమంలో 15ఏళ్ల చిన్న వయస్సులో పాల్గొన్నారు. దళాల్లో కొరియర్‌గా పనిచేశారు. రహస్యజీవితం అనుభవిస్తూ అడవుల్లో ప్రయాణిస్తూ ఉండగా రిజర్వ్ పోలీసులు అరెస్టు చేసి, చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.

తియ్యగూర గోవిందరెడ్డి: స్వగ్రామం నర్సరావుపేట తాలూకా మానుకోటవారిపాలెం. భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమాలు నడపటం వల్ల కక్షబూని పొలంపనిలో వుండగా దారుణంగా హత్య చేశారు. ఫొటో వుంది.

తల్లం శ్రీమన్నారాయణ : దొండపాడు. 1945లో పార్టీలో చేరారు. 49నుండి రహస్యంగా ఉన్నారు. రెండుసార్లు గ్రామ కాంగ్రెస్‌వారు పెట్టిన తప్పుడు కేసుల్లో అరెస్టు అయ్యారు. విద్రోహం వలన పోలీసులు ఈ కామ్రేడ్‌ని అరెస్టు చేసి 50జులై 28న కంతేరువద్ద హత్య చేశారు.

నెలకుదుటి సత్యనారాయణ : స్వగ్రామం దొండపాడు. రహస్యంగా ఉండగా 50 సెప్టెంబరు 8న అరెస్టు చేసి కాల్చి చంపారు.

పసుపులేటి రోశయ్య:

షేక్ గౌస్:

చెన్నంశెట్టి పెద్దబ్బాయి:

షేక్ పాపా:

కొసనా తిరుపతయ్య:

పై ఐదుగురు సత్తెనపల్లి తాలూకా 88త్యాళ్లూరుకు చెందిన వారు. అచ్చంపేట పోలీస్‌స్టేషన్‌పై దాడిలో బాధ్యతలు జయప్రదంగా నెరవేర్చారు. వీరిని నిండుజర్ల అడవికి తీసుకుపోయి పోలీసులు కాల్చిచంపారు.

షేక్ ఇబ్రహీం: నాగారం, తెలంగాణా దళాలలో పాల్గొని మిర్యాలగూడెంలో పోలీసు కాల్పుల్లో మరణించారు.

షేక్ నన్నే:

వల్లినేని పున్నయ్య: నాగారం గ్రామ, అనుపాలెం అడవిలో పోలీసులు కాల్చి చంపారు.

గూడిపూడి కోటేశ్వరరావు: జన్మస్థలం రెంటపాళ్ల. కాలేజీ విద్య మానుకొని దళాల్లో చేరారు. పిడుగురాళ్ల దగ్గర దళానికి ఆహార పదార్థాలు తెస్తూ ఉండగా కాల్పులకు గురయి మరణించారు.

ఏలూరు మంగళగిరి: అచ్చంపేట స్వగ్రామం. అచ్చంపేట దాడి అనంతరం నిండుజర్ల అడవి దగ్గర కాల్చి చంపారు.

చావాభద్రయ్య: జన్మస్థలం అందుకూరు. 1950 జూన్‌లో అరెస్టు చేసి చిత్ర హింసలు పెట్టి వినుకొండ తాలూకా మేళ్లవాగు దగ్గర కాల్చి చంపేశారు.

కంచి రామకోటి: కోళ్లూరు, స్వర్ణకారవృత్తి. కృష్ణ అవవలి నుండి తెలంగాణా గెరిల్లా దళాలు వచ్చినప్పుడు వారి బర్మార్లు మరమ్మతులు చేసి అందించేవారు. అచ్చంపేట దాడి అనంతరం కాల్చి చంపారు.

పెరికల రామయ్య: స్వగ్రామం రెంటపాళ్ల. అనుపాలెం వద్ద కాల్చి చంపారు.

దొర్ల రోశయ్య: స్వగ్రామం పులిచింత. రామకోటికి కుడిభుజంగా ఆయుధాల మరమ్మతులలో సాయపడేవారు. దళాలకు వసతులు కల్పించి, ఆహారం సరఫరా చేసేవారు. పోలీసులు అనుపాలెం వద్ద కాల్చి చంపారు.

ఘంటానాగులు: కోళ్లూరు గ్రామస్థుడు. తెలంగాణా దళాలు కృష్ణానది ప్రాంతంలో తిరిగేప్పుడు ఏర్పాట్లు చూసేవారు. చిట్యాల దగ్గర పడవ అడుగున విశ్రాంతి తీసుకొంటున్న దళాన్ని పోలీసు దాడి నుండి రక్షించారు. అచ్చంపేట దాడి తర్వాత పోలీసులు కాల్చి చంపేశారు.

మాదల వీరభద్రాచారి: స్వగ్రామం మాదల. తాలూకా యువజనోద్యమ వ్యాప్తిలో ప్రముఖపాత్ర వహించారు. అచ్చంపేటదాడి పురస్కరించుకుని అనుమానం మీద అరెస్టు చేసి పోలీసు క్యాంపులో చిత్రహింసలకు గురి చేశారు. విడుదలయిన కొద్ది రోజులకు ఆరోగ్యం క్షీణించి చనిపోయారు.

చింతిరాల సైదులు: పులిచింత స్వగ్రామం

ఎస్.ఖాజామియా: వినుకొండ

ఏనుగుపాలెం కోటయ్య: స్వగ్రామం ఏనుగుపాలెం. గోరంట్ల వారి పాలెంలో కూలీల, పాలేర్ల సంఘాలు నిర్మించారు. నిర్బంధకాలంలో అరెస్టు అయ్యారు. పోలీసులు కావాలని జైలునుండి వదిలిపెట్టి వ్యానులో ఎక్కించుకువెళ్లి, క్యాంపులో హింసించి, పేరేచెర్ల వద్ద తమ పొట్టనపెట్టుకొన్నారు.

షేక్ అబ్దుల్ రసూల్: జన్మస్థలం దాచేపల్లి. వృత్తి టైలరింగ్. యువజనులను ఆర్గనైజ్ చేసి చైతన్యవంతం చేసిన కామ్రేడ్. రహస్యజీవితంలో జబ్బునపడి చనిపోయారు. (1949-50) మరణించినపుడు వయసు 25 సంవత్సరాలు.

గోళ్లమూడి నారాయణ: స్వగ్రామం సవిగెళ్ల. వృత్తిరీత్యా ఉపాధ్యాయుడు. 1949లో రహస్య జీవితానికి వెళ్లాడు. 1950లో పోలీసులకు కనపడగా కాల్చి చంపారు. అప్పటికి వయసు 24సంవత్సరాలు.

గుర్రం నాగయ్య: స్వగ్రామం రామాపురం. యువజన సంఘంలో పనిచేశారు. 1946లో కమ్యూనిస్టు పార్టీలో చేరాడు. 1949లో అజ్ఞాతవాసంలో ఉండగా పోలీసులకు పట్టుబడగా తెలంగాణాలో కాల్చి చంపారు. చనిపోయాటప్పటికి వయసు 22 సంవత్సరములు.

గుర్రం కోటయ్య: స్వగ్రామం రామాపురం. గుర్రం నాగయ్య అన్న. వ్యవసాయ కార్మికసంఘంలో పనిచేసేవారు. అజ్ఞాతవాసంలో ఉండగా పోలీసులు కాల్చి చంపారు. అప్పటికి వయసు 30 సంవత్సరాలు.

మేకా అమరారెడ్డి: మంగళగిరి తాలూకా తాడేపల్లి. తాలూకా కమ్యూనిస్టు కమిటీ

గుంటూరు జిల్లా అమరవీరులు

(మార్క్సిస్టు) సభ్యుడు. గ్రామసర్పంచ్‌గా పనిచేశారు. తాడేపల్లి ఏరియాలో కార్మిక, వ్యవసాయ కార్మిక, రైతు ఉద్యమాలకు నాయకత్వం వహించి నడిపారు. ఆ ప్రాంత ప్రజలకు ప్రియతమ నాయకుడుగా గణతికెక్కారు. 1981 అక్టోబరు 20వ తేదీ సాయంత్రం పొలం నుండి ఇంటికి వస్తుండగా సి.పి.ఐ. ద ం ం డ గ ం ల ం వా ర ణా యు ధా ల తో దారుణంగా హత్య చేశారు.

<u>ఉప్పు రాజిరెడ్డి:</u> స్వగ్రామం ం ా వ ా ప ు ం ం . మరణించినపుడు వయసు 30 సంవత్సరములు. తెలంగాణా విప్లవకాలంలో పోలీసులు కాల్చిచంపారు.

<u>భీమనాగుల వీరారెడ్డి:</u> స్వగ్రామం రామాపురం. నర్సరావుపేట ఏరియాలో పట్టుకొని తెలంగాణా తీసుకెళ్లి పోలీసులు కాల్చి చంపారు. చనిపోయినప్పటి వయసు 32 సంవత్సరములు.

<u>ఆకూరి కిచ్చారెడ్డి:</u> స్వగ్రామం రామాపురం. రైతు సంఘంలో పనిచేశారు. 1949-50లో పట్టుకెళ్లి పోలీసులు కాల్చిచంపారు. మరణించినప్పటి వయస్సు 35 సంవత్సరములు.

<u>తంగెడి జానికమ్మ:</u> రామాపురం గ్రామ కాపురస్తురాలు. రహస్యంగా ఉన్న కమ్యూనిస్టు కార్యకర్తలకు వసతులు, సౌకర్యాలు సమకూర్చేవారు. ఈమెను చిత్రహింసలు పెట్టి రామాపురం పొలాల్లో పోలీసులు కాల్చి చంపారు. పోలీసులు మాత్రం ఆమె పరారయినట్లు చిత్రించారు.

<u>దానరి కోటయ్య:</u> కరాలపాడు కాపురస్తుడు.

<u>గడ్డం హుస్సేన్:</u>

<u>మాదాసు నాసరయ్య:</u> మాచర్ల తాలూకాలోని జంజమేశ్వరపాడు. దుర్గి దగ్గర కాల్చి ఉండవచ్చునని అనుకున్నారు.

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు

పరుచూరి నాగేశ్వరరావు

కమ్యూనిస్టు పార్టీలో 1946లో చేరిన పరుచూరి నాగేశ్వరరావు స్వగ్రామమైన అమృతలూరులో భూస్వాములకు వ్యతిరేకంగా పెద్దఎత్తున పోరాటం నిర్వహించారు. రహస్య ఉద్యమ కాలంలోనూ, తెలంగాణా సాయుధ పోరాట సమయంలోనూ రాష్ట్ర నాయకులకు కొరియర్‌గా వ్యవహరించారు. సంవత్సర కాలంపాటు జైలు జీవితం అనుభవించారు. వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగానూ, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులుగాను పనిచేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులుగా వ్యవహరించిన పరుచూరి నాగేశ్వరరావు అనారోగ్య కారణాల వల్ల 2000 సంవత్సరం డిసెంబర్‌లో మృతి చెందారు.

ఆమంచి నరసింహారావు

నత్తెనపల్లి డివిజన్ కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యులుగా పని చేసిన ఆమంచి నరసింహారావు 1998 మే 14న మృతి చెందారు. 1938లో జరిగిన రైతు రక్షణ యాత్రలో నరసింహారావు క్రియాశీలక పాత్ర పోషించారు. అప్పట్లో ఆయన తాలూకా అంతటా పర్యటించి రైతులను ఐక్యం చేశారు. అడవి పుల్లరికి వ్యతిరేకంగా స్థానికులను చైతన్యపరచి అప్పటి మద్రాసు ప్రభుత్వానికి పిటిషన్ పంపారు. తెలంగాణా సాయుధ పోరాట కాలంలో రహస్య జీవితాన్ని గడిపారు. అచ్చంపేట పోలీస్ స్టేషన్‌పై ఆయుధాల కోసం జరిగిన దాడిలో పాల్గొన్నారు. బోధనం బంజరు సత్యాగ్రహంలోనూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కోసం, కాల్వ చివరి భూముల సప్లిమెంటరీ స్కీం కోసం సాగిన పోరాటాలలోను, నరసింహారావు పాల్గొన్నారు.

కుందుర్తి సాంబశివరావు

జూట్ మిల్లు కార్మికునిగా పనిచేస్తూ సిఐటియు కార్యకర్తగా సిపిఎంలో చేరిన కుందుర్తి సాంబశివరావు కార్మికోద్యమంలో కీలకపాత్ర పోషించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కార్మికోద్యమ అభివృద్ధికి కృషి చేశారు. జూట్ మిల్లు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఆరు రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసిన సాంబశివరావు దీక్ష విరమణ అనంతరం మేనేజ్‌మెంట్‌తో చర్చలు జరిపారు. ఆ సమయంలోనే గుండెపోటు రావడంతో 1998 డిసెంబర్ 27న మృతి చెందారు.

పఠాన్ దావూద్ ఖాన్

1984లో సిపిఎంలోకి వచ్చిన పఠాన్ దావూద్‌ఖాన్ వ్యవసాయ కార్మిక సమస్యలపై దృష్టి కేంద్రీకరించి పని చేశారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘంలో పూర్తి కాలం బాధ్యతలు నిర్వహించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యునిగా కూడా ఎన్నికయ్యారు. 1990లో రౌడీలు జరిపిన దాడిలో మృతి చెందారు.

బొడ్డు కమలయ్య

1945-46 సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీలో చేరిన బొడ్డు కమలయ్య ఐఎల్‌టిడి చీరాల కార్మికోద్యమంలో చాలా చురుకైన పాత్ర పోషించారు. అనంతరం వ్యవసాయ కార్మికోద్యమంలో కీలక పాత్ర నిర్వహించారు. 80-84 సంవత్సరాల మధ్య జరిగిన నిడుబ్రోలు, కూలీరేట్ల పోరాటాలలో పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులుగాను, వ్యవసాయ కార్మిక సంఘానికి జిల్లా అధ్యక్షుడిగాను, రాష్ట్ర సంఘ సభ్యునిగానూ బాధ్యతలు నిర్వహించారు. 1999 ఫిబ్రవరి 21న అనారోగ్యంతో ఆయన మృతి చెందారు.

Cell 9392055060

మాకిరెడ్డి పెద సాంబిరెడ్డి

1948లో కమ్యూనిస్టు పార్టీలో చేరిన మాకిరెడ్డి పెద సాంబిరెడ్డి రహస్య ఉద్యమ కాలంలోనూ, తెలంగాణా పోరాటంలోనూ కొరియర్‌గా పని చేశారు. సీనియర్ పార్టీ నాయకులకు షెల్టర్ ఇచ్చారు. నంబూరు పంచాయతీ బోర్డు ప్రెసిడెంట్‌గా గ్రామాభివృద్ధికి విశేష కృషి చేశారు. కార్మికోద్యమంలో గణనీయ పాత్ర పోషించారు. 1990 అక్టోబర్ 17న ఆయన మృతి చెందారు.

కంటె రంగారావు

1926 నంబర్ ఐదున జన్మించిన కంటె రంగారావు తాపీ కార్మికునిగా పని చేస్తూ సిపిఎంలో చేరారు. జిల్లాలో భవన నిర్మాణ కార్మిక ఉద్యమాభివృద్ధికి విశేష కృషి చేశారు. సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులుగా పనిచేసిన ఆయన 1986 నవంబర్ రెండున గుండెపోటుతో మృతి చెందారు.

జొన్నాదుల పరమేశు

చేనేత కార్మికునిగా పనిచేస్తూ సిపిఎంలో చేరిన జొన్నాదుల పరమేశు చేనేత కార్మిక రంగ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారు. మజూరీల కోసం సమ్మెలు నిర్వహించారు. మంగళగిరి సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులుగా పని చేసిన ఆయన 2000 సంవత్సరం డిసెంబర్ 19న మృతి చెందారు.

పల్లి రామకృష్ణారెడ్డి

1946-47లో కమ్యూనిస్టు పార్టీలో చేరిన పల్లి రామకృష్ణారెడ్డి వ్యవసాయ కార్మికోద్యమ విస్తృతికి కృషి చేశారు. నత్తెనపల్లి డివిజన్ కమిటీ సభ్యునిగా పని చేసిన రామకృష్ణారెడ్డి 1994 డిసెంబర్‌లో మరణించారు.

<u>సిహెచ్ గోవిందరాజు:</u> రేపల్లె డివిజన్ కమిటీ సభ్యులు

<u>అచ్చయ్య:</u> బాపట్ల డివిజన్ కమిటీ సభ్యులు

<u>మండ్రి గట్టయ్య:</u> తెనాలి డివిజన్ కార్యదర్శి

<u>కొప్పూరు వెంకటరెడ్డి:</u> పెదకాకాని డివిజన్ కమిటీ సభ్యులు

ఇటీవలి కాలంలో మృతి చెందారు.

రైతాంగ పోరాటాల్లో రాటుదేలిన ఉద్యమం

ఆర్.సత్యనారాయణ రాజు
సిపిఎం పశ్చిమ గోదావరిజిల్లా కార్యదర్శి

1964లో మితవాద (సిపిఐ), 1968లో అతివాద (నగ్జలైట్) విచ్ఛిన్నాలను తట్టుకొని నిలబడి మార్క్సిస్టు సిద్ధాంత బలంతో, ప్రజాపోరాటాలతో జిల్లాలో సిపిఎం పురోగమిస్తోంది. ఆనాడు కొద్దిమంది నాయకులు, కార్యకర్తలు, కొన్ని ప్రాంతాలకు పరిమితమైన ఉద్యమం ఈనాడు విశాలమైంది. నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేస్తూ పీడిత ప్రజల ఉద్యమాలకు అన్నివిధాల అండదండగా ఉంటూ ఎరుపు జెండా వన్నెతెస్తోంది. సాధించవలసింది చాలా ఉందని గుర్తిస్తూనే ప్రజా ఉద్యమాల వారధి, సారధిగా అభివృద్ధి అయ్యేందుకు కృషి చేస్తోంది. జిల్లాలో ఈ నాలుగు దశాబ్దాల (40 సంవత్సరాల) కాలంలో అనేక ఆటుపోట్లు, నిర్బంధం, రాజకీయ అవకాశవాద గాలులను తట్టుకుని, సిద్ధాంత స్వచ్ఛతకు, సరైన రాజకీయ విధానానికి నికరంగా నిలబడి ప్రజాసేవలో పండి అందరి మన్ననలు పొందుతోంది. జిల్లాలో ఒక బలమైన రాజకీయ శక్తిగా ఎదిగే క్రమంలో ఒక్కొక్కమెట్టు ఎక్కుతోంది. జిల్లాలో ఇటీవలకాలంలో సాగిన, సాగుతున్న కార్మిక, వ్యవసాయ కార్మిక, గిరిజన పోరాటాలు, కూలీ ఉద్యమాలు, కులవివక్షవ్యతిరేక పోరాటం, రైతాంగ, యువజన, విద్యార్థి, మహిళ, వృత్తిదారుల ఉద్యమాలే దీనికి తార్కాణం.

ఉద్యమాలకు తలమానికం చించినాడ పేదల పోరాటం

1977-81 మధ్య సాగిన ఈ పోరాటం అగ్రవర్ణభూస్వాముల పెత్తనపు మెడలు వంచింది. పేదల ఐక్యతకు, వర్గపునాదికి బాటలు వేసింది. కూలి పెంచమన్నందుకు, ఎర్రజెండా వెనుక సమీకృతులైన వెనుకబడిన, దళిత వర్గాలకు చెందిన పేదలు, వ్యవసాయ కార్మికులను, పేదరైతుల ఐక్యతను విచ్ఛిన్నం చేసేందుకు భూస్వామ్య శక్తులు ఆనాటి మంత్రి పరకాల శేషావతారం, కాంగ్రెస్ ప్రభుత్వ అండతో సాగించిన, సంవత్సరాల తరబడి సాగిన దుర్మార్గాలు, హత్యాకాండ, దాడులు పేదల మనోస్థైర్యాన్ని దెబ్బతీయలేకపోయాయి. సిపిఎం నాయకత్వాన వీరోచితంగా ప్రతిఘటించారు. 150 మందిపై (50 మంది స్త్రీలు) 36 తప్పుడు కేసులు పెట్టి మూడు సంవత్సరాలు తీవ్ర నిర్బంధం సాగినా, పేదల పొలాలు, పంటల లూఠీ, నెలల తరబడి పేటలు ఖాళీ చేసి రహస్యంగా తలదాచుకోవాల్సి వచ్చినా వెనుతిరిగి చూడలేదు. భూస్వాముల రాక్షస దాడుల్లో చించినాడలో కామ్రేడ్స్ యాండ్ర సత్యనారాయణ, వీరవల్లి నారాయణ, పొంతకాని సూరన్న, కలగంపూడిలో జి.రామలింగయ్యలను భూస్వామ్య గుండాలు కిరాతకంగా చంపారు. (అంతకు ముందు పార్టీ రహస్య కాలంలో ఆనాటి కసాయి కాంగ్రెస్ ప్రభుత్వం రుద్రరాజు అయ్యప్పరాజు, రుద్రరాజు గోపాలరాజు, బూసి వెంకట్రావు, బూసి ముసలయ్య, అల్లూరి రామరాజు వంటి కమ్యూనిస్టు నాయకులు, కార్యకర్తలను కాల్చి చంపింది.) ఈ పోరాటంలో నేటి పార్టీ జిల్లా కార్యదర్శి ఆర్.సత్యనారాయణరాజు, వ్యవసాయ కార్మిక, గీత ఉద్యమ నాయకులు, సిపిఎం నర్సాపురం డివిజన్ కార్యదర్శి కేతా సూర్యారావులకు యావజ్జీవ, మరో తొమ్మిది మందికి రెండు సంవత్సరాల జైలు శిక్ష పడింది. తరువాత హైకోర్టు యావజ్జీవ శిక్షను కొట్టివేసింది. వందల మంది పేదలు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరిగారు. ఈ పోరాటంలో స్త్రీల పాత్ర, చొరవ, పోరాట పటిమ చెప్పుకోతగ్గది. దశాబ్దాల తరబడి త్యాగాల ఫలితంగానే 1953 నుండి ఈ నాటి వరకు గ్రామసర్పంచ్ స్థానాన్ని మేజార్టీ వార్డు స్థానాలను సిపిఎం గెలుస్తూ పార్టీకి కంచుకోటగా నిలబడింది. గ్రామంలో గల సహకార సంఘ అధ్యక్ష స్థానాన్ని, డైరెక్టర్‌ల స్థానాన్ని గెలుస్తూ వస్తోంది. చించినాడ జిల్లాలో ప్రత్యేక గుర్తింపును పొందింది.

భూమికోసం, తమ మనుగడ కోసం పోరాట జెండానెత్తిన అణగారిన గిరిజనం

జిల్లాలో బుట్టాయిగూడెం, పోలవరం, జీలుగుమిల్లి మండలాల్లోని షెడ్యూల్డ్ ఏరియా, జంగారెడ్డిగూడెం, కొయ్యలగూడెం మండలాల్లో కొన్ని గ్రామాల్లో సుమారు లక్షమంది గిరిజనులు నివసిస్తున్నారు. తమ భూములు, సంస్కృతి, అటవీ సంపదను గిరిజనేతర భూస్వాములు, ఇతరులు యధేచ్ఛగా దోచుకుంటున్నారు. గిరిజన భూముల సంరక్షణ 1/70 చట్టం ఉన్నా ప్రభుత్వాలు, అవినీతి అధికారులు దానిని సంరక్షించక, గిరిజనులకు అన్యాయం చేశారు. వేలాది ఎకరాల గిరిజనుల భూములు, ఆది నుండి నివాసముంటున్న ఈ అడవి తల్లి పుత్రులైన ఆదివాసిల భూములు భూస్వాముల పరమయ్యాయి. గిరిజనుల భూములు గిరిజనులకు అప్పగిస్తామంటూ గతంలో కాంగ్రెస్, ప్రస్తుత తెలుగుదేశం ప్రభుత్వాల వాగ్దానాలు నీటిమూటలయ్యాయి. తప్పుడు కాగితాలు, కోర్టు లిటిగేషన్‌లు, గిరిజనుల పేదరికాన్ని, అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అడవిలో

కనుమూసిన వీరుల్లారా చావెరుగని అమరుల్లారా శ్రద్ధాంజలి ఘటిస్తున్నాం

పశ్చిమగోదావరి జిల్లా అమరవీరులు

ఈడ్పుగంటి పూర్ణచంద్రరావు: పెదమద్దాలిలో జన్మించారు. సెంటర్ ఆర్గనైజర్ . ఉపాధ్యాయ ఉద్యమంలో ఉంటూ కమ్యూనిస్టు ఉద్యమంలోకి వచ్చారు. 1940లో పశ్చిమ గోదావరి వెళ్లి పార్టీ ఆర్గనైజర్‌గా పనిచేశారు. ఆ జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు. 1948నుండి అజ్ఞాతవాసంలో ఉంటూ 1950 జూన్‌లో తూర్పు గోదావరి జిల్లా అత్రేయపురంలో అరెస్టు చేయబడ్డారు. పోలీసుల చేతుల్లో ఒక రాత్రంతా చిత్రహింసలకు గురయి మరణించారు.

రుద్రరాజు అయ్యపరాజు: స్వగ్రామం నర్సాపురం తాలూకా చించివాడ. నిర్బంధకాలంలో దళంలో పనిచేశారు. 1950లో పోలీసులు కాల్చివేశారు.

దేవరకొండ సుబ్బారావు: జన్మస్థలం భీమవరం తాలూకా వేంద్ర. కానూరు పెండ్యాల లంకభూముల పోరాటాన్ని నడిపారు. నిర్బంధ కాలంలో పెండ్యాలపై పోలీసులు 23సార్లు దాడిచేసినా ఆయన్ను అరెస్టు చేయలేకపోయారు. ఒక ద్రోహి ఇచ్చిన ఆచూకి వలన 1950 మార్చి 9న పట్టుకుని కాల్చివేశారు.

పడాల సుబ్బారావు: నర్సాపురం తాలూకాలో బీద రైతుకుటుంబంలో జన్మించారు. దీర్ఘకాలం అజ్ఞాతవాసంలో ఉంటూ తాలూకా పార్టీ నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించారు. నిర్బంధకాలంలో డివిజన కమిటీ సభ్యులు. అజ్ఞాతవాసంలో వుండగా 1950 జూన్ 1న నర్రా ఆంజనేయులుతో బాటు ధవళేశ్వరంలో కాల్చి చంపబడ్డారు.

బూసి వెంకన్న: నర్సాపురం తాలూకా చించివాడలో వ్యవసాయ కార్మిక కుటుంబంలో జన్మించారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ

అడవి బిడ్డల స్వేచ్ఛకు సంకెళ్లు పడ్డాయి. అణగారిన జనం తమకు జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 1996 ఆగస్టులో భూసరాజు పల్లిలో తిరుగుబాటు జెండా ఎగురవేశారు. గ్రామ భూస్వామి కరాటం రాంబాబు తన అనుచరులు మారణాయుధాలతో చేసిన దాడిని వందలాది స్త్రీ, పురుష గిరిజనులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆనాడు ప్రారంభమైన గిరిజనోద్యమం తదనంతరం ఏర్పడ్డ జిల్లా ఏజెన్సీ భూపోరాట కమిటీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం అండదండలతో ముందుకు సాగుతోంది. తీవ్ర నిర్బంధం, అరెస్టులు, వందల మంది పోలీసులు గిరిజనగూడేంలపై దాడులు, స్త్రీలను, వృద్ధులను, పిల్లలను సైతం కొట్టడం, ఆనాటి డి.ఎస్.పి. బ్రహ్మారెడ్డి నాయకత్వంలో కిరాతక దాడుల నుండి నేటి వరకు ప్రతిరోజు నిర్బంధం ఏదోరూపంలో కొనసాగుతునే ఉంది. గిరిజనోద్యమ నాయకుడు మడకం వెంకటేశ్వరరావు, ఫ్రాన్సిస్, నాగేశ్వరరావులను చిత్రహింసల పాలు చేశారు. మడకం వెంకటేశ్వరరావు, సిపిఎం జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యదర్శి ఎం.ఈశ్వరయ్య, ఇంకా డజన్ల కొద్ది పురుష, స్త్రీ కార్యకర్తలకు నెలల తరబడి బెయిల్ నిరాకరించబడి రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించబడ్డారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంతెన సీతారాంపై తప్పుడు కేసులు పెట్టి నిషేదాజ్ఞలు జారీ చేశారు. పై నాయకులతోపాటు మరో వెయ్యి మంది కార్యకర్తలు, 400 మంది గిరిజనులపై తప్పుడు కేసులు బనాయించబడ్డాయి. మునుగోపుల పోలీసు కాల్పుల్లో గిరిజన యువతి కారం పార్వతి మృతి చెందింది. పోలీసు, ప్రభుత్వ, భూస్వాముల నిర్బంధం, పైశాచికత్వానికి నిరసనగా సిపిఎం కేంద్ర, రాష్ట్ర కమిటీల చొరవ సహకారంతో ఎప్పటికప్పుడు పార్టీ ఎం.ఎల్.ఎలు, ఇతర ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల బృందాలు ఏజెన్సీలో పర్యటించి గిరిజనుల్లో మనోధైర్యాన్ని కల్గించాయి. సిపిఎం పోరాట ఫలితంగా మంత్రివర్గ ఉపసంఘం ఏజెన్సీలో పర్యటించింది. నిర్బంధానికి వ్యతిరేకంగా పలుసార్లు వేలాది గిరిజనులు ప్రదర్శనలు, ధర్నాలు, బహిరంగ సభల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. భూస్వాముల పలు విధాలుగా అడ్డుకున్న ఉద్యమ ఫలితంగా సర్వే ప్రారంభమైంది. భూస్వాములు, స్థానిక మంత్రుల అండతో సర్వేను అడ్డుకునే ప్రయత్నం చేశారు. గిరిజన భూపోరాట ఫలితంగా ఇప్పటికీ 25 గ్రామాల్లో సుమారు ఐదు వేల ఎకరాల భూమి గిరిజనులకు దక్కింది. ఏజెన్సీ ఏరియాల్లో పార్టీ, ప్రజాసంఘాలు విస్తరించాయి. దారుణ నిర్బంధాన్ని సైతం తట్టుకుంటూ గిరిజన పోరాటం ముందుకు సాగుతుంది. పలు సందర్భాల్లో తమ గూడెంలపైకి దాడులకు వచ్చిన పోలీసులకు పోలీస్ అధికారులకు, వందల సంఖ్యలో గిరిజనులు ఐక్యంగా గంటల తరబడి ముట్టడించిన ఘటనలు పలుమార్లు జరిగాయి. జిల్లాలో ఏజెన్సీ ఏరియాలో సాగుతున్న గిరిజన భూపోరాటం పార్టీకి కొత్త ఉత్సాహాన్ని, ఊపును ఇచ్చింది. ఈ పోరాటంలో గిరిజనుల చొరవ, పోరాటపటిమ, మిలిటెన్సీ శ్లాఘించదగింది. ఈ పోరాట ప్రభావం మిగిలిన జిల్లాలోని ఏజెన్సీ ఏరియాల్లోని గిరిజనులకు ఉత్సాహాన్ని ఇచ్చింది.

వ్యవసాయ కార్మిక కూలి పోరాటం:

1971 ముందు నుంచి ఎల్.జి.పాడు బొడాడాలంక బంజరు పోరాటాలు సాగాయి. ఈ పోరాటానికి నాయకత్వం వహించిన నాయకుడు కామ్రేడ్ మైలా నాగయ్యవర్మను కలువపూడి భూస్వాములు అతి కిరాతకంగా హత్య చేశారు. అయినా పేదలు పట్టుదలగా భూస్వాములను తరిమివేసి 400 ఎకరాల బంజరు స్వాధీనం చేసుకున్నారు. వెంప గ్రామంలో 1100 ఎకరాల అడవి బంజరుకై పెద్ద పోరాటం సాగింది. పేదలు భూముల పట్టాలు సాధించుకున్నారు. ఏలూరు తాలూకాలోని పంగిడిగూడెం రిజర్వ్ ఫారెస్ట్ 4వేల ఎకరాల కోసం సంఘం పోరాటం సాగించి విజయం సాధించింది. 1979 సంవత్సరంలో భూఆక్రమణ ఉద్యమం సందర్భంగా జిల్లాలో భూస్వాముల నుంచి 854 ఎకరాల మిగులు భూమి, బంజరు భూములు 2,256 ఎకరాలను పేదలు ఆక్రమించుకున్నారు. పెదవేగి, బాపిర్రాజుగూడెం, అయ్యపరాజు గూడెం బంజర భూముల కోసం మార్కొండేయపురం, లక్ష్మీపురం, చిట్రాల తదితర ప్రాంతాల్లో మిగుల భూములపై పోరాటాలు సాగాయి. అయ్యపరాజు గూడెంలో దశాబ్దకాలం పైగా సాగిన పోరాటంలో పేదలు 700పైగా ఎకరాలు సాధించుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ అన్నే వెంకటేశ్వరరావు, అన్నే అనసూయ ఈ పోరాటానికి ప్రధాన పాత్ర వహించారు. త్యాజంపూడి, వేములూరు, కొవ్వూరు, తాడేపల్లిగూడెం, ఏరేద్రం భూములు, అప్పారావుపేట, భీమవరం ఏరియా ఎల్.జి.పాడు, గోదావరి పెరుగులంకల భూముల పోరాటాలు సాగాయి. కొన్ని విజయాలు సాధించాము.

జిల్లాలో గత నాలుగు సంవత్సరాలుగా విస్తృతంగా కూలి పోరాటాలు

పశ్చిమగోదావరి జిల్లా అమరవీరులు

కార్యవర్గ సభ్యుడిగా పని చేశారు. 1950లో పోలీసులు కాల్చి చంపారు.

బూసి వెంకన్న: నర్సాపురం తాలూకా ఆచంటలో జన్మించారు. బూసి వెంకన్నతో బాటు కాల్చి వేయబడ్డారు.

ప్రేరేప మృత్యుంజయుడు: నర్సాపురం తాలూకా అచంటలో జన్మించారు. 1938లో పార్టీ సభ్యుడయ్యారు. చరిత్ర ప్రసిద్ధమైన కాళీపట్నం రైతు పోరాటంలో పాల్గొన్నారు.

నర్సాపురం తాలూకా వ్యవసాయ కార్మికోద్యమం నిర్మించి 1940లో బ్రహ్మాండమైన అకలి యాత్రలు నడిపారు. 1939 నుండి 42 వరకు అజ్ఞాతవాసం గడిపారు. 1942లో డిటెయిన్ చేయబడి 44లో విడుదలయ్యారు. 1948లో గాంధీజీ హత్య సందర్భంగా విజయవాడలో జరిగిన ఆర్.ఎస్.ఎస్. ప్రదర్శనను అవకాశంగా తీసుకుని ప్రభుత్వం అరెస్టుచేసిన ప్రముఖులలో వీరు ఒకరు. కైకలూరు సబ్ జైలునుండి తప్పించుకున్నారు. అజ్ఞాతంలో వుంటూ 1950 మే 15న రాజమండ్రిలో తుపాకీ గుళ్ళకు ఆహుతయ్యారు. "భయపడి చావకు పారిపోకురా" అన్నగేయాన్ని ఎంతో ఉత్తేజకరంగా ఆయన పాడుతుండేవారు.

అల్లూరి రామరాజు: చించినాడలో బీద రైతు కుటుంబంలో జన్మించారు. 1948లో శిక్షణ పొందిన దళ నిర్మాణ బాధ్యత వహించారు. పోలీసులచే కాల్చి చంపబడ్డారు.

నర్రా ఆంజనేయులు: ఏలూరు తాలూకా పెదపాడులో జన్మించారు. 1946లో జిల్లా కమిటీ కార్యదర్శివర్గ సభ్యుడయ్యారు. రహస్య జీవితం గడుపుతుండగా 1950 మే 24న రాజమండ్రిలో పట్టుకొని కాల్చిచంపేశారు.

గారపాటి రాజారామమోహనరావు: మధ్యతరగతి రైతు కుటుంబంలో జన్మించారు. 1946 అక్టోబరులో అభివృద్ధి నిరోధక గూండాలు దాడిచేసి బరిసెలతో పొడిచి ఆయన ప్రాణాలను బలిగొన్నారు.

రుద్రరాజు గోపాలరాజు: జన్మస్థలం చించినాడ. 1948 తర్వాత నిర్బంధ కాలంలో రహస్యజీవితం గడిపారు. పోలీసులు అరెస్టుచేసి తప్పుడు కేసులు బనాయించారు. కేసు వాయిదాకు రాజమండ్రికి వెళ్ళగా అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టారు. రహస్యాలు రాబట్టలేక చివరికి కాల్చిచంపి గోదావరిలో పారవేశారు.

కలిదిండి సూర్యనారాయణ రాజు: తణుకు తాలూకా పోలమూరులో జన్మించారు. తాలూకా పార్టీ కార్యదర్శి వర్గ సభ్యుడుగా పని చేశారు. 1948 నుండి 50 దాకా రహస్య జీవితం గడిపారు. 1950 మే 9న భీమవరం తాలూకా కొణితివాడ గ్రామంలో పట్టుకుని ఆ రోజురాత్రి బుధారాయుడు చెరువు గట్టుజి కాల్చివేశారు.

వేగేసిన శివరామరాజు: స్వస్థలం కావవరం. అజ్ఞాతవాసంలో పాముకాటుకు గురై మృతిచెందారు.

గండేటి నరసింహం: స్వగ్రామం తణుకు తాలూకా విప్పర్రు. కొరియరుగా పనిచేశారు. ఎలాంటి సమాచారం వెల్లడించలేదు. 1950 జులై 18న కాల్చించంపారు.

బొరుసు మంగన్న: తాడేపల్లిగూడెం తాలూకా దండగర్రు గ్రామంలో జన్మించారు. గ్రామ నాయకుడు. బెయిలుమీద ఉండగా పోలీసులు కాల్చిచంపారు.

పి.మాధవరావు, ఇ.సాంబయ్య, పి.వెంకటరత్నం: ఈ ముప్వురూ చింతలపూడి తాలూకాలో ఉపాధ్యాయులు. పార్టీకి తోడ్పడుతున్నారనే మిషతో 1950 ఏప్రిల్ 17న పోలీసులు కాల్చి చంపారు.

సాగాయి. పోరాటాల ఫలితంగా ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలి అమలు కోసం వ్యవసాయ కార్మిక సంఘం సాగించిన కూలి పోరాటానికి సిపిఎం అన్నివిధాలా అండగా నిలిచింది. కూలిరేట్లపై కేవలం ప్రచారానికే పరిమితం కాక కూలీలను చైతన్యవంతుల్ని చేసి కూలి పోరాటాలకు సన్నద్ధం చేసింది. కూలీలు కూలి కోసం చేస్తున్న పోరాటం కౌలురైతులకు, పేద, చిన్న, సన్నకారు రైతులకు వ్యతిరేకం కాదని కూలి-కౌలు దోపిడీ చేస్తున్న భూస్వాములకు వ్యతిరేకంగానని స్పష్టం చేసింది. ఈ క్రమంలో గతం నుంచి పోరాటం చేసి నిర్బంధాలను, హత్యలను తట్టుకొని సాధించుకున్న ముంచినాడ, కలగంపూడి, కాజ వంటి గ్రామాలకే పరిమితం గాక కూలి పోరాటాలు జిల్లాలో విస్తృతంగా సాగించింది.

పోడూరు మండలం పెనుమదంలో భూస్వాములు సమ్మె చేస్తున్న వ్యవసాయ కార్మికులపై దాడికి ప్రయత్నించగా వందల మంది కూలీలు సమైక్యంగా తిప్పికొట్టారు.

ఆచంటలో అగ్రవర్ణ భూస్వాములు వ్యవసాయ కార్మిక నాయకులు దిగుపాటి రాజగోపాల్ (అప్పటి ఎంఎల్ఎ), కౌతా సూర్యారావు, టి. బుల్లెబ్బాయిలపై దాడిచేసి నిర్బంధించారు. కాళ్ళకూరులో టి.హనుమంతరావు, చేబోలు సత్యనారాయణలపై దాడి చేశారు. ఈ దాడులకు వ్యతిరేకంగా జిల్లా వ్యాపితంగా ప్రదర్శనలు, రాస్తారోకోలు, ఆచంటలో పెద్దసభ జరిగాయి. ఆచంటలో సభపై పెద్దఎత్తున మొహరించిన పోలీసుల సమక్షంలో తిరిగి భూస్వామ్య శక్తుల దాడికి ప్రయత్నించగా ధైర్యంగా తిప్పికొట్టాము.

ఈకాలంలో జిల్లాలో 200 గ్రామాల్లో సమ్మెలు, కూలిపోరాటాల వల్ల కూలీలు లక్షలాది రూపాయలు అదనంగా కూలి సాధించుకున్నారు. ఈ కూలి పోరాటాలు ఈ కాలంలో జిల్లా ఉద్యమానికి ఎంతో స్ఫూర్తి నిచ్చాయి. జిల్లాలో దళితులు, స్త్రీలు పేదలపై ఇటీవల కాలంలో దాడులు పెరిగాయి. కుల వివక్షకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో జిల్లాలో చురుగ్గా భాగస్వాములయ్యాము. కె. బేతపూడి, ధర్మాజీగూడెం, గోరింతలు, కడకల్లు, కాగుపాడులలో దళితపాలేర్ల హత్యలకు నిరసనగా, జగ్గన్నపేటలో గ్రామ సేవకుని హత్యకు నిరసనగా సీతారామపురం, కడియద్ద, తెలికచర్లలో దళితలు, రజకుల బహిష్కరణకు వ్యతిరేకంగా ఆందోళన చేశాము. జస్టిస్ పున్నయ్య కమిషన్ జిల్లా పర్యటన సందర్భంగా జిల్లాలో జరిగిన పలు ఘటనలపై సవివరమైన రిపోర్టులు ఇచ్చాము. సదస్సుల నిర్వహణ, ప్రచారంలో ప్రముఖపాత్ర వహించాము. దళితుల్లో పార్టీ పట్ల ఆదరణ ఈ కాలంలో పెరిగింది.

ఇండ్ల పోరాటాలు

ఈ కాలంలో పాలకోడేరు, భీమవరం, విస్సాకోడేరు, పెన్నాడ, శృంగవృక్షం, మత్స్యపురిపాలెం, ఆకివీడు, ఏలూరు, తదితర ఏరియాల్లో భూస్వాముల ఆక్రమణల్లో వున్న వందలాది పేదలు ఇండ్లు నిర్మించు కునేందుకు సహకరించాము. వాటిని పోలీసులు పీకివేయడానికి ప్రయత్నించగా, పార్టీ అండతో పేదలు ప్రతిఘటించారు. రోడ్ల విస్తరణ సందర్భంగా ఇండ్లు కోల్పోయిన పేదలు, ప్రజలకు అండగా నిలబడి ఆందోళన చేశాము. ఫలితంగా కొన్ని చోట్ల ప్రత్యామ్నాయ స్థలాలు ఇవ్వబడ్డాయి.

ఎదుగుతున్న కార్మికోద్యమం

జిల్లాలో సిఐటియు ఈ కాలంలో బాగా విస్తరించింది. అనేక రంగాల్లోని కార్మికులను సంఘటితపరిచి, పోరాటాల ద్వారా అనేక విజయాలు సాధించింది. వేతనాలు, చట్టబద్ధ హక్కులతోపాటు కొన్ని ఇతర రాయితీలు కూడా కార్మికులు పొందారు. యజమానుల, ప్రభుత్వనిర్బంధాన్ని, దాడులను తట్టుకొని నిలబడింది. గతంలో భీమవరం, ఆకివీడు, నర్సాపురం, ఏలూరు ప్రాంతాలకు పరిమితమైన ఉద్యమం ఈనాడు తాడేపల్లిగూడెం, గణపవరం, నిడదవోలు, తణుకు, మార్టేరులతోపాటు జిల్లాలోని అన్ని ప్రాంతాలకు విస్తరించింది. పదివేల మంది రైస్ కార్మికులతో సంఘటిత శక్తిగా వున్న సిఐటియు రాష్ట్ర, కేంద్ర సహకారంతో నేడు కొత్త ప్రాంతాలకు, కొత్త రంగాలకు విస్తరించింది. అనేక సమరశీల పోరాటాలు చేసింది. కొన్నింటిలో పూర్తి విజయాలు సాధించకపోయినా కార్మికుల తరపున నికరంగా పోరాడే శక్తిగా ఎదిగి గుర్తింపు పొందింది. గౌరీపట్నం పేపర్ మిల్లు కార్మికులు, త్రివేణి గ్లాస్ ఫ్యాక్టరీ, రీజెంట్ ఆగ్రో కొబ్బరి ఉత్పత్తుల ఫ్యాక్టరీల అక్రమ మూసివేతకు వ్యతిరేకంగా పోరాటం సాగించింది. తణుకులో సిటీ బస్ కార్మికులు సిఐటియు అండతో వీరోచితంగా పోరాడారు. కోస్టల్ ఆగ్రో కార్మికుల పోరాటం కూడా చెప్పుకోదగ్గ రీతిలో జరిగింది. దీంతో సిఐటియు తణుకులో ఒకశక్తిగా ఎదిగింది. తాడేపల్లి గూడెంలో రైస్ యజమాని ఒకరు 1985లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం అండతో కార్మికులపై కాల్పులు జరిపించిన ఘటన కార్మికులు గాయపడిన ఘటనలు, కార్మికులు గాయపడినా ధైర్యంగా నిలబడి పోరాడారు. గూడెంలో గూడ్స్‌షెడ్, బజారు హమాలీలు, ఇటీవల పలు పోరాటాలు చేశారు. గ్రామ సేవకులు, అంగన్‌వాడీ, సొసైటీ గోడౌన్ల హమాలీల ఉద్యమాలు, అసంఘటిత రంగంలోని పలువురు కార్మికులు ఈ కాలంలో రాష్ట్రవ్యాపిత ఉద్యమంలో భాగంగా సంఘటితపడి పలు పోరాటాలు చేశారు. ఇటీవల ఆర్టీసీ కార్మికులు సాగించిన మహోద్యమంలో కార్మికులకు అండగా జిల్లాలో సిఐటియు, సిపిఎంలు అగ్రభాగాన నిలిచాయి. కార్మికులు ఆదరాభిమానాలు పొందాయి. విద్యుత్‌ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా జరిగిన రాష్ట్ర వ్యాపిత పోరాటంలో జిల్లాలో చురుగ్గా పాల్గొన్నాము. ధర్నాలు, రాస్తారోకోలు, పికెటింగ్‌లు పలుచోట్ల మంత్రుల ఘోరావ్‌లతో కార్యకర్తలు మిలిటెన్సీ ప్రదర్శించారు. ఉండిలో ముఖ్యమంత్రి పర్యటనకు దళాలుగా విడివడి అడుగడుగునా అడ్డగించడంతో పలుమార్లు తీవ్ర లాఠీఛార్జీ జరిగింది. నాయకులు, కార్యకర్తలు పలువురు గాయపడ్డారు. విలేకరులు సైతం ముఖ్యమంత్రిని నిలదీయడంతో 'లాఠీఛార్జి దురదృష్టకరం, తప్పు' అని ముఖ్యమంత్రి ప్రకటించాల్సి వచ్చింది. జిల్లాలో వామపక్షాలు నిర్వహించిన ఆందోళనలో చురుగ్గా నిర్వహించిన సిపిఎం పాత్ర అందరి ప్రశంసలు పొందింది. 1964లో జిల్లాలో పరిమిత సభ్యత్వం, పరిమిత ప్రాంతాలకు పరిమితమైన ఉద్యమం ఈనాడు జిల్లాలోని 46 మండలాలకు విస్తరించింది. 4వేల మంది పార్టీ సభ్యులు, 2లక్షల ప్రజాసంఘాల సభ్యత్వంతో అభివృద్ధి చెందుతోంది. యువజన, విద్యార్థి, రైతు, మహిళా వృత్తికళా సంఘాలు నిరంతరం కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. జిల్లాలో ఏ సంఘటన జరిగినా వర్గదృక్పథంతో, చైతన్యంతో జోక్యం చేసుకుంటూ సంబంధిత ప్రజానీకాన్ని ఆయా వర్గాల రంగాల సమస్యలపై సిపిఎం చూపిస్తున్న చొరవ ప్రశంసలకు పాత్రమైంది. ఇటీవల అనంతరపురంలో జరిగిన రాష్ట్ర మహాసభలు, హైదరాబాద్‌లో జరిగే ఆలిండియా మహాసభలు, నిర్దేశించే కర్తవ్యాలతో ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోయే ప్రయత్నం జరుగుతుంది.

పశ్చిమగోదావరి జిల్లా అమరవీరులు

19-22 నలుగురు బుచ్చంపేటకు చెందిన కోయమిలిటెంట్లు. కాల్చి చంపబడ్డారు.

తాళ్ళ బసవమల్లయ్య: వేమవరంలో చేనేత కార్మిక కుటుంబంలో జన్మించారు. చేనేత కార్మిక సంఘం, విజ్ఞానసమితి, సహకారసంఘాల స్థాపనలో ప్రముఖ పాత్ర వహించారు. 1949 నుండి అజ్ఞాతవాసంలో కెళ్ళారు. 1950 మే 25న దిగమర్రులో అయ్యపురాజు గారితో పాటు అరెస్టయి చిత్రహింసలకు, కాల్పులకు గురై అమరుడయ్యారు.

మైలా నాగయువర్మ: భీమవరం తాలూకా తోకతిప్ప గ్రామంలో మత్స్యపారిశ్రామిక పేద కుటుంబంలో జన్మించారు. ప్రభుత్వోద్యోగానికి రాజీనామా చేసి మత్స్య పారిశ్రామిక ఉద్యమం నిర్మించుతూ కమ్యూనిస్టు పార్టీ తాలూకా నాయకులుగా పనిచేశారు. 1971లో బంజరు పోరాటంలో భూస్వామ్య గూండాలచే దారుణంగా హత్య చేయబడ్డారు.

బూరాడ అప్పారావు: ఏలూరు పట్టణంలో పేద కుటుంబంలో జన్మించి పట్టణ యువజన, కార్మిక సంఘాలను నిర్మించటలో ముఖ్యపాత్ర వహించారు. భూస్వామ్య గూండాలచే 1980లో హత్య చేయబడ్డారు.

యాండ్ర సత్యనారాయణ

వీరవల్లి నారాయణ: వీరిద్దరిదీ నర్సాపురం తాలూకా చించినాడ భూస్వామ్య గూండాలచే దారుణంగా హత్య చేయబడ్డారు.

పొంతగాని సూరన్న: చించినాడ వాస్తవ్యులు. 1979 మార్చి 27న భూస్వామ్య గూండాలచే చంపి వేయబడ్డారు.

జి.రామలింయ్య: నర్సాపురం తాలూకా కలగండిపూడి వాస్తవ్యులు. 1979 డిసెంబరు 4న భూస్వామ్య గూండాలచే హత్య చేయబడ్డారు.

1982 తరువాత పశ్చిమ గోదావరి జిల్లాలో మరణించిన నాయకులు

గాదిరాజు శ్రీరామరాజు

మరణించిన తేది: 9 ఏప్రిల్ 1991.
నిర్వహించిన బాధ్యతలు: సిపిఎం భీమవరం తాలూకా కార్యదర్శిగా 1964 నుండి 1982 వరకు పనిచేశారు. చనిపోయే వరకు పార్టీ జిల్లా కమిటీ సభ్యులుగా ఉన్నారు. నర్సాపురం-భీమవరం డివిజన్, భీమవరం-తణుకు డివిజన్ పార్టీ సెక్రటేరియట్ సభ్యులుగా పనిచేశారు. రైతుసంఘం డివిజన్ కార్యదర్శిగా, జిల్లా సహాయ కార్యదర్శిగా పనిచేస్తూ తాలూకా రైతాంగ ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. గొల్లలకోడేరు సర్పంచ్‌గా, ఆకివీడు సమితి సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారు. పార్టీ విభజన అనంతరం తాలూకాలో సిపిఎం నిర్మాణంలో ముఖ్యపాత్ర వహించారు. గ్రామంలో కామ్రేడ్ వీరవల్లి సముద్రుడు గారితో కలిసి వ్యవసాయ కార్మికులను, పేదలను సమీకరించి అగ్రవర్ణ భూస్వామ్య పెత్తందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి నాయకత్వం వహించారు.

అనారోగ్యంతో గొల్లలకోడేరు (పాలకోడేరు మండలం)లో మరణించారు. ఉండి మండలం మహదేవపట్నంలో జన్మించారు.

కొల్లా వెంకటరత్నం

పుట్టిన తేది: తెలియదు
చనిపోయిన తేది: 3 మార్చి 1993
నిర్వహించిన బాధ్యతలు : భీమవరం తాలూకా, నర్సాపురం-భీమవరం డివిజన్, భీమవరం-తణుకు డివిజన్ పార్టీ సెక్రటేరియట్ సభ్యులుగా, జిల్లా కమిటీ సభ్యులుగా చనిపోయే వరకూ ఉన్నారు. తాలూకాలో కార్మికోద్యమాన్ని, వివిధ కార్మిక సంఘాలను నిర్మించిన పితామహుడు.

వీరవాసరం మండలం మెంటేపూడిలో జన్మించారు. అగ్రవర్ణ, ధనిక రైతు కుటుంబంలో పుట్టినా, పార్టీ రహస్యకాలంలో అనేక కష్టాలకోర్చి ఉద్యమాన్ని నిర్మించారు. మరణించేవరకూ సిఐటియు జిల్లా అధ్యక్షులుగా పనిచేశారు. కొన్ని సందర్భాల్లో అతి పేదరికాన్ని అనుభవించినా, రహస్యకాలంలో తన కుమార్తెకు సకాలంలో వైద్యసహాయం అందించలేక చనిపోయినప్పటికీ చలించక ఉద్యమ నిర్మాణానికి కృషి చేశారు. ఉద్యమంలో నిత్యం నిమగ్నమవుతూ 20 సంవత్సరాల పాటు చూపు కోల్పోయిన భార్యకు తానే స్వయంగా అన్ని పరిచర్యలూ చేసేవారు. తీవ్ర అనారోగ్యంతో భీమవరంలో మరణించారు.



మైలవరపు రామారావు

పుట్టినతేది: తెలియదు.
చనిపోయిన తేది: 1 మే 1990.
నిర్వహించిన బాధ్యతలు: పాలకోడేరు మండలం వేంద్రలో నివసించారు. హిందీ ఉపాధ్యాయ ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్య పోరాటంలో, కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేశారు. ఆయన ఉపన్యాసం, పాటలు, కవితలు, గేయాలు వేలాదిమందిని ఆకట్టుకున్నాయి. పార్టీ రహస్యకాలంలో అనేక బాధలు అనుభవించారు. చనిపోయేవరకూ ఆంధ్రప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులుగా ఉన్నారు. ఎంత దూరమైనా సైకిల్‌పై ప్రయాణం చేస్తూ అతి సామాన్యమైన జీవితం గడిపిన కామ్రేడ్ రామారావు అందరి మన్ననలు పొందిన నాయకుడు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ వేంద్రలో కన్నుమూశారు.

అలుగు చిత్తరంజన్

పుట్టిన తేది: 26 జూన్ 1954
చనిపోయిన తేది: 28 మే 1998
నిర్వహించిన బాధ్యతలు: వీరవాసరం మండలం మత్స్యపురిపాలెంలో నిరుపేద, వ్యవసాయ కార్మిక, కమ్యూనిస్టు కుటుంబంలో జన్మించారు. వీరి కుటుంబం గ్రామ ఇనాందారీ వ్యతిరేక పోరాటంలో ప్రముఖ పాత్ర వహించింది. గ్రాడ్యుయేషన్ చదివిన చిత్తరంజన్ భీమవరం తాలూకా యువజనోద్యమంలో ముఖ్య పాత్ర వహించారు. 1984-89 కాలంలో ఆచంట నియోజకవర్గ ఎమ్మెల్యేగా పనిచేశారు.

శ్రీమతి తాన్న సింహాచలం

శ్రీమతి తాన్న సింహాచలంను 1996 మే 16న రాత్రి ఎనిమిది గంటల ప్రాంతంలో స్థానిక రౌడీ కొంపెల్లి రాంబాబు, అతని అనుచరులు దారుణంగా మెడ నరికి హత్యచేశారు. శ్రీమతి తాన్న సింహాచలం ఏలూరు పట్టణం 16వ వార్డు చోడిదిబ్బ ఏరియాలో మహిళలు, ప్రజల సమస్యలపై పనిచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘం ఏలూరు పట్టణ కమిటీ సభ్యులుగా, 16వ వార్డు మహిళాసంఘం అధ్యక్షులుగా పనిచేశారు. 1986లో సిపిఎం సభ్యులుగా చేరి చనిపోయేంతవరకూ ఏలూరు పట్టణంలోని మహిళా శాఖలో సభ్యులుగా కొనసాగుతున్నారు. స్థానిక రౌడీలు చిన్నపిల్లలతో ఇండ్లలో దొంగతనాలు చేయించడానికి వ్యతిరేకంగా, పేకాట క్లబ్బులు నిర్వహించడానికి వ్యతిరేకంగా, పంపుల వద్ద మంచినీళ్లు పట్టుకునే సమయంలో మహిళలను రౌడీలు అసభ్య పదజాలంతో వేధించడానికి వ్యతిరేకంగా పనిచేసినందుకు గాను రౌడీలు ఆమెపై కక్షగట్టి దారుణంగా హత్యచేశారు. స్థానికంగా పేకాట క్లబ్బులు తొలగించాలని, రౌడీయిజం అరికట్టాలని, మహిళలకు రక్షణ కల్పించాలని స్థానికులందరినీ కదిలించి ఆందోళనా కార్యక్రమం రూపొందించే సమయంలో రౌడీలు ఆమెను హత్యచేశారు. భర్త జూట్‌మిల్లు కార్మికుడు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యుడు. ఆమెకు ఒక కూతురు ఇద్దరు కుమారులు. కుటుంబ పోషణ కోసం బియ్యం వ్యాపారం చేసుకునే ఆమె 1996 మే 16న రాత్రి బాకీ డబ్బులు వసూలు చేసుకొని ఇంటికి తిరిగివస్తుండగా ఆమెను రౌడీలు దారికాచి అతికిరాతకంగా కత్తితో మెడకోసి చంపివేశారు.

<u>మహ్మద్ మీరా:</u> పార్టీ జిల్లా కమిటీ మాజీ సభ్యులు, నర్సాపురం.

<u>దిగుపాటి ప్రకాశరావు:</u> జిల్లా కమిటీ మాజీ సభ్యులు, పండితవిల్లూరు గ్రామం, పోడూరు మండలం.

<u>ఎస్.ఆర్.పోలిశెట్టి:</u> జిల్లా కమిటీ మాజీ సభ్యులు. యుటిఎఫ్ ఉద్యమ నిర్మాత. పాలకొల్లు డివిజన్.

నాగిరెడ్డి : పార్టీ సభ్యులు, బుట్టాయగూడెం. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ వారిచే హత్యగావించబడ్డారు.

ఆటుపోట్లను అధిగమిస్తూ ముందుకు....

గొల్లపల్లి నాగయ్య
సిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి

భారత కమ్యూనిస్టు (మార్క్సిస్టు) పార్టీ అవతరించిన 1964 నుండి ప్రారంభమైన దేశవ్యాప్త నిర్బంధం 1967 వరకు కొనసాగింది. అప్పటి జిల్లా కార్యదర్శితో సహా 10 మంది ముఖ్య నాయకులు డిటెన్యూలో జైలుకు వెళ్లారు. సిపిఎం అభివృద్ధిని నిరోధించే చర్యల్లో భాగంగా నిర్బంధం పెరిగింది. నిర్బంధాలను తట్టుకొని ప్రజల నీరాజనాలు అందుకునే స్థితికి పార్టీ చేరింది. పార్టీ ఆవిర్భావం తర్వాత పార్టీ సాధారణ సభ్యులు సిపిఎంను వెన్నంటి వుండగా నాయకులంతా సిపిఐలోకి వెళ్ళిపోయారు. నిర్బంధంలో ఒకరిద్దరు జిల్లా నాయకులు పార్టీని వీడిపోయారు. దీనికి కొనసాగింపుగా 1967 - 68 మధ్య కాలంలో కమ్యూనిస్టు ఉద్యమం నుంచి వచ్చిన అతివాద ధోరణిలో ముగ్గురు లేక నలుగురు తప్ప మిగతా నాయకులు పార్టీకి దూరమయ్యారు. సాధారణ పార్టీ సభ్యుల్లో మరికొంత మంది కొన్ని ప్రాంతాలు సిపిఎంకు దూరం అయ్యాయి. 1971లో వరంగల్ జిల్లాలో ప్రత్యేక తెలంగాణా వాదాన్ని సైతం తట్టుకొని సిపిఎం చెక్కుచెదరకుండా నిలిచింది. 1983లో అప్పటి జిల్లా కార్యదర్శి తన వ్యక్తిగత వాదనతో పార్టీని విచ్ఛిన్నం చేశారు. ఆ కాలంలో 3,250 పార్టీ సభ్యత్వం వుండగా కేవలం 1,450 సభ్యులు మాత్రమే ఈ చర్య వల్ల పార్టీని అంటిపెట్టుకుని వున్నారు. జనగామ ప్రాంత పార్టీ సభ్యత్వమే వున్న దానిలో మూడింటిలో రెండొంతులుంది. నిర్బంధాలు, విచ్ఛిన్నాల నుండి కూడదీసుకున్నప్పటికీ పార్టీ నాయకులు నక్సల్స్ ఉద్యమం వైపు మొగ్గారు. సిపిఎంలోకి కొత్త సెక్షన్, యువ సెక్షన్ చేరాల్సి వుండగా నక్సల్స్ ఉద్యమం వల్ల యువతరం ఆ వైపు ఆకర్షించబడింది. జిల్లాలోని నాయకత్వం ఈ ప్రత్యేక పరిస్థితి దృష్ట్యా ప్రజా సమస్యలపై పోరాటాలకు ప్రాధాన్యాన్నిచ్చింది. దీంతో సిపిఎం సరైన పార్టీ అనే అభిప్రాయం ప్రజల్లో కలిగించింది.

ప్రభుత్వ భూములు, సీలింగ్ భూముల పంపిణీ, పాలేర్ల సమస్యలు, కూలీ రేట్ల సమస్యలు, ఏజెన్సీ ఏరియాలోని తునికాకు సమస్యలను సిపిఎం తీసుకొని పోరాటం చేసింది. ఆందోళనలో ప్రజలను భాగస్వామ్యం చేసింది. నర్సంపేట, మహబూబాబాద్, జనగామ, వరంగల్ రూరల్ ప్రాంతాలలో ప్రభుత్వ భూములపై పార్టీ దృష్టి కేంద్రీకరించింది. ఆనాటికే 1968 - 69 సంవత్సరాలలో భూస్వాముల సీలింగ్‌కు మించిన భూములను ప్రభుత్వ భూములుగా వ్యవసాయ కార్మికులకు, పేద రైతులను సమీకరించి సుమారు 3,500 ఎకరాలను స్వాధీనం చేసుకొని సాగు చేస్తూ ఫలసాయం అనుభవించేలా కృషి చేశారు. రైతులకు కౌలుకిచ్చిన భూములను టేనెంట్ యాక్ట్ ప్రకారం కౌలుదారులకే ఇవ్వాలని పోరాటం చేసింది. ప్రభుత్వ భూములు, పడావు భూములు, భూస్వాముల స్వాధీనంలోనున్న భూముల్ని వెలికితీసే కార్యక్రమాన్ని ఉద్యమంలా చేపట్టింది. ప్రజలను సమీకరించి వందలాది ఎకరాలు పేదలకు దక్కించేందుకై ఉద్యమించింది. ఈ కార్యక్రమం 1968లో ప్రారంభమై 1972 వరకు కొనసాగింది.

నర్సంపేట, వరంగల్ రూరల్, మహబూబాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలో అతి తక్కువ జీతాలతో పనిచేస్తున్న పాలేర్లను సమీకరించి కనీస వేతనాలు పెంచాలని 1969 - 71 మధ్య ఉద్యమించింది. ఫలితంగా వేతనాలు పెరిగాయి.

1965కు ముందు 200 ఆకుల కట్టకు 2 పైసలు మాత్రమే ఇచ్చేవారు. ఏజెన్సీ ప్రాంత గిరిజనులు తునికాకు సేకరణలో శ్రమదోపిడీకి గురవుతున్నారని, సిపిఎం ఈ సమస్యపై ఆందోళన చేపట్టింది. ములుగు, నర్సంపేటలలో ఆనాటి కోయ ప్రజల సంఘం ఆధ్వర్యంలో గిరిజనులను సమీకరించింది. వారాల తరబడి సమ్మె చేయడం మూలంగా కాంట్రాక్టర్లచే ప్రతి సంవత్సరం ఈ పోరాటాల వల్ల తునికాకు కట్టకు 1983 వరకు 28 పైసలకు రేట్లు పెరిగాయి. 1983 నాటికే మరో చీలిక ఏర్పడింది. జనగామ మినహా పెద్ద భాగం విచ్ఛిన్నకుల వైపు మొగ్గాయి. కానీ జిల్లాలో సిపిఎం ఆధ్వర్యంలో సరైన రాజకీయ విధానంతో వున్న క్యాడర్‌ను సమీకరించుకొని ప్రజల సమస్యలపై పోరాడడం జరిగింది. 1983 తర్వాత ప్రభుత్వ సీలింగ్ భూముల సమస్యలను తీసుకున్న పార్టీ జిల్లాలో సిపిఎం మాత్రమే. ఫలితంగా సుమారు మూడున్నర వేల ఎకరాల భూమిని ప్రజలచే ఆక్రమింపజేసి ఫలసాయం పొందేలా పార్టీ ప్రత్యేక కృషి జరిపింది. ఈ సంవత్సరం జనవరి,

ఘనమైన సంపదలు తనువు ధన ధాన్యాలు కడవరకు ప్రాణాలే తృణముగా నెంచారు

వరంగల్ జిల్లా అమరవీరులు

మానుకోట తాలూకాలోనే 300 మందికిపైగా చంపివేయబడ్డారు. 1950 జనవరి నుండి జూన్ నెలాఖరు వరకు మానుకోట తాలూకాలో అసువులర్పించిన వీరులు.

వెంకరత్నం: గార్ల జాగీర్. కొరియర్. శత్రువర్గాలు పట్టుకొనగా పోలీసులు కాల్చి చంపారు.

గట్టయ్య: గార్ల జాగీర్, దళ సభ్యుడు. మాశూచివల్ల మృతి చెందారు.

ఛార్లెస్: గార్లజాగీర్. దళ సభ్యుడు, శత్రు ఏజంట్లు పట్టుకోగా పోలీసులు కాల్చి చంపారు.

పుల్లయ్య: వీరిని పై విధంగానే కాల్చి చంపారు.

కొండా వీరయ్య: గార్ల జాగీర్, కొరియర్. పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

వెంకటయ్య: నర్సంపేట తాలూకా పాకాల దళ సభ్యుడు. పోలీసులు కాల్చి చంపారు.

సోములు, దానయ్య: కాల్చి చంపపడ్డారు. వీరిద్దరిదీ పాకాల. పైవిధంగా

భీమయ్య: బీటి ముప్పారం. కొరియర్. విద్రోహానికై గురై పట్టుబడ్డారు. పోలీసులు కాల్చి చంపారు.

లక్ష్మణ్, వాసు: జనగామ తాలూకా కొరియర్లు, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

దాసు: కేంద్ర ఆర్గనైజరు. పోలీసులు చుట్టుముట్టి చంపారు.

రంగయ్య: దళ సభ్యుడు. పోలీసులు చుట్టుముట్టారు. ఘర్షణ పడుతుండగా పోలీసులు కాల్చి చంపారు.

మనోహర్: జోనల్ కమిటీ సభ్యుడు. పై విధంగానే కాల్చి చంపబడ్డారు.

వెంకటయ్య: కొరియర్ పై విధంగానే కాల్చి చంపబడ్డారు.

గుట్టయ్య: దళ సభ్యుడు

బాలయ్య: గుండాల దళ సభ్యుడు. మశూచివ్యాధిసోకి మృతి చెందారు.

ఫిబ్రవరి నెలల్లో ములుగు డివిజన్‌లోని మంగపేట మండలంలో సుమారు 4,500 ఎకరాలు ప్రభుత్వ భూమిని సాగు చేసుకుంటున్న పేద, మధ్య తరగతి రైతులను భూమి నుండి చీలికలకు జరిగిన ప్రయత్నాన్ని పార్టీ చొరవతో నిరోధించడం జరిగింది. గిరిజనులు ఏళ్ళ తరబడి సాగు చేసుకుంటున్న భూములను స్వాధీనపరుచుకోవడానికి పేదలకిచ్చిన పట్టాలను రద్దు చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నించింది. పేదలను సమీకరించి ఆ ప్రయత్నాన్ని తిప్పికొట్టి భూములను పేదలకు దక్కేలా సిపిఎం ఉద్యమించింది. జిల్లాలో ప్రభుత్వం ప్రకటించిన కనీస కూలిరేట్లు అమలు జరగడంలేదు. ఈ సమస్యపై వ్యవసాయ కార్మిక సంఘం తప్ప, మరే సంఘం ఉద్యమించలేదు. ప్రత్యేకంగా శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ లిఫ్ట్ ఇరిగేషన్‌పై సిపిఎం ప్రత్యేక కృషి చేస్తున్నది. సమాజంలో సగభాగంగా వున్న మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తూ సమాజంలో మహిళలకు సమున్నత స్థానం కొరకు నిరంతర పోరాటాలు నిర్వహిస్తున్నది. వ్యవసాయరంగంలో ముఖ్య భూమికను పోషిస్తున్న మహిళలకు తక్కువ కూలీ లభిస్తున్నది. వీరిని సమీకరించి కనీస వేతనాలు అమలు చేయాలని 1998లో హన్మకొండ ఆర్ట్స్ కళాశాల మైదానంలో బహిరంగ సభను నిర్వహించింది. 10 వేల మందిని సమీకరించగా వీరిలో 7 వేల మంది మహిళలు జిల్లా కేంద్రానికి తరలివచ్చారు. అప్పటి కలెక్టర్ శాలినీ మిశ్రా కూలీ రేట్ల పెంపుకు హామీనిచ్చారు. గత సంవత్సరం జరిగిన ఆర్టీసి సమ్మెలో 36 మంది నాయకులు, జిల్లా కార్యదర్శితో సహా 11 రోజులు వరంగల్ సెంట్రల్ జైలులో వుండి ఆర్టీసి కార్మికుల సమ్మెకు బాసటగా నిలిచారు. ఇందులో 18 మంది మహిళా సంఘం నాయకురాళ్లే. విద్యుత్ ఛార్జీలు పెంచినపుడు చేసిన ఆందోళనల్లో ఐదుగురు గాయపడ్డారు. పెట్టుబడిదారీ విష సంస్కృతి యువకులపై ప్రభావం చూపుతున్నది. ఈ రుగ్మతకు వ్యతిరేకంగా యువకులను చైతన్యపరిచి హక్కుల కోసం పోరాడే విధంగా పార్టీ అండగా నిలుస్తూ సరైన మార్గంలో పయనింపజేస్తూ మంచి భవిష్యత్‌ను కల్పించడానికి కృషి చేస్తున్నది.

వరంగల్ జిల్లా అమరవీరులు

నల్లెళ్ళరాములు: గుండాల దళ సభ్యుడు. క్షయ వ్యాధిసోకి మృతి చెందారు.

జోగయ్య: గుండాల జోనల్ కమాండర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

దళసభ్యుడు: గుండాల, శత్రు ఏజెంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.

బాలరాజు: వరంగల్ తాలూకా జోనల్ కమిటి సభ్యుడు. శత్రు ఏజంట్లు పట్టించారు.

ఒకకొరియర్:

ఒక కొరియర్:

నందయ్య: వరంగల్ తాలూకా-దళ కమాండర్, పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

శంకర్: వరంగల్ తాలూకా-దళ కమాండర్. పోలీసులు చుట్టుముట్టి కాల్చి చంపారు.

అమ్మయ్య: వరంగల్ తాలూకా-కొరియర్: పై విధంగా కాల్చి చంపారు.

మట్టయ్య: వరంగల్ తాలూకా. కొరియర్: శత్రు ఏజెంట్లు పట్టించారు. పోలీసులు కాల్చి చంపారు.

రాగయ్య: వరంగల్ తాలూకా. కొరియర్: సెంటర్ ఆర్గనైజర్

దళపతి: వరంగల్ తాలూకా కొరియర్. సెంటర్ ఆర్గనైజర్. శత్రు ఏజెంట్లు పట్టించారు. పోలీసులు కాల్చి చంపారు.

ఒక కొరియరు: శత్రు ఏజెంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.

రామనాథం: కొరియర్. పై విధంగా కాల్చి చంపబడ్డారు.

ధర్మయ్య:

కోటయ్య:

బుచ్చయ్య: ఇల్లెందు

సీతారామయ్య: శత్రు ఏజెంట్లు పట్టివ్వగా పోలీసులు కాల్చి చంపారు.

గడ్డిపాడు, గూండాల క్యాంపులలో సుమారు 300 మంది కామ్రేడ్స్‌ను కాల్చి చంపారు.

రోశయ్య: అల్లాపురం. పడుకోబెట్టి రాళ్ళతో తల పగలకొట్టి చంపారు.

దుర్గా లచ్చయ్య: పాకాల అడవులు: 1950 జూన్ 5న కాల్చి చంపారు.

అబ్దుల్ హుస్సేన్:

రామిరెడ్డి కొమరయ్య:

రామిరెడ్డి నర్సయ్య:

తాతా ముత్తయ్య: ములుగు తాలూకా. నార్లంపూర్-ఇస్లాంపూర్ మధ్య కాల్చి చంపారు.

మొగలి వెంకయ్య: చంద్రపాలెం, పాల్వంచ అడవులు. 1950 అక్టోబరు 24న కాల్చి చంపారు.

కందుల నందయ్య: తిమ్మాపురం అడవులు. దళ కమాండర్

పెంటి శంకరయ్య: తిమ్మాపురం అడవులు. డిప్యూటీ కమాండర్

గోళ్ళ అయిలయ్య: డిప్యూటీ కమాండర్

గోళ్ళ బొకయ్య: డిప్యూటీ కమాండర్

నరహరిరావు: డిప్యూటీ కమాండర్

అలుబోయిన నరసయ్య: పంచపాండవుల గట్టు. 1950 నవంబరు 26

బాసిబోయిన నర్సయ్య: 1950 నవంబరు 26

నరసింహులు: 1950, నవంబరు 26.

బుర్రా ఆగయ్య: 1950, నవంబరు 26.

ఆల్లోరు: పెనుకొండ అడవులు - రెడ్లవాడ దళం

ఉప్పల వెంకటయ్య: 1950, నవంబరు 26.

చాకలి యాకయ్య: 1950, నవంబరు 26.

మరో కామ్రేడ్: 1950, నవంబరు 26.

సీతారామయ్య: రాఘబోయినగూడెం. 1951 జనవరి 8.

మల్లెల లచ్చయ్య: పెగడపల్లి. కోయ కామ్రేడ్

పిచ్చయ్య: నాగారాం. కోయ కామ్రేడ్

బుగ్గా కమ్మయ్య: జంగాలపల్లి. కోయ కామ్రేడ్

పెద్దబోయిన పాపయ్య: గొలిమళ్ళ అడవులు

పుల్లయ్య: ఎల్లారుగూడెం కొండలు

కల్టి అచ్చయ్య: (రాములు) చీమలగూడెం, బస్తర్ ప్రాంతంలో ఉద్యమ విస్తరణావకాశాలను గూర్చి పరిశీలిస్తుండగా చంపివేశారు.

నరసయ్య: "

మోకాళ్ల సమ్మయ్య: పెనుగొండ

కుంజనరసయ్య: పెనుగొండ

పర్సు కన్నయ్య: పెనుగొండ

పెనక సమ్మయ్య: పెనుగొండ

పెండకట్ల నరసయ్య: పెనుగొండ

నలిపెడబుచ్చయ్య: పెనుగొండ

అజ్ఞాత వీరులు

వరంగల్ జిల్లా అమరవీరులు

మంకెడి అచ్చయ్య: పెనుగొండ

బండలపాటి నారాయణ: నీలాల నర్సాపురం

మల్లెల నందయ్య: తరగపల్లి

ఎం.శంకరయ్య: తరగపల్లి

సత్తెం: తరగపల్లి

ఊకా పెదకోటయ్య: లింగాల

ఊకా రాజయ్య: లింగాల

మిసి రామయ్య: యెల్లాపురం

భాషు ,రాములు: ములుగు తాలూకా : పదిమంది గల దళం గోదావరిని దాటిన సందర్భంగా జరిగిన పోరాటంలో మృతిచెందారు. వీరిద్దరితోబాటు మరొక కామ్రేడ్ ప్రాణత్యాగం వల్ల మిగతా ఏడుగురు కామ్రేడ్సు తప్పించుకోగలిగారు.

రాము, భల్లు: వీరిరువురు అన్నదమ్ములు, స్వగ్రామం మానుకోట తాలూకాలోని పూసలపల్లి. 1950లో దళాల్లో చేరారు. వారి సోదరి లచ్చక్కను కూడా దళాల్లోకి తీసుకొచ్చారు. రాము భార్య కూడా సభ్యురాలైంది. రాము దళనాయకుడు. భల్లు ఉప నాయకుడు. 1952 జనవరిలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సందర్భంలో మానుకోట తాలూకా కోమటిపల్లిలో మిలటరీ వీరిని కాల్చిచంపింది. అప్పటికి రాముకు 25, భల్లుకు 22ఏళ్లు.

ఒక అభిమాని: గంగారం-1950 ఏప్రిల్ 19న

ఒక అభిమాని: పాకాల అడవులు-1950 జూన్ 1న

ఏడుగురు మిలిటెంట్లు: ములుగు అడవులు-1950 అక్టోబరు 5న

ఒక కామ్రేడ్: పాకాల తాలూకా

ఒక కామ్రేడ్: పాతరపల్లి-1950 అక్టోబరు 13న

ఆరుగురు కామ్రేడ్స్: మారపు అడవులు

నలుగురు కామ్రేడ్స్: గంగారం-1950 అక్టోబరు 22న

ఒక కామ్రేడ్: తంటివారి పాలెం-1950 డిసెంబరు 6న

ఇద్దరు కామ్రేడ్స్: ములుగు తాలూకాలో రామానుజాపురానికి, బుద్ధవరానికి మధ్య కాల్చి చంపబడ్డారు.

తొమ్మిదిమంది దళసభ్యులు: పాకాల, ములుగు అడవులు

పదిహేనుమంది: నర్సంపేట క్యాంపుజైలు నుండి కొత్తగూడెం తీసుకెళ్లి కాల్చిచంపారు.

గబ్బెట : గంగసాని తిరుమలరెడ్డి:

రేకుల లక్ష్మారెడ్డి: ఖమ్మం జిల్లాకు చెందినవారు. వరంగల్‌లో విద్యార్థిగా ఉంటూనే దళంలో చేరారు.

బక్కయ్య: సీతరామపురం

జల్లి అయిలయ్య: చింతపల్లి-1949 ఆగస్టు 6న

చీమల బాలయ్య: చింతపల్లి-1949 ఆగస్టు 6న

వాసి రామిరెడ్డి: చింతపల్లి-1949 ఆగస్టు 6న

భీమారావు: విచారణలో ఖైదీగా ఉంటూ క్షయవ్యాధివల్ల మృతిచెందారు.

లూమాలంబాడి: ముంద్రాయి.1950 మార్చి 2న

వెంకయ్య: ముంద్రాయి.1950 మార్చి 2న

యెర్రా నర్సయ్య: బొంగరాలగుంట - 1950 అక్టోబరు 20న

అబ్బా సైగా: వారిజపేట

ముత్తయ్య: వినునూరు గడ్డివామిలో వడేసి సజీవదహనం చేశారు.

వెంకటనర్సింహారెడ్డి: చెన్నూరు.

భద్రయ్య: మాధవపురం-కొరియర్. పట్టుకొని చంపేశారు.

మరొకరు: మాధవపురం. కొరియర్. పట్టుకుని చంపేశారు.

బొక్కా సోమయ్య:

ధాను: జనగామ తాలూకా ధర్మాపురం. ఆ కుటుంబం తెలంగాణా పోరాట చరిత్రలోనే గర్వకారణమైన కుటుంబం. ధాను అత్యంత ధైర్యశాలి. ధృఢదీక్ష గలవాడు. అనతికాలంలోనే ప్రజా హృదయాలను చూరగొన్నారు. ఒక ద్రోహి అచూకివల్ల శత్రువులు పట్టుకోగలిగారు. పెట్టని హింసలేదు. ఎన్ని బాధలు పెట్టినా ఒక్క మాటైనా బైటపెట్టలేదు. అతని ధైర్యం, పట్టుదల సైన్యాధికారులకు సైతం అబ్బురపరచింది. ఆయన్ను చంపడానికి సైన్యం నిరాకరించింది. రామవరం దేశ్‌ముఖ్ ముంద్రాయి వద్ద అతన్ని బండికి కట్టించి శరీరం చిదురు చిదురైపోయే వరకు ఈడ్పించి చంపారు.

గానుగుపాటి నారాయణరెడ్డి: జోనల్ ఆర్గనైజర్, కమాండర్

దేవసాని వెంకయ్య: స్వగ్రామం జనగామ తాలూకా వడ్లకొండ. కేంద్ర ఆర్గనైజరు బాధ్యతలు నిర్వహించారు. భూస్వాములు ఆయన్ను మిలటరీకి పట్టిచ్చారు. మిలటరీ అతన్ని ఇనుపకమ్మీలతో చర్మం చిట్లి రక్తం కారేదాకా కొట్టింది. ఆ గాయాలపై కారం చల్లింది. ఎత్తుమీదనుంచి మూటకట్టి కిందికి దొర్లించింది. కిందపడవేసి బూటుకాళ్లతో తొక్కారు. మిలటరీ ఆయన్ను బచ్చన్నపేట క్యాంపుకు తీసుకెళ్తుండగా దారిలోనే ప్రాణాలు కోల్పోయారు.

శామ్యూల్:

అయిలయ్య:

చివురాల యాదగిరి: వడ్లకొండ-తుపాకి తూటా గాయం వల్ల

నల్లా నరసింహులు (జూనియర్): జన్మస్థలం ఔతాపురం. చేనేత కార్మిక కుటుంబంలో జన్మించారు. దమ్మన్నపేట దళానికి నాయకత్వం వహించారు. దళాన్ని మిలిటరీ చుట్టుముట్టిన సందర్భంగా జరిగిన కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారు. ఈ పోరాటంలో ఆరుగురు నిజాం సైనికులు చచ్చారు. ఈయన్ను బంధించి కాల్చారు. కుప్పలా కూలిపోయాడు. చనిపోయి వుంటాడని భావించి మిలటరీ ఆయన్ను వదిలేసి వెళ్లింది. కానీ ఆయన మరణించలేదు. తీవ్ర గాయాలనుండి కోలుకొని మళ్లీ పోరాటంలో పాల్గొన్నారు. 1952 ఎన్నికల ప్రచారంలో నిమగ్నులై ఉండగా మిలిటరీ ఆయన్ను కాల్చి చంపింది.

సయ్యద్ శామ్యూల్: వడ్లకొండ-కాల్చి చంపబడ్డారు

శివరాత్రి బాలయ్య: " "

దొండిగల బాలయ్య: " "

కుర్మి అయిలయ్య: " "

మరో మిలిటెంటు: " "

నలుగురు మిలిటెంట్లు: అడవి కేశ్వాపురం

బసవయ్య: గుంటూరుజిల్లానుండి నర్సాపురం తాలూకా సాయిరెడ్డిపల్లికి వలస వెళ్లిన కుటుంబానికి చెందినవారు. నెక్కొండ ప్రాంతంలో పార్టీ ఆర్గనైజరుగా పనిచేస్తూ దళాలను నిర్మించారు. జోనల్ ఆర్గనైజరు అయ్యారు. తిమ్మంపేట ద్రోహులు ఆయన్ను మిలటరీకి పట్టించారు. ఆయన్ను చిత్రహింసలు పెడ్తూ గ్రామాల వెంట తిప్పారు. అయినా ఒక్క రహస్యం కూడా బైటపెట్టలేదు. 15రోజులు నానా హింసలు పెట్టి చివరకు కాల్చి చంపారు.

కొండపల్లి నర్సయ్య:

మేకలపుల్లయ్య: వరంగల్ తాలూకా మద్దికుంట్ల

డోకల పాపయ్య: "

మేడా సోమయ్య: "

మీసం ముత్తయ్య: "

కోటం లోకయ్య "

వరంగల్ జిల్లా అమరవీరులు

కొమ్మా రాజయ్య: వరంగల్ తాలూకా రాజారం
ఎనిమిదిమంది: జనగాం తాలూకా ధర్మాపురం తండా
కొమరయ్య: జనగాం తాలూకా ధర్మాపురం తండా
దొడ్డి కొమరయ్య: జనగామ తాలూకా కడవెండి- 1946 జులై 4న.
మండాది సోమిరెడ్డి: జనగామ తాలూకా దేవరుప్పలపై నిజాం పోలీసు దాడిలో అసువులు బాశారు.
మరో కామ్రేడ్: సీతారామపురం-జనగాం తాలూకా దేవరుప్పలపై నిజాం పోలీసుల దాడిలో అసువులు బాశారు.
కొత్త వీరారెడ్డి: చటకోడూరు
కొత్త రాజిరెడ్డి: చటకోడూరు
కొండ హనుమయ్య: చటకోడూరు
ముగ్గురు లంబాడీలు: ఎర్రబల్లి- పగసాధింపు చర్యగా చంపబడ్డారు.
ఒక మిలిటెంటు: వరంగల్ తాలూకా కోయాడ - పగసాధింపు చర్యగా చంపబడ్డారు.
కుమ్మరి నరసింహులు: వరంగల్ తాలూకా - పగసాధింపు చర్యగా చంపబడ్డారు.
మరో కామ్రేడ్: వడ్లకొండ-తుపాకీ తూటా గాయం వల్ల
ఏడుగురు: వడ్ల కొండ రజాకార్, పోలీసుదాడి నుండి ఆకునూరు గ్రామాన్ని రక్షించుకుంటుండగా మృతిచెందారు.
మోటం పాశాలు: బైరాంపల్లి
మోటం రాములు: బైరాంపల్లి
బలిజునాగయ్య, మరో 85మంది: బైరాంపల్లి - బైరాంపల్లిలో కాల్చి చంపబడ్డారు.
యెంబయ్య: గంగాపురం
మరో 19మంది: కూటిగల్లు - కాల్చి చంపారు
ముగ్గురు: దేవరుప్పుల లంబాడీలు - సజీవదహనం చేయబడ్డారు.
ఇరవై ఇద్దరు: అక్కిరాజులపల్లి సజీవదహనం చేయబడ్డారు.
ముప్పయిమంది: కొడగండ్ల సజీవదహనం చేయబడ్డారు.
వడ్ల రాజయ్య:
కంపల అయిలయ్య: ఎర్రగొల్లపాడు - రజాకార్లకు, నైజాం పోలీసులకు వ్యతిరేకంగా పోరాడుతూ అసువులర్పించారు.
ముగ్గురు గెరిల్లాలు: తాటికొండ క్యాంపుపై దాడిలో మృతిచెందారు.
దొండేటి పుల్లయ్య: పిండిప్రోలు గ్రామం. 1948లో పార్టీలో చేరారు. జోనల్ ఆర్గనైజర్గా పనిచేశారు. సింగారం గ్రామంలో ఒక ప్రజాద్రోహి ఆచూకీ యిచ్చినందువల్ల పుల్లయ్య, అతని కొరియరు దొరికారు. వీళ్లిద్దర్నీ గోళ్లకింద, పురుషాంగంలోనూ, బీర్జాలలోనూ సూదులు గుచ్చి రహస్యాలు చెప్పమని చిత్రహింసలు పెట్టారు. చివరికి వాళ్లిద్దరినీ 1949 జులై 23న మిలటరీ కాల్చిచంపింది.
రాయల జగ్గయ్య: పిండిప్రోలు
ముగ్గురు: తొర్రూరు
బల్లి లక్ష్మినర్సు: బొజ్జన్న పేట, కేంద్ర ఆర్గనైజరు.
దాసరి నరసయ్య: బొజ్జన్న పేట కేంద్ర ఆర్గనైజర్
మూల వీరయ్య (వీరంకి): బొజ్జన్న పేట అడవుల్లో చంపేశారు.
గండ్ర లక్ష్మినర్సు: 1949 ఆగస్టు 20న
ఇద్దరు: గార్ల, 1949 సెప్టెంబర్ 9వ తేదీన ముళ్ల పొద, రాళ్ళల్లో పడవేసి మృతి చెందేవరకు ఎక్కి తొక్కారు.
ఎం. చంద్రయ్య: పెదముప్పారం- 1949 అక్టోబరు 18న దళ కమాండర్ చనిపోయేవరకు పోరాడి తన ఆయుధం శతృవులకు చిక్కకుండా పక్క దళ సభ్యునికి అందించారు.
అక్కులు: దళ సభ్యుడు. బొడ్లాడ కొండల్లో చంపేశారు.
ఒక రైతు: 1949 జనవరి 26న
ఇద్దరు అభిమానులు: బొడ్లాడ
పిట్టల గోపయ్య: చినముప్పారం - కాకరవాయి వద్ద 1949 నవంబర్ 18న కాల్చి చంపారు.
గుండాయెల్లయ్య: చిన్న ముప్పారం కాకరవాయి వద్ద 1949 నవంబర్ 18న కాల్చి చంపారు.
దొడ్డా సీతారాములు: పిండిప్రోలు
రాము: దళ సభ్యుడు. చింతపల్లి వద్ద కాల్చి చంపబడ్డారు.
మల్లయ్య: ఊవేపల్లి , ఆయన మెడను రెండు కర్రల మధ్య పెట్టి నొక్కారు, పురుషాంగంలో గుండుసూదులు గుచ్చారు. అయినా ఆయన నుండి ఒక్క రహస్యమైనా రాబట్టలేక చివరికి చంపేశారు.
చట్టా రాములు : ఇనుగుర్తి. ఆయన అల్లుడెక్కడున్నదీ చెప్పించడం కోసం సిగరెట్టు పీకలతో వొంటిమీద కాల్చారు.
సీతారాములు: ఇనుగుర్తి. 1951 అక్టోబర్25న
మాల సంగమయ్య: మంగలగూడెం - 1950 ఫిబ్రవరి 25
దుగ్గయ్య: బట్టాయిగూడెం- 1950 మార్చి 25న
పెద్దాల పడుగయ్య: బత్తులపల్లి - 1950 మార్చి 25న
కె. సీతారామయ్య: బయ్యారం. 1950 ఏప్రిల్ 8న
వీసం రాములు : మల్లిగుట్ట అడవులు 1950 మే 1
కాక రాములు: (దంజలాపురం) మల్లిగుట్ట అడవులు 1950 మే 1న
కేసరి అదెప్పు: మల్లిగుట్టఅడవులు-1950 మే1 న
కుంజా ముత్యాలు: మల్లిగుట్ట అడవులు - 1950 మే 1 న
రెడ్డిమల్లి ఐక్కయ్య: కుమ్మరికుంట్ల - కేంద్ర ఆర్గనైజరు. రాళ్ళతో తల పగులగొట్టి చంపారు.
బద్రి నారాయణ: సూదినేపల్లి - దళ కమాండరు. 1948 డిసెంబర్లో.
గువ్వ సత్యనారాయణ: కేసముద్రం, దళకమాండర్.
వెంకటయ్య: కె. సముద్రం 1951 అక్టోబర్ 25న
చాకలి నర్సయ్య: కె. సముద్రం. వ్యవసాయ కార్మిక దళ సభ్యుడు
పనికర లక్ష్మయ్య: కె సముద్రం - కొరియర్
ఎర్రబోయిన రాములు: కె. సముద్రం -కొరియర్
గోళ్ళ లక్ష్మినర్సు: బయ్యారం- 1947 నుంచి నైజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటాల్లో దళ సభ్యులుగా, కొరియరుగా పని చేశారు. 1949లో సూరినెపల్లిలో అరెస్టు చేసి హింసించి సెనిగాపురం అడవుల్లో పోలీసులు కాల్చి చంపారు.
భద్రనారాయణ: సూదన్పల్లి - పార్టీలో చేరి పోరాటకాలంలో దళ కమాండరుగా, ప్రాంతీయ ఆర్గనైజరుగా పని చేశారు. 1945 అక్టోబరు 21న నేరడ గ్రామం వద్ద నిద్రిస్తుండగా పోలీసులు దాడి చేసి కాల్చి చంపారు.
బుర్ర సత్యం: మోదుగుల గూడెం - గ్రామ దళ సభ్యుడు, కొరియర్, గుండ్రాతి మడుగు స్టేషన్ వద్ద కాల్చి చంపబడ్డారు.
బాణు, బల్లు, లాలు: ఈ ముగ్గురూ అన్న దమ్ములు, ఈదులపూసలపల్లి గ్రామంలో రేగడిగుంట తండాకు చెందినవారు. గెరిల్లా దళంలో ముగ్గురూ చేరారు. జమీందార్ల, పెత్తందార్ల ఆస్తుల్ని ప్రజలకు పంచారు. దళ నాయకులుగా పని చేశారు. బాణు, బల్లు ఒకనాడు అడవిలో విశ్రాంతి తీసుకొంటుండగా పోలీసులు దాడి చేశారు. మందుగుండు అయిపోయే వరకు పోరాడి అమరత్వం పొందారు. లాలు 1959లో ఆకస్మికంగా మరణించారు.
బద్దిపూడి వెంకయ్య: తట్టుపల్లి. హరిజనుడు దళ సభ్యుడుగా చేరాడు. రహస్య సమాచారం తీసుకొనిపోతూ పోలీసులకు పట్టుబడి చిత్రహింసలకు గురయ్యాడు. రహస్యాలు రాబట్టలేక గుండ్రాతిమడుగు వద్ద పరుగెత్తించి వెనుక నుంచి పోలీసులు కాల్చి చంపారు.
తోటకూరి బలరాములు: కమ్మపల్లి - 1980 డిసెంబర్ 1వ తేదీన కాంగ్రెస్ (ఐ) గుండాలు చంపేశారు.
పెరుమాళ్ళ జగన్నాథం: మానుకోట తాలూకా

గుర్తూరు- కాంగ్రెస్ (ఐ), నక్సలైట్ గుండాలచే 1981 జులై 17వ తేదీన హత్య చేయబడ్డారు.

<u>వేల్పుల సారయ్య:</u> ద్వారకపేట - 1980 ఆగస్టు 16న హత్య చేయబడ్డారు.



<u>గొడిశాల శాయిలు:</u> జనగామ తాలూకా పెదమడూరు - 1979 డిసెంబర్ 29న కాంగ్రెస్ భూస్వామ్య గుండాలచే చంపివేయబడ్డారు.

<u>ఊద్గుల సాంబయ్య:</u> ఉప్పరపల్లి గ్రామం - కాంగ్రెస్ (ఐ), నక్సలైట్ గుండాలచే 1980 ఆగస్టు 29న నర్సంపేటలో చంపివేయబడ్డారు.

<u>మోకాళ్ళ రాంనర్సయ్య:</u> వెలుబెల్లి - 1980 ఫిబ్రవరి 24న చంపివేయబడ్డారు.



<u>పోతరాజు కట్టయ్య :</u> ధర్మారపు పేట కాంగ్రెస్ (ఐ) గుండా లచే 1980 ఆగస్టు 18న చంపివేయబడ్డారు.



<u>పోలాటి వెంకటేశ్వరరావు:</u> యలకతుర్తి - 1979 నవంబర్ 21న చంపబడ్డారు.

<u>రాయరేకుల రామస్వామి:</u> యలకుర్తి - 1979 డిసెంబర్ 11న హత్య చేయబడ్డారు.

<u>చింతా కన్నయ్య:</u> గంగవరం 1979 డిసెంబర్ 26న హత్య చేయబడ్డారు.

<u>యేర్గు కన్నయ్య:</u> కోటినాగారం - 1979 డిసెంబర్ 29న గూండాలచే హత్య చేయబడ్డారు.

<u>బైరబోయిన నర్సయ్య:</u> ఒటాయి. 1979 జనవరి 1

<u>బోయిన సమ్మయ్య:</u> యలకుర్తి - 1980 జనవరి 15



<u>రాపోలు దుర్గయ్య:</u> నర్సంపేట. వడ్డెర కాలనీ. కాంగ్రెస్ (ఐ) నక్సలైట్ గూండాలు 1980 సెప్టెంబర్ 30న రుద్రగూడెం వద్ద చంపివేశారు.

<u>వేల్పుల కట్టయ్య:</u> అశోక్ నగర్. కాంగ్రెస్ (ఐ) గూండాలు 1981 జనవరి 25వ తేదీన చంపివేశారు.



<u>మన్నూరి చినస్వామి:</u> అశోక్‌నగర్, 1981 జనవరి 25న కాంగ్రెస్ (ఐ) గుండాలు హత్య చేశారు.

<u>వి. సాంబశివరావు:</u> మరిపెడ 1980 ఫిబ్రవరి 13

<u>చీకటి కట్టయ్య:</u> లింగగిరి- 1980 ఫిబ్రవరి 28

<u>బొల్లం అయిలయ్య:</u> వీరారం 1980 ఆగస్టు 13

<u>గంటా వెంకులు:</u> వీరారం: 1980 ఆగస్టు 13

<u>గాదె సాంబయ్య:</u> వీరారం - 1980 ఆగస్టు 13

<u>ఖూదియా అమర్‌సింగ్:</u> వీరారం ఆగస్టు 13

<u>సూర నర్సయ్య:</u> వీరారం - ఆగస్టు 13

<u>కొండపర్తి ఆనందం:</u> వీరారం - ఆగస్టు 13

<u>గోనె మల్లారెడ్డి:</u> వెంకటాపూర్ -1981 జనవరి 8వ తేదీన కాంగ్రెస్‌గూండాలు చంపేశారు.



<u>జి. లక్ష్మీనారాయణ:</u> విద్యార్థి నాయకుడు. 1979 ఏప్రిల్ 19న నక్సలైటు గుండాలు దారుణంగా హత్య చేశారు.



<u>గొర్రపాటి అనంతరెడ్డి:</u> బలిమెల

<u>కొండయ్య:</u> ధర్మారం

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు

నాటి జిల్లా కార్యదర్శి ఓంకార్ కాలంలో 1979 - 82 సంవత్సరాల మధ్య కాలంలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు అణిచివేయడానికి తీవ్రంగా కృషి చేశారు. ఇందులో భాగంగానే 25 మంది నాయకులు, కార్యకర్తలు అసువులు బాశారు. సిపిఎంను అణచడానికి కాంగ్రెస్, నక్సల్స్ కలిసికట్టుగా శతవిధాలా ప్రయత్నించాయి. ఓంకార్ పార్టీ నుండి విడిపోయాక నగరంలో ప్రభుత్వ భూముల్లో 10 వేల మంది పేదలు 18 సెంటర్లలో గుడిసెలు వేసుకున్నారు. ఇది గిట్టని భూ ఆక్రమణదారులు అప్పోజు సమ్మయ్యను 1987లో హత్య చేశారు.

1995లో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, జనగామ డివిజన్ నాయకుడైన మంతెన నారాయణరెడ్డిని నక్సల్స్ హత్య చేశారు.

నర్సంపేట డివిజన్ మహ్మదాపురం గ్రామ సర్పంచ్ గంటా ప్రతాప్‌రెడ్డిని నక్సల్స్ 1998లో హత్య చేశారు.

నగరంలో విస్తరిస్తున్న సిపిఎంను దుర్బుద్ధితో అణిచివేయాలని రాజకీయ నాయకుల అండదండలతో

కుసుమ రఘునాథ్ (1999లో)ను,

రామ సురేందర్ (2000లో), హత్య చేశారు.

అనేకమంది కార్యకర్తలపై నక్సల్స్ దాడులు, హత్యాయత్నం చేయడంతో పలువురు కాళ్లు, చేతులు పోగొట్టుకొని ఆస్పత్రులపాలయ్యారు. మరికొందరు అజ్ఞాతంలోకి పోయారు. ఈ నిర్బంధానికితోడు ప్రజా సమస్యలు తీసుకున్నప్పుడు భూస్వాముల ప్రోద్బలంతో ప్రభుత్వం తీవ్రంగా నిర్బంధం విధించింది. ఒక సందర్భంలో జిల్లాలో 650 నుండి 700 మంది కార్యకర్తలపై కేసులు పెట్టారు. నేటికీ విద్యుత్, ఆర్టీసి పోరాటాల్లో పాల్గొన్న 250 మంది పార్టీ నాయకులు, కార్యకర్తలు కేసులు ఎదుర్కొంటున్నారు.

"ఆకురాలినదని ఏడుస్తూ
కూర్చున్నవాడు
వసంతానికి స్వాగతం
పలకలేడు!
పుడమితల్లి కడుపు
కోతలుపడుతుందని
దిగులుచెందే రైతుకు
సేద్యం లేదు
నైవేద్యంలేదు"

కార్మిక సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు

టి.షడ్రక్
సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి

ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ కర్నూలు జిల్లాలో సిపిఎం ముందుకెళుతున్నది. 1976 ఎమర్జెన్సీలో సిపిఎం నాయకుడు గఫూర్ అరెస్టయ్యారు. 1979 నుంచి జిల్లాలోని కర్నూలు, ఆదోని, నంద్యాల, ఆత్మకూరులను కేంద్రాలుగా చేసుకొని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం, విద్యార్థి యువజన సంఘాలపై కేంద్రీకరించింది. ప్రధానంగా కార్మికరంగ ఉద్యమాన్ని ఆధారం చేసుకొని పార్టీని విస్తరింపచేయడానికి ప్రయత్నం జరిగింది. పాణ్యం సిమెంట్స్ (సిమెంట్‌నగర్), ఆదోని టెక్స్‌టైల్స్, శ్రీరాయలసీమ పేపర్‌మిల్లు (ఎస్‌ఆర్‌పిఎం), కర్నూలు మోటార్ ట్రాన్స్‌పోర్టు రంగం, అసంఘటిత రంగ కార్మికుల్లో సమరశీల పోరాటాలు నిర్వహణకు సిపిఎం పూనుకుంది. 1981-82 ప్రాంతంలో శ్రీ రాయలసీమ పేపర్‌మిల్లులో అనేక సమ్మెలు జరిగాయి. ఈ సందర్భంగా సిపిఎం నాయకత్వంపై నిర్బంధం పెరిగింది. బేతంచెర్ల ట్రాన్స్‌పోర్టు కార్మికులపై నిర్బంధ స్థానిక భూస్వాముల పెత్తనం పెరగడంతోపాటు బేతంచెర్ల సిఐటియు కార్యాలయంపై పాశవికదాడి జరిగింది. పోలీసు కాల్పులు కూడా జరిగాయి. ఆ సందర్భంగా లారీ కార్మికులు భయాందోళనలు చెంది కర్నూలులో నాలుగు రోజులపాటు తల దాచుకున్నారు. 1989-90లో మూతపడిన ఎపి కార్బైడ్స్, శ్రీరాయలసీమ పేపర్‌మిల్లు తెరవాలని కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహించారు. కర్నూలునుండి హైదరాబాదుకు సైకిల్, పాదయాత్రలు నిర్వహించారు. రాయలసీమ ప్రాజెక్టులపై సిపిఎం ఐక్యకార్యాచరణ ద్వారా ఆందోళన చేసింది. జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి పాదయాత్రలు, ప్రదర్శనలు నిర్వహించింది. కొత్తగా పరిశ్రమలు నిర్వహించాలని జిల్లావ్యాప్తంగా ప్రణాళికా బద్ధమైన ఆందోళనా కార్యక్రమం చేసింది. 1994లో మూతపడిన శ్రీరాయలసీమ పేపర్‌మిల్లును తెరవాలని పార్టీ నాయకుడు ఎం.ఎ.గఫూర్, పేపర్‌మిల్లు యూనియన్ నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, విజయమోహన్‌రెడ్డి కర్నూలులో 14 రోజులపాటు ఆమరణ నిరాహారదీక్షలు చేశారు. ఈ సందర్భంగా పార్టీకి కార్మికుల్లోనూ, ప్రజల్లోనూ ప్రతిష్ట పెరిగింది. ఈ సందర్భంగానే నంద్యాలకు అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు, ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్‌రెడ్డి రాక సందర్భంగా మూతపడిన పేపర్‌మిల్లు తెరవాలని ప్రధాని కాన్వాయ్‌ను అడ్డుకున్నారు. దాంతో 307 సెక్షన్ కింద కేసు బనాయించారు. ఈ సందర్భంగా వందలాది మంది కార్యకర్తలపై కేసులు పెట్టారు. జిల్లాలో వ్యవసాయ ప్రాజెక్టులపై, రైతాంగం ఎదుర్కొంటున్న అనావృష్టి, కరువు కాటకాలపై ఇతర వామపక్ష పార్టీలను కలుపుకొని ఆందోళన కొనసాగించింది. 1998లో జిల్లాలో దాదాపు 42 మండలాల్లో కులవివక్ష పోరాట కమిటి ఆధ్వర్యంలో అంటరానితనం, అస్పృశ్యతపై వివిధ రూపాలలో ఆందోళన కొనసాగింది. 2000 సంవత్సరంలో పెంచిన విద్యుత్‌ఛార్జీలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఆందోళన సాగించింది. ఇదే ఏడాదిలో కర్నూలుకు ముఖ్యమంత్రి వచ్చిన సందర్భంగా మహిళలు ముఖ్యమంత్రిని విద్యుత్‌ఛార్జీల పెంపుదలపై నిలదీయడంతో మగ పోలీసులు ఐద్వా నాయకురాంద్రను చితకబాది సెంట్రల్ జైలుకు పంపించారు. అదేవిధంగా ఇటీవల జరిగిన ఆర్టీసి సమ్మెకు మద్దతుగా ఆందోళన చేపట్టిన పార్టీ కార్యకర్తలను సెంట్రల్ జైలుకు పంపించారు. ఈ విధంగా జిల్లాలో సిపిఎం అడుగడుగునా పోలీసు నిర్బంధాన్ని ఎదుర్కొంటూ ఉద్యమిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అడుగడుగునా సిపిఎం నాయకులు, కార్యకర్తలు అడ్డగిస్తున్నారన్న కోపంతోనే జిల్లా పోలీసులు కక్షగట్టి ఎలాంటి కారణం లేకుండా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎంఎ గఫూర్‌ను అరెస్టుచేశారు.

లాఠీలనదిలించి తూటాలనెదిరించి ఉరికంబములపైన ఉయ్యాలలూగారు

కర్నూలు జిల్లా అమరవీరులు

కె. ఈశ్వరరెడ్డి: ఎర్రగుడి వాస్తవ్యులు. వీరు జిల్లా పార్టీ నాయకులు. 1979 ఆగస్టు 4వ తేదీన గూండాలచే హత్య చేయబడ్డారు.

కార్మికుల కోసం సూర్యనారాయణ బలిదానం

ఫ్యాక్షన్ ప్రాబల్యం గల కర్నూలు జిల్లా బేతంచర్ల మండల కేంద్రంలో బలమైన కార్మిక వర్గాన్ని నిర్మించి పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో కార్మిక హక్కులను సాధించడంలో కీలక పాత్రను పోషించాడు కామ్రేడ్ సూర్యనారాయణ. ఆ ప్రాంతంలో రోజురోజుకూ కార్మికసంఘం విస్తరించడాన్ని చూసి కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు సూర్యనారాయణను హత్య చేశారు. సూర్య నారాయణ తండ్రి మాజీ సైనికోద్యోగి. సూర్యనారాయణ 1953 డిశంబర్ ఒకటిన జన్మించారు. బేతంచర్లలో డివైఎఫ్ఐ నిర్మాణానికి విశేష కృషి జరుపుతూనే మండల కేంద్రంలో మోటారు వర్కర్స్ యూనియన్‌ను స్థాపించారు. పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో టర్నర్‌గా చేరిన ఆయన ఫ్యాక్టరీలో యాజమాన్యం అవలంభిస్తున్న కార్మికవర్గ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సిఐటియు స్ఫూర్తితో ఫ్యాక్టరీలోని కార్మికులను కూడగట్టి మూడు నెలల పాటు సమ్మెను కొనసాగించారు. కార్మికులకు వేజ్‌బోర్డు, నామిన్ క్లేచర్, ఇంటి వసతి, బోనస్, దుస్తులను ఇప్పించేందుకు యాజమాన్యంతో అగ్రిమెంటు చేయించారు. కామ్రేడ్ సూర్యనారాయణ సిఐటియు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా, ఆలిండియా సిమెంటు ఇండస్ట్రీస్ వేజ్‌బోర్డు సభ్యుడుగా కార్మికుల ప్రయోజనాల కోసం పని చేశారు. సిఐటియు అయిదవ, ఆరవ జాతీయ మహాసభలకు ఆయన ప్రతినిధిగా హాజరయ్యారు. బేతంచర్లలో కార్మికవర్గాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నించిన పెత్తందారులను మండలంలోని సంఘటిత, అసంఘటిత రంగాల్లోని కార్మికులను కలుపుకొని ప్రతిఘటించారు. 1988 జనవరి అయిదున పాణ్యం సిమెంటు ఫ్యాక్టరీలో యాజమాన్యంతో చర్చలు జరిపి వస్తుండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దారికాచి బాంబులతో దాడి జరిపి దారుణంగా హత్య చేశారు.

ప్రజా ఉద్యమాలే అలంబనగా పురోగమిస్తున్న పార్టీ

ఎంవిఎస్ శర్మ
సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి

అది కార్మికరంగమైనా, వ్యవసాయ కార్మిక రంగమైనా, నిరుపేద దళితులైనా, అడవితల్లి బిడ్డలైనా... మొత్తం శ్రామిక జనావళి ఏ సమస్యతో సతమతమవుతున్నా శక్తివంచన లేకుండా ఆ సమస్యల పరిష్కారం కోసం పోరాడటంలో సిపిఎం అగ్రభాగాన నిలుస్తోంది. ఆవిర్భవించినది మొదలు ప్రజల పక్షాన నిలిచి పోరాడటంలో సిపిఎం ముందుంది. 1968-72 కాలంలో పార్టీ జిల్లా కమిటీ నక్సలైట్ ఉద్యమంవైపు వెళ్ళిపోయిన తరువాత దొడ్డి రామునాయుడు, సత్తిరాజు, వైదాడ లచ్చన్నవంటి మహనీయులు పార్టీకి ఊపిరి పోశారు. 1970 తరువాత పార్టీ ఒకరకంగా పునరుజ్జీవం పొందిందనే చెప్పాలి. సిపిఎం సీనియర్ నాయకులు నండూరి ప్రసాదరావు రాకతో పార్టీ క్రమక్రమంగా బలపడింది. ఈ దశలో పార్టీ కార్మికరంగంలో మంచి కృషి చేసింది.

షిప్‌యార్డ్‌లో...

అది 1976వ సంవత్సరం. ప్రజాస్వామ్య హక్కులన్నిటినీ కాలరాసి దేశమంతటా ఇందిరాగాంధీ ప్రభుత్వం ఎమర్జెన్సీ విధించింది. షిప్‌యార్డులో ఐఎన్‌టియుసి ఆధ్వర్యాన కార్మికులకు నష్టం కలిగించే వేతన ఒప్పందం జరిగింది. చాలామంది కార్మికులకు ఎరియర్స్ కింద మూడు సున్నాలు మాత్రమే వచ్చాయి. దీనికి 'మూడు సున్నాల ఒప్పందం' అని కార్మికులు పేరు పెట్టారు. దీనిపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి పెల్లుబికింది. సిపిఎం సీనియర్ నాయకులు, సిఐటియు నేత నండూరి ప్రసాదరావు ఇతర కార్మిక సంఘాలను కూడగట్టి మూడు సున్నాల ఒప్పందాన్ని తిరగదోడారు. మెరుగైన వేతన ఒప్పందం చేసుకున్నారు. ఎమర్జెన్సీ అమలులో ఉన్నప్పటికీ కార్మికులు ఈ విజయం సాధించడం గమనించదగ్గ విషయం.

జూట్‌లో...

చిట్టివలస జూట్‌మిల్లులో వేతన ఒప్పందం చేయడానికి యాజమాన్యం ముందుకు రాకపోవడంతో కార్మికులు 1979లో సిపిఎం నాయకుల సారథ్యాన పోరాడారు. ఒప్పందం చేయాల్సిన యాజమాన్యం పరిశ్రమకు లాకౌట్ ప్రకటించింది. అనేక కుట్రలు పన్ని కార్మికుల్లో చీలికలు తెచ్చేందుకు ప్రయత్నించింది. కార్మికులపైన, వారి నాయకులపైన పోలీసులు తీవ్ర నిర్బంధం ప్రయోగించారు. వీటన్నిటినీ తట్టుకుని కార్మికులు పట్టుదలతో పోరాడారు. చివరకు మంచి వేతన ఒప్పందం సాధించారు.

'ఉక్కు' నిర్మాణం సందర్భంగా...

1981-82 స్టీలుప్లాంట్ నిర్మాణం జరుగుతున్న కాలం. నిర్మాణంలో ప్రధాన కాంట్రాక్టరు విశాఖ మాజీ ఎంపీ టి.సుబ్బరామిరెడ్డికి చెందిన గాయత్రి ఇంజనీరింగ్ కంపెనీ. ఆ కాలంలో కనీస వేతనం సుమారు రూ.13ల వరకూ ఉండేది. కానీ, అక్కడ పని చేసే కార్మికులకు కేవలం రూ.8లు మాత్రమే వేతనం ఇచ్చేవారు. దీనిపై కాంట్రాక్టు కార్మికులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఆనాడు ఈ సమస్యపై కార్మికరంగంలో సిపిఎం ఎనలేని కృషి చేసింది. సిఐటియు సారథ్యాన కార్మికులు కనీస వేతనం కోసం పెద్దఎత్తున పోరాడారు. పోలీసులను ఉపయోగించి యాజమాన్యం తీవ్ర నిర్బంధానికి పూనుకుంది. చివరకు పోరాడుతున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరిపారు. అనేకమంది కార్మికులు గాయపడ్డారు. ఈ పోరాటానికి సారథ్యం వహించిన సిపిఎం నాయకులు సిహెచ్.నర్సింగరావును నెలరోజులపాటు జైలులో నిర్బంధించారు. చివరకు ఈ పోరాటంలో కార్మికులు విజయం సాధించారు.

భూపోరాటం

ఆనందపురం మండలంలో 1982-83 ప్రాంతంలో సిపిఎం ఆధ్వర్యాన జరిగిన భూ పోరాటం పేరెన్నికగన్న ప్రజా పోరాటం. ప్రభుత్వ బంజరు

త్యాగాలే మనపాలిటి గోపురాలురా! జరగనున్న ప్రతిమార్పుకు దీపాలురా!!

విశాఖ జిల్లా అమరవీరులు

దొడ్డి రామునాయుడు

దుర్భర దారిద్ర్యాన్ని అధిగమించి మార్క్సిస్టు పార్టీ నిర్మాణం కోసం శ్రమించిన వ్యక్తి దొడ్డి రామునాయుడు. రాము నాయుడు 1931లో విశాఖ జిల్లా అనకాపల్లిలో పేద రైతు కుటుంబంలో జన్మించారు. 1952వ సంవత్సరంలో పార్టీ జీవితం ప్రారంభించారు. 1956 నుండి పార్టీ పూర్తి కాల కార్యకర్తగా పని చేశారు. విశాఖ జిల్లాలో యువజనోద్యమాన్ని నిర్మించి అనేకమంది కార్యకర్తలను తయారు చేశారు. 1964 నుండి 1980 వరకు విశాఖ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. 1978లో పార్టీ రాష్ట్ర కమిటికి ఎన్నికయ్యారు. 1967లో నక్సలైట్ ఉద్యమం తలెత్తి ఛిన్నాభిన్నమైన దశలో పార్టీ పిలుపుపై హోల్‌టైమర్‌గా పార్టీ బాధ్యతలు స్వీకరించారు. తల్లిదండ్రులు ఇచ్చిన 30 వేల రూపాయల ఆస్తిని పార్టీ కోసం వినియోగించారు. ప్రధానంగా రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలను నిర్మించారు. 1962లో వ్యవసాయ కార్మికుల సమస్యల పోరాటంలో అరెస్టు అయ్యారు. 1972లో రైతులకు ఎరువులు ఇచ్చే సమస్యపై పోరాటాన్ని నిర్వహించారు. కమ్యూనిస్టు ఉద్యమంలోని పెడ ధోరణులకు వ్యతిరేకంగా పోరాడారు. 1983లో క్యాన్సర్‌కు గురై మృతి చెందారు.

వైదాడ ధర్మారం

వైదాడ ధర్మారంగారు 1922లో సామాన్య కుటుంబంలో జన్మించారు. తన దగ్గర బంధువైన వైదాడ లచ్చన్నతో పిన్నవయసులోనే వివాహం జరిగింది. ఆనాటికే కార్మికునిగా పనిచేస్తూ, స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొంటున్న లచ్చన్న ప్రోత్సాహంతో ఆమెకూడా ఉద్యమంలోకి దూకారు. ఆనాటి మహిళా నాయకుల స్ఫూర్తితో మహిళా విజ్ఞాన మండలి స్థాపించి మహిళా ఉద్యమానికి నాంది పలికారు. లచ్చన్న ప్రోత్సాహంతో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఆనాటికి పెద్దగా చదువుకోని ధర్మారంకు లచ్చన్న, "అమ్మ" వంటి పుస్తకాలను చదివి వినిపించి వివరించారు. తద్వారా తమ అవగాహనను పెంచుకున్న ధర్మారం మహిళా ఉద్యమం, పార్టీ అభివృద్ధికై కృషి చేశారు. భర్తకు ఉపాధి లేక, ఉన్నా పూటగడవని రోజుల్లో కూడా భర్తకు తోడుగా కమ్యూనిస్టుపార్టీ, మహిళా సంఘం అభివృద్ధికి పనిచేశారు. 1952లో భర్త లచ్చన్నను కడలూర్ జైలులో 4 నెలలు డిటెన్యూగా ఉంచిన కాలంలో కుటుంబ భారాన్ని మోస్తూ, నిర్బంధాలకు వెరవక చురుగ్గా పనిచేశారు. వీరతెలంగాణా పోరాట కాలంలో, అనేకమంది పార్టీ కార్యకర్తలకు తన చిన్న ఇల్లే ఆఫీసుగా మార్చారు. 1962లో జరిగిన పంచాయతీ

భూమిని ఒక ధనిక వ్యక్తి ఆక్రమించాడు. ఆ భూమిని తమకు పంచివ్వాలంటూ ఆ ప్రాంతంలోని దుక్కవానిపాలెం, కల్లివానిపాలెం గ్రామాల పేదలు సిపిఎం నాయకత్వంలో ఉద్యమించారు. సుమారు 250 ఎకరాల బంజరును ఆక్రమించారు. ఈ సందర్భంగా 120మందిని అరెస్ట్ చేశారు. వీరికి బెయిలిప్పించేందుకు విశాఖ నగరం నుంచి 250మంది కార్మికులు భీమిలి కోర్టుకు వెళ్ళారు. రెండేళ్ళపాటు జరిగిన ఈ పోరాటంలో చివరకు పేదలకు భూమి లభించింది. 40 కుటుంబాలకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. ఎంతో స్ఫూర్తిదాయకంగా జరిగిన ఈ పోరాటం కలిగించిన ప్రేరణతో పేదలు భీమిలి, ఆనందపురం మండలాల్లోని ఇతర గ్రామాల్లో కూడా భూపోరాటాలు నిర్వహించారు. విజయం సాధించారు.

1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా...

గిరిజన భూముల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన 1/70 చట్టాన్ని బాక్సైట్ మైనింగ్ పేరుతో పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్పులు చేసేందుకు ప్రభుత్వమే స్వయంగా పూనుకున్నపుడు, సిపిఎం గిరిజనులను మేల్కొల్పింది. ఉద్యమపథంలో వారిని ముందుండి నడిపించింది. తమకు జరుగుతున్న ప్రమాదాన్ని గిరిజనులు గుర్తించేలా చేసింది. ఫలితంగా జిల్లాలోని గిరిజన ప్రాంతమంతా తీవ్ర స్థాయిలో పోరాటాలు నడిచాయి. వారికి మద్దతుగా జిల్లా కేంద్రమైన విశాఖపట్నంలో కూడా సిపిఎం ధర్నాలు జరిపింది. గిరిజన ప్రాంతంలో అనేక చోట్ల రాస్తారోకోలు, ధర్నాలు జరిగాయి. చట్ట సవరణకు జరుగుతున్న ప్రయత్నాలను వ్యతిరేకించాల్సిందిగా సిపిఎం స్వయంగా గిరిజన ప్రాంత ఎమ్మెల్యేలకు లేఖలు రాసింది. గవర్నర్‌కు మెమోరాండం ఇచ్చింది. సిపిఎం ఎంపీ వై.రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యాన రాష్ట్రపతికి వినతిపత్రం సమర్పించింది. అదే సమయంలో ఎక్కడికక్కడ గిరిజనులు గిరిజన మంత్రిని, గిరిజన ఎమ్మెల్యేలను, అధికారులను నిలదీశారు. తమకు జరుగుతున్న అన్యాయాన్ని నిగ్గదీశారు. తీవ్ర స్థాయిలో జరిగిన ప్రజా ప్రతిఘటన ముందు ప్రభుత్వం తలొంచక తప్పలేదు. చివరకు ప్రభుత్వం చట్ట సవరణ చేయటంలేదని స్వయంగా ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడింది. సిపిఎం సారథ్యాన జరిగిన ఈ పోరాటంలో చివరకు గిరిజనులు విజయం సాధించారు.

'ఉక్కు' పరిరక్షణ కోసం...

ఎన్నో త్యాగాలతో సాధించుకున్న స్టీలుప్లాంటును ప్రైవేటీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నించినపుడు దానిపై సిపిఎం, సిఐటియు ఐక్య ఉద్యమం నిర్వహించాయి. 1994 నుంచి జరిగిన ఈ పోరాటం 1998-99 నాటికి తీవ్రస్థాయికి చేరుకుంది. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 1999 మార్చిలో గాజువాకలో టిడిపి-బిజెపి ఆధ్వర్యాన జరిగిన బహిరంగ సభకు ముఖ్యమంత్రి వచ్చారు. ఈ సభలో స్టీలుప్లాంటు పరిరక్షణ కోసం కార్మికులు శాంతియుతంగా ప్లే కార్డులు ప్రదర్శించగా, ముఖ్యమంత్రి స్వయంగా వారిపై పాశవికంగా లాఠీఛార్జి చేయించారు. అనేకమందిపై కేసులు పెట్టారు. ఈ నిరంకుశ వైఖరికి జిల్లాలోని ప్రజలు టిడిపి-బిజెపి కూటమికి మంచి గుణపాఠం నేర్పారు. ఒక్క భీమిలి మినహా, మిగతా అన్నిచోట్లా టిడిపి-బిజెపి కూటమి మున్సిపల్ ఎన్నికల్లో మట్టికరిచింది. అనంతరం కూడా ఉక్కు పరిరక్షణా ఉద్యమం ఉధృతంగా జరిగింది. సర్వోదయ నాయకులు ప్రత్తి శేషయ్య, రొంగలి బైరాగి స్టీలుప్లాంటును పరిరక్షించాలని కోరుతూ ఆమరణ నిరాహార దీక్ష చేశారు. దీనిని పోలీసులు భగ్నం చేశారు. ప్లాంట్ పరిరక్షణ కోసం తాము జలసమాధి అవుతామంటూ ఆ నాయకులు ప్రకటించి, అందుకు ప్రయత్నించగా, వారిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఆ నాయకులకు మద్దతుగా సిఐటియు, ఇతర స్టీలు కార్మిక సంఘాల ఆధ్వర్యాన కార్మికులు పెద్ద ఎత్తున నగరంలో ప్రదర్శన జరిపారు. వారిపై పోలీసులు పాశవికంగా మరోసారి లాఠీఛార్జి జరిపారు. అరెస్టయి, జైలు శిక్ష అనుభవిస్తున్న శేషయ్య, బైరాగిలను బయటకు తీసుకువచ్చేందుకు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.వి.ఎస్.శర్మ, సిఐటియుకు అప్పటి జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావులు మంచి కృషి చేశారు. చివరకు వారిని విడుదల చేశారు. ఈ సుదీర్ఘ పోరాటం అనంతరం కార్మికులు ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేశారు. అది 'స్టీలుప్లాంటు ఊసు తెస్తే తాము సహించబోమనేది'.

కులవివక్షపై...

కె.కోటపాడు మండలం వారాడలో బావిలో నీరు స్వయంగా తోడుకున్నందుకు గానూ గ్రామ పెద్దలు దళితులను గ్రామ బహిష్కరణ చేశారు. దీనిపై సిపిఎం ఆధ్వర్యాన దళితులు పెద్దఎత్తున ఉద్యమించారు. దళితులపై గ్రామ బహిష్కరణకు పూనుకున్నవారిని కఠినంగా శిక్షించాలని, గ్రామంలో దళితులు మనుషుల్లా బతికే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఉద్యమించింది. కలెక్టరేట్‌వద్ద ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేసింది. మండల కార్యాలయాన్ని ముట్టడించింది. కలెక్టరుకు వినతిపత్రం సమర్పించింది. చివరకు జిల్లా అధికార యంత్రాంగం దిగివచ్చింది. ఈ పోరాటం అనంతరం ఆ గ్రామంలో దళితులకు బావిలో నీరు తోడుకునే హక్కు వచ్చింది. వారు నివసిస్తున్న ప్రాంతానికి రోడ్డు నిర్మించారు. కమ్యూనిటీ హాలు నిర్మించారు. లోకాస్ట్ శానిటేషన్ కింద వ్యక్తిగత మరుగుదొడ్లు మంజూరు చేశారు. ఇద్దరు దళితులకు పిఎంఆర్‌వై రుణాలు ఇప్పించారు. అలాగే 18 మంది గేదెల కొనుగోలుకు రుణాలు పొందారు. ఈ పోరాటం తరువాత ఆ గ్రామ దళితుల సమస్యలను పట్టించుకుని పరిష్కరించాల్సిన పరిస్థితి అధికారులకు ఏర్పడింది.

విశాఖ జిల్లా అమరవీరులు

ఎన్నికల్లో పార్టీ తరపున శ్రీహరిపురం నుంచి సమితి ప్రతినిధిగా అత్యధిక మెజార్టీతో ఎన్నికయ్యారు. ఎమర్జన్సీ (1975)లో విశాఖజిల్లా ఎస్ఎఫ్ఐ మహాసభను తన గృహంలో నిర్వహించేందుకు లచ్చన్నకు తోడ్పడ్డారు. తనకు భర్త వియోగం, వృద్ధాప్యం మీదపడ్డా పార్టీ పని చేయాలనే తపన ఆమెలో రెట్టింపయిందే తప్ప కొంచెం కూడా తగ్గలేదు. విశాఖపట్నంలో ఎప్పటికైనా ఐద్వా ఆలిండియా మహాసభ జరపాలని పలుమార్లు తన ఆకాంక్షను వెలిబుచ్చారు. చివరికి ఆమె కల నెరవేరింది. ఐద్వా 6వ జాతీయ మహాసభ నిర్వహణలో చురుకైన పాత్ర నిర్వహించిన వైదాడ ధర్మారం 6-12-2001న కన్నుమూశారు.

ఈటి మహాలక్ష్మి

ఈటి మహాలక్ష్మి 1923లో జన్మించారు. యువకునిగా స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న మహాలక్ష్మి 1945లో కమ్యూనిస్టు పార్టీలో చేరారు. ఈనాటి స్టీలుప్లాంట్ ప్రాంతంలో ఉండే గ్రామాల్లో నాడు పార్టీ ఉద్యమం అభివృద్ధికై తోడ్పడ్డారు. 1956లో మింది గ్రామ సర్పంచ్, కణితి సమితి ఉపాధ్యక్షులుగా, ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ తరపున ఎన్నికయి 11 ఏళ్లు పనిచేశారు. హిందూస్తాన్ షిప్‌యార్డులో కార్మికునిగా చేరిన మహాలక్ష్మి పార్టీకి పునాదిగా నిలబడిన షిప్‌యార్డులో పార్టీ యూనియన్ అభివృద్ధికై పని చేసారు. వైదాడ లచ్చన్న ఆధ్వర్యంలో ఉప్పుగల్లీల కార్మికసంఘాన్ని ఏర్పాటు చేశారు. బిహెచ్‌పివి, షిప్‌యార్డుల్లో సిఐటియు సంఘటితపడి అభివృద్ధి కావడానికి ఎంతగానో కృషి చేశారు. 1980 నుంచి 1985 వరకూ పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా పని చేశారు. ఉద్యోగ విరమణ చేసిన తరువాత కూడా మింది గ్రామశాఖ కార్యదర్శిగా 1991-99 వరకు పని చేశారు. పార్టీ అభివృద్ధికై తుది శ్వాస విడిచేవరకూ కృషి చేసిన మహాలక్ష్మి 23-11-2000న మరణించారు.

ఆళ్ల శ్రీరాములు

కామ్రేడ్ ఆళ్ల శ్రీరాములు అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో పేద రైతు కుటుంబంలో జన్మించారు. సైకిల్ రిపేర్లు చేస్తూ గడిపే ఆయన ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ 1964లో సిపిఎం నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. అచ్యుతాపురం



మండలం తిమ్మరాజుపేట, హరిపాలెం, పెదపాడు తదితర అనేక గ్రామాల్లో వ్యవసాయ కార్మిక, రైతు సంఘాలను నిర్మించారు. అక్రమ భూమి శిస్తు వసూళ్లను ప్రతిఘటించి పోలీసు వేధింపులకు గురయ్యారు. 'కూలి రేట్ల పెంపు-కౌలు రేట్ల తగ్గింపు' ఉద్యమంలోను, ఎరువులు బ్లాక్ మార్కెట్‌ను నిరోధించడంలోను రైతాంగ పోరాటం నడిపారు. ఈయన దొడ్డి రామునాయుడు సహచరులు. మితవాద, అతివాద పోకడలకు వ్యతిరేకంగా పోరాడారు. మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతానికి కట్టుబడి, పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారు.

కొత్తరక్తంతో ఉరకలేస్తున్న ఉద్యమం

జి.ఓబుల కొండారెడ్డి
సిపిఎం అనంతపురం జిల్లా కార్యదర్శి

1969 సంవత్సరంలో తరిమెల నాగిరెడ్డి నాయకత్వంలో సిపిఎం నుంచి పెద్దఎత్తున చీలిపోవడంతో జిల్లా పార్టీలో కేవలం వ్యక్తులుగా గణేనాయక్, హంపిరెడ్డి మిగిలారు. 1981లో సిపిఐ నుంచి పెద్ద గ్రూపు పార్టీలోకి వచ్చినప్పటికీ నిర్మాణపరంగా ఒడిదుడుకులు పార్టీ ఎదుర్కోవడంతో 1982లో జిల్లా కమిటీని రాష్ట్ర పార్టీ రద్దుచేసింది. ఆనాటి పార్టీ కార్యదర్శిగా బుక్కపట్నం ప్రాంతానికి చెందిన ఓబిరెడ్డి వుండేవారు. జిల్లా కరువులతో అట్టుడుకుతున్న సమయంలో పాత తరం నాయకులు గణేనాయక్, హంపిరెడ్డి ఇచ్చిన స్ఫూర్తి, పోరాటపటిమ, విద్యార్థి, కార్మిక సంఘాలపై కేంద్రీకరించాలని రాష్ట్రపార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఆ రంగాలపై దృష్టి సారించాం. అయితే జిల్లా పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి వుండడంతో ఆ రంగంపై కేంద్రీకరించాలన్న కొందరు నాయకుల అభిప్రాయంతో పార్టీలో కొంత కాలం తర్జనభర్జనలు జరిగాయి. తిరిగి రాష్ట్ర పార్టీ పిలుపునే అమలుపరచడంతో నేడు జిల్లాలో పార్టీ ప్రతిష్ట పెరిగింది. 1984లో జిల్లాలో తీవ్ర కరువు నెలకొని వుండగా పార్టీ రాష్ట్ర నాయకులు నర్రా రాఘవరెడ్డి నాయకత్వంలోని బృందం జిల్లాలో పర్యటించింది. మొట్ట మొదటిసారిగా 1986లో ఎఫ్‌సిఐలో హమాలీ యూనియన్ ఏర్పాటులో, వేతనాల కోసం జరిగిన పోరాటంలో రైతులు, ప్రజలు సిపిఎంకు మద్దతుగా నిలబడ్డారు. పార్టీ గట్టిగా నిలబడి జరిపిన పోరాటంతో అనేక కేసులు చివరకు 200 మంది 15 రోజులు నాతో సహా జైల్లో వుండడం తదితర అంశాలు పార్టీ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించింది. 1986 నుంచి 1996వరకూ అసంఘటిత రంగాలైన హమాలీ, అంగన్‌వాడీ, గ్రామసేవకులు, పంచాయతీ వర్కర్స్, మున్సిపల్ తదితర కార్మిక రంగాల్లో పనిచేయడంతో ఆ రంగాల్లో పార్టీ పలుకుబడి పెరిగింది. మోటార్ వర్కర్స్ సమ్మె ట్రేడ్‌యూనియన్‌కు అత్యంత కీలక ఆందోళనగా మారింది. అలాగే రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు అనంతపురంలో రైస్‌మిల్ వర్కర్స్ సమ్మె, భవన నిర్మాణ కార్మికుల్లో పనిచేయడం వల్ల పార్టీ విస్తరణకు ఉపయోగపడింది. జిల్లా వ్యవసాయ రంగంపై ఆధారపడినప్పటికీ అసంఘటిత రంగాల్లో పనిచేయడం వల్ల కార్మిక సంఘం బలపడింది. ఆర్థిక సంస్కరణల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానం వల్ల ఉద్యోగ, కార్మికులకు జరిగే నష్టాల గురించి ఆ వర్గాల్లో విస్తృతంగా ప్రచారం చేయడం వల్ల పారిశ్రామిక కేంద్రాల్లో పరిచయాలు పెరిగాయి. ప్రధానంగా హిందూపురంలో ట్రేడ్ యూనియన్ విస్తరణకు ఈ అంశం ఉపయోగపడింది. 1996లో రాష్ట్ర ప్రభుత్వం తన సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేయడం, ప్రైవేటీకరించడం లాంటి ఉద్యోగ, కార్మిక, రైతు వ్యతిరేక నిర్ణయాలను ఎండగట్టేందుకు కలెక్టరేట్ ముందు జరిపిన ఒక రోజు పికెటింగ్ పార్టీ ప్రచారానికి ఎంతో ఉపయోగపడింది. ఇది ప్రధానంగా ఎపిఎస్ఐడిసి పనిచేస్తున్న ఉద్యోగులు, కార్మికులు పాలుపంచుకోగా ఎన్‌జిఓ, రెవెన్యూ తదితర ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు మండుటెండలను సైతం లెక్కచేయక ఈ ఉద్యమంలో పాల్గొనడం చివరకు అరెస్టులకు కూడా సిద్ధం కావడం దీనికి నాయకత్వం వహించిన పార్టీపట్ల ఆ వర్గాల్లో సానుభూతి పెరగడానికి దోహదపడింది. అలాగే సమాజంలో కులవివక్షను ఎదుర్కొంటూ దారుణ జీవనం సాగిస్తున్న దళితులలో పనిచేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ద్వారా వివక్షకు వ్యతిరేకంగా ఆలయ ప్రవేశాలు, పెత్తందారుల దాడులు నిరసిస్తూ జరిపిన పోరాటాలు మన పార్టీ పట్ల ఆ వర్గాల్లో వున్న వ్యతిరేకతను పోగొట్టి సానుభూతి పెంచడానికి అవకాశం ఏర్పడింది. 1998లో రాష్ట్రవ్యాపిత పిలుపు ట్రేడ్ యూనియన్ నిర్వహించిన కలెక్టరేట్ పికెటింగ్‌లో సుమారు 5వేల మంది ఉద్యోగులు, కార్మికులు ఇతర వర్గాల ప్రజలు పాల్గొనడం పార్టీ ఉద్యమానికి మలుపురాయిగా నిలిచిపోయింది. ఈ ఆందోళన మధ్య తరగతి, మేధావి వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ క్రమంలో అదే సంవత్సరం సిపిఐ నుంచి విశ్వేశ్వరరెడ్డి, కె.వి.రమణ నాయకత్వంలో మన పార్టీలోకి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ విస్తరణకు ఉపయోగపడింది. అదే సంవత్సరం జూన్‌లో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మరోసారి కలెక్టరేట్ ముట్టడి జరపడం, ఈ ఆందోళనకు అన్ని వర్గాల సంఘాలు సహకరించడం జిల్లా వ్యాప్తంగా పార్టీ ప్రచారానికి, విస్తరణకు ఉపయోగపడింది. ఈ ఉద్యమాల స్ఫూర్తితో ట్రేడ్ యూనియన్ మహాసభ 1999లో జరపడం ద్వారా ఉద్యోగ కార్మికుల్లో మరింత సంబంధాలు పెరగడానికి వీలుకలిగింది. 2000 సంవత్సరంలో పెద్ద ఎత్తున జరిపిన విద్యుత్ ఉద్యమం పలుమార్లు అరెస్టులు కావడం, అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు దెబ్బలు తినడం, విద్యార్థి సంఘానికి చెందిన షరీఫ్‌ఖాన్ పోలీసుల కాల్పుల్లో గాయపడ్డారు. జిల్లాలో కరువు తీవ్రంగా వుండడం రాష్ట్ర ప్రభుత్వానికి దాని తీవ్రతను తెలియజేస్తూనే ఉడతాభక్తిగా 57 గంజి కేంద్రాలు ఏర్పాటు చేశాం. ఈ ప్రభావం పార్టీపట్ల ప్రజల్లో మరింత ఆదరణ పెరగడానికి దోహదపడింది. పంట నష్టపరిహారం, పంటల బీమా, వలసల నివారణకు ఉపాధి పనులు, విత్తన సమస్య, సాగునీటి ప్రాజక్టులపై, విద్యుత్‌ఛార్జీలు, బ్యాంకు రుణాలు తదితర అంశాలపై జరిపిన ఆందోళనలు మేధావి, మధ్యతరగతి ప్రజల్లో పార్టీ పలుకుబడి పెరగడానికి ఉపయోగపడ్డాయి. ఈ సంవత్సరం కరువుతో అల్లాడుతున్నప్పటికీ రాష్ట్ర పార్టీ మహాసభ జిల్లాలో జరపడానికి అన్ని వర్గాల ప్రజలు,ముఖ్యంగా మధ్యతరగతి, మేధావి వర్గాలు అన్ని రకాలుగా మహాసభల విజయవంతానికి సహకరించారు. రాష్ట్ర మహాసభలు వామపక్ష ఉద్యమానికి ప్రతీకగా నిలిచిపోయాయి. అప్పుల బాధలతో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు క్వింటా బియ్యం పంపిణీ చేశారు. జిల్లాలో కరువు నివారణ చర్యలు చేపట్టాలని సిపిఎం నాయకత్వంలో వామపక్షాలు చేపట్టిన 30 గంటల కలెక్టరేట్ ముట్టడి, వామపక్షాలు, కాంగ్రెస్ కలిసి చేసిన 40 గంటల రోడ్డు దిగ్బంధనంలో సిపిఎం కీలక పాత్ర నిర్వహించింది.

అనంతపురం జిల్లా అమరవీరులు

గణే నాయక్: కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన సైద్ధాంతిక విబేధాలతో అనంతపురం జిల్లా నాయకులు, సభ్యులు అతివాద ధోరణులకు గురైనప్పటికీ తన జీవితాంతం మార్క్సిజంపై నమ్మకం ఉంచి తుది శ్వాస విడిచినారు గణే నాయక్. ఆయన పుట్టింది సుగాలీ కుటుంబంలో. స్వగ్రామం అనంతపురం జిల్లా పెనుగొండ తాలుకా నారసింహపల్లి తాండ. చదివింది రెండో తరగతే అయినా ప్రతిదినం పత్రికలు చదివి రాజకీయాలను అర్థం చేసుకునే వారాయన. బుక్క పట్నంలోనే కాపురంపెట్టి చుట్టు పక్కల గ్రామాలలో రైతు, కూలీల సమస్యలపై పోరాటాలు నిర్వహించారు. అనంతపురం జిల్లా కమ్యూనిస్టు పార్టీ కమిటీ ఒక బుర్రకథ దళాన్ని ఏర్పాటు చేసింది. అందులో గణే నాయక్ వాఖ్యాతగా ఉన్నారు. బుర్రకథల ద్వారా రాయలసీమ జిల్లాలన్నింటిలో పార్టీ ప్రచారాన్ని నిర్వహించారాయన. 1949లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం గణేనాయక్‌ను డిటెన్యూగా కడలూరు జైలులో పెట్టింది. అప్పటి నుండి 1951 వరకు ఆయన ఎం.హెచ్.లాంటి నాయకులతోపాటు జైలు జీవితాన్ని అనుభవించారు. బుక్కపట్నం మేజర్ పంచాయతీకి అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి పార్టీ చీలిక సందర్భంగా సిపిఐ(ఎం) అనంతపురం జిల్లాలో మార్క్సిస్టు పార్టీ నిర్మాణానికి పూనుకున్న ఏకైక నాయకుడు గణేనాయక్. ఉగ్రవాద విచ్ఛిన్నం తరువాత 1969లో మార్క్సిస్టు పార్టీ మహాసభ ఖమ్మంలో జరిగింది. ఆ మహాసభ నాటికి ఎవరెక్కడ పార్టీలో నిలబడ్డారో పూర్తి అవగాహనం లేకపోవడంతో రాష్ట్ర నాయకత్వం ఆయన్ను ప్రతినిధిగా ఆహ్వానించలేకపోయింది. గణేనాయక్ తనంతటతానే సమాచారం తెలుసుకుని మహాసభలో పాల్గొని నాయకత్వాన్ని

లాఠీలను దాడులను ఎదుర్కొంటూ....

కందారపు మురళి
సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి

అది ఆగష్టు 9, 2000 సంవత్సరం. తిరుపతి బాలాజీ కాలనీలో వందలాదిమంది పోలీసు బందోబస్తు మధ్య ముఖ్యమంత్రి కాన్వాయ్ వెళ్తున్నది. పక్కసందులో మూడుగంటలుగా నక్కి వున్న సిపిఎం కార్యకర్తలు అకస్మాత్తుగా కాన్వాయికి అడ్డుగా పడుకున్నారు. విద్యుత్‌ఛార్జీలు తగ్గించాలని నినదిస్తూ సిఎం కారుకి అడ్డుగా పడుకున్న వారిపై మరుక్షణం ప్రారంభమైంది పోలీసుల దమనకాండ. లాఠీలతో సమానంగా చేతులు, కాళ్ళు విరుగుతున్నా కారును ముందుకు వెళ్ళనివ్వలేదు. చివరికి ప్రజాగ్రహానికి కాన్వాయి కొద్దినిమిషాలు ఆగాల్సి వచ్చింది. అంతకుముందు వారంరోజుల నుంచి సిపిఎం నాయకులు ఆందోళన ఏ రూపంలో వుంటుందో కనుక్కునేందుకు ప్రయత్నించి విఫలమైన జిల్లా పోలీసు యంత్రాంగం సిఎం కారుని అడ్డుకున్న వారిపై మాటలలో వర్ణించటానికి వీలుకాని రకంగా మహిళలను చీరలు పట్టిలాగి, అసభ్యంగా వ్యవహరించి, పురుష కార్యకర్తలను, దారిలో వెళ్ళేవారిని బీభత్సంగా కొట్టారు. రక్తాలు కారుతున్న ఆనాటి సంఘటనలో విద్యుత్‌ఛార్జీలు పెంపుకు కారణమైన ప్రపంచబ్యాంక్ విధానాలను వ్యతిరేకించి సిపిఎం ప్రజలపక్షాన నిలబడింది. మరుసటి రోజు ఇచ్చిన బంద్ పిలుపుతో తిరుపతి పట్టణం స్తంభించిపోయింది. ఇది గత కొంతకాలంగా జిల్లాలో మార్క్సిస్టు పార్టీ ప్రజాసమస్యలపై రాజీలేకుండా చేస్తున్న మిలిటెంట్ పోరాటానికి ఒక చిన్న ఉదాహరణ మాత్రమే. ఈ రకంగా 1982 నుంచి ఉద్యమ కార్యకలాపాలు ప్రారంభించిన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) చిత్తూరు జిల్లాలో తొలుత కొన్ని ప్రాంతాలకే పరిమితమై ఉన్నా కుల వివక్షత, విద్యుత్ సమస్యలపై నిర్వహించిన మిలిటెంట్ పోరాటల వల్ల జిల్లాలోని ఎక్కువ మండలాలకు సంబంధాలు పెంచుకోగలిగింది. ముఖ్యంగా కులవివక్ష వ్యతిరేక పోరాట కమిటీగా చేపట్టిన ఉద్యమాలు దళితులలో స్థిరమైన అభిమానాన్ని ఏర్పరుచుకునేలా చేసింది. కులవివక్ష సమస్య పరిష్కారానికి చిత్తూరు జిల్లాలో కమిటీ ఆధ్వర్యంలో రెండు గ్లాసుల పద్ధతి, ఆలయాల్లోకి రానివ్వకపోవటం, బస్టాపులలోను, రచ్చబండల దగ్గర కూర్చోనీయకపోవటం, దళితుల స్మశానాలను ఆక్రమించుకోవటం వంటి దురాచారాలు కొనసాగుతున్నాయి. జిల్లాలోని పెనుమూరు మండలంలో 1998లో దళితులు వినాయకపండగ చేసుకున్నారని చెప్పి పెద్దకలికిరి అనే గ్రామంపై దాడిచేసి మొగిలీశ్వర్, ధనుంజయ అనేవారి చేతులను పెత్తందారులు నరికారు. ఈ సంఘటనకు నిరసన మరుసటి దినమే జిల్లాకలెక్టర్ కార్యాలయన్ని మార్క్సిస్టు పార్టీ ఆధ్వర్యంలో దళితులు స్తంభింపచేశారు. ఈ మండలంలోనే 1997 లో ఒక దళితుడు ఆలయంలో ప్రవేశించారని నాలుగు వేల రూపాయలు జరిమానా విధించారు. అలాగే 2001లో తిరుపతి రూరల్ మండలం వేమూరులో ఆలయ ప్రవేశం చేసేందుకు దళితులు ప్రయత్నించటంతో ఊర్లో భూస్వాములు అడ్డుకుని ఆంక్షలు విధించి, దాడులకు పాల్పడ్డారు. ఇక్కడ దళితులు గడపలు దాటితే కడుగుతారు. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ చర్యకు నిరసనగా సిపిఎం జిల్లావ్యాప్తంగా ఛలో వేమూరు పిలుపునిచ్చి దళితులకు ఆలయ ప్రవేశం కల్పించింది. ఇదే ఏడాది పిచ్చాటూరులో దళితులపై దాడులకు పాల్పడి దళితుల ఇండ్లను, దుకాణాలను తగలబెట్టి బీభత్సం సృష్టించారు. 2001 జనవరిలో జరిగిన జన్మభూమిలో ప్రశ్నిస్తున్నారని, అధికారులను ప్రజా సమస్యలపై నిలదీస్తున్నారని సిపిఎం దళిత నాయకుడు రమణరావును తెలుగుదేశం గుండాలు కిడ్నాప్ చేసి తీవ్రంగా కొట్టి గాయపరిచారు. టిడిపి దౌర్జన్యాలకు నిరసనగా సిపిఐ, కాంగ్రెస్ నేతలను కలుపుకుని చిత్తూరు పట్టణంలో సిపిఎం పెద్దఎత్తున జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించింది. రిలేనిరాహారదీక్షలు జరిగాయి..అలాగే దళితుల రేషన్‌కార్డులను అగ్రవర్ణాలవారు 100 నుంచి 300 రూపాయల వరకు ఇచ్చి కుదవ పెట్టుకునే సాంప్రదాయం ఉంది. అలాగే ప్రధాన సమస్యగా వున్న భూసమస్యను పరిష్కరించి దళితులకు మిగులుభూములు పంచాలనే డిమాండ్‌తో మండలస్థాయిల్లో ధర్నాలు చేపట్టారు. తిరుపతి పట్టణంలో దళితుల స్మశాన భూమి ఆక్రమించుకున్న తెలుగుదేశం నాయకునికి వ్యతిరేకంగా సిపిఎం ఇతర పార్టీలతో కలిసి దీర్ఘకాలిక పోరాటం చేసింది. అలాగే విద్యుత్ పోరాటంలో జిల్లావ్యాప్త ఉద్యమం చేపట్టి పలుమార్లు లాఠీ దెబ్బలు తిన్నారు. ముఖ్యమంత్రి కాన్వాయిని అడ్డుకున్నప్పుడు 30 మందికి పైగా సిపిఎం కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ముగ్గురికి తలలు పగిలాయి. మరో ముగ్గురికి చేతులు విరిగాయి. కాళ్ళు బెణికాయి. రేణిగుంట మండలంలోని గాజులమండ్యం గ్రామంలో కూడా విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ సిపిఎం కార్యకర్తలు ముఖ్యమంత్రి బహిరంగ సభలో పోలీసుల చేత దెబ్బలు తిన్నారు. నాన్ బెయిల్‌బుల్ కేసులు ఇప్పటికీ నడుస్తున్నాయి. జిల్లాలో దళితులు బలహీనవర్గాల మీద దాడులు జరిగిన ప్రతి సందర్భంలోనూ సిపిఎం స్పందిస్తూ ప్రజలపక్షాన నిలబడి పోరాడుతున్నది. అలాగే ఇటీవల కాలంలో ప్రభుత్వం పెంచిన ఇంటి పన్ను పెంపును వ్యతిరేకిస్తూ మున్సిపల్ కౌన్సిల్‌ను స్తంభించపచేసేందుకు ప్రయత్నించి ఏకగ్రీవంగా పన్నుల పెంపును వ్యతిరేకిస్తున్నట్టు తీర్మానం చేసే వరకు వదలలేదు. జిల్లాలో వ్యవసాయ కార్మికసంఘం తరపున కూలీరేట్లు పెంచాలని 1998, 2000లో రెండు సార్లు జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించారు.

అనంతపురం జిల్లా అమరవీరులు

(76వ పేజీ తరువాయి)

ఆశ్చర్యపరిచారు. పేదరికం ఒకవైపు, వృద్ధాప్యం మరోవైపు కృంగదీస్తున్నా ఏనాడూ ఆయన విప్లవ దీక్షను విడనాడలేదు. కొడుకు పోలీసు అధికారైనా పార్టీ వ్యతిరేకంగనుక గణేనాయక్ ఆయన వద్దకు వెళ్లలేదు. భార్యచనిపోయింది. ఆయనకూ పక్షవాతం వచ్చింది. ఆ స్థితిలో సైతం పార్టీ నెలకు పంపే రెండువందల రూపాయలతోనే కాలం గడిపారు. చివరకు 1985 జూన్ రెండవ తేదీన కన్నుమూశారు.

<u>దాసప్ప:</u> పెనుగొండ తాలూకా బుక్కపట్నంలో జన్మించారు. 1948లో అరెస్టు చేసి డిటెన్యూగా నిర్బంధించారు. కడలూరు జైలులో సమ్మె పోరాటంలో పాల్గొన్నారు. జైల్లో వుండగా పక్షవాతం వచ్చింది. కుడికంటి చూపుపోయింది. డిటెన్యూలపై బాష్పవాయువు ప్రయోగించిన తర్వాత ఆయన ఆరోగ్యం మరీ దిగజారిపోయింది. చివరకు 1950 ఏప్రిల్‌లో పెరోలు మీద స్వగ్రామం వచ్చిన తర్వాత కొద్ది రోజులకే కన్ను మూశారు.

<u>నాగులమడుగు సుబ్బన్న:</u> ఉరవకొండలో జన్మించాదిరి. పార్టీ యిచ్చే పని ఎంతో భక్తితో నెరవేర్చేవాదిరి. చిన్న వయసులోనే ఉదర సంబంధమైన వ్యాధివలన మృతి చెందారు.

సమరశీల పోరాటాల ద్వారానే గుర్తింపు

బి.నారాయణరెడ్డి
సిపిఎం కడప జిల్లా కార్యదర్శి

నెల్లూరులో నా విద్యాభ్యాసం అనంతరం పార్టీ పూర్తికాల క్యాకర్తగా 1993 మే 15న జిల్లాకు రావడం జరిగింది. 1994న నా నివాసాన్ని కడప పట్టణానికి మార్చాను. 1994కు ముందు పార్టీ జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ కె.రోశిరెడ్డిగారు వున్నారు. అప్పటికి పార్టీలో ఒక శాఖ మాత్రమే ఏర్పాటైవుంది. విజయవాడ అఖిల భారత మహాసభల సందర్భంగా జిల్లాలోని పాతతరం కామ్రేడ్స్ 1982లో కడప, పులివెందులలో ఏర్పాటు చేసిన నమావేశాలు ఏర్పాటు చేసిన వారిలో ముఖ్యులు కె.రోశిరెడ్డి, జి.వెంకట్రాది, పి.సి. చౌడయ్య, పి.ఆర్.సంజీవరెడ్డి వున్నారు. 1994 జూన్, జూలైలో బద్వేలు హైస్కూల్లో డొనేషన్లు వసూళ్లను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అడ్డుకొనే కార్యక్రమంతో జిల్లాలో పార్టీ కార్యక్రమాలు మొదలయ్యాయి. అప్పటికి చేసిన కార్యక్రమాలు ఎలా మీడియా ద్వారా ప్రచారం చేయాలో కూడా సరిగ్గా తెలియని స్థితి. జయప్రదంగా జరిగిన ఆ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్న వారు ఎవ్వరూ ఈరోజు మనతో లేరు. బద్వేలు నియోజక వర్గంలోని గోపవరం మండలంలో భూపంపిణీ, సొసైటి నిధులు స్వాహా తదితర అంశాలపై సుమారు రెండేళ్ళపాటు పోరాటాలు జరిగాయి. కానీ ఆ ప్రాంతంలోని దళితుల్లో ఐక్యత సాధ్యంకాలేదు. 1998లో పోలీసుల అరాచకాలకు వ్యతిరేకంగా మార్క్సిస్టు పార్టీచొరవతో అఖిలపక్షం ఏర్పాటుచేసి పెద్దఎత్తున సదస్సు నిర్వహించాము. ఈసదస్సుకు జిల్లావ్యాప్తంగా ఏడు, ఎనిమిది వందల మంది అన్ని ప్రాంతాలనుండి పాల్గొన్నారు. ఇందులో పార్టీ కూడా జనాన్ని బాగా సమీకరించింది. ఉదయంనుండి సాయంత్రం వంకు జరిగిన ఈసదస్సుకు ముఖ్య అతిధులుగా పొత్తూరి వెంకటేశ్వరరావు, గజ్జెల మల్లారెడ్డిని ఆహ్వానించాము. సిపిఐ, కాంగ్రెస్(ఐ), ఇతర స్థానిక సంస్థలను కలుపుకుని నిర్వహించిన ఈకార్యక్రమం ద్వారా మనకు జిల్లాలో మంచి ప్రచారం జరిగింది. ఈస్ఫూర్తితో " అఖిలపక్ష పౌరహక్కుల కమిటీ" ఏర్పాటు చేశాము. కొంతకాలం తరువాత అది పనిచేయడం మానేసింది. భారత్‌బంద్ సంధర్భంగా రేడియో స్టేషన్ ముందు జరిగిన పికెటింగ్‌లో చెలరేగిన పోలీసులు జరిపిన లాఠీఛార్జీలో అప్పటి జడ్పీచైర్మెన్, మంత్రి వీరారెడ్డిని కూడా పోలీసులు చితకబాదారు. మన కార్యకర్తలు జి.తిరుపాలయ్య, అప్పన్, డి.శ్రీనివాసులు, ఇ.శంకర్‌రెడ్డి తదితరులున్నారు. ఇది మన పోరాటాల్లో మరొక ముఖ్య ఘటన. అదుపు తప్పిన పోలీసులను కంట్రోల్ చేయడానికి అప్పటి ఎస్పీ తేజ్‌దీప్ ప్రతిహస్త తన ఫిస్టల్‌ను తన తలపై గురిపెట్టుకుని హెచ్చరించడం జిల్లా చరిత్రలో చెరగని ముద్ర. 1994లో జరిగిన శాసనోల్లంఘన సంఘటనలో పోలీసుల లాఠీఛార్జీ ఫలితంగా అప్పటి జిల్లా కార్యదర్శినైన నాకు తల పగులగా మన కార్యకర్తలు డి.శ్రీనివాసులు, కె. ఆంజనేయులు, కె. ఆనందబాబు, అప్పన్ మొదలైన వారికి బలమైన గాయాలయ్యాయి. ఇదికూడా పార్టీకి మంచి ప్రతిష్ట సంపాదించింది. 2000లో కరువుపై సుమారు 200 గ్రామాల్లో చేసిన ప్రచారం, సైకిల్ ర్యాలీ, గ్రూపు మీటింగులు మనకు మంచి గుర్తింపు తెచ్చాయి. జిల్లాలో చేపట్టిన కులవివక్షతా ఉద్యమం పార్టీకి మంచి గుర్తింపు నిచ్చింది. తిమ్మయ్యగారిపల్లెలో సంఘబహిష్కరణకు గురైన దళితులకు అండగా నిలిచిన ఘటన వారిలో పార్టీపై మంచి నమ్మకం కలిగించింది. జిల్లాలోని మైదుకూరు కె.పి.ఉల్లి రైతుల సమస్యలపై పార్టీ నాయకులు బి.వెంకటసుబ్బయ్య, రవిశంకర్‌రెడ్డి చూపిన చొరవ పార్టీకి ఇతర రాజకీయపార్టీల్లో మంచి గుర్తింపు నిచ్చింది. విద్యార్థుల సమస్యల్లో ముఖ్యమైనదైన ఎంసెట్ కేంద్రం కడపకు మంజూరు విషయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్.చంద్రారెడ్డి చేపట్టిన నిరాహార దీక్షలతో ప్రభుత్వం స్పందించి దానిని మంజూరు చేయడంతో మంచి ప్రచారం లభించింది. ట్రేడ్ యూనియన్స్‌పై దృష్టి సారించేసరికి 1990 దశకం పట్టింది. అయినా అనతి కాలంలోనే జిల్లావ్యాపిత, రాష్ట్ర వ్యాపిత సంఘాలమీద కేంద్రీకరించడం మూలంగా జిల్లా వ్యాపిత స్వభావం సంతరించుకుంది. ఆర్‌టిసి వర్కర్స్ రాష్ట్ర వ్యాపిత ఆందోళనలో భాగంగా కడప జిల్లాలో కూడా మంచి కృషి జరిగింది. ఆందోళనలో భాగంగా మన కార్యకర్తలు ఎన్.రవిశంకర్‌రెడ్డి, సి.బాబు, కె. శ్రీనివాసులు రెడ్డి, డి.సి. వెంకటయ్య తదితరులు జైలుకు కూడా వెళ్ళారు.

ఒక్క సారిగా పెరిగన కరెంటు చార్జీలు ఫలితంగా ప్రజలను చైతన్యపరచడంలో పార్టీ మంచి కృషి చేసింది. ఈ మూలంగా జిల్లాలోని పలు కొత్త ప్రాంతాలకు పార్టీ విస్తరించింది. నూతన పోరాట పద్ధతులకు మన పార్టీ వేదికగా మారింది. పెరిగిన చార్జీలకు వ్యతిరేకంగా ధర్నాలు సదస్సులు నిర్వహించడమే కాక బిల్లులు చెల్లింపుకు వ్యతిరేకంగా చేపట్టిన ప్రజా ఓటింగ్, బిజిలి బంద్ వంటి వాటితో ప్రజలకు చాలా చేరువయ్యాం. ఈ ఉద్యమంలో కార్యకర్తలు శివకుమార్, ఆంజనేయులుకు లాఠిదెబ్బలకు కాలు కూడా విరిగింది. పార్టీ చేపట్టిన ఆందోళనలు జిల్లాలో తెలుగుదేశం వారికి గుబులు పుట్టించాయి.

ఇప్పటివరకు జిల్లాలో పార్టీ చేసిన పోరాటాల ద్వారా పార్టీ అనేక ప్రాంతాలకు విస్తరించింది. కాని ఏ ప్రాంతంలో కూడా బలమైన, నిర్ణయాత్మకమైన పార్టీగా లేదు. ఉద్యమ పలుకుబడి, విస్తరణ సిఐటియు కృషితో ప్రారంభమై కులవివక్షత, విద్యుత్ ఉద్యమాలతో ఒక వస్తువు పై నుండి భూమీదకు పడునపుడు వెలువడు గురుత్వాకర్షణలా జిల్లాలో పార్టీ విస్థరణ పెరిగిందని చెప్పవచ్చు.

అమరవీరులకు జాతియోధులకు జోహారులర్పించి పూలతో పూజింపరా!!

కడప జిల్లా అమరవీరులు

వెంకట కొండారెడ్డి: స్వగ్రామం పెదపనుపల తుపాకి కాల్పులకు గురై మరణించారు.

పెదవెంకన్న:

చినవెంకన్న:

మారెన్న:

ఈ ముగ్గురినీ పులివెందుల తాలూకా యు. రాజపాలెం. 1949లో పోలీసులు కాల్పులు జరిపి చంపేశారు.

నిన్న సారా వ్యతిరేక ఉద్యమం నేడు ఆక్వా రైతు ఆందోళన

జక్కా వెంకయ్య
సిపిఎం నెల్లూరు జిల్లా కార్యదర్శి

అది 1992 మే నెల రెండోవారం. నెల్లూరుజిల్లా చిట్టచివర కొండల్లో విసిరేసినట్టున్న సీతారామపురం బి.సి. కాలనీ. రెండు కాళ్ళులేని బండుగల చంటెయ్య మూడుచక్రాలబండి తోసుకుంటూ ఇల్లిల్లూ తిరుగుతున్నాడు. చంటెయ్య తండ్రి, మేనమామ, బావ ముగ్గురు తాగుబోతులు. వీళ్ళకీ నచ్చజెప్పచూశాడు. మూడు దినాలు ఉగ్గబట్టి కూడూనీళ్ళూ మానేశాడు. లాభంలేదని ఊళ్లో సారా వున్నంతకాలం వీళ్ళు మానరని నిర్ధారించుకుని ఆడోళ్ళందరినీ కూడగట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. అక్షరదీపం కేంద్రాల్లో నేర్చుకున్న నాలుగుఅక్షరాలతో చంటెయ్య ఇలా ఒంటరిగా సమరసన్నాహాలు చేస్తున్నాడు. చుట్టుపక్కల అయ్యవారిపల్లిలో సారా అంగడి మూయించారు. బసినేనిపల్లి, మారంరెడ్డిపల్లి, జంగాలపల్లి మహిళలు కొంగుబిగించి పోరుసాగిస్తున్నారు. చంటెయ్య ఈ సంగతులే చదివి వినిపిస్తున్నాడు. ఏఊరికథవిన్నా అచ్చం తమబతుకుల్లానేవున్నాయి. పిడికిళ్ళు బిగించినవారందరూ అచ్చం తమలాగే అక్షరాలు నిన్నామొన్నా దిద్దుకొన్నవాళ్ళు. అంతా సినిమా రీలులావుంది చంటెయ్య చదివి వినిపిస్తుంటే. ఇంకేముంది వారందాటేటప్పటికి ఈ కాలనీకూడా పొరుగుగ్రామాల సరసన చేరిపోయింది. ఇది సారా వ్యతిరేక ఉద్యమం. తొలినాళ్ళమాట. సామాజిక పండితులందరినీ సంభ్రమాశ్చర్యాలలో ముంచెత్తి సుదీర్ఘకాలం రాష్ట్రమంతటా కారిచ్చులా వ్యాపించిన సారావ్యతిరేక ఉద్యమంలో ఇది చాలా చిన్నఘట్టమే కావచ్చు. కాని ఉద్యమ సారాంసమంతా ఇందులో ఇమిడివుంది. ఇలాంటి శతాధిక ఘటనల సమాహారమే సారావ్యతిరేకోద్యమం. ఈ ఉద్యమంలో మనస్ఫూర్తిగా తెలుగుపడతులవెంట నిలబడింది సిపిఐ(ఎం). సారా వ్యతిరేక ఉద్యమంలో మొదటి నాలుగునెలలూ చాలా కీలకమైనకాలం. ఎక్కడికక్కడ, ఎవరికివారు కూడబలుకుకోవడం, కొంగుబిగించడం, ఒకరినిచూసి మరొకరు, ఒకకథవిని మరొకరు అక్షరాల 469 గ్రామాల్లో సారా రక్కసిని మట్టుబెట్టిన కాలమిది. దీనిని తలచుకుంటే ఇప్పటికీ ఒళ్ళు గగ్గుర్పాటుపడుతోంది. మహిళలను చైతన్యవంతుల్ని చేయడంలో ఆంధ్రప్రదేశ్ మహిళాసంఘం, ప్రజానాట్యమండలి కీలకపాత్రపోషించాయి. మొదటి రెండునెలల కీలకోద్యమానికి ఉదయగిరి ప్రాంతమే పుట్టినిల్లు దూబగుంట, అయ్యవారిపల్లి, తోటలచెరువుపల్లె, సీతారామపురం లాంటి ఉద్యమకేంద్రాలన్నీ ఈ ప్రాంతానివే. ఉద్యమం జిల్లాఅంతటికీ ఊపందించింది. జోరుగా వర్షంకురుస్తున్నా సారాజీపును నిలేసిన పొనుగోడు మహిళలు, అర్ధరాత్రి ఊరు ఊరంతాకదిలివచ్చినట్టు జీపుకు అడ్డంగాపడుకున్న ఆములూరు ఆడపడుచులు, సారా అంగడిమీద సమాధిలో రచ్చబండకట్టుకొన్న తోటలచెరువుపల్లి కొండమ్మలు, ఒళ్లో కారంపొట్లాలతో పోలీసులను తరిమికొట్టిన రావూరు వీరాంగనలు, అరెస్ట్‌చేస్తే ఊరినంతాచేయండని భీష్మించిన వరికుంటపాడు కూలిజనాలు, తామే తప్పెట్లు మెడలోకట్టుకొని ఊళ్లోకిసారా రానివ్వమని చాటిచెప్పిన జి.చెరువు తాగుబోతులు, ప్రదర్శనలు, ప్రతిజ్ఞలు, ప్యాకెట్ల ధ్వంసాలు ఒక్కొక్కటి మహాభారత సజీవఘట్టం. జిల్లావ్యాప్తంగా అఖిలపక్ష ఉద్యమాన్ని నడపడంలోనూ పోరాటంలోనూ సిపిఎం కీలకపాత్ర పోషించింది. కార్యకర్తలు, నాయకులు, ప్రజాసంఘాల కార్యకర్తలు రాత్రింబవళ్ళు వారికి అండగా నిలిచారు. సారాయి కాంట్రాక్టర్లకు మదుగులొత్తే బిజెపి కిరాయిగూండాలు సారా ఉద్యమంలో చురుగ్గాపాల్గొంటున్న నరుకూరుకు చెందిన సిపిఎం కార్యకర్త వెడిచెర్ల నారాయణను దారుణంగా హత్యచేశారు. సిపిఐ, సిపిఎం, తెలుగుదేశం, బిజెపిలు అఖిలపక్ష ఉద్యమంలో పాల్గొనగా కొందరు కాంగ్రెస్ వాదులుకూడా పాలుపంచుకొన్నారు. అప్పటి డిసిసి అధ్యక్షులు ఆనం సంజీవరెడ్డి ఉద్యమాన్ని బలపరిచారు. ఈ ఉద్యమం రాష్ట్రవ్యాప్త ఉద్యమంగామారి సారా నిషేధానికి దారితీసింది.

ఆక్వాసాగుకు మీటర్ల ఏర్పాటును వ్యతిరేకిస్తూ నెల్లూరుజిల్లాలో ఉవ్వెత్తున ఉద్యమం సాగుతున్నది. ఆక్వారైతులు రాజకీయాలకతీతంగా మీటర్ల ఏర్పాటును ప్రతిఘటిస్తున్నారు. మీటర్ల ఏర్పాటును ప్రతిఘటించినా ఏర్పాటుచేసిన మీటర్లను తొలగించి విద్యుత్‌వాడుకున్నా కేసులుపెట్టి జైలుకుపంపుతామని ట్రాన్స్‌కో అధికారులు ప్రకటనలు చేస్తున్నారు. అయినా రైతులు దడవకుండా శాంతియుతంగా మీటర్లను తొలగించి అధికారులకు అప్పగిస్తున్నారు. సిపిఎం కీలకంగా సిపిఐ, కాంగ్రెస్, ఇతర వామపక్షపార్టీలతో వ్యవసాయ పరిరక్షణ పోరాట ఐక్యవేదిక ఏర్పడి రైతుల ఆందోళనకు అండగా నిలుస్తున్నాయి. మొదట మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించని బిజెపికూడా మీటర్లపట్ల రైతులలో పెల్లుబికుతున్న వ్యతిరేకతను గ్రహించి ఆక్వారైతుల ఆందోళనకు మద్దతు

సూర్యుడెపుడు గ్రుంకబోడు కడలెన్నడు ఇంకబోదు ప్రభవించిన చైతన్యం ప్రజ్వలించి తీరుతుంది!!

నెల్లూరు జిల్లా అమరవీరులు

రావి చినమాలకొండయ్య: కావలి తాలూకా జలదంకి గ్రామం. పేద రైతు కుటుంబం. కమ్మపాలెంలో ఇందిరా కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. ముఠా గొడ్డలితో నరికి పొట్టనబెట్టుకున్నది.

తుమ్మతాటి నరసయ్య:

వెదనపర్తి చంద్రారెడ్డి: వీరిద్దరిది నెల్లూరు తాలూకా పెనుబర్తి. 1968 జూలై 3న భూస్వామ్య గూండాల దాడిలో మరణించారు.

నడవల అంకులయ్య: కోవూరు తాలూకా దామరమడుగు స్వగ్రామం. హరిజన కుటుంబంలో పుట్టారు. భూస్వాముల దాడికి బలి అయ్యారు.

గాలెంకి తిరిపాలు: కోవూరు తాలూకా ఎల్లాయపాలెం. హరిజన యువకుడు. ఐక్య భూపోరాటం సందర్భంగా 1979 మార్చి 2న పోలీసులు కాల్చి చంపారు. అప్పటికి అతని వయస్సు 21 సంవత్సరాలు.

సూరే చెంచురెడ్డి: కావలి తాలూకా జలదంకి. పార్టీ అభివృద్ధికి తోడ్పడిన కార్యకర్త. 1975 ఆగస్టులో జబ్బుపడి చనిపోయారు.

చింతం శేషారెడ్డి: కావలి తాలూకా గౌరవరం రైతు యువకుడు. అఖిలపక్ష ఉద్యమంలో కావలి పోలీసు కాల్పుల్లో మరణించాడు.

తెలిపింది. 1995లో జిల్లాలోని సముద్రతీర ప్రాంతాల్లో వేలాదిఎకరాలలో టైగర్ (ఉప్పునీటిరొయ్య)ను సాగుచేశారు. మొదట రెండుసంవత్సరాలు అధికలాభాలు వచ్చాయి. షేర్లుకూడా జారీచేశారు. అనంతరం వైరస్‌సోకడంతో ఉత్పత్తి స్తంభించి దివాలాతీశాయి. ప్రస్తుతం జిల్లాలో 10వేల ఎకరాలలోమాత్రమే ఉప్పునీటిరొయ్యలు సాగవుతున్నాయి. గత మూడేళ్ళుగా జిల్లాలో మంచినీటి రొయ్యలసాగు (స్కాంపీ) గణనీయంగా పెరిగింది. సుమారు లక్ష ఎకరాలలో సాగుచేస్తున్నారు. మొదట ట్రాన్స్‌కో అధికారులు వ్యవసాయ కనెక్షన్‌కన్నా ఆరురెట్ల అదనపు ఛార్జీలతో అడిగినవెంటనే కనెక్షన్లు ఇచ్చారు. ప్రస్తుతం 23వేల ఆక్వా విద్యుత్‌కనెక్షన్లువున్నాయని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 1998-99 సంవత్సరాల్లో ఆక్వాసాగులో లాభాలువచ్చాయి. దీంతో 2000 సంవత్సరంలో ఉద్యోగులు, చిన్నవ్యాపారులు, చిన్నాసన్నకారురైతులు ఆక్వాసాగుచేపట్టారు. కొందరు ప్రభుత్వ సీలింగ్‌భూముల్లోసైతం అనివార్యంగా రొయ్యలసాగు ప్రారంభించారు. గత ఏడాది వైరస్ సోకడం, ఉత్పత్తి తగ్గడంతోపాటు రొయ్యలధరలుకూడా పడిపోయాయి. దీనికితోడు హేచరీలు, సీడ్, ఫీడ్‌లో పెద్దఎత్తున మోసంచేస్తున్నారు. లక్ష రొయ్యపిల్లలు కొనుగోలుచేస్తే 30వేల పిల్లలుకూడా బతకడంలేదని ఆక్వారైతులు చెబుతున్నారు. ఈ కారణాలవల్ల రైతులు ఒకపక్క కృంగిపోగా మరోవైపు విద్యుత్‌కోత వారిని బాధిస్తోంది. రోజుకు 10 గంటలపాటు విద్యుత్‌సరఫరాచేస్తామని హామీఇచ్చిన ప్రభుత్వం 8 గంటలుకూడా సక్రమంగా విద్యుత్ అందించలేదు. ఈ స్థితిలో నీటిసమస్య తలెత్తింది. ట్రాన్స్‌ఫార్మర్లు సరిగాలేక కొన్ని మోటార్లు కాలిపోయాయి. తప్పనిసరి పరిస్థితుల్లో రైతులు కండెన్సర్లవాడకం ప్రారంభించారు. కండెన్సర్లు వినియోగించడం చట్టవిరుద్ధమంటూ అధికారులు దాడులుచేసి హార్స్‌పవర్‌కు 20వేల చొప్పున జరిమానా విధించారు. దీంతో గత ఏడాది మార్చిలో ఆక్వారైతాంగంలో పెద్ద అలజడిరేగింది. రేబాల, మైపాడు, గంగపట్నం తదితర గ్రామాల్లో ఆక్వారైతులు ట్రాన్స్‌కో అధికారులపై తిరుగుబాటుచేశారు. కండెన్సర్లు ఉపయోగించేవారిపై కేసులుపెట్టవద్దని, 10 గంటలపాటు విద్యుత్‌సరఫరాచేయాలని డిమాండ్‌చేస్తూ ఐక్యపోరాటవేదిక ఆధ్వర్యంలో మార్చినుండి సెప్టెంబర్‌వరకూ రెండుదఫాలుగా 70 గ్రామాల్లో పర్యటించి రైతులను ఐక్యంచేశాము. ట్రాన్స్‌కో ఎస్‌ఇ కార్యాలయంఎదుట రెండుసార్లు పెద్దఎత్తున పికెటింగ్ నిర్వహించాము. ఫలితంగా వ్యవసాయేతర పన్నును 2500 నుండి 500 రూపాయలకు తగ్గించారు. కండెన్సర్లు వినియోగిస్తున్నా చూసీచూడనట్టు వ్యవహరించారు. జరిమానాను 20వేలనుండి వెయ్యిరూపాయలకు తగ్గించారు. తదుపరి నవంబర్‌నుండి యూనిట్‌కు 1.25 రూపాయలచొప్పున చెల్లించాలంటూ రెండువేల ఆక్వా విద్యుత్‌కనెక్షన్లకు మీటర్లు బిగించారు. మీటర్ల ఏర్పాటును వ్యతిరేకించకపోతే తమ మనుగడకే ప్రమాదం ఏర్పడుతుందని భావించిన ఆక్వారైతులు విడవలూరు, కోవూరు, కొడవలూరు, టి.పి.గూడూరు, బుచ్చిరెడ్డిపాళెం, మనుబోలు మండలాల్లో ట్రాన్స్‌కోవారు తమ విద్యుత్‌కనెక్షన్లకు ఏర్పాటుచేసిన మీటర్లను తొలగించి విద్యుత్ సబ్‌స్టేషన్లలో, ట్రాన్స్‌కో కార్యాలయాల్లో రైతులు అందజేశారు. టి.పి.గూడూరు మండలం చెన్నాపల్లిపాళెంలో రైతులు మీటర్లు ఇవ్వడానికి ట్రాన్స్‌కోకార్యాలయం వెళ్లగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించి రైతుల ఆగ్రహానికి గురైయ్యారు. మీటర్ల ఏర్పాటుకు వ్యతిరేకంగా 10 మండలాల్లో వ్యవసాయరంగ పరిరక్షణ పోరాట ఐక్యవేదిక సదస్సులు నిర్వహించింది. జిల్లాస్థాయి సదస్సు నిర్వహించింది. గతనెలలో మరలా అన్ని గ్రామాల్లో పర్యటించి రైతులను చైతన్యవంతుల్నిచేశాము. అనంతరం ట్రాన్స్‌కో ఎస్.ఇ. కార్యాలయం దిగ్బంధనంలో 10వేలమందికిపైగా రైతులు పాల్గొని తమ వ్యతిరేకతను తెలియజేశారు. దీంతో ప్రభుత్వం వెనుకడుగువేసి మీటర్ల ఏర్పాటును వాయిదావేసుకొంది.

1992లో బాబ్రీ మసీదు కూల్చివేసిన సందర్భంగా మతసామరస్యం పై హిందూ, ముస్లిం భాయిభాయీ అంటూ ఉద్యమం నడిపాము. జిల్లా మొత్తం మీద మత సామరస్యం వర్ధిల్లాలని పాదయాత్రలు చేశాము. 1983లో వ్యవసాయకార్మికులకు కూలిరేట్లు పెంచాలని 80 గ్రామాల్లో సమ్మెలు జరిగాయి. మర్రిపాడులో భూస్వాములకు వ్యవసాయ కార్మికులకు మధ్య ఘర్షణ జరిగింది. 1981-82 ప్రాంతంలో గొలుసుకట్టచెరువులకు రిపేర్లు చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమం నడిపాము. జిల్లాలోని 800 పంచాయతీరాజ్ చెరువులు, 600 ఇరిగేషన్ చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు చెరువులు కావడంతో భాగా వర్షాలు కురిస్తే ఒక చెరువుతెగి మరో చెరువుపై పడి అలా చెరువులు తెగిపోయేయి. ట్యాంకులు తెగ కుండా కట్టుదిట్టం చేయాలని, కలుజులు వెడల్పు చేయాలనే తదితర డిమాండ్లతో ఉద్యమం నడిపాం. దీనికి ప్రభుత్వం స్పందించి అనేక చెరువులకు రిపేరు చేసింది. ఇది జిల్లా రైతాంగానికి ఎంతగానో తోడ్పడింది. 1986లో చెరువు లోతట్టు ప్రాంతంలో సాగుచేసుకుంటున్న వారు భూమిని ఖాళీ చేయాలని ప్రభుత్వం జీవో జారీ చేసింది. దీనికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమం సాగించాము. దీంతో ప్రభుత్వం ఆ జీవోను అమలు చేయకుండా నిలిపి వేసింది. ఇప్పటికే పేద ప్రజలు ఆ భూముల్లో పంటలు సాగుచేసుకుంటున్నారు. జిల్లాలో అనేక చోట్ల భూపోరాటాలు జరుగుతున్నాయి. ఉదయగిరి తాలూకాలో బంజరు భూములకు పట్టాలు సాధించుకున్నారు. 2001లో రైతులకు గిట్టుబాటు ధరలు ఇవ్వాలని, పెద్ద ఎత్తున ఉద్యమించారు.

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు

1985 మార్చి 28వ తేదీన సిపిఎం నెల్లూరు పట్టణ కార్యదర్శి మాలకొండారెడ్డిని రాడికల్ గూండాలు హత్య చేశారు.

మన్సూర్

డివైఎఫ్ఐ నాయకులు మన్సూర్ కూడా రాడికల్ గూండాలచే కిరాతకంగా హత్యకు గురయ్యారు.

బుచ్చిరెడ్డిపాళెం మండలం పెనుబర్తి గ్రామంలో జరిగిన భూపోరాటంలో తుమ్మతాటి నరసయ్య, పెదనపర్తి చంద్రారెడ్డి, దామరమడుగు గ్రామంలో జరిగిన కూలీ పోరాటంలో నడవల అంకులయ్యలను భూస్వాములు హత్యచేశారు.

కొడవలూరు మండలం ఎల్లాయపాళెం గ్రామంలో జరిగిన భూపోరాటంలో జరిగిన పోలీసు కాల్పుల్లో గాలంకి తిరుపాలు మృతిచెందాడు.

యాదగిరి

చినిగీషా

తోటపల్లిగూడూరు మండలం కొత్తపాళెం, పొట్లపూడి భూస్వాములచే కొల్లు యాదగిరి, షేక్ చినిగీషా హత్యకు గురయ్యారు.

సారా వ్యతిరేక ఉద్యమంలో బిజెపి గూండాలు వెడిచర్ల నారాయణను హత్య చేశారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్ళి తిరిగి వస్తుండగా రైలు నుంచి కిందపడి చింతా వెంకటేశ్వర్లు అనే ఎస్ఎఫ్ఐ విద్యార్థి మృతిచెందాడు.

జలదంకి సిపిఎం ఉద్యమంలో వాలి చినమాలకొండయ్య, చింతలపాళెంలో రాగాల పుల్లయ్యను భూస్వాములు హత్య చేశారు.


చెంచలయ్య


చలపతి

నెల్లూరులో బద్దెపూడి శ్రీనివాసులును, 1998 జూన్ 18వతేదీ నెల్లూరులో గోను చలపతి, మేకల చెంచయ్యలను బిజెపి కిరాయి గూండాలు దారుణంగా హత్యచేశారు.

పెనుబల్లి గ్రామ భూస్వాముల గూండాలు షేక్ మస్తాన్ సాహెబ్‌ను హత్య చేశారు.

విజయవాడ పార్టీ ప్రదర్శనకు వెళ్ళి షేక్ భాషా చనిపోయారు.

శివరామసుబ్బయ్య

సిపిఎం కావలి డివిజన్ కార్యదర్శి శివరామసుబ్బయ్య అనారోగ్యంతో మృతిచెందారు.

పేదల అండే పెన్నిధిగా...

తవనం చెంచయ్య
సిపిఎం ప్రకాశం జిల్లా కార్యదర్శి

జిల్లాలో 1965 నుండి ఇప్పటివరకూ మార్క్సిస్టు పార్టీ అరెస్టులూ, నిర్బంధాలూ అధిగమించి అనేక సమస్యలపై సాగించిన ఉద్యమాలు చారిత్రాత్మకంగా నిలిచాయి. ప్రధానంగా భూమి, కూలికోసం, సామాజిక న్యాయం కోసం జరిగిన పోరాటాలు చెప్పుకోదగినవి. 1968నుండి 70మధ్యకాలంలో జరుగుమల్లి, చింతలపాలెం గ్రామాల్లో నల్లమోతు చెంచురామానాయుడు ఆధీనంలో ఉన్న భూమిపై సాగిన పోరాటం 700మంది నిరుపేదలకు ఉపాధినిచ్చింది. పేదల పేరున ఉన్న ఈ భూమి అప్పట్లో మంత్రిగా ఉన్న చెంచు రామానాయుడు మనుషులు సాగుచేసేవారు. ఈ భూములపై సిపిఎం ఆధ్వర్యంలో పోరాటం సాగింది. 180 ఎకరాల్లో సరుగు చెట్లు పేదలు కొట్టేశారు. దీంతో పెత్తందారులు పోలీసులచే పేదలను చితకబాదించారు. పోరాటం తీవ్రతరం చేయడంతో అధికారులు విచారణ జరిపి భూమిని పేదలకిచ్చారు. సిపిఎం ఆధ్వర్యంలో పట్టాల పంపిణీ జరిగింది. తర్వాత దేవరంపాడు సమీపంలోని 1650 ఎకరాల భూమిలో బినామీలను రద్దుచేసి ఏడు గ్రామాల దళితులకు, పేదలకు పంపిణీ చేయడం జరిగింది. పెత్తందారుల కొమ్ముకాసే కరణాన్ని సస్పెండ్ చేశారు. ఇంకా ఉలవపాడులో 1650 ఎకరాలు, కరేడులో 80ఎకరాలు, గుండమాలలో 350ఎకరాలు, కొత్తపట్నంలో 4500 ఎకరాలు, ఆగంచెరువు 250ఎకరాలు, ఈతముక్కల 350 ఎకరాలు గేజింగ్ పోరంబోకు, వివిపాలెం 1200 ఎకరాలు, నేరేడుపల్లి 930 ఎకరాలు, దూబగుంట 250 ఎకరాలు, హనుమోజిపాలెంలో 20ఎకరాల భూములపై ఆందోళన చేపట్టడం జరిగింది. చాలాభాగం భూమి పేదలకు పంపిణీ అయ్యింది. 1988లో కూలిరేట్ల ఉద్యమం ఫలితంగా అన్ని రకాల కూలీలకు వేతనాలు పెరిగాయి. చీరాల ప్రాంతంలో 15లక్షలు, ఒంగోలు, కందుకూరు డివిజన్‌లలో ఆరులక్షలు పైగా ఆదాయం వచ్చింది. ఇండ్లస్థలాల కోసం అనేకచోట్ల ఆందోళనలు జరిగాయి. పాటిమీద పాలెం, చీమకుర్తి, దోర్నాల, మార్కాపురం, కనిగిరి, ఒంగోలులో పీర్లమాన్యం, అరుణోదయ కాలనీలలో పేదలచే గుడిసెలు వేయించడం జరిగింది. సామాజిక ఉద్యమాలు కూడా పెద్దఎత్తున సాగాయి. సాంఘిక బహిష్కరణలు, దాడుల పై ఉద్యమాలు సాగాయి. కోనంకి, చినగంజాం, బుర్రవారిపాలెం, వేమవరం, సిద్ధవరం, చౌటపాలెం, మాచవరం, అద్దంకి, శంకరాపురం, వెంకటాపురం, గంగన్నపాలెం, ఉప్పుటూరు, చిరకూరపాడు, కామేపల్లి వారిపాలెం, వీరాయపాలెం, బొట్లపాలెం తదితర గ్రామాలలో సామాజిక పోరాటాలు నిర్వహించి బాధితులకు న్యాయం జరిగేలా చూశారు. 1994-99దాకా సాగర్ కాలువలు, సాగునీటి సమస్యపై నిరంతరం ఆందోళన జరిగింది. రైతుల్లో మంచి ఆదరణ వచ్చింది. రహదారుల స్తంభన, కాలువలపై పర్యటనలు జరిపాం. గత ఏడాది విద్యుత్ ఉద్యమం నిరాఘాటంగా మూడు నెలలు నడిపించడం జరిగింది. పోలీసుల నిర్బంధం, అర్ధరాత్రి అరెస్టులు రాష్ట్రస్థాయిలో సంచలనం సృష్టించాయి. ఆర్టీసి సమ్మెకు అండగా సిపిఎం నిలిచింది. ఉద్యోగ కార్మికుల సమ్మెలలో సంఘీభావంగా పాల్గొన్నది. నిరంతర ఉద్యమాల ద్వారా అన్నివర్గాల ప్రజలలో పార్టీకి మంచి గుర్తింపు వచ్చింది.

స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం పోరాడిన యోధులారా! మీ త్యాగం వృధా కాదు!!

ప్రకాశం జిల్లా అమరవీరులు

మాదాల కోటయ్య: వీరిది మైనంపాడు గ్రామ సహకార సంఘానికి అధ్యక్షుడుగా ఉండి ఆదర్శవంతంగా పని చేశాడు. రహస్య దినాల్లో పార్టీ ముఖ్యులకు రక్షణ ఏర్పాట్లు చేశాడు. వడ్డీ వ్యాపారులకు, భూస్వాములకు వీరిపై కన్నెర్రబారింది. 1950 సెప్టెంబరు 13న పోలీసులు కాల్చి చంపారు.

మాదాల నర్సయ్య: కోటయ్యగారి సహచరుడుగా ఉన్నందున ఆయనతోపాటు కాల్చి చంపారు.

తిమ్మరాజు లక్ష్మీనారాయణ: వీరిది ఒంగోలు తాలూకా కొణికి గ్రామం, 1949-59లో పెద్ద యెత్తున జరిగిన సమ్మెకు నాయకత్వం వహించారు. రహస్య జీవితంలో స్వగ్రామంలోనే అరెస్టు చేయబడి కాల్చబడ్డారు.

వెంకటేశ్వరరావు: కనిగిరి తాలూకా

గుది కోటేశ్వరరావు: కొణికి గ్రామస్తులు. 1979 డిసెంబరు 15వ తేదీన భూస్వామ్య గూండాలచే హత్య చేయబడ్డారు.

"అనేక మంది వీరుల కుటుంబాలే నశించాయి. అందులో ఎవరో ఒకరిని ఎన్నుకోండి. మీ కొడుకో కూతురో అనుకొని ప్రేమించండి. భవిష్యత్తును మహోజ్వలం చేయడానికి ప్రాణత్యాగం చేసిన ఒక మహావీరుడుగా భావించి గర్వపడండి"

\- జ్యూలియస్ ఫ్యూజిక్

వ్యవసాయ కూలీల ఆదరణ చూరగొంటున్న ఉద్యమం

దడాల సుబ్బారావు
సిపిఎంజిల్లా కార్యదర్శి

1964లో తూర్పుగోదావరి జిల్లా సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శిగా కామ్రేడ్ ఇనుగంటి నారాయణరావు ఉన్నారు. కార్యదర్శివర్గంలో జి. ఎస్ బాలాజీదాస్, సాకా వెంకట్రావు, గంజి నాగేశ్వరరావు ప్రముఖపాత్ర వహించారు. 1964లో కపిలేశ్వరపురం జమిందార్ ఎస్.బి.పి.బి.కె. పట్టాభిరామారావు లంక భూముల కోసం పోరాటం సి.పి.ఎం. నాయకత్వాన ఉధృతంగా జరిగింది. పేద రైతులు కౌలుదార్లుగా వుండేవారు. వారు ఆ భూములను వశం చేసుకున్నారు. సాకా వెంకట్రావు, ఇళ్ళ చంద్రన్న ఈ భూ పోరాటంలో పోలీసుల నిర్బంధాలకు గురయ్యారు. 1965లో పాకిస్తాన్‌తో యుద్ధం సందర్భంగా16 నెలల పాటు బాలాజీదాస్‌ను హైదరాబాద్ చంచలగూడ జైలు, విశాఖపట్నం సెంట్రల్ జైలులో నిర్బంధించారు. కాకినాడ తాలూకాలో తాళ్ళరేవు అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలలో 1967లో శాసన సభ్యునిగా సాకా వెంకట్రావు ఎన్నికయ్యారు. 1972 సంవత్సరంలో ఇనుగంటి నారాయణారావు అనారోగ్య కారణాల వల్ల జిల్లా కార్యదర్శిగా రిలీవ్ అయ్యాక జి. ఎస్ . బాలాజీదాస్ ఆ స్థానానికి ఎన్నుకోబడ్డారు. రాజోలు తాలుకా సఖినేటిపల్లి ప్రాంతంలో రుద్రరాజు రామలింగరాజు లంక భూములను వ్యవసాయ కార్మికులు ఆక్రమించుకున్నారు. పోలీసు నిర్బంధాలను లెక్క చేయకుండా సి.పి.ఎం. నాయకత్వాన ఉద్యమం ఉధృతంగా జరిగింది. 1966లో కాకినాడ సర్వారాయ టెక్స్‌టైల్ మిల్లు 40 రోజుల సమ్మె పోరాటంలో ఆకలి మంటలతో ఉన్న కార్మికులకు సిపిఎం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించడం ఆఫీసు చుట్టుముట్టి కార్మికులకు న్యాయం జరిగేందుకు పార్టీ తరఫున కూడా పోరాడారు. ముమ్మడివరం ప్రాంతంలో వ్యవసాయ కార్మికుల వేతనాలు పెంచాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. 1970లో సిఐటియు రాష్ట్ర ప్రథమ మహాసభ రాజమండ్రిలో జరిగింది. 1974లో యు.టి.ఎఫ్. రాష్ట్ర తొలి మహాసభ రాజమండ్రిలో జరిగింది. ఇవి విజయవంతమవడానికి సిపిఎం సహాయ సహకారాలు అందించింది. 1970లో బి.టి. రణదివే రాజమండ్రి పేపర్ మిల్లులో సి.ఐ.టి.యు యూనియన్‌ను ప్రారంభించారు.

1983లో సర్వారాయ టెక్స్‌టైల్స్‌లో మేనేజ్‌మెంట్ తొత్తుయూనియన్ కాకుండా స్వతంత్రంగా యూనియన్ ఏర్పాటుచేసుకున్నందుకుగాను మేనేజ్‌మెంట్ యూనియన్ అధ్యక్షుడిని ఉద్యోగం నుంచి తొలగించింది. దానికి నిరసనగా తొలగించిన కార్మికుడిని ఉద్యోగంలోనికి తీసుకోవాలని, ఇతర ఆర్థిక పరమైన డిమాండ్లతో సిఐటియు నాయకత్వంలో కార్మికులు సమ్మెచేయడం జరిగింది. 105 రోజులపాటు ఈ సమ్మె జరిగింది. మేనేజ్‌మెంట్ కోటిరూపాయలు నష్టపోయింది. కాకినాడలోని మొత్తం కార్మికవర్గం ఆ కార్మికులకు అండగా నిలబడింది. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం యజమాన్యానికి అనుకూలంగా వ్యవహరించడంతో సమ్మె జయప్రదం కాలేదు. కానీ కాకినాడ కార్మికవర్గంలో ఒక నూతన ఉత్సాహం కలిగింది. సిఐటియు పట్ల కార్మికవర్గానికి ప్రగాఢవిశ్వాసం ఏర్పడింది. సమ్మెకాలంలో సిపిఎం సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పార్టీ పట్ల కార్మికవర్గంలో గట్టి విశ్వాసం ఏర్పడింది. 1993-97 సంవత్సరాలలో కోనసీమలో వ్యవసాయకార్మికులకు కనీస వేతనాలు అమలు లేకపోగా 15-20 రూపాయలు మాత్రమే మహిళాకార్మికులకు వేతనంగా ఇచ్చేవారు. అటువంటి సందర్భంలో పార్టీ సహకారంతో వ్యవసాయ కార్మికసంఘం నాలుగు సంవత్సరాలపాటు ఉవ్వెత్తున కూలిపోరాటాలు నిర్వహించి దాదాపు 100 గ్రామాల్లో సమ్మెలు ద్వారా, పోరాటాల ద్వారా కూలిపెంచుకోవడం జరిగింది. పోరాటాల్లో పాల్గొని నాయకత్వం వహిస్తున్న మహిళానాయకురాళ్ళపై కేసులుపెట్టి కోర్టుచుట్టూ తిప్పినప్పటికి మహిళలు జంకకుండా పోరాటాలకు నాయకత్వం వహించారు. దళితులు, వెనుకబడిన వర్గాలను సమీకరించడం ద్వారా పేదల మధ్య ఐక్యత చేకూర్చడం జరిగింది. కూలిపోరాటాలు ద్వారా ఆయా ప్రాంతాల్లో పార్టీ బాగా విస్తరించింది.

మానవాళి విముక్తి కొరకు ఎనలేని పోరుసల్పి ఒరిగిన వీరులారా విప్లవ జోహార్లు!!

తూర్పుగోదావరి జిల్లా అమరవీరులు

పెన్మత్స అనంతం: కొత్తపేట తాలూకా ర్యాలి గ్రామంలో జన్మించారు. 1937-42 వరకు జిల్లా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శిగానో లేక కార్యదర్శి వర్గ సభ్యులుగానో ఉండేవారు. తనకున్న యావదాస్తిని పార్టీకి ధారపోశారు. నిర్బంధ కాలంలో అజ్ఞాతవాసం గడిపారు. ద్రోహుల అచూకీ మూలంగా పోలీసులు పట్టుకుని 1950 సెప్టెంబర్ 21న సామర్లకోటవద్ద కాల్చి చంపేశారు.

సానబోయిన జగన్నాధం: జన్మస్థలం విశ్వేశ్వరాయపురం. 1950 మార్చిలో అరెస్టు చేయబడి,చిత్రహింసలకు గురియై పోలీసు క్యాంపులో కాల్చి వేయబడ్డారు.

కందికట్ల ఏసురత్నం: స్వగ్రామం రాజోలు తాలూకా బట్టెలంక. 75 సం॥ల వృద్ధ వ్యవసాయ కార్మికుడు. 1949లో కొట్టిచంపారు.

చింత సత్యనారాయణదాసు: స్వగ్రామం కొత్తపేట తాలూకా మందవల్లి. 1937లో కమ్యూనిస్టు పార్టీలో చేరి రైతు కూలీ ఉద్యమాలను నిర్మించారు. 1948లో జిల్లా పార్టీ కార్యదర్శిగా ఉంటూ అరెస్టు కాబడి రాజమండ్రి జైల్లో నిర్బంధించబడ్డారు. అదే సంవత్సరం డిసెంబరులో రాజమండ్రి జైలునుండి ఇంకో ఏడుగురితో తప్పించుకొన్నారు. మళ్ళీ 1949 జులైలో అరెస్టయి సేలం, కడలూరు జైళ్ళలో గడిపారు. 1950 మధ్యలో విడుదలయిన తర్వాత రహస్య జీవితం గడుపుతుండగా 1950 సెప్టెంబర్ 21న సామర్లకోట వద్ద అనంతంతో బాటు కాల్చి చంపారు.

దొంగా నరసింహమూర్తి: స్వగ్రామం గుడిమెల్లంక, 49 జూన్ 21న కాల్చి చంపారు.

కందికట్ల నాగభూషణం: రాజోలు తాలూకా అట్టడుగు వ్యవసాయకార్మిక కుటుంబంలో జన్మించారు. 1942లో అరెస్టయి ఒక సంవత్సరం కఠిన శిక్ష

పిఠాపురం, గొల్లప్రోలు, గండేపల్లి మండలాల్లో ప్రభుత్వం దళితులకు, వెనుకబడిన వర్గాల వారికి మిగులు భూములు పంచినా పట్టాలు పేదలచేతుల్లో వుండగా భూములు మాత్రం భూస్వాములే అనుభవిస్తున్నారు. ఇటువంటి భూ సమస్యలను తీసుకుని పార్టీ సహకారంతో వ్యవసాయకార్మికసంఘం ఆధ్వర్యంలో పెద్ద పోరాటం జరిగింది. దీనివల్ల పార్టీ ప్రజల్లోకి వెళ్ళడానికి మంచిఅవకాశాలు వచ్చాయి. 1996లో సంభవించిన పెనుతుఫాన్‌లో కోనసీమలో వ్యవసాయం, కొబ్బరితోటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ప్రభుత్వం ఇచ్చినప్పటికి వ్యవసాయకూలీలకు, ఇండ్లముందు కొబ్బరిచెట్లు విరిగిపోయిన వాటికి ఏమాత్రం నష్టపరిహారం ఇవ్వకపోవడంతో పార్టీ నాయకత్వం పలుసార్లు అమలాపురం ఆర్‌డిఓ కార్యాలయంముందు, కలెక్టర్ కార్యాలయం ముందు నష్టపరిహారం కోసం ధర్నా చేయడం జరిగింది. వచ్చిన గ్రాంటును పేదలకు నష్టపరిహారంగా ఇవ్వకుండా యానాం-ఎదుర్లంక బ్రిడ్జికి మళ్ళించడం జరిగింది. తుఫాన్ సమయంలో కల్లుగీత కార్మికులు తీవ్రంగా నష్టపోవడంతో పార్టీ, గీతకార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేయగా పార్టీ శాసనసభ నాయకత్వం సహకారంతో 5 లక్షల 23వేల రూపాయలు శిస్తు రద్దుచేయించడం జరిగింది. జిల్లాలో ఆర్‌అండ్‌బి రోడ్లకు ఇరువైపులా ఉన్న పిడబ్ల్యుడి కాలువగట్లపైన ఉన్న స్థలాల్లో భూస్వాములు కొబ్బరి చెట్లు వేసుకుని చెట్టు ఒక్కింటికి సంవత్సరానికి రూపాయి చొప్పున 99 సంవత్సరాలు లీజుకు తీసుకుని అక్రమంగా అనుభవిస్తున్నారు. ఈ లీజును రద్దుచేసి అర్హులైన భూమిలేని పేదలకు పంపిణీచేయాలని సిపిఎం ఆధ్వర్యంలో పలుసార్లు ఆందోళనా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. 1993లో ఉపాధ్యాయ ఉద్యమనేత వత్సవాయి సూర్యనారాయణరాజు మృతిచెందారు. అప్పుడు జరిగిన సంతాపసభలో ఆయన సతీమణి శ్రీమతి రాధారమణి తన మంగళ సూత్రాన్ని పార్టీకి విరాళంగా మోటూరు హనుమంతరావుకి అందచేయడం జరిగింది. జిల్లాలో కులవివక్షతకు వ్యతిరేకంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటి ఆధ్వర్యంలో గత రెండు సంవత్సరాలుగా అనేక రూపాల్లో పోరాటాలు జరిగాయి. ఈ సందర్భంగా పిఠాపురం మండలం గోకివాడ గ్రామంలో గత అనేక సంవత్సరాలుగా మంచినీటిచెరువులో దళితులను మంచినీటిని తోడుకోనివ్వడంలేదు. అదే విధంగా జగ్గంపేట మండలం రాయవరం గ్రామంలో ఒక హోటల్‌లో దళితులకు ప్రత్యేకంగా గ్లాసుపెట్టి టీ ఇచ్చేవారు. ఈ వివక్షకు వ్యతిరేకంగా దళితులను సమీకరించి చెరువులో నీరుతోడుకోవడం, దళితులను హోటల్‌లోకి తీసుకువెళ్ళి దళితులకు ప్రత్యేకంగా పెట్టిన గ్లాసును తీసివేసి వివక్షను లేకుండా చేయడం జరిగింది. ఈ సందర్భంగా దళితుల్లో కలిగిన ఉత్సాహం పార్టీపట్ల సానుభూతిని ఏర్పరిచింది. ఈ విధంగా దళితులు, వెనుకబడిన వర్గాల్లో పార్టీ పట్ల మంచిసానుభూతిఏర్పడింది. 2000 మే 28వ తేదీన విద్యుత్‌ఛార్జీలను పెంచుతూ రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యకు నిరసనగా జిల్లాలో పెద్దఎత్తున పోరాటాలు నిర్వహించడం జరిగింది. ధర్నాలు, రాస్తారోకోలు, ఘెరావ్‌లు, దిగ్బంధనం వంటి వినూత్న కార్యక్రమాల ద్వారా పార్టీ మిగతా వామపక్షపార్టీలను కలుపుకుని సమరశీలమైన పోరాటాలు నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రజానీకం గుండెల్లో సిపిఎం చెరగనిముద్రవేసుకుంది. పోరాటాల సందర్భంగా ప్రభుత్వం తీవ్ర నిర్బంధం ద్వారా అరెస్ట్‌లు చేయించింది. 2001లో ఆర్టీసీ కార్మికుల ఉద్యమంలో కూడా జిల్లాలో సిపిఎం, సిఐటియు కీలకపాత్ర వహించాయి. ఆర్టీసీ కార్మికులను ఐక్యంచేసి పోరాట పథం వైపు నడిపించాయి.

తూర్పుగోదావరి జిల్లా అమరవీరులు

అనుభవించారు. జైలు నుండి రాగానే వ్యవసాయ కార్మికోద్యమాన్ని పునరుద్ధరించి ముందుకు తీసుకెళ్లారు. 1948 జనవరి 30 గాంధీ హత్య సందర్భంగా విజయవాడలో అరస్టు చేసి కైకలూరు జైలుకి పంపారు. జైలునుండి తప్పించుకువచ్చి రహస్యజీవితం గడిపారు. 1950 ఆగస్టు 24న యానాంలో పట్టుకొని 26 తెల్లవారురఝామున కోరంగి పోలీసులచే కాల్చి చంపబడ్డారు.



గుర్రం వెంకటరెడ్డి: తీవ్ర నిర్బంధవిధానం సాగుతున్న 1948లో పార్టీలోకొచ్చారు. అంతకుపూర్వం సింగరేణి కాలరీస్‌లో పనిచేశారు. రాజోలు తాలూకాలో అనేక వ్యవసాయ కార్మిక సమ్మె పోరాటాలకు నాయకత్వం వహించారు. కేసుకు హాజరవుతుండగా దారిలో అరెస్టుచేసి మల్కిపురం పోలీసు క్యాంపులో కాల్చివేశారు.

డాక్టరు వీరయ్య: వీరిది శ్రీకాకుళం జిల్లా. 1934 కోటిపల్లిలో వైద్యవృత్తి ప్రారంభించారు. పల్లెకారులకు సహాయపడుతుండేవాడు. 1936లో కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో చేరారు. 1942లో రాజమండ్రికి నివాసం మార్చారు. 1949లో శ్రీకాకుళంజిల్లాలో రహస్య జీవితం గడుపుతూ ఒక రోజున పాముకాటుకు గురై మరణించారు.

బొమ్మన బసవరాజు: చేనేత కార్మిక కటుంబంలో పుట్టారు. 1950 మార్చి నెలాఖరున అరెస్టయ్యారు. జామీను మీద విడుదలైన తర్వాత వాయిదాకు రాగా అరెస్టుచేసి బొద్దులో కర్రపెట్టి తిప్పి రక్తం ధారాలయ్యేలా చిత్రహింసలు పెట్టి వదిలారు. ఆ చిత్రహింసల వల్ల 1950 ఆగస్టు 17న బలవన్మరణం పొందారు.

రాపాక సూర్యనారాయణ: స్వగ్రామం మోరి. వ్యవసాయ కార్మిక నాయకుడు. రాజమండ్రి జైల్లో చిత్రహింసలు పెట్టి చంపారు.

ఒక సానుభూతిపరుడు: రామేశ్వరం. దారుణంగా దెబ్బలు కొట్టి చంపారు.

తోరాటి లక్ష్మణమూర్తి: 1926 అక్టోబరు 13న జన్మించారు. 1942లో విద్యార్థిగా ఉంటూ విద్యార్థి ఉద్యమాభివృద్ధికి తోడ్పడ్డారు. 1945లో పార్టీలో కొచ్చారు. తెలంగాణాలో ఒక దళానికి నాయకత్వం వహించారు. 1952 ఎన్నికల అనంతరం వికారాబాద్ జిల్లాలో ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తుండగా అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు.

నండూరి సుబ్బారావు: అమలాపురం తాలూకా ప్రజా ఉద్యమాన్ని నిర్మించిన వారిలో ఒకరు. తాలూకా పార్టీ కార్యదర్శిగా పనిచేశారు. తన ఆస్తినంతా భూస్వాములు ధ్వంసంచేసి ఎన్నో ఇబ్బందులపాలు చేశారు. అయినా లెక్క చేయక పార్టీకి అంకితమయ్యారు. రహస్య జీవితం గడుపుతూ పోలీసులచే పట్టుబడి కాకినాడ తాలూకా గొప్పిరేవు వద్ద కాల్చి చంపబడ్డారు.

అల్లూరి బుచ్చి రామరాజు: 1945లో పార్టీలో చేరారు. కొంత ఆస్తి అమ్మి పార్టీ కిచ్చారు. 1940లో తప్పుడు కేసులో ఇరికించబడ్డారు. అర్ధరాత్రి నిద్రలో ఉండగా పోలీసులు పట్టుకెళ్ళి రహస్యాలు చెప్పమని చిత్రహింసలు పెట్టి పాశర్లపూడివద్ద కొండమ్మ చింతకు కట్టి క్రూరంగా కాల్చిచంపారు.

గుబ్బల నరసింహమూర్తి: పార్టీతో సంబంధం లేకపోయినా గుర్రం వెంకటరెడ్డితో బాటు 1950 జూన్ 21న దిండిలో కాల్చి చంపబడ్డారు.

అనపర్తి రామన్న: జన్మస్థలం ఏడిద గ్రామం. వ్యవసాయ కార్మిక ఉద్యమంలో ప్రధాన పాత్ర వహించారు. 1948-49లో ప్రభుత్వం సాగించిన హింసలకు గురయ్యారు. ఏడిద మునసబు కేసుతో సంబంధం ఉన్నట్లు ఆరోపించి 51 మార్చిలో రాజమండ్రి జైల్లో ఉరితీశారు.

తూర్పుగోదావరి జిల్లా అమరవీరులు

1982 తర్వాత మరణించిన నాయకులు

గంజి నాగేశ్వరరావు

గంజి నాగేశ్వరరావు 1917లో తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండలం కడలి గ్రామంలో జన్మించారు. 1991 మే 16వ తేదీన మృతిచెందారు. ఆయన భార్యపేరు శాంతరత్నం. ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గంజి నాగేశ్వరరావు అనేక కూలిపోరాట ఉద్యమాలు నడిపారు. ఈయన ఎస్ఎస్ఎల్సి చదివారు. రాజోలు, నగరం ద్విసభ్య శాసనసభకు ఎమ్మెల్యేగా 1952లో ఎన్నికయ్యారు. శాసనసభకు రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికై పనిచేశారు. స్వాతంత్ర్యానికి ముందు 4 సంవత్సరాలు జైలులో ఉన్నారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులుగా, సిపిఎం జిల్లా కమిటి సభ్యులుగా పనిచేశారు. 1956లో బంజరుభూముల చట్టాన్ని ఈయన ప్రతిపాదించగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చట్టాన్ని అమలు పరిచింది. జైలులో ఉన్నప్పుడు జైళ్ళలో కనీస సౌకర్యాలు కల్పించాలని బ్రిటీష్‌ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపారు. ఈయన కందికట్ల నాగభూషణం, గుర్రం వెంకటరెడ్డిల వంటి పోరాట యోధుల సమకాలికుడు.

వత్సవాయి సూర్యనారాయణరాజు

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడిగా పనిచేసిన వత్సవాయి సూర్యనారాయణరాజు 1940ఆగస్టు 20వ తేదీన పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం తాలూకా చినమల్లాం గ్రామంలో జన్మించారు. ఈయన తల్లిదండ్రులు వెంకటమాచిరాజు, జానికమ్మలు. వామపక్ష భావాల పట్ల ఆకర్షితులయ్యారు. విద్యార్థి ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. హైస్కూలు చదువు తరువాత ఇల్లు చేరిన రాజు గ్రామంలోని వ్యవసాయ కూలీలను సమీకరించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించారు. అస్పృశ్యులకు ఆలయ ప్రవేశం కల్పించారు. సినిమాహాలులో పనిచేస్తూ కార్మికులను సమీకరించి యూనియన్ ఏర్పాటుచేశారు. సంప్రదాయ పద్ధతులను తిరస్కరించి రాధామణిని వివాహం చేసుకున్నారు. మెట్రిక్యులేషన్ తర్వాత ఏలూరులో సెకండరీ గ్రేడ్ ట్రైనింగ్ పూర్తిచేసి 1964లో తూర్పుగోదావరి జిల్లా అమలాపురంలో మున్సిపల్ టీచర్‌గా ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. ఉపాధ్యాయ ఉద్యమంలో కార్యకర్తగా ప్రవేశించిన రాజు ఆ తర్వాత యుటిఎఫ్ సంస్థాపక నాయకుల్లో అగ్రగణ్యులయ్యారు. కార్మిక, వ్యవసాయ, కార్మిక, రైతు, విద్యార్థి, మహిళా సంఘాలతోను, ఎన్జీవో, బ్యాంక్, ఎల్ఐసి లాంటి ఉద్యోగ సంఘాలతో మంచి సంబంధాలు వుండేవి. అమలాపురం ఎంప్లాయీస్‌హోమ్‌ను సమకూర్చడంలోను, జిల్లాకేంద్రమైన కాకినాడలో ఉపాధ్యాయ ఉద్యమ భవనానికి ఆర్థిక వనరులు సేకరించడంలో అపార కృషిచేశారు. 1976 నవంబర్ 26 నుండి 1977 ఏప్రిల్ 1వ తేదీ వరకు రాజమండ్రిలో జైలుశిక్ష అనుభవించారు. 1990 నుండి ఆరోగ్యం క్రమంగా క్షీణించడంతో వత్సవాయి సూర్యనారాయణరాజు 1993 మార్చి 26వ తేదీన అమలాపురంలో తుది శ్వాసవిడిచారు. ఈయన స్మృతి చిహ్నంగా కాకినాడలో వత్సవాయి సూర్యనారాయణరాజు టీచర్స్‌హోమ్‌పేరున రెండస్థుల భవనం నిర్మించారు.

మునగాల పరగణా అమరవీరులు

(53వ పేజీ తరువాయి)

షంగాల మీనయ్య: స్వగ్రామం విజయరాఘవాపురం. 48 మార్చిలో గుంజలూరులో బంధువుల యింటికి వెళ్ళగా తెలంగాణా పోలీసులు అరెస్టుచేసి క్రూరంగా హింసించి చంపారు.

కొల్లు భద్రయ్య: జగన్నాధపురం స్వగ్రామం. హైస్కూలు చదువుకై కాటూరులో ఉండగా 49లో మునగాల పోలీసులు అరెస్టుచేసి తీసుకు వెళ్ళి హింసించి కాల్చిచంపారు. అప్పటికి ఆ బాలుని వయసు 14 ఏళ్లు.

సీమగురవయ్య: జగన్నాధపురం స్వగ్రామం. కలుకోవలో ఈనాం భూముల పోరాటంలో పోలీసుల కాల్పులకు మరణించారు.

సుంకర వెంకటప్పయ్య: విజయరాఘవపురం రైతు, దళంలోచేరి పలు పోరాటాల్లో పాల్గొన్నారు. 49లో మాధవవరం దగ్గర పోలీసులీయన్ని అరెస్టు చేసి, చిత్రహింసల పాల్జేసి, కాల్చేశారు.

సుంకర వెంకటప్పయ్య: విజయరాఘవపురం రైతు. దళంలోచేరి పలు పోరాటాల్లో పాల్గొన్నారు. 49లో మాధవవరం దగ్గర పోలీసులీయన్ని అరెస్టు చేసి, చిత్రహింసల పాల్జేసి, కాల్చేశారు.

సోమిరెడ్డి జగ్గయ్య: నరసింహుగూడెం రైతు. గెరిల్లా దళాల్లో 48లో చేరారు. సెప్టెంబరులో తెలంగాణాలో యూనియన్ సైన్యాలు పట్టుకొని కాల్చి చంపాయి.

కేశబోయిన పెదముత్తయ్య: 49లో పోలీసులు అరెస్టుచేసి హింసించి, కాల్చి చంపారు.

గింజలూరి నరసయ్య: జగన్నాధపురం హరిజనుడు. 1949లో పోలీసులు పట్టుకుని చిత్రహింసలు పెట్టి కాల్చి చంపారు. వయసు 17 సం॥లు

బండారు వెంకయ్య: నరసింహులగూడెం జన్మస్థలం. 48లో సాయుధ దళాలలో చేరి పలు పోరాటాల్లో పాల్గొన్నారు. 1949లో తెలంగాణా సరిహద్దుల్లో పోలీసులచే చంపబడ్డారు.

గద్దల పుల్లయ్య: జగన్నాధపురం గ్రామస్థుడు, దళంలోచేరిన ఈయన్ని 49లో పోలీసులు అరెస్టుచేసి కాల్చి చంపారు.

కేశబోయిన ముత్తయ్య: జగ్గయ్యపేట తాలూకా జగన్నాధపురం జన్మస్థలం. 50 ఫిబ్రవరి 12న తెలంగాణా సరిహద్దుల్లో పోలీసులతో జరిగిన కాల్పుల్లో వీరమరణం పొందారు.

పూసపాటి రాములు: కరివరాల గ్రామ నివాసి. సాయుధదళాలలోచేరిన ఈయన్ని 1949లో తెలంగాణా సరిహద్దుల్లో పట్టుకొని కాంగ్రెస్ వలంటీర్లు కాల్చిచంపారు.

పోటు గోపయ్య: రంగాపురం

కాగితాల బుచ్చయ్య: జగన్నాధపురం వాస్తవ్యులు. 49లో తెలంగాణా సరిహద్దులో కాంగ్రెస్ వలంటీర్లు పట్టుకొని కాల్చి చంపారు.

గింజలూరి పిచ్చయ్య: జగన్నాధపురం. 49లో అరెస్టుచేసి చిత్రహింసలు పెట్టి పోలీసులు కాల్చి చంపారు.

వెంపటి వీరమల్లు: తుమ్మలపల్లి స్వగ్రామం. దళంలోచేరి 48 వేసవిలో జ్వరంతో ఉండగా తెలంగాణా కాంగ్రెస్ వలంటీర్లు పట్టుకొని కాల్చి చంపారు.

కొల్లు ముత్తయ్య: జగన్నాధపురం

తూము రామయ్య: సర్వారం

గద్దం ముత్యాలు: నల్లబండగూడెం

గద్దాల నరసయ్య: గుల్ల అమరయ్య: జెర్రిపోతులగూడెం

పందిరి నర్సయ్య: మాతంగి మట్టయ్య: తోట రాములు:

పై ముగ్గురు జెండా ప్రతిష్ఠాపనకు బేతవోలు వెళ్ళినపుడు పోలీసులుకాల్పులకు బలయ్యారు.

ఎస్.పున్నయ్య: అంజలిపురం. యూనియన్ సైన్యాల తీవ్ర దాడుల తర్వాత పార్టీ సంబంధాలకై యత్నిస్తుండగా స్వగ్రామంలోనే మిలటరీ పట్టుకొని హింసించి, చివరికి కాల్చి చంపేసింది.

జగన్నాధాచారి: జైలు నుండి తీసుకెళ్ళి కాల్చి చంపారు.

పేర్లు లభ్యంగాని మరో 15 మంది చనిపోయారు.

భూపోరాటాలతో రాటుదేలిన సిపిఎం

డిజి నరసింహారావు
సిపిఎం జిల్లా కార్యదర్శి

రంగారెడ్డి జిల్లా హైదరాబాద్ చుట్టూ విస్తరించి ఉంది. హైదరాబాద్ విస్తరణ అంటే పూర్తిగా రంగారెడ్డి జిల్లాలోనే సాగుతున్నది. జనాభా రికార్డు స్థాయిలో పెరుగుతున్నది. వ్యవసాయం ప్రధానంగా భూస్వాముల చేతుల్లోనే ఉండిపోయింది. వందల ఎకరాలు అగ్రవర్ణాల స్వంతంగా ఉన్నాయి. ప్రస్తుతం విస్తరణతో ఈ భూముల విలువలు విపరీతంగా పెరిగిపోవడంతో భూస్వాములు మరింత ధనవంతులవుతున్నారు. భూమి లేని నిరుపేదల కోసం సిపిఎం పోరాటాలను ఉధృతం చేసి కొన్ని ప్రాంతాల్లో విజయం సాధించడంతో పాటు ఆ భూములను భూమిలేని నిరుపేదలకు ఇప్పించడానికి పోరాటాలు చేసింది. 1973లో వచ్చిన భూ సంస్కరణలు చట్టం 1975లో అమలు జరపడంతో ఇంతకాలం భూములున్న భూస్వాములు అమ్మి సొమ్ము చేసుకోవడం, బినామి పేర్లతో తప్పుడు పత్రాలు సృష్టించడం జరిగింది. భూ సంస్కరణలు అమలు జరపడంలో పాలకుల చిత్తశుద్ధి ఎంతో తేలిపోయింది.

1990లో భారత కమ్యూనిస్టు పార్టీ(మార్క్సిస్టు) ఆధ్వర్యంలో భూపోరాటం సాగింది. అపుడు రికార్డు ద్వారా భూములు అనుభవిస్తున్న భూస్వాముల వద్ద నుంచి భూములు స్వాధీనం చేసుకోవాలని సిపిఎం పిలుపు నిచ్చింది. ఈ పోరాటం 35 గ్రామాల్లో సాగింది. ఆయా గ్రామాల్లో భూములను గుర్తించి జెండాలను పాతడం జరిగింది. తదనంతరం భూములు స్వాధీనం చేసుకున్నారు. పొల్కంపల్లి భూముల్లో జెండాలు పాతడంలో రాష్ట్ర కార్యదర్శి బి.వి.రాఘవులు పాల్గొన్నారు. ప్రభుత్వం గ్రామంలో 144 సెక్షన్ విధించి అడ్డుకోవాలని ప్రయత్నించి జెండానాటిని భూమిని స్వాధీనం చేసుకున్నారు. తాడిపర్తి భూములలో జెండాను వాటిని స్వాధీనం చేసుకున్నాం. పెద్దతుండ్లలో బినామి భూములను స్వాధీనం చేసుకొని సాగు చేస్తున్న 98 ఎకరాలకు పోరాటం సాగింది. గుమ్మడివెల్లి బినామి భూములను పేదలకు పంచడానికి నిర్వహించిన పోరాటాల్లో పాటూరి రామయ్య, వి.శ్రీనివాస్‌రావు, మధు స్వయంగా పాల్గొన్నారు. మిగులు భూములను స్వాధీనం చేసుకుని సాగుచేసుకుంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలంటూ పార్టీ నాయకత్వంలో పెద్ద పోరాటాలు కొనసాగాయి. అయితే కొంత మంది స్వార్థ రాజకీయ నాయకులు స్థానికులు, స్థానికేతరులు మధ్య వివాదం లేపి భూములను దున్ననీయకుండా కుతంత్రాల నడుమ భూమి బీడుగా మారింది. నేదురునూరులో భూస్వాములను నుంచి భూములు స్వాధీనం చేసుకొని వాటిని పేదలకు పంపిణీ చేయడంతో పాటు వారికి పట్టాలు దక్కేలా సిపిఎం పోరాడింది. బెబడిగూడెం, గూడురులో మిగులు భూమి పేదలకు ఇవ్వాలని పోరాటం సాగింది. బెబడి గూడ గ్రామంలో జరిగిన పోరాటంలో కేంద్ర కమిటీ సభ్యులు కొరటాల సత్యనారాయణ పాల్గొన్నారు. పులిమామిడి, యాచారం తాడిపర్తి గ్రామంలో భూములకు ఇచ్చిన లావుని సర్టిఫికేట్‌లను రద్దు చేయించి పేదలకు పంపిణీ చేయించడంలో సిపిఎం అగ్రభాగాన నిలబడింది. ధర్మన్నగూడలో 32 ఎకరాల భూమి, యతారంపేటలో 11 ఎకరాలు, ఆరుట్ల గ్రామంలో భూమి కోసం సాగిన పోరాటంలో ఆనంగళు దానయ్య, ఆనంగళ్లు పోచయ్య ప్రాణాలు కొల్పోయినా నిరుపేదలు 360 ఎకరాల భూమిని సాధించుకున్నారు. మంచాల మండలంలో 2500 ఎకరాల భూములు జాపాల, రంగాపురం, చీదేడు తదితర గ్రామాల్లో పేదలు సాగు చేసుకుంటున్నారు. జాపాల గ్రామంలో పార్టీ నాయకత్వంలో 12 సంవత్సరాలు చెట్లను నాటాయని దీనితో విలువైన కలప పెరిగింది. జిల్లాలో గొర్రెలు, మేకలను పెంచే పెంపకం దార్ల సమస్యపై కృషి జరిగింది. ప్రభుత్వ భూములలో తుమ్మ చెట్లను మేపుకునే హక్కు వారికి ఉందని దీన్ని హరించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను జిల్లాలో పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తూ పోరాటాలు చేస్తున్నది. 18 గ్రామాల్లో నిరుపేదలకు ఇళ్ల స్థలాలను పార్టీ నాయకత్వంలో పేదలు సాధించుకున్నారు.

నా నెచ్చెలి ఆశించిన నవ్య జగతి నా లక్ష్యం

రంగారెడ్డి జిల్లా అమరవీరులు

దోమా నారాయణరెడ్డి: మంచాల - దళ సభ్యుడు

మరో ఇద్దరు: గెరిల్లాలు లింగంపల్లి పటేలును కాల్చిచంపివేసిన అనంతరం కాల్చి చంపబడ్డారు.

కందికంటి జగ్గయ్య: అనంతారం : వైద్య వృత్తి, గ్రామ నాయకుడు. జూలూరు భూస్వాముల ఫిర్యాదుపై కాల్చి చంపబడ్డారు.

గంటు హనుమంతు: నోముల: పై ఘటనలోనే కాల్చి చంపారు

చంద్రయ్య: మైలారం-దళ సభ్యుడు : వ్యవసాయ కార్మిక సమ్మె సందర్భంగా అరెస్టు చేసి ఆరుట్ల క్యాంపులో కాల్చి చంపారు. బూద రాములుతో సహా

మరి నలుగురు

గునుకుల సోమయ్య:

గునుకుల మల్లయ్య:

చెన్నారెడ్డిగూడెం ఎల్లమ్మ తండాకు చెందిన గొల్ల సోదరులు. భూస్వాముల నుండి తమ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నందుకుగాను ఆరుట్ల క్యాంపులో కాల్చి చంపారు.

డప్పు దేవులు: చెన్నారెడ్డిగూడెం లంబాడీ పాలేరు.

బద్ద నారాయణ: కొండమణుగు వ్యవసాయ కార్మిక కామ్రేడ్. అనేక సమ్మెలకు నాయకత్వం వహించారు. 1950 డిసెంబరు 8న కాల్చి చంపారు.

పంజాల నరసింహం: కొండమణుగు

మైసయ్య : చెవికొండ-1950 నవంబరు 18న

తిరపతయ్య - సలాభానపురం

లంబాడీ సోములు: గౌరల్లి - పోలీసు క్యాంపులోకి కరపత్రాలు వేసినందుకు గాను చంపివేశారు.

పెద్దయ్య:

బక్కయ్య:

బక్కయ్య తండ్రి: గడ్డమల్కాపురం

ముగ్గురు హరిజనులు: పలపలపాడు-కాల్చి చంపబడ్డారు.

ఒకరు: తాటిపలి

ఒకరు: చింతాళ్ల - భూస్వాముల ప్రోద్బలంతో కాల్చివేయబడ్డారు.

రామయ్య:

బాలయ్య:

సంగయ్య: వికారాబాద్ ప్రాంతం అన్యాక్రాంత భూములను తిరిగి స్వాధీనం చేసుకున్నందుకుగాను కాల్చి చంపేయబడ్డారు.

లక్ష్మన్న (టి.లక్ష్మణమూర్తి): రామచంద్రపురం తాలూకా విద్యార్థి కార్యకర్త, ఆర్గనైజరు, వికారాబాద్ ప్రాంతంలోకి తప్పుకున్నాడు. చెట్టుకుకట్టి, చిత్రహింసలకు గురిచేసి, తర్వాత కాల్చిచంపారు.

పిచ్చిరెడ్డి: గురజ-విద్యార్థి, ఇబ్రహీంపట్నం తాలూకాలో ఆర్గనైజరు. కొత్తూరులో కాల్చి చంపారు.

కొమరయ్య: హైద్రాబాద్ నగరం. విద్యార్థి నాయకుడు.

గణపతి: హైద్రాబాదు నగరం - మల్లయ్య అనే పేరుతో వ్యవహరిస్తుండేవారు.

(తరువాయి. 87వ పేజీలో)

తీవ్ర నిర్బంధాలనధిగమిస్తున్న ఉద్యమం

వనగంటి ఈశ్వర్
సిపిఎం జిల్లా కార్యదర్శి

కార్మికుల, కర్షకుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటాలు చేస్తున్న సిపిఐ(ఎం) మహబూబ్‌నగర్ జిల్లాలో అంచెలంచెలుగా ఉద్యమాన్ని విస్తరించుకొంటోంది. భారత్-చైనా యుద్ధ సందర్భంగా జాతీయ భద్రతా చట్టం కింద జిల్లాకు చెందిన ఏడుగురిని నిర్బంధించారు. నిర్బంధానికి గురయిన వారిలో బాలకిష్టయ్యగౌడ్, కె.కిష్టయ్య, లింగోజీరావు, గోవిందస్వామి, సంపత్‌రావు, శ్రీనివాసరావు, శ్రీహరి వున్నారు. 1967లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో మహబూబ్‌నగర్, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజక వర్గాలనుండి సిపిఎం తరుపున తొలిసారిగా పోటీచేశారు. వనపర్తి నియోజక వర్గంనుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. 1970లో పార్టీ పునర్నిర్మాణం జరిగింది. వనపర్తి కేంద్రంగా జడ్చర్ల, మహబూబ్‌నగర్, కొల్లాపూర్, ప్రాంతంలో విద్యార్థి సంఘంగా(ఎస్ఎఫ్ఐ) ఏర్పడి క్రమంగా జిల్లావ్యాప్త ఉద్యమం ఏర్పడింది. ఎమర్జెన్సీ కాలంలో 1975 నుండి 77 వరకు 18 నెలల పాటు కార్యక్రమాల్లో స్థబ్దత ఏర్పడింది. అనంతరం విద్యార్థి సంఘం బలపడి యువజనసంఘంగా ఏర్పడింది. 1977లో వనపర్తిలో జరిగిన మహాసభల తర్వాత పార్టీ కార్యక్రమాలు విస్తరించాయి. 1985లో జిల్లాలో భయంకరమైన కరువు ఏర్పడింది. ఆకలిచావులు సంభవించాయి. 18 మంది బలయ్యారు. అప్పటి ముఖ్యమంత్రి ఎన్‌టి.రామావు పెబ్బేరు మండలం గుమ్మడంలో చనిపోయిన వారి కుటుంబసభ్యులను పరామర్శించడానికి వచ్చిన సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో ఘెరావ్ చేసి సమస్య తీవ్రతను గుర్తుచేశారు. ప్రభుత్వం స్పందించక పోవడంతో ఆకలి చావులను అదుపుచేసేందుకు పార్టీ ఆధ్వర్యంలో గంజికేంద్రాలు నిర్వహించి 20 గ్రామాల్లో తొమ్మిదినెలల పాటు ప్రజల ఆకలి తీర్చారు. కరువు పరిష్కారానికి ధర్నాలు ప్రదర్శనలు చేసి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. 2000 లో కూడా కరువు సమస్య తీవ్రమైంది. రాష్ట్రకమిటీ సహకారంతో 58 గ్రామాల్లో రెండు నెలల పాటు అంబలికేంద్రాలు నిర్వహించారు. 2001లో ఆరు కేంద్రాల్లో రెండునెలల పాటు అంబలికేంద్రాలు ఏర్పాటు చేశారు. దాంతో జిల్లాలో 10వేల మందికి పెన్షన్లు ఇచ్చారు. పశువులకు 20 లారీల మేతను ఉచితంగా పంచారు. అప్పులు మాఫీ చేశారు. భూపోరాటంలో భాగంగా 200 గ్రామాల్లో సర్వేచేసి సీలింగ్, గైరాన్, పోరంబోకు , లావోని భూములను దాదాపు 24 వేల ఎకరాలు పెత్తందారుల కబ్జానుండి బయటకు తీసి ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. మూడు వేలమందితో హైదరాబాద్‌లో ప్రదర్శన చేసి ముఖ్యమంత్రికి వినతిపత్రం సమర్పించారు. అందుకు ఎన్‌టిరామారావు స్పందించి సిపిఎం పెట్టిన దరఖాస్తులను పరిశీలించి సర్వేచేయాలని కలెక్టర్‌కు ఆదేశాలు జారీచేశారు. కొన్నిగ్రామాల్లో భూములు పంచని చోట ఎర్రజెండాపాతి పేదలకు పంచేందుకు కృషిచేశారు. అఖిల భారత కిసాన్‌సభ పిలుపు మేరకు జిల్లాలో 1989 మే27న వనపర్తిలో భూసదస్సు జరిగింది. కొల్లాపూర్ డివిజన్‌లో 80 గ్రామాలలో 13వేల

నా యోధుడు నడిచినట్టి బాటలోనే నా పయనం!

మహబూబ్‌నగర్ జిల్లా అమరవీరులు



ఎం.ఏ. రహీం: అచ్చంపేట డివిజన్ బొమ్మన్‌పల్లి గ్రామంలో ఉపాధ్యాయ కుటుంబంలో జన్మించిన ఎం.ఏ. రహీం పదోతరగతి వరకు చదివారు. డివైఎఫ్ఐ పతాకం కింద యువకులను సమీకరిస్తూ అనతికాలంలో డివిజన్ నాయకుడుగా ఎదిగారు. సంఘ కార్యక్రమాలను చురుకుగా చేస్తూ ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారు. 1990 నవంబర్ నాలుగున ఐనోలులో జరిగిన డివైఎఫ్ఐ డివిజన్ మహాసభలో కార్యదర్శిగా ఎన్నికయ్యారు. నవంబర్ తొమ్మిదిన అర్ధరాత్రి నక్సల్స్ రహీంపై ఆకస్మికంగాచేసి పరమ కిరాతకంగా ఎ.కె.47 గన్‌తో కాల్చి గొడ్డళ్లతో నరికారు. చిత్రహింసలు పెట్టి చంపారు. పదిన వేలాది మంది సమక్షంలో రహీం అంత్యక్రియలు జరిగాయి.

ఎస్.నర్సింహ్మా: కొల్లాపూర్ డివిజన్ వీపనగండ్ల గ్రామంలో జన్మించిన ఎస్.నర్సింహ్మా 1991 ఫిబ్రవరి 22న రాత్రి కిరాతక నక్సల్స్ బాంబుదాడిలో ప్రాణాలు వదిలాడు. పెబ్బేరులో ఇంటర్ చదువుతున్న కాలంలో మతోన్మాద ఎబివిపి గుండాలను ధైర్యంగా ఎదిరించి విద్యార్థులను చేరదీసి ఎస్ఎఫ్ఐ ఉద్యమాన్ని నిర్మించారు. కర్నూలులో బిఎ చదువుతూ ఎస్.ఎఫ్.ఐ. నాయకునిగా పని చేశాడు. వీపనగండ్లలో పార్టీ కార్యకర్తగా చురుకుగా పని చేశాడు. 21సంవత్సరాల వయస్సులో అమరుడైన యువకిషోరం అందరికీ ఆదర్శప్రాయుడైనాడు.

పాటు అంతయ్య: డివైఎఫ్ఐ యువజన ఉద్యమానికి ఊపిరి పోసిన పాటు అంతయ్య 1963 సెప్టెంబర్ 14న అచ్చంపేట డివిజన్ సింగారంలో జన్మించారు. పదవ తరగతి దాకా చదివారు. పార్టీ డివిజన్ కార్యదర్శి బి.రాచంద్రారెడ్డి ప్రోత్సాహంతో పార్టీలోకి ప్రవేశించారు. చివరిదాకా పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగా పనిచేసిన అంతయ్యను 1992 జూన్ 29న నక్సల్స్ అతికిరాతకంగా హత్య చేశారు.

పర్వతాలు: అచ్చంపేట మండలం ఐనోలు గ్రామంలో 1962లో జన్మించిన పర్వతాలను 1996లో సుధాకర్‌రెడ్డితోపాటు చిత్రహింసలకు గురిచేశారు. తిరిగి 2001 జూన్ 12న నక్సల్స్ కాల్చి చంపారు.

సుధాకర్‌రెడ్డి: అచ్చంపేట మండలం ఐనోలు గ్రామంలో జన్మించిన సుధాకర్‌రెడ్డిని 1996లో పోలీస్ ఇన్ఫార్మర్‌నే నెపంతో నక్సల్స్ చిత్రహింసలు పెట్టి చంపారు.

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు



ఎం.చంద్రమౌళి: ఎ.చంద్రమౌళి జిల్లా ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు. ఉపాధ్యాయవృత్తికి రాజీనామా చేసి విప్లవ ఆశయానికి అంకితమై పార్టీ పూర్తికాలం కార్యకర్తగా వచ్చారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడుగా బాధ్యతలు నిర్వహించారు. 1938 అక్టోబర్ 25న జన్మించిన చంద్రమౌళి 1989 మే 19న అచ్చంపేటలో గుండెపోటుతో చనిపోయారు. ఉపాధ్యాయరంగం, భవన నిర్మాణరంగంలో, పార్టీ నిర్మాణం కోసం నిరంతర కృషి చేశారు.

ఆశీర్వాదం: ఆశీర్వాదం జిల్లా పార్టీ పునర్నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారు. ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితం గడిపారు. అనంతరం హైదరాబాద్‌లో పార్టీ పూర్తికాలం కార్యకర్తగా పనిచేశాడు. 1977 నుండి 1983 వరకు హైదరాబాద్‌లో ఉన్నారు. అనారోగ్యం కారణంగా వనపర్తికి వచ్చారు. తర్వాత న్యాయవాదవృత్తిని చేపట్టి పార్టీకోసం చివరిదాకా పనిచేశారు. 1947 అక్టోబర్ నాలుగున జన్మించిన ఆశీర్వాదం 2000 ఏప్రిల్ 15న అనారోగ్యంతో మరణించారు.

కరపత్రాలు ముద్రించి నాలుగు రోజులు జీపుజాతా నిర్వహించి ప్రచారం చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సదస్సుకు వేలాదిమంది హాజరయ్యారు. భూసమస్యలపైవేలాది దరఖాస్తులు వచ్చాయి. ఏడు భూపోరాట కేంద్రాలుగా ఎంచుకుని మూడు కేంద్రాల్లో భూమిదున్ని 26 ఎకరాలు స్వాధీనం చేసుకొన్నారు. గైరాన్ భూమి సర్వేచేసి పంచాలని ఆమనగల్లు మండలంలో వందలాదిమందితో ధర్నా చేశారు. కల్వకుర్తిలో ప్రదర్శన ధర్నా చేశారు. 1990లో గట్టుఇప్పలపల్లిలో భూసదస్సు నిర్వహించారు. పదిగ్రామాలనుండి వేలాదిమంది సదస్సులో పాల్గొన్నారు. మేడే సందర్భంగా మహబూబ్‌నగర్‌లో భారీ ప్రదర్శన నిర్వహించారు. భూసమస్యలపై ధరఖాస్తులతో వేలాదిమంది పాల్గొన్నారు. 12 వేల ఎకరాల భూసమస్య ముందుకొచ్చింది. కల్వకర్తి మండలం చౌదరిపల్లిలో వంద ఎకరాలగైరాన్ భూమి పట్టాలున్న పేదలకు దక్కాలని పోరాటం చేశారు. భూస్వాములు పోలీసులతో కుమ్మక్కై 39మంది పార్టీ కార్యకర్తలపై అక్రమకేసులు బనాయించారు. 1991 జూన్‌లో వనపర్తి డివిజన్ రియినూపేట గ్రామంలో భూస్వాభూస్వామి అక్రమణలో వున్న ఐదెకరాల తరిభూమిని పార్టీ నాయకత్వాన పేద దళితులు సాధించుకున్నారు. భూస్వాములు, పోలీసుల ప్రయత్నాలు ఫలించలేదు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో 40 మంది పేదలకు 40 ఎకరాల భూమికి పట్టా ఇప్పించారు. రంగాపూర్ గ్రామంలో 80 మందికి 23 ఎకరాల భూమిని పట్టాలు ఇప్పించారు. జిల్లాలో ఈసందర్భంగా 24 గ్రామాలలో 394 మంది కార్యకర్తలపై అక్రమంగా 33 కేసులు బనాయించారు. ఈక్రమంలో పార్టీ కార్యకర్తలపై దాడులు నిర్బంధాలు పెరిగాయి. ప్రధానంగా నక్సల్స్ దాడులు పెరిగాయి. 16మండలాల్లో 45 గ్రామాల్లో 15,565 ఎకరాల భూసమస్య ముందుకు వచ్చింది.

కూలిపోరాటాలు: జిల్లాలో శ్రమదోపిడీకి గురవుతున్న కూలీల తరుపున కూలిపెంచాలనీ, శ్రమకు తగిన ఫలితం ఇవ్వాలనీ పోరాటాలు చేసి కూలిరేట్లు పెంచారు. ప్రధానంగా 1996లో మూడు రోజుల పాటు కూలినాటిక, పాటలశిక్షణ ఇచ్చారు. కొల్లాపూర్, అచ్చంపేట, వనపర్తి, కొత్తకోటలలో 205 మందితో వర్క్ షాపు నిర్వహించారు. 35 గ్రామలనుండి కూలీలు హాజరయ్యారు. ఆతర్వాత నిర్వహించిన కూలి పోరాటాల ఫలితంగా 12 రూపాయల నుండి 15 రూపాయలకు, 15 రూపాయలనుండి 20 రూపాయలకు కూలిరేట్లు పెంచారు. కొండనాగుల, పోలిశెట్టిపల్లి గ్రామాల్లో 10 రోజులు కార్యకర్తలు సర్వే చేశారు. 1996లో ఖమ్మం జిల్లాలో జరిగిన అఖిలభారత మహాసభకు జిల్లానుండి 740 మందిని సమీకరించారు. 1986, 87, 89 సంవత్సరాలలో జూరాల , భీమా, ప్రాజెక్టులను పూర్తిచేయాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. అసంఘటిత రంగ కార్మికులను ఏకంచేసి 1995లో నాలుగువేల మందితో జిల్లాకేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో పలు పోరాలాలు నిర్వహించిన ఫలితంగా జిటిఎన్, సూర్యజ్యోతి పరిశ్రమల్లో గుర్తింపు సంఘంగా.వుంది. అమిత్ కిటన్‌మిల్లులో కొత్తగా సంబంధాలు వచ్చాయి. జిల్లాలోని ఎనిమిది ఆర్టీసీ డిపోలకు గాను ఆరు డిపోలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇటీవల 24 రోజుల సమ్మెలో ఎస్‌డబ్ల్యుఎఫ్, సిఐటియులకు మంచిగుర్తింపు వచ్చింది. గ్రామపంచాయతీ కార్మికులు మెజార్టీగా సిఐటియు వెంటవున్నారు. జడ్చర్ల లారీ రైస్‌మిల్ ,పెర్టిలైజర్, హమాలీలు, షాద్‌నగర్, ఆమనగల్లు ఆత్మకూరు, రైస్‌మిల్స్, జిటిఎన్ అమిత్‌మిల్లు తదితర రంగాలలో సిఐటియు ఆధ్వర్యంలో పోరాడి కూలీరేట్లు పెంచుకున్నారు. వ్యవసాయరంగంలో ఆరు డివిజన్లు, 13మండలాలకు పరిమితమైన ఉద్యమం 11 డివిజన్లు ,38 మండలాలకు విస్తరించాయి. విద్యార్థి రంగంలో 122 హైస్కూళ్లు 115 హాస్టళ్లు, ఆరు ఐటిఐలు, 37 కళాశాలలు , ఒక పాలిటెక్నికల్ 37 మండలాల్లో విద్యార్థి ఉద్యమం విస్తరించి వుంది. యువజనరంగంలో విద్యావాలంటీర్లు, అనియత విద్యాబోధకుల సమస్యలపై , హాస్టళ్లలో యూజర్‌ఛార్జీలను ఎత్తివేయాలని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లాలో నక్సల్స్ నుండి పార్టీ తీవ్ర నిర్బంధం ఎదుర్కొన్నది. ఐదుగురిని దారుణంగా హత్య చేశారు. అచ్చంపేట, కొల్లాపూర్ డివిజన్లలో ఎక్కువగా నిర్బందాలు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఉద్యమ నిర్మాణానికి అంతరాయంగా ఏర్పడింది. అచ్చంపేట డివిజన్ కార్యదర్శి బి.రాంచంద్రారెడ్డి ఇంటిపై నక్సల్స్ దాడి చేశారు. కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి భాస్కర్‌రెడ్డిపై దాడిచేసి అవమానపరిచారు. చిత్రహింసలు పెట్టారు. వనపర్తి డివిజన్ కార్యదర్శి ఎం.నాగిరెడ్డి ఇంటిపై దాడిచేసి బెదిరించారు. రేమద్దుల గ్రామంలో ప్రస్తుత కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి జబ్బార్, వేణును బెదిరిస్తూ వాల్‌పోస్టర్లు వేశారు. అచ్చంపేట డివిజన్ ఐనోలు, సింగారం, బొమ్మన్‌పల్లి గ్రామాల్లో నిర్బందం హత్యలు జరిగాయి. రహీం, అంతయ్య, సుధాకర్‌రెడ్డి, కొట్టె పర్వతాలు, నర్సింహ్మా దారుణంగా హత్యకు గురయ్యారు. నక్సల్స్ దౌర్జన్యాన్ని, నిర్బంధాన్ని ఎదుర్కొని పార్టీ నిర్మాణం కోసం పని చేస్తున్నారు. కొందరు తప్పనిసరి పరిస్థితిలో ఆయా గ్రామాలు వదిలి..

(85వ పేజీ తరువాయి)

రంగారెడ్డి జిల్లా అమరవీరులు

1982 తరువాత మరణించిన జిల్లా నాయకులు

మహబూబ్ పాషా

నిర్వహించిన బాధ్యతలు : జిల్లా కార్యదర్శిగా పనిచేస్తూ హత్యకు గురయ్యారు. పార్టీని జిల్లాలో పటిష్టం చేస్తున్న దశలో ఆయన కాంగ్రెస్, బిజెపి, ఆర్ఎస్ఎస్ గూండాల చేతిలో 26.10. 1989లో హతుడయ్యారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన మహబూబ్ పాషా మైనార్టీలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా ప్రధాన ఆందోళన చేపట్టడంతో తమకు ఎదురు మాట్లాడే వారు ఎక్కువ అయ్యారని భావనతో ఆయనను దారుణంగా హతమార్చారు.

శ్రీరాందాసు నరహరి

నిర్వహించిన బాధ్యతలు : మంచాల మండల పరిషత్ అధ్యక్షులుగా, పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేసిన నరహరి మహబూబ్ పాషాతో కలిసి పార్టీని పటిష్ట పరచడానికి తీవ్రంగా కృషి చేశారు. వీరువురు పార్టీ పనిమీద కలిసి వెళ్లిన సమయంలో అగ్రవర్ణాల నాయకులు దారుణంగా హత్య చేశారు. మహబూబ్ పాషాను నరహరి ని 26.10.1989న హత్యచేశారు. నరహరి కూడా మంచాల మండలం జాపాల గ్రామానికి చెందిన వారే.

ఆలంపల్లి రోశయ్య



నిర్వహించిన బాధ్యతలు : సిపిఎం కార్యకర్త. డివైఎఫ్ఐ డివిజన్ సమన్వయ కమిటీ సభ్యుడు. యాచారం మండలం మెండిపల్లి గ్రామంలో జన్మించాడు. గ్రామంలో కూలీ పోరాటాలకు నేతృత్వం వహించి కూలీల రేట్లు పెంచడంతో అగ్రవర్ణాలు, భూస్వామ్య పెత్తందారులు తమ కంట్లో నలుసుగా మారాడన్న నెపంతో ఆయనను 19.11.90లో దారుణంగా హతమార్చారు. రోశయ్య హత్యలోనూ కాంగ్రెస్ గూండాల హస్తం ఉంది.

తుమ్మల యాదగిరి రెడ్డి

నిర్వహించిన బాధ్యతలు : సిపిఎంలో చురుకైన కార్యకర్త. మంచాల మండలం తిప్పాయిగూడలో సిపిఎం ఏర్పాటు చేసి ఇతర పార్టీల దౌర్జన్యాలను ప్రశ్నించడంతో సహించలేని బిజెపి, కాంగ్రెస్ నాయకులు ఆయనను రాచకొండ గుట్టల్లో దారుణంగా 15.5.95లో హత్య చేశారు. గ్రామంలో పార్టీ లేకుండా చేయాలన్న ఉద్దేశంతో ఆ పార్టీలు ఆయనను ఒక భూస్వామితో తగువుపెట్టించి హత్య చేశారు. గ్రామంలో పార్టీని స్థాపించడంతో పాటు దళితులు, గిరిజనులకు అండగా నిలిచిన యాదగిరి రెడ్డిని రాజకీయంగా ఎదుర్కొలేని పార్టీలు హత్య చేశాయి.

మిలిటెంట్ పోరాటాలతో ముందుకు

చౌదరి
తేజేశ్వరరావు
సిపిఎం శ్రీకాకుళం
జిల్లా కార్యదర్శి

జిల్లాలో సిపిఎం పునర్నిర్మాణం తరువాత 1982లో రాష్ట్రవ్యాపితంగా జరిగిన అఖిలపక్ష రైతు ఉద్యమం భాగస్వామ్య పోరాటాలకు శ్రీకారం చుట్టింది. జిల్లాలో విస్తారంగా సాగైన గోగుపంటకు మద్దతు ధరకై రైతులను సమీకరించి ప్రజా ఉద్యమాన్ని నిర్మించింది. ఉద్యమాన్ని దీర్ఘకాలం స్థిరంగా సాగించి మద్దతు ధర పెంచుకోవడంతో రైతుల్లో పలుకుబడి పెరిగింది. జిల్లాలో 1987లో తీవ్ర కరువు పరిస్థితులు ఎదురైనప్పుడు ప్రభుత్వ సహాయం కోరుతూ వేలాదిమందిని పోరాటంలోకి దించింది. ఫలితంగా కరువు సమస్యపై సిపిఎం మాత్రమే స్పందించిందని ప్రజల మన్ననలను పొందింది. 1991లో గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధరకై మిలిటెంట్ పోరాటాన్ని నిర్వహించింది. గిరిజన సహకార సంస్థ అటవీ ఉత్పత్తులను ముఖ్యంగా చింతపండును అతి తక్కువ ధరకు కొనుగోలు చేయడంతో, కార్పొరేషన్‌కు అమ్మవద్దని పార్టీ ఉద్యమాన్ని చేపట్టింది. అంతేకాకుండా గిరిజన గ్రామాల్లో ఎర్ర జెండాలతో విస్తృతంగా ప్రచారం చేసి గిరిజనులను నిలువరించింది. దీంతో కార్పొరేషన్ కొనుగోళ్ళు స్తంభించిపోయాయి. ప్రభుత్వ నిర్బంధాల మధ్య సంతల్లో వ్యాపారులకు చింతపండును కార్యకర్తలే దగ్గరుండి అమ్మించేందుకు చొరవ తీసుకున్నారు. కార్పొరేషన్‌కు అమ్మాలని ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చినా ఉద్యమం తీవ్రతరం కావడంతో కార్పొరేషన్ దిగివచ్చి ధరను పెంచింది. 1994-95 సంవత్సరంలో రాజాం రైస్‌మిల్లు వర్కర్లు కనీస వేతనాలపై 53రోజుల పాటు సమ్మె చేశారు. జిల్లా కలెక్టర్‌కు విజ్ఞాపన పత్రం ఇవ్వడానికి 600మంది కార్మికులు 40కిలోమీటర్లు పొడవునా సైకిల్‌యాత్ర నిర్వహించారు. 1997-98లో రాజాం వాసవీ జూట్ కార్మికులు 180 రోజుల పాటు సమ్మె చేశారు. మెజారిటీ సభ్యులుండి గుర్తింపుపొందిన సిఐటియు యూనియన్‌తో వేతన ఒప్పందం చేసుకోవడానికి నిరాకరించిన యాజమాన్యం లాకౌట్ ప్రకటించింది. కార్మికుల పోరాటం, నాటి కలెక్టర్ కృషి ఫలితంగా కార్మికులను పనిలోకి తీసుకోవల్సి వచ్చింది. ఒప్పందాన్ని ఉల్లంఘించిన యాజమాన్యం చర్యలకు నిరసనగా 1998లో 223రోజుల పాటు శ్యాంపిస్టన్ కార్మికులు సమ్మె చేశారు. వివాదం ఎసిఎల్ దగ్గర ఉండగానే కార్మికులను సస్పెండ్ చేయడంతో, కార్మికుల ఆమరణ నిరాహారదీక్షలతో యాజమాన్యం దిగివచ్చింది. సస్పెండ్ చేసిన కార్మికులను రెండు విడతలుగా తిరిగి పనిలోకి తీసుకుంది. ఈ ఉద్యమంలో కూడా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించారు. జొన్నవలస వెంకట బాలాజీ జ్యూట్ మిల్‌లో గుర్తింపు పొందిన సిఐటియు యూనియన్‌తో ఒప్పందం చేసుకోడానికి యాజమాన్యం నిరాకరించడంతో 90రోజుల పాటు సమ్మె చేసి, కార్మికులు విజయం సాధించారు. ఈ మూడు పోరాటాల్లోనూ కార్మికులకు అండగా చుట్టుపక్కల గ్రామాల ప్రజల మద్దతును కూడగట్టడమే కాకుండా ఉద్యమంలో ప్రజలను భాగస్వామ్యం చేయడంతో మంచి ఫలితాలు వచ్చాయి. ఈ పోరాటాల్లో కార్మికులు పోలీసుల నిర్బాందాలకు గురయ్యారు. అక్రమ కేసులు బనాయించడ్డాయి.

వంగర మండలం శివ్వాం గ్రామంలో దళితుల ఆవు చేలో పడ్డందుకు దళితుడిపై పెత్తందార్లు చేయి చేసుకున్నారు. అక్కడితో ఆగక పెత్తందార్లు 60 దళిత కుటుంబాలపై మారణాయుధాలతో దాడిచేసి ఆస్తులను ధ్వంసం చేశారు. దీనిపై పార్టీ చొరవ తీసుకొని దళితులను సమీకరించి ఉద్యమాన్ని నడిపింది. దళితులకు ప్రభుత్వం నుంచి నష్టపరిహారం ఇప్పించగలిగింది. కుల వివక్షతను వ్యతిరేకిస్తూ ఫరీదుపేట, సోపేరు, బన్నువాడ తదితరచోట్ల పార్టీ దళితులకు అండగా నిలిచింది. జిల్లాలో సాగిన వివక్ష వ్యతిరేక ఉద్యమంతో అధికారులు, ఉద్యోగుల నుంచి పార్టీ ప్రశంసలు అందుకుంది.

2001లో టెక్కలిలో మంచినీటి సమస్యపై ప్రదర్శనగా ధర్నా నిరసనదార్ల శిభిరాలతో ప్రజా ఉద్యమాన్ని స్థిరంగా సాగించి నిధులు మంజూరయ్యేటట్లు విజయం సాధించింది. 2000 సంవత్సరం ఏర్పడ్డ కరువుకు పార్టీ కొన్ని కేంద్రాల్లో అంబలి కేంద్రాలు పెట్టి ప్రజల మద్దతును కూడగట్టుకుంది. ప్రజా సమస్యలపై నిర్వహించే ఉద్యమాల ద్వారా పట్టణ మధ్యతరగతి ప్రజల నుంచి అభిమానం చూరగొంది. రాష్ట్ర కమిటీ పిలుపులతో సాగిన విద్యుత్ ఉద్యమంలో జిల్లా విస్తారమైన ప్రజా మద్దతును పొందింది. మిలిటెంట్ పోరాటాన్ని సాగించి, కార్యకర్తలు, నాయకులు నిత్యం పోలీసుల లాఠీదెబ్బలకు గురయ్యారు.

నా నెచ్చెలి ఆశించిన నవ్య జగతి నా లక్ష్యం

శ్రీకాకుళం జిల్లా అమరవీరులు

గంటి రాజేశ్వరరావు: స్వగ్రామం బారువ, విశాఖ జిల్లా విద్యార్థి ఉద్యమాన్ని నిర్మించారు. 1946లో పార్టీ జిల్లా కమిటీ సభ్యుడయ్యారు. ఆ తర్వాత శ్రీకాకుళం జిల్లా కెళ్ళి పార్టీ నిర్మాణం సాగిస్తూ అజ్ఞాతవాసంలోకి వెళ్ళారు. ఆరోగ్యం పాడైంది. అరెస్టు అయ్యారు. పెరోలుపై వచ్చి రహస్యంగా పార్టీ నిర్మాణానికి పూనుకొన్నారు. తీవ్ర అనారోగ్యానికి గురై 1953 నవంబరు 5న కన్నుమూశారు.

గిరిజనులే పునాదిగా...

లంకా రాఘవులు
సిపిఎం ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి

ఆదిలాబాద్ జిల్లాలో సిపిఎం 1978లో ప్రారంభించబడింది. జిల్లాలో ఉద్యమ నిర్మాతలు బి.చంద్రకుమార్, బి.మాధవ్‌రావు. మొదటి సారిగా ఆదిలాబాద్ మండలంలోని తంతోలి గ్రామంలో కార్యక్రమాలు ప్రారంభించడం జరిగింది. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఉద్యమం ప్రారంభించారు. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాలేర్ల జీతాల పెంపుకై పోరాటం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో సినిమా కార్మిక సంఘం, హోటల్ కార్మికులు, రిక్షా కార్మిక సంఘం, స్పిన్నింగ్ మిల్, సిసిఐ (సిమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా)లో సంఘాలు ఏర్పాటు చేసి పోరాటాలు చేయడం జరిగింది. విద్యార్థి రంగంలో విద్యార్థి సమస్యలపై ఉద్యమాలు నిర్వహించి ఎస్ఎఫ్ఐని బలమైన శక్తిగా రూపొందించడం జరిగింది. పార్టీ ప్రారంభించినప్పటి నుండి 1997 వరకు ఏరియా కమిటీగా వున్నది. అనంతరం జిల్లా కమిటీగా మార్పు చెందింది. బెల్లంపల్లి ప్రాంతంలో ఏరియా కమిటీగా పని చేస్తున్నది. పార్టీ మొదటి కార్యదర్శిగా బి.చంద్రకుమార్ ఎన్నికయ్యారు. 1980 నుండి 1988 వరకు కార్యదర్శిగా పని చేసి ఉద్యమాలు నడిపి పార్టీకి పునాది వేశారు. అనంతరం 1988 నుండి నేటి వరకు లంకా రాఘవులు జిల్లా కార్యదర్శిగా పని చేస్తున్నారు. 1987 నుండి 92 వరకు ఆదిలాబాద్ మండల పరిషత్ అధ్యక్షుడుగా లంకా రాఘవులు పని చేశారు. ఆదిలాబాద్ మండలం, పట్టణం, బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతానికే పరిమితమైన ఉద్యమం నేడు ఎస్ఎఫ్ఐ, సిఐటియు ప్రజా సంఘాల ద్వారా జిల్లా వ్యాపితంగా విస్తరించింది. పార్టీ సొంత భవనం నిర్మించుకొన్నది. జిల్లాలో నిర్వహించిన ప్రధాన పోరాటాల్లో ఆదిలాబాద్ పట్టణంలో ఇండ్ల స్థలాల కోసం నిర్వహించిన పోరాటం అతి ముఖ్యమైనది. ఇండ్ల స్థలాల కోసం అన్ని వర్గాల ప్రజలు సిపిఎం పోరాటాల్లో భాగం పంచుకున్నారు. పట్టణ పరిసరాల్లోని పిట్టలవాడ ప్రాంతంలో ప్రభుత్వ భూమిని సిపిఎం ఆధ్వర్యంలో ఆక్రమించడం జరిగింది. దీంతో పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరించి జిల్లా కార్యదర్శి లంకా రాఘవులుతోపాటు పదిహేను మందిని అరెస్ట్ చేసి, పదమూడు రోజుల పాటు నిర్బంధించారు. రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ నాయకుల ఒత్తిడి మేరకు పార్టీ నాయకులకు బెయిల్ రాకుండా చేసి తప్పుడు కేసులు బనాయించారు. పట్టణంలో సుందరయ్య నగర్, రణదివే నగర్, కుమ్మరి కాలనీ, మంగళి కాలనీ, వరలక్ష్మినగర్, లక్ష్మినగర్, ఇందిరానగర్, మహాలక్ష్మివాడ, హనుమాన్‌నగర్‌లను పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బేల మండలంలోని సిర్సన్న గ్రామంలో కూలి పెంచాలని తీవ్ర పోరాటం చేశారు. దీంతో కోపోద్రిక్తులైన భూస్వాములు జిల్లా కార్యదర్శిపై దాడి చేశారు. అనంతరం కూలి పెంచుకోవడం జరిగింది. గిరిజనులు కట్టెలు కొట్టి జీవనం సాగిస్తుంటే అటవీ శాఖ అధికారులు వారిపై దౌర్జన్యానికి పాల్పడడంతో దానికి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి వారి హక్కులను కాపాడడం జరిగింది. గిరిజనులు పార్టీకి పునాదిగా నిలిచారు. గిరిజనుల భూఆక్రమణలు, పోలీస్, అటవీ శాఖ అధికారుల నిర్బంధాలకు వ్యతిరేకంగా పోరాటం చేయడం జరిగింది. పత్తికి గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లోని సిసిఐలో కాంట్రాక్ట్ కార్మికుల యూనియన్ పెట్టి పోరాటం చేసి వారి హక్కులు రక్షించుకోవడం జరిగింది. ఇటుక బట్టి కార్మికులు, లారీ డ్రైవర్స్, ఆటో కార్మికుల హక్కులపై పోరాటం జరిగింది. ఎస్సీ, సీలింగ్ భూములు పంచాలని పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేసి పేదలకు భూములు ఇప్పించడం జరిగింది. పత్తికి గిట్టుబాటు ధర, విత్తనాల బ్లాక్ మార్కెట్, కరువు సమస్యపై, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలని పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేయడం జరిగింది. విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని అన్ని పార్టీలకు కలుపుకొని పోరాటం చేశాం. జిల్లాలో పార్టీ ఉద్యమం విస్తరిస్తోంది.

ఎర్రజెండా నీడలో ఏకమై మేమంతా మనలక్ష్యం సిద్ధికి మీరు వెళ్ళిన బాటలో పయనిస్తాం!!

ఆదిలాబాద్ జిల్లా అమరవీరులు

హరిశ్చంద్రారావు, కాశిం: స్వస్థలం పెదతాండ్ల. 1950 అక్టోబర్ 29న కాల్చి చంపారు

కుంటి లక్ష్మయ్య, కుంటి సాయిరెడ్డి, వకీల్ రాజిరెడ్డి. రామయ్య, దాసమయ్య: ఈ ఐదుగురినీ గుండపల్లి కొండల్లో 1950 నవంబర్5న పోలీసులు పొట్టన బెట్టుకున్నారు.

సంపతి హనుమాలు:

మరొక కామ్రేడ్: సుందర్ల క్యాంపు వద్ద హనుమాలను, సారంగాపూర్‌లో ఒక కామ్రేడ్‌ను 1950 నవంబరు 4న కాల్చి చంపారు.

ఇద్దరు కామ్రేడ్స్: జహీరాబాద్ తాలుకా పన్నార్పల్లి 1950 అక్టోబర్ 16న కాల్చి చంపబడ్డారు.

గుండబోయిన చంద్రయ్య, రామిరెడ్డి ఈ ఇద్దరిది మురికిపేట, సిరిసిల్ల.

రాజమల్లయ్య: స్వస్థలం మెదక్ జిల్లా సిద్ధిపేట 1951 మార్చి 20న చంపబడ్డారు.

కె.రంగాచారి: కామారెడ్డికి చెందినవారు.

లచ్చయ్య: అక్కన్నపేట సెంటరు ఆర్గనైజరు.

ఒక ఆంధ్ర కామ్రేడ్: కరీంనగర్ అడవుల్లో కాల్చివేయబడ్డారు.

ప్రభాకరరావు, భూపతిరెడ్డి: బసిరెడ్డిపల్లి, కరీంనగర్ జిల్లా చినసముద్రాల గ్రామంలోని జొన్నచేల్లో దళానికి, మిలిటరీకి జరిగిన బాహీబాహీ పోరాటంలో అసువులు కోల్పోయారు.

గారెల్లి మల్లయ్య: సిరిసిల్ల తాలూకాలో ఒక పేద కుటుంబానికి చెందిననాడు. దళాల్లో చేరాడు. అతని దళం బొంతకట్టు నాగారంలో ముగ్గురు సైనికులను హతమార్చి, మూడు తుపాకులను సాధించింది. జ్వరంతో బాధపడుతున్న సమయంలో శతృవుచేత చిక్కాడు. బండికికట్టి ఈడ్చారు. తోలు వూడిపోయింది. కాని నోటి వెంట మాత్రం ఒక్క రహస్యమన్నా రాలేదు. కాళ్ళు చేతులు నరికారు. తుదకు వీరమరణం పొందాడు.

లచ్చానాయక్, జానూ, చక్కి: ఈ ముగ్గురూ జగిత్యాల తాలూకా కానాపురం గ్రామానికి చెందినవారు.

ఇద్దరు రైతులు: చింతకుంట

నీలం క్రిష్టయ్య, కిషన్, చల యెల్లయ్య, ముదం మల్లయ్య, ఒక మిలిటెంటు: ఈ ఐదుగురూ ఆర్మూరు తాలూకా మానాల గ్రామానికి చెందినవారు.

దామోదరరెడ్డి, రామచంద్రం: కరీంనగర్ విద్యార్థి. హుజూరాబాద్ తాలూకాలో కాల్చి చంపారు.

దేవానందం: వరంగల్ హుజూరాబాద్ తాలూకాలో కాల్చి చంపారు.

నర్రా గోపాలరెడ్డి: జనగాం తాలూకాలో రేగుల అవుతారం, హుజూరాబాద్ లింగంపల్లి వద్ద కాల్చి చంపేశారు.

మల్లారెడ్డి: వసరమెడ్ల

బోడ అయిలయ్య: మర్రిగడ్డ

ఇద్దరు కామ్రేడ్స్: హుజూరాబాద్ ఈ నలుగుర్నీ హుజూరాబాద్ తాలూకా లింగంపల్లి వద్ద కాల్చి చంపారు.

ప్రభుత్వరంగమే పార్టీకి అండ

పి.ఎస్.ఎన్.మూర్తి
సిపిఎం జిల్లా కార్యదర్శి

1964లో అవిభాజ్య కమ్యూనిస్టుపార్టీ పార్టీ సైద్ధాంతిక విభేధాలతో చీలిపోయినప్పుడు పార్టీ నగర సమితిలోనూ, ట్రేడ్‌యూనియన్‌లో మెజారిటీ నాయకత్వం సిపిఐ వైపు వెళ్లిపోయింది. కిందిస్థాయిలో కూడా అదే పరిస్థితి. 1965లో ఎన్.వి.భాస్కరరావు ఉమ్మడిపార్టీ పి.సి.ఆఫీస్‌లో కార్యదర్శిగా పనిచేసేవారు. సుందరయ్య భాస్కరరావును నగర బాధ్యునిగా నియమించారు. ఆయన ఆధ్వర్యంలో 1965లో లక్ష్మిదాస్, ఎం.కె.స్వామి, కృష్ణన్‌నాయర్, రామన్‌నాయర్‌లతో కలిసి కన్వీనింగ్ బాడీ ఏర్పడింది. 1965-68లోపు పార్టీ ఇద్దరు హోల్‌టైమర్స్‌ను సమకూర్చుకోగలిగింది. పార్టీలోకి నూతన నాయకత్వం అవసరం ఎక్కువైంది కాబట్టి విద్యార్థిరంగంమీద దృష్టిసారించారు. గాంధీ మెడికల్ కళాశాల, ఉస్మానియా యూనివర్శిటీల్లో బలమైన యూనిట్లను నెలకొల్పారు. మరోవైపు ఉమ్మడిపార్టీ రెండుగా చీలిపోయినప్పుడు హైవేస్‌యూనియన్, హోటల్‌కార్మికుల యూనియన్‌లు పార్టీ చేజారకుండా జాగ్రత్తపడింది. 1968-69 నాటికి పార్టీసభ్యత్వం 180కి చేరింది. మళ్లీ పార్టీలో రెండవ డివిజన్ నక్సల్స్ ఉద్యమం. అనంతరం సిపిఎం వైపు వచ్చింది 30మందైతే, పార్టీ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుంది 11మంది మాత్రమే. ఈ సందర్భంగా నాయకత్వ స్థానంలో కూడా ఊగిసలాట ధోరణి వచ్చినా తరువాతి కాలంలో గట్టిగా నిలబడింది. 1970లో మరోసారి సిపిఎం బాడీ రీ ఆర్గనైజ్ అయ్యింది. 1970లో హెచ్‌ఎంటి మీద కేంద్రీకరించింది. 1971-73 మధ్యకాలంలో హెచ్‌ఎంటి, ఇసిఐఎల్‌లల్లో బలమైన యూనిట్లుగా ట్రేడ్‌యూనియన్ నిలదొక్కుకుంది. 1975 అన్ని ప్రభుత్వరంగ సంస్థల్లోను బలమైన గ్రూపులు ఏర్పడ్డాయి. 1975-76 ఎమర్జెన్సీ పీరియడ్‌లో పార్టీ నాయకత్వం అంతా అజ్ఞాతంలోకి వెళ్లిపోయింది. అప్పటికే రఘుపాల్ మరికొంత మంది యువకులు నగరస్థాయి నాయకులయ్యారు. అప్పటివరకు నగర పార్టీ ఏ కార్యక్రమం చేయాలన్నా పిసి సెంటర్‌మీద ఆధారపడాల్సి వచ్చేది. ఇతర పార్టీలను కలుపుకొనిపోయే సామర్థ్యం అప్పటికింకా రాలేదు. ఎమర్జెన్సీ తరువాత మన పార్టీలోనికి యువతరంగం వెల్లువలా వచ్చి చేరింది. ఈ ఊపులోనే 1977లో అవిభాజ్య జనతాపార్టీతో కలిసి సనత్‌నగర్ నియోజకవర్గానికి ఎన్.వి.భాస్కరరావు పోటీచేశారు. అతితక్కువ మెజారిటీతో ఆ ఎన్నికల్లో ఓడిపోయారు. అప్పటినుంచి పార్టీ నగర నాయకత్వం ప్రధానంగా క్యాడర్‌ను అభివృద్ధి చేసుకోవడం, రాజకీయ విద్య గరపడం, నిర్మాణంపై కేంద్రీకరించి బలమైన పునాదిని ఏర్పరుచుకునేందుకు కృషిచేసింది. ఆర్థికంగలో పిసి సెంటర్‌మీద ఆధారపడ్డ నగర పార్టీ ఈ కాలం నుంచే స్వతహాగా నిధులను సమకూర్చుకోవడం ప్రారంభించింది. ఎమర్జెన్సీ తరువాత నుంచి ఇతర పార్టీలను కలుపుకుపోయే సామర్థ్యాన్ని కూడా మన పార్టీ సాధించుకుంది. 1978 నుంచి సిఐటియు, పార్టీ ఉనికిని చాటుకునే విధంగా నగరంలో రాజకీయ కార్యకలాపాలు ముమ్మరమయ్యాయి. ఈ కాలంలో ట్రేడ్‌యూనియన్ ఆధ్వర్యంలో లెక్కలేనన్ని ఐక్యపోరాటాలు నిర్వహించాం. వీటన్నింటిలో సిఐటియు ముందుంది. వేజ్ రివిజన్ పోరాటాలు ఎక్కువగా ఈ సమయంలోనే జరిగాయి. ఇదే పరిస్థితి 1985 వరకూ కొనసాగింది. అప్పటి వరకు రాష్ట్ర పిలుపులు వస్తేనే కార్యక్రమాలు నిర్వహించే పరిస్థితి ఉండేది. ఆ తరువాత స్వయంగా సమస్యలు తీసుకుని పోరాడే దశకు పార్టీ ఎదిగింది. 1995వరకూ నగర ఉద్యమం క్రమక్రమంగా పెరుగుతూ వచ్చింది. అయితే 95 వరకు అసంఘటిత రంగ కార్మికుల్లోను, స్థానికసమస్యలపై పార్టీ నగర నాయకత్వం దృష్టిసారించకపోవడం ప్రధానలోపంగా కనపడేది. అక్కడినుంచి అంసఘటిత రంగం మీద కేంద్రీకరణ పెరిగింది. ప్రజాసంఘాల ద్వారా ప్రజా సమస్యలపై కృషి చెయ్యడం ప్రారంభమైంది. నేటికీ ప్రజా సంఘాల సభ్యత్వం లక్ష దాటింది. పార్టీ సభ్యత్వం 750కు పెరిగింది. 1995లో హైదరాబాద్ నగర కమిటీ పరిధిలోని పటాన్‌చెరువును మెదక్‌జిల్లాకు, 2001లో ఐదు శివారు మున్సిపాలిటీలు, మరికొన్ని గ్రామీణ ప్రాంతాలను రంగారెడ్డి కమిటీ పరిధిలోకి మార్చారు. పార్టీ అనుబంధ ప్రజాసంఘాలన్నీ స్వంతంగా నిధులు సమకూర్చుకుని పని చేయగలుగుతున్నాయి. బస్తీల్లో, అసంఘటిత రంగకార్మికుల్లో పని పార్టీకి మంచి గుర్తింపు తెచ్చింది.

మన గమ్యం చేరుదాక మన లక్ష్యం తీరుదాక మీ నడిచిన బాటలోనే నిరతం పయనిస్తాం!!

హైదరాబాద్ జిల్లా అమరవీరులు

ఎం.కె.స్వామి

రెండవ విభజన వచ్చినప్పుడు కొద్దికాలం పార్టీ నగర కార్యదర్శి బాధ్యతలు తీసుకున్నారు. నెమ్మదస్తులు. ఆయన పెద్దగా చదువుకోకపోయిన సాహిత్యం మీద మంచి పట్టు ఉండేది. చనిపోయే వరకూ హైవేస్ యూనియన్ నాయకులు. అప్పటికే ఆయనకు 55ఏళ్లుంటాయి.

రామారావు

బైలాజికల్ కంపెనీలో ట్రేడ్‌యూనియన్‌ను స్థాపించారు. యాజమాన్యం కక్ష్యగట్టి రామారావును తొలగించినప్పుడు 'నన్ను తీసేసినా యూనియన్ మాత్రం అలాగే ఉంటుంద'ని యాజమాన్యానికి సవాల్ విసిరి కంపెనీలో ప్రత్యామ్నాయ నాయకత్వాన్ని బయటినుంచే అభివృద్ధిచేశారు. ఎమర్జెన్సీ కాలంలో పార్టీ బహిరంగకార్యకలాపాలు నిర్వహించే బాధ్యత తీసుకున్నారు. నగర పార్టీ ఏర్పడినప్పటినుంచి ఆయన చనిపోయే వరకూ ఏదో ఒక ప్రజాసంఘంలో ఏదో ఒక బాధ్యత తీసుకున్నారు. స్వతాహాగా కళాకారుడు కాకపోయినా మంచి ఆర్గనైజర్. 1975నుంచి తాను చనిపోయే వరకు ఎపిఎన్‌ఎం బాధ్యునిగా పని చేశారు. అంతేకాకుండా ఇద్దరు పూర్తి కార్యకాలం కార్యకర్తలుకూడా ఈ మధ్యనే చనిపోయారు.

వారిలో డివైఎఫ్ఐ నగర అధ్యక్షునిగా పని చేసిన విజయభాస్కర్ రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఈయన 15-7-1964లో జన్మించి, 18-10-97న మరణించారు.

కొకాకోలా కంపెనీ యూనియన్‌కు బాధ్యత వహిస్తున్న పూర్తి కాలం కార్యకర్త వి.నర్సింహారెడ్డి 1996 నవంబర్ 7న గుండెపోటుతో మరణించారు.

వీరే కాకుండా నగరంలో సిఐటియు ఏర్పడినప్పటినుంచి తాను చనిపోయేంత వరకూ ఉపాధ్యక్షుని గా కొనసాగిన అలీ అక్తర్ 2002లో చనిపోయారు. ఈయన 1970నుంచి సిఐటియు ఉపాధ్యక్షునిగా దాదాపు 32ఏళ్లు పని చేశారు.

కార్మికవర్గం అండతో పార్టీ విస్తరణ

ఎం.కృష్ణమూర్తి
సిపిఎంవిజయనగరం
జిల్లా కార్యదర్శి

1964 తర్వాత నక్సలైట్ల విచ్ఛిన్నంతో సిపిఎం బాగా దెబ్బతినిపోయింది. విశాఖ జిల్లాలోని విజయనగరం రెవెన్యూ డివిజన్ నుంచి సగభాగం, శ్రీకాకుళం జిల్లా లోని పాలకొండ రెవెన్యూ డివిజన్ నుంచి మరి కొంత భాగం కలిపి 1979లో విజయనగరం జిల్లాగా అవతరించింది. బెంగాల్ వామపక్ష ప్రభుత్వ సహాయంతో సిఐటియు నాయకత్వంలో జూట్ కార్మికులు పోరాడి సాధించుకున్న వేతనం స్ఫూర్తితో చిట్టివలస కార్మికులు సమ్మెచేసి బెంగాల్ వేతనం సాధించారు. సిఐటియు నాయకత్వంలో సాధించిన విజయానికి స్పందించి విజయనగరంలోని అరుణా, ఈస్టుకోస్టు, కొత్తవలసలో ఉమా, నెల్లిమర్ల జూట్ మిల్సు, సర్వారాయ్ టెక్స్‌టైల్స్ విజయనగరంలోని ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని అన్నీ సిఐటియు నాయకత్వం కిందకి వచ్చాయి. సర్వారాయ్‌లో నెలల తరబడి వీరోచితమైన పోరాటాలు సాగాయి. జ్యూట్ సెక్టర్‌లో బెంగాల్ వేతనం పోరాడి సాధించారు. ఆ క్రమంలో మరలా విజయనగరంలో పార్టీ శాఖ పునర్నిర్మాణం జరిగింది. 1982 కాలంలో కాకినాడలో ఇంజనీరింగు చదువుతున్న విద్యార్థి ద్వారా బొబ్బిలిలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించింది. బొబ్బిలి కాలేజీలో కార్యకలాపాలు నిర్వహించగా బల్జిపేట మండలంలో నక్సలైట్ల నుంచి కొంతమంది వచ్చి పార్టీలో చేరారు. మక్కువ, బొబ్బిలి, సీతానగరం మండలాల్లోని స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పార్టీలో చేరారు. ఆ విధంగా బొబ్బిలిలో 1985కి పార్టీ శాఖ నిర్మాణం జరిగింది. అక్కడనుండ నిరుద్యోగ సమస్యలపై పెద్ద ఎత్తున ఆందోళన సాగింది. యువజన సంఘం ఆధ్వర్యంలో సీతానగరం సుగర్ ఫ్యాక్టరీలో చెరకు రైతుల సమస్యలపై ఆందోళన జరిగింది. క్రషింగ్ మధ్యలోనే ఫ్యాక్టరీని నిలపడానికి నిర్ణయం జరిగితే క్రషింగ్ కొనసాగించి, పోరాడి పేమెంట్‌లు సకాలంలో జరిగింది. ఫ్యాక్టరీ వద్ద రైతులకు కనీస సౌకర్యాలు, గిట్టుబాటు ధర కోసం పోరాటాలు సాగాయి. 1989లో చౌదరి తేజేశ్వరరావు చొరవతో గిరిజన ప్రాంతంలో ఉద్యమ పునర్నిర్మాణానికి ప్రయత్నం జరిగింది. గిరిజనోత్పత్తులకు గిట్టుబాటు ధర కోసం తునికాకుసేకరణకోసం ఆందోళన నిర్వహించారు. 1993 కొచ్చేసరికి నూతన ఆర్థిక విధానాల్లో భాగంగా జిసిసిలను మార్కెటింగ్ సొసైటీలుగా మార్చడానికి నిర్ణయం చేసినపుడు, డిఆర్ డిపోలకు బదులుగా వాలెంటరీ డిపోలును ప్రారంభించినపుడు దీనికి వ్యతిరేకంగా జిసిసి రక్షణకోసం వేలాది మందితో జివిఎల్‌పురంలో ఆందోళన జరిగింది. ఫలితంగా డిఆర్ డిపోలను రక్షించుకున్నారు. 1/70 చట్ట సవరణకు వ్యతిరేకంగా గిరిజన ప్రాంతంలో గిరిజనోద్యమం పునర్నిర్మాణం జరిగింది. 1985లో గంగాధర్‌రెడ్డిని బహిష్కరించడంతో సిఐటియు ఉద్యమం జూట్ మిల్లుల్లో కొంత వెనుకపట్టు పట్టింది. 1990లో బొబ్బిలి జూట్‌మిల్లులో సిఐటియు ఆవిర్భావంతో పునర్నిర్మాణం జరిగింది. అప్పటినుంచి ఇప్పటివరకు అన్నిరంగాల్లో జిల్లావ్యాప్తంగా సిఐటియు ప్రధాన బలమైన సంఘంగా ఎదిగింది. బొబ్బిలిలో హక్కులకోసం మూడు సమ్మెలను లాకౌట్‌లకు వ్యతిరేకంగా చేశారు. బొమ్మన, చందన, ఫేకర్, రిక్షా కార్మికులు, ఆంధ్రా ఫెర్రోఎల్లాయిస్, పెంకుల మిల్లుల సమస్యలపై సమరశీల పోరాటాలు చేసి సిఐటియు విస్తరించింది. 1991-93లలో దేశవ్యాప్త సమ్మెలు, బంద్‌లు నిర్వహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. గ్రామసేవకుల హక్కులకోసం, ఆర్‌టిసి పరిరక్షణ కోసం, విద్యుత్ ఉద్యమంతో పాటు వివిధ సమస్యలపై ముందుండి పోరాడింది. జిల్లాలో ఇరిగేషన్ సమస్యలపై కృషి చేసింది. కుల వివక్ష వ్యతిరేక పోరాటంలో భాగంగా 10 గ్రామాల్లో ప్రత్యక్ష ఆందోళన చేపట్టింది. దళితులు, బలహీన వర్గాలపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, వృత్తిదారుల సమస్యలపై స్పందించి పనిచేసింది. కూలీ, భూమి పోరాటాలు కూడా నిర్వహించింది. ఈ ఉద్యమాలన్నింటి ఫలితంగా ప్రజల సానుభూతిని, అభిమానాన్ని చూరగొన్నది. నేటికి జిల్లా వ్యాపిత ఉద్యమంగా రూపుదిద్దుకొన్నది.

నిజామాబాద్ జిల్లాలో చురుగ్గా కార్యక్రమాలు

గంగాధరప్ప
సిపిఎం జిల్లా కార్యదర్శి

నిజామాబాద్ జిల్లాలో మార్క్సిస్టు పార్టీ చిన్నదే అయినా ఇటీవలి కాలంలో అనేక సమస్యలపై చురుకుగా పనిచేస్తోంది. నిజాంసాగర్ ఆయకట్టు పరిరక్షణ కోసం బోధన్‌లో భారీ ఎత్తున సదస్సు నిర్వహించబడింది. నండూరి ప్రసాదరావు హజరయ్యారు. వర్ని మండలం మోస్రా గ్రామంలో రెండు సంవత్సరాల పాటు ఆందోళన, పోరాటాల ద్వారా 80మందికి ఇండ్లవట్టాలు సాధించుకోవడం జరిగింది. ఆ ప్రాంతానికి రాష్ట్ర వ్యవసాయ సంఘం నాయకులు గుంటూరు బాపనయ్య పేరిట నామకరణం చేయడం జరిగింది. బోధన్ డివిజన్‌లోని అనేక గ్రామాలలో పార్టీ చేపట్టిన ఆందోళన వల్ల వెట్టిచాకిరి నిర్మూలన చట్టం కింద 100మందిని విముక్తి చేయడం జరిగింది. బోధన్ డివిజన్‌లోని అనేక గ్రామాలలోనూ, బోధన్ పట్టణంలోనూ ఉద్యమాలు నిర్వహించి, ఇండ్ల స్థలాల పట్టాలు సంపాదించుకోవడం జరిగింది. కూలి పోరాటాల ద్వారా అనేక ప్రాంతాలలో 10రూపాయల కూలి నుండి 20, 30, 40 రూపాయలు వివిధ సందర్భాలలో పెంచుకున్నారు. సుమారు వంద గ్రామాల్లో కూలి ఉద్యమాలు నిర్వహించారు. 25 గ్రామాలలో సమ్మెలు చేయడం జరిగింది. వీటిలో బీర్కూర్, బాన్సువాడ, కోటగిరి, కుద్రూర్ గ్రామాలలో వారం రోజులపాటు జరిగిన సమ్మెలు చెప్పుకోదగినవి. ఆసియా ఖండంలోనే పెద్ద ఫ్యాక్టరీగా పేరుపొందిన నిజాంసాగర్ ఫ్యాక్టరీకి చెందిన 14 ప్లాంటేషన్ ఫారాలలోని 16వేల ఎకరాల ఎన్ఎస్ఎఫ్ భూములను పంపిణీ చేయాలని ఐదు సంవత్సరాల పాటు సుదీర్ఘ పోరాటాలు జరిగాయి. మనం స్వతంత్ర కార్యాచరణ చేపట్టడమే గాక, ఇతర వామపక్ష పార్టీలను కలుపుకొని ఐక్యఉద్యమాలు నిర్వహించాం. 9వేల పోరాటాలు భూములు, 45 గ్రామాలలో (4మండలాలు) ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలకు పట్టాలు సాధించుకోవడం జరిగింది. ఈ భూముల కోసం భూ ఆక్రమణలు, ధర్నాలు, పికెటింగ్‌లు జైలు భరో వంటి కార్యక్రమాలు నిర్వహించారు. 5వేల మందితో నిజామాబాద్‌లో పెద్ద ర్యాలీ నిర్వహించబడింది. వ్యవసాయ కార్మికసంఘం ఏర్పాటు చేసిన గ్రామాలన్నింటిలో బోగినీ వ్యవస్థ నిర్మూలన కోసం, దళితుల పట్ల వివక్ష నిర్మూలన కోసం కృషి చేశారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో 150 గ్రామాలలో సర్వే నిర్వహించారు. విద్యుత్ ఛార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా మార్క్సిస్టు పార్టీ అనేక గ్రామాలలో పోరాటం చేసింది. నిజామాబాద్ పట్టణంలోని కార్మికవర్గం చేపట్టే ప్రతి ఆందోళన పోరాటంలో సి.ఐ.టి.యు. ముందు భాగంలో ఉంటున్నది. అంగన్‌వాడీ గ్రామసేవకులు, గ్రామ పంచాయితీ కార్మికులు, హమాలీలు, మధ్యతరగతి ఉద్యోగులు, ఆర్‌టిసి కార్మికుల తదితర రంగాలలో జిల్లా వ్యాప్త కృషి జరుగుతున్నది. ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో బోధన్ డివిజన్ స్థాయిలో హాస్టల్ విద్యార్థుల సదస్సు పెద్దఎత్తున జరిగింది. రెండు సంవత్సరాల పాటు ఇంటర్ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. గీత వృత్తి పరిరక్షణ కోసం అనేక ఉద్యమాలు నిర్వహించబడ్డాయి. ప్రభుత్వం చేపట్టిన అక్షర కిరణం కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ., డి.వై.ఎఫ్.ఐ. సంఘాల ఆధ్వర్యంలో మంచి కృషి జరిగింది. సీలింగ్ భూముల అక్రమణ సందర్భంగా 17మందిపై కేసు పెట్టడం జరిగింది. భారత్‌బంద్ సందర్భంగా 12మందిపై కేసు పెట్టారు. 3 రోజుల పాటు జిల్లా జైల్లో పెట్టడం జరిగింది. ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో కళాజాతాలు నిర్వహించడం జరిగింది. 1981లో డాక్టర్ ఓ.వి.సుబ్బారెడ్డి దంపతులు దోపిడీ దొంగల చేతుల్లో దారుణంగా హత్యకు గురయ్యారు. వారి కుమార్తె భారతి ఎస్.ఎఫ్.ఐ. బోధన్ పట్టణ ప్రథమ అధ్యక్షురాలిగా ఉండి పనిచేస్తూ ఈ దాడిలో మృతిచెందారు. మోస్రా గ్రామ వ్యవసాయ కార్మికసంఘం కార్యకర్త నోముల నర్సారెడ్డి పీపుల్స్‌వార్ దాడిలో హత్యకు గురయ్యారు.

ఉద్యమాల బాటలో విస్తరణకు కృషి

సి.రాములు
సిపిఎం మెదక్ జిల్లా కార్యదర్శి

కమ్యూనిస్టు పార్టీలో వచ్చిన చీలికల మూలంగా ఉద్యమం బలహీన పడ్డ జిల్లాల్లో మెదక్ ఒకటి. మార్క్సిస్టు పార్టీ నుండి సైద్ధాంతిక విభేదాలతో నక్సలైట్లు చీలిపోయిన తర్వాత మార్క్సిస్టు పార్టీ ఉద్యమం జిల్లాలో బాగా నష్టపోయింది. ఆ తర్వాత జిల్లాలో పార్టీని ఆదినుంచి నిర్మించాల్సి వచ్చింది. 1985లో పార్టీ వ్యతిరేక విధానాలకు పాల్పడిన వారిని సిపిఎం నుండి బహిష్కరించాల్సి వచ్చింది. ఆ తర్వాత మిగిలిన కొద్దిమంది కామ్రేడ్స్‌తో పార్టీ పునర్నిర్మాణం జరిగింది. 1985లో పునర్నిర్మించడం జరిగింది. ఏరియాలో ప్రధానంగా ట్రేడ్ యూనియన్ ప్రాతిపదికగా ఉద్యమాన్ని పునర్నిర్మించారు. ప్రారంభంలో ఈ ప్రాంతంలో ట్రేడ్ యూనియన్ రాజకీయాలుపై చేయిగా ఉండి కత్తులు, కటారులు పట్టలేని ట్రేడ్ యూనియన్ నాయకులు ఎందుకూ కొరగాని వారుగా పరిగణింపబడ్డారు. ఇటువంటి పరిస్థితుల్లో కార్మికుల సమస్యల మీద రాజీలేని పోరాటం నిర్వహించడం వల్ల కార్మికుల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నెలకొల్పుకున్నది. కార్మికుల హక్కులు, కనీస వేతనాల అమలు కోసం నిర్వహించిన అనేక ఉద్యమాల వల్ల ఈ ప్రాంతంలో పార్టీ ఉనికిని చాటుకున్నది. నిరంతరం కార్మిక సమస్యల మీద పోరాటాలు, ఉద్యమ సహకారంతో జిల్లాలో విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మికోద్యమాల నిర్మాణానికి కృషి జరుగుతోంది.

1995వ సంవత్సరంలో అసంఘటిత కార్మికుల సమస్యలపై చేసిన పోరాటం జిల్లా వ్యాప్తంగా ప్రజాతంత్ర ఉద్యమ విస్తరణకు తోడ్పడింది. జిల్లాలో వేలాది మంది అసంఘటితరంగ కార్మికులు ఉన్నారు. వీరి సమస్యలపై సర్వేలు, సంతకాల సేకరణ, కలెక్టర్ కార్యాలయ దిగ్బంధనం వంటి కార్యక్రమాలను నిర్వహించింది. మున్సిపల్, గ్రామ పంచాయతీ, అంగన్ వాడీ, గ్రామ సేవకుల సమస్యల మీద జిల్లా వ్యాప్త ఆందోళనలు నిర్వహించింది.

1997-98 సంవత్సరంలో నిర్వహించిన కూలీ-భూమి పోరాటం జిల్లాలో సిపిఎం గ్రామీణ ప్రాంతాల్లోకి విస్తరించడానికి తోడ్పడింది. ఈ సందర్భంగా సుమారు మూడు వందల గ్రామాల్లో వ్యవసాయ కార్మికుల సమస్యల మీద సర్వే జరిపింది. కనీస కూలి రేట్ల కోసం ఆందోళన జరిగింది. వ్యవసాయ కూలీల పోరాటాల ఫలితంగా 50 గ్రామాల్లో కూలి రేట్లు పెరిగాయి. మొదటి సారిగా జిల్లా కేంద్రంలో మూడు వేల మంది కూలీలతో కలెక్టర్ కార్యాలయ దిగ్బంధనం జరిగింది. జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులు సిపిఎం పట్ల ఆకర్షితులయ్యారు. జిల్లాలో బలమైన ఫ్యూడల్ పునాదులు ఉన్నాయి. కుల వివక్ష నిరాటంకంగా కొనసాగుతోంది. హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి కొనసాగడమేకాకుండా దేవాలయాల్లోకి దళితుల ప్రవేశం లేదు. ఎక్కడైనా దళితులు ఎదిరిస్తే దాడులు సర్వసాధారణమయ్యాయి. కుల వివక్షకు వ్యతిరేకంగా 1999లో నిర్వహించిన ఆందోళన ఫలితంగా అనేక గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి రూపుమాపబడింది. అనేక గ్రామాల్లో దళితులు దేవాలయ ప్రవేశం చేశారు. సామాజిక సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తున్న పార్టీగా జిల్లాలో సిపిఎంకు గుర్తింపు వచ్చింది. 90వ దశకంలో జిల్లాలో విద్యార్థి ఉద్యమంపై పార్టీ దృష్టి కేంద్రీకరించింది. క్యాపిటేషన్ ఫీజుకు వ్యతిరేకంగా జిల్లాలో ఆందోళనలు జరిగాయి. ఐటిఐ విద్యార్థుల సమస్యలపై నిర్వహించిన ఆందోళన వలన అనేక మంది ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. నేడు జిల్లాలో ఉన్న ప్రధాన నాయకులలో ఆ విధంగా వచ్చిన వారే ఉన్నారు.

సింగూరు ఉద్యమం

మంజీర నది జిల్లాలో విస్తారంగా ప్రవహిస్తున్నప్పటికీ జిల్లాలో సాగు కోసం జలాలను ఇవ్వడం లేదు. గతంలో ప్రభుత్వం విడుదల చేసిన జివో 455లో హామీ ఇచ్చిన రెండు టిఎంసిల నీటిని కూడా జిల్లాకు ఇవ్వడం లేదు. అనేక రాజకీయ పార్టీలు ఈ సమస్యను లేవనెత్తి తమ రాజకీయ లబ్ది కోసం వాడుకొనే పరిస్థితి ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ సింగూరు సమస్యపై గత సంవత్సరం పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించింది. 455 జివోను అమలు చేయాలని, సింగూరు బ్యారేజ్ నుండి హైదరాబాద్‌కు మత్తడితో మంచి నీటిని తరలించడానికి ప్రాజెక్టులో డెడ్ స్టోరేజీని అత్యధికంగా ఉంచుతున్నారు. డెడ్ స్టోరేజీని తగ్గించి హైదరాబాద్‌కు పంపింగ్ ద్వారా నీటిని ఇవ్వడం ద్వారా జిల్లా అవసరాల కోసం నీటిని ఇవ్వవచ్చని ఒక శాస్త్రీయ అవగాహనతో సింగూరు సమస్య మీద పార్టీ ఆందోళన నిర్వహించింది. ఐదు వేల కరపత్రాలు వేసి ప్రచారం నిర్వహించింది. అనేక గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులను చేసింది. కార్మిక, విద్యార్థి, యువజన, వ్యవసాయ కార్మిక, రైతాంగ సమస్యలపై ఆందోళన, పోరాటాలు నిర్వహించిన ఫలితంగా పటాన్‌చెరు ప్రాంతానికి పరిమితమైన ఉద్యమం నేడు జిల్లా వ్యాప్తంగా విస్తరించింది. మూడు సంవత్సరాల నుండి జిల్లాలోని 45 మండల కేంద్రాల్లోనూ పార్టీ పతాకాలు ఎగురుతున్నాయి.

జిల్లా వ్యాప్తంగా ప్రజాసంఘాల సభ్యత్వం గత పది సంవత్సరాల కాలంలో 40వేలకు పెరిగింది. దాదాపు మూడు వందల గ్రామాలకు ప్రజాసంఘాలు విస్తరించాయి. ఏ కార్యక్రమం వచ్చినా జిల్లాలోని ముఖ్య కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించగలిగే శక్తిగా పార్టీ ఎదిగింది. చారిత్రాత్మక విద్యుత్ పోరాటం జిల్లాలో పార్టీ ప్రతిష్టను ఇనుమడింప చేసింది. జిల్లా వ్యాప్త ప్రచారం వచ్చింది. 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సంగారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో మొదటి పోటీలోనే మన పార్టీ అభ్యర్థికి సుమారు 15వేల ఓట్లు వచ్చాయి.

పటాన్‌చెరు, సంగారెడ్డి కేంద్రాల్లో పార్టీకి స్వంత భవనాలను సమకూర్చుకొని విస్తరణ కోసం కృషి జరుగుతోంది. విద్యార్థి ఉద్యమం నుండి అనేక మంది కార్యకర్తలు తమ జీవితాలను త్యాగం చేసి, పార్టీ ఉద్యమంలో చురుకైన పాత్ర నిర్వహిస్తున్నారు. ఫలితంగా జిల్లా వ్యాప్త ఉద్యమానికి ఇది తోడ్పడుతోంది. అనేక మంది కార్యకర్తలు తమ వృత్తులు చేసుకుంటూనే పార్టీ కార్యకలాపాల్లో తమ వంతు సహకారాన్ని అందిస్తున్నారు. ఫ్యూడల్ పునాదులు అధికంగా ఉన్న జిల్లాలో నేటికీ కాంగ్రెస్ తన బలమైన పునాదులను కలిగి ఉంది. తెలుగుదేశం తన అధికారాన్ని ఉపయోగించుకొని జిల్లాలో రెండవ స్థానంలో ఉంది. మతోన్మాద శక్తుల ప్రభావం జిల్లాలో ఎక్కువగానే ఉంది. జిల్లాలో ప్రజాతంత్ర ఉద్యమం అభివృద్ధికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ అవకాశాల సద్వినియోగానికి సిపిఎం ముందుకు సాగుతోంది.

విప్లవ విజయం తనంతట తానే రాదు. దానిని తయారుచేయాల్సి వుంటుంది, జయించాల్సి వుంటుంది. బలమైన శ్రామిక వర్గ విప్లవ పార్టీయే దానిని తయారుచేయగలుగుతుంది, విజయాన్ని సాధించగలుగుతుంది. పరిస్థితి విప్లవాత్మకంగా వుండి, బూర్జువా పరిపాలన పునాదులతో సహా ఊగిపోయినప్పుడు కూడా విప్లవం విజయవంతం కాని ఘటనలు వున్నాయి. ప్రజలను నడిపించడానికి అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి తగినంత బలం, పలుకుబడి కలిగిన శ్రామికవర్గంయొక్క విప్లవ పార్టీ లేకపోవడమే ఇందుకు కారణం. ఇలాంటి "ఘటనలు" జరగవని అనుకోవడం తెలివితక్కువ అవుతుంది.

- జోసఫ్ స్టాలిన్



అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
ఆలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

WEST BENGAL EMERGES AS THE COUNTRY'S PREFERRED IT DESTINATION

Open arm welcome to investors in IT-industry and IT-led citizen interface, coupled with some of the most attractive IT schemes in the country, have been instrumental behind the on-going implementation of the State's IT Policy and Action Plan for the new century.

With its enormous pool of human resource and talents, West Bengal has emerged as a leading IT destination in the country.

A rapidly expanding, integrated infrastructure is in place. The Saltlec complex in Kolkata, the hub of the IT industry in the State, is humming with activity. Complete with required human skill, connectivity, research and allied services. Over 12,500 people are employed in 120 companies in the complex.

WBSWAN – a State Wide Area Network — has been built to reach the benefits of IT throughout the State,

Key IT players from India and abroad are in action in the State. Numerous computer and IT training institutes and software finishing schools are in operation.

A far-sighted, pro-active, investor-friendly, IT-focused State Government is ready to extend a helping hand.

GOVERNMENT OF WEST BENGAL

ICA/IT/PARICHAY/24/2001

93

అపూర్వ పుస్తక సేకరణ
స్ఫూర్తి : డా॥ వెలగా వెంకటప్పయ్య
అలమూరి విక్రమ్, సజ్జావారిపాలెం,
రేపల్లె. Cell : 9392055065

Check List

Book Number	SSR03A171	**Date**	15-09-21
Front Cover	yes	**Back Cover**	yes
Blank Pages	NO		
Missing Pages	NO		
Prepared	Sk. Shameena	**Scanned**	B. Sandhya
BOOK SIZE	H 10·8 W 7·6	**Pages**	102

cutting

(1) sandhya
(2) yameeney